TEXT PROBLEM WITHIN THE BOOK ONLY

UNIVERSAL
LIBRARY
OU_204335
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81 Accession No. T3806

R16L

Author ರಾಮಮೂರ್ತಿ, ಶಗಣಿಪೆಪ್ಪು (ಎ)

Title ಪ್ರಸಾದನಾಗ ಪರಿಷತ್ತು, 1936.

This book should be returned on or before the date last marked below.

శ్రీరస్తు.

దశావతారచరిత్రము

ధరణిదేవుల రామయమంత్రకృతము

చిన్నపురి:

చామిర్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము

All Rights Reserved.

1926

శ్రీ రస్తు.

దశావతారచరిత్రము.

All Rights Reserved.

Printed at
[illegible]
[illegible]

ఈగ్రంథమును రచించిన కవి ధరణీదేవుఁడు రామయమంత్రి. నియోగిబ్రాహ్మణుఁడు. ఈతనితాత తిమ్మయమంత్రి. తండ్రి నాగయమంత్రి. తల్లి ఫణియమ్మ. ఈ గ్రంథమునందు శ్రీమహావిష్ణుని దశావతారములును గూర్చినకథ చెప్పఁబడినది. పదియవతారముల కథను బదియాశ్వాసములలో నిమిడ్చినాఁడు. రామావతారకథ రెండాశ్వాసముల క్రిందను, బుద్ధకల్క్యవతారముల రెంటికథను నొక్కయాశ్వాసము క్రిందనుఁ జెప్పినాఁడు. రామావతారకథవంటి పెద్దదియైనను బలరామావతారకథను రెండాశ్వాసముల క్రింద రచియింపలేదు గాని, కృష్ణచరిత్రమును రెండవభాగముగా విభజించినట్లున్నది. ఈగ్రంథము మగధల కృష్ణమంత్రి కంకితము చేసినాఁడు. ఈకృష్ణమంత్రి నెల్లూరిమండలములోని ప్రళయకావేరిపట్టణములో గతశకాబ్దాంతమం దొలాందావారికి ద్విభాషిగా నుండెనని యాంధ్రకవుల చరిత్రమునఁ దెలియవచ్చుచున్నది. గతశకాబ్దాంతమనఁగా, నాంధ్రకవులచరిత్రమే 19-వ శకాబ్దాంతమందు రచియింపఁబడి యుండుటచేత 18-వ శకాబ్దాంత మనుకొనవలయును. మఱియుఁ బుప్పగిరి తిమ్మన్న, కంకంటి పాపరాజులు రామయమంత్రికి సమకాలికులైనట్లు తెల్పుచు వారివిషయము 1790 ప్రాంతమునని కవులచరిత్రము వ్రాయుటకూడ దీని కాధారము.

ఈరామమంత్రి సంస్కృతప్రాకృతాద్యష్టభాషలు నేర్చినవాఁడు. అట్టివానికిఁ దెనుఁగుకవిత్వము లెక్కలోనిదిగాదు. పూర్వకవులు సంస్కృతముతోపాటు స్వభాషను గూడఁ గృషి చేయుచుండెడివారు. పెద్దపెద్ద పండితులయొద్ద గాశి మొదలగుతావుల జదువుకొనివచ్చి (సంస్కృతమును) యింటికడ మాతృభాషను బరిశ్రమచేయువారు కావచ్చును. కవులుచేయు గురుస్తుతి సంస్కృతవిద్యాభ్యాసము చేయించిన గురువులస్తుతియనియే తలఁపవచ్చును. ఈవిషయ మింతకంటె నిక్కడ నప్రస్తుతము. ఈకవి సంస్కృతమును దెనుఁగును చక్కఁగా గ్రంథనుం దంతటను వాడినాఁడు. సంస్కృతవాక్యములను దెనుఁగుపద్యములనడుమ "అద్యభవే త్తవ సర్వమంగళావాప్తిః" అటంచు నీరీతిగాను జేర్చును. పాణినికృతి, నాభాసరోజుఁడు, దంభూతవామాంగుఁడు మొదలగుపదములఁ బ్రయోగించెను. తెనుఁగునను గూడ నపూర్వపదప్రయోగము గావించినాఁడు కాని యందందు, "అదేమీ వైరినెన్నెవు, నవ్వేరెవరైన, ఇంట్లోవారికి దుఃఖించ" ఇట్టి వ్యాకరణవిరుద్ధపదములు కలవు. లోకో

క్తులు జాతీయములు చక్కగా వాడినాడు. "ముక్కునగన్వగుట్టినను ముందుగ నీడించి-అబలలము మూడుమాటల నాల్గుతప్పులు." ఇట్టిసహజములును, "ఆయం భోవమ్ములఁ జూచి చెర్వుజలమ్మాకర్ణంబుఁ జల్లింతుగే" ఇట్టి స్వతంత్రములు నగు లోకోక్తులను ప్రయోగించినాడు. పాఠకులకు వినోదము కాగలదని యిట వి స్తరింపలేదు. సంస్కృతాంధ్రముల రెంటి నీతని కవిత్వము, వర్ణనలు, కల్ప నలు, మృదుమధురములు రసానుగుణములునుగా నుండును. స్వభావవర్ణముల నేర్పు చెట్టినది నేరు. యమకములు, నంత్రనియమములు, గర్భకవిత్వము, బంధకవిత్వముఁ జక్కగా నభ్యసించినవాఁడు. స్తుతిసమయములలోఁ బలుపురచే బలువినోదముల నాయారీతి గర్భబంధకవిత్వమును జెప్పించినాడు. పాఠకులు చిత్త గింతురు గాక! అదితిచే బ్రాకృతసీసపద్యముతో విష్ణుస్తుతి చేయించి, స్త్రీకాపున నేమో ఇట్లుప్రాకృతగుణాతీతయగు నదితి ప్రాకృతగుణాతీతుని (ప్రాకృతమునఁ) వర్ణించినట్లు నుడివినాఁడు. ఆంజనేయునిచే శ్రీరామునిపాదా మాలికలో మంజుభా షిణి యను వృత్తముంగూర్చి స్తుతిచేయించి రామునిచే నానావికవిత్వమునను మెప్పించి సీతచే ముత్యాలహారము నిప్పించినాఁడు. ఈతఁడో పక్షపాతము నసూ యయులేని కవి. తానొక ప్రభువునొద్దఁ గవిత్వము వ్రా జాంబూనదాంబరమణి భూషణాదులం గొనుకవి తనవం కవ్యలకును ప్ర సంస్థానములలోఁ జెప్పి యిప్పించినవేగదా కీర్తికలుగును. ఇక్కడ తెనుఁగుప్రాకృతము సంస్కృతముపగ ములే కాక అన్నగళు (అవహము) చిక్కాయపట్టను (కన్నడము) సా (హిందుస్తానీ) పదములనుగూడ వాడినాఁడు.

శృంగారవర్ణనములకుఁ గడఁగెనా యీతని కొడలు మెలియదనుఁ సాహ సము కాఁగూడదు. బాలుఁడగు రామకృష్ణుల యొద్ద పాశ్వాత్యుఁడు చేసిన నవ్య చరిత్రమును బచ్చిపచ్చిగా వర్ణించినాఁడు. ఇంద్రునిచేష్టలు మానవసామాన్య ముగా నున్న వనిపించినాఁడు. కృష్ణుఁడు, గోపికలు, నీరలవిషయము చెప్పనక్కఱ లేదు. ఏవిషయమునను గూడ శృంగారించి చెప్పఁజాలును. అదితి స్త్రీ, యీమె చేసిన విష్ణుస్తుతిలోఁ గూడ "రచ్చిత్తణాహోయలలీఅహత్థపయోలు" (లక్ష్మిస్తనా ధేయ లలిత హస్తపయోజ) అనిపించినాఁడు. కొన్ని తావుల జెప్పవలసినవిష యము తగ్గించి వర్ణనలు విస్తరించినాఁడు. కవులనఁగా వర్ణించువారేకాని స్థలము, సమయము, తదుచితముగూడ నాలోచించుచుండవలయును. ఇందేకాదు, ఈ విషయము సర్వసామాన్యముగా గథనుమాత్రమే తెల్పవలసిన పురాణములలోఁ

గూడఁ బూర్వులిట్లే సమయోచితముచూడకుండ వర్ణించియున్నారు. రామవరపు రాముల సంభాషణము చాలఁ దగ్గించినాఁడు. బుద్ధినిబోధలు క్రొత్తవి యంతగా లేవు. ఇట్టులే పాఠకులు చదివిన నాయ[illegible]స్థానము [illegible]శకము కాఁగలదు.

ఈగ్రంథమును బ్రకటించుటకు ఒహుప్రతులలో సరిచూడవలసి వచ్చినది.

1. ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికలోని వీచుకాగితములప్రతి - ఇది నలనామ సంll మాఘ బ[illegible]ం జయవాగమున దుగ్గిరా[illegible]ఁనుబ్బయ్యగారి కుమారుఁడు నరసింహముగారు బందరు భోజ్జిల్లిపేఁటలో నివసించు భ్రమరకవి సీనయ్యగారను క్రీ.శ వాసరావుగారి ప్రతిని [illegible]ఁచి వ్రాసినది. (2) పరిషత్పత్రికలోని తాళపత్రప్రతి-అఱవదేశపుది. కోరప్పటి వేంకటసుబ్బయ్యగారు పంపినది. ఈరెండింటిలో నక్కడక్కడఁ గొన్ని భాగములు లేవు.

2. దొరతనమువారి ఓరియంటల్ లైబ్రరిలోఁ గొన్నిటీకలు గొన్నిమూలమాత్రములును గలవు. అందును రెండుతాళపత్రప్రతులు పూర్ణిగానున్నవి. తక్కినవి యసంపూర్ణప్రతులు. వీటిలో మూఁడునాలుగాశ్వాసములకు టీకలు లేవు. పంచమాశ్వాసములోని ప్రాకృతపద్యము వ్రాయకుండ విడిచిపెట్టఁబడియెను. ఒకకాగితము మూలములోనే పోవుటవల్ల మూలమాత్రము రాదలిచారు. పూర్ణగ్రంథములలోఁ బాఠభేదములు ననర్థకములు వ్రాతతప్పులు మెండుగానున్నవి.

ఈ ప్రభావతీప్రద్యుమ్నచరిత్రమును బుప్పరితిమ్మన్న రచియించెననువాడుక గలదుగాని కవిచననుబట్టి యిది తిమ్మన్న కవిత్వముగాఁ దోఁపకనియు నట్లు వసంతిపుట్టుటకుఁ గారణము కనఁబడకనియు కాఁబోలు వీరేశలింగము పంతులుగారు వ్రాసినారు

ఈ పుస్తకమునఁ జాలభాగము చక్కఁజేసి ముద్రించినారము. అయిననులోపము లింకనుండవచ్చును. ఆలోపములను బాఠకులుచెల్పిన రెండవసారి ముద్రించునపుడు తప్పక సరిదిద్దెదము. పాఠకబృందము మేము శీఘ్రకాలములో ద్వితీయముద్రణము గావించుట కాశీర్వదించుచునుగాక!

తండయార్పేట,
చెన్నపురి. 6-2-1926.

ఇట్లు,
వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

విషయసూచిక.

		పుట.
	పీఠిక	1
	కథాప్రారంభము	14
1.	మత్స్యావతార కథ	18
2.	కూర్మావతార కథ	41
3.	వరాహావతార కథ	94
4.	నరసింహావతార కథ	121
5.	వామనావతార కథ	154
6.	భృగురామావతార కథ	175
7.	శ్రీరామావతార కథ	196
8.	బలరామావతార కథ	261
	కృష్ణావతార కథ	279
9.	బౌద్ధావతార కథ	313
10.	కల్క్యవతార కథ	328

శ్రీ రస్తు.

నవావతారచరిత్రము.

పీఠిక.

కరమత్స్యకూర్మకిటి సింహవటూ త్తమరామబుద్ధక
ల్కీకృతుల న్వచోమరధరార్భకవాసవసంస్తవార్కకా
మాకుముదా ప్తభృజ్జయకృతావనుఁ డై తగువేంక టేశుఁ డెం
తే గృపఁ బద్మనాభసచివేశ్వరకృష్ణసుధీంద్రుఁ బ్రోవుతన్. 1

ఉ. పాణితవాణి పంకరుహపాణి రమాఘనవేణి నిత్యక
ల్యాణము పచ్చతోరణములం దగి తామరతంపరై కవి
స్తోణపటంబు తా మగధలాన్వయకృష్ణ సుధీంద్రచంద్రక
ల్యాణమణీగృహంబున నిరంతరము న్వసియించుఁగావుతన్. 2

శా. అంతర్వాణులు రీతి లంచను సభ్యాతి న్నివారించే గా
సంతోపంబున నన్నుహానము ప్రశ్రాంతంబుఁ దా నిచ్చి మా
కింతేచాలు నటంచు సంతసముతో నింపొందు నాభారతీ
కాంతుం డేవుతఁ గృష్ణమంత్రిమణి కాకల్పంబు దీర్ఘాయువున్. 3

మ. తతయు క్తిక ఘనశబ్దము ల్వెలయ నర్థవ్యంజకప్రక్రియల్
తతి నానాద్ధతఁ బించుఁ గ త్తదుచితాలంకారము ల్మీఱ శ్రీ
పతిచారిత్రము సర్వగోచరతచే భాసిల్లఁగా భారతీ
సతి యస్మద్రసనాగ్రసంగమున లాస్యప్రౌఢిఁ బాటింపుతన్. 4

ఉ. సప్తఋషీంద్రు లెల్ల బుధజాలము మెచ్చుఁగఁ బార్వతీచకో
రా ప్తముఖీవివాహమున 'నన్య భవే త్తన సర్వమంగళా
వాప్తి' యటంచుఁ బల్క వరహాసము పూను శివుండు సత్కృపై
కాప్తతఁ బద్మనాభసచివాగ్రణికృష్ణసుధీంద్రుఁ బ్రోవుతన్. 6

మ. తనగంభీరతచేత నిర్జలతఁ జెందం జేసి వారాశి డాఁ
గినమైనాకునిఁ జైటవైవక జగద్గేయప్రదానంబు వా
హినుల స్నించె నటంచు సమ్ముదముతో నింపొందు శ్రీలేంద్రనం
దన యిచ్చుఁ దయఁ బద్మనాభఘను కృష్ణస్వామి శ్రీశోభ్యములన్ 6

మ. తళుకుంబంగరుమేను వజ్రమయమా దంతంబు హస్తంబునం
దళుకున్ముత్తెపుమోదకంబు దగ శృంగారంబుగాఁ జేసి ని
చ్చలుఁ బూజించుటచేఁ బ్రసన్నుఁడయి నిష్పత్యూహసంసిద్ధిచే
వెలయించుం నృతి నేకదంతుఁడు కృపావేశంబుతో నెప్పుడున్. 7

మ. భవతేజంబునఁ బుట్టి రామభజనాపారీణుఁ డై పద్మసం
భవసామ్రాజ్యరమాధురంధరతకై భాసిల్లియు స్నిగ్ధస
త్త్వవిశేషస్థితి సర్వరోధివిషయధ్వాంతార్కబింబాకృతిఁ
భువిలో మంతునకెక్కి నట్టి హనుమంతుం గొల్తు నిష్టార్థికిన్. 8

మ. ఘనశైత్యోభ ముదీర్ణవర్ణమణిప్రేంఖద్ధాటిభూటంబు చం
కనదర్థం బతిహృద్యపద్యభటసంఘాతంబు లోకైకరం
జనశృంగారవధూక మైనకవితాసామ్రాజ్య మేలంగ నే
ర్చినవిద్వత్కవిరాజరాజుల వచశ్రీనించి ప్రార్థించెదన్. 9

మ. పదలాలిత్యము లేమి ఖంజులును శబ్దజ్ఞానవిజ్ఞానసం
పద లేమిఁ బధిరు ల్పదార్థములఁ గాన్పఁ లేని జాత్యంధులు
న్మృదుత స్వేఁడిన నుత్తరంబొసఁగలేఁ మూగ లీవాణి దు
ర్మద మేమాత్ర మదేల తాపృథశరిమ్మన్యు ల్వివాదార్థులే. 10

సీ. శ్లేషాదిపదములు చెలువునూఁదఁగ బదవాక్యార్థదోషము ల్వర్జనులుగ
విమలశైశ్యాదివృత్తులు దనర వైదర్భి శ్లిరీతులు నళుకుఁజెఁపఁ
సరసరత్యాదికస్థాయిభావములు శృంగారాదిరసముల క్రమము మెఱయ
భావవిభావానుభావసాత్త్వికభావసంచారిభావము ల్మించుగులుక

తే. విలసదుపమాద్యలంక్రియ ల్వింతఁ దెలుప
లలితముగఁ బాకములు నేయ లక్ష్యలక్ష్యం
గవిత రచియింపనేర్చు నత్కవికిఁ గాక
గాకవుల కేది లోకవిఖ్యాతకీర్తి. 11

వ. అనిక్రమంబున విశిష్టేష్టదేవతానమస్కృతియు సుకృతిజనపురస్కృతియు దుష్కృతితిరస్కృతియుం గావించి చమత్కృతి మత్కృతి నిర్మించుపాయత్తచిత్తంబుతో నున్నయవసరంబున. 12

సీ. తనదుకీర్తి సరోజథామకు భువనజాతమ్ములు భువనజాతములు గాఁగఁ
దనప్రతాపాగ్ని కుద్ధతన్నపాలపతంగమండలంబు పతంగమండలముగఁ

ధనదయాశాధిరత్నమునకు మార్గణౌఘంబులు మార్గణౌఘములు గాఁగఁ
దనదుయశోవనవసంతవిజృంభణమునకుఁ గలకంఠికలు గలకంఠికలుగఁ

తే. బ్రబలుమగదలపద్మనాభప్రథాన, పూర్వజన్మసహస్రసంపూర్ణరచిత
పుణ్యపరిపాకఫలరూపబుద్ధిశాలి, మహితగుణపాళి కృష్ణయామాత్యమౌళి. 18

వ. వెండియు నఖండనవఖండభరణీమండలభరణప్రచండమనీషాదండితపుండరీకకుండ
లీంద్రుండును నిజకటాక్షవీక్షాయత్తచిత్తనిర్వర్తితప్రతివసంతయాగకుండలీంద్రుం
డును,మహోదారగోచరాచధీరితసుధారతాధారతాపాత్రగోత్రుండును గాశ్య
పగోత్రుండును, నగణితరమణీయగుణమణిసూత్రికాయానుగుణాయతానవద్యవి
ద్యానిషద్యాయితవిద్వత్కవికల్పితహృద్యవైద్యగద్యపద్యసూత్రుండును నాపస్తం
బసూత్రుండును, నప్రతిమానప్రతీకబలవిజితసార్వభౌముండును మగదలసార్వ
భౌముండును, నిర్వేలవిభవవిజితపవిత్రుండును నార్వేలకులపవిత్రుండును, సక
లజనస్తుత్యపాతివ్రత్యనిధ్యానాంతరంగమాంబాప్రతిబింబరంగమాంబా మనఃపద్మ
పద్మబాంధవపద్మనాభప్రథానవతంసనందనుండును దద్జ్ఞానవరతవినుతజ్ఞాననం
దనుండును, సతతనత్కృతిపరాయణాదినారాయణాదిసోదరుండును కృపాతా
మరసోదరుండును నగకృష్ణమంత్రిచంద్రుండుకానొకనాఁడు కొలువుశృంగా
రంబై యతిశీతలశ్రమాతలోదరీహృదయతలనిదర్శనాయమానమానితయామినీ
కాంతాకాంతకాంతకాంతవేదికాంతరంబును, నశీతయశోహర్యక్షసముత్పాటి
తానీతహరిదంతరంతావళదంతకర్ణేజపవంతపాంచాలికాసమంచితకాంచనస్తంభ
సహస్రసంభావితంబును, జామర కళాచికాకనకభృంగారతాలవృంతహాటకవీ
టికాపేటికాదిధారవధూటికాకోటికాప్రతిబింబాడంబరసచిత్రవిచిత్రనీరంధ్రమ
ణిప్రభానీరంధ్రకుడ్యభాగంబును,నన్యరాజన్యకన్యకాహస్తకమ్రతరసామ్రాణిధూ
పధూమస్తోమశ్యామభూమాభిరామభర్తృమరలలామప్రకామకామప్రదామోద
మేదురజలజాతకేతకీసౌగంధికబంధురితవితానవ్రతానంబును, జటులతరస్ఫటికప
టలప్రకటితసోపానరుచితరంగితాభంగురగంగాతరంగిణితరంగాంతరంగరంగజ్జల
సారంగశృంగారపారంగత మాక్షికమత్తేభప్రభాసమానోభయపార్శ్వంబును,
నూతనతానమానగాయనీగానద్రవమాణమలభీవలభీదుపలజలబిందుసందోహసం
దేహదోహళితదంతదంతురతంతన్యమానచంచచ్చంచలాచంచలచామీకరచల
దళాంచలసమంచితముక్తామణితోరణంబును, రణాంగణభయానక జయానకగ
ణ్యస్థాణంధణ్యాకర్ణనోత్కీర్ణకర్ణవిత్రస్తలీనమత్స్యమస్తదేశాధినాథవక్ష్ణలీవిన్యస్త
నిస్తులకస్తూరికాలేపనానురూపముక్తారంగవల్లికాటోపప్రదీపితప్రతిబింబితరూపా
జీవికాంభోజనయనాశాతకుంభకుంభకుచకుంభివిజృంభమాణతారావతార
తారతారహారమనోహరప్రాంగణంబును,బద్మాప్తరుచిపద్మాచ్ఛపద్మపద్మరాగనగ
గవిటంకానురాగపాకావారాపారదృశ్వాపారపారావతారావకూటము నగుకో

లువుకూటంబునంబొడవుకెంపుపొంపునింపువినుకెంపునుడికింపువిడికెంపురవశెక్క-
డంపుకడవన్నెపసిడిగద్దియనధివసించి, కరివేల్పుముద్దియచెలంగుముద్దియ యూట
పట్టునిరిగద్దియవైఁ బెద్దగొలుపుండు తెఱగంటిపెద్దతో నుద్దియై, ప్రచండతరమా
ర్తండమండలంబున నిండుకొలుపుండు పుండరీకనయనుని గండుమిగిలి చింతామ
ణిభద్రపీఠంబున సుఖాసీనుఁడగునాఖండలు మెండుకొల్లలాడి ధాతుపుంజంబు
కెంజిగి రంజిల్లు సుదయగిరినుదయించుపరిపూర్ణపూర్ణిమాచంద్రబింబంబుడంబరం
బు విడంబించుచు నోఁగంబై పొడగనుపాంచ్యతుండీర చోళనేపాళగౌళకర్ణాట
కరహాటభోటాదిదేశాధినాథులప్రధానులయెడ బహుమానంబును, బై గోవర
ర్ధ్కంగుపారసిమక్కామలాకాదినానాంతర్ద్వీపధరణీపతు లడసినపట్టుపుఁదేనుం
గులు, పట్టుముట్టలుఁ, బచ్చకప్పురంబు మొదలగుపరిమళంబులుఁ, బడమటిపన్నీ
రుచెంబులుఁ, బంచవర్ణపుఁజిలుకలుఁ, బారతపుఖండంబులు, స్ఫటికపుగిండ్లు,
పగడపుఁగోళ్ళపట్టెమంచంబులు, పటుపుగలకంకుమపుపటుపులు, పసిఁడిప్రతి
మలంబోలు పరిచారికాజనంబులు మొదలుగాఁగలుగుకానుకలు గన్గొనుచట్లం
బరాకును, వందిమాగధపఠ్యమానబిరుదగద్యపద్యాకర్ణనంబున సలజ్జాలోకనం
బును, బాంధవజనంబులయెడ వినయంబును మిత్రులపై ననురాగంబును, భేదా
భేదంబులు వాదించువిద్వజ్జనంబులకెల్ల ననుకూలంబుగా నేర్పొత్తరం బొసంగు
నెడఁ బొండిత్యంబును, బ్రకృతిపురుషవివేకంబు ప్రసంగించుసాంఖ్యసంఖ్యావత్పా
సంగంబున నంగీకారంబును, యోగశాస్త్రంబుల ననుభవంబును, దర్కకర్క-
శోక్తుల దరస్మితంబును, గణాదేశ్వర ప్రతిష్ఠాపనంబున సమాదరంబును, నిరీ
శ్వరకర్మవాదుల మంగళాచరణాదిప్రసంగంబున సర్వేశ్వరత్వంబు సాధించు
మీమాంసావిశేషంబును, నానాదిగంతాగతకవీశ్వరపరిషత్తుల సిజనామాంకితబిరుదా
వళీచక్రవాళభోగావళీత్యాగభూషణాయతగానోదాహరణతారతమ్యవళీకిత
కాదికవితారచనావిశేషంబుల రసజ్ఞతయుం, బ్రవీణవైణికవీణాశ్రవణానురాగ
రాగమేళలయస్ఫురితశిరఃకంపనానువాదంబున నానందంబును, మానికపుఁగం
బంబుల దండనుండు చికిలిదంతంపుబొమ్మలూడిగంపుఁజక్కెరబొమ్మ లని యో
సరిలు ద్వీపాంతరజనంబుల ముచ్చటనంబునకు నగుతమచక్కసినగపు చొక్కపుఁ
జినిచక్కెరని సొక్కిమెక్కనుంకించుచు తెక్కలార్చుకేళికాశుకంబుల కుత్సుకం
బుగ సుధామధురధరబింబంబులఁ గూడికొను వారవిలాసినులవిలాసంబు లవ
లోకించునెడ నుల్లాసంబునుం జెలొ్వందఁగొల్వున్న యవసరంబున. 14

క. ననుసంస్కృతాంధ్రభాషా,వినుతద్వైకప్రబంధవిరచనదక్షుం
గనుఁగొని యిట్లని పలికె, స్వినయంబు నయంబు మెచ్చు విబుధులు మెచ్చన్.

సీ. శ్రీరామకరుణారసారూఢసంస్కృతప్రాకృతాద్యభ్రష్టభాషాకవిత్వ
తత్త్వసంవేదివి ధరణిదేవుల తిమ్మయామాత్యపౌత్రుండ వన్న దాన

ముఖ్యనానాదానముదిత భూసురచంద్ర నాగప్రథానేంద్రనందనుఁడవు
పణియమాంబాగర్భపాథోధిచంద్రుఁడ వాత్మవిద్రఘునాయకాభ్యనుజుఁడ
తే. వాప్పుఁడవు గాన వేఁడెద నంబముగను
గృష్ణనిదశాసతారము ల్లగతి యొనర్చి
యంకితము సేయు మాకుఁ బ్రఖ్యాతి నీకు
మహితగుణసాంద్ర రామయామాత్యచంద్ర. 16

వ. అని కనకాంబరాభరణగ్రామబహుగ్రామసమేతంబుగాఁ గర్పూరతాంబూలంబు సమర్పించినం గైకొని కౌతుకతరంగితాంతరంగంబుతోఁ గృతినాయకుని వినూత వతారం బభివర్ణించెద. 17

సీ. శ్రీకరవేదాంతసిద్ధాంతవైఖరీపారదృశ్వలు పరబ్రహ్మ మనియు
సృష్టిప్రథానప్రకృతిత త్వవిజ్ఞానపరు లైనసాంఖ్యులు పురుషుఁ డనియుఁ
గ్రతుముఖ్యనిర్మలకర్మప్రపూర్ణహితులు మీమాంసకు లీశుఁ డసియుఁ
బంచసంస్కారవశ్యక్తిప్రపత్త్యనంచితపాంచరాత్రులు శేషియనియు
ఆ. మజీయు ధన్యులయిన మాధ్వు లంతర్యామి, యసీయు నెట్టిదేవు నాశ్రయింతు
రట్టిదేవదేవుఁ డాదినారాయణుఁ, డఖిలజనముఁ బ్రోచు నాదరమున. 18

తే. [1]భువనజాతాశ్రయం బౌట భోగిశయను, నుదరతలమున నీరజ మొదవె దానఁ
గలిగెబ్రహ్మరభోయు క్తిగారణాను,గుణముకార్యం బగుట యెట్లాగో గణింప.
తే. బ్రహ్మకు జనించెను మరీచి బ్రహ్మవర్చ, సకృతధర్మమరీచిలోచనమరిచి
యతసకుదయించెఁ గశ్యపుఁడనభివిదిత, గోత్రదాయకుఁ డయికులగోత్రధృతిని.
శా. శ్రీమత్కాశ్యపగోత్రవారిధి జనించెం బూర్ణసోమాకృతి
సోమామాత్యుఁడు సత్కళావిలసనాస్థోకావలోకంబు శ్యా
మామోదంబుఁ గలప్రసక్తకమలోదారప్రచారంబు ని
త్యామందప్రమదాశ్రయద్బుధకుమారాసక్తియు నీమ్మఱఁగన్. 21

సీ. రసమంటె ననుచు నీరసముతోడఁ బుటంబు వేయ మేరువుఁ జేరె విశ్వకర్మ
రాయంచఁ దేనేమిరా యం చమర్షియై సాదితో వాదించె షణ్ముఖుండు
నారదకలను గన్నార దర్మింతురే యని తుంబురునివేఁడె నమరవిభుఁడు
నలువనంబులనలువొందుశివుఁ డెందుఁ గలిగెనంచు విరించిఁ గనిరి మునులు
తే. మహితమగదలసోమనామాత్యసోమ
రామణీయకయుతకీర్తిరామరుచిర
రుచినిచయ మెల్ల దిక్కులఁ బ్రచుర మయిన
భ్రమసి తెలియంగఁజాలక ప్రౌఢు లయ్యు. 22

---

1 భువనజాతాశ్రయం.

క. సోముఁడుగావున గౌరీ, భామినిఁ జేకొనియె ననుచుఁ బ్రజ లెన్నఁగ నా
సోమామాత్యశిఖామణి, ప్రేమంబున గౌరమాంబఁ బెండిలి యయ్యెన్. 23

క. గౌరమ నుగుణాఖ్యుఁ బొ, గౌరమ మహిమహిళ నగుఖమాన్విత యయ్యెన్
గౌరమనోహరకీర్తులు, గ్లౌరమ హసియింపఁగా జగన్ను తలీలన్. 24

తే. గౌరిముందుఁ గుమారునిఁ గనియె సోముఁ,డౌర యచ్చెరు వని జనులనఁగ సోమ
మంత్రి గౌరమయందుఁ గుమారుఁగనియెఁ,దిమ్మనామాత్యచంద్ర సుధీషణేంద్ర.

శా. ఏమే జాహ్నవి యేఁ గాశుప యదేమే వైరి నెన్నేవు నీ
వేమీ నాసవతిం [1]గణించెద వదేమీ నీవు కాళిందివా
యీ మే నేటికిఁ దెల్లనాయె జలధీంద్రా తిమ్మమంత్రీశ్వర
శ్రీమత్కీర్తులు గ్రమ్మఁగా ననన నాశ్లేషించు హర్షంబునన్. 26

క. తిమ్మనమంత్రీంద్రుఁడు ల,క్ష్మిమ్మను వరియించి కసియ నాశ్రితజలరు
ట్నమ్మోవనచాతుర్యక,నిమ్మాన్యదయాప్రచారు వేంకటధీరున్. 27

చ. మగధలతిమ్మధీరునికుమారుని వేంకటమంత్రి నెన్నఁ బ
న్నగపతి శక్తుఁ డౌనె తవనారతకల్పితదానవాహినీ
లగనసమృద్ధసస్యఫలలాభములక్ సకలప్రజాప్రజం
బగణితభోగమొంద [2]వృథగౌఁ జెఱుపు ల్దొఱవు ల్పర్వములో. 28

సీ. అగ్రహారంబుల నలరించె ధారుణీరమణీకుచాగ్రహారములు గాఁగ
దానము లొనరించె ధరణి నిర్జరభూరిదారిద్ర్యహరణ నిదానములుగ
నర్థులఁ బూజించె నసమానచింతితానంబరదానకృతార్థులుగను
ఖంధుల రక్షించె సింధుబంధుసుతావృగంతబంధురకృపాబంధులుగను

తే. మంత్రిమాత్రుండె మానినీమానమథన, మదనసమమూర్తి హరిసంతమధురకీర్తి
[4]వినతనృపపాళి మర్దితవిమతపాళి,మహితతరుచిహేళి వేంకటామాత్యమౌళి. 29

క. పద్మాధరణులనేలిన, పద్మాక్షునిలీల [5]వెలసె భాసురతేజ
స్పద్మము వేంకటధీమణి, పద్మాంబిక వేంకటాంబ భార్యలుగాఁగన్. 30

తే. పౌర వేంకటవిభుద్వితీయద్వితీయ, యద్వితీయగుణస్ఫూర్తి నతిశయించి
యద్వితీయేందుహసియించు నళికరేఖ, వశమె యా వేంకటాంబచెల్వంబుఁబొగడ.

సీ. విబుధేంద్రమాతయై ప్రబలె నాయతి దా గశ్యపుసంగతి [6]గాంచుఁ బెట్టు
లతినువర్ణాఢ్యత నందె నాభారతీపతి హయంబులఁ బట్టఁ బనుపుఁ బెట్లు
స్నేహంబు గలిగె నాఁటితిభృత్కుమారి యీశ్వరుతల జడగట్ట నరయుఁ బెట్లు
విభవంబుఁ జెందె నాబుధరాజగేహిని గనుమాయ నెడలేక మనుటయెట్లు

---

1 గణించితివి యేమీ. 2 వితలా. 3 విధాన. 4 విజిత. 5 మెఱసె. 6 'గాంచుఁబెట్లు; పనుపుఁబెట్లు' ఆనియు కలదు.

తే. ఋతము గాదిది విబుధేంద్రమాత యనిన
సతిసువర్ణాధ్వ యనిన స్నేహావతి యనిన
విభవవతి యన్న మగదలవేంకటాంబ
గాక యితరల కెవ్వి యీగౌరవములు. 32

క. ఆవేంకటాంబగర్భను, థావార్థి జనించి రమరథరణీరుహాను
శ్రీవెలయఁగ నేగురుసుతు, లావిర్భావాదివితరణాన్వితు లగుచున్. 33

ఉ. తిమ్మన వీరరాఘవసుధీమణి కేశవమంత్రి దాతృతా
హామ్మతి పద్మనాభసచివాగ్రణి నారణశౌరి వారిలో
దిమ్మన పాండితీగతి నుతింపఁగ శక్యమె భోగివల్ల భుం
గిమ్మనసీఁడు వాగములకే చనుదెంచిన యుక్తిశక్తులన్. 34

సీ. సంగీతపుంభావశారద సాహిత్యతత్త్వాద్యతనకాళిదాసుఁ డతుఁ
వితరణ్ణె దంయగీనతపనతనయుండు [1]భూతవయాదృతభూతలుండు
భ క్తిప్రహృష్టనాభాసరోజుఁడు శాశ్వతైశ్వర్యపాశైక్యకృతాద్రిసుతుఁడు
దిక్కూలముద్రుడేదిగ్ధనగిజాగ్రద్వీషంతపశౌర్యశాలి

తే. వీరవేంకటపతిరాయవిభువతంస, భావితోభయచామరభద్రదంతి
దంతపల్యంకికాపన్మానఘనుఁడు, ధీమరున్మంత్రి మగదలతిమ్మమంత్రి. 35

ఉ. తిమ్మనమట్ల తేసియలు తేరగఁ బల్కఁగనేర్చు బంధుజా
తిమ్మనఁజూచుఁ బ్రోచు నతిథిప్రకరమ్ములఁ గైటభాభియా
తి మ్మనసారఁ గొల్చునతిధీరత వేంకటమంత్రిపుత్రుఁడౌ
తిమ్మనమంత్రిపాటిజగతీస్థలిలోపల మంత్రిగల్లునే. 36

తే. ఆట్టితిమ్మనమంత్రి వెంగాంబయందుఁ, గనియెఁ దిరువేంగళాంబనాఁ గన్యఁ జ్ఞీ
చెలువునను శ్రీనివాసార్యచెట్టపట్టి, [2]కనియె నాదెప్ప రంగప్ప నసఘమతులు.

తే. వీరరాఘవమంత్రికి వీరరాఘవుండె సరిగాక ధర మానవుఁడు సరిగాడు
శౌర్యగాంభీర్యసౌందర్యసౌమ్యమార్య, కార్యచాతుర్యధుర్యతౌదార్యములను.

మ. తరమే వేంకటమంత్రికేశవుమహోదారత్వ మెన్నఁ స్థిరం
తరముం దాసజలైకవర్షకఘనానందం బతం డొందఁగాఁ
బరమంత్రీశ్వరకీర్తిహంసికలు విభ్రాంతంబులై యేడఁగో
యరిగె న్మానసవాసముం గనక యత్యాశ్చర్య మానేకదా. 39

సీ. మానసీయనరేంద్రమంత్రాచరణవేళ ఫణినాయకుఁడు తడఁబడకయున్న
విబుధగల్లభసభావిద్యాప్రసంగతి గురుఁడు చారాశ్వరంబు గోరకున్న
నతిశయాభీతఁ గాంచునవసరంబున బ్రహ్మ యాగమపాళీ బోనాడకున్నఁ
బ త్త్వవివేకచింతనవేళఁ బురవైరి సర్వజ్ఞగతిఁ గాంచకయె యున్న

1 భూసురత్రాకృతభూమితలుఁడు. 2 గనియె రంగప్ప నాదెప్ప.

తే. సాటి యనవచ్చు మగధలశాసనాంక, వేంకటామాత్యమకరాంకవంకరహిత
పంకజగృహాజనకనిష్కలంకపూర్ణ, చంద్రనకుఁ బద్మనాభనుధీంద్రనకును. 40

సీ. ప్రతిఘటించిన నెంతబలవంతులను బటాపంచగాఁ దఱిమించుప్రౌఢిమంబు
నమ్మితి మన్న నెంతటిదరిద్రుల నైన శ్రీలచేఁ జెల్వొందఁజేయుకరుణ
మతిభేద మన్నచో మతిమంతు లౌనన నైకమత్యము సేయునలఘుబుద్ధి
వలయునటన్న భూవరుల నెంగటఁ గార్య మెంతయైనను నిర్వహించునేర్పు

తే. విద్య వినయంబు తాదృశవిభవమునను, శాంతి యేపట్ల ధైర్యంబు సరసమృదుల
భాషణంబులు గల్గి వైభవముమీఱఁ, బ్రబలు మగధలపద్మనాభప్రభుండు. 41

సీ. మంత్రీశ్వరుఁడు గాన నూహింపఁ బలగొన్న భాగీరథి యనంగఁ బొగడనర
కామకథాసుధారసము బుగ్గలఁబోలి కట్టాణిగొప్పచొక్కట్లు మెఱయఁ
గనకంబుఁ గెలుచునంగంబు తేజములీల నేకరంగికబొయి యింపుగులుకఁ
బైకొన్న యాదిమప్రభులకీర్తులరీతి వలిసెపై నాణిదువ్వలువ వెలయ

ఆ. గుణములనుబోలి నృత్తానుగుణము లయిన, కంకణాలికముత్యాలకడియములును
మొదలుగాఁగల భూషణంబులు వెలుంగఁ, బ్రబలు మగధలపద్మనాభప్రభుండు.

సీ. అపరిహాస్యంబుగా నన్యమతంబులయందు శంకఘటించునౌశళంబు
నలరానుకూల పాయసనిభాగంబుల నేకరీతిగ నిర్వహించుపటిమ
సకలార్థనాదిభాన మీశ్వరసమత్వము గ్రమంబునఁ దెల్పు తత్త్వసరణి
ఘనభర్తృహరిశతక్రతుత్రయంబునఁ బ్రతిశ్లోకంబునను వింతఁజూపు సొబగు

తే. మఱియుఁ జాటువులందు రామాయణాది
బహువిధగ్రంథములయందుఁ బ్రౌఢులెన్నఁ
బూర్వసిద్ధాంతపక్షము ల్వానఁగఁ జేయు
భళిర మగధలపద్మనాభప్రభుండు. 43

సీ. వరముతోఁ దుహినకందరముతో గిరిశేనూపురముతోఁ బచ్చకప్పురముతోడ
రసముతో ధవళసారసముతో శిరమహానసముతో సుషితమానసముతోడ
శరముతో మరుజాజిశరనుతో ముక్తేలసరముతో దేవతాసరముతోడ
భవునితో నజతనూభవునితో రేవతీధవునితోఁ గుముదబాంధవునితోడ

తే. దోడుసీడయి క్రీడించు వేడుకలరఁ, బ్రౌఢగావున మగధలపద్మనాభ
సచివమూర్ధన్యబహుదానజాయమాన, కీర్తికాంతాలలామ దిగ్విజయధామ.

చ. మగధలపద్మనాభునిసమస్తగుణవ్రజముం గణింపఁగా
నగణితనూట నూరకగుణాకరుఁ డంటిని దొంటివారలుక
సగుణుఁడు పద్మనాభుఁ డని సన్నుతిసేయుటె కాని తద్బహు
ప్రగుణగుణంబులు న్వరుసఁ బొయక యన్నియు నెన్న నేర్చిరే. 45

*

తే. జలధిమధ్యస్థుఁ డాతఁడు జలధితీర, వాసియితఁ డనునొకమాటువాసి గాక
పద్మనాభుండు మగధలపద్మనాభుఁ, డఖిలలోకానమున ననోన్యసములు. 46

ఉ. [1]కోసలరాజకన్యక యె కుంభినిలోపల వేంకటాంబయై
భాసిలఁ బద్మనాభుఁడయి ప్రాగ్రహవీరుఁడు పుట్టెఁ గానిచో
మాసము తార లగ్నము సమస్తశుభగ్రహవీక్షణంబు లాం
జై సరిచ్చువేళ నుదయంబగునో విబుధాళి బ్రోచునో. 47

మ. ధనదోదారుఁడు పద్మనాభ సచివాధ్యక్షుండు పత్నీంబుతో
ననఘూత్యుత్తమదొడ్లప్రతికులజుం డైనట్టిధర్మప్రథా
నునికాపూతమకుం జనించి బుధరాణ్మోక్షస్ఫురల్లక్షణా
ననియా రంగమఁ బెండ్లిమాఁడె మహిలో శ్రేష్ఠక్యం బవార్యంబుగన్. 48

సీ. పతిభక్తిచే నరుంధతి యుద్ధి యనవచ్చుఁ దను వ్రేలఁజూపించికొనకయున్న
దాక్షిణ్యమున శైలతనయ బోడనవచ్చు నీశవిగ్రహమున నెనయకున్న
ఱొంతిచే ధారుణి సరి యనవచ్చు ధాతను జేరి మొఱసెట్టుకొనకయున్న
మతిమహత్త్వమున భారతి సాటి యనవచ్చు బ్రజలనోళ్లకుసెల్లరాకయున్నఁ
తే. గాక యుత్తరధరాతలకాంత లెనయు, యంచు జనులెంచ నించితోదారగుణ
మణిగణంబుల కెల్లయై మనుముఖాబ్జరచితశశిబింబ మగధల రంగమాంబ. 49

సీ. ఏసాధ్వి [2]వనటిలో నెలదోఁటఁగని వజ్రినందనవని నిందనం బొనర్పు
నేయంబరెండ్లిండ్ల కిచ్చంపఁగా బ్రహ్మచారులు కఱవైరి జగతిలోన
నేతల్లి డిండిప నింపుతో భజియింప జనులకు మాతృవిస్మరణ మొదవు
నేయమ్మ దయఁ బాలువోయింపఁబురబాల రాయరారోగ్యభాగ్యములు గాంతు
తే. గట్టిలోకైకపావని యఖిలమూలగుణకపావని తటాకకోటిభాగ
సుప్రతిష్ఠితపావని క్షోణి వెలయు, రతీతమహీసురకుటుంబ రంగమాంబ. 50

ఉ. శ్రీయలమేలుమంగవలె జెన్నుగురంగమగర్భవార్ధిచం
ద్రాయితనేకదేశసచివాగ్రణికృష్ణసుధీవరుండు నా
రాయణమంత్రిశేఖరుఁడు రామవిభుండును వేంకటేశుఁడ
త్యాయతకీర్తిశాలు లుదయంబయి రాశ్రితకల్పశాఖులై. 51

సీ. శ్రీనరేశ్వరులకుఁ గోవెల లూరూర గట్టించె నేమంత్రి ఘనతమెఱయ
నాకాశినేతుమధ్యస్థపుణ్యస్థలుల్ సేవించె నేమంత్రి శివివెలయ
ఖ్యాతికెక్కఁగ దీర్ఘికాతటాకంబులు త్రవ్వించె నేమంత్రి తలుచుగాఁగ
సకలమార్గంబులఁ జల్లగా నడములు వేయించె నేమంత్రి వేడ్కమీఱ
తే. నతఁడు చెలువొందు నన్న దానాదిసకల, దాననిద్యాపరాభూతధనవిభుండు

1 కోసలరాజనందనయె. 2 పేరిటియెలదోఁట.

నూత్న దేవీప్యమానభానుప్రభుండు, నవ్యవిభవుండు నారాయణప్రభుండు. 52

సీ. అతనుండు మొదల మ్రాస్వారుడౌచుఁదే జెలు ంబునను సాటి నీయరాదు
గురుడును సర్వలఘుత్వ మొందుఁజేసి యాయతి సాటి నీయరాదు
రవిగడపట విశ్రాంబుగాంచుఁదేర స్థిర ప్రేమమున సాటి యరాదు
శారదాబ్దం బపనోబ్దం బగుటఁజేసి చిరకీర్తితో సాటి నరాదు

తే. సాటియే నేఁటి యొకపాపసచివుఁడు, వైరిరిగతగోత్రకి మచనవిభవ
భవతులాగో కి విస్తీర్ణసాంఘికీని, గస్తచింతావి తకి నా నాగ్యమునకి. 53

మ. అగధీరం గనునారనారాయ్యఁ బ్రపూరా గూసానబూసారిలో
కగవిశ్వేశ్వరు నన్నపూర్ణ నటచెంతం దు ని ఫ్నిశ్వేశ్వరు
స్నిగమస్తుత్యుని చేత్రపాలు మణికర్ణిం గల్గగాఁ జేసి విం
తగ సాధుశ్లీలదాత్రి భావనయనాదా గుంచుఁ గీర్తింపఁగన్. 54

శ. నిలోన స్త్రీమాట వి ని యన్న కొకసంత చెచ్చిన క్ష్మణదేవుఁ చెగడి
తనవిఁటిబ్రద్ద దిట్టెనటంచు నగ్రజుఁడాపించినట్టి పార్థుని హాంచి
యన్న పక్షముపారి నటుడించి తానొ పక్షపూ పుండరీకాక్షు నవ్వి
మునుదా గురుదోహమునకు లోనై గర్భ వనపఁ జేర్చిన లవుఁడెగడి

తే. హర్ష మొసఁగుచు మాఱుమాఁ డ వోఁటి
యన్న పక్షము దనపక్ష మై చెలంగి
బహుళసుకృతంబు లొనఁగూర్చి ప్రబలుఁ బద్మ
నాభుననుజుండు నారాయణప్రభుండు. 55

శా. ఆనారాయణమంత్రిశేఖరుఁ గనన్ త్రాభోగపాళీజగ
త్త్రాణుండౌ కురుగోటిమాఖ్యగరుకు న్రామక్కకుం బుత్రియై
తోనం దిమ్మయవీరరాఘవముఖుల్ ధోరంబట్టులై వర్తిలఁ
శ్రీనారిమణిఁబా లు వెంమ రిం చె స్వేచ్ఛకి ల్మించఁగన్. 56

తే. అసము వొసగంగ మతియు గాయసము చెలు
యార్యమాళికి నారాయణమ్మ కాత్మ
జాతయైనట్టి వరసమ్మ సమతఁ బొంది
మమతవరియించె నారనామాత్య విభుఁడు. 57

శ. తనమూశ్రితుల సంపదఁజూచి ధనధర్త ధనవాంఛ గల్గుటఁబట్టి తపముసేయ
నవిలాసము గనుంగొని సీఁదువెట్టెడు మూనాస్థుఁ తిరుమను చుక్కరనఁగ
వనదానజలవార్ధి గనియొక్కనస్యు గుల ఁపను కేరళములాఁడ
వనవైశ్యమునుజూచినవారణేంద్రుఁ డం వొరులతోఁ బన్నిధం బూసికొనఁగ

తే. బ్రబలు దేశాధినాథనబొబుసాహి, బూమిభర్త సుకర్ణాంబూనదాంబ
రాసమగ్రామబహుమానభాసమాన, నవ్యవిభుఁడు నారాయణప్రభుండు. 58

సీ. నీరాకరములెల్ల క్షీరాకరము లయ్యెఁ దరులు గీర్వాణతటిను లయ్యె
ధేనులెల్లను గామధేనువు లయ్యెను మ్రుగులకులు జెఱగంట మ్రోఁకు లయ్యె
నగములెల్లఁ దుషారనగము లయ్యెను బన్నగంబులు దొలిపన్నగంబు లయ్యె
మునులెల్ల నారదమునులై రి గగనవిహారులు భుజగేంద్రహారు లైరి

తే. యూర మగధలవంశకరత్నాకరాధి,నాథచంద్రాదినారాయణప్రథాన
చంద్రనిస్తంద్రతరకీర్తిసాంద్రరుచులు,గుంచి లోకత్రయంబాక్రమించుకతన.

తే. అనఘుఁడయ్యాదినారాయణార్యమౌళి,ఘనుఁడురాచూరివేంకటేంద్రునకుఁగొన
మకును సుతయైన తిమ్మాజమను వరించి,కనియె భాస్కరదాసారతనుజమణుల.

ఉ. హాటకదాతయూ మగధలాధిపకృష్ణనిదానవాహినీ
ఘాటముచేత నుబ్బుచును సర్వజనస్తవనీయత స్థిరా
ఘాటగభీరతాగుణము గాంచిన స్రుక్కుచునుండఁగాఁ జుమీ
పోటును బాటునంచు జనము ల్లణియించును వారిరాశికిన్. 61

తే. గరిమ నఱువదినాలుగుకళలఁబొసఁగి, యసఁగు మగధలకృష్ణమంత్రీంద్రవదన
మునకుఁ బదియాఱుకళలోఁ దనరునబ్జమండలముజోడె పాదాభ నుండఁగాకి.

సీ. అమరంగఁ దా నంబరము గప్పుకొనుట్లు కవులకీర్తఁడు మేఘుఘనత యుంత
తానుఁ దత్కీర్తికల్దాల్పు నవ్వసుధీడు పాథోధినాథుని ప్రభుత యెంత
గంధంబు గను నోసంగదు ద్విజశ్రేణికిఁ గల్పవృక్షము కల్పకత్వ మెంత
సుమనోవితంసనూచును బుణ్యజనుల శీ దనిమిషేంద్రమణిరాతన మదెంత

తే. భువిఁ జతుర్విధశృంగారములు సమిత్ర, బంధుకవిధీరజనముగాఁబొగ్డిమీఱఁ
బూను మగధల కృష్ణప్రధానభాను, నిరుపమాదార్య లీల వర్ణించువేళ. 63

మ. తిఁపం గర్ణుఁ డపార్థదాతయె యపాత్ర త్యాగిమూర్ధన్యుఁ డా
బలి వ్యర్థంబగు గర్వకంబుళలీయింప నేసెఁడుం దారవో
తలమాత్రంబు ధనంబొసంగఁడు గదా తద్దానము ల్లెత్తునే
యలఘు ప్రౌఢిమఁ బద్మనాభఘను కృష్ణామాత్యుఁ గీర్తింపుచోన్. 64

సీ. రాజరాజసుహృద్ధరాజరాజముఖవిరాజరాజన్ముఖ ప్రభల నేలి
పారిజాతకపారిజాతరిపుద్విపారిజాత[1]శ్రీలబ్రతిష్ఠటించి
హరికాండగంగాలహరికాండఁకులేంద్రహరికాండపీఠుల నతకరించి
ఘనసారశారదఘనసారసజలాహఘనసారకాంతులఁ గడకుఁదఱిమి

తే. కలశజలనిధిహలధరజలజహితుహిన, విమలమలయజసురగజవిశదకమల
కుముదసముదయధవళిమరమణఁదాల్చి,యిసఁగె మగధలకృష్ణమంత్రీంద్రుకీర్తి.

సీ. తల్లిదండ్రులు ముకుందద్రోహు లంచును బాథోధిలోపలఁ బ్రభవమొంది
పాథోధిలోపలఁ బ్రభవింపఁ బంకజాతావాసయై క్షితి నవతరించి

---

1 శ్రీలనషటించి.

క్షితిజయై పతివివాసితయాట వలన వైదర్భభూవిభున కావిర్భవించి
వైదర్భియై మహీవరుల సన్నిధిని గోపాలకబాలకాపహృత యగుచు
తే. వేనుకడ వసములచేఁ గొండవీటి సిద్ధి,రాజమనుకనకాంబగర్భమునఁ బొడమి
కృష్ణనిభుఁడైన మగదలకృష్ణవిభునిఁ,జేరి కొదలేక తనరు లక్ష్మీమ్మగాఁ. 66
తే. గుణసముద్రుండు గణుతింపఁ గొండవీటి, సిద్ధిరాజేంద్రుఁ డెల్ల నశీతకరుఁడు
లక్ష్మి లక్ష్మమ్మ సౌభాగ్యలక్షణములఁ, గృష్ణదేవుఁడు మగదల కృష్ణవిభుఁడు. 67
ఉ. నారసమాసి యేమిసురనాథ విశేషములేమి వింటిరో
సారసగర్భుచెంగటను శారద లేవట యందు నిల్చెనో
యారసిచూడుఁడా మగదలాన్వయదుగ్ధపయోధిరాజమం
దారము కృష్ణమంత్రిరసనాస్థలి నిల్చెను యుక్తమే కదా. 68
సీ. శ్రీవిరాజితుఁడైన సిద్ధిరాజేంద్రుఁడు శ్రీకృష్ణదేవుని చెలువు గుల్క
ననిశోంబు రుక్మిణియై మించుకనకాంబ భోజమహీరాజపుత్రిఁ బొలఁ
గులరూపసౌభాగ్యగుణములఁ బెద్దయా గోనాంబ రతిదేవికోపుచూప
[1]నాశ్రితదోషపహరుఁ డైనయెల్లన యనిరుద్ధవిఖ్యాతి ననుసరింప
తే. భామినీజనమోహనాంబకవిలాస, వైఖరుఁ గాంచి మన్మథుఁ డెఱఁగఁ జెల్లఁ
గొండవీటికులాంభోధికువలహితుఁడు, మత్స్యహీశ్వరుఁ జెల్లనామాత్యవరుఁడు.
సీ. శ్రీరామచరణారవిందైకకింకర్యతత్పరరంజనుఁడు రామదాసఘనుఁడు
దాక్షిణ్యనైపుణ్యరక్షితానేకసత్కవితంతి శంకరదాసుమంత్రి
యనవద్యహృద్యవిద్యాప్రౌఢి బన్మగర్భశిఖిండు బన్మనాభప్రభుండు
నలకూబరజయంతనలవసంతలతాంతసాయకాకృతి రంగశాయిసుకృతి
తే. వివిధరాజద్గుణకదంబ వేంకటాంబ,నుత్యనయశాలి రఘుపత్యమాత్యవేళి
ధన్యజనమాన్య సీతాభిధానకన్య,జనన మొందిరి కృష్ణధీసచివమణికి. 70
సీ. దేవిదేవరఁ బోలి భీవిమై వర్ధిల్లి తల్లిదండ్రియు సంతతంబుబ్రోవ
శ్రీరామముననుసరించిన లక్ష్మణునిభక్తి సహాజుండు సౌభ్రాత్ర సరణి నెఱప
హరినిఁ జెందినలక్ష్మి కరణి సద్ధర్మిచి చిత్తానుగుణశీల చెలువుచూప
జలధిసంతానంబనలువున నుదారకలితమైపుత్రవర్గంబు మెలఁగ
తే. నల్లసోభరినడవడి యైనసేసి,కెనయెయంచు జగజ్జనంబెల్లఁ బొగడ
సిద్ధసంకల్పుఁడై సుకృశ్రీలచెలయు, కృష్ణవిభుఁడు మగదలకృష్ణవిభుఁడు. 71
సీ. చంద్రికపూపన్నె జలుగురుమాలుపై జాతిమిన్నుల తురా చౌకళింప
నగుముద్దుమోమున మృగనాభి తిలకంబుగులుకుడి ల్సిరులుముంగురులనెరయఁ
దళుకుఁగీరీటిపచ్చలకు బోడై తేట నునుపాలకాయయెంటులు పొసంగఁ
గమికెడుముత్యాలకంఠమాలికఁగూడి నీలంపుదుమ్మెదతాళి మెఱయఁ

1 నాశ్రితదోషహరుం డగుచిన్నయల్లన.

తే. గుందనపుఁదళ్కు సెఱపూతగంధ మమరఁ
దగటుఁచెఱుగులఁ జెంగావి సొగసుఁజూపఁ
జిల్క సామ్రాణి లేజివడిరుఁ గేరు
కృష్ణమంత్రీంద్రుచెలువు వర్ణింపఁదరమె. 72

మధ్యంతములు.

క. ఈదృశగుణహారునకును, దాదృశనయమార్గనంతత వితరునకుఁ
స్త్రీదృఙ్నవమారునకుఁ, సౌదృగ్దనవినుతభక్తజకుమారునకున్. 73

క. ధీరునకుఁ గీర్తిఘటజల, ధీరునకుభుజప్రతాప ధృతసర్వధరో
ధీరునకుఁ బాలితాశుల, ధీరునకు సుధారసోన్నతీధీరునకున్. 74

క. సకలకలాపానునకు, సుకవికలాపావనునకు శ్రుతిచాతుర్య
ప్రకటితధీరక్షణునకు[1]ఁ, బ్రకటితధీరక్షణునకుఁ బద్మాక్షునకున్. 75

క. ధృతిబంధీకృతనానా, మతిధరశంకాశథాయిశైలంఖీతమదో
న్నతగజపూర్ణాంగణునకు, రతిరాజ సమానరూప రమ్యగుణునకున్. 76

క. చరణానతశరణాగత, భరణాతతకీర్తిత్వత్పాత్రునకు సదా
భరణాయితకరుణాయత, తరుణాయత విమలకమల దళనేత్రునకున్. 77

క. మగధలకులధన్యునకుఁ, జగదేకవదాన్యునకు ద్విషద్ధరణీభృ
ద్విగధిపమూర్ధన్యునకుఁ, జగతీమాన్యునకు వినుతసౌజన్యునకున్. 78

క. భద్రశ్రీమిహికాసిమ, భద్రశ్రీసరకరాబ్జషణిప బిడౌజో
భద్రశ్రీకంధరబల, భద్రశ్రీనిధియశోవిభవభద్రునకున్. 79

క. ఇంద్రశిలాతంద్రకళా, సాంద్రవిలాసాభ్యకనకసౌధోన్నతికిం
జంద్రమణీరుంద్రఘృణీ, చంద్రగృణీకరణచంద్రకాలాతతికిన్. 80

క. మంత్రియుగంధరునకుఁ బర, [2]మంత్రికృతాంతునకు దినిజమంత్రినిభునకుఁ
మంత్రిశరచ్చంద్రునకు, న్మంత్రిమృగేంద్రునకుఁ గృష్ణమంత్రీంద్రునకున్. 81

వ. ఆర్యుదయపరంపరాభివృద్ధిగా నేరచియింపంబూనిన రసికజనకంఠాభరణశ్రీకృష్ణ
రాయతారచరిత్రమహాప్రబంధపవిత్రముక్తాదామంబునకు విచిత్రకథా
సూత్రం బెట్టిదనిన. 82

1 ఆకలంకయశోవికాశతారాధ్యునకుఁ. 2 మంత్రివిభాకరునకు.

దశావతారచరిత్రము.

కథాప్రారంభము.

రమణాంగుష్ఠశిఖరింద్రమథితావరణపయోధిజసుధారస మనంగ
భువనరక్షణసదాశసిద్ధయోగీంద్రసంభృతసిద్ధరసం బనంగ
భూరిమేఘాళివిస్ఫుటపత్రపుష్పాళిందపూరితమరంద మనఁగ
ధరణీధూమహీధరపయోధరభాగలక్షితశ్రీమచ్చేం బనంగఁ

తే. దనరు గంగాతరంగిణీతటమునందు, వెలయుఁ ద్రిభువనవిఖ్యాతవిభవవిజిత
దేవతాపురభోగవతీపురము, మాపనానాపురము హస్తినాపురంబు. 83

శా. శ్రీకారామామణిహారవల్లు లన గంగాకూల్య లేపారఁ ము
క్కొరుంబంకుల బ్రహ్మకన్యసస్యములు రంగొందఁ బ్రభ్మనూత్నీరపా
నాపూర్ణోత్తమసత్త్వహస్తిహయముఖ్యంబు ల్గను న్వాహ్నవీ
తీరావాసపవిత్రులై ప్రజలు నెంతే నుంతు రప్పో లిలన్. 84

ఉ. అప్పురిగొప్పయప్పురిగలందు వసించిన ముగ్ధకాంత లీ
యొప్పెడిచందమామ కిని యొప్పగ తప్పని పైటకొంగుఁ బ
ట్టప్పక రాచిమూచి తమునవ్వెడి ప్రేమలహాసకాంతులే
యప్పుడుఁగప్పు గప్పినఁ గృతార్థులమంచు హసింతు రెంతయున్. 85

చ. ఎలమి విమానమెక్కి చరియించుచు నంబర వీథిఁ జెచ్చెరం
బలుఁకను రంభఁ బిల్చి పురమంత్రులి మేడలపైఁడిబొమ్మలం
[1]గలసియటుంపకున్నఁ గలఁకి న్నలకూబరుఁ డేమి నేరమే
పలుకవె యంచు బొమ్మచెయిపట్టిన రంభనగుం గిలాకిలిన్. 86

చ. శతమఖువారణేంద్ర మతిశ్రీ నిజాకృతిఁజూచి కొమ్మలఁ
రతనపుఁగోటఁగ్రుమ్మినను రాలెడుకెంపు లగడ్డలోఁ బడం
జతనముమీఱ నెత్తి కడుసంతస మొప్పఁగ నెత్తిబన్నఁగ
ప్రతతులు దాల్చుఁగాక మఱి పాములఁ బుట్టవె జాతిరత్నముల్. 87

ఉ. పట్టణమధ్యభాగపరభాగమణీమయమందిరంబులం
గట్టినచెక్కపుందనులు గాడఁగ బెజ్జమువుట్టఁ దమ్మిపూఁ

---

1 గలసియటుంపకున్నఁ.

జుట్టుములోనఁ గానియెడ హూరులు నాకము: జేరఁ బోవఁగా
బుట్టుట యట్లు తోఁప పరిపూర్ణ నిశేశ్వరమండలంబునన్. 88

ద. శుకముఖ్యాప్తజనశ్రుతత్పురవనక్షోణీజపాళీల
ప్రకరస్యందరసైకతుందిలితమై పాథోధిబృందంబుథా
త్రికి వర్షించును గాక యున్న లవణాబ్ధిన్నీరముఁ గ్షోలివా
ర్షుకము ల్దియ్యనిసీరముఁ గురియునే చోర్యంబుగా నెవ్వగన్. 89

సీ. ఒకనటుండేఁగాలు నకలంకవేదశాస్త్రనిరూఢి బ్రహ్మ పదగ్గరింప
నొకకాసుతుండెఁ గాలు నుద్వేలకీర్తిప్రభావులఁ గదిసి కప్పములుగొనఁగ
నొకవైశ్యసుతుఁడెఁ గాలు లుసనంపకలఘనాధిపునాధిపత్యమై త్రికిని బొనుప
నొకశూద్రసుతుఁడెఁ గాలు లుర్వీశులఁ బెల్ల బహుసన్యమయముగాఁ బాయరునేయ

తే. నొకరథమునాలుఁ గనకాద్రి కొడ్డు సూప
నొకగజము చాలు దిక్కరిప్రకర మెదుర
నొకహయము సాలు రవిహయాత్యుత్కటగతి గన
నొకభటుఁడె చాలు రుద్రుతో నొగయ నచటు. 90

చ. ఎక్కుడు మోహవృష్టి గతినిచ్చుఁ గలంపక వచ్చి వేఁడినం
జక్కనివాఁడు గా ఁగనుచుఁ జక్కెరవల్లుని మెచ్చ వన్నచో
నక్కడి వారకాంతనుఁ గయంకము వారి విటాళిచంకము
న్నిక్కము సన్నుతింప నఁ గీరజగర్భున కైనశక్యమే. 91

గీ. అప్పురంబున నధిపతి యై ధరిత్రి, పాలనమొనర్చు నేఁ తచ్చరిత్రమునను
భూమినీజనమోహనపారవశ్య, మృదు తనుమేజయుఁడు జనమేజయుండు. 92

చ. ప్రతిదినమును బ్రభాతమునఁ బాఁకగీతు లీసనిద్రు డై
ప్రీతిసురపాళితో నరిగి చెంత నొసంగెడి నంలో సమం
చితమతి సిద్ధకృత్యము ల శేషముఁదీరిచి గాఁగపంకజ
ప్రతతులఁ బూజసేయు నరపాలుఁడు కృష్ణ నవిష్టుఁడై చనున్. 93

తే. ఆమహీపతి యొకనాఁ డహర్ముఖంబు, నందు నిప్పుడకరణి జాహ్నవిని సత్య
కృత్యములుదీర్చి నగరికి నేగుదెంచి, కొలువుసింగారమై కంతు చెలువు మెఱసి.

సీ. నిండు-గొల్వినను గూర్చుండ ధర్మజుఁడోడఁ గాక్యము చెల్లెనెడఁగౌరవంబు
దుర్యోధనాదు లాందోళ మొందఁగ విశ్వరూపంబు సూపఁడుప్రోక్షణనము
సంగరంబున ధనంజయరథస్థాయియై ధరభారశ్వనుఁ బట్టుగంటి నినము
వైరాటిసూతికాద్వారంబునను జక్రహస్తుఁడై గాఁచిన యట్టి మహిమ

తే. లెలియ శ్రీకృష్ణమూర్తి ఱంతించినట్టి, కొలువుకూటంబులోపల నలువమీఱి
భద్రపీఠికఁ గొల్వుండెఁ బాండవాన్వ, యుండు జనమేజయక్షమాఖండలుండు.

వ. అయ్యవసరంబున. 96

శా. శ్రీశంపాయతలోచనాకమణిచారిత్రాపగాసంభవ
శ్రీశైలంబగుధాతురాగజటలున్ శృంగారనిష్యందసం
కాశప్రక్రియ జస్నదంబు లతివక్షస్ఫూర్తిశోభిల్లగా
వైశంపాయనుఁ డేగుదేర భరతద్వాంబునం జూచుచున్. 97

క. దొవాడిక వసుధాధిక్కుఁడు, వేవేగ నచ్చి విన్నవించిన గురునిం
దేవేంద్రుఁ డదుపకొనుగతి, భూవరశాసనుఁడు వినయమున సత్వరుఁడై. 98

గీ. సావిదల్లులు చేరిసమ్రాయనఁగద్దె డిగునంతలోన దుంకరుడిడిన
నెఱసంచుచంద్రుని యుచక్రపు రామ్మ చిక్కిరంతంపు పాదులు దొడిగి
పాండ్యుఁ డిడ్డముట్టు పావమ వుఁగున లాటభూభర్త గాలాంజిప్రూన
రండుమూఁ డొనరించి కర్ణాటపతిచేతి పానడం బపియొత్తి పసిఁడిసరిగె

తే. చలువకప్పురవిలేపాటు వెలయ రాజసమున నెదురేగి యల్లంతశయమీంద్రుఁ
గాంచి శైకంయను బాదుకలును వలి,హర్షభయభక్తినయంబులతియొల్ల.

క. గోత్రప్రగలు నోడుప్రచు, గోత్రేంద్రుఁ డపరోవిభి ప్రకుంకుమకంకా
చిత్రితశాత్రీతలుఁ డై, తత్రభవన్మాని ట్పనంబులకెరఁ గెన్. 100

ఉ. గాజితాప్లాంగవజ్రచ్ఛటాచకచకల్ ప్రాంగణీ ప్రక్షోణ నాంబుపులు గాఁగ
గమనీయతారసూక్తికశ్రేణిధళధవళల్ నవకుందసుమచ్ఛాయనంబు గాఁగ
నిర్దోషసీమాశిక్యళినిగ లల్లంబరధూపధూమములు గాఁగ
రమణీయతరపద్మరాగ భరద్ధగద్ధగ్ధ లులువొందు సీరాజనంబు గాఁగ

తే. భ్రమరఝంకారమాన్వితా ప్రసవదామ, సుమనసం బుపహారమై సొంపుసింప
మనుజపతిన్న మున్ను న్నెళిగూర్చి, గతానిషణ్ణుఁడై బూజావిధాన మొసఁగ.

చ. "శ్రీరస్తుకీర్తినాథ నీ" యని మున్నశ్రేష్ఠుండు విన్పఁగా
నారాజన్యుఁడు లేచి [1]సంభ్రమముతో నన్మానసచ్ఛాయశి
న్నారాజన్నతపీఠికై నునిచి యర్ఘ్యం బాదియా పూజచే
సారాధించి ప్రహృష్టసూనిమని భవ్యం మన్యచి త్తుఁబునన్. 102

మ. వ్రతితిగాకా భవత్పరాక్రమ మపారక్షోణి బవిత్రమయ్యె నా
యుతనము మమ్ముఁగాఁబ్రోవఁగ నృకార్థుఁడనైతి ఫలించె నింక నా
మతనము లెల్ల నాంతరతమోపహసూరులుఁగాఁ మీరు సం
తతశుభదాయకంబులు రహా నుహదాశమనంబు చెయ్యఁ గన్. 103

మ. శతవర్షంబు లఖండదివ్యతనులై సామ్రాజ్యసంపన్ను లై
సుతులంబౌత్రుల మిత్రులం గసి కడుఁ శుద్ధాత్ములై యంగనా
జాతసనా మోక్షము గాంచనేరి సులభోపాయంబు నాకానతి
చ్చి తగఁ ధన్యునిఁ జేయు మీ చరణము ల్నేవింతు మాసీశ్వరా. 104

---

1 సమ్మదముతో

తే. అవినఁ బిఱునవ్వు నవ్వి యమ్మునివరుండు, త్థ్యారమణ యైహికాముష్మికంబు లింత
సులభము లై యైన విసిపింతుఁ దెలివిగాఁగ,నప్రమత్తుండవై విను మాకరమున.

ఆ. మేదినీశ వినుము "నావృత్తముపతిష్ఠ, తే" యనంగఁ గర్మవృష్ఠత లేక
యిహసుఖంబు గల్గునెట్లు "జ్ఞానాన్మోక్ష",మనఁగనజ్ఞుఁ డెట్టులందు ముక్తి. 106

క. గుణజలనిధిగహనా "క, ర్మణ్యేగతి" యనంగ సులభమాకర్మము దా
రుణము "శకో ముక్తో" యని, గణుతింపఁగ నెటులు ముక్తిగల దన్యులకున్.

తే. కానఁ గర్మంబు లాత్మవిజ్ఞాన సరణి
దుర్లభములు విశేషించి దుష్టమైన
కలియుగమువేళ నెటువలెఁ గలుగు నైన
నొకయుపాయంబు దెల్పెద యుక్తముగను. 108

ఉ. కృష్ణవతారావతారములు కేవలభక్తిని విన్నసజ్జనుల్
జిష్ణుసమానవైభవము జెంది యిహంబున నంతమీఁదటఁ
వైష్ణవధామమొందుదు రవశ్యము వశ్యము సుమ్ము రెంటికిఁ
గృష్ణకులేన యన్న నృపకేసరి యంతయు సంతసంబునన్. 109

తే. పద్మనాభుండు పాండవపక్షపాతి, యందు నిక్కంబి విజయునకునుఁగు గానఁ
దత్కథలఁ జెప్పి విందుఁ గృష్ణావతారపూర్వకముగ వినిపింపు మవతారకథల ననిన.

శా. శ్రీకల్యాణగుణంబుల న్సమతచేఁ జెన్నొందియు న్భక్తకా
మౌకౌశల్యముఁ దెల్ప ధర్మసుతరాజ్యశ్రీయతుం జేసి యం
తే కుంతీసుతపక్షపాతి యనుఋత్విక్పూర్తివ ర్తిల్లు నా
శ్రీకృష్ణుండు కృపాకటాక్షమున రక్షించు స్వభక్తవ్రాతమున్. 111

క. ధరణీశ కృష్ణావతారంబు మున్నుగా వినిపింపు మని పన్ని వేఁడినాఁడ
నవతారములలోన నాకృష్ణచరితంబు గణియింతు రందు నొక్కటిగొ బుధులు
బలభద్రచరితంబు దెలిసినపిమ్మట నుషివెనఁ బదనుజన్మనిచరితము
మానసం బలరార మత్స్యకూర్మవరాహనారసింహావ్యవతారకథలు

తే. వినుము క్రమమున వీనులవిందుగాఁగ, వీసమంచితభక్తికర్పింప వశమె
తపముఫలియించె జన్మంబు ధన్యమయ్యె,నలిగె భాగ్యంబు శ్రీకృష్ణకథలు దెలుప.

క. ఆని ఫలకాంక్షరములు మై, దనరఁగ మోదాశ్రులొలుకఁ దన్మయచిత్తం
బున నలరుచు వైశంపా,యనమని దెలుపంగఁ దొడఁగె నధిపతి వినఁగన్. 118

౧. మత్స్యావతారకథ.

సీ. పంటవాల్గంటి గబ్బిగుబ్బలఁ జెలంగు, తళ్కుఁజిగిచిల్కపచ్చచాతాళిఁ బోలి
పచ్చగండఁడు వైరుల నిచ్చమెచ్చు, చెచ్చుచొచ్చుగద్రావిడదేశ మధిప. 114

క. ఆదేశము సురపురవిభ, వాదేశము నృపతివితరణైశ్వర్యశిత
శ్రీదేశము కలుషానీ, కాదేశము నెగడుఁ బొగడ నలవియె యందున్. 115

సీ. సతతంబు నభ్రంకషంబులై కనుపట్టు ధాన్యరాసులఁ జూచి తలఁకియేమొ
జపతపస్వాధ్యాయ చతురులై తగుమహీసురులధైర్యముఁజూచి స్రుక్కియేమొ
వైఁటచా లెఱుఁగక ప్రబలుద్రావిడవధూకుచకుంభములఁ జూచి ఖిన్నయేమొ
యభవనియాజ్ఞ వింధ్యాద్రి మెట్టిన కుంభసంభవునాగతి జడిసియేమొ

తే. కాక భూపాలదేవాలు కఱుకువాలు, కఠినశితరోటినోతరోటిఁగాఁ దలంచె
నేమొ లేకున్న నచట మహీధరములు, పోక లంకైనఁ గూడసూపఁబోకయున్నె.

ఉ. సాలములో యనంతగురసాలసులం బరిపాకలీలచే
రాలు మెఱుంగుముత్తియపురాలు ఖగంబులగుంపు దోలఁగా
యేలలుగంగ వానిఁగని యేలలువాడుదు రందు నధ్వగు
ల్బాళిగొనంగ శాలినపాళికహోకబాలికామణుల్. 117

ఉ. బాలరొ పుప్పమంజరులపై భ్రమరంబులు వ్రాలె నధ్వగా
వ్రాలినచో సుపద్రవకరంబులు గావవి వాని మాన్పఁగా
నేలని నేర్పుమీఱ వచియింతురు పల్కులఁ దేనె లొల్కఁగా
వాలికశాలికామణు లుదంచితశాలివనాంతరంబులన్. 118

శా. శ్రీమత్తాపసదేవవల్లభుఁడు లక్ష్మీనాథపాదాబ్జసే
వామాహాత్మ్యభ్రమరంబరాతినృపదివ్యభ్రూకోటీరకో
టీముక్తాయిత వామపాదనఖకోటిజ్యోతిసత్యవ్రత
శ్రీమానిన్యధినాథుఁ డొప్ప స్థిరకీర్తిన్ రాజ్యకాక్షేయుఁ డై. 119

సీ. తనప్రతాపము సముద్దండశాత్రవకోటి గడిసీమఁ దోరణకట్టికొనఁగఁ
దనకీర్తి బహుసముద్రద్వీపములుదాఁటి చక్రవాళాద్రిపైఁ జొరకలింపఁ

దనకటూటము దిగంతరయాచక శ్రేణి రూఢికెక్కఁగఁ గుబేరులనుజేయఁ
దనచీటి యట్టిది క్తులేలు వేల్పు [1]రాజులపాగలం దురాచెల్పుచూప
తే. నతఁడు చెలొ్వందుఁ బరకరీటాగ్రఖచిత, పాకభిన్నీలమా క్తిపద్మరాగ
షట్చరణచక్రచక్రాంగచక్రవాక, యుగపదాశ్రితపాదాబ్జయుగళుఁ డగుచు.
క. ఆసత్యవ్రతభూవర, శాసనుఁ డొకనాఁడు వేగుజామున ఘనగ
ర్జాసమసమధికపంది, శ్రీసూక్తుల మేలుకాంచి చిత్త మెలర్పన్. 121
క. హరి మదిఁదలఁచుచుఁ బ్రాతఃకరణీయ చిత్ర విబుధగణసంయుతుఁ డై
స్వరధిపసిభ వైభవభా, స్వరత న్నవావాహమెక్కి చనఁ జన కైదుటన్. 122
క. హేళికులాగ్రణి యగునృప, మౌళి గనుంగొనియె ధరణిమహిళాస్తనో
మాలిక పోలికఁ బగుకృత, మాలిక యనునదిని మద్బ్రమద ముదయింపన్.
క. కనుఁగొని హరి పగి విబుధుల, రని కొనియాడుచును వింటిరా యీతటినిం
గనుఁగొను పుణ్యుఁడు మిక్కిలి, కనుఁగొను నెన్ను దుట నెన్నఁగాఁ దరమగునే.
క. కృతమాచరించు భూరిసు, కృతమానిన భాగ్యశాలికిం గలుగుం దు
ష్కృతమాలిక నడంపంగఁ, కృతమాలిక మునుఁగ దొరకునే యన్యులకున్.
తే. అనుచు ననుచు ముచుంబున నంబుజాప్త, నిభవిభుఁడు మేదిసీవిభుఁ డభిమతార్థ
దాయి తటినికిడ్డి హృత్తటిని భక్తి, పూర్ణతరముగ సంకల్పపూర్వకముగ. 126
క. మజ్జన మొనరించెను ధి, మజ్జననుతు లెసఁగ నృపతిమహి మహితముగా
మజ్జననము గావింపు న, మజ్జనసీ తటిని యని సమంజనభక్తిన్. 127
తే. మజ్జన మొనర్చి యిటులన మ్మనుజవిభుఁడు, కాల్యకరణీయములు దీర్చి గంధసింధు
రజుసైంధవపృథుహేమరథసురొమ్ము, లెలమి నెలనంక వడవంక బలసికొలువ.
తే. నగరికేతెంచ నిట్టు లన్వహము తటినిఁ
గాల్యకరణీయములు దీర్చుకతన నతని
మదిని వైరాగ్యమొసఁగ సామ్రాజ్యతంత్ర
ములకుఁ దనమంత్రులనె స్వతంత్రులనుజేసి. 129
క. కృతమాలికాతటంబున, క్షితిపతి సలిలాశయగుచుఁ జేసె న్నపమా
శతమఖముఖబర్హిర్భుఖు, లతివిస్మయమంద మాధవార్పితబుద్ధిన్. 130
క. ఒకనాఁ డుదయక్షోభ్ర, న్మకుటస్ఫుటపద్మరాగమణిసా దినినా
యకుఁ డలరనృపతి మురభం, జకునకు నర్ఘ్యంబొసంగు సమయమునందున్.
క. నునుగరులు దళుకుమీసలు, మునుముంగుర్లు కన్ను దోయి మిహిరసంనవుం
దనువుంగలయొకమీనము, వనయంజలిఁ దవుల నృపుఁ డుదకము నిడిచెన్.
క తనునటుల నీటఁద్రోచిన, గని మీనం బనియె రాజ కారుణ్యుఁడవం
చును నిన్ను నమ్మిచేరితిఁ, జనునే నట్టేటఁ దోయ శరణాగతులన్. 133

1 చెల్వనశ్రీలపాగలఁ దురాచెల్వు.

సీ. శ్రీరామచంద్రుఁడు చేపట్టఁడాయెనా శరణుఁజొచ్చిన విభీషణునిఁదొల్లి
శిబిచక్రవర్తి రక్షింపఁడే మునుపన్నుఁ జేరినపక్షి దాక్షిణ్యగరిమ
నచ్చుభల్లముఁ బ్రోవఁడా తొల్లి బెబ్బులిపాలుగాకుండ నృపాలసుతుఁడుఁ
దనశరీర మొసంగి పనచరునొక్కని భయగావదే కపోతంబు దొల్లఁ

తే. గాన శరణాగతులఁ బ్రోచుకంటెఁ బుణ్య, మేదిమేదినిలోన నన్నేది యింక
నాదిరాజన్యకర్తలఁ బ్రోది సేయు, భర్ష గుణసాంద్ర సత్యవ్రతక్షితీంద్ర. 134

క. సకలం బెఱిఁగినయాదిమ, శకులం బటులసిన రాజ చంద్రునిచిత్తం
బకలంకమయ్యు నించుక, వికలముగా నిట్టులను సవిస్తయుఁ డగుచున్. 135

మ. శరణన్న న్నిఁడ సిన్న నేను శఫరీ సామాన్యబుద్ధి న్నిరా
దరతం దోరిచితి వేళగామి నిదియే తప్పంచు నీవించి ని
ష్ఠురతం బల్కితి పాడియే దెలుపుమిచ్చో నేభయంబయ్య న
న్నురణిందం బనియేమి నావలన రక్షాసిద్ధి సీకెట్లగున్. 136

తే. అనుచుఁ బలికిన జనపతి మనుచు వేఁడ్కఁ
బెనుచువాలుగ మేలుగాఁగనుచు ననియు
నుదకమునఁ ద్రత్తరింపుచు నున్న నన్నుఁ
జూచి భయమేమి యనుటగా చోద్య మయ్యె. 137

సీ. కూర్మికిఁ గూర్మిచేకుఱునె నోరికిఁజక్క నెగడుమున్నెగడుపై నెగిడుచుండ
మొసలికి మొసలియే చెసలఁ జేరఁగఁ దగు సాములబొములఁ బడుట కడిఁది
కర్కటిమర్కటగాదె పట్టినచోటు గప్పలుగొప్పలులపు మ్రింగ
బకము లంబకములెప్పటికి మాపైసిల్పు మీలమున్నులు ముచ్చులేల విడుచుఁ

ఆ. గన్నతల్లికిన్నఁ గరుణలే దొకవేళ, బట్టిపట్టి తివియుఁ బొర్థివేంద్ర
గండకముల కిట్టిగండము ల్గలఁగకే, మనఁగవచ్చు నెట్లు మనఁగవచ్చు. 138

తే. అటులుగాన నిరంతర ప్రాప్తశైత్య, తరళతరచారిధార సాఁపినలుసయు
మీనుపిల్లలజన్మంబు మే లనంగఁ,బడున పరికింప విపములో బ్రతుకు గాదె.

క. కాన నిరుపద్రవంబగు, చో ననువిడిపించి తెని సులభముగాఁ జే
కోనగు నాచంద్రార్కం, బై నసుకృత మసిన నృపతి యతివత్సలుఁ డై. 140

తే. అధికనైష్కృతివృత్తి మస్మథునిఁ గెలిచి, డ లుగైకొన్న జోళమండలవిభుండు
డాసి యన్నది యుదకమండలములోనఁ,గలకు మీనంబు దనకమండలము సేర్చి.

సీ. తనయాశ్రమమున కల్లనఁ దెచ్చి రాజర్షిపల్లభుఁ డాశ్రమమెల్లఁదీఱి
సతతపయోధారసమగ్నుఁడై భూమిలో నేఁటఁ బెంచినవారి బూటఁ బెంచె
ననుమాట నిజముగా నెనరుతోఁ గాపింప శిశుకమారాత్రిలోఁ జిత్రముగను
మెండుగా బలిసిభూమండలాఖండఁ కొండిక కుండికనుండఁగూడ

తే. దింతనిర్బంధమైనచో నెటులనోర్తు, నింక నొండొరుకవిరివియా నెడవసింపఁ
జేయు మెందైన నంచైన చింతదీఱి, విశ్రమించెద నన్నఁ బృథ్వీపరుండు. 142

ఆ. గండకంబు వేఱుకడ వసింపఁగఁజేయు, మన్నమాట గడవ కాత్మణంబ
కడువశేంవదుండు గావున నొకగొప్ప, కడవలో వసింపఁగా నొనర్చె. 143

క. ఘటిఘటియించిన రెండవ, ఘటనే యండజము ఘటినిఁ గఱచి బలీసియా
ఘటమున నుండుటకుందు, ర్ఘటమై యున్నది యటంచుఁ గడుదినంబై. 144

ఆ. మీన మడుగుటయును మేదిసీంద్రశతంస, మడుగులకును బ్రేమ మడుఁగుఁ జేయు
నఖలధీవరజన మడుగు గానఁగలేసి, మడుగులోన నించె మహిమమించ 145

మ. మడుగు న్నిండఁగనిండి మండకమనుఁ ద్రొమ్మండలాధీశ యి
క్కడ నుండం దరమే జడాశయము యోగ్యంబౌనె నావంటి యె
క్కుడురూపంబున మించువాని కిటఁ గైకోయ్య విస్తారమా
కడ సిల్పం గడవయ్య యార్తజనరక్షాదక్షదీక్షానిధీ. 146

క. నావుడుఁ గడువిస్మయమున, భూవరుఁడొండొక ప్రదేశము మదిఁదలఁచుచు
న్వేవిధముల నిరవేతగు, సీవేళకటంచు నిశ్చయించి రయమునన్. 147

మ. అలరించె న్లవణాంబుధి న్మొదట నే యారారశుద్ధోదకం
బులవార్ధి న్గడవై చె ధాత జడధీ ద్భూతుండురా యంచులో
కులు నిందింపఁ గలంగి యన్నలువదిమ్మొలంకపోర్మిచ్ఛటల్
గలయం దజ్జలరాశిముందిడెనొగాఁ నొప్పు గాసారమున్. 148

తే. చేర్చి సుఖముండు మనిన రాజవమనియె, సదయు రాజవతంసునిఁ జన్ను తింప
నల్ల రాజీవగర్భున కైనఁ దరమె, శ్రితనరాధీప ద్రవిడధాత్రీకళత్ర. 149

క. అని పొగడుచు నొకదినమున, ననిమిషకులచక్రవర్తి యాకాసారం
బును నాక్రమించి వేఱొ, క్కనివాసముఁ జేర్చు సైన్యరగతివిహారింపన్. 150

మ. అసిన న్యూఢవిశాలపుండుచో టగుసె మీనావాస మింకం దగు
న్ఘనషండస్థసిలసంఘనంఘటితసంఘర్షాఖలాశాఖిలం
ఘనజంఘాలతరంగరంగతలరంగత్పాండుడిండీరచం
దనసంది ప్తవిలాసముద్రము సముద్రంబో యటంచు న్మదిన్. 151

క. జడరాశిం బడవైచిన, మిడుకుచు నప్పుడవి తోని మీనంబనియె
న్నడనేఁటికి నేఁటికి దిగ, విడిచెదు నమ్మితిని గావవే దయమీఱిన్. 152

ఆ. బొళ్ళిం జిలుకఁ బెంచి బొప్పరుగాసికి, నొప్పగించుగతి నుచిత మగుసె
యిన్నిన ళ్లుబ్రోచి యిప్పుడు జలరాశి, మొసలివాతఁ దోర్యి వసుమతీశ.153

క. జలరాశిం దిమితిమింగిల, ములు నాఁదగుమీనసత్త్వములు వినలేదే
కులశైలగుతుఁడు జలచర, ములతో రావెడల నుమియు బునుకలతోడన్.

క. తాదృశమీనంబులు న, న్నే దెసవసియింపనిచ్చు నిటదిగవిడువం

గాదెసఁగినకారుణ్యము, నాదెసనుంపంగదయ్యవరనాథమణీ. 155

మ. అనిన న్ని వ్వెఱఁగంది భూవిభుఁడు నాహా యిట్టిమీనంబులం
గనినామో వినినామొ యుండయిన లోకత్రాణపారీణుఁ డ
వ్వనజాతుం డిటువంటిరూపమున సేవల్దాఁ బ్రసాదింపఁగాఁ
జనుదేఁ బోలు నటంచు నించుక మది న్సందేహముం జెందుచున్. 156

మ. కలరా లేక్కపుమీనవో సురలఁ బోర్గిమ్మంచు మీనంబవో
లేలేయ న్వానికి నైన నీఁబలిమి సందేహంబు నేఁగొల్పు న
జ్జలజాతుండవొ స్థాలచతుండవొ సాక్షాద్బ్రహ్మవో తెల్పు మీ
కలవంత ల్పచరింపనేల కుహనావైసారిణిగ్రామణీ. 157

క. అన నేనేమీనమగా, ననఘాత్మ స్వభావమీన మని యున్నము నీ
పనుమానము మానుము ననుఁ, బనుమానముతోడఁ బోర్గివు జా గేమిటికిన్.

తే. విషధిలోపల జాలరి వేటకాండ్రు, పలకుఁ జిక్కిన గాలంబు వంచిఁగొనిన
గారవెట్టిన నేరితిఁ గడుసనేర్తు, నాకు గతియెండుగలదె నా వరవరుండు. 159

తే. అనియు నీపు స్వభావమత్స్యంబ వైన, జాలరులు నిన్నుఁ బట్టఁగఁజాల రెందు
నీయధీనంబు గాలంబు నీకు భయము, సేయసోపుసె పరులకుఁ జేయునట్లు. 160

క. నీపలకుఁ జిక్కెలోకము, లీపల నీపలకుఁజిక్కుఁ దేజలరాశే
స్నీపలకుం జిక్కుదుగా, కేవలనం గోలంబె యీనీమహిమల్. 161

తే. పృథివి నంసారమన గారవెట్టుజాలు, నీదుమాయావిలాసంబు సిఖలజనుల
నంపఱుపు నీవగతిగాక యన్యుఁడొక్కఁడు, నీకుగతియూఁ గాఁ కసకలలోకైకనాథ.

క. యోజనలేఁకి నీపు, యోజనయనమూర్తివే ప్రయోజనమున నీ
యోజ నటించెదు దినశత, యోజనమాత్రంబు వెఱఁగ నోపుదు చెపుమా.

శా. శ్రీనారీకుచకుంభికుంభయుగళాశ్లేషంబొ బ్రహ్మాదినా
నానాకేశనమస్క్రియావరమొ వీణాగానలోలాగ్రణ
గానాకర్ణనమో వధూనటనశ్రేంగారాలోకంబొ యీ
మీనాకారము చాల్పనేమిపని స్వామీ నా కెఱింగింపవే. 164

సీ. కలిమిగు బ్బెత్తమిన్న గబ్బినిబ్బరపుబ్బుగుబ్బలో జక్కవగిబ్బజోడు
లేలేదమ్మివిరియింటి లేలిగంటికెంపువా లెఱుసొంపొ పవడంపుతినగుంపు
లెడఁదకొఁదుగవు పుత్తడిబొమ్మనిడువాలు గన్నులో యీవాలుఁ గన్నులయ
ననుఁబోదంటఁగన్న మిటారినూఁగారు తీరులో యీనాచుతీగమురు

తే. నీల బ్రమసితి వీవార్థి నేమిగంటి, వేలయాఁడెడు మీనంబు లెఱుఁగుపూని
యీర లేలియకయంటిగా కయ్య నీమహత్త్వమెఱుగఁ శక్యమేయజునకైన.

క. నే నొక నెపమున నైనను, మానక సనుఁగొల్చినాఁడ మక్కువ నాపై
నూనుము "పఖ్యం సాప్తప, దీనం" బని మున్ను వింతు ధీనశరణ్యా. 166

క. మనుపటిభవమున నేఁజే, సినపుణ్యముబలన మిమ్ము సేనింపఁగఁ గం
టిని మాయలేటి కింకిట, వినిపింపఁ గదమ్య నీదుపృత్తాంతంబున్. 167

మ. అనినం శైతపమత్స్యమూర్తి [1]కరుణాయత్తైకచిత్తంబుమీ
ఆ ననుస్మృవర యాత్మతత్త్వము పరబ్రహ్మంబుగా నెమ్మనం
బునఁ జింతింపుము సంశయింప కిఁక నేమో యంచు నీచర్యకే
ననుమోదించి యనుగ్రహించితి నభీష్టార్థంబు నీకయ్యెడున్. 168

సీ. వినుము సత్యవ్రత వినయగుణాన్విత భావికార్యము తేటపఱుతు నీవు
కనుఁగొనుచుండు నింకను నేఁడు మొదలుగా నేడుదినంబుల కిప్పయోధి
భువనములో త్రిభువనంబులను లోఁగొను నేలనన్న నానాఁటికి నబ్జభవుని
రేయైన నతఁడు నిద్రించుఁ గాపున దాని కెడద భయంపఁ గైనయప్పు
తే. డోషధీబీజరాసుల యోషనీకు, నంపుచున్నాఁడ నోషక యందుస ప్త
ఋషులతోఁగూడి వసియింపు మెపుడునాదు, భక్తజనమున కెందునావగలులేవు.

తే. అనుచు నానతియిచ్చి మాయావిసార
మూర్తి యంతర్హితుండైన మ్రొక్కి నృపతి
యెంత సయగలవాఁడు సర్వేశ్వరుండొ
హెూ యటంచును నిష్మతోనుండు నంత. 170

సీ. ప్రథితసుమేఘుఁడై పగగుసుమేఘుండు విరజుఁడై శాంతిచే వెలయు విరజుఁ
డాభాహవిష్మతుఁ డగుహవిష్మంతుఁడు చుత్తముఁ డైనట్టి యుత్తముండు
ననజాతిఁవసభక్తవనమునుండఁగు మధుఁ డఘపారసమహిమ్ని యైనయగ్ని
ద్వంద్వసహిష్ణుఁడై తగిన సహిష్ణుండు ననఁదగు సప్తర్షు లనితహర్ష

తే. లగుచు వచ్చిరి లవణమహాంబురాశి, వేల వర్భశయానుఁడై విభుఖగేశ
యాను నతివేలభక్తిభాగనఘజనకృ, పాలు హరిఁగొల్చు ద్రవిడన్యపాలుకడకు

ఆ. అట్టు లరుగుదెంచి నట్టియయ్యతులకు, నతులగతులమతులునుతులు చేసి
యతివినీతి నున్న ఋతితఁ పతిధృతి, మతిని మెచ్చికొనుచు మానుఁ బనిరి. 172

క. శతవర్షంబుల నుండియు, ఋతి వర్షము లేని కతన ఖిదిలంబగు చో
నతివృష్టిమించె జలనిధి, గతి దృష్టించితివె ముజ్జగంబులు ముంచున్. 173

తే. ఇందు నెవ్వరిఁ గనుఁగొన మిజ్జగంబు, నందు నాశ్చర్యమయ్యెనో యనఘనాథ
యేకతంబున వారాశి సైకతమున, నేకతంబున నున్నాఁడ వెఱుఁగఁ జెపుమ.

ఉ. నావిని శావిసీతి జననాయకుఁ డిట్లను మానుఁలార రా
జీవమొకండు మొన్న ననుఁ బుత్రముగా బ్రమియించి యంతటఁ
భావికథ ల్నవిస్తరతఁ బల్కి పయోధి మునుంగకుండ నే
నావహటింతు నీకు మునినాథులతో వసియింపు మత్తరిన్. 175

---

1 కరుణాయత్తచిత్తంబు.

తే. అంచు ననుమించువేడుక నానతిచ్చి,గోచర మగోచరంబైనఁ గొంతధైర్య
శాలినై యుంటిఁ దన్నిదర్శనముఁ గోరి, నేఁడుమీదర్శనమున సందియముదీఁతె.

మ. అసిన స్వంతనమూని మౌనిజను లాహా యింక నెట్లో కదా
నసధు ల్లుంపఁగఁ జూచె ముజ్జగము లేవంక స్వాసింపంగవ
చ్చునటంచుం గడుఁదత్తఱించినతఱిం బ్రోవ్యంబుగా నీఁడకుం
జను దెంచుం దరియించుఁ బల్కితిఁ గరంపన్వచ్చు నిచ్చోనృపా. 177

క. అనిపలుకుచు నుండఁగ న, వ్వననిధిఘనఘోషమఁదర వలమానతరం
గనికాయంబులఁ బొదువఁగఁ, గనికాయంబదర లేచి గ్రక్కునవారల్. 178

సీ. పటుధీర్ఘతరజటాపటలంబు ముడివీడి కన్నులకడ్డమై గప్పికొనఁగ
భయనేగసంచలత్ఫాణిపరిస్ఫుటస్ఫటికాక్షమాలిక ల్జాఱిపడఁగఁ
గాపాయపటములు గటితటంబుల నూడి త్రొక్కుడుపాటుచే దునియుచుండఁ
జాలినొందుచు నైత్తఁజాలక వచ్చుచో ఘనకమండలువు లక్కఁగనె చిక్క-

తే. జడిమ నడుగులు దడఁబడ నుడుగ గార్చు
లడగ బడిబడి బడలిక లొడలఁ బొగమ
గడలికడనుండిమగిడి క్రేగంటి వృష్టి
యిడుచుఁ బొయుచు జడదారియెడయ లఘుడు. 179

శా. "అస్మాక్ పాహి భయాతురాం స్త్రి జగ తీమాస్లావయద్వారిభి
ర్విస్తార్యా నభలు త్వయాసయ నింతో విష్ణో భవాక్ కక్షకః
తస్మా త్త్వాం శరణంగతా అగతికా స్థావంత ఏతేభృశం
కస్మాదేవ ముసేక్షసే" యని ముసు ల్గార్పణ్య మేపారఁగన్. 180

తే. మొఱలు వెట్టుచు శరనిధి మఱలిమఱలి
కాంచుచో నిజె యోగని కదియఁ జనుచుఁ
దెలియ వీక్షించి యదిగాదు జలముగ్రోలు
జలద మిది యని మదిలోన జలగరింప. 181

మహాస్రగ్ధర. కనియు న్భూపాలుఁ డంత న్ఘనతరసముద్యగ్రస్వభీమాగ్ర్యవిద్య
స్వనరుద్రబ్రహ్మాండభాండావరణపరిపతద్వారిధారాళి శంకా
జనకాసంభ్రాంతసూతోగ్రజ్వలదృషదుగవృష్ట్యుచ్చలాకించిదాకం
పనలీలాకృన్నభస్వత్పటకటపటలప్రస్వదం బైన నావన్. 182

క. కని యిట్లను ముసులారా, కనుఁగొంటిరె దివ్యరత్నకమనీయంబై
కనకన వెలుఁగుచు నిదిగో, గనదయ్యెంగనకతరణి గరుడధ్వజమున్. 183

క. అనునంతలోన వరికిం, జనుదెంచిన యత్తఱిఁ ససంభ్రమముగ న
మ్మునినాథు లెక్కి రొండొరు, లనువడిఁ జేయూతగా హళాహళిమీఱన్.184

తే. ఎక్కి ఘనలనుఁ బరిసేర్ప సిశ్వసునికె, భారమవుఁగాన దరిసేర్చె నావ యనుచు
విడిచి కాషాయవస్త్రము లెబ్బట్టువిసరు,గాలినెండించుకొనుచు నాకలమునందు.

సీ. కలధౌతసౌధాగ్రజ్వలశిరోగృహములు దీపితమాణిక్యదీపతతులు
రమణీయవైడూర్యరచితపర్యంకములు సౌవర్ణమణిమయజాలకములు
పృథులగోమేధికప్రీతికాపేటిక లకలంకనవవజ్రముకురసంతి
మానితముక్తావితానవితాన మాయఁబుప్పరాగభద్రాసనములు

తే. విద్రుమస్తంభములు నీలవేదు లమర
గాంగజలపూర్ణ ఘనకాంచఘటచయంబు
వితతము లోషధులుఁ దక్కువివిధవస్తు
జాలములు సూచిసూచి యాశ్చర్యమనను. 185

శా. ఓహో కంటిరె వారిరాశిసలిలం బుద్వేల్లమై శైలసం
దోహాగంబులు దక్కుఁ దక్షిన పురాదు ల్తుంచె నందు న్నుప
ర్వాహార్యాగ్రమె కాని కాన మఱిరం బూహా విమానస్వయం
గ్రాహగ్రాహము లెచ్చరించెనుభవత్క్రాంతిఁ విజృంభించుచున్. 187

తే. తరణి మెఱుఁగారు గారుడధ్వజము గాంచి
కలఁగి పరునిమీఁదఁ బగ్గములు సఁలి
పఱచుహయములసారథిఁ బట్టలేఁడు
దత్తరించుచునున్నది తరణిగగ్గము. 188

తే. బొర సకలంకమైనట్టి యబ్జమండ, లమునఁగృంగాబ్జమండలభక్తిఁ గడంగి
జలధిఁజలకరితుంబు సాచి తివియు, నేమనఁగవచ్చు మత్స్యుల కెఱుక గలదె.

క. మహిజనులఁ బీడఁ బెట్టకు, గ్రహములఁ బీడింపఁదొడఁగఁ గ్రాహము లీవిగో
సహజ మగునత్త్వసంపద, నహహా యాకాశవృద్ధి నధికిము లగుటన్. 190

తే. నూయు రే తోయనిధిలోన మకరమీన, కర్కటకరాసులొండొంఁడగగనమకర
మీనకర్కటరాసుల మించువేడ్క ఁ, గొగిలించె సజాతియగౌరవమున. 191

తే. అదరిపాటున వారాశినుదుటు సూచి
నిగుఁలభయమునఁ గమఠము మెఱుఁగుబోండ్లు
చేరి తముఁదామె కొగిటఁ జేర్చ సౌఖ్య
వార్ధిఁదేలె మహార్ణోకివాసి జనము. 192

తే. ఇదియు గనుఁగొంటి రే చిత్ర మిట్టివేళ, భైరవప్రజాగ్రత్తూలాగ్రభాసికాశి
కానఁ గానమ్మె మోక్షలక్ష్మీనివాస, నాళ మమ్మే ప్రికారవిందమ్మరితి. 198

శా. ఆశాలంఘనజాంఘికోజ్జ్వలతరంగాభంగనానాపయో
రాశివ్యాపృతవిష్టపత్రయచతుర్వక్త్రీయనక్తంబున

న్నాశంబొందక తేజరిల్లె సకలౌన్నత్యంబు సూచించుచుక్
గాశీపట్టణవైభవంబుఁ బొగడంగా శక్యమే యేరికిన్. 194

క. అని యొండొరులుపచించుచుఁ, గనఁగ మహర్లోకమవధిగా నీచందం
బున ముజ్జగములు దనలోఁ, గొనుచు న్వారిఁ బాలు నయ్యకూపారమునన్.

సీ. వడి నీరునడిఁకొక్కువడి చక్రవాళాద్రి క్షీణసూత్రమునఁ బ్రదక్షీణము సేయు
నతిరయస్ఫూర్తిచే నరుగుచో నాఁడాడ నగశృంగములు ఘణిల్లనఁగఁ దాఁకు
ఘనవర్తులాకార్తగర్తభాగముల దిద్దిరను గుమ్మరపారెరీతిఁ దిరుగు
శతయోజనాయతోన్నతమహాపీనసంఘసంఘటితఘర్ఘమున నదరు

తే. జలధి యుల్లోలకల్లోలములను దగలి, యట్టె యెగయుచు డిగుచును బొట్టిపిట్ట
వగిదిమెలఁ గెడునావలోపల వసింప, భయపడుచునుండునంతలోపలనె యెదుట.

సీ. తనభయంకరవాల విసిపాత మమరేంద్రకరవాలహతి యంచుగిరులు వడఁకఁ
దనమస్తకోర్ధ్వరంధ్రవినిస్రుతాంబువు ల్పునరుత్పతద్ధంగపొలుపు చెలుపఁ
దనకక్షీబిలము సొచ్చిననుహతినింతిగిలఁతద్దిలంబు లంగిటను వెడలఁ
దనపార్శ్వభాగసంధర్షణంబున ద్వీపకోటులు నుగ్గులై నీటఁ గలయఁ

తే. దనమహోద్దండనాసికాదండమునను, ఖండఖండంబులై యహిగ్రాహకమఠ
కర్కటీనక్రముఖజంతుకాండ మగల,జలధివిహారించునొక్కమత్స్యంబుగనిరి.

చ. కని యిదియేమి యద్భుత మొకానొకనాఁడును జూడ మిట్టిదే
వనచర మింక వీనిసునవాలము సోఁకినయంతఁ దున్కలై
చను గిరులైన నీతరణిచంకము సెన్నఁగనేల యంచు నె
మ్మనము గలంగి చూచుతఱి మానవనాథుఁడు వారి కిట్లనున్. 198

క. ఓహో భయపడ నేటికి, నూహించితి నాఁటియండబో త్తమ మిది సం
దేహింపకుండి మనకుఁ, సాహాయ్య మొనర్పవచ్చె జలనిధి ననినన్. 199

తే. మానివరు లిట్టులనిరి యోమానవేంద్ర, నీవు సేసినభక్తి కెంతోని మెచ్చి
సకలవేదాంతములకు గోచరముగాని,యాదిత్వంబుగోచరమ యొనిపుడు.

క. ననఁగూడి తుంగకలుక, న్నగ్నిముఖమున నిన్నుఁగూడి కేశవమూర్తి
న్గనుఁగొంటి మింక నీహరి, వినుతింపుమటన్న ధరణివిభుఁడు డుత్సుకుఁడై. 201

క. చూచితిరే శ్రీహరిమా, యాచాతురి హేమమీనమై జలధిచల
ద్వీచీడోలాశ్రేణి, వైచిత్రిం జెలఁగుప్రాభవము ముష్టలాఁ. 202

. అంభోధివరుఁడు వియన్నదీకన్యక సైసించుముత్తేలప్రాఁ ప్తనంగ
వైమానికాంగనామంత్రములఁబొల్చు సోఁ ద్రప్రభుఁజేసుగుక్క. లసఁగ
గగనలక్ష్మీవేణికాభారమును వింధనిగ్గు క్రొవ్వెరిజాడమొగ్గ లనఁగ
నభిమతవిజయయాత్రారంభమున దిళాలనామణులు జల్లులాజ లనఁగఁ

తే. గంధిమథ్యాంబుచక్రచంక్రమణనిపుణ, కపటపాఠీనరాజాగ్రన్యహేలాగ్ర
దీర్ఘవాలాగ్రవినిహతోత్థిష్ణుపృషాణ, లోలకల్లోలజలబిందుజాల మనుచె. 203

సీ. అనిమిషేంద్రం బొటన సురరోషరసాత్తక్రసహస్రనేత్రము లనంగ
వనగృహంబునకు వచ్చెనటంచు వరుణుండు పూజసేసిన పైడిపున్నె లనగ
రత్నాకరాంతర్భ్రమణవిస్ఫురణచే మైనంటి కనుపట్టు మణులనంగ
రాజసనామవిభ్రాంతితో మైవ్రాలి కమలసిచక్రవాకము లనంగ

తే. బృథులశోతకోటిశితకోటిశృంగసహతి, నెనయు జగడంబుపగడంపుతునుకలనంగ
శాంబరీమత్స్యమూర్తిదేహంబునందుఁ, బొలుచురంగారుబంగారుపాడలొడఁగు.

క. అని యనితరమతిఁ బొగడుచు, జనపతి వందనమొనర్ప జలజాతుఁడు మె
ల్లనఁ గ్రిందికిఁ జని నావం, బనమై ధరియించె భక్తతత్పరుఁ డగుచున్. 205

సీ. తనక్రేవఁ గనుపట్టు ధరణీధ్రములఁ గిట్టు సెలసికొమ్మునఁ గొట్టు దలఁగఁ బెట్టుఁ
బొడువఁగా నడలెంచుజడ దరంబులఁ గాంచు నిడుదకోఅలఁబించుఁగడుపు వెంచు
వెనక బారులుదీర్చు వెనుగ్రాహములనోర్చు ఘనవాలమల్లార్చు గడకఁ బెర్చు
బ్రక్కలయం దబ్బురంబుగాఁ బెల్లుబ్బుఁ దరగలఁ బడఁగెబ్బు గరులద్రొబ్బుఁ

తే. గాయకాంతుఁడ దిమిరని కాయములకుఁ, బగలు గావించుచునుబట్టపగలు సేయు
సారమున మించుమాయా విసారమూర్తి, యించు వేడుకదరి ధరియించునపుడు.

సీ. భోగిభోగాభోగభాగినర్ఘ్యచరత్నరత్నదీప్తులు తమిస్రంబునొడియఁ
దారతారస్ఫారదారుణాపారభూత్కారము శ్వాసములు గ్రక్కుచుండ
నీలజాలవిశాలనీలశోభావాల మృదునేత్రములు మిఱుమిట్లు గొల్ప
దండభృద్దోర్దండమండనా యితగదాకాండచండోద్దండవపుష్టి లమర

తే. జగతిభారంబు సైరింపఁజాలు టుడిగి, యంబుసిధిఁ దేలియాడు శ్రేమహియనఁగ
భవనతరదేహభగధిగ్ధగలు మెఱయఁ, గదియ నేతెంచు నొకభుజంగంబుగనిరి.

తే. కాంచి యిఁక నేమినేయువ మంచు గరుడ
మంత్రము జపించుచుఁ జించు చూనివరుల
వెఱపునేటికి సిదియును విష్ణుదేవు
నసుమతంబునఁ జనుదెంచె ననుచులేచి. 208

తే. ఆనరేంద్రుఁడు ఫీషణాత్యంతదీర్ఘ, కాయసర్పంబు రజ్జుపు గా ఘటించి
మీనశృంగంబునను నావ మెలకలుంగ, గట్టిగాఁ గట్టివైచి యుత్కంఠమెఱయ.

చ. కరములు మోడ్చి ఫాలఫలకంబునఁ జేర్చి విశాలలోచనాం
బురుహముల స్మరందములఁ బాలి ముకుళ్లలు జాలువార సు
స్థిరతరభక్తి భూపతినుతించె దినాంతనటన్మృగాంకశే
ఖరమకుటీతటీరటితగాంగ *కృపీటఘుమంఘుమూర్ఘటిన్. 210

* ఝంకారవగౌరవోక్తులన్.

సీ. జయవియన్మణిఘృణిష్ఠగితగాఢతమిస్ర జయచంద్రకిరణసంష్టాసహస్ర
జయచంచలాతిచంచలదీర్ఘలాంగూల జయభయంకరముఖశ్మశ్రుజాల
జయమస్తరోత్పతత్పలిలసిక్తవిమాన జయసృష్టితృప్తప్రజావితాన
జయనిర్జరేంద్రసుజ్రకలోరతరశృంగ జయలక్షయోజనోచ్ఛ్రయశుభాంగ
తే. జయమహాచక్రచంక్రమాచరణపటు, జయతరంగవిలంఘనచటులపటు
జయవిగాహ్లవోద్దామసత్త్వభూమ, జయహిరణ్మయపృథురోమసార్వభౌమ.
మ. తళుకుంజాయకడానిమైపాడులు నిద్దామీసలు న్వోయికో
ఱలుగాటంపుగరు ల్గగర్ధగిత నేత్రంబు ల్మహేంద్రాయుధో
జ్జ్వలశృంగంబును దీర్ఘపుచ్ఛము ముక్తత్త్వంబు హేమాద్రికిం
దులయా దేహము గల్గునిన్ను భజియింతు న్దంభమీనాధిపా. 212
తే. చంద్రుసైదోడు పూబోడి జళుకుదళుకు
వాలుగన్నుల చెళుకుల వైపుచూపు
వాలుగన్నుల వలపింపవలయు ననియు
దేవమాయపుమీనవైతివి పయోధి. 213

నాగబంధము.

మ. సమధిక మైనప్రేమం దగ సాగరమధ్యములోన నాగబం
ధమున నటించు శ్రీమజ్జనార్దనత్కనకాంగిథామవి
భ్రీవిముఖనమీనమై మునులపాలన సల్పుచు వీరకబూనవా
యమరగి నేము సాధునిగమాగమగవ్య నదీనజాసఖా. 214
మ. స్వవిధం బంతయుం గానసీక బహుళజ్ఞానాంధకారంబు కి
న్నవం బైకొన్నం బదార్థతత్త్వ మెఱుంగంగాలేని మా కిట్టిచో
రవికోటిప్రతిభావిశేషముల నశ్రాంతంబు విశ్రాంతమూ
భవదీయాకృతి చూపవోవ్య కుహనాపాపీనచూడామణీ. 215
క. మీనావతారమున స్వామీ నావదరింపజేసి యిలరాశి
న్నే సిన్నం బొగడం 1గలనే, మీనమ ననుజేర్పవోవుమీ నలినాక్షా. 216
మ. జడుం డజ్ఞానమున న్సుఖంబనుచు సంసారాంధకారంబునం
బడిదుఃఖంబుల వెంబడింబడి సుఖంపన్లేక వేసారి నీ
యడుగు ల్చిత్తములోం బలంచి నుతిసేయ న్వానికారుణ్యపుం
గడగంటం దిలకించి పోతువు జగత్కల్యాణసంధాయకా. 217
క. నే నెవ్వాడ నాకేమి, జ్ఞానం బేమిటికి వచ్చెసంసృతిదుఃఖం
బే నాడు వాయు మోక్షం, బే నెన్నడు గాంతు డెల్లవే కరుణాబ్ధీ. 218
క. నావని సత్యవ్రతతా, త్రీవిభుం గరుణాకటాక్షసృష్టిం గని రా
జీవాయితపాండవరా, జీవాయతలోచనుండు వర్ధించె మృదూక్తిన్. 219

1 గలనెయ, నేనుని ననుజేసి ప్రోవవే నలినాక్షా.

క. నేను నీ వనుటయె య, జ్ఞాను బందునకై గలిగె సంసృతియా య
జ్ఞానము దెగ నదియుం దెగు, జ్ఞానము సమకూరు మోక్షసౌఖ్యముదోరకున్.

క. విను మిది రజ్జువు ఫణిగా, దని తెలిసిన భయము నుడుగు నటువలె జీవుం
డనుగాను బ్రహ్మ మసి తెలి, సిన సిర్భయుఁ డగుచు ముక్తిఁ జెందు నరేంద్రా.

క. విను బ్రహ్మనంగము తెలి, సినవాఁ డెందుఁలను భయముఁ జెందఁ డనంగా
వినవే శ్రుతివాక్యంబుల, ననఘు తెల్పి తిఁ జెందనర్హముగాదే. 222

సీ. బహుజన్మముల సాధుపరిచర్యచేసినఁ బుణ్యపురాణార్థముల వినుఁగుఁ
బుణ్యపురాణార్థముల వెఱిఁగినయంత సత్కర్మ మెప్పుడు సలుపుచుండు
సత్కర్మ మెప్పుడు సలుపుచునుండిన మత్ప్రాప్తి భక్తి యుత్తమును జనించు
మత్ప్రాప్తి భక్తి యుత్తమును జనించినమాత్ర గొనసాగి జ్ఞానంబు కుదురుపడును

తే. జ్ఞానమునఁ బూర్వకర్మసంచయము లెల్లఁ
దీఱు నప్పటికర్మము ద్వేషహితుల
కగును బ్రారబ్ధ మనుభూతమగుచుఁ దెగిన
జనుఁడు వైకల్యసామ్యైక్య సౌఖ్య మొందు. 223

తే. అని మఱియు సాంఖ్యయోగక్రియాదిబోధ
సాధకం బైన నపురాణసంహితాక్ర
మము సవిస్తరముగ సంశయములు దీఱ
యముల కెఱిఁగించుచున్న యయ్యవసరమున. 224

శా. అబ్రంలిహ భూజాబలద్రుమ వాహాగ్రీవుఁ డత్యంతసు
ప్రబ్రహ్మస్య సమీరనిస్సృతముఁ దమ్ముం బ్రమోషించి య
య్యబ్రాశిం జొఱఁబారుచో స్రుతులు హాహాకారము ల్మీఱఁగా
నబ్రహ్మణ్యము వెట్టినం గపటమత్స్యంబొగిఁ దద్రక్షకున్. 225

సీ. కమలజాతభవాండకర్పరం బొనరయంగ మిఱుఁగుబంగిరుచాయమేనిఁ బెంచు
బిరుదువజ్రపుగండఁడెండారమై మీఱుకొమ్మున శేషాహి గ్రుచ్చి యెత్తు
దిక్కుంభి కుంభము ల్వక్కలై ముక్తాఫలములు పై కెగయ వాలమునఁగొట్టు
బడబానలము ప్రపంపగఁ జేయు రూక్షవీక్షణముల విస్ఫులింగములు చాల్చు

తే. భావిమంథమహీధరశ్రేణిరీతిఁ, జెలువుపొలుపున గిరగిరఁ దిరుగఁబట్టు
నబ్ధి నేకాంతలీలావిహారలోలుఁ, డైనహయగ్రీవకపటమీనవిభుఁడు. 226

క. అని తెలిపిన వైశంపా, యన శ్రీమథనలోక సిర్జరాధిపుతోడ
జనమేజయవిభుఁ డనియె, న్వినయము పెట్టింప మిగుల విస్మితుఁ డగుచున్. 227

శా. ఓహాచంయమిచంద్ర సంద్రములు నేఁ డుండైనవేళ హయ
గ్రీవుం డెక్కడనుండె నేకరణిఁ జేసె న్సత్యలోకంబు రా

జీవోత్పన్నుఁ డెఱుంగకుండ నిగమస్తేయంబు గావించి వాఁ
డేఁటికి న్వసియించెఁ దెల్పఁగదవే యేతత్పురావృత్తమున్. 228

క. అన వైశంపాయనమునీ, విన విన నిం పొంద నిట్లు వినిపించె ఘనా
ఘనఘన నిఃశ్వాసపవన, ఘనజాంఘికనవరసార్థగంభీరోక్తిన్. 229

కి. మును చతుర్ముఖమన్వంతర, మునను హయగ్రీవనామమునఁ బరుషనుం
దనుఁ డలిఘోరతపస్సి, ర్యను హరు సంతుష్టుఁజేసి యాహరుకరుణన్. 230

క. వనరాశి భువనమోహన, మను నగరం బొకటి దానవాధ్యక్షత్వం
బును నిర్జరవరజిత్వర, ఘనబాహుబలంబుఁ గాంచి కదనోన్ముఖుఁ డై. 231

క. రుషితుఁడుగా గిరి గుహాంత, దుషిత త్త్వము గన్నసురల కుచితంబయ్యె
న్దుషితత్వము పరు విడు నని, మిషపటియయు మనోజవాఖ్య మించవహించెన్.

వ. ఇట్లు దురతిక్రమ నిర్వక్రదోర్వీక్రమంబున శక్రాది సకలలోకపాలకులఁ బరాజితులంగావించి తదీయపదంబు లాక్రమించి వారలు వనపదంబులాశ్రయింప భువనత్రయం బేకాతపత్రంబుగాఁ బాలించుచుండి యొక్కనాఁడు. 233

చ. హరిహయవహ్ని సోమసుజాప్పతి వాయు కుబేర శంకరుల్
నరసతగొల్వు మ్రొక్కుఁడ స్వామి పరా కపథారు దేవ సౌ
చ్చరిక యటంచుఁ గంచుకులు సారెకు సూరెల నుగ్గడింపఁగా
నురుమణిపీఠి నిండుకొలువుండి నిశాచరనాథుఁ డిట్లనున్. 234

క. ధీరహితులఁ దనమంత్రుల, జేరంగాఁ బిలిచి యతివిజృంభితవర్షా
ప్రారంభాంభోధరగం, భీరసచోగుంభనంబు మించ పచించెన్. 235

తే. అఖలపక్ష్మలకాధిపత్యంబు మనకుఁ, జెల్లుచుండఁగ నిదియేమి క్షితివిజులు
యాగభాగంబు లర్పింప రంచు నోకని,శాచరునిఁ బంపవాఁడు యాజకులఁబడకు.

క. చని "యింద్రాయస్వాహా", యనుచుఁ బుగోడాశమిచ్చు నుపసరనున హోతా
తను జెయివట్టి యహోహో నిలు, మని గద్దించుచును బలికె నందఱువినఁగన్.

శా. సావర్ణాచలధైర్యకల్పితతపశ్చర్యాసహర్షీభవ
జ్జీవంజీవసుహృత్కళాధరపరశ్రీవర్ధిభీతామనా
క్షేవాసాంజలితానమద్ధరిహయగ్రీవుం డనాఁగా హయ
గ్రీవుండోలెడు ముజ్జగంబులు గనత్కీర్తిప్రతాపంబులన్. 238

సీ. జేజే యనుచు మ్రొక్కు జేజేలరాయఁడు వేఁడికోనని చూచు వేఁడివేల్పు
దండంబు ధరియించు దండపాణి తదాజ్ఞ దా నవ్వులఁదాల్చు దానవుండు
చేతులు మొగిచి ప్రచేతుండు భజియించు గతి సీవె యని సదాగతి చరించు
ధర్మంబు మనుష్యధర్ముఁడు ప్రార్థించు శంకచే శరణొందు శంకరుండు

తే. జలధిసారబారు హరియను జడధియగుచు, గట్టు మెట్టును బులితోలు గట్టుదంట
చెనఁటకొరలకెయిటువంటి చెనలు చొరలఁ,గలరె పరులింకనతనితోఁగలనికెదురఁ.

క. ఓవిప్రులార వినుఁడీ, నావచనము నేఁటినుండి నన్నేలు హయ
గ్రీవునకు యాగభాగము, లీవలయు స్వహ్నిముఖుల కీనల వనినన్. 240

సీ. ఏమేమి తాఁగాక యిఁక నెవ్వరున్నారు యాగభాగంబుల కనెడువారుఁ
దనకేలవచ్చె నింతమదాంధకారంబు తనువొల్లఁ డేమొగో యనెడివారు
నలుకక దుర్భాషలాడెడి దూతజిహ్వ మెచ్చీల్పవఁ యుఁబో యనెడివార
లెంతవింతలు పుట్టె నిదియేమి హేతువో యంచుఁ జిత్తమునఁ జింతించువారు

తే. నొడిగి యేమనఁగూరక యుండువార, లేఁయు త్తర మంచు నూహించువారు
నగునదస్యులలోఁ గొంత హార్యు లిట్లు, నిరి సమయోచితంబుగాదనుజ్ఞఁజూచి. 242

తే. నీవు నెప్పినబుద్ధి యెంతేని లెస్స, కాదనఁగ రాదు మాకు లోకముల కెల్ల
నేత గాఁజెహయగ్రీవనిశ్చయేంద్రుఁ, డైన నొకమాటఁగల దెట్టులనిన వినుము.

క. వేదోక్తవిధిని మేమా, యాదివిజుల కొఅకెయిత్తు మధ్వరభాగం
బెదిక్కున స్వాతంత్ర్యం, బేదీ మాకనిన దనుజుఁ డేగి భయమునన్. 243

శా. ఆవార్త ల్వినిఁపం దైత్యపతి రోషావేశముప్పొంగ నా
హా వేదంబుల యాగభాగము లమ ర్త్యశ్రేణికేకాని మా
కేఁటిం బనిలేక యుండునటుగా నేర్పాటు గావించెఁ గా
నీ వేగంబ హరించి తచ్ఛ్రుతులుభగ్నీభూతము ల్సేసెదన్. 244

తే. అరయఁగాఁ గశ్యపబ్రహ్మ కగ్రమహిషి, యైన దితిపుత్త్రఁడు గాన నాదిదేవ
తలము మే మట్టిమాకు నధ్వరములందు, భాగములు లేఁదేమిపాపంబుగాదె.

తే. అహహ సత్రంపుఁగూటికి నమరవరులె, కాసిమేమర్హ్యులము గామె కాయటంచుఁ
1బరిహసించుచునెక్కెంతపరుషగోష, గసకపాయితనేత్రుఁ డై యసువధిభుఁడు.

ఆ. ఇంక నేడుమొదలు నెవ్వరు వేదముల్, 2వలఁతు వట్టివారు వంశ్య లగుదు
రనుచుఁ జాటఁబంచె నఖిలలోకంబుల, దానవులకుఁ గలనె ధర్మచింత. 247

వ. అంతి. 248

క. ఆవార్త లెల్ల నారదు, చే విని వీఁడెంత దనుకు చేసె నటంచున్
భావంబు గలఁగ శుక్రుఁడు, 3వేవేగన్వచ్చె దైత్యవిభుసభఁ జేరన్. 249

క. వచ్చిన మునిపతితోఁ దన, ముచ్చటఁ గనుజుండు నెల్ల మునిపతిదనలో
నచ్చెరువందుచు నిదియే, మిచ్చేఁ దలఁచితివి దానవేశ్వర చెపుమా. 250

తే. అక్కటా స్వయంవ్యక్తము లైనశ్రుతుల
నౌనుగాదనఁ గనుఁగొ యయ్యజనకైన
సురలయందును ధర్మ మసురులయందుఁ
గలుషమునుగల్గ మీకు భాగములు గలవె 251

---

1 సభహసించుచు నత్యంత హర్ష రోష. 2 దగఁ బలించువారు. 3 వేవేగమకదలి దైత్యవిభు సభఁజేరన్.

క. కలకాలము పరకాంతల, గలయంగలఁచుటలు హింసగలగుణ మధ్యో
గలవే ధర్మంబులు మీ, కలకలహములందెకాక యనురాధీశా. 252

తే. అనిన నాగ్రహమొనవ లోనడఁచి నెవ్వి, వాఁడగానవ్వి దై లేయవీరుఁ డనియె
నెంతమా టానతిచ్చితి రేనెఱుంగ, నేసుధాంధులధర్మంబు లింతయేల. 253

సీ. అమరనాయకుఁ డహల్యాకాముకుఁడు గాఁడె శిఖి ఋషిస్త్రీల కాశింపలేదె
సతతంబుయముఁడు హింసకుఁబాలుపడఁడెరాఘసులలోపలివాఁడుగాఁడెనికృతి
వీర్యంబు ఘటములో విడువఁడే వరుణుండు పరుండు గన్నెఱఁ బట్టలేదె
శిపకపరాధంబు సేయఁడే ధనదుండు భర్గుండు గానప్పఁడె బ్రహ్మహత్య

తే. హరియు భృగుపత్నినొంపఁడే యజుఁడు గూఁతు
గలయఁడే శశి గురుకాంత గలసికొనఁడె
యింక శుద్ధాత్ము లగువేల్పు లేరి వేలు
మఁచి యుఱేగింపుఁ డెఱేగిన మానిపర్య. 254

తే. తాము చేసినయవి యెల్ల ధర్మములఁట, మేము చేసిన నఘమఁట మేలుగాదె
యేకరణివచ్చె వారల కింతయగ్ర, గణ్యతయు మాకు సింత లాఘవము జగతి.

ఉ. ఎక్కడిధర్మ మేటిశ్రుతు లింకిననేటికి నేను రాజనై
పెక్కువ ముజ్జగంబులు నభేద్యపరాక్రమలీల నేలన
న్నెక్కుడుభక్తితోఁ గొలువ నిచ్చెద గోరినవారికోరిక
ల్దక్కిన నోర్తుగాని పరదైవముల న్భజియింప నోర్తునే. 256

తే. మీరు విచ్చేయుఁ డనుచు సమృద్ధగోష
మెసఁగ డిగ్గనలేచి యయ్యసురవిభుఁడు
నగరిలోనికిఁబోఁ బానగురుండు
నగ్నిహోత్రుఁడె చక్కఁబెట్టెపు ననుచుఁ జనియె. 257

సీ. మునిసృష్టి "నో" మసి ముక్కుపట్టి జపంబు సేయుఁడో యక్కరుఁ జేసిజిత్తశుద్ధి
"నన్న యేస్వామి" యటంగవేలి మియందునొకడై నయాహుతినొసఁగఁబోడు
"హరిరోహరి" యటంచు నామాయిపుణ్యతీర్థంబుల నొకడైన దానమాడఁ
డుపదేశ మెసరింప రొగిఁ "దత్త్వమసి" యంచు సామవేదంబుల సరవినొడివి

తే. భూసురులలోన సింగేళ భక్తి మీఱి, నైన "త్రాయనమ" యని యన్న నుడర
దేమి దెలుపుదు సింక శ్రీరామ రామ,తలఁప దోసంబు నాటిదుర్దశల తెఱఁగు.

తే. లేశమాత్రంబు ధర్మంబు లేనికతన, జను లనాసృష్టి నతిసృష్టి సమయ విలయ
సమయమగుటఁజలధులై క్యమును జెంద, భవనమోహనమ సురకుంగవుఁడు చేరి.

మత్తకోకిల. ఇంక నా కిది వేళయంచు ననేకసంగరరంగని
శ్శంకబాహుమహస్సనాథుల సైన్యనాథులఁ బుత్రులం

బంధజాతులఁ గార్యదక్షుల బంధులం దగువారలం
గొంక కప్పురి సిల్వి దానఁకుంజరుండు మదాంధుఁ డై. 260

సీ. మందులనుడిఁతాట మలఁచివేసినసిగఁ బొల్పుగానఁగనీని బొమిడికంబు
పరుఁకుఁ దాను గన్పడకుండ ఫాలభాగమునఁ బెట్టినయట్టి కావిబొట్టు
నెడవంకఁ బచ్చరాపిడిఁంకిఁ బొంకించి చారికట్టిన నీలిచాయఁట్టి
వలకేలఁ బిడెము డాపలికేలఁ గేడెంబు నంగిఁబునందు వజ్రాంగిబోడు

తే. మీఁఱు మతేయును వై తేయచోరభటుఁడు
కుఱుచకన్నపుఁగత్తి సొక్కుఁబొడిబరణి
మూలిక ల్మణులా ల్వికట్టు మొరలుగాఁ
జోరసంగ్రహణీయ వస్తుప్రులు గొనుచు. 261

వ. ఇట్లెత్తెంగున నత్తుఁరంగశిక్షణం డుత్తరంగితోత్సాహసాహసంబులు మనంబునం జెనంగొన నగరంతిమిరభంజనంచేసి న్నజస్థగితగోపురం బగుపురంబు వెలుపడి నలుగడలం గడలి విలోకించుచు నోఁకుక గొంచక ప్రసాతలత్రయ్యమాణ విరించి చంచలలోచనాకరాంచల సమంచితవిపంచికారవవంచనాచుంచు చంచత్తరంగాయమాన నాగకన్యకానన్యసాధారణానూనగానతానమానం బులకుం జొక్కుచు మయమాయాసియమితోపరిహరిత్పరిచ్ఛదవితానాయి తతోయధిం జొచ్చి ఘనాఘనఘనాఘనఘటాజాయమానపటమానదోధూయ మాన జలచరవర్గం బగుబాహుప్రయత్నవ్యయసమార్గంబు పట్టిపోవుచు నాడా డ నభ్యవహారంబులకై విహారంబులు సలుపు విహారంబుల కగతలప్రహారం బులం జమున కపహారంబులు సేయుచు వక్రంబు లగునక్రంబుల చక్రంబుల నాక్రమించి చక్కు సేయుచుఁ గులాచలచక్రక్రమవక్రచంక్రమనిక్రమాభితఃస్ఫుటితసర్వతోముఖత్వరితో సర్వతోముఖపరిహాజ్జలచరగ్రసవ్యసనవ్యగ్రపరి వృతాయమాన నానామహామీనానానంబులు సొచ్చి యుదరంబులు వ్రచ్చి యు గాఢతరకంచుకప్రచ్ఛాదితోరుస్థల మైనట్టిల్లన మైనాకాదికులపర్వతంబులం దాకుచు నిజాంగలోకనభయపలాయమానమానుషీవిశ్వాసంబు ఎనసరపదవి లగ్నవిద్రుమలతావలయపతితశబలమాణవకుఁ డనుంగోసి హసించుచు నగాధ గంభతరమగ్ననాయితప్రచండశిలమకరప్రచండసముద్దండంబు లై యొండొం డ భండనంబులు సల్పుచుఁ గాండవేండకాండప్రకాండంబుల నడుమఁదూఁటి హ రిచందనచందితచంతాతకాంతిమంతంబుఁగు గాయదంతిచంతంబులం బెకల్చి వరు ణాంభోజనయనా కుచకుంభవిస్రంభమూఢావష్టంభ సంభంభంబు లగుకుంభం బుల మౌక్తికంబు లెసల వ్రేయుచోఁట ల బడసి పదివేల యేడుపగు ఘీంకారం బుల నంకురించిన శంకాతంబుల నడంకుచుఁ దమతమయంగనామణు లాసం గుహాశాలింగనంబుల నుబ్బాంగు జలమానుషకుమారవర్గంబుల మ్రొక్కులు

గైకొంచు నెడసెడం ద్రోవకడ్డంబై మెలంగు జలధిజంగంబులం గనుంగొని దుశ్శకునంబని తలంచుచుఁ జేనొడిసి బిరబిరం ద్రిప్పివైచు నెడ ఘణామణులు చెదరి విస్ఫులింగంబులగములవలెఁ జుట్టి యేపట్టున నిలువంజాలక మూలమూలకరుగు మకరకర్కటకాదిజంతుసంతానంబుల కగుబడబానలసంతాపంబునకుఁ గొంత చింతించుచు భవిష్యత్కమఠధృతమందరవసుంధరాధరసూచకంబుల గుచు గిరులక్రింద నందంద గ్రందుకొనుకూర్మంబులు గ్రుంగ శృంగంబుల మెట్టి లంఘించుచు ఘృతపరిప్లుతసముజ్జ్వలదోగ్ధ్వజ్వలనజ్వాలికా సంతాపశర్కరాయితేక్షురసవ్యంజనసమంజసంబు లగుదుగ్ధంబులు గ్రోలుచుం దనివిసాలక లవణరసనంబిశ్రంబు లగుదధిఖండంబుల మెసంగుచు శుద్ధోదకంబుల గండూషించుచు హేలావధారిత హాలాగసపానవేలావిలోలాయిత కాలానలకీలాకుల సమాకులా ఖలారుణశోభాలవాల విశాలలోచనగోళంబులు ద్రిప్పుచు సోలుచు జంబూస్ఖలదేవీపవృత్త ద్విత్రిమాత్రాసశిష్టశాఖావలంబనంబునం గొంతవి శ్రాంతుండగుచు దివారమార్గంబు నిర్ణయించి సుధాకరపథంబంటి తారాపథం బున కెగసి బుధాదిగ్రహంబులు నతిక్రమించి ధ్రువమండలంబు దండకుం జేరి మహర్లోకపథంబునం బయలుదేఱి * ప్రాప్తసంయుగవిలయ సమయసముత్థిత్ప్ల సప్తసవ్దీప్తితప్తులగుచు సురలోకంబులు వలసలుచేసి మరలి తమతమ యగారంబులం జేరువారి నాలోకించుచు దానవోన్నిర్జితులై విశాజులు వైరాజ లోకంబగు జనర్లోకంబుఁ బ్రవేశించి యవ్వల శతానందనందనసనకసనందనాది మునిబృందారక మునిబృందసహస్రారవిందబంధుబంధుర ప్రభాదుర్నిలోకం బగు తపోలోకం బభ్యుత్క్రమ్యతన్మ ధ్యంబునం గడచి యాకసంజసించిన. 262

తే. కడవన్నెతభంకుబంగరుకోట కొంజాయ సంజకెంజిగిరంగు సవదరింపఁ
దోరంపు ముత్యాలతోరణాబులకాంతి చొక్కనూ చుక్కలచెక్కు సూప
జేజేలరాకాల చెలువంపుగృహపాళి కటకికీలకటంగుపు గరిమసంప
రాణించు జాతిసజ్రాల మేడలడాలు పండువెన్నెలచెన్ను పరిష్ఠవిల్ల

తే. వివిధ మాణిక్యదీపము ల్వెలుఁగుచుండ
స్మరగణభ్రాంత మిథునలోచనసరోరు
హాములు ముకుళింప నైశధర్మముల నొందు
సత్యలోకంబు గనుఁగొనె దైత్యవిభుఁడు. 263

చ. కనుఁగొని విశ్వకర్మకరకౌశలిమెచ్చుచు రాజవీథులం
జనిచని ముందఱ న్వెలి హజారము వెల్వడి వచ్చుచున్న యా
సనకసనందనప్రముఖసంయములం గని వెద్దగొల్వునీ
తెనలువయంచు నించినడురేయి నిశాంతము సొచ్చియచ్చటన్. 264

* ప్రాక్తనయుగవిలయ.

సీ. ఉపసృష్టి క్రమమెల్ల నొప్పించి బహుమానమంది వచ్చిన కర్దమాదిఋషుల
జనులకర్తశరీరసంఖ్యలెల్ల దినాంతకము వేసి లిఖియించు కరణికులను
దమతమయాధిపత్యములు దీరహజారమందుఁగాపున్న యింద్రాదిసురుల
వినికి వేళయటంచు వీణల తంత్రులు సారించుతుంబురునారదులను

తే. దానవరుసల పెంచు గంధర్వగాయ, కులను జతగూడునట్టుబోలముచారిఁ
గాసెగట్టు వియచ్చరకంబుకంధ, రలను జూచుచుఁ గహ్యాంతరములు గడచి.

సీ. తోరంపుసాంబ్రాణిధూపధూమముగట్టు పగదాయబాబాలబారుదీర్ప
బంధురమురజధింధింధిమిధ్వానంబు బహుళిగర్జావిజృంభణము సెఱప
వేలుపుమిన్నల వివిధభూషణకాంతి శక్రచాపస్ఫూర్తి సవధరింపఁ
దిరువులగట్టు చిత్తరులమైదీఁగెలు గ్రొక్కారుమెఱుఁగులకోవుఁ జూపఁ

తే. బుష్పవర్షంబు వడిగండ్లపాలుపు చెలుప
సారమృదుగీతికామృతాసార మెసఁగ
వర్ష వేళను బోలు నవ్వినజభవుని
నాట్యశాలను గడచె దానవవిభుండు. 266

౩. అజుఁడు గొలుపుదీరి యంతిపురంబున, కిరుగుపనుక నొక్కయరుఁగుగప్ప
రాలత్రోవఁ గానరాకుండ డాఁగియా, వెనుక మెల్లన వఁజనుచునదుట. 267

తే. భానుపరిపూర్ణసీహారభానుచిత్ర, భానుభానుమహాజనిస్థానదృశ్య
మానసూచిక్యదేవీప్యమాన మైన, కేళికాగేహపాళి వీక్షించి కొనుచు. 268

౪. శారికాకలకంఠసగుణనిర్గుణవాదనిర్ణయప్రవణవాణీశుకంబు
రథవియోజితమనోరథమనోజ్ఞవిహరహరివాహనరాజహంసకులము
నన్గ్రాంతవికచపద్మామంభోజవిహరమాణాజ్ఞాతవిరహిరథాంగయుగము
భారతీనగరవాభ్యసనలీలాలోలకవకవకలరవకలరవంబు

తే. గురుకుచాహాసపుష్టితచకోరకంబు, గానవిద్రవమాణశృంగారసౌధ
చంద్రకాంతాంబుకణపాయిచాతకంబు,నగుచుఁ జెల్వొందు కేళీగృహంబునందు.

మ. తళుకుంజప్పరకోళ్లమంచమున నిద్రాజాతపూసెజ్జపైఁ
బలుకుం జిల్కలకొల్కి రాచిలుక బాబాసాహిబూసయ్యపుం
గలనఁ సౌఖ్యముగాంచి మైబడలఁగా గాఁపంపునిట్టూరుపు
ల్వాలయ స్నిద్రితుఁడైన పద్మభవు నాలోకించి యాలోపలన్. 270

తే. అతుల మాణిక్యదీపము లార్పరాదఁ,
దనదు సైమ్మేనిఁ గాయన త్తఱిని శోయించి
యున్న యుడిగెపుపూఁబోండ్ల యొడలిమీఁదఁ
బాఱనియ్యక యొకయోరఁ జేరవచ్చి. 271

మ. అతులంబై తగు బ్రహ్మవర్చ సము డాయన్రామిఁ బొంచున్నచో
నతివేలాయుతనాసికాసుషిరయాతాయాతనిశ్వాసమా
రుతసంక్షుబ్ధచతుర్ముఖంబులను మూర్ఛల్పొంది వేదాళిని
స్రుతమైనఁ హరియించె దక్షిణమరుత్సోభర్త విభ్రాంతుఁడై. 272

సీ. హీరకుట్టిమభూము లిసుకనేలలటంచు గట్టిగానడుగులు పెట్ట వెఱచుఁ
బచ్చఁకట్నంబు పచ్చికపట్టను వెఱవెడ మునివేళ్ల నడచిపోవు
నిలువుటద్దంబుల నీడలు పరకించి పరులంచుఁ జేకత్తిపఁబలసఱచుఁ
దానుఁచ్చినతోరిపి గానకతలబొప్పిగట్టిఁగాఁ గుడ్యభాగములఁ దాఁకుఁ
తే. దడఁబడుచు నిద్రపోయుడి తలిరుఁబోండ్లు
పాదముల మెట్టుఁ గాని మున్పంటిధైర్య
మూనలేఁడయ్యె విను మెంతవానికైన
దొంగతన మున్నయప్పుడె దొడరుభయము. 273

మత్తకోకిల. అంత నొక్కక్రమంబునం దనుజాధినాథుఁడు భారతీ
కాంతుకేళిగృహంబు వెల్వడి కంధిగర్భముఁ జేరఁబో
నంతయు న్మాఅవెట్ట వేదము లీశ్వరా మముదే,తా
హంతచేఁ బడకుండఁబ్రోవవె యంచు బెట్టుగ భూవరా. 274

తే. అప్పు డచ్చెరువందుచు నంబురాశి, నరినుండెడి సప్తర్షి వరులీదేమి
యార్తనాదంబొ కపటమీనావతార, తేటు తెల్లమిగా మాకుఁ దెల్పవలయు.

ఉ. నావుడు శాంబరీశ్వరనాయకుఁ డిట్టను మోనులారవా
ణీవిభుఁ డిట్ల మైమఱచి నిద్దురవోవఁగఁ జూచి యాహయ
గ్రీవుఁడు చోరవృత్తిని హరించి తముంగొనిపోవుచుండఁగాఁ
గావఁగ దిక్కులేమిఁ గడఁక న్మాఅవెట్టదొడంగె వేదముల్. 276

ఉ. కావున మ్రుచ్చు రక్కసుఁడ గ్రక్కున నొక్కటనుక్కడంచి వే
దావళి నుద్ధరించి క్షితిదాంతవిసిక్తితుఁ డైనబ్రహ్మ కిఁ
బోవలెనంచు మించుజలముఁ బలముం గలముం బయోధి నెం
తేవఁడిమీఱఁడించి దురతిక్రమపేగపరాక్రమంబునన్. 277

మ. సమయాంభోనిధిఁజొచ్చి చండతరచంచద్వాల మల్లార్చుచుఁ
సమరోజ్జృంభితజంభశాసన భుజాస్తంభాగ్రసంభోళి దు
ర్దమశృంగంబున వేదచోరపురవప్రశ్రేణికల్ నుగ్గునూ
చముగాఁ దాఁకె సుధాశనాసహనయోషాగర్భనిర్భేది యై. 278

మ. అటులం దాఁకిన యంత దంతికరలుఁనాబ్జంబు చందంబునఁ
స్ఫుటితం బైనపురంబు వేవెడలి రక్షోవీరు లీక్షించి యె
చ్చోటలే దిట్టికడానిచోఁ యిదిగొంచుంపోయి చేకాక్కఁగా

ఘటియింపంగను దైత్యనేత కని దోర్గర్వం బఖర్వంబుగన్. 279

తే. గాలములు వైచువా రదికాదటంచుఁ, బెనువలలు వేయువారవి పసికిరావ
టంచు నడిగా రచెక్కకై యరుగువారు, నైన యసురులకని యె నమ్మినమూర్ఖి

ఉ. ధీవరులార గాలము తురింబఱిలంబుగ సృష్టిగ్రుచ్చి మీ
రీవగవైచినంబగులనేటుకి నేటికి వింతమాంసముల్
గావలెనంచు వచ్చితిని గాపుననేవలెనన్న మీహాయ
గ్రీవునిగ్రుచ్చి వైవుఁడు హరింపుదు నంతటమిమ్ముఁ జేరుదున్. 281

ఉ. ఇంతప్రయాస మేల చనుఁడిప్పుడ యంచును వారుసూడఁ దా
సింతయి యంతయై వెనుక నేనుఁగయంతయి కొంఱయంతయై
యంతయుఁ బెద్దయై కడలిగుల్లెడ నిండి సహస్రయోజనా
క్రాంతతనూవిలాసమునఁ గన్పడఁ జూచి సిఱాటసైనికుల్. 282

క. నరభక్ష్య మైనమీనము, నరభోజనభక్ష్య మౌననఁగఁజత్రంబె
పరికించెద మిట నేఁడా, సురపతి నినుదినుట నీవసురపతిఁ దినుటల్. 283

మ. పరం గారణమేమి యంచు దనుజల్భాహాఁటఁ బ్రాఢిచేఁ
గదల న్మోదుచు నీఁదులం బొడుచుచుఁ ఖడ్గంబులం జించుచుం
గదియ న్నన్గొని మత్స్య మొక్కపరిశృంగం బట్టిటుం ద్రిప్పఁగా
సుదరంబుల్ శరముల్ దెగంబడిరి దైత్యుల్వేనవే లొక్కటన్. 284

శా. ఆవార్తల్ హతశేషసైనికులచే నాలించి సేనాని దా
నీవేళంజని దానిఁ దెత్తునని వే మేతేరఁ ద ద్వాలలీ
లావిక్షిప్తమహానగాళిపయి వ్రాలం గూల సైన్యంబుతో
దేవారాతివరూథనీవిభుఁడు మధ్యేరాజమార్గంబునన్. 285

వ. అంత. 286

శా. వాలోత్క్షిప్తగిరు ల్సురారిపురిపై వ్రాల నిశ్శీర్ణంబులై
రాలె న్దోపురముల్ గృహంబు లురిలెం బ్రాసాదముల్ నుగ్గులై
తూలె న్దోటలుమ్రగ్గె సౌధములు దోడ్తో ఛిన్నభిన్నంబులై
ప్రీలె న్మండపపంక్తు లొడ్డగిలె నావిర్భూత ఘోషంబునన్. 287

తే. వాని లోపల నొక్కపర్వతము వచ్చి, తానుగొలుపున్న కేళిసౌధమునఁ బడినఁ
బగిలి పైఁ బడఁ జేతులఁబట్టి యవల, వైచివెల్వడివచ్చి నిశాచరుండు. 288

తే. అగమురా గారణంబేమి యనుచు మంత్రి
జనుల నడిగినవారలు వినయమునను
దేవ యొక పైఁడిచోఁ యీదివిచేరి
విస్మయము సేయుచున్నది వివిధగతుల. 289

సీ. తిమితిమింగిలముఖ్య దీర్ఘమత్స్యంబులఁ గొమ్మునఁ గుదులుగాఁ గ్రుచ్చియెత్తు
దనసంతతికి మేతఁగొనివచ్చురీతి దిక్కరిశిరీరంబుల గరులనాను
దృఢవాలమున గట్టు లెగయంగఁ గొట్టుచుఁ గేళిమై గందుక క్రీడ సలుపు
నుగ్రసత్త్వాహార ముపశమించుటకు నా బడబానలముగొల్లి పాఱవిడుచు

తే. నాశరచ్ఛేదనముఁ బృణప్రాయముగను,జలుపు టేవింత యదియకావలె నటన్న
గుటుకుమనకుండ బ్రహ్మాండకోటి మ్రింగి,సప్తజలధులుద్రావదే ఱుణములోన.

క. అని మంత్రులు వినిపించిన, విని నవ్వుచు లేచి దైత్య విభుఁ డదియేదీ
కనుఁగొందముగా కని తను, దనుజులు గొలువంగ వార్ధితటగతుఁ డగుచున్.

మ. కనియ న్దానసపార్శ్వగ్రామఁ దెదుటం గల్పాంతపాథోధిరా
డనుగామీనము సాధులోకవిపదాయాసచ్ఛిదావ్యాజనం
జనితోద్యత్కరుణాధృతాయతతరీస ప్రర్షిభూమీనము
న్ఘనదంష్ట్రాంగవిభాజితాయతతమీకామీనము స్మీనమున్. 292

చ. కని యిదిమీనుగాదు లయకాలమహాబలనీయమానకాం
చనకుధరంబ యంచు మనసంశయమందుచుఁ గాలరుద్రనా
లనిభసహస్రదంష్ట్రలు జ్వలత్కబడబానలకీల లోలిలో
చనములు ధూమకేతుసదృశంబగు వాలము చూచి సివ్వెఱన్. 293

మ. ఇది మీనంబగునైన నేమి యసిచే నింతింతగాఁ ద్రుంతునో
కుదియంగొట్టుదునో గద ష్నిశితమౌ కుంతంబునం గ్రుచ్చియ
త్తుదునో మీఁదికి నిప్పడంచు మిగుల న్దుర్వారగర్వాంధుఁడై
కదియం జూచి మృషాధుపాధిపుఁడు జాగ్రద్వాలమల్లార్చుచున్. 294

తే. శార్ఙ్గలీలావినిర్ముక్తశరముల రిపు, సేనఁగీలాలసిక్తంబు సేయుశౌరి
శార్ఙ్గలీలా వినుర్ముక్త శరముల రిపు, సేనఁగీలాలసిక్తంబు సేసె నపుడు 295

ఉ. ఓరినిశాచరాధమ పయోరుహగర్భుఁడు సిద్రవోవఁగా
నూరక యేల కైచ్చితివి యుత్తమవేషము లందు నేమిచే
సూరను నేఁడు నీకకట క్రోతికి మూసికమేల గూలఁగా
గారణముంటఁ జేసి చెడుకార్యముచేసితి వింతె యిట్లయిన్. 296

క. అనవిని నీవా మురిరో, యనియుంటసి మంచికార్యమా యెను నేఁ జే
సినపుణ్యంబునఁ గా నిను, గనుఁగొనఁగాఁ గలిగె నింతకాలంబునకున్. 297

శా. నే నేదిక్కునఁజూతునో యనుచు నెంతేఁతి వారాశిలో
మీనంబై మిడుకంగఁ జొచ్చితి వయో మేలే హరీ దీనికిం
కే నేమందును డాఁగఁబోయినఁ దలారిల్లయ్యె నే డేడకుం
బోనౌఁ జిక్కితి వంటయింటిశశమై బోనంపుఁ బెన్గూటికిన్. 298

చ. ఇదె కనుఁగొమ్మటంచు నిటలేక్షణరూక్షకటాక్షనీక్షలఁ
గుదిగొని నిప్పు లుప్పతిల ఘోరతరభ్రుకుటీకరాళమై
వదనము భానుమండలము వైఖరి జేగులుచాయ మించఁగా
గదఁగొని త్రిప్పివై చె లయకాలమహోద్ధతి 1తీరుమీఱఁగన్. 299

తే. ఆగదానవుఁడ ముద్దండమగుచుఁ దాఁకి, తోడఁ వెండ్రుకయైనను దులుపఁ డయ్యె
నేమిచెప్పుదు బృథురోమనామధేయ,మపుడు సార్థకమయ్యె మత్స్యంబునందు. 300

వ. అంత. 301

మ. ఘనరోషంబున మీనమూర్తి నిజనిశ్శంకంబె త్తి తీరస్థుఁడై
మనుజాశిప్రభు నేయఁగాఁ దెగియె రంభాస్తంభముంబోలి తి
త్తను వచ్చో నరుణోదయం బయినచందంబొప్ప రక్తౌఘము
ల్వనధిం దేలె వినిద్రతం దగఁదే జతుర్వక్త్రాబ్జము ల్బ్రహ్మకున్. 302

తే. నిదురమేల్కొ్ని వేనము ల్నెమకి కానఁ, జాల కంభోజభవుఁడ డ్డిఁదేలియాడు
మీనమూర్తిఁగనుంగొని మేనువొంగఁ, జేరి ప్రణమిల్లి సన్నుతిచేసె నిట్లు. 303

శా. శ్రీమీనాకృతయే నమోఽస్తుభగవత్ సృష్ట్యాదిసంధాయినే
హైమాహార్యరుచే హృతానతశుచే సారాసపాథోముచే
సాముద్రాంబువిహారిణే దితిజనుస్సంహారిణే హారిణే
స్వామి న్నాపహి కృపాపహి తే హితతరా సర్వేషుదేహీ శ్రుతిః. 304

మ. అని కర్ణించు సువర్ణగర్భునకు నేదాళిం బ్రసాదించి గ్ర
క్కునఁ దైత్యోక్యము సృష్టిసేయుమని శ్రీకాంతుండు పంపన్ సహా
వని వాణీశ్వరుఁ డాగమోక్తముగ సూర్యాచంద్రతారల్దిశం
బునుభూమిన్నభము న్సృజించెను యథాపూర్వంబుగా నంతటన్. 305

క. అనఘుండగు సత్యవ్రతు, మనుపట్టముగట్టె శౌరి మన్ననఁ జతురా
ననుఁ డాతఁ డై వివస్వతు, కను వీరంగలిగి యిప్పుడ గన్నిగులన్. 306

మ. మనుజాధీశ్వర యించిరారమణు శ్రీమత్స్యావతారంబు భ
క్తిని విన్నట్టి కృతార్థు లుత్తమమహాదీర్ఘాయురారోగ్యము
ల్గని సత్యవ్రతసార్వభౌమని గతిం గల్పాంతరస్థాయి
ర్తిని జెన్నొందుదు రబ్జనాభకరుణాసృష్టైకపాత్రంబు లై. 307

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు చెల్ప విని ప్రమోదాన్వితుఁ డై
జనమేజయుఁ డుర్వీకళ, యనఘా వినవలతుఁ చెలుపు మని యడుగుటయున్.

మ. తనయాగ్రేసర రామదాసవిలసత్సాహిత్య హృష్యన్మనో
వనజాశంకరదాస గానకలనా వైయాత్యవీణానువా

1 మీఱఁ జైచినన్.

దన సమ్మోదన పద్మనాభపరితోదాకార్థశృంగారఖే
ఽనపద్యాకరరంగకాయి మధుర లాప్రియంభావుకా. 309

క. లక్ష్మాంబికామనోహర, లక్ష్మీకరుణాకటాక్ష లక్ష్మణలీలా
లక్ష్మణవాణీవైభవ, లక్ష్మణపూర్వాగతార లలితాఽకారా. 310

కవిరాజవిరాజితము. ధనపతితారణ దుర్మదతారణ దానయుతారణరంగహరా
ఘనగిరివారణ గర్జితవారణ గంధిలవారణ మధ్యపురా
యనఘవిచారణ హర్షితచారణ యంబుజచారణ కాంతిరుచా
వినమితకారణ వీరసికారణ విక్రమకారణ ధైర్యధరా. 311

గద్య. ఇది శ్రీరామభద్రసయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తతరాష్ట్ర
భామాకవిత్వసామ్రాజ్యభోగాయ సకలవిద్వత్కవిజనవిధేయ ధరణిదేవుల నాగ
నామాత్యసుధాసముద్రసమున్నిద్రపూర్ణమాచంద్ర రామమంత్రీంద్రప్రణీతం
బైనదశావతారచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

ఁ. మత్స్యావతారకథ సమాప్తము.

౨. కూర్మావతారకథ.

ద్వితీయాశ్వాసము.

నారిమణికిరుణాం
భోసిధిసంభవవిచిత్రభోగానంద
స్థానవిచక్షణ చంచ
న్నానాగుణకృష్ణ పద్మనాభసికృష్ణా. 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ
శేఖరున కిట్టు లను వ్యాసశిష్యమౌని
థారుణీనాథ కూర్మావతార మీకను
చెలియఁ జెప్పెద విను మని చెలుపఁ దొణఁగె. 2

తే. జగములు సృజింపఁ బ్రోమింప సంహరింపఁ
జాలుమూర్తులఁ గని పెంపఁజాలినట్టి
యత్రి కనసూయకును సాటియైన సూని
దంపతులు గల్గుదురు జగత్త్రయమునందు. 3

క. ఆదంపతులకు గిరిక, న్యాదయితాంశమున- బుత్రుఁ డనఁ బొడమి స్వతఃస్
ప్రాదుర్భూతజ్ఞానుం, డై దుర్వాస స్తపోధనాగ్రణి వెలయున్. 4

క. కోమలపల్లవనిభ వా, సోమునిఁ బరిపీతవసనసోమును సుషమా
సోమునిఁ బోలిన దుర్వా, సోముని నుతియింపఁ దరమె సోమునికైనన్. 5

క. ఆలీలాశివ్రఁ డానం, దాలోలపయోధి మగ్నుఁ డై యెల్లపుడుఁ
బాలుసివలె నున్నతుని, పోలికఁ జరియించు నుండు భువనములందున్. 6

క. అతఁ డొకనాఁడు సుపర్ణ, శీతిభృత్తటి విహరణంబు సేయఁగ నత్య
ద్భుతమై యొకవాసన రా, మతి నెంతయుఁ జెలఁగి భృంగమార్గోన్ముఖుఁ డై.

సీ. గంధర్వభామినీగానశ్రుతీభవత్కచనికషణోద్గీర్ణరవము
కపిధూతశాఖిశాఖాపతజ్జాంబవగ్రహమూళుమునికన్యకాజనంబు
లగ్న కామాయకాలస్కంధమిషతటిత్వల్లోకననటబ్బర్హిణంబు
శుకదష్టమూకంచమకరంచవాహినీతరణలీలాలోలహారిణకులము

తే. సతతమునిదత్తహవిరన్నజనితతుంద, భారసుత్రామమహానదుర్బలఘనవ్ర
కామబలవర్ధనోద్దామహేమధూమ, పావనం బగు నొక్కతపోవనంబు. 8

తే. కాంచి తత్రత్యమౌను లాకస్మికముగఁ
దనునిరీక్షించి యయ్యష్టతనునిఁ గన్న
కరణి భక్తియొనర్పఁ గ్రేగంటఁ గనుచు
వాసనాహేతు వరయుచు వచ్చి యెదుర. 9

సీ. చిన్నిప్రాయముదానిఁ జిన్నారిపొన్నారి యంచకానగలసోయగముదానిఁ
గొదమగుబ్బలదానిఁ గ్రొమ్మించుగ్రమ్మించు నెమ్మేనినిగనిగన్నిగలదాని
ముద్దుఁబల్కులదాని నిద్దంపుటద్దంపుమురిపంపుసోమునెమ్మోముదాని
రవలపావలదాని రంగారుబంగారుతమ్ములఁ గేరుహస్తములదానిఁ

తే. జెలువుగలదాని నెఱనీటు గులుకుదాని
సొగసుగలదాని బెళుకుకందొగలదాని
సొంపుగలదాని నొయ్యారమొలుకుదాని
నొక్కవిద్యాధరినిఁ గాంచె యోగివరుఁడు. 10

తే. అప్సరోలోకమంచుఁ నీ యయ్యతివతంస
మాత్మఁ జలియింపఁ జేశ్వరాంశావతారుఁ
డీమహామహుఁ డంచు మోహింపఁజేయ
వెఱచె గాఁబోలు నవ్వేడవింటిబోదు. 11

సీ. అతనుజపామృత్తి నలరారుచెలికేలు దొరసినస్ఫటికాక్షసర మనంగఁ
బాణిపంకజమునఁ బ్రభవించి యెండ్రంఁక దిగజారుతళుకుము త్తెపుసరి యస
హస్తాభిధానమోహమునశయంబున వ్రాలిననక్షత్రమాలిక యనఁ
గమనీయనవ్యశృంగారకరోర్మికాపరిపతజ్జలబిందుపాళి యనఁగ

తే. నఖరనిష్కాంతకాంతిసంతాన మనఁగ, మధుకరాకర్షి ఘుటికాసమాజ మనఁగ
హస్తగతకంతుభాగ్యచర్ణాళి యనఁగ, నలరుసంతానసూనమూల్యంబు గాంచి.

తే. మేలుగాకలె బాల నీకేలిపూల, వంకకనిచేరు సూనిమార్తాండుఁ జూచి
దండనుండు వధూటి కైదండ పలలి, దండ మని కేలుమోడ్చి వేదండగమన. 13

క. కులుకువలిగబ్బిగుబ్బల, జిలుగుంబయ్యెంటఁ జక్కఁ జేర్చుచుఁ బలికెన్
స్థలకంఠి బెళుకుకన్న, తళుకులు వేఱొక్క కనుమదామురూర్వన్. 14

ఉ. ఓమునిసార్వభౌమ తపనోపమధామ గుణాభిరామ సు
త్రామముఖామరు ల్భువిదుదంచితకీర్తులు సన్నుతింపఁగా
నేమును విందు మీపదము లెన్నఁడు నేఁ గనువిందుసేయ నే
డేమియు సంభవించె ఫలియించెను గోరిక లెల్లఁ గొల్లగన్. 15

క. కావలసినఁ గైకొనుమా, పావన మగుఁగాక నాదుభవమదవీయం
బీవన మంచు ముసీంద్రున, కావనిత ప్రసూనదామ మామోదమునన్. 16

క. ఇచ్చిన మచ్చికఁ బుచ్చుక, యచ్చెలి మెచ్చుచు ముసీంద్రుఁ డొడఁబరలఁ దాల్చెఁ
జిచ్చుఱకనుదేవర వై, యచ్చరనదిఁ దాల్చుచెలువ మచ్చుపడంగన్. 17

తే. ఇటుల దాలిచి సంతుష్టహృదయుఁ డగుచు
మరలి కరమునఁ గైకొని మమతమీఱఁ
గన్నుఁగవ నొత్తికొనుచు వక్షంబుఁజేర్చి
కంఠమున వైచి యవల సుత్కంఠఁ జనుచు. 18

సీ. గంధర్వులగ్రభాగమున బోడనమించు ఘోటుల దుమికించుకొనుచు నడువ
వెనుదండ నుద్దండవేదండకాండము ల్పమదమంథరయానసరణి నడువ
నిరువంక నకలంకవరరత్ననిర్మితహాటకరథకోటు లరుగుదేర
వెలిడాలు గ్రమ్మించు మిచ్చుకత్తుల వేల్పుమూక లెల్లెడలఁ గ్రమ్ముకొని నడువ

తే. గంభనాట్యంబు మిగుల సంరంభ మెసఁగ, వెల్ల యేనుఁగునెక్కి శీవెల్ల మెఱయ
వెలయు వేడుక వాహ్యాళి వెడలివచ్చు, నమరనాయకుఁ గాంచి సంయమివరుండు.

తే. చేతి పూదండ సైని వైచిన సురేంద్రుఁ, డది కరంబునఁ గైకొని మదకరీంద్ర
కుంభమున నిల్పఁ జెలువొందు శంభుశైల, శృంగనంగతగంగాతరంగిణి యన. 20

తే. అంతఁ జంచలకుంభికుంభాగ్రసహిత, పుష్పదామంబు దిగజాఱి భూమిఁ బడియ
దేవవిభురాజ్యగర్వితమోవినాశ, సూచకంబయి పడు తోకచుక్క యనఁగ. 21

వ. అంత. 22

క. శీకరమరథారాజల, శీకరశీకరము పోల్లసితమధుపాళీ
శ్రీకర మా కరమున గం, ధాకరమాల్యంబు దిగిచి యత్తతీఁ గడిఁకన్. 23

తే. చరణములవ్రాలి కర్ణదేశముల సోలి
యాశ్రితాళులు మొఱవెట్ట నాలకింప
కలరుసరి రాచె మదకరి యంతెకాదె
యాశ్రితులయుక్తి లేల మదాంధులకును. 24

క. ఈమెయిఁ చా నిచ్చినసుమ, దామము సామజము దిగిచి ధరఁ బొరలింపం
గా ముని గనుఁగొని తొలుతం, గామని హరియించుహరునిగతి నుగ్రుండై. 25

చ. కటతటముల్ చలింపఁ గడకన్నుల నిప్పుక లుప్పతిల్ల భ్రూ
కుటి నటియింప నెమ్మొగము కోటిరవిప్రతికోటిగాఁగ వి

స్ఫుటపటుదీర్ఘనిశ్వాసనము ల్బలితంపుసెకల్విదిర్వఁగాఁ
గిటకిటఁబండ్లుగీటి పలికెం జటిధూర్జటి హుంకరించుచున్. 26

ఉ. కన్నులు బ్రహ్మ రెండొసఁగఁ గానఁగలేఁడని గౌతముండు దాఁ
గన్నులు వేయొసంగె నధికంబుగ నల్లు మదాంధకారసం
పన్నము లొటచేఁ దెలియఁజాలవు తన్మదకారణంబు సిం
క న్నినుఁగూఁడనీయ కుపకారముచేసెవఁ జూడు వాసవా. 27

ఉ. ఏమునవచ్చు నిన్నిఁక సురేశ్వర! నే నుమదామ మిచ్చినఁ
స్వామి! మహాప్రసాదమని చయ్యన నంది ప్రమోదలక్ష్మి నె
మ్మోమువికాసమొంద నిజమూర్ధమునం ధరియింప కీగజ
గ్రామణి చేతికిచ్చి కనుగంప నొనర్చితి ధైర్య మెన్నఁగన్. 28

ఉ. ఇందునఁగాని మేమెఱుఁగమే భవదీయమహత్వ మోరిసం
క్రందన నన్ను నెవ్వనిఁగఁ గాంచితి విప్పుడు విప్రమాత్రుఁగా
నెందమునం దలంచితివొ యెప్పర మప్పని నన్నువిన్న గో
విందపదృతాబ్జరోచిరరవిందభవాదులు దల్లడింపరే. 29

చ. ఎతేఁగెదుగాక మాట లీకనేటికి నేఁటికి మాటిమాటికిన్
స్మఱచితె నామహత్వము సమస్తజగజ్జనగీయమాన మై
మెఱయ వసిష్ఠముఖ్యు లగు మిక్కిలిశాంతులరీతిఁ జూచితో
యటమును వజ్రశుంభపుగదా యవిదారణకారణాయుధా. 30

చ. అలుకపు బ్రహ్మహత్యకుఁ బరాంగనసంగతి కోటలేదు ఖ్యా
తులపగ నీకవశ్యకము దోసమునూడవు యజ్ఞవిఘ్నముల్
సలుపుటకై పరోన్నతికి సైఁపవు నీకు సురేంద్ర పట్టముఁ
నిలిపినధాత దూఱవలె ని న్నవనేటికి గోత్రభేదనా. 31

సీ. అవిపక్షవిచ్ఛేదనాయత్తతరుఁడవీ వపిపక్షరక్షణోదారుఁ డతఁడు
పాకశిక్షణదక్షపవి వీవు సర్వతోముఖపాకపోషణోన్ముఖుఁ డతండు
ఘనశృంఖలాబంధకరణలోలుఁడ వీవు బహుఘనజీవనవ్రదుఁ డతండు
పుణ్యజనద్వేషపూరితాత్ముఁడ వీవు పుణ్యజనావాసగణ్యుఁ డతఁడు
తే. సతతసత్త్వవిభాసి రాజసగుణాతి, దూరుఁ డబ్భువననిధినిస్తుల్యుఁ డెందుఁ
దలఁపఁ దైర్యలోక్యలక్ష్మి యాధన్యుఁ జేరు, నీకు నెయ్యెది యటమీఁద సిర్జరేంద్ర.

క. భూసురులకు నవమానము, సేసిన నెటువంటివాని శ్రీయు వెఱయునే
వాసవ మముఁబోఁటులకుం, జేసిన నందేమి చింతచేయఁగ సింకన్. 33

చ. అన విని గుండె జల్లన సురాధిపుఁ డభ్రముఁవల్లభంబు చ
య్యనడిగి వల్లెవాటుగ భుజాగ్రమునందగు మేలిజాళువా

బినుఁగు మెఱుంగుబంగరువు చేలచెఱుంగు కటీతటంబునం
బెనఁచి మునీంద్రపాదములమీఁదట వ్రాలి విసీతిమీఱఁగన్. 34

క. స్వామీ నే మీదాసుఁడ, నామీఁదం గోప ముంప నాయమె కరుణా
కోమలకటాక్షవీక్షా, శ్రీ మెఱయఁగఁ బ్రోవు నతులు చేసెద మీకున్. 35

క. భవనిధి మీ రిపు డెన్నిన, యవగుణపుంజముల కెల్ల నాస్పద మగు నే
నవివేకి నైదు నైనఁ, భవదంఘ్రులు చేరినాఁడఁ బాలింప రయన్. 36

క. నేరిచిన నేరకున్నను, గూరుచుకొని రాఁ మీరె కోపించిన నె
వ్వారిఁక మాకు శరణ్యులు, కారుణ్యం బంపవయ్య కరుణావార్ధీ. 37

క. పెక్కువగల హరి యిటువలెఁ, బెక్కువగల వేఁడ మౌని పృథుహుంకార
మ్మక్కువ గఁగలఁజేయఁగ లో, మక్కువ గలయట్లు లనియె మఘవునితోడన్.

తే. విబుధనాయక నీవెంతవేఁడికొనిన,నాకు దయరాదు శాంతి యెన్నఁడు నెఱుంగ
నట్టిమానులు వేఱె మమ్మటులు గనకు, కఠినచిత్తుని దుర్వాసుఁగా నెఱుంగు.39

తే. గౌతమాదులు ని న్నొకిపునునిఁ జేసి, వినుతి సేసిన నీవును విఱ్ఱివీఁగి
యిటులు నవమతి చేసితి వింతె కాని, యిట్టుగలేవైతి మమ్ముల సించు కైన.

సీ. తనకుఁ బ్రత్యుత్థాన మొనరింపకుండిన తమిమించుకొన బృహస్పతిని గాను
దనభార్య బలిమిఁ బట్టినఁ జూచుకొని తాళుకొన నే నలయతధ్యమునిగాను
దానంపిన త్రిశంకు ధరణి ద్రొబ్బుంగఁ గాంచియును సైరింపఁ గౌశికుఁడఁగాను
దనయాగమున నాయుధమును వైచిన తప్పుఁ బాటింపమికి గురుభ్రాతఁగాను

తే. దనకళత్రంబు లోఁజేసికొనుట యెఱిఁగి
యమితనేత్రము లూసఁగ గౌతముఁడఁ గాను
వసుధ సహ్యాంతిసారసర్వస్వ మగుచు
వెలయుదుర్వాసుఁగా నన్నుఁ దెలియు మింద్ర.

తే. ఊర్వశీనందనుఁడు మేనకోపభర్త, వేగ నీయిల్లు గాచి దీవించి యమ్ము
తంబు లూసఁగఁజెడివారు నీతప్పనైపఁ, వలయుఁగా కేల సైరింపవలయు మాకు.

మ. కుటిలభ్రూకుటికంబుఁ గ్రోధదహనక్రూరజ్వలజ్జ్వాలికా
చటులాటంబు రవచ్ఛటాకటకటాస్వానంబు శేషాహివి
స్ఫటస్ఫూత్కారకరాళనిశ్వసనసంపూర్ణంబు భూయోనట
త్కటమౌ మద్వదనంబు గన్గొనఁగ శక్యంబే పురారాతికిన్.

క. త్రైలోక్యరాజ్యసంపద, చాలా వగమయ్యె ననుచుఁ జర్చింపంగా
నేలా యిక క్షీరాంబుధి, పాలౌ నని చనియ మౌనిపాలకుఁ డధిపా.

తే. శాంతినిధితండ్రి యనసూయ జనసి యనుజుఁ
డమృతవీధితి యట్లయ్యు నాగ్రవృత్తి

విడువలేడయ్యె దుర్వాసుఁ డడుగనేల
యంశఫలమే ప్రధానమో నఖిలమునకు. 45

క. దుర్వాసుఁ డిటులు శాపము, దుర్వారముగా నొసంగి లోలఁగిన నెంతే
నిర్వేదన మదిఁ బర్వఁగ, నుర్వీధరవైరి నిజపురోన్ముఖుఁ డగుచున్. 46

తే. అకట యొకతప్పు సైఁపక యతి శపించె
ముక్కుఁనసె యుండుఁ గోపంబు మూర్ఖమునికి
నెఱిఁగి పూఁబంపలేనైతి నేను మున్నె
యింకఁ జింతింప నవ్వరే యెవ్వరేని. 47

సీ. ఊరకెయుండక యుబుసుపోకలకునై యేనేలవచ్చితి నిట్టిపనికి
వచ్చిననేరమే వలసినచోటికి నేను రా మాన రానేల యిటకు
వచ్చినవాఁడు దోసవనెపోక పూవుండ నేటికి నామీఁద నెగురవైచె
వైచిన నదిగొని వరభక్తిముపక కరి కేలయిచ్చితిఁ గండకొవ్వి

తే. యంతమాత్రంబునకె మాని యలుగనేల, యింతలేసులు రానేల యేమి నేయ
నింక నెవ్వరి వేఁడుదు నేది దిక్కు, హావిధీ యంతచేసితి వనుచు వగచి. 48

సీ. వికావతారోహమై రాదు తెలితేజ తెమ్మన్నఁ గానక తిరుగు సాది
సంగీతమేళ మచ్చరలఁ బిల్వుఁడటన్న వెనకి లేరని వచ్చు వేత్రధరుని
నందనవనిఁ గల్పనగములు లేవని పలుకరించిన వనపాలకులను
గామధేనువు దొడ్డిఁ గాన మెందేగెనో యని విన్నవించు గోష్ఠాధిపతిని

తే. బృథులచింతామణీభద్రపీఠిఁ గొల్వు
చావడిని లేమిఁ దెల్పు సంచారికులను
బొక్కసము శూన్య మగుటకుఁ బొగులువారిఁ
గాంచి దేవేంద్రుఁడు విచారకలితుఁ డగుచు. 49

తే. చిన్నవోయినమోమునఁ జేరవచ్చి
దివిజపురి యెల్ల నేనుఁగుదిన్న వెలఁగ
పంటివలె రిత్తయగుచు [1] నప్పటికి నున్న
గాంచి యతఁ డుండె నిఱుపేదకరణి నంత. 50

సీ. పనిగల్గి పిలువనంపనఁ జేరరారైరి దినముఁ గొల్వ్వఁగ వచ్చుదిగధిపతులు
నెన్నఁటివలె స్తుతిపుష్పలు వేగినవచ్చి "విజయోస్తు" టంచు దీవింపరైరి
సంబళంబులొసంగి సంతరింపఁగలేమి విడిచి పోఁదొణంగె విబుధబలము
భయభక్తియుక్తి నెప్పటి [2] మేరఁ దనయాజ్ఞ బొంకింపదయ్యెను జౌరజనము

తే. మించి మెం డొడ్డసాగెను మిత్రకులము, గడలకేగిరి తగునూడిగములవారు
బయలుదేఁకిన సుతుఁడు లోపలను సతియు, గాని యన్యులు లేరైరి ఖచరపతికి.

---

1 నప్పంటికున్నఁ. 2 వలెఁ

తే. మానిశాపనిదాఘజృంభణముచలన, [1]శ్రీకృపామృతవీక్షణసిద్ధిలేక
భువనములు తొమ్మ మొందిన నవనిజనులు,సత్త్వహీనతఁ గర్మము ల్నలుపరైరి.

వ. అది యెట్లంటేని యక్కాలంబున సపనప్రచారంబు శార్దూలంబుల దానంబు దంతావళంబుల ధర్మంబు ధానుష్కకరంబులఁ దపోనిరూఢి కాలంబున వ్రతంబు మధుప్రతంబుల సదాచారంబు సదాగతి నధ్యయనపాటవంబు కురంగంబుల ధారాశుద్ధి తురంగంబుల నష్టాంగయోగంబులు నగ్రంబులం గాని జనుఁదు సెందుఁ జెందమిఁ గ్రముకమాత్రపురోడాశంబు నెఱుంగక యాసాసల నాఁక టం గుంది కంది పురందర ప్రముఖ బృన్దారకబృందంబులు వెన్నఁటికొనిన యుదరంబులు గుంటలుపడినకన్నులు దిమ్మడుచుకర్ణంబులుం గలిగి యెల్లెడలం బరిభ్రమించుచుండి రయ్యవసరంబున. 53

తే. మయవిరోచనమాలిసుమాలిపాక, జంభకారకశుంభనిశుంభమహిష
నముచిముఖులగుదైత్యదానవులఁ గూడి,బలి సువర్వులవై దండువెడలె నపుడు.

సీ. లిబ్బి నిబ్బరపుబ్బుగబ్బిగుబ్బెతమిన్న కలఁగి గొబ్బున నాథుఁ గౌఁగిలించె
బిట్టుల్కి గట్టురాపట్టి దొట్టినభీతిఁ జెఱలఁ జుట్టనవ్వేళ్లు చెఱినికొనియె
నుడువులననఁబోణి జడియకుమని వెన్ను సఱచు ప్రాణేశు జీచ్చువడిచూచె
దిగులొంది మూర్ఛనొందినశచీదేవికి సైతోయ్యపచారము ల్సలిపె వజ్రి

తే. కడమ కిన్నరగంధర్వఖచరసిద్ధ, సాధ్యనిద్యాధరాంగన ల్చకిత లగుచు
నేమి మైరొక్కొ తెలియ దుద్దామభీమ, రణరణద్భేరిధణధణధణధణల నపుడు.

సీ. ప్రతిసాగరంబు లై భద్రేభకర్ణస్రవన్మదాంబువులు భువనములాన
ధాటినిరాఘాటఘోటీఖురాగ్రభగ్నపరాగములు పరాగములఁబోల
జక్రపదావక్రచక్రమార్గంబుల భోగవత్యాపగాంబువులు వెడల
సైనికాస్యాన్యోన్యసంఘర్షణస్ఫులింగంబు లంగారవర్షంబుగురియ

తే. భూరిజయభేరిభాంకారఘోరరావ, పూరితాపారగహ్వారోదారమేరు
ధారుణీధ్రంబు మొఱవెట్ట దారుణముగ, దండువిడిసె బలీంద్రుఁడక్కొంజవండ.

తే. అంతఁ దనసైసికుల దుర్గ మాక్రమింపఁ
బంపుటయు వారు చటులదోర్బలము మెఱయఁ
గొండవ్రక్కల నుక్కళ ముండువేల్పు
తండములఁ జెండి యుక్కి యక్కొండయందు. 57

క. తెంపలు గలయడవులఁ దగి, లింప నిలింపాహితుల్ స్ఫులింగము లెగయం
బెంపెసఁగె బావకుఁడు బలి, సంపూరితతేజమనఁ బ్రచండస్ఫూర్తిన్. 58

తే. ఇంతపాడ వెక్కి రని బలి కెఱుకపడక, వనుల దగిలించినట్టి యవ్వహ్నికీల
దెలియరాదయ్యె గనకాద్రిదీప్తివలన, ధూమ మెసఁగెను దానవస్తోమరుచుల.

---

1 శ్రీకృపావీక్షణామృతసిద్ధి.

సీ. వెలవెలఁబాఱుమోములులాపులుసలింపఁ గదలెదిక్కులకు నై గరుడకులము
నిరవలంబంబునఁ దిరుగుచు వెఱ నోరు చెఱచుచుఁ జనియెఁ గిన్నరకులంబు
బోడనబీడి యచ్చోనిబ్బరప్రబర్వనసై దాఁటదొడఁగె గంధర్వకులము
వెఱచి వతానాకులసృత్తిభణము ద్రిప్పి పాతాళమంఁ బ సప్పన్నగతతి

తే. కాశికాదులు పగలైనఁ గానలేక, కన్నులగవలందుఁ దిమిరంబు గప్పికొనినఁ
బఱచె నెల్లెడ బలిదుష్టబలము మించి, కాంచనక్ష్మాధర మాక్రమించినపుడు.

వ. ఇవ్విధంబున బలి ప్రతాపతపనతప్తం బగుచు విగళితపౌరుషరసాసారం బగు స్వర్గకాసారంబున నిలువం జాలక నిఖలాసిమిషజాలకంబు సంచలించుచు జీవన వ్రదం డగుసరస్వతీరమణుం జేరంగోరి మేరూపరిభాగభాగనితరసాధారణా మణిగణిలోకచ్ఛన్నవిలోకిలోకావలోకం బగుకమలభవులోకంబునకుఁ జని. 61

సీ. వెలిచమ్మిరేకుపాత్రుల చిన్ని పాపఁడు నలుమోముదమ్ముల వెలయుసామి
తళుకుబంగారుతెక్కలవారువముజోదు బ్రతుకుస్రోద్దులలెక్కవాఁతకాఁడు
కడుపుబంగారుబొక్కసము సేసినదొర జీవనూత్రమున సృష్టించుజాణ
కెందమ్మిగద్దె యెక్కినవేలుపుల పెద్ద పలుకుఁబూఁబోణిఁ బ్రాణపదము

తే. దినముఁ బోరిడుగాయకుఁ గనినగేస్తు, కలిమిజవరాలు నోముక కన్న బిడ్డ
కంతుగాఁగిలితోడు లోకములజోడు,నలువ గొలుపున్నకనకమండపముఁ జేరి.

క. అష్టగిరీశ్వరులార్, ప్రష్టను సాష్టాంగ మెరఁగి స్వామినా! కరుణా
దృష్టిని దృష్టింపుము బలి, దుష్టాపట్టంభ మెల్లఁ దొలఁగింపు వెసన్. 63

మణిగణనికరము. అని మఱియును వినయముదగ వివిధు
ల్వనరుహభవపదపనజయుగము సై ర
గనకమకుటమణిగణినికరరుచుల్
వెనఁగొన నతి నలిపిన విధి గరుణన్. 64

తరళ. తరళభావముఁ జెందనేటికి దైత్య దానవకోటికిఁ
సరళవై ఖరి ముజ్జగంబులఁ జాలఁ బ్రోదియొనర్పఁగా
గరళికంధరుఁ డున్నవాఁ డిఁకఁ గ్రక్కునఁ రజతాద్రికిం
తరలఁగావలె నంచుఁ జెచ్చెరఁ దమ్మిగద్దియ డిగ్గినన్. 65

సీ. ఒఱగంట మెఱుఁగెక్క నొఱగుంగఁగలతెక్క హొన్నంచుపక్కెరయుదుటుసూప
దళుకుకారు మెఱుంగు దొలఁకు ముక్కుమెఱుంగు పగడపునొసపరిజిగిచిసుర్ప
సంజకెంజిగి నేలుచరణయుగ్మముడాలు వలయంపుపింతచెల్వంబు సూప
ముక్కున నసియాడుముదురుతామరతూఁడు ముత్యాలకల్లింబుమురువు నెఱపఁ

తే. గళుకుమెయిచాయ లుభయభాగములయందుఁ
భీలికి జగజంపుజల్లులచెలువు నింప

మలయు రాయంచకొదమసామ్రాణి నొక్క
సాది దెచ్చినఁ జూచి ప్రసాది యగుచు. 66

మ. ఎలమి న్బంగరుతెక్కపక్కెరహుమాయిం తేజి దాఁటించుచు
న్నలు మోమయ్య హుటాహుటిం గరలె జెంతం జేరి జేజేలరా
యలు సాహెరాయని హెచ్చరింప సుభటోన్మత్తక్షకాంతిచ్ఛట
ల్వలిపెంపుం దెలిచల్వపాపడలువైవ స్తుందుభు ల్మ్రోయగన్. 67

శా. ఈలీల న్సురలెల్లరు న్గొలువ వాణీశుండు శీఘ్రంబుగాఁ
శైలాసంబున కేగి శంభునకుఁ దత్కార్యం బెఱింగించిన
న్వాలాత్ముం డొక కొంతసేపు మదిలో భావించి వై రోచని
స్తూలింపన్ హరి వేడఁబోద మని తోడ్తో సంభ్రమం బెచ్చుగన్. 68

ఉ. గుబ్బలిపట్టిగబ్బివలిగుబ్బల బొబ్బలుతావికుంకుమం
గబ్బికొనంగఁ జాలు నెదఁ గప్పిన బెబ్బులిసెప్పచ్ఛవం
బబ్బురమై తనర్వఁ బ్రమథాళి యుబ్బుచు వెంబనంటఁగా
శిబ్బవయూథి తేజి దునికించుచు వచ్చెమహేశుఁ డత్తఱిన్. 69

క. ఈరీతి సకలనిర్జర, వారము గొలువంగ భవుఁడు వారిజభవుఁడున్
క్షీరాంభోనిధితీరము, జేరి నతుల్వలిప నుతులు చేసిరి భక్తిన్. 70

సీ. ఎయ్యదిప్రకృతివిహీనమై సచ్చిదానందనిత్యప్రపూర్ణత వెలుంగు
స్వగతసజాతివిజాతీయభేదముల్ గాంచు నెయ్యది సర్వకాలమునను
శేషేశ్వరాఖ్యలఁ జెలఁగు నెయ్యది యవిద్యయు విద్యయు నుపాధియై తనర్చు
జ్ఞానంబు జ్ఞేయంబు జ్ఞాతయుఁ దానయై వర్తించు నెద్ది సర్వంబునందు
తే. నట్టివేదాంతవేద్య మాద్యంతరహిత, మమలయోగీంద్రనిష్పంచాభిధాన
లక్షులక్షీత మపవర్గలక్షణంబు, నైనబ్రహ్మంబు మూర్తమై యలరుఁ గాత. 71

సీ. ఎవ్వఁడు 'తత్త్వమసి'ది వేదాంతవాక్యంబు వాచ్యార్థమై యలరుచుండు
నెవ్వనినుండన్న సీచరాచరములం బుట్టించు మాయ యద్భుతముగాఁగ
నెవ్వఁడు వరయోగిహృదయాబ్జమునఁ బరంబోతిస్వరూపుఁడై యొప్పుమిగులు
నెవ్వఁడు లక్ష్మీసమేతుఁడై క్షీరాబ్ధి ఫణిరాజశయ్యపైఁ బవ్వళించు
తే. నెవ్వఁ డఖిలజగత్త్రాణహేతుభూతుఁ, డెవ్వఁ డనఘసజ్జనాభీష్టదాత
యెవ్వఁ డఖిలగుణాస్పద మెంచ నట్టి, శ్రీవధూనేత సాక్షాత్కరించుఁగాత.

ఉ. అని యిచ్ఛంబున నంభోజసంభవశంభుసంభోళిధరప్రభృతు లనంతగంభీరవ
చోనిసుంధనంబులం బొగడు చున్న సమయంబున. 73

సీ. చంతిమహాపద్మధనఁడఁటుఁ డగువాఁడు పద్మాప్తనత్సన్నిభ్రమమువాఁడు
కరగతశంఖచక్రనిజ్యంఘణమువాఁడు మకరకుండలదీప్తి మలయువాఁడు

భావికచ్ఛపరూప భానకుం డగువాఁడు శ్రీముకుందాఖ్యచే జెలంగువాఁడు
ఘనసారకుందచందనకీర్తిగలవాఁడు నీలమేఘచ్ఛాయ నెగడువాఁడు

తే. శ్రీవరఖ్యాతిచే విలసిల్లువాఁడు, శ్రితనవనిధానరీతి వర్తిల్లువాఁడు
నఖిలలోకైకరక్షకుఁ డైనవాఁడు, హరికృపాసమయమూర్తి ప్రత్యక్షమయ్యె. 74

తే. ఇట్లు ప్రత్యక్షమయిన సర్వేశ్వరునకు, నుని సాష్టాంగమెరఁగి బ్రహ్మాదిసురలు
నిర్భరానందమగ్నులై నిలిచియున్న, వారిఁ గనుఁగొని యాదానవారియనియె.

సీ. ఒకముఖంబున సృష్టి యొడఁగూడఁ దే విచారమున వచ్చితి వేమి కమలగర్భ
ధరణి భైక్షం బెందు దొరకదా యెన్నఁ జిక్కి నగమైతి విదియేమి చంద్రమౌళి
వేయిభంగులను గావించె దాలోచన క్రమము స్వాస్థ్యము లేదె ఖచరనాథ
దెనలనొందినయట్టి తీరుగానఁగవచ్చెఁ బలుకాడరేమి దిక్పాలురార

తే. పెక్కుచగ లొండెద వదేమి బిసరుహాప్త, చిన్న పోయెద వదియేమి శీతకిరణ
యితరసుమనస్సులార మీరిటులువాఁడి, యుండనేటికి నామోద ముడిగి యనిన.

తే. అంబురుహగర్భుఁ డనియె లోకైకనాథ, సహజమే సృష్టి యేమియు సాగసీక
బలి నిలింపులనెల్లఁ బంపంగ దొడఁగెఁదె, గించిదవశిష్టమయ్యె స్వర్గికుల మ్మనిన.

క. ధననాయకసఖుఁ డిట్లను,వనజోదరభైక్ష మేది నన్నుఁ బాస్థలిలో
జనమెల్లబలిరుపాభా, జనమయ్యె న్నిక్క మనిన శక్రుం డనియెన్. 78

తే. స్వాస్థ్య మెయ్యది జలజాక్ష శక్తిమెఱసి, నాఁడె స్వర్గంబు గైకొనినాఁడు బలియు
యెన్నిభంగులఁ దలఁచిన నేమి గలదు, స్వామివారికృపాకటాక్షంబు లేక. 79

తే. అనినఁ దక్కినదేవత లనిరి భక్తి, జైత్రగతిఁ గించ వైరిమాజాతి కెట్లు
గలుగు నామోద మింకిట ఘనుఁడవైన, నీకృపామృతవర్ష ంబు లేక శౌరి. 80

తే. అసిన విని వానిజోదరుఁ డాదరమున, గలిమిబలిమిని నీకు లోకములయందు
నీడుజోడును లేదుగా యింద్ర యేల, పలుకనోడితి నన వజ్రపాణి వలికె. 81

క. సర్వేశ్వర వినిపించెద, సర్వము విన నవధరింపు సంపదలెల్లన్
దుర్వాసతరదురాగ్రహ, దుర్వాసశ్శాపమనను దోయద్ధిఁ జేరన్. 82

తే. కాన నిశ్శ్రీకమైన నాకంబునందు, నిర్వహింపఁగ లేనైతి నీరజాక్ష
కలిమి సాలనివారికి బలిమి గలదె, యింక నెయ్యదిబుద్ధి సర్వేశ యనిన. 83

క. ఔనోయి యింద్ర నామెద, వై నుండెడు రమను గానఁ బ్రణయపులుకం
బూని యెటు నిల్చెనో యని, యేనుండితిఁ గాన జలధి కేగుట యెఱుఁగన్. 84

ఉ. అక్కట లక్ష్మిఁ బాసి ఋణమైనను నేను వియోగవేదనం
బిక్కఁగలానె యెట్లయిన శ్రీతరుణీమణి వచ్చునట్లు గా
నొక్కయుపాయ మించువలె నూహ యొనర్చితి లక్ష్మీరాకకుఁ
గ్రక్కున వేల్పులెల్ల సమరత్వముఁ బొందుటకుఁ సుధోత్తమా. 85

తే. కచ్ఛపముగఁ జేసి మంధరశ్రీధరంబు, వాసుకినిఁ ద్రాడుచేసి దుర్వారశక్తి

జలధిమథియింపుఁ డందునఁ గలుగు నమృత,మబ్జగేహినిపాడము సత్యమ్ముసుమ్ము.
తే. అదియునుంగాక యైరావతాదు లబ్ధి;బొడముఁ బోయిన వెల్లను బూర్వసరణి
నింత యత్నంబుసేయ నీ కేకదేశ, మునను గూడదు దైత్యులపొందు లేక. 87
క. బలవంతు లైనదైత్యులు, గొలువఁగ నున్నాఁడు బలినిఁ గూర్చుక కలశీ
జలధిమథియింపుఁ డమృతము, గలిగిన తర్వాత వానిఁ గడవఁగవచ్చున్. 88
తే. విను వె యహీమూషకన్యాయమున ధరిత్రి
నాక్రమంబున నమరేంద్ర యనురవిభుని
తోడ సంధింపు మని పంపె దోయజాత
నాభుఁ డరుదెంచె వైకుంఠనగరమునకు. 89
సీ. కాంభోదరస్వామి ఘర్షించుఁ బలుమాఱు వలిగాడ్పు దనుఁజేరవచ్చె ననుచు
ఱొకనారదాదులఁ జూడంగనొల్లఁడు ఱొకనారదాఖ్యులఁ జూపఁదుటను
దెలివిమైఁ దనకన్నుఁ జెఱచి దృష్టింపఁడు వామాక్షిరుచులు తీవ్రంబులనుచుఁ
దనదు వేరిచ్చి పెంచినమాధవుని జెట్లపాలు గమ్మంచు శాపం బొసంగుఁ
తే. గన్నకొడుకును బగవానిఁగాఁ దలంచుఁ,దను విపాండిమ సీశ్వరత్వంబుఁజెలుప
భృగునుతాయోగసంతాపపీడ్యమాన, మానసుం డగుచుండె సమ్మాధవుండు.
ఉ. అంతట నాదివస్పతి బృహస్పతిచెంతకుఁ జేరవచ్చి మా
ర్యంతరకాంతమా క్తికవిభాంబులు పాద్యముగాఁగ మూలికా
దంతురభృంగఝంకృతు లుదంచితమంత్రము లై చెలంగ న
త్యంతవినీతిఁ దత్పరములందుఁ గరాబ్జను లుంచి యిట్లనున్. 91
మ. భవదాశీర్వచనప్రభావమునఁగా ప్రత్యర్థిదై తేయరా
డవలేపాంధత మోవిలేపకరణోద్యద్దివ్యతేజోమృషా
రవివిద్యోతవికాసి మత్కరశతారం బందు నిచ్చిక్ర థాం
గనలె స్నిగ్ధరమర్త్యనాగపదలక్ష్మీకాంత వాచస్పతి. 92
సీ. దేవ తావళికెల్ల నీవభూతుఁడ వౌట జీవాఖ్య నీకుఁ బ్రసిద్ధమయ్యె
వాణి నీకే నశేషవదయై చెలంగుట గీష్పతినామము కీర్తిగాంచె
బుద్ధియే మీరూపమునఁ బ్రవర్తింపఁగా ధిషణాభిధానంబు దేజరిల్లె
నహీభయపరిహార్త వౌటచేఁ జిత్రశిఖండిజాతాభిఖ్య గణనఁగాంచెఁ
తే. దండ్రివలె మమ్ముఁ బ్రోవఁ దత్త్వంబు చెల్ప
నోర్చుకతమున గురునామ ముచితమయ్యె
నీమహత్త్వంబు నాకు వర్ణింపఁ బరమె
జలధిగాంభీర్య దేవతాచార్యవర్య. 93
ఉ. ఇప్ప డదేమొ నాదుదురదృష్టమునం బరిభావమొందినా
నెప్పుడు నీకటాక్షబల మెంచుట నేర్చయమంద నింక మీ

కప్పులలాశిభ ర్త హితుఁడౌట కుపాయము నూఁడఁదీరుగా
కొప్పని నిర్వహింపఁగలరే యన నాయన వజ్రి కిట్లనున్. 94

క. నిస్సత్త్వుఁడ వీ వతఁ డతి, దోస్సారుఁడు మీకు సంధిదొరకించుటకుఁ
దుస్సహము "త్వ త్తయో రుభ, యో స్సంధి" యనంగ వినవె యోదివిజేంద్రా. 95

క. ఐనను నాచేనగుగతి, నానావిధములను దనుజనాథుఁడు నెయ్యం
బూనఁగఁ జేసెఁ నని తాఁ, బూనుక చనియెఁ సుపర్వపుంగపుఁ డంతన్. 96

క. ఒకపర్వతగుహ దిఱ్ఱి, యకసంయుతుఁ డగుచు గురునియాగమనము సూ
చుక యున్నతటఁ శిభఘసూ, నకములతో గురుఁడుపచ్చి శిక్రున కనియెన్. 97

సీ. అమరేంద్ర నీవింప ననుకంప జసియింపఁ బొలదిండినెలదారిపురముసేరి
వెలిహజారంబున నిలిచి గొల్లలునిల్వఁ బలికి నేపచ్చుట దెలుపుఁడనుచు
నపరసంబులవారి ననుసరించిన వారు సమయంబు గా దని జాగుసేయ
మంత్రుల కెఱిఁగింప మంచిదె యనుటగా కెవ్వరుఁ దెల్ప రదేమొ కాని
తే. యసురపతి తన్ను రమ్ము పొ మ్మనఁగ నిచ్చ
కములు చేసుక తిరిగెడు గాయకుండు
కలహా భోజనుఁ డతనికిఁ దెలియఁజెప్పి
నన్నుఁ బిలుపింపఁగా నేను నిన్నఁ రేయి. 98

తే. సమ్ముఖమునకు వచ్చుచుఁ జనుచునుండు, గరుడగంధర్వ యక్షరాక్షసనుపర్వ
బలము లెల్లెడఁదొలఁగ స్రొబ్బఁగవశంబు, గాని కథ్యాంతరంబులు గడచి యవల. 99

తే. మయవినిర్మితనవరత్నమయసభాంత, రమునఁ జెలువొందు భద్రభద్రాసనమునఁ
గనకశైలాగ్రసీలమేఘం బనంగ, నిండుకొలువున్న బలిదైత్యనేతఁ గంటి. 100

తే. ననుఁ గనుంగొనినప్పుడె వినయమునను, లేచి కూర్చుండు మనెడి నిలింపవైరి
చేరి యాశీర్వదించినఁ జేయిమొగిచి, రమ్మ కూర్చుండు మనఁ జెంతరాజసంబొ. 101

తే. అపుడు మన నారదుండె నెయ్యంబుమీఱ
రా బృహస్పతి యిందురా రమ్మటంచు
నొదిఁగి చోటియ్య నందుఁ గూర్చుంటి నొదిఁగి
యివ్వలవ్వల దైత్యు లట్టిట్టుద్రోయ. 102

వ. అంత. 103

సీ. బలపాకనమువిజంభపులోమముఖ్యదైత్యులమనివికీ జెవియొగ్గి వినుచుఁ
జేరి వినీతి నాశీర్వాదమొనరించు గౌతమాదులను గ్రేగంటఁ గనుచుఁ
దనథాటిపదము లంచమున విన్పించుగంధర్వుల కుడుగరల్ భయ నొసఁగుచు
నపరారుదేవ వేశ్యాస్థజంగయటంచుఁ గంచుకు ల్పాగడ నుత్కంఠవినుచు
తే. హరిహరాదులతోఁ బోర నలవిగాదు
మాను మనుశుక్రుతో మఱుమాటలుడిగి

కలవే యేవైన వింతవా ర్తలు దివంబు
నందు నారద యనుచు నయ్యసురవిభుఁడు. 104

క. ననుఁ జూచిన నేనాతనిఁ, గనుఁగొని "సౌభ్రాత్రమస్తు ఘనతరతేజో
వనజాత హితోజ్జ్వలభూ, వనజాత దితిప్రసూత వర" యని మతేయున్. 105

మ. బలిదై త్యేశ్వర తావకీనపరిశుంభత్కీర్తి తేజోరుచుల్
దళమై లోకము లాక్రమింపఁగ సుధాధామోష్ణధామాగ్నిమం
డలము ల్నీరుచులై చనన్ శివుని కంధత్వంబు ప్రాపించినం
గులకాంతామణి చెట్టపట్టుకొని యేగు న్వీధిభిక్షార్థియై. 106

మ. అనిన న్నవ్వుచు దైత్యభర్త సురలో కాచార్య యేమీ ప్రయో
జన మన్న న్మతియేమి లే దఖిలముఁ సంపన్నమై యుండు నీ
ఘనకారుణ్యకటాక్షవీక్షణమునం గాంక్షింప నేమున్న దై
నను విజ్ఞాపన మొక్కఁ డున్న దవధానం బొప్ప నాలింపుమా. 107

తే. అమరపతి నేఁడు నీదునెయ్యంబుఁగోరి, నన్నుఁ బంపిన వచ్చితి నాయమఁగుట
నన్న దమ్ముల కేల వృథాహవంబు, గలసి యుండుట మే లెల్ల కార్యములను. 108

వ. అనిన విస్మయమానమానసుండును స్మయమానవదనుండును నగుచు విరోధి
స్మయమానహరణబలి యగుబలి యి ట్లనియె. 109

తే. నాట్య మిఁకింప నేనొకనాఁడు రంభ,నంపు మని చెప్పి పంప హాస్యంబుచేసి
కదలికాతరు వంపినకండకొవ్వ్, దీతెనే నేటికైన నద్దేవపతికి. 110

క. వినుము బృహస్పతి యిఁకనై, ననుఁ భక్తిని నన్నుఁ గొలిచినను మన్నింతుం
దననేరము గానన్న, స్వినసేరము తోడితెమ్ము వేగమె యనినన్. 111

క. వచ్చితి సిచ్చటి కేను వి, యచ్చరకులనాథ వింటివా బలివాక్య
మ్మిచ్చకువచ్చినరీతిం, జెచ్చెరఁ గావింపు మేమిచెప్పదు నింకన్. 112

సీ. హస్తీంద్రకుంభంబు లప్పళించుశరంబు దనుజపాదము లొత్తనవుపఱుపు
సురకిరీటముల నుంచుపదంబు దై తేయనాథు తేజీవెంట నడచు నేర్పు
వందిమాగధులకై వారంబు వినుచెవి విబుధారిరాకొట్టు వినఁగ నేర్పు
హరియింతుఁ బాలింతు ననుమాటలయ్య జియ్యయటంచు వినయోక్తులాడఁగఱపు

తే. మాబలీంద్రునితోడినెయ్యంబు గోరి, తేని యీరీతి నేపకవృత్తి గాసి
దొరతనంబులు మెఱయింప దొరకవింక, నీకు నెటువలెఁ దోచునో నిర్జరేంద్ర.

వ. అదియునుంగాక నేను నిలింపవైరిచేత నంపించుకొనివచ్చునెడ మార్గంబున
నారదుంగాంచి నేవచ్చినవెనుక నచ్చటివిశేషంబు లేమి యనియడిగిన నతం
డి ట్లనియె. 114

సీ. మనకు వారికి నైకమత్యంబుగలుగునే పొసఁగ వటంచుజంభుండు నొడివె
వైరులయందు విశ్వాసంబు గావింప న్యాయంబుగాదసి నముచి పలికెఁ

గపటంబు గాని నిక్కంబుగా దిది నమ్మఁబోకుఁడి యంచును బాకుఁ డనియె
నామాటనిజమె యీయమరులతో సంధి కీడటంచును హయగ్రీవుఁ డాఁడె

తే. దనుజనాయకుఁ డివియె యోజనలతెఱఁగు
విబుధనాథుండు మానంబు వీటిఁబుచ్చి
కొలువపచ్చెఁ ద నన్నను బిలువరాదె
యింతకన్నను బ్రౌఢవం బేది యనియె. 115

చ. అన విని విప్రజిత్తి దురహంకృతితో నిదియేటిమాట వృ
త్రుని హితుఁడై వధించె ననితో దితిగర్భము సొచ్చి యింతయు
న్వీసి వినియుండి యించుక వివేకములేక సురేంద్రుమైత్రిఁ గో
రిన నగరే నిశాచరపరేణ్య యటన్న బలీంద్రుఁ డిట్లనున్. 116

తే. ఎట్టివారలు శరణన్న నేలవలయు, వీరధర్మంబు గావున విప్రజిత్తి
కావలదన్న శీరులఁగాఁ దలంప, రేల యీయోజనలు మానుమింక ననియె.

క. అని నారదముని చెలిసెను, విను మటుగావున నిశాటవిభుఁ డెటులైన
న్నినుఁదనభృత్యునిఁ జేయం,గసి తలఁచినవాఁడు చూడు కార్యంబింకన్. 118

మ. సమదైరావతకుంభిజృంభిత శిరస్సంస్ఫాలనప్రాప్తితో
త్తమసింధూరవిభాతి పాటలితహస్తంబుల్ శయాళుద్యుష
ద్విమతాంఘ్రిద్వయమర్దనంబునను దాన్మృద్ధోశితాగ్రేడితం
బమరం గాంచవె యింక నోయమరనాథా యెట్లు సైరించెదో. 119

తే. దైవగతి యెవ్వరికి దాఁటఁ బరముగాదు
చింత సేయంగవల్వ దావంతయేని
బలికిఁ గప్పంబులిచ్చుట గొలుచుటయును
న్యాయ మటునలేఁ గాఁకపు మమరనాథ. 120

క. అన వెచ్చనూర్చి యవుఁగా, కసి యనిమిషవిభుఁడు దిగ్వరాన్వితుఁ డొచుం
దనబలములతోఁడ బలీం, ద్రునిసమ్ముఖమునకు వచ్చి తోరపుభక్తిన్. 121

క. దేవేంద్రుఁడు హయశతమే, ధావభృథస్నాతపూత మగుమస్తకముఁ
దేవాభియ తిపదరా, జన్ శ్రమరంబుగాఁగఁ జేసినయంతన్. 122

చ. ఉరుమణిపీఠి నిండుగొలువుండు నిశాచరనాథుపాదపం
కరుహములందుఁ గోకములకైవడి నంచలరీతిఁ దేంట్లవై
ఖరిఁ దులకించె నిర్జరశిఖామణిమాళిఁ దనర్చుజాతికెం
పురవలు సిద్ధపుంభళకుము త్తెము లెచ్చుకిరీటపచ్చలున్. 128

వ. అంత. 124

మ. సముపాయంచును వేత్రహస్తులు వచించఁ డిగ్గనం లేచి య
య్యమరారాతి యపార్యపుహరణాహంకారి లే లెమ్మటం

చుమితోత్సాహముమీఱ నెత్తె సురరాజ్యశ్రీకచాకర్షణ
క్రమపాండిత్యకలాపిచుండిలభుజాకాండంబులం గొబ్బునన్. 125

ఆ. ఎత్తి కొఁగిలించి యీవేల మ్రొక్కెదు, పెద్దవాఁడ వనుచుఁ బ్రియముమీఱ
భద్రపీఠికెక్కి పార్శ్వభాగంబున, నొక్కచిన్నిగద్దె నుండఁ బనిచి. 126

ఉ. అంబకు నేమమే మనజయంతుఁడు లెస్సయి యున్నవాఁడె హ
ర్షంబె శచీవధూమణికి సర్వసురుల్ సుఖమున్న వారె స్వ
ర్గంబున కేవిరోధమును గాదుగదా భవదాగమంబు సౌ
ఖ్యంబె యటన్నఁ గాంచి కులిశాయుధుఁ డిట్లను దైత్యభర్తకున్. 127

ఉ. ఈకరుణాకటాక్ష మొకయించుక నాపయునిల్చి యున్న చో
నేకడ మేలుగాక వగపేటికిఁ గల్గెడు దానవేంద్ర యై
నా కల దొక్కవిన్న పము నాకు సురాధిపనామమేల నీ
వే కులకర్తవై సురల నేలముదైత్యుల నేలవైభరిన్. 128

తే. నేను నీసమ్ముఖమ్మున నిలిచియున్న, వారిలోపల నొకఁడవ్వై వలయుపనికి
నిందు నందును దిరిగెద నియమె నాకు, మనవి కట్టడిగావింపు మనిన నతఁడు.

సీ. లెక్కలు లిఖియింప లేఖకాధీశుండు పాకంబుగావింపఁ బాచకుండు
దండధరుండు ముందఱబారిసేయఁ జరుఁడై చరింప నిశాచరుండు
నీరధీశ్వరుఁడు పన్నీటిగిండి ధరింప మృగవాహనుఁడు తాళవృంతమూన
సర్వస్వమును విమర్శనసేయ శ్రీదుండు భూతాళిఁ గొలిపింపభూతభర్త

తే. ఖరరుచి సహస్రకరదీపికలధరింపఁ
బొసఁగ విడెమిమ్మాయ శతపత్రభూగవారి
కడమవేల్పులు దగునూడిగములు సేయఁ
గట్టఁ యొనర్చి పోకై రాక్షసవిభుండు. 130

సీ. విడెముఁదొక్కున నొక్కవేళఁబొక్కినఁ దనచేలచెఱుంగునఁ జెమటఁ దుడుచుఁ
గొలువునసుండి డిగ్గునడిగ్గునంతలో దండకై చేరి కైదండ యొసఁగుఁ
జనవరియై నడి జాత్రాహరత్నభూషణము లప్పటికప్పుడ దక్కఁ బెట్టుఁ
బోరొక్కనితనుఁ బోరఁబిలిచిన స్వామి యేమానతియిచ్చెనఁ దంచునిల్చుఁ

తే. జూచి వలదన్న మానక సుగటివిసరు, నేను మాటాడినను నుతియించు మిగులఁ
జిటికెలిడు జృంభణంబునఁ జేరి దివిజ, వైరి కగదారి యిచ్చుకదారియగుచు. 131

క. ఈనయమునఁ గడునైయ్యము, గా నుడుగఁగ విశ్వసించె ఖచరాధీశుఁ
డానవనాథుఁడు చిత్తము, రా నడచినవారె హితులు రాజుల కెల్లన్. 132

తే. అంతనొకనాఁడు పూర్వదేవాధినేత, సుముఖుఁడై యున్న వేళను జూచి యింద్రుఁ
డాప్తమంత్రులతోఁ గైయ్యంబు సలిపి, పలికె నిట్లని సవినయఫణితి మెఱయ.

ఉ. ఈమదమత్తవారణము లీజవనాశ్వము లీరథోత్కరం
బీమధితారిపీరభటు లీదురతిక్రమవిక్రమక్రమం
బీమహనీయకీర్తి గలదే త్రిజగంబుల నీకెగాక యా
రా! మునుసన్న వారి కీక రాగలవారికి నున్న వారికిన్. 134

ఉ. ఇన్నియు నొగడదా దితిసు తేశ్వర దేహ మనిత్యమౌట సం
పన్నత నిత్యమంచుఁ దలఁపంబనిలే వటుగాన సంశయా
పన్నత నొందె నామది యుపాయము గల్గునె నిత్యతా ప్తికిం
గ్రన్ననఁ గల్గెనేని యెయుఁగ స్వలయుం దగియున్న యోజనిల్. 135

తే. తుత్పిపాసాజరావ్యాధిశుష్యమాణ,కాయమున లే దొకింతసౌఖ్యంబు దేహి
కది సవిస్తరఫణితిఁ దెల్పెదను వినుము,దివ్యతేజస్సనాథ దై తేయనాథ. 136

చ. కనుఁగవఁ బీకటుల్‌గవియుఁ గర్ణపుటంబుల నిమ్ము గ్రమ్ము మిం
చునుజఠరాగ్ని దుర్బలత వొప్పడు నంగములఁ శీరంబునొ
చ్చునితర భోగ్యవస్తువులు సూడ సహింపదు మాటమాత్రమా
డను మరివుట్ట దాఁకటఁబడ స్వశమే క్షణమైన నేరికిన్. 137

తే. పెనవి వేఁబెత్తు నాలుకపిడుచగట్టు, గొంతు తపితీయ సక్తిండుఁ గొంతతడపు
దాహమున కుకకములేక తడసెనేని, కలదె మఱి యంతఁగన్న దుఃఖంబు జగతి.

తే. అన్నపానంబు లొకయింత యధికమైన,తఱి నర్ణంబ యైనదా దొరయు శ్లేష్మ
పైత్యవాతాదికజ్వరబాధ లవియ, విషమహేతుపు లగుపథ్యవిరహితములు.

తే. కలుగునూతెండ్లలో నర్ధకాల మపహ
రించు నిద్రయె యానిద్ర తెఱుమాపు
మానియుండిన జాడ్యంబు మేనఁ బొడముఁ
గన్నుఁగవయందు నరుణిమ గడలుకొనును. 140

సీ. ఇంతఁగన్నను దుఃఖ మింకనొండు లేదని తెలుపుచందంబున దంవడంకఁ
గనుఁగవఁ బొరలు గప్పెనొ లేదొ చూత మన్నోలిక సగలి కన్నీమలు వ్రాల
యూనస్తంభ హైన్యంబున దేహంబు కుమతిగుడారునా గుదియఁబడఁగ
స్వచ్ఛవృత్తిని దనప్పుగ ముక్తములగు భాతి నొక్కఁ డ్విజపఙ్క్తి లురుల

తే. ఘనజరాభూతహుంకృతి సెనయ వర్ణం, నగలసర్వ్వ త్వికర్ణిస్ఫురణనొగుల
వృద్ధభావంబు వచ్చినవెనుక నగును, కేమిసౌఖ్యంబు గలదు దై త్యేంద్రచెపుమ.

క. ఇదిగాక శమనకృత్యం, బిదమిత్థం బనఁగఁజూడ నీకృశదుఃఖా
స్పదమగు దేహంబున నై, మ్మది సుఖయింపంగ సులభమా యెన్నఁగికిన్. 142

వ. అటుగానున జరాజరఠగహన వనదహనప్రథాన థారణాక్షుథావ్యథాముథా
విథానావథానవిథావిథానంబును, ముఖజల బిలపల్వల సరసతాపనోదన ధీష్ణ
గీష్మ విలాస సిపాసానిరాసంబును, బ్రపంచపదార్థ ప్రజ్ఞానప్రతిబంధకబంధుర

రజోనిద్రాముద్రావిద్రావణంబును, నానామయూఖాకృతిపురాకృతదుష్కృతిమరీచి కావికృతినిరాకృతికృతియును, సంగరాజ్యదీక్షీకగణవిజయయాత్రాకీర్ణజరాబల నిరోధకంబును, దేహజీవనీరక్షీరభేదవిధానమానసహంసజాతపలాయనమం త్రోపదేశదేశికంబును, సుమనోవిలాసనిత్యోపవనవనవికానకారణంబును, భో గినీభోగవిభేదాదరమయూరనర్తనప్రవర్తకంబును, శృంగారరసప్రధానప్రభా సప్రభాప్రవాహప్రకామప్రసర్పనప్రక్రియాప్రవీణంబును నై, ప్రావృషిజపయో జప్రస్రుతామృతంబుచందంబున సంచరం బగునమృతంబునంతరించినం గాని గా త్రంబు యథేష్టభోగంబులకుం బాత్రంబు గాదని తలంతు నందుల కొక్క యుపాయంబు గల దది విన్నవించెద నాకర్ణింపుము. 143

తే. కువ్వుగఁ జేసి మందరక్షోధరంబు
వాసుకిని ద్రాడుచేసి దుర్వాగశక్తి
గలశవారాశిఁ ద్రచ్చినఁ గలుగు నమృత
మనుచు హరి యానతిచ్చె ము న్నసురనాథ. 144

క. నాపుడు నప్పుడె యమృతము, సేవించినరీతి మిగులఁ జెలఁగుచు సభలో
దేవాదులెల్ల బళిబళి, దేవాధిప మంచియుక్తి దెలిపితి నిచటన్. 145

తే. అట్టు లమృతంబుగలుగఁ బాలధికముగను
నీకు నొసఁగెద మిందు సంశియముసఁదు
తగినయత్నంబు సేయుము తడవుసేయ
రాదు వినమే "శుభస్య శీఘ్రం" బనంగ. 146

క. అని యుత్సహించి యాడెడు, వనుజులవాక్యములు దేవతావతి పలుకు
ల్వినిసమ్మతించి మంచిదె, యని బలియును వారిఁగూడి యప్పుడె కదలెన్. 147

తే. కదలి మరమత్తమాతంగకదలి చంద్ర, కదలి నమరాంగనావనకదలి సెనయ
రంగదరిభంగ సంగరరంగచంగ, తుంగచతురంగసేనాతరంగుఁ డగుచు. 148

క. ముంగరఁ జనిచని కాంచె, న్సుందరముం దుష్టసత్త్వమయకందరముఁ
జెందరముఁ శిఖరశిఖరా, మందరముఁ దివ్యనవ్యమణిబృందరమున్. 149

క. కనుఁగొని యిది గద మందర, మని యడిగిన బలికి నింద్రుఁ డనియె న్నిజవా
హన ఘనగర్జారవలం, ఘనజాంఘికనవరసార్థగంభీరోక్తిన్. 150

మ. కనుఁగొంటే వనుజేంద్రతావకజయాంకప్రౌఢిగీతాళి వే
ష్కనుం గంధర్వ వధూమణుల్నతతముఁ గానంబుసేయం గగం
గిన వాసీటను బొంగి నిర్ఝరము లేగె న్వాస్థికాత్మీయునో
క్కని రక్షించి నటంచు వృద్ధి నొసఁగంగా సెంచెనో శైలమున్. 151

చ. అనఁ బిఱుసన్నవిన్వి దనుజాధిపుఁ డిట్లను నౌ నగారి నీ
యనుపమబాహుశక్తి దెలియ న్నివరించెదు శైలపక్షభే

దనచతురత్వము న్నొడివి తజ్జుండవో నన స్వామి కెట్లుదోఁ
చెనో యటులేగణింపుదునె చిత్తమెఱుంగదె యంచు సింద్రుడున్. 152

తే. సీయంతవాని కువక్రతి, నేయఁగలిగె నాకటంచుఁ జెలఁగుచు గిరిరా
జీమెడ నిర్మలనిర్ఝర, తోయాఖ్యముదగ్రధార దోఁగెడుఁ గంటే. 153

క. అసురనాయక తనదుగహ్వరము సూపఁగలఁచి చెంగావిగప్పన చెలువు మెఱసెఁ
దరగళధూత మగుచుఁ గెందూళిపాఁమఁనందమై మించు నీమంకరాచలంబు.

మ. బలిదై త్యేశ్వర కంటె మీగిరిదరీభాగంబుల స్వైరుక
ల్యాలయం గ్రీడలుసల్పు కిన్నరసతుల్ జ్యోతిర్లతాదీపముల్
జ్వలియింపం దిలకించి సిగ్గున నురోజశ్మామచేలాంచలం
బుల వారింతురు చూచి నవ్వఁగ బ్రియు ల్లుగ్ధత్వము న్మెచ్చుచున్. 155

మాలిని. మృగధరమృగనాభీస్పృష్టగండోపలంబు
ల్బుగభుగయనుతావు ల్పూన్చె నీమంకరాద్రి
న్మృగయుపరమృగాక్షీసృత్తవక్షోజకుంభా
త్యగణితతులితత్వావాప్తిఁగంటే బలీంద్రా. 156

ఉ. దానవనాథకంటె నసుధాధరరాజము కూళిభాసం
దానితతారకాకుసుమదామము గైరికకుంకుమంబు సం
వ్యానితమేఘవర్ణరుచిరాంబర మించుమించె నెంచఁగా
సానులకూటముల్ గలుగుజాణలు నీటులు వెట్టకుందురే. 157

వ. అని యనితరసాధారణసుధామధురవివిధవిచారచనల నన్నసుధాధరంబు వినుతించు సుధాశనాధినాథునకు విబుధవిరోధిమూర్ధన్యుం డిట్లనియె. 158

తే. బొర మనరాక కలరి మిన్నంది యున్న
నీనగేంద్రంబుఁ గదలింప నెవ్వఁడోపు
గలఁడె యటువంటిబలియుఁ డొక్కరుఁడు దేవ
దానవులలోన నన బలదైత్యుఁ డసియె. 159

తే. అసురనాయక నీధృతి కలికి క్రుంగి, కుతల మంతనమంకరక్ష్మీధరముఁ
బెల్లగించుట యిది యొక పెద్దలేక మె, యిందు నాచేతఁ గా దట్టిపనికి. 160

తే. దిగ్గజంబులు మొగ్గి ధాత్రీధరేంద్ర
మడఁగఁద్రొక్కుదు నో లేక యంబరమున
కెగరవైతునో తిరిగి నగేంద్రమునకు
తెక్క లొదవెనో యంచు విరించిచూడ. 161

వ. అనిన విని బలాసురు మెచ్చుక జంభుం డిట్లని మె. 162

క. కులపర్వతంబు లేడును, గలయఁగ నమ్మెదళులార్వ్ గలిగిననా క
గ్గలమే మందర మెత్తుట యలమేరువు నేఁ బగల్తునా దై త్యేంద్రా. 163

వ. అని మఱియు శంబరారిష్టనేమిత్రిపురవాసజంభశుంభనిశుంభ హయగ్రీవనముచి తారక బాణవిప్రచిత్తివిరోచనహేతిప్రహేతిమయమాయావిమాలిసుమాలి పాలోమకాలకేసివాతకవచ వజ్రదంష్ట్రకాలనాభశరభవృషపర్వరాహు మహిమేల్వల వాతాపిదుర్మర్షణోత్కల మేఘుదంభ ద్విమూర్ధ్న కేతుక్రోధవశాది నానాదనుజయూథనాథులు మందరసుంధరాధరసముత్పాటనపాటవంబుఁ దెల్పుచు నబ్ధిలోంద్రుచేఁ గనకమణిమయభూషణాంబరాదులు బహుమానం బులు గైకొనుచు మహాహంబున బాహులప్పళించుచు శంఖమర్దళపట హభేరీధణంధణధ్వనులకుం బ్రతిధ్వనులిచ్చు మందరకందరంబులకుం గుప్పం బుచుఁ బసుం బెకలింపవచ్చుట సిచ్చు నెఱింగి మచ్చరంబునం బెచ్చుపెరిగి యద్ధరంబుం దమతోడి యుద్ధరంగంబునకుం బంపిన బలంబులో నా దరీకు హరనిర్గత శరభశార్దూలగండభేరుండఖడ్గగవయకంఠీరవ మహాహార్ద్దండవేదండ ప్రచండ భల్లూక శశచమరశల్యభల్లసారంగ సాలావృకవరాహ మహిషమర్కట మహారగప్రముఖ జంతునికాయంబుల కాయంబుల కపాయంబు గల్పించుచు నుపాయంబుల నగ్గట్టుచుట్టువారుకొని యిట్టట్టు మెదలక నెట్టుకొని యొకరొ కరు కలిసించి చూచి కదలకున్నఁ బదుండ్రు నూఱ్ఱురు వేగురు లక్షకోటి సంఖ్యాకులుం గూడికొని నలుదిక్కులం డాసితోరిసి వ్రేసియుం గదలింపలేక యుద్ధామనిశితకుద్దాలంబులం బెద్దయం బ్రోద్దు నాశైలంబు మూలంబు గానంద్ర వ్వు నెఱనెడం బొడముస్థూలోపలంబులు పెకలింపంజాలక యులువకట్టునించి మించినభుజాటంకంబులనగల్చుతతి శిలాగర్భంబుల వెడలువహ్నిఁలఁగని యచ్చెరు వందుచు నంబరసన్నలువైచుచు మఱియునానోపాయంబులం జూచుచు నొకిం చుకయుం డెమలింపఁజాలక సురాసురజాలంబులు ఘర్మకణజాలకంబులండోలు గాత్రంబులు స్రవిస్సి ర్ష్మరంబు లగు గోత్రంబులం బోల గుహాముఖంబులు వెడలు గాడ్పులచాడ్పున నాసికారంధ్రంబుల సీరంధ్రంబులై నిట్టూర్పులుబెట్టి దంబుగా నవర భుజంబుల బలిసినడల నొడ్డాల్లు జడియ జడిమనిగుడ బడలియున్న వారలం గనుంగొని. 164

క. బలి యింద్రున కిట్లనునిటు, వలె నూరక యుండఁదగునె వరశైలగరు
ద్ధళనసమర్థుఁడ వయ్యును, భళిభళిదేవేంద్ర యనిన బలి కతఁ డనియెన్. 165

క. బలజంభ ప్రముఖమహా, బలశాలులచేతఁ గానివని యిట నాచే
నలవడునె దైత్యనాయక, యఁట వెన్నుని వేఁడఁదగు నుపాయంబింకన్. 166

క. అని వారలఁదోడ్కొని తా, ఁగనకాద్రికిఁ జేరి యచటఁ గమలాక్షుసిఁద
త్తనయుం గనుఁగొని సాష్టాం, గనమస్కారములు సేసి కార్యము దెలుపన్.

ఴ. విని నవ్వుచు వనజోదరుఁ, డనియెం సురాసురులుమీరలందఱు నొకగ
ట్టు నగల్పలేరె యిటకిన్, యనువున సుధగాంతు రసుచు సహితపతిఁ ధలఁపన్. 168

సీ. తన మహాసన నిరంతరసమ్యగాన క్రి కుండలీంద్రత్వంబు కుదురుపఱుపఁ
దనశ్రీవహాననముద్భాసితోత్సాహంబు చక్రిభావమున కౌజ్జ్వల్య మొసఁగఁ
దనభోగినీభోగజసితానుభావలీల భుజంగపుంగవోల్లాస మెసఁగఁ
దనమహాబలసమున్యద్విగ్రహప్రసిద్ధియహీనభావంబు దేఁటపఱుప

తే. సోమరుచియు ననంతవిస్ఫూర్తి భోగి, ముఖ్యతయు భూమిభరణసముత్సకత్వ
మరలఁ జెలువొందు నెవ్వఁ డుదారఫణితి, నట్టి శేషాహి వచ్చె నయ్యవసరమున.

క. వచ్చినయచ్చిలువలదొర, మచ్చికతోఁ జేరఁబిలిచి మాధవుఁడు ఫణా
భృచ్ఛ్రాడామణి మందశి, లోచ్ఛయ మగలించి వీరి కొసఁగు మటన్నన్. 170

క. పెకలించి యిచ్చినఁ జాలుం, బ్రకటితదోశ్శక్తి బెండుపడెఁ దెచ్చెద మే
మొకరొకరమె యని దైత్య, ప్రకరంబులు మదముమీఱి పలుకఁగ వించున్.

మందరధరము. మంచిదెయంచును మరుగశైనవిభుం, డంచితశక్తిని నఖలము గొలువం
గాంచనభూధరమనతరమహిమో, దంచితమందర ధరగతుఁ డగుచున్. 172

క. పరివేష్టించె ఫణీంద్రుఁడు, ధరణీధరణాత్తసామ్యధన్యుఁ డటంచుం
బరిరంభణ మొనరించెను, ధరణీధరమౌళి ననుచుదారస్ఫూర్తిన్. 173

మ. ధరణీభారము నే పహింపఁగ మహీధ్రంబయ్యెఁ దానెట్లు మం
దరమం చల్గెనొ నాఁగ నాగవిభుఁ డుర్వ్యతోక్తిసంరంభియై
పరివేష్టించి యగల్చెఁ దన్నగముత్తోభృత్తుంగశృంగాగ్రభం
గురజంఘాలదృషద్బలంఘలఘులా ఘూషంబు ఘూరంబుగన్. 174

తే. ఇటులు పెకలించి కరముల కెత్తవి గుల, సంభ్రమమున సురాసురుల్ శైలమాని
పట్టఁజాలక మున్నటిపాతు గొనఁగ, కూలవైచిరి మందరుకుధర మపుడు. 175

తే. దానవొచ్చిరి గొంద అత్తఱి నగారి, ముఖసుపర్వులు చక్రికి మొఱలువెట్ట
గరుడవాహనమెక్కి యక్కడికి వడిగఁ, దాన విచ్చేసె భక్తవాత్సల్యమునను.

చ. కరివరదుండు వచ్చి ఘనగైరికరాగము మందరాగమున్
గరమున నెత్తి పఱిచె తురగంబు శిరంబున నుంప జాళువా
బురుక తెఱంగునం దనరఁ బొంజగి తెక్కలు గుందనంపుప
క్కెర హారువూనఁ జంచువునఁ గీల్కొనుచిల్వ ఖలీనమై తగన్. 177

క. హరి గిరి ధరించి యిటువలె, సరగునఁ జన గరుడుఁ డెంటఁ జనలేక సురా
సురులమనమ్ములు నంటఁగ, వెరవఱియఁ గుఱుతులూని వెనకకుఁ జిక్కెన్. 178

తే. కోరి బ్రహ్మాండకోటులఁ గుక్షినుంచు, కొన్న విశ్వంభరునిఁ బూనుపన్న గారి
కవనిధర మేమిభారమా యట సురాసు, రులకుఁ జూపించిత్ర మై యలరెఁ గాక.

తే. నిమిషమాత్రంబులోపల నీరరాశి, తటమునకు నేగి హరిని మందర ముడించి
వెనుకవచ్చు సురాసురవీరవరులఁ, గాంచి యనిపించుకొని యోగి గరుడు డంత.

తే. వాసుదేవుసేవానతి వాగధ్వరుఁడు, సకలదేవాసురాళికి సమ్మతముగ

వాసుకి నవంతశ క్తినివాసుఁ బిల్వ, నంఁ యిట్లని పలికెఁ బ్రియంబు గులుక.181

సీ. పాలయల్క నొకవేళఁ బలుకినిపార్వతి వెఱపించి కూర్చుపు విశ్వనాథుఁ
బావనబ్రహ్మకపాలమాలికల జోడొదు వొక్కొకనాఁడు హర మగుచుఁ
బడగమాసికపుఁజెక్కడపుఁ గీల్కంకణం బగుదు వొక్కొకయెడ హస్తమునకుఁ
గన్నె గేదగిచేకుకమ్మతావులు వెలయింతు వొక్కొకచాయ నింపుగాఁ
తే. నెన్నిభంగులఁ జూడ విశ్వేశ్వరునకు, నీవె కా కెవ్వరున్నారు కేవలాళ్తు
లట్టి నిన్నుఁ బ్రశంసింప నలవియగునే, ప్రణుతగుణగణ్య వాసుకిఫణివరేణ్య.

చ. ఉమ వహియించి శేషుఁడు యశంబుగనెఁ ఉమయు స్వహించి నీ
వమృతము గల్గఁజేసి దివమంతయుఁ బ్రోచిన నంతకన్నను
త్తమమగుకీర్తిగల్గు వసుధాధరమంథము ద్రిప్ప నానుగు
ణ్యమువహియింప గల్గు ఫల మంఁతకు న్నరి యింతె వాసుకీ. 183

క. లేయని యింద్రుఁడునూత్రప్రాయముగా నిటులనాఁడు పలుకున కెంతే
నీయదమెచ్చుచువాసుకి, యీయకొనియెఁ నంత సర్వదేంద్రుఁడు గడుఁకన్. 184

క. వేవేగ వజ్రధారక, గ్రావము నిష్కంటకముగ ఘనమృగసమ్య
గ్రావముల మించుఁ బాశ్వ, గ్రాంబుల నెల్ల నటకి కవ్వముచేసెన్. 185

వ. అంత. 186

సీ. ఘనకీరీటంబులు గట్టిగా సవరించి కలితకుండలముల కొలుకు లదివి
బాహాంగదంబులు పటలంబుగఁ దొడిగి ముంజేకిదెంబులు మొగపు లరసి
యంగుళీయకముల నటకోన్ని ఘటియించి మా క్తికహారము ల్లట్టుపఱిచి
మొలనట్టి బారలవంకులు పొంకముగఁజెక్కి ఎరిచుట్టి చేమ ల్బిగియఁగట్టి
తే. యంతకంతకు నుత్సాహ మతిశయిల్ల, నుల్లమునఁ బల్లవింపఁగ నొండొకర్ల
బిలిచికొనుచును దమతమ పేరుపాడి, కొనుచు దేవాసురులు దుగ్ధనధిఁ జేరి. 187

తే. బంగరు మొలకట్టు రంగుమీఱంగనా, నాగభోగ మద్రినడుమఁ జుట్టి
కలశోవారిరాశి నిలోరి తమసొమ్ము, మొగలువెట్టఁ జుట్టి మోహరనఁగ. 188

వ. అంత బృందారకులు సమలోన. 189

ఉ. అక్కట దానవేంద్రుఁడు బలాఢ్యుఁడు గాన ఫణీంద్ర వుచ్చుముక్
రక్కసిమూఁక కిచ్చి సుకరంబుగ భూరవిపాస్ని కీలలం
గ్రక్కుఫణాళి మాకొసఁగఁ గాదనరా దిఁక నేమిశార్యమీ
దిక్కున నంచు నొండొరులు గీనత మోములు చూచుచుండఁగన్. 190

క. తదభిప్రాయం బంతయు, మది నారసి శౌరి కపటమార్గంబున నో
త్రిదశోవరులార క్తాన్న, స్వదఫణిభోగములు మనము పట్టుద మనుచున్. 191

తే. భోగిభోగశయానుఁడు యాగభాగ
భోక్తలునుగూడి భోగీంద్రభోగభాగ

ములుగ్రహించిన నదియుగముగ గ్రహించి
యాగతామర్షమున దైత్యు లనిరి యపుడు. 192

క. దితిసుతులము పరపతిత, శ్రుతులము స్మృతబహునిరూఢమహావి
శ్రుతుల మిదిగాక బహు, శ్రుతులము మముఁ జూలకసేసిచూడం దగునే. 193

తే. శౌరి మేము కులస్థానపౌరుషముల, నేమిటఁ గొఱంత తెల్పుమా యీసురలకు
వారికన్నను బూర్వదేవతల మగుట, నేమె ఘనులము గామె నీ వెఱుఁగవేమి. 194

ఉ. శ్రీహరి యింత యక్రమముసేసితి వాసుకిభోగిభోగ సం
దోహము మీరలుంని కడతుచ్చపుబుచ్చము మాకొఁసంగ మే
మూహయొనర్పలేక యిదియూనిన నధ్యయనశ్రుతంబులు
న్సాహసముం బరాక్రమము సత్కులజత్వము వీటివోవదే. 195

క. అని పనుజు లూరకున్నం, గనుఁగొని నవ్వుచును శౌరి ఘను లీట మీ రిం
తన యల్లనేల కైకొనుఁ, డని ఘణము లోసంగిపుచ్చ మాసె సురలతోన్. 196

క. ఈనీతిసమాకర్ష, స్థానము లేర్పాటుగాఁగ దైవానురసం
తానంబు లైకమత్యము, గా నమృతాబ్ధి న్మథింపఁ గడఁగిరి కడిమిన్. 197

మ. అమృతావాప్తికి దేవదానవులు దుగ్ధాంభోధి మంథాద్రిచే
నమితోత్సాహమున న్మథించుసెడ నయ్యద్రీంద్ర మాధారహీ
నముగా నబ్జలరాశి మున్న నసియానం జాలవిస్తారమా
కమఠాంగంబు ధరించె మాధవుఁడ ఖగంబప్రాఢి సంధిల్లఁగన్. 198

తే. అగశిలాపాత మోర్వకి యంబురాశి, చర్మఖండకంబుచే మేను చాటుచేసె
ననఁగఁ జూపట్టె లక్షయోజనవిశాల, మైనకమఠంబు దుగ్ధగత్నాకరమున. 199

క. కఠినతరకర్పరము మృదు, జఠరము నయనాబ్జయుగళసహజవిహరంత
ర్గతదాస్యంబును గలుగఁ గ, మఠముం గని విస్మయంబు మదిఁ బెనఁగొనఁగన్.

తే. మరల సొమ్మిచ్చుటకు బహుమథనపడిన, యబ్జజునిరోసి పూటకా పైనహరిసి
జట్టుమాపి రనంగఁ గచ్ఛపము మిగిలి, గట్టునిల్వ సురాసురగణము లపుడు.

తే. ఉదధిఁ గమఠాసనమునఁ గూర్చుండి భోగి
భోగ మనుయోగపట్టిక పొనఁగ నడుమ
నమృతసిద్ధికి జపయించునట్టియోగి
కరణిఁ గనుపట్టె మందరత్రాథరంబు. 202

వ. ఇవ్విధంబున దుర్ఘటసింధురకంధరం బగునమ్మంధరవసుంధరాధరంబు వాతంధ
యగుణానుబంధురంబుగా నగ్గటసింధుబంధురమధ్యంబునఁ బ్రతిష్ఠించి. 203

సీ. శృంగాగ్రదళితవైరిం బాండగళితాపవరణధార లనసిర్ఘ్నరములు దొరఁగ
నానామహాగుహాంతరసమాధి సనాథతాపసనాథమస్తములు దిరుగఁ

గంద రాంతరసింహగజగండభేరుండశరభాదు లొకటఁ గ్రోల్లుఱుదొడఁగఁ
గంపితశాఖిశాఖాశిఖాఫలపత్రకుసుమము ల్జడిగొని కురియుచుండఁ

తే. జిఱుతపులితోలుగట్టు జేజేలతేడు, దిరుపుగట్టువిధంబునఁ దిరిగె గట్టు
నవ్యభుజశక్తి దేవదానవులు దుగ్ధ, జలనిధానంబు మథియించుసమయమునను

మ. కులశైలాగ్రణికింద మీఁద నడుమ న్గూర్మాదిరూపంబులఁ
బలియుండై భరియించి దేవదితిభూభాగంబులఁ వారిలో
పలను న్నిల్చి స్వకీయమూర్తినిజతుర్బాహార్గళ ల్మాప్పచుం
గలకాంభోధి మథించె కూర్మపుడభంగప్రౌఢి రూఢింగనన్. 205

శా. ఈరీతిఁ హరి దేవదానవులతో హేలాగతిఁ ధీరుఁడై
క్షీరాంభోధి మథింపఁ గాంచనకటీచేలప్రభ ల్వ్యోమకే
యూరాన్యోన్యవిఘర్షణోదితరజం బుద్వేలసౌవర్ణతో
టీరచ్ఛాయలు పర్వఁ బర్వతము గట్టెం బొమ్మ హేమాద్రికిన్. 206

సీ. అప్పుడు. 207

శా. రక్షోదేవమిథోట్టహాస హహాహారావబులుం గూర్మమిం
ధక్షోణీధరఘర్షణోర్జరనినాదంబు ల్బృణాకర్షవే
గతభుగ్భద్భుజగేంద్ర భూరిఘణ భూత్కారధ్వనుల్ ఘూర్ణితో
దగ్రక్షీరాంబుధి జంతుఘోషములు మెండై నిండె బ్రహ్మాండమున్. 208

మ. అఖలార్తిత్యసురాహితభ్రమితమంథానాద్రిఘోషంబు చే
సఖమై నించుక వెన్నుతీఁటుశమియించంజేయ క్షీరాబ్ధిలో
సుఖనిద్రారతి జొక్కి కూర్మపతి ప్రాంశుశ్వాసవాతోచ్చలా
ద్భిఖవీథింబొరలంగఁగంగపటలోద్రేకంబుచే మాటికిన్. 209

వ. అప్పుడు. 210

మ. వలకత్యుగ్రవవాగ్ని మగ్నశరభవ్యాతంబుమాడ్కి న్విశేషం
ఖలసంఘర్షణభగ్న భోగిగణభ్రుకాత్కారనిష్ఠాగళి
ద్విలయాభీలకరాకరాలగహనోద్వేలజ్వలజ్వాలికా
వలిచే నూడిరి పెక్కుదానవులు గర్వం బెల్ల భర్వంబుగన్. 211

తే. ఘనత యందును దుష్కరకార్యములకు
బూనఁగాఁ జెల్లునే యెట్టిపురుషులకును
ఘనత యందును భోగిభోగములఁ బూని
దానవులు పడ్డపా ట్లెన్నఁ దనరు గలవు. 212

ఉ. ఆవిషవహ్నికీలలు సురాసలిలంబటి తపించునట్లు రా
క్షసకళాయతేక్షణవిశేషకృపామృతదృష్టిచేతఁ బా

రావరదుగ్ధవాఃకణధురంధరబంధురమంథరానిల
శ్రీవెలయఁ ఘనాళిగురిసెఁ బరిశీతలవారిధారలన్. 213

తే. హరికిఁ బ్రతిభటించి యసురులు విషవహ్నిఁ, గమలీ రదితిసుతులు కమలనయను
నాశ్రయించి శైత్య మందిరి యుండైన, శౌరికరుణలేక సౌఖ్యమేది. 214

మ. జలసేకంబుల సేదదేరుచు నభశ్చారాళికన్నఁ బ్రశ్నం
ఖలస్ఫూర్తిఁ మథించుచి రాదితిజు లుగ్రంబై విషజ్వాలికల్
కలయంబర్వినఁ గడ్డసేయక ఫలాకాంక్షిం బ్రవర్తింపుచున్
రలకుం దోడుసనె భోక మెందయిన వైరాటేయ భూపాత్మజా. 215

ఉ. శ్రీమనిశాటబాహుబలపీడితవాసుకిభోగిభోగదం
ష్ట్రాముఖనిర్గళద్విషము శైలవిఘర్షణగూర్మకల్పరో
ద్దామకృశానుకీలల నుదగ్రతరంబయి దేవదానవ
స్తోమము శ్రీతిలం గలశతోయధి వెల్వడి సత్వరంబుగన్. 216

సీ. ప్రళయకాలాగ్నిఫాలలోచనఫాలలీలీకీలఁ గేలిసేసి
సంవర్తసమయవ్రచండచండాంశుమండల మండలోద్దండనటన దెగడి
శైలోక్యభస్మసాత్కరణదీక్షాదక్షభూతాశుశుక్షణిరూఢి నొడిచి
కల్పాంతజలదనిర్గళనర్గదీర్ఘభోగనిర్ఘాతనిర్ఘోష మడఁచి
తే. భూర్భువస్స్వర్ముఖానేక భువనగహన, దహనలీలాతిసహనధూర్వహనవోగ్ర
చిచ్చుచిటాయితశ్రీఖలనశేషముం గ,లంచె హాలాహలంబు లోలాహలముగ. 217

చ. అపు డిది యేమి యక్కట సుధార్థము దుగ్ధధిఁ మథింప ను
గ్రపువిష ముబ్భవించి లయకాలమొనర్వ దొడంగె నింక నీ
విషవపవాగణంబునకు విశ్వపతిఁ శరణంబు వేడినం
గృపదళుకొ త్తఁ బ్రోచునని యీశ్వరుచెంగటి కేగి యందఱున్. 218

క. గగగడ [1]నొడలువడంకఁగ, దడదడ దడమంచు గుండె తల్లడమందఁ
బడిబడి నడ్డముగిగటముఁ,బడిబడి [2]మ్రొక్కుచును "బాహిపాహి" యనంగన్.

తే. ఆభవుఁ డేమేమి యనిన సురాసురుల్ భ
యమున హాలాహలము హాలాహలము హాల
హలము హలహాల మని తోఁచినట్లు పలుక
నన్ని నామంబులను గాంచె నవ్విషంబు.

తే. వారిభయమెల్ల వారింప వారిజారి, థారి మదినెంచి తనదుచిత్తం బెఱింగి
చిన్నవోయిన పార్వతిచెలువు గాంచి,యిట్లనుచుఁ బల్కె దరహాస మిగురులొ త్త.

1 వడంకనొడలుఁ. 2 మ్రొక్కిడుచుఁ.

శా. భామా యేటికిఁ జిన్నవోయెదవు నీభావంబు నేఁగంటి నా
కేమౌనో గరళంబుచే ననుదు నీవెం తే[1]విచారించె దం
దేమీ గా దటుగాక నేమయినఁ గానీ సర్వలోకాళికిఁ
క్షేమంబైనను జాలుఁ గద్విషము భక్షింతున్ వినోదంబుగన్. 222

క. వచ్చినవారికి నాపద, వచ్చిన నపరిహరించువానిప్రభుత్వం
[2]బెచ్చౌను గాని మఱిపొర, పొచ్చెము గావించినం బ్రభుత్వము గలదే. 223

తే. పరుఁ బీడించుకంటెఁ బాపము బరోపకృతియొనర్చుటకంటె సుకృతములేదు
పరుల కుపకృతిఁజేసిన భాగ్యశాలి,యిహము బరమును జెందుఁ బూర్ణేందుఁడనఁ. 224

క. అని యుత్సహించి కలఁకో, వనరాశితటంబుఁ గదిసి వసుధాధరరా
ట్తనయాధిపుఁ డవ్విషమున్, గని హరియింపంగ నశనముగా కడలంగన్. 225

తే. అంత బ్రహ్మాదిసురలు భయార్తు లగుచుఁ, దన్ను బ్రార్థింప శ్రీహరి తద్విషంబు
ధీరుఁడై యారగించిన దేహమెల్ల, నల్లనయ్యెను వ్యాపించి నాఁటనుండి. 226

తే. హరియు మిగిలినవిషము కాలాంతకునకుఁ
గొంత యొసఁగిన హరుఁ డది ఘటిక్ష సేసి
మ్రింగ నది కంఠమునని ల్చె హృదయనిహిత
గరుడవాహనవీక్షణాగతభయమున. 227

క. ఫాలాక్షుఁడు కబళింపఁగ, హాలాహలవిషము కొంతయవశిష్టం బై
తూలఁగ నది వృశ్చికములు, వ్యాళంబులు మెసవి విషధరాఖ్యల వెలసెన్. 228

క. ఈలీల దైవకరుణ, హాలాహలబాధ యుడిగి యమరాసురు లు
ద్వేలముదంబున మందర, శైలంబునఁ గడలిఁ ద్రచ్చుసమయమునందున్. 229

చ. గిరిసెలయందమున్ గుఱుచ కొమ్మలచందము వెన్నుమందమున్
గరుసపుమేనిలో నుదుటు కాఁగెడుపెన్నిధి గింద్రనీలముం
బెరసినమొక్కు మీఁగడబలెం జెలువౌ గళకంబళింబునన్
హరు నగునామధేనువు సుధాంబుధిఁ బుట్టె నభీష్టదాత్రియై. 230

వ. అంత. 231

క. సురభిన్ సమస్తజనన, సురభిన్ స్రవదమృతగళితశుభ్యన్నా
సురభిం గైకొనిరి మురా, సురభిత్కృప దేవఋషులు సురుచిరభక్తిన్. 232

తే. మొదటనున్న నిజాకారమును త్యజించి, వారికాశితరంగ మువర్ణసహిత
మై తురంగంబు గాఁగోలు ననఁగఁ బొడమె, వెల్ల వారుచ మూపాలవెల్లి నంత.

సీ. కర్పూరకదళికాకళికాదళంబుల నెఱిమించు విదళించునిక్కుఁ జెవులు
నేలినవానికిఁ దైలోక్యసాంబ్రాజ్య లక్ష్మీనియ్యఁగఁజాలు లక్షణములు

---

1 ని భావించెదం. 2 బెచ్చౌ నెచ్చట మఱి.

మానసాధికవేగ మూనఁగా జపియించుపోలికఁ గదలెడుపోథపుటముఁ
దామరసా ప్తనంభనువివాహమునకు రోపంబు పుట్టించుహోమితంబు

తే. గలిగి శరదిందుకందళత్కుందబృంద, కుందగోవిందతుందారవిందకంద
చందనామందరుచినందచందనగుచ్ఛనొనరునువైశ్వదేవంబునేథోత్సవముగ.

తే. దేవమణియుక్త మని మదిఁ దెలిసియుంటి
తేఱిఁ దాఁ గొనిపోయెఁ బూర్వదేవభర్త
దేవమణియును నలవాసుదేవుసన్నఁ
దెలిసి యూరక యుండె నిశ్చలత నంత. 235

సీ. ప్రాయంపుఁబూఁబోణిబటువుసిబ్బెపుగబ్బిగుబ్బచన్నులఁగోలు కుంభయుగముఁ
దొలిచూలిజవరాలితళుకులేఁజెక్కుటద్దములతోఁ దులఁదూఁగు నంతరుచులుఁ
బొ దిఁకాంతామణిభాసురమృదులోరుకాండముల్ దొరయంగఁగల్గు కరము
నటనచేనలసినకుటిలకుంతలితమంకగతుల గొయ్యారంబు గఱపునడలు

తే. విటుని తబ్బిబ్బులకుఁ గేరువెలమిఁజూపి, నగవునేలినడాలు గంధర్వరాజ
సతినిపాదంబు నెనయుబృంహితగవంబుఁ, గలిగిచెొరంతివాఁడమెనాజలధియందు.

సీ. విశ్వేశువాహనవృషభమూఁ గాదేని ధేనుకామేళనోద్వృత్తి గనునె
శ్రీగౌరివాహనసింహమూఁ గాదేని వనకదంబమున వసతిగనునె
యాత్మభూవాహనహంసమూఁ గాదేని బిసజాతహరణలాలసతఁగనునె
శక్రవాహనశరజ్జలదమూఁ గాదేని యభ్రమునంగతి నలరఁగనునె

తే. యనుదుఁ గవికుబుధమునుల్విసుకొనేయఁ, బ్రతిగజభ్రాంతిదంశిక్షితధరాభృ
ద్భూధరాపారపాంసుకర్పూరపూర్ణ, మెగయఁ జల్లుచు వచ్చెహస్తీంద్రమపుడు.

వ. వెండియు నాఖండలబలీవ్రముఖసురాసురమండలం బుద్దండభుజాదర్పంబు మెం
డుకొన సుధాపయోధి మథియించుసమయంబున. 238

క. సకలసురేప్సితఫలదా, యకచిత్ర్కచరిత్రములను హరిచందనక
ల్పకపారిజాతసంతా, నకమందారంబు లవ్వనధి సుగయించెన్. 239

ఉ. గైరికము ల్పవిత్రాభములు గా నధివర్ధిపయోకణాళియే
గోరకపాళిగా నడుమఁ గోరికమీఁదఁ విశేషమైనయూ
కారముపూని మందరము కామితసత్ఫల మీయనయ్యెయిం
దారనుగానిచోట నగనామము సెల్లునె చెంటికింకగన్. 240

వ. మతీయు వియచ్చరనికాచగ సముచ్చయంబు నిచ్చలనిడి శిలోచ్చయంబుచే
నప్పాలకడలిం ద్రచ్చుసమయంబున. 241

క. చెచ్చెర మందరసంగతి, నచ్చటిమణులెల్ల రమణు లయ్యెనటంచున్
మెచ్చుచు నచ్చెరువంద వి, యచ్చపు లచ్చరలు పుట్టిరయ్యమృతాబ్ధిన్. 242

సీ. వచకోకనదములు ప్రపదకూర్మంబులు నఖరశుక్తులు జఘనపులినములు
వలితరంగములు పొక్కిలిసుళ్లు నూఁగారుకలువచా ల్లుబ్బజక్కవలకవలు
భుజనాళగళశేఖశుకులు గల్లమరికామకరిక లాలోకశేకులకులము
లక్షీసితాబ్జోష్ణహల్లకభ్రీమరకుట్మలంబులు కేశకై వలములుఁ

తే. జాలఁ జెలువొంది సుస్వరస్పర్శరూప, రసగుణంబులచే నప్సరస్సులనఁగ
నప్సరఃకామినీమణు లలరిరపుడు, సహజసౌరభ్య మెక్కుడుమహిమ దెలుప.

ఉ. వారితనూవిలాసములు వారితనూత్పలతావికాసము
ల్వారివిలోలనేత్రములు వారివిహారవిసారవైత్రము
ల్వారిదరస్మితాస్యములు వారిదముక్తశీతదాస్యము
ల్వారిజగన్ను తాకృతులు వారిజబాణసతీకృతానతుల్. 244

సీ. కమలాకరంబెల్ల గఁగఁబొరిననొల్ల కరుదెంచుకొడమరాయంచ లనఁగ
వరుణాలయాంతరవనవాసము దరల్చి చేరెడుకలికిరాచిలుక లనఁగ
విషరాశివిషమాను విషధరంబులరోసి మెట్టకు నరుగుగ్రొమ్మెఱుఁగు లనఁగ
నడుగునఁబడక రత్నాకరంబునఁ దేలి నఁతెంచు జీవరత్నంబు లనఁగఁ

తే. గులుకునడ నిచ్చక్కెరలొలుకుపలుకు, చెలుకుఁజూపులుఁగెమ్మోవితళుకుముద్దు
చిలుకు నచ్చరచిలుకలకొలుకు లపుడు, కడలిఁ వెలువడి వచ్చుశృంగార మమరె.

సీ. ఎచ్చోటఁజూచిన నెలలేఁటిదాఁటులఁ బుట్టించుకప్పుగొప్పలమెఱుంగు
లేనంకఁజూచిన నిందుబింబంబుల మొలపించుముద్దుమోములచెడఁగు
లేచాయఁజూచిన నింటిపసిఁడిశ్రేణి వెలయించు వాలుఁ జూపులవిలాస
మేకడఁ జూచినఁ గోనగశ్రీలఁ గీలింపఁజాలు కంగేలిడాలు

తే. లేయడనుబూడఁ గెంపులఁ జేయుమోవి, లెందుఁజూచినవెన్నెలల్ చిందునవ్వు
లెచటఁజూచినమెఱుఁగుల నీనుమేను, చెలువ మలరారె నచ్చరచెలువలకును.

ఉ. అచ్చపురేవెలుంగు దొరయంగలసిద్ధపుముద్దుమోములం
బచ్చ మెఱుంగుతెక్కఁజిగిపక్కెరచక్కనిరొంతుతూఁపుల
న్నెచ్చనిచూపులం బళుకుమేనుల నిచ్చుకుమెచ్చుఁదెచ్చున
య్యచ్చరమచ్చెకంటుల యొయారమయారె నుతింప శక్యమే. 247

ఉ. అచ్చిగురాకుఁబోండ్లనెఱయంచమునందె మనంబునిల్పి వై
యచ్చరదానవప్రవరు లచ్చరపాటఁ బరాకుఁజెందుచు
న్నెచ్చుల కెచ్చరించుచు సమిద్ధఫలాబ్ధికిమేను లుబ్బఁగాఁ
ద్రచ్చిరి తీరవారిధి నుదగ్రరవంబడరంగ నంతటన్. 248

తే. పాలుసిలుకంగ వెన్న యేలీలఁ బొడమెఁ, జాలవింతని వేలుపు ల్సంభ్రమింపఁ
జంద్రుఁడుదయించె నప్సాలసంద్రమునను, వానిశిరసావహించె భవానివిభుఁడు.

క. నిస్తులమై నిస్తులతే, జస్తులమై దీప్యమానసకలదశదిశా
వాస్తుభమై కలశాంబుధిఁ, గౌస్తుభరత్నంబు తరణికరణిఁ జనించెన్. 250

సీ. అమృతంబు ద్రావునీలాభ్రమో యిదిగాదు కప్పుపెన్నెఱి గొప్పగొప్పగాని
మరలఁబుట్టెడు చందమామయో యిదిగాదు మొలకనవ్వులముద్దుమోముగాని
ప్రభవించునమృతకుంభంబులో యివిగావు కఠినవక్షోజయుగ్మంబు గాని
జలధిఁ బుట్టిన పూర్వజగతియో యిదిగాదు మహితనితంబబింబంబు గాని

తే. యనుచు నామస్తకము క్రమంబునను నిర్వి, కల్పసవికల్పవిజ్ఞానగతి గణింపఁ
గా సురాసురు లతులశృంగారగరిమ, క్షీరవార్ధి జనించె లక్ష్మీమృగాక్షి. 251

తే. ఆరమాసతిరూపరేఖాతిశయము, వర్ణనముసేయఁ దరమె యెవ్వారి కైనఁ
గాంచినప్పుడె చిత్రతఁగాంచె సకల, దైవదానవరాజి చిత్రంబుగాఁగ. 252

శా. శ్రీరాజీవముఖీవినూతనతనూ శృంగారరేఖాదిదృ
శ్యారంభంబున దేవతావళి సహస్రాక్షత్వముంగోరె వి
స్తారప్రీతిసహస్రనేత్రుఁడయుతాక్షత్వంబు [1]గాంక్షించె నౌ
రౌరా యాసకుమీరలే దనుట సత్యంబే కదా ధారుణిన్. 253

వ. అంత. 254

తే. పద్మగర్భాదినిర్జరప్రార్థ్యమాన, యగుచుఁ బద్మావధూటి దేవాధినాథ
ఘటితమణిపీఠి వసియించె గమలమధ్య,మునను శ్రీలువందుకలహంసికినుహాసించి.

క. "పుణ్యాహ" మనుచు నప్పుడు, పుణ్యాహముచేసె వాగ్విభుఁడు భూమిని నై
పుణ్యార్పితనవపల్లవ, పుణ్యోదకపూర్ణకలశములు చెలువొందన్. 256

సీ. పాథోధరశ్రేణి పటహభేరీశంఖపణవాదివాద్యవిభ్రమము నెఱప
నప్సరోభామినుల్ హస్తాభినయలీల నర్తనముల్ దేరియవృత్యంబు సలుప
గంధర్వకలకంఠకింనరులు స్థాణువుల్ మనలోత్తమధురగానంబుసేయ
జయలోకపావని జయజగజ్జనయిత్రి జయలక్ష్మీయనిసుర ల్పన్ను తింపఁ

తే. జారుతరదక్షిణావర్తశంఖములను, విమలగంగాదినదులతోయములు ముంచి
యాగచోదితమంత్రరహస్యములను, బద్మనభిషిక్తఁజేసిరి బ్రహ్మఋషులు. 257

ఉ. శ్రీమహిళాలలామ కభిషేకముఁ జేసె దిగంతదంతులు
ద్దామకరప్రకాండనముదంచితకాంచనకుంభసంభృత
శ్రీమహనీయతోయములచేతఁ దదీయకచాళికోమల
శ్యామలభృంగపాళికి నవాబ్జమరందము సించుకైవడిన్. 258

క. హస్తముల కొసఁగు మిపుడె ప్ర, శస్తోరుశ్రీల నసెడిచందమున దిశా
హస్తులు లక్ష్మీశ్వేలే, శస్తని కభిమేచనోపచారము సలిపెన్. 259

---

1 గామించె.

సీ. శైవాలవల్లికాజలధియిచ్చిన పచ్చనట్టిపుట్టముఁగట్టెఁ బడఁతి యొకతె
కుండలీంద్రుఁ డొసంగుకురువిందమాణిక్యకుండలమ్ములు వెట్టెఁ గొమ్మ యొకతె
కారద యొసఁగిన నదమలతారహారంబు చన్గవఁజేర్చె రమణి యొకతె
వనరాశి వతి యొసంగిన వైజయంతీస్రజంబు కంధరవైచె సకియ యొకతె

తే. విశ్వకర్మ యొసంగిన వివిధరత్న, భూషణంబులు గైసేసెఁ బొలఁతి యొకతె
పద్మగర్భుఁడొసంగిన పంకజంబుఁ, గేలఁగీలించె నొకరాజకీరవాణి. 260

క. ఈరీతి సకలదైవత, నారీతిలకములు మిగుల నైపుణితో శృం
గారింప నొప్పె రమ బం, గారపుబొమ్మో యనం జగన్మోహిని యై. 261

చ. జయజయయంచు బ్రహ్మఋషిజాలము దీవనలీయ్యఁ గాఁ బురం
జయజలజాతసంభవనికాచరవైరికులాధిభూధనం
జయముఖదిగ్వరప్రముఖ సర్వసురల్వినుతింపఁ జిత్తభూ
జయకరవిభ్రమంబుల నెసంగె రమాసతి భద్రపీఠికన్. 262

సీ. మకుటాగ్రమరకతమణిరుచుల్ తనువిభాజలధి శైవాలవల్లులు ఘటింప
వాలుఁజూపులు కేళీవనజాతముల వ్రాలుగండుఁదుమ్మెదలతోఁ గలసిమెలఁగ
గట్టాణిముత్యాలకమ్మడాల్ నునుజెక్కుమించుటద్దములఁ గ్రొమ్మెఱుఁగువెట్ట
గళశంఖకుచకుంభకరికుంభసంభవభ్రమదంబు లగుచు హారములుమెఱయఁ

తే. జరణనఖకాంతిజాహ్నవీఝరము వినమ, దమరవరముఖ్యసురకిరీటముల నిగుడ.
స్వస్వరాజ్యాభిషేకనూచకము గాఁగ, సింహపీఠిఁజేలంగె లక్ష్మీలతాంగి. 263

చ. ఒకగుణ మున్నచోట మఱియొక్కగుణం బరు దెన్నిచూడఁగా
నకలసుపర్వసంఘముల సర్వగుణంబులు గల్గి లోకనా
యకుఁ డన మించువానిహృదయంబున నిల్చెదనంచు సిందిరా
ముకురముఖలలామ సురముఖ్యులఁగన్గొనుచుం గ్రమంబునన్. 264

సీ. మణికిరీటమువాని మరకతప్రత్యూషమకరకుండలదీప్తిమహిమవాని
బటువుశైదువువాని భాసమానమృగాంకభాసమానస్మితాస్యంబువాని
గంబుకంఠమువానిఁ గారుణ్యరసపూచకారుణ్యలోచనాంతములవాని
దమ్మిపొక్కిలివానిఁ దపనీయరుచిరుచ్యతపనీయ పటకటితటమువాని

తే. డాలుగులికెడు పులుఁగురాడాలువాని, వాలువైరులఁ జెండాడువాలువాని
మేలుసమకూర్చి శ్రీలోక్యమేలువానిఁ, బద్మనాభుని వీక్షించెఁ బద్మ యపుడు.

తే. కమలనయనమనోహరాంగములసొకు
మార్యసౌందర్యములు చూచి మగువవలచె
ననుట చిత్రంబె తన్మూర్తిథ్యానగమ్య
మైనతఱి యోగివరులు మోహంబుగనఁగ, 266

సీ. అంగవల్లిక మాధవాలోకమునఁ గోరకములొంటె ననఁ బులకలు దనర్ప
గండస్థలీచంద్ర కాంతము ల్వీధు దర్శనంబున స్రవియించెనాఁ జెమర్వఁ
బురుహూత్తమోద్వాహభూరిసౌభాగ్యసూచకమునా వామోరు సంచలింపఁ
జక్రాప్తరుచుల లోచనపద్మములు దేనియలు చిందెనా ముదశ్రులు జనింప

తే. జలజపీఠము డిగ్గి భావావధూటి, చేరి కైదండయొసఁగ లక్ష్మీమృగాక్షి
పరమసాత్త్వికసృష్టిసంపర్కమునను, సాత్త్వికోదయమగుటయాశ్చర్యమగునె.

సీ. ఇంద్రాణి మొదలుగా నెనమండ్రు దిక్పాలకాంతాశిరోమణుల్ క్రమముగాఁగ
నడపంబు గిండి పాఁడ కుంచె కాళాంజి సామ్రాణి ధూపంబు చామరములు
చేఁతాని యుడిగంబు చేయ రంభామేనకోర్వశీహరిణీతిలోత్తమాది
సుస్వరవారజాతులు చెంగుపాంగంబు ముఖవీణ మురజంబు మొదలుగాఁగఁ

తే. గొనుచు గంధర్వమేళంబు వినికిసేయ, నబ్జభవురాణి బిరుదుపద్యములు చదువ
శక్రుఁడందంద సందడిజడియఁజేయఁ, బ్రాభవంబున సకలవైభవము లమర. 268

తే. అఖిలలోకేశ సినుఁజూచినది మొదలుగ,మదనుఁడేసినశరపాలియిదిగొయనుచు
నాథునకుఁ జూపి తెల్పుచందమున నల్లఁ, గల్వపూదండ చేబూని కల్మిచెలువ.

సీ. ఘంటలు మొలనూలుఘణఘణధ్వనులతో ఘనతరశ్రోణిచక్రంబు గదల
వలిగుబ్బచనుదోయివలి నెపయ్యెద కొంగు చెంగావిపెక్కెంబు చెన్ను మీఱఁ
జిన్ని లేనవ్వులు చికిలిఁజేసిన తళుకు చెక్కుటద్దంబుల చెన్ను చూప
వెలిదమ్మిరేకుల వెలయించుకనుఁడాలు తెల్లజల్లులలీల నుల్లసిల్ల

తే. సంఘశ్రీకటకారవాకృష్టహంసతతులు, వాజులై మించఁ గచగంధవలగచార
మధుపబలములువెలయు మన్మథరథంబు,నీవి మీఱంగ వచ్చె లక్ష్మీవధూటి. 270

తే. ఆరమాకాంతరూపరేఖాతిశయము, గాంచి హరి కప్ప డంతరంగంబు నిండి
వెలికిఁ గ్రమ్మిన యనురాగజలమనంగ, స్వేదమానందబాష్పముల్ చెలువమయ్యె.

తే. నూనసాయకశరవృష్టి నానుకతన, బొడమముచలిచేత నెమ్మేను ఫలకరించు
కరణి రోమాంచకంచుకకీలిత మగుచు,జనువుగననయ్యెదనుజమర్దనునకపుడు.

మ. వనజాతాతునిచూపు శ్రీతరుణిలావణ్యాబ్ధి నోలాడుచుఁ
స్తనకుంభంబులు వీడి భంగవళిపాతస్ఫూర్తిగంభీరనా
భినిభావర్తమున న్మునింగి జఘనాస్థిం దేలి యమ్మిట్టన
ట్టెనిలంజాలక లోలమై యడుగువట్టెఁ రాగభారంబునన్. 273

క. చూపుమఱేద్రిప్పఁజాలక, యాపంకజసదన భానురాకారకళా
టోపము గనుఁగొని హరి సుమ, చాపునకుఁ లొంగిమానసంబునఁబొగడెన్.

సీ. సహజత్వజనితవత్సలతచే వెనువెంట వచ్చినశ్రీవాలవల్లి యనఁగఁ
దనపట్టిఁ బాయఁజాలనిప్రేమమున వెక్కవచ్చినయమునాప్రవాహ మనఁగఁ

దనుఁబాసి చనుమెఱుంగని క్షీరపానంబు వడలి వెన్నిండాను నీలవనద మనఁగఁ
గమలాభిధానమోహమునఁ జైచైవాల్లి కనుపట్టు తుమ్మెదకదు పనంగ
తే. నిరుల జేజేలరాతాలసరుల దొరయు, కప్పువొప్పడుపెన్నెత్తిగల్గి భార
కెక్కుఁడైనూత్మకచముల కింపుసొంపు, నిచ్చి నీవద్మపాణివేణీధరంబు. 275
తే. వనిత నిడువాలుఁగన్నులు వాలుగన్ను, లొడిక కిండేమి యాశ్చర్య మనసిచూడ
బెళుకుఁజూపుల నెంతయుఁ బ్రేమమీఱు, నాత్మసంతతిఁ బోషించు ననుదినంబు.
సీ. నెఱివేణి నీలాహి నిరసించుటే వింత సమిలీపించమువంటికొమరు గలుగ
ముద్దునెమ్మోము దమ్ములనెంచుటే చోద్య మిందుబింబముచందమెనసియుండ
నధరంబు బింబంబు నగలించు టేచోచ్చుశుకరాతుండనిస్ఫురణఁ బొనల
బటువునెందొడలు రంభల వంచుటే చిత్రమిభహస్తములరీతి నేపుఁజెనువ
తే. గబ్బిగుబ్బలు జక్కవబెడంగు, గాంచఁ గెందమ్మిమొగ్గల మించుఁదంత
తనువు ఘనసారసారభ్య మనుపమఱుప, నెల్లతాపంబు లుడిగించు నేమాయరుదు.
చ. స్ఫురితనవీవ్రకాశపరి ఫుల్లపయోరుహకేళికాగృహా
తరసురతక్రియాలుఠన తత్పరతాప్తపరాగపాళిధూ
సరితరథాంగదంపతులచందమునం జిగికుంకుమంబుచే
గురుకుచకుంభము ల్మెఱసెఁ గోకిలవాణికి హృద్యవైఖరిన్. 278
తే. కఠినతరవృత్తకుచకుంభ కరటికుంభ, గళితమదధారలీల శృంగార మయ్యె
గారుడోపలరుచులచేఁ గారుకొనుచుఁ, జూలరంగారునూగారు రుముఖిన్ 279
చ. కరములఁ గాంతి మోమున వికాసము గమ్మనిమేనఁ దావియుం
జరణముల స్నిగ్ధత్వము విశాలతనేత్రముల స్నరందము
ల్సగసగసోవిలాసములఁ జన్నవఁ గోకిత పద్మపాళిఁ గే
సరములసౌష్ఠవం బగఁ బొసంగెఁ గదా కమలాఖ్య లక్ష్మికిన్. 280
సీ. జాతినిద్దంపుబ్రాలక్ష్మలడాలు నిండపాండిమకుఁ గైకండయెసఁగఁ
జికురలక్ష్మికి నళిశ్రేణిసంకృతుఁడుచే సారె పరిసుచోచ్ఛరికచెలుప
మొగమున కెగయ చన్నవ్వనై ని ననుమోవితళుకుగుంకుమ వసంతములు చల్ల
ముఖచంద్రునకు నృగంబుజ ధాళిభవ్యంబు సరిగాఁగ సుభయ మొమరలు వైప
తే. వాలుఁజూపులు కులయశ్శీలు నింప, [1]నవయవంబులసపుర్వరాజాధిరాజ
చర్యలనుబోల సహజసౌందర్యరేఖ, కలిగి బాపఁడై లలఁగె నీకొమిచెలువ.
తే. ఈచెలువ నన్నఁజేరిన నింకనెపుడు, ఎమ్మొముందింపకయుందు ముద్దమ్మమీఱు
నను చెంతయ ననురాగవనధి నోల, లాడు వేడుకమీఱి క్షీరాబ్ధిపొయి.282
సీ. సృష్టి దాఁకునటంచుఁ జెరవైచి నని యించు బహుచిత్రభూషణవ్రజములుగాంచి
తనుఁగూడివలికెనోయనచెలంగుఁ బదాబ్జహంసకకలకలం బొలికించి

1 నవయవంబులు పద్మశంఖాదినవని, ధానములఁబోల.

యక్కునఁ జేర్చెద ననినొక్కు వజ్రాలకాంచీదోఁచినతనతనుప్రసూచి
చేకల్వకండ వైచె నటంచుఁ దమి తొమ్ముఁజూచుఁవైగ్రమ్మువాల్చూపులరసి
తే. చక్కనొత్తుసెపంబునఁ జారుకొస్రు, భంబుస్పృశియించుఁదత్ప్రతిఫలితయువతి
కఠినకుక్షోజసంస్పర్శకొతుకమున, మదనజనకుండు లక్ష్మీసమాగమమున. 283

ఉ. గోరిక జెప్పలెత్తుచును గొంకున నంతనె జెప్పవ్రాల్చుచుఁ
శ్రీరమణీలలామ సరసీరుహనాభునిఁ జూచువేళ వి
స్తారవిలోచనద్యుతులు చక్కనిమో మనురాజు సూరెలఁ
సారెకువై చునయ్యుభయచామరలో యనఁబించె నెంతయున్. 284

తే.శౌరి గనుఁగొనఁ గనుఁగొన నారిగొంకు,నారి గనుఁగొన గనుఁగొన శౌరిగొంకు
గనుఁగొనకయున్నఁగనుఁగొనుపనితపతియు, వారిప్రేమంబుసిగ్గుచే వన్నెగాంచె.

తే. మంచయానంబునకు సిగ్గు మతీయుఁ గొంత
మాంద్య మొనగూర్పభారతీమానినీ క
రాంచలము వీడి భయవినయములు దొరయ
వారిజాక్షుసమ్ముఖమును జేరవచ్చి. 286

శా. దృగ్రాజీవకరాబ్జము ల్లరళరీతిం జెంద శ్రీనామకం
బుగ్రీవామణి యంబుజోదరుని కంబు గ్రీవఁ గీలించె దా
దృగ్రాజాననచంద్రికాహ సనదీ ప్తిస్తేరసీలోత్పల
స్రగ్రాజంబు తదీయకాంతి యమునాసౌగంధ్యసంథాయిగన్. 287

శా.శ్రీకల్యాణనగాధివాసులు సుమశ్రేణిం బ్రవర్షింప వా
ణీకల్యాణసుగంధి యాదిగఁ బురంధ్రీరత్నము ల్సేరి గౌ
రీకల్యాణము వాడఁగాఁ బటహభేరీశంఖము ల్మ్రోయ ల
క్ష్మీకల్యాణమహోత్సవంబునఁ జెలంగెం జక్రి యుప్పొంగుచున్. 288

సీ. కమలా ప్తకమనీయ కౌస్తుభరత్నంబు గృహాదీపకళికనుశ్రీ వహింపఁ
బావనవైజయంతీవనమాలిక కేళికాడోలికలీలఁ జూపఁ
దారహారశ్రేణి ధవళముక్తామయ రంగనల్లికలవిభ్రమముఁదెలుప
శ్రీనత్సలక్ష్మంబు జేజేలరాజాతికట్నంపుజగతి పొంకంబు నెఱప
తే. దీర్ఘ బాహుదృఢ స్తంభదీప్యమాన, సురభికస్తూరికాలి ప్తహారిధుజాంత
రాళహరినీలమణిమందిరమున నిలిచెఁ, బాలమున్నీటిరాకన్య ప్రమదమునను.

సీ. కౌస్తుభరత్నంబుగాంచిబింబమటంచు మోహించిచేరిన ముద్దుచిలుక
బాహాంతరచ్ఛద్మపద్మాకరంబునఁ జెలువైనతావిచెంగలువపువ్వు
పావనవైజయంతీవనమాలిక గ్రొంజిగురొత్తినగుజ్జుమావి
వన్నెవాసిగనంగ [1]జిన్నంపుబొజ్జప చ్చెదమ్మొద నొరసిన హేమరేఖ

---

1 సొన్నంపు.

తే. చెఱుకువిల్తుకాఁ డురంబున మెఱుఁగుసాన
పైని మొనయిడుకాంచనాంబకము రేఖ
యనఁగఁ జూపట్టె జలధికన్యాలలామ
పద్మనాభుని ఘనభుజాభ్యంతరమున. 290

తే. ఇంపుదళుకొ త్త లచ్చి యొ క్కిం క్కినపుడె, జలధిమథనప్రయాసంబుదలఁపఁడయ్యె
హరి యిటులుగాదె యెందుఁగార్యంబుసఫల, మైనసేటికిఁబూర్వప్రయాసగణన. 291

తే. ఈక్రమంబున సకలలోకైకజనకుఁ, డైన శ్రీహరి విపులబాహాంతరమున
నఖలలోకైకమాత శ్రీ యధివసించి, ప్రజలఁ గనుఁగొనెఁ దాఁ గన్నప్రజలరీతి. 292

క. శ్రీలావణ్యవతీకరు, ణాలోలకటాక్షవీక్షణాళులు సుమనఃపాళీలవాళిలెఁ గర్ణుర, జాలంబులఁ జేరవయ్యె సహజస్ఫూర్తిన్. 293

క. అకలంకరూపరేఖా, నికషోపలభూరిగరిమ నిరసించిన ల
క్ష్మీకటాక్షంబునఁ దలఁచిరి, నికషోపలభూరిగరిమనిరసించి సురల్. 294

తే. శ్రీకృపామృతవృష్టిసంసిద్ధివలన, జనులదారిద్ర్యతాపంబు శాంత మయ్యె
నఖిలజాతులు నామోదమందిచెలఁగె, సత్రతత్పరమయ్యె ద్విజవ్రజంబు. 295

వ. అంత మతీయు దెఱఁగంటిదొరలు వేడుక నక్కసులం గూడుకొని కలశోజల
నిధి మథీయించు సమయంబున. 296

మ. సురలుండైత్యులు మేరమీఱి తను సంక్షోభించి సర్వస్వముఁ
హరియింపంగదొడంగినా రనుచు నానాశాపకాశంబుల
న్మోఱవెట్టంగఁ దొడంగె నో యనఁగ నంభోరాశి కల్లోలము
ల్మోఱసె న్వాసుకిభూరిభూత్కృతి మరుల్లోలంబులై యత్తఱిన్. 297

క. తన గంధాఘ్రాణముచే, తనె లాహిరిగొనఁగ దేవదానవు లబ్ధిం
జనియించె మదిర దానిం, గొనె నానురవితతి మిగులఁ గుతుకం బమరన్. 298

సీ. ప్రజలతల్లి యనంగఁబరఁగు హరీతకి దక్షిణపాణిపద్మమునఁ బట్టి
వ్రణిదుష్టరక్తపత్వమున మించుజలూక వామహస్తంబున నలనుపఱిచి
రమణీయనవనుధారసపూర్ణకుంభంబు సవ్యశోయంబున సవదరించి
యఖలదేవశ్రేణి కభయప్రదాతృత్వ మపసవ్యకరమున నవధరించి

తే. కనకచేలాద్యలంక్రియల్ కమలదళవి, శాలనేత్రంబు లసితాంగసౌకుమార్య
మమలగుణగౌరవముమించునచ్యుతాంశ, మగుచుధన్వంతరిజనించెనమృతజలధి. 300

తే. అతనిచేతిసుధాకుంభ మపహరించె, విప్రజిత్తి బలాఢ్యుఁడై [1]వేగవాని
చేతిదిహరించె జంభుఁడఖిలబలుఁడు, వానిచేతిది గొనియె నిల్వలుఁడు గడిమి. 301

వ. అప్పుడు.

1 వేగనతని, చేతిదిహరించె జంభుఁ డఖిలదంభుఁ, డతనిచేతిది గొనె నిల్వలాసురుండు.

సీ. మనతోడఁ గూడఁ ద్రచ్చినదేవతలకీక గొనుటనాయంబుగాదనెడివారుఁ
గైకొన్న మనతోడఁ గలహంబునకు శాక యమరులూరకయుండ రనెడివారు
దురమైనయంతఁ బిందఱవంపఁ[2]బోపు నమృత మెవ్వరికి లే దనెడివారు
నెందాఁకఁగొంచుపోయెదవు మంచిది పొమ్ము నినుఁ ద్రావనిత్తుమే యనెడివారు
తే. వలదు మనకెల్ల బలి[1]చక్రవర్తి నేత, గాన నాతనిచేతికిఁ గలశ మిచ్చి
యతఁడు పంచి యొసంగిన యటులుగొనఁగ, సర్వమనువారలైరి నిశాటులెల్ల. 802

చ. అలమి నిశాచరుల్ గొనినయట్టి సుధాకలశంబు గైకొనం
బలిమి యొకింతలేక సురనాయకముఖ్య మఖాశను ల్సుధా
కలశము పోయెఁ బోయె నని కాతరులై మొఱవెట్టఁగా నహో
వలదు భయంబటంచు హరి వంచన సేయఁదలంచె దైత్యులన్. 803

మ. కులుకుంగుబ్బలు ముద్దుగాలు పలుకుల్ క్రొమ్మించు మేనిం చులుం
దళుకుం జెక్కులు మందహాసములు నిద్దాకెంపుకైమోవియుం
బెళుకుంజూపులు సన్నపుంగవును శోభిల్లం జగన్మోహినీ
లలనాకారము వూనెమాధవుఁడు లీలాలోలహేలాగతిన్. 804

శా. ఈరీతిం జగదేకమోహనవయో హేలావిలాసంబుల
న్నారీరూపముఁబూని శౌరి దితిసంతానంబు వీక్షింపఁగాఁ
జేరఁ వచ్చె నవాబ్జరంజితపదశ్రీమంజుమంజీరశిం
జారావంబులు మారభూరమణనిస్వానధ్వని స్రీఱగన్. 805

సీ. శ్రవణావతంసవాసనఁగ్రోలు నెలదేటిగరుల తెమ్మెరల ముంగురులు నెఱయఁ
గమ్మలేనిట్టూర్పుగాడ్పులఁ దెలిమించు మెఱయించు పయ్యదచెఱఁగు దొరుఁగఁ
గులికెడుతనదుసంబ్బలభారమున కోగ్వఁజాలక లేఁగొను సంచలింపఁ
గటకారవములకుఁ గాళ్ళవ్రేళ్ళఁ బెనంగు నంచలచే నడ యలసపడఁగఁ
తే. గుసుమభరమునసునుగప్పుకొప్పుజడియఁ, గొలఁకుసిగ్గునవాల్చుపుఁజెళుకుఁజూప
దంతరుచినాఁగు మందస్మితంబు మెఱయ, ధనుజసభఁజేరుచెంగాంతాలలామ. 806

తే. పంచబాణప్రతాపతపమున కాది, కారణంబైనసంతప్తకాంచనాంగి
మేనిమించులుకెంజాయమించెనచట, "నాతపాయాతిలోహితాయ" యనవిన మె. 807

సీ. బలిమనోహారలీలఁ జెలువయ్యె మధ్యంబు బాణమోహనరీతిఁ బరఁగెజూపు
శంబరహృదయంగమం బయ్యెఁ గనుఁగవ జంభభావ్యంబయ్యెఁ జన్ను దోయి
రావుంవిభ్రమదమై రంజిల్లె నెఱివేణిహేతిమంజులరీతి నెనసె నారు
తారకాశాస్యమై తగెనఖద్యుతి విరోచనపర్వమై మించె సౌకుమార్య
తే. మంగమునుమాలికోమల మయ్యెనఖిల, కర్బురామోదకరమయ్యెఁ గమ్మతావి
మోహినీకాంత సౌందర్యమును గణింప, నసురవరులనెలోఁగొన్న పస దలిర్చె. 808

---

1 దైత్యవరుఁడు. 2 ము వినుతింపఁ, దరమె పరమేశ్వరున కైన ధరణినాథ.

శా. మోము ల్వెల్వెలఁబోఁగ నన్నుఁగవ నామోదాశ్రువుల్ గాఁగ మై
రోమాంచంబులుమీఁద ఘర్మకలశశ్రోణాంబువు ల్జాఱఁగా
మామోహస్రవపరంపరల్ నిగిడి చిత్తాంభోజముల్ దూఱఁదో
డ్తో మోహంబలరారఁ గన్గొనిరి దైత్యుల్దంభనారాయణున్. 809

ఉ. ఆజవరాలిఁజూచి యసురాళి వరాళివిరాళిగొన్న చో
దేజముమీఱఁగా మరుఁడు ధేయసి వన్నియమీఱఁ జిల్కరా
తేజదువాళిదోలి గడిదేఱిన దారి మిటారికల్వపూ
నేజనువై చె నద్దనుజనేతల చిత్తములుచ్చిపాఱఁగన్. 810

సీ. కదళికారూపముల్ గన నారియూరువుల్ స్తంభలీలా ప్రకాశముల కొదవె
నలివేణివేణి నీలాభ్రమై తగదేవవిమతాంగముల ఘర్మవృష్టి గురిసె
నిందుబింబానన యెలుఁగెత్తి పాడిన దానవేంద్రులకు గద్గదికపొడమె
మెలఁత నెమ్మేను గ్రొమ్మెఱుఁగు సంచునమించు దనుజేంద్రచిత్తముల్ దత్తఱించె

తే. లేమచిన్నారిలేఁగౌను లేమిపూన, ననురవక్రంబులందుదైన్యంబు గదిసె
నిది యసంగతమయ్యె రతీశకాశ, లాతిశయమున సంగతంబయ్యెనఖుడు. 811

సీ. మొలకనవ్వలముద్దు మోమునఁ దిలకించి కళపట్టినట్లుండె గలువతేఁడు
చిన్నారిమైదీఁగె జిగిఁజూచి సురపాదపంబులు తీఁగియల్ పారసాఁగె
గ్రొమ్మావిచిగురాకు నెమ్మోవిరుచిగాంచి కలువడి నిలిచె నశోకస్తంబు
నెఱనీటుగులుకులేనెన్నడ ల్పరికించి కడుమందగతిఁగాంచె గంధకరటి

తే. తేనియలసోన వెదచల్లు తేటమాట,లలికి యమృతంపుగుండలో నడఁగియుంచె
నేలయిటువంటివెల్ల మాకీలతాంగి, యబ్బినను జాలు నని యెంచిరసురులఖుడు.

సీ. జంభుండు సాభిలాషంబుగాఁ గనుఁగొన్న ముసిముసినగవుతో మోముపంచుఁ
గనుసన్నఁజనువేడుకొనబలాసురుఁడు రాగమునమునుంగఁగ్రేగంటఁ జూచు
భ్రూసంజ్ఞసంకేతములు దెల్పు నముచికి నింపుగాఁ గనుబొమ లెగయవైచు
బలిచూడ గబ్బిగుబ్బలమీఁది పయ్యెదఁ జాతిచిగ్రక్కునఁ జక్కఁదీర్చుఁ

తే. నిలుచునొక్కెడఁజేసన్నఁబిలుచునొకని, నొకనితోమంతనముఁగోరునొకనిఁజీరు
నొకనిసరసోక్తులకుమెచ్చునొకనినొరయు, మోహినీకాంతయసురసమ్మోహనముగ.

సీ. రేచాయనడరుబారెడుకీలు జడఁజూచి మొలకలేనగవునెమ్మొగముఁ జూచి
తరితీపుఁజూపు బిత్తరపుఁజూపులు చూచితేనెచిందెడుమోవితీరుచూచి
జిలుఁగుపయ్యెంటలోఁ గులుకుగుబ్బలుచూచి [1]కనులఁ గాన్పింపనికొనుచూచి
తత్తమైరహించునితంబబింబముఁజూచి నునుపళ్ళుఁజెందు పెందొడలఁజూచి

తే. చొక్కి మిక్కిలి రక్కసిరిక్క తేండ్లు
చక్కనయ్యకుఁజిక్కి రాజసముచక్కి

1 కనుపింపకయెమిందు కొనుఁజూచి,

తామసంబునఁజొక్కి యెంతయును సా త్వి
కమునమోహంబుతలకెక్కికలఁగిరపుడు. 314

చ. భళిభళి మెచ్చవచ్చు నిఁక బ్రహ్మను దీనినృపించినప్పుడే
వెలయఁగఁజేతికిఁ బిరుదువేయఁగవచ్చును గొమ్మమాత్రమా
యలరెడుముద్దుగుమ్మ నడయాఁడెడి బంగరుబొమ్మగాకయీ
చెలువ కటాక్షమెవ్వరికిఁ జేరును వారుకృతార్థులిమ్మహిన్. 315

సీ. కంతుపట్టపుదంతి గాదేనియీయింతి ఘనమనస్సరసులఁగలఁచుఁబెట్లు
కళుకుబంగరుబొమ్మ గాదేనియీకొమ్మ చిత్తంబు లాసింపఁజేయుఁబెట్లు
కళలూనులతకూన గాదేని యీచాన నయనోత్పలంబుల ననుపుఁబెట్లు
కారుమెఱుఁగుచెన్ను గాదేని యీయన్ను మోహాకృతవముల మొనపుబెట్లు
తే. చెఱకుసింగాణివింటివిజీరుపువ్వు, గోల గాదేనియీగోల గుఱుతుగాఁగ
హృదయమునానాటు బెట్టనియెంచితెప్ప, వైవశీకించుదై తేయశల్లభుండు. 316

సీ. గజరాజగమనసింగారంబు గనుఁగొనవలవదే కన్నులుగలుగుఫలము
జలజాక్షిమధురభాషణము లాకర్ణింపవలవదే వీనులుగలుగుఫలము
విరిబోఁడిజీనిచక్కెరమోవిరుచు లాన వలవదేనాలుకగలుగుఫలము
చెలిచెక్కుఁగపురంపుఁబలకలు మూర్కొనవలవదేనాసికగలుగుఫలము
తే. గబ్బిగుబ్బలబిగ్గరఁ గౌఁగిలింప, వలవదే తళ్కునెమ్మేనుగలిగినఫల
మటులుగాకున్నఁబంచేంద్రియములుగలిగి, నన్నులకునేమిఫలము[1]వ్యర్థములుగాక.
చ. కనఁగలిగె న్వీలాసములు కమ్మనిచక్కెర లొల్కుపల్కులుఁ
వినఁగలిగెఁ సుధారసము వెల్లువపెట్టెడు మోవియానసిం
పునమనుజెకుటద్దములు ముద్దుగొనన్నెలవంక లుంచిచ
క్కనివలిగుబ్బచన్నుఁగవఁగొఁగిటఁ జేర్పఁ సఁకెన్దగల్లునో. 318
క. ఇదియే కనుటయు వినుటయు, నెదపైఁబవళింపఁగనుటయే గనుటఁ రతిఁ
మదనజయశంఖరణితం, బెదిరెడుమణితంబు వినుటయే వినుటగదా. 319
తే. కుసుమకోమలమైన యీకోమలాంగి, తనువుభుజబంధనఖరదంతక్షతాల
కాపకర్షణముట్టిఘూతాదిసురత, థార్ష్యమునఁగోర్చునే యన్యతనువుభంగి. 320
సీ. చక్కెరకెమ్మోవి చవిచూడనేకాని మొనపల్లు చుఱుకన మోపరాదు
బలితంపుగుబ్బలుపట్టిచూడనెగాని నునువాడిగోరున నొక్కరాదు
[2]అంగంబు మెల్లనే యక్కుఁజేర్పనగాని మించిబిగ్గరఁ గౌఁగిలించరాదు
[3]లలితంపురతికేళినలరింపనేకాని బంధచాతుర్య మేర్పఱుపరాదు
తే. ఈగవాల్చినఁ గందునీయిగురుబోఁడి, కమ్మనెమ్మేను గనఁగఁ బొంకమ్ము చెలిసి
యేలికొనవలెనన్నశక్యేళియందు, నాకుఁదక్కిన మెప్పింతు నలినముఖిని. 321

---

1 వంధ్యములుగాక. 2 తనులతకెందను మెల్లనఁ జేర్పనేకాని. 3 లలితతత్కేళినలరింపఁ.

క. మానవతు లెంతకోమలు, లైనను బతిసురతపటుత నలరుదు రసహాం
భైనరవిద్యుతిసంగము, చేనంవె పద్మినులు విశేషశ్రీలన్. 322

ఉ. ఔర యిదేటియోజన మృగాయతలోచన నన్నుఁగోరునో
కోరదొ కోరకేమి నలకూబరముఖ్యులు నాదుబంట్లు శృం
గారముచెప్పనేల త్రిజగంబులు నేలఁగ గల్గిలేదె యె
వ్వా రిక నన్నువంటిబలవంతులు శక్రుఁడె వచ్చికొల్వఁగన్. 323

క. అనియత్సహించు యొకనెప, మునఁ జెంగటికేగి దీనిముద్దులమూట
ల్వినవలతు ననుచు నబ్బలి, [1]తనమదిలోఁ దలఁచి మిగులఁ దత్తఱమందన్. 324

చ. కలకలనవ్వు నెమ్మొగము కమ్మనితమ్మి యటంచుఁ దుమ్మెదల్
హళహళిఁ జిమ్మితేఁగ భయమంది గిలుక్కున మోము ద్రిప్పుచో
గలికిమెఱుంగుచెక్కుపయిఁ గ్రమ్మఁ దళుక్కునఁ బైఁట జాఱఁగా
బెళుకుచు నబ్బలింగదిసి బిత్తరి యత్తతె దత్తఁజంపఁగన్. 325

చ. వెఱవకు కీరవాణి యలివేణివి గావె మదాళిపాళికిన్
వెఱవఁగనేల యంచు బలి వేడుకతోడ లలాటపట్టికన్
మెఱుఁగులు సిందుముంగురులు మెల్లనె చిక్కులుదీర్చి చెక్కులం
దోఁదెగడు ఘర్మము ల్తనదు దుప్పటిచేఁ దుడిచెఁ నయంబుగన్. 326

చ. అలికులవేణి భృంగగరుదంచల చంచలకర్ణమంజరీ
గళితపరాగము ల్పయిని గ్రమ్మిన రాల్చునెపంబుదోఁప గాఁ
బలుమఱు జాలువాసరిగె పయ్యెదకొంగు విదుర్చ గుబ్బచ
న్నుల జిగిజేఁగి చూపఱ కనుంగవకు న్నిఱుమిట్లుగొల్వఁగన్. 327

తే. ఆసరోజాక్షీలీలా విలాసములకు, మరులుకొని దానవేంద్రుండు మనసిజాత
మత్తవేదండదోధూయమానమాన, [2]సాబ్జుఁడై యిట్లుపలికె నబ్జాక్షీ జూచి. 328

మ. సుదతీ యెవ్వరిదానవీ వెపుడు నెచ్చోనుండి సీనామ [3]మే
య్యది యీనీభవనైక మోహనవినీనాకార మత్యద్భుతా
స్పదమయ్యెం బరమేష్ఠి మాపయిఁ గృపం బంచేంద్రియాత్యంతస
మ్మదముం జేయఁ దలంచి నిన్నిటులు నిర్మాణంబు గావించెనే. 329

మ. హరిణాక్షీ యటుగాకయున్న భవదీయాకార రేఖామనో
హరశృంగార విలాసవిభ్రమములం దావంతమాత్రంబు కి
న్నరవిద్యాధరనాగకింపురుష గంధర్వాదినానామరు
త్తరుణీరత్నములందుఁ గంటిమె వృథాతర్కంబు లింకేటికిన్. 330

---

1 తనసెమ్మదిలోన మిగులఁ. 2 సాబ్జుఁడయిపల్కె నబ్జాయతాక్షీజూచి. 3 మె, య్యెది యీనీభవనైక మోహనతనూశృంగార తుత్యద్భుతా.

ఉ. కన్నులకల్కి నీచెలువు కన్నులు చల్లగఁ గాంచఁగల్గుటం
గన్నులుగల్గినందులకుఁ గన్నులఫలంబటు గాకయుండినం
గన్నులుకన్నులే వలలకన్నులుగా కవియేల కల్గగా
కన్నులవింటిబోదు పదకంజములాన[1] చకోరలోచనా. 331

సీ. తరుణి నీయధరామృతముకంటె మధురమా యతిశయంబైన యమృతరసము
పూఁబోణినీభుజంబులకన్న మృదువులా గణియింప విషమంపుఁగల్పలతలు
వనిత నీనగుమొగంబునకన్న నందమా యందునఁ గొఱగానిచందమామ
కలికి నీగబ్బిచన్గవకన్నఁ బొంకమా కుంభీంద్రదుస్పర్శకుంభయుగము

తే. [2]నారి నీకన్నఁ జక్కనివారె యప్సరస్సు లారయ వారివిభ్రమము లెల్ల
నప్రయోజన మటుగాన హంసయాన, నీకు సరిగాన నీయాన లోకములను.

తే. మొదట నే నిన్నుఁజూచినమోహనాంగి, యబ్ధిమథియింపమూరకెయమృతాంఛ
గంగఁ జెంగట వాసంబు గలుగుజనుఁడు, డప్పికై పల్వలంబులు డాయఁజనునె.

సీ. తళుకుఁగన్నులు వృష్టిదాఁకునటంచు నో శుకవాణి తలయెత్తి చూడవేమి
యిరుదంచు గండుఁగోయిల దూఱునంచునో తరళాక్షి పెదవి గదల్పవేమి
చొదంతిప్రతికుంభిశంకఁ జేరునటంచొ గబ్బిగుబ్బలు సారె గప్పెదేమి
యంచలు వెన్నాడు నంచునో మంజీరరవము గుల్కుఁగఁజేరరా వదేమి

తే. స్వర్గమర్త్యవధూటుల చక్కఁదనము, తుచ్ఛమని నాగకన్యలతోడికలహ
మునకుఁగాల్ద్రవ్వెదవొలేకబొటనవ్రేలఁ, బుడమివ్రాసెదవిదియేమిపువ్వుఁబోణి.

క. కలశాంబుధి మథియింపఁగఁ, గలిగినసుధఁ బంచికొనఁగఁ గానక మేమే
బలదుర్బలములఁబోవుచుఁ, గలహించెద మెరులదూఱఁగానేల చెలీ. 335

క. దాయాదుల మాకన్యప, దాయాదులమౌట మేము దైత్యములుమా
కీయమృతము సరిగానీ, వీయెడఁ బంచిమ్ము నేర్తు వెంతయుఁ దరుణీ. 336

మ. లలనా నీమధురాధరామృతము గ్రోల [3]న్గాంక్ష గావింపకీ
కలశీతుచ్ఛతరామృతంబునకు నేఁగాంక్షించినా నంచు నం
జులకంజేయకు గోటికల్పములకెచ్చుల్ జేయఁగా నౌ తపః
ఫలముల్ గల్గినఁగాని గల్గునటె యీభాగ్యంబు భామామణీ. 337

చ. కులుకుమిటారిగబ్బి చనుగుబ్బలకోడిన దంచునెంచుకీ
కలశము చేతఁబూను కలకంఠి భవన్మధురాధరంబునం
జిలికెడి తేనె బొట్టయినఁ జిందెడిమాధురి పావనత్వముం
గలిగి సుధారసం బఖలగణ్యముఁ బుణ్యము నౌఁగదే యనన్. 338

మ. బలిదైత్యేంద్రునిఁ జిన్నవవ్వొలఁకం బద్మాక్షి వీక్షించి యు
జ్జ్వలవాసంతరసాలవల్లఫల వాస్వాదైకలీలాలస

1 పయోరుహాక్షనా. 2 వనిత. 3 న్వాంఛ.

త్కలకంఠికలనాద మేదురవచోగాంభీర్య మేపారఁగాఁ
బలికెం జెంతల వట్టిమ్రాఁకులు చిగుర్వ నేర్పుసంధిల్లఁగన్. 339

తే. అబలలము మూఁడుమాటల కాఱుతప్ప, లమ్మ నేఁ జెల్ల గా పరిహాసకంబు
చేసె దీవిట్టిపనులు మాచేత నౌనె, చాలునగరాకు బొమ్ము నిళావరేంద్ర. 340

ఉ. స్త్రీలను నమ్మరాదు చలచిత్తలటంచు జనమ్ము లెల్లవా
చాలత చూప నాపలుకు సత్యమటంచును విశ్వసింతురే
చాలు ని దేటిమాటలు బొసంగవు మీరటుగాక నమ్మినన్
మేలొనరింతు నండఱుకు మిత్రతఁజూపి జగంబు మెచ్చఁగన్. 341

ఉ. అక్కట కల్లగాదు నిజమా జనవాక్యము ముజ్జగంబులం
జక్కఁదనంబు కల్మి రతిశక్తియు జాణతనంబు ప్రాయముఁ
మక్కువ గల్గువారియెడ మచ్చిక లెచ్చ రమించు జారయం
దెక్కడిసత్య మేడ వల పెక్కడి నిల్కడ దానవోత్తమా. 342

సీ. కుంతలంబులయందె కుటిలత్వ మనలేల భావంబులందును బ్రబలియుండు
గబ్బిగుబ్బలయందె కాఠిన్య మనలేల హృదయసీమలయందు నెనసియుండుఁ
గీల్గొప్పలయందె మాలిన్య మనలేల బుద్ధిమార్గములందుఁ బొడమియుండు
జళుకుఁజూపులయందె చాంచల్య మనలేల మోహంబులందును మొనసియుండుఁ

తే. దలఁచి చూచిన బొమలందె ధర్మగుణము, మాటలేటికిఁ గటినె మీమావిలాస
మనవరతర క్తి యధరంబులందె కాని, మానినులచిత్తముల లేదు దానవేంద్ర.

క. బొలాడమణులను గానన సాలావృకములను నమ్మి నశ్యముసేయం
బోలదని బుధులు దెలుపుదు, రేలాగున నమ్మవచ్చు నింతులచెలుముల్. 344

క. పలుకుఁ నొక్కటి భావం, బులనొక్కటి చేతనొకటి పూఁబోణులకుం
గలగుణములు వారల సెటు, వలెనమ్మెద నీవు దైత్యవల్లభ చెపుమా. 345

క. ఐన న్నేనటువలెఁ గా, నీననుకోరాదు గాక యెల్లనుగుణముల్
నేనీయక లేదనుమీ, యీసెట్టున నీవె మీఁద నెఱిఁగెద వింకన్. 346

తే. ఇతరసతులందు మతిలేక యెపుడునన్నె, యాత్మఁబొందఁదలంచుపుణ్యజనులందు
లీయమై యుండు నేనెందు లేశమైన, భేదమెఱుఁగక పరమసమ్మోదమునను.

తే. ఆదరముఁ జెందియుండుదు నఖిలమునను, బలుకులేటికిఁ జక్రంబు పంపుసేయ
వెఱసెఱుంగక స్వచ్ఛందవృత్తి నుందు, నాకొకఁడు కర్తలేఁడు దానవవరేణ్య.

తే. ఒకభుజంగునితోఁగూడియుందునతఁడు, వివిధభోగాధ్యుఁడయ్యును జెవులవినఁడు
గానఁ దత్తల్పతవసింప కేనుగోరి, వచ్చితి నటన్న బలిదైత్యవర్యుఁడనియె. 349

మ. వినుమా యీయనుమాన మేల బెళుకన్వైనైన నీయాన జ
వ్వని నీచేతిది నాదుదేహమును జీవంబు న్వృథామాటలే

లసుసీచి త్తము నామభాగ్యమిఁక నీళ్ళన్తుంచినం బొలముం
చిన నీవేరుతీ యెండెఱుంగ నిదియే సిద్ధంబు ముమ్మాటికిన్. 350

మ. అనిదై త్యేంద్రుఁడు మోహినీ మృదులహస్తాంభోజసంపర్కసం
జనితస్వేకరాగ్రుఁడై యెసఁగఁజించుక్కుంభికుంభోప
మస్తనకుంభంబులు గుల్క మేనఁ బులక ల్నుంధిల్ల మోవంబు సి
గ్గు నొయారంబును మీఱఁ గైకొని సుధాకుంభంబు హేలాగతిన్. 351

మ. సొలపుంజూపులు బెళ్కుఁబేడిస లటంచుం బట్టనుంకించి పా
ణులుసాపఁగ వనుజు ల్మగాతీడెలిగన్నుల్ గాన లేనవ్వుతోఁ
బలికెం బాణిపయోజభాసుర సుధా వ్రచ్ఛన్న సన్నాధరీ
కలనాసూచకభావగర్భితనచోగాంభీర్య మేపారఁగన్. 352

ఉ. గక్కనులార మీరలు సుర ల్నమయత్న బలప్రయాను లై
యిక్కడలి న్మథింప జనియించిన యీసుధ మీరు వారుఁ బొ
న్మక్కువతో భుజింప నయమూర్గము గావునఁ బంచిపెట్టెదం
జక్కనమంబుగాఁ గ నిది సమ్మతమూఁగద మీకు వారికిన్. 353

తే. వెనుక నిటువలె నటువలె ననుచు ననున్ , మాటలాడిన వినను ముమ్మాటికిదిగొ
నెఱుఁగఁజెప్పితి హితమూనై యేనుబంచి, పెట్టికటువలేఁ గైకొన గట్టిగాను.

క. అని నిశ్చయంబుదోఁపఁగ, ననిన లతాతన్వీమాటకొఁగాకసి య
ద్దనుజులు బృందారకులుఁ, ఘనతరసంతోషరసవికస్వరముఖు లై. 355

సీ. గురుఁడు దోషాచరగురుఁడు సంకల్పంబు దెలుపఁగాఁ గలశాబ్ధిఁ దీర్థమాడి
మందారమహిజ మమందారమున నిచ్చుకనకాంబరంబులు కటులఁగట్టి
పారిజాతంబు పెంపారిజాతముదంబుచే నిడుచిరిసరుల్ శిఖల జుట్టి
హరిచందనముఁగూర్చు హరిచందనపుఁబూత లింపమ్ముగా మేన నలవరించి

తే. కల్పక మొనర్చు మణిమయాకల్పకములు, పూని సంతాన మొసఁగునపీనకర్ణ
పూరసంతానములు దాల్చి భూరినిష్ఠ, సువసించి యొనర్చిరి హేమమిథులు.

క. అంతట నెంతయు భక్తిం, జింతామణి కామధేనుశీతలభాను
ల్చింతితవస్తుప్రలోనఁగఁ, శాంతమహీసురులుఁగొనఁగ శాస్త్రోక్తవిధిన్. 357

సీ. వజ్రమూక్తికరత్న వైడూర్యమణిసృణిస్థగిత కుంభస్తంభసంభృతంబు
నసమానకీనిచీనాంబర శ్రేణికాకలితవితానశృంగారితంబుఁ
గల్పకప్రసవసౌగంధ్య గంధాంధపుష్పంధయద్భుంక్రియాసంకులంబు
దీపితసామ్రాణిధూపధూమస్తోమఘుమఘుమాయిత గంధగుంభితంబుఁ

తే. బ్రకటగంధర్వ గాంధర్వబంధురంబుఁ, జటులపంచమహావాద్య శబ్దితంబు
నిపుణతరవిశ్వ కర్మనిర్మితంబు, నవమునైనించు కనకమంటపమునందు. 358

క. ప్రాగగ్రకుశాస్తరణా, భోగంబులయందుఁ దూర్పు మొగముగఁ బఱ్ఱు
ల్వాఁగిరి బలిముఖదానవు, లాగిరిభిన్ముఖ్యదివిజు లతులితభక్తిన్. 539

ఉ. జాత్రెడుపైటతోఁ గులుకుజక్కవగుబ్బలతో మిటారిన
వ్వారెడు మోముతో గిలుకుటందెలతో నసియాడుకౌనుతో
సారసగంధి సౌధకలశంబు కరంబునఁ బూని యెప్పుడో
య్యారమమీఱ వచ్చు నొకొ యంచు నిశాచరులెంచునత్తఱిన్. 540

మ. వలలోఁ జిక్కినకల్కిజక్కవల తేవం జిల్గుఁబయ్యెంటలోఁ
గులుకు స్నిగ్ధపు గబ్బినిబ్బరపుఁజన్ను ల్బల్మిఁ దారింపఁగాఁ
గలమంజీరయుళంయుళల్తదనశక్కారూఢిఁ జూప న్సుధా
కలశీకమ్రకరాబ్జయైకలికి శృంగారంబు తోరంబుగాన్. 541

సీ. గిలుకుమెట్టెలడాలు చిలుసకుచ్చెలపైఁ జాళువాబంగారుసరిగఁ గూర్ప
జిలుఁగుపై ఠాణిదుప్పలునలోఁ జిఱుదొడ ల్సొంగావిపావడరంగు లీనఁ
గమనీయమైమించు కటిచక్రచలనంబు రతిమనోవల్లభుకాకఁ దెలుప
గమనశ్రమంబుచేఁ గమ్ముకమ్మనియూర్పు తెమ్మెరచేఁ గానుదీఁగెవడక

తే. గుబ్బ లొండొంటినొరయ ముంగురులు నెఱయ
గంకణంబులు మొఱయ నంగంబు మెఱయ
నడలు ముద్దులుగురియ లేనగవు దొరయ
వెలఁది చనువెంచె దైత్యులు వేడ్కఁబొరయ. 542

ఉ. అమదిరాక్షీఁజూచి పరిహాసముమీఱి బలీంద్రుఁడిప్పుడో
కోమలి నీవు చేనమృతకుంభము పూనినఁ జూచి గోపబా
లామణిరంచుఁ బొల్గొనఁ దలంచెద మన్ను ను వ్వీచు న్మృగా
క్షీమణి భావ నీవు దధిఁ జిల్కఁగ గోపికనై నదోసమే. 548

మ. అవు భావా యమృతంబు ముందు మనదైత్యశ్రేణికిం బంతునో
దివిజుల్గుయ్యిడకుండ ముంచొసఁగి యందేగొంత తర్వాత దా
నుదైత్యాసురరాక్షసావళులకు న్వడ్డింతునో యానతీ
యవలె స్థిరన మంచిదే యనియె వైత్యస్వామి మేనుబ్బఁగన్. 544

తే. గిలుకుటందెలు ఘల్లనఁ గీరవాణి, మరలి సురపజ్జికరుగుచోఁ బిఱుదుచక్కఁ
దనము నెఱివేణిచెలువ గన్గొనిబలీంద్రుఁ; డాదికన్నను మిగులమోహంబుగాంచె.

తే. వారిజేక్షణ సురపజ్జిఁ జేరవచ్చి, యింద్రుఁడెంత యమర్చిన నింతయేని
యమరకుండెడియమరులయలబలంబు, మాన్పఁజేసన్ననొకమాట మాత్రలోన.

తే. వజ్రధరముఖ్యుఁ డాదిత్యవల్లభులను, గరుడగంధర్వ కిన్నర ఖచర సిద్ధ
సాధ్యవిద్యాధరాదిసిద్ధరకూఁబంబు, వారి వేర్వేఱ బంతిగా నేఱుపఱచి. 547

సీ. థారుణిస్థలిఁ దోఁచునూరుమూలముగాంచ నింతసిగ్గేల మోమెత్తు మనుచుఁ
బమ్మెద దొలఁగ గుబ్బలుచూడఁ బల్లంటఁ గెమ్మోవినొక్కి జంకించుకొనుచు

భుజమూల మీఁదింపఁ బొదలుసిగ్గుననీకు వడ్డించ నని కేలు వంచికొనుచుఁ
గనుతెప్ప లెత్తిగద్గొనిమెచ్చి తలయూఁచియమృతపానము సాలునాయటంచుఁ
తే. దివ్యసరసంపుమాటలఁ దేనెలొలికి, యమృతరసము కదంబింప నమరపతికి
మొదట వడ్డించి వడ్డించుఁ ద్రిదశతతికి, మోహినీకాంత జగదేకమోహనముగ.
మ. అలివేణీమణి గిల్కుమెట్టియలు మ్రోయంబంతివడ్డించుచుం
జిలుఁగుంగుచ్చెలజాఱఁ ద్రొక్కువడి డాఁచేఁ జెక్కుచోఁదైటయుం
దొలఁగంగాఁ జబుకంబుచే నదిమెఁ దోడ్తో సిగ్గునోయ్యారముం
దలుకుం దత్తఱము న్వీలోకింపనిచి త్తంబుల్ గరంగింపఁగన్. 549
సీ. చెదరినమంగరు ల్చెమటచే నుదురంటఁ గొనగోళ్ళచే దువ్వికొను చెడంగు
జాఱుపయ్యెంట భుజంబుమీఁదికిఁ ద్రోసిచెఱఁగు డాఁపలివంకఁ జెక్కు హొయలు
సడలి ముంజేవ్రాలు జాళు వాపైఁడిగాజులు పైకినెగఁద్రోయుచో విలాస
మవనిభాగమున శీతాడుకుచ్చె లకొంగు లీలఁ గెంచేలఁ గేలించు చెలువ
తే. మలసి నిట్టూర్పులిచ్చు నొయ్యార మెదను,మించుఘర్మంబుగొనగోటమీటునీటు
గలుగుమోహినిదల.పమేబులకలొడవె,దానవులుసొక్కఁ జేవింతధరణికాంత.
వ. ఇట్లు మోహినీకాంత యత్యంతశృంగారవిలాసకతూహలంబున సుదారసం బ
మరులకు నొసంగుసమయంబున. 551
సీ. వనజాక్షి యమృతంబు వడ్డింపరాదాయె మనబంతి కిదియేమొయనుచునొకఁడు
వచ్చెన నినారాక వంచించునే ప్రేమ యధికంబు మనయందె యనుచునొకఁడు
నమృతంబు మాకుఁదెమ్మని వీడతనమున నడుగ గౌరవము గాదనుచునొకఁడు
... ...
తే. నమృతమేబ్రాతియాచకోరాక్షి చిత్త, మెఱయఁజేయంగరానియెంచియొకఁడు
నూరకుండిరిగాని యోయువిద! యమృత, మిందుఁదెమ్మనలేరైరి యెంత వలపొ.
తే సుదతివడ్డించునపుడుపయ్యెదయొకింత, తొలఁగఁగుబ్బలునూచునబ్బలియఁబల్క.
రింపలేఁడయ్యెఁదాఁ బల్కరింపఁ దెలిసి, యట్టె పయ్యెదఁగప్పనోయనుభయమున.
మ. తళుకున్మొగముత్తియంపురుచి సింగారంపుఁగెమ్మోవి పై
దులకింపన్నెడగుల్కి చెక్కుపయి బంతుల్సాఁగఁదాటంకదీ
ప్తులు కెంగేల బిగించుచుఁ బయిటి నంభోజాక్షి వాలారుచూ
పులఁ దేలించుచుఁ జల్కుఁ బల్కుఁ సుధా పూరంబుతోరంబుగన్. 554
సీ. తడవాయె ననుచుఁ జిత్తమున నుంపఁగనేల నిదెవత్తుఁ దాళుమీ యింతతడవు
తాళఁగూడదొ బావ కేలగూడదొ తాళ కిపు డేమిగద్దులే యిట నదేమి
బావ నవ్వితివి నాపలుకున కేమైనఁ దోఁచెనో నాకు నీతోడు దాచ
నేటికిఁ జెప్పుమా నేవింతదాననె దయలేదొ నామీఁద దాళు మంచి
తే. దందు కేమాయె నాకొక యపసరంబు, గలుగదే యప్పుచిక్కెదుగాకయెటకుఁ
బోయెదంచును నవ్వుచుఁబువ్వుఁబోణి, బలినిఁ దేలించె బరిహాసభాషణముల.

చ. మఱఁది యటంచు బావయని మామయటంచును నల్లుఁడంచు నం
దఱుకును నన్ని వావులిడి తచ్చనల న్మటుమాయ సుద్దులన్
ముఱిపెముల న్విలాసముల మోహము లెంచినిశాటచిత్తముల్
గఱఁచె లతాంగి యంగనలుగా రెమనోధనపశ్య తోహరల్. 556

తే. ఇటులుదైత్యులనెల్ల నోరెత్తకుండఁ, జేసి సురలకు వడ్డించు చిగురుఁబోఁడి
దేవరూపంబు గైకొని దివిజపక్షి, సున్న రాహువునకు సుధయొసఁగెఁగొంత. 557

ఉ. ఆయెడ రాహువంచు వనజాహితమిత్రులు సన్న సేయ నా
హాయని మోహినీమహిళ యద్భుతరోషకషాయితాక్షి యై
హా యనునంతలోపల సహస్రసహస్రసహస్రదీధితి
చ్ఛాయ సహస్రధారమగు చక్రము వ్రాలెఁ గరాంబుజంబునన్. 558

చ. శయజలజాతవిస్ఫురితచక్రముచే మధుకైటభారి దు
ర్నయుఁడగు సైంహికేయునిశిరంబు గఱుక్కనద్రుంచునంతలో
రయమునఁ గుత్తుక న్వెడలుర క్తముతోడికబంధ మొప్పె వి
స్తృత పరిషత్సరస్సున వరాంబుజసూత్రపు గంబమోయనన్. 559

చ. ఋతిబడు రాహుశీర్షము ద్విజిహ్వలు రోషకషాయితాక్షులన్
సితతరదంష్ట్రలన్ బహువిచిత్రఫణామణు లుల్లసిల్ల వి
స్మితులయి దేవదానవులు చేరికఁ జేరి కనంగ మోహినీ
సతిఁ దిలకించి యిట్లను విషణ్ణతిపంగకటూక్తివైఖరిన్. 560

మ. సరిగా మాకును థారసంబు విభజించుం జేరి యీలాగునన్
సురపక్షం బొనరింపఁగాఁ జనుదె యిచ్చో నంతమాత్రంబె యొ
క్కరుఁడన్నే నిటనాసహిచ్చినను జక్రచ్ఛిన్నుఁ గావించి తిం
దరయంగా ఫలమేమి సీవెఱుఁగలే వై తే సరోజేక్షణా. 561

ఉ. ఒక్కట సిన్ను దూఱుదగవా మగువా పగవారలుండఁగా
నిక్కడ జంద్రభాస్కరు లిదేమి యకారణవైర మిట్లు నా
దిక్కునఁజూపనారు కడతేఱుఁగనిత్తుని యింక వారిలో
న్నిక్కిలి శక్తిమాఱఁ బిగమ్రింగెద నంచుఁ బరిప్లవింపఁగన్. 562

చ. వలదని నాఁటనుండియు దివాకరచంద్రులఁ బర్వయుగ్మవే
ళలఁ గ్రసియింపఁ బంచె గమలప్రభవుండు నకారణంబుగా
వలవనివైరముం గొనినవారికి భోగ్యముగాక యుస్నె త
త్ఫల మది యెంతవారికిని బ్రార్థకులాంబుధిపూర్ణచంద్రమా. 563

క అమృతరస మింతసోఁకఁగ, నమృతంబై రాహుశీర్ష మతిభయదముగా
నమృతకరార్కులఁ బట్టెడి, నమృతరుహప్రభవునాజ్ఞ నఖలం బెఱుఁగన్. 564

వ. అంత. 565

ఉ. ఈమటుమాయలాఁడి గద యింతయొనర్చి నటించు దానవ
స్తోమము సుట్టుకొన్న మధుసూదనుఁ డప్పుడు నీలనీరద
శ్యామతనూవిలాసము భుజాయుగళోజ్జ్వలశంఖచక్రముల్
హేమపటంబు గన్పడ వహించి తిరోహితుఁ డయ్యె నయ్యెడన్. 566

ఉ. ఆకపటంబు గాంచి దురహంకృతిమాఱి యుగాంత విస్ఫుర
ల్లోకవిలోచనద్యుతి విలోచనుఁ డౌచు విరోచనాత్మజుం
డాకులవృత్తిలేక ధనురస్త్రము లూని సహస్రచంద్రమ
శ్శ్రీకమనీయయానమునఁ జెన్నువహించె రణాగ్రయాయియై. 567

సీ. రథచక్రనేమిఘర్ఘరరావములు కేతుపటపటాత్కృతులకు దిటముదెలుప
గంధేభఘంటికాఘణఘణల్ ఘనబృంహితధ్వానములకుఁ గైదండయొసఁగ
జవనాశ్వహేషలు చటులఖురాహతచిటపటధ్వనులతోఁ జెలిమిచూప
నమరాట్టహాసనాదములు ఘోరశరనిస్వారములకుఁ బ్రాపిణ్యమునుపఁ

తే. బటహశంఖాది బహువాద్యరటనములకు
వేత్రిసాహెూనినాదము ల్విజయమొసఁగ
సకలసేనలఁగూడి రాజసఁ జిగిమఁ
గదిసెఁ జెాదంతి నెక్కి సంక్రందనుండు. 568

మ. అవనీమండలి గుల్బదఘ్నమయి మాహవ్యద్దంతిదానాంబువుల్
ప్రవహింప నవ్వీఁ జిక్కువాటినఁ దమిస్రాచారి త్రొక్కుళ్లచే
నవియఁ లేవఁగఁజాలఁ డెంతబలియుండైనఁ జమూసంకులం
బవురా యెన్నఁడరంబె దానవమయం బయ్యఁ జగంబ త్తజోన్. 569

శా. త్వంగద్వాహఖురాగ్రభిన్నధరణీత త్త్వంబు రేణ్వాకృతిఁ
మ్రింగె న్వారిధులఁ గ్రసించె హిమరుజ్మిత్రాదులం బుష్కరం
బుం గప్పె న్నడయాడదయ్యెఁ బవనంబుఁ దైత్యరాడ్బీతిఁజూ
డంగా నప్పు డకాండసంప్రళయ మాటందోఁచె దేవాళికిన్. 570

సీ. కాంచనస్యందనగంధదంతావళి రాజజంఘాల తురంగమముల
శార్దూలమహిషకేసరిగండభేరుండశరభ ప్రముఖ వన్యసత్త్వములను
గంకగృధ్ర శ్యేనకాకోలకౌశిక పారావతబకాదిపతగములను
గమఠపాఠీనకర్కటకనక్రగ్రాహశంకుప్రభృతితోయ జంతుపులను

తే. వాహములుగాఁగ నెక్కి దుర్వారశక్తిఁ, బరశుపట్టసతోమప్రాసముఖ్య
శస్త్రములుపూని బలపాకజంభనముచి, విప్రజిత్ప్రాదిదైత్యులు లపుడు. 571

తే. చేరి వేర్వేఱ బారులుదీఱి కొల్వు, మ్రొక్కు మ్రొక్కిన వారలముఖముఁజూచి
కంటిరే వీరవరులార కార్య మెంత, మోసమయ్యెను సురలనమ్ముటను నేఁడు.

చ. కటకట యాడుదానివలెఁ గంజదళాక్షుఁడు సేరి మమ్ముఁలం
దటవటఁజేసి తీసి యమృతంబు సురాళికిఁ బంచివెట్టె నిం
కెటువలె నమ్మవచ్చు జగదీశ్వరుఁడే యొకయింత మేరలే
కిటువలెఁ జేయఁజూచె మనకెయ్యదితప్ప గణించిచూడఁగన్. 578

ఉ. తానొకమాయఁజేసి యమృతంబు సురాళికిఁబంచిపెట్టఁగా
నేనొక మాయఁజేసి త్రిదివేశుల నందఱమాయఁజేసెద
న్మానుప శక్తుఁడే యహహా మూఢవు డూరక లంజెతక్కులం
బూనెనె కాకి యాయుధముపోటు సఱుంగునె చూత మంతయున్. 574

క. అని పలికిన దనుజేంద్రునిఁ, గనుఁగొని యిటియెంత స్వామి కనిపించుకొనం
దునిమెదము నీప్రతాపం, బున మేమాసురల నొకనిఁ బోనీకుండన్. 575

క. తలఁద్రుంపక మ్రింగమె వే, ల్పులనంతఱ నమృతసేవఁ బొలియకయున్నన్
మెలఁగుదురుగాక కడుపునఁ, గలకాలము జాతరాగ్నిఁ గమలీ బలీంద్రా. 576

క. అటువలెఁ గాకున్నను ఘన, పటలిక్ శృంఖలలువైచి బంధించినయు
త్కటదురితంబు ననుభవిం, చుటకుం జెఱసాలనిడమె సురపతిఁ గినుకన్. 577

క. అని యుత్సహించి పలికిన, విని దనుజేంద్రుండు మిగుల వేడుకమీఱన్
గనుఁగొని యిదుగో సమయం, బనుపమభుజశక్తి కనుచు నందఱఁ బనుపన్.

సీ. కృతవీరపాణికర్ణేజపభ్రమణారుణాభనేత్రముల రోషాగ్ని లాలుకఁ
గలశాబ్ధిజలభోషఘనతమశ్శబ్ది కస్మయ ఘట్టితాట్టహాసనులు చెలఁగఁ
బ్రతిభటాభ్యంధకరణవాల హలదీప్తిముష్టిథయచ్ఛాయమూర్తు లలర
మధ్యేవియద్దీప్యమానార్క నిష్ప్రభీకరణభీకరఖడ్గకాంతు లడర

తే. హైమరథములఁదోలి గంధాంధభద్రకరుల గారాడి దుముదారుగా హాయాళి
జేరుపకు నూకి భటులకుఁ జేయిచ్చి, యభ్యమిత్రీయదైవసైన్యంబుఁ గదిసి. 579

క. వాతంధయపాణింధమ, శాతశరము లసురులేయ సారబలంబు
ల్భీతిలక ప్రతిసుపర్ణా, స్వీతోజ్జ్వలపత్రతతుల విదళించె వెసన్. 580

మ. రథికుల్ హస్తికు లాశ్వికు ల్భటులు శస్త్రా శస్త్రి బోరం బర
శ్వథకాహ్వేయకకుంతముద్గరగదాచక్రాదినానావిధా
యుధకాంతుల్ దశదిగ్విభాగముల యందొప్పారె నత్యుగ్రమా 581
మధుభృల్లోచన మాసులోచనము సామ్యంబూని చూపట్టఁగన్.

క. ఈకరణి శరాశరిఁ గుం, తాకుంతి గదాగదిని బ్రతాపము మెఱయ
స్ఫీకరముగఁ బోరఁగ నా, కోదైత్యులకు ద్వంద్వయుద్ధంబయ్యెన్. 582

సీ. బలిశక్రులును హేతిపాశాయుధులు వృషపరాశ్వీనులు రవిబాణులీందు
సైంహికేయులు విరోచన కృశానులు భద్రకాళినిశుంభులు కాలనాభ

కాలులు మయవిశ్వకర్మలు జంభ వృషాకపు ద్వివిశిరోనిశాకరజులు
మాతృకోత్కలులు దుర్మర్షణవామదేవులు నముచ్యపరాజితులు పులోమ
తే. నీలులును మేఘదంభావనీతనయులు, కాలకేయమరుత్తులు కమలమిత్ర
తనయనరకానురులునివాతకవచపవ,మానులొండొరుల్ పోరుసమయమునందు.

మ. కవచస్ఫూర్తి నభేద్య మా కవచమేకంబైన బాణంబుచే
నవియించెన్ రథరథ్య సారథిపతాకాధ్వంబుల న్నాలుగిం
ట విదారించె సురేంద్ర డగ్గఱి భుజాటంకంబునం దైత్య దా
నవచూడామణి యట్టహాసమునఁ గాండం బెల్ల ఘూర్ణిల్లగన్. 584

క. మఱియుం దఱుగు శరములు, గఱిగఱి గఱువంగనేయఁగా వెఱవక య
త్తెఱగంటిరాయఁ డప్పుడె, యఱిముఱిఁ బ్రతిశరములేసి యన్నిటిఁ ద్రుంచెన్.

సీ. కోపంబు మీఱఁగాఁ జాపంబుచేపట్టి రోషంబుచే దాని రూపడంచె
శూలంబుఁ గైకొని ఘాలంబు వొడువరా వాలమ్ముచేదాని వ్రీలఁజేసెఁ
బంతంబుమీఱఁగాఁ గుంతంబుగైకొన్న నంతంబునొండించె నస్త్రనిహతి
గండంబు గుఱిసేసి దండంబు వైచిన ఖండంబుగావించెఁ గాండమునను
తే. మఱియు నేయాయుధము లూనమనుజభోజి
త త్తదాయుధములఁ ద్రుంచెఁ దత్క్షణంబ
యమృతసేవయు హరికటాక్షమును గలుగఁ
గలదె యీడునుజోడు నాఖండలునకు. 586

శా. ఆగ్నేయాస్త్రము దేవతాధిపతియేయఁ దానిచే భగ్నంబఁ
భగ్నంబయ్యె మహారథంబు దివిజప్రత్యర్థిరాజేంద్రుఁ డు
న్మగ్నుండౌట నదృశ్యుఁడై చనియె నానాదైత్యసంఘాత ము
ద్విగ్నంబయ్యె సుధాశనుల్ వెలఁగి రుద్వేలప్రమోదంబునన్. 587

వ. అంత నిటులు నలోచనగోచరుండై చనినవిరోచననందనుండు కృతగర్వ వి
మోచనుండై తనసేర్పుమెఱసి మాయావి యగుచు నెల్లెడలఁ దోఁచి వెల్లుగ
నాక్రమించెడు మాయగావించిన. 588

సీ. కులశైలమున వానగురియంగ గిరిభేది యంగంబు గులగులనయ్యె మిగుల
భయకాలదహనకీలలు సుట్టుకొని యేర్చి పరితపింపఁదొడంగె బాపకుండు
మృత్యుపాశంబులు మెడఁబట్టితిరియఁగా మొఱలువెట్టఁదొడంగెధరణిసుతుఁడు
జేతాళములు సీళ్లవ్రేసి త్రొక్కఁగఁ బాశి యదు వెల్లఁ బెడఁబాసి యుడ్డుగుడిచెఁ
తే. బెక్కుభూతంబు లితరుల పీఁచమణఁచె,నేమనఁగవచ్చువానిమాయామహత్త్వ
మహహా యింద్రాదులేల బ్రహ్మాదులైన, మెదలఁగాఁజాల రావేళ నెదుటఁబడిన.
వ. అదియునుంగాక. 590

మ. జలదంతావళఘోరఘీంకృతులతో ధుంధూనిలాఘాతసం
చలితాభ్రంలిహతుంగతుంగతర చండద్భంగఘోషంబుతో
గలశాంభోనిధిఁ దమ్ముముంచిన గతి గ్ర స్పింపఁ గంపించుచుఁ
బలభిన్ముఖ్యులు పాహిపాహియని యబ్రహ్మణ్యమున్వేట్టఁగన్. 591

మ. వినిపించెఁ హరిపాంచజన్య రవ ముద్వేలప్రభాచక్రముం
గనిపించెఁ సురదానవావళికి రక్షస్వామిమాయాళిలే
దనిపించెఁ తృణమాత్రలో సమదదేవారాతిరింఛోళిచేఁ
దినిపించెం దృణరాజి రాజిత భుజాతేజంబుశోభిల్లఁగన్. 592

వ. అప్పుడు. 593

ఉ. చిక్కితి వెందుఁబోయెదవు శ్రీహరియంచు మృగేంద్రవాహముం
జక్కఁగఁ జైకినూకి రభసంబున శూలము వూని జక్కియా
పక్కిని వ్రక్కలింపఁ గని పక్కున శూలము నాచి త్రుంచె నా
చక్కని కాలనేమితల చక్రధరుండు సురాళిమెచ్చఁగన్. 594

క. అదిగని మాల్యవంతుఁడు, గదగొని హా! పోకుపోకు! గరుడ యటంచున్
విదలించె గరుడుతెక్కలు, త్రిదశేంద్రుఁడు తనదు పవిని దిట్టఁగ నంతన్. 595

తే. దానవధ్వంసికరచక్రధార మునుపు, తానుమునుపు యనంగఁగంధరను వలచి
యచ్చరమెటారివై చుమాల్యంబుగలన,మాల్యవంతుఁడుసహజనామంబుఁగనియె.

క. సురభీకరణోత్క్రమనో, హరమూర్తి సుమాలి మాధవోద్ధత్యమునం
దెరలెం దానుజాతియొ పగసుమనోజాతియైనఁ బ్రమదము గనఁడే. 597

క. తనవేరు గలుగు హరిఁ, గ్కినవాఁడని మాలిఁ దునిమెఁ గేశవుఁడు సుర
ర్షనమున మతియు ననేకుల, దనుజాలఁ దునుమాడె బాహుచర్య మెలర్పన్

శా. ఈరీతిం జగదేకమల్లభుఁడు భూయిష్ఠప్రతాపంబుచేఁ
గ్రూరాదిత్యనిరోధివర్గముల నుగ్గుల్సేయ నంతంతకుఁ
హేరాశం బగువేడ్కవాసభుఁడు మత్తేభంబుఁ గాలాడిదు
ర్వారంబౌకులిశంబుపూని బలీఁ జేరంబోయి తా నిట్లనున్. 599

క. ఏరా యోరినిశాచర, యేరావృత్రారి నఱుగవే నాతోడం
బోరాడలేవు పోరా, కోరా యభయంబు నిల్పుకోరా తనువున్. 600

తే. వజలి శౌర్యంబు విశ్వలవానికరణి, నింద్రజాలంబు వన్నెదవే బలీంద్ర
యిదిగో వజ్రంబు మెచ్చియిచ్చెదను గొనుము, కల్లగా దనవిని దైత్యవల్లభుండు.

తే. ఇంద్రజాలంబు వన్నక యెటులనొడియ, వచ్చు నసిమిషబలము లవారిగాఁగ
దోఁపసంగరపోదు వే దొడ్డదొరవు, వజ్రమాత్రంబు నాకేల వలవ దనిన. 602

ఉ. ఇంకిట దోఁచె కాక పురమెయ్యది నీకు నిశాచరేంద్ర యీ
యంకము మాని పోయిన యథార్థమె పల్కితి వౌర యందు
నిశ్శంకత నిర్జరేశ్వరుఁడు సారెకుఁ బ్రల్లదమాడఁగా మహా
హంకృతిఁ జెంత నున్నబలియుం దనుజాతుఁడు హుంకరించుచున్. 603

తే. ఏమిరా యింద్ర యింతలో నింతగర్వ, మేలవచ్చెఁ దలంపరా యిన్నినాళ్లు
నీవు పడినట్టిపాటు నేనెఱుఁగుదు నొక, గరిడిలో వింతసాధన క్రమముగాదు.

తే. ఇతఁడు నీకోడి మాయలు నిచటఁజేసె, నే స్వకాండ విజృంభణం బెల్లఁదొలఁగ
గౌతమీజార యెవ్వనిఁ గాదలంచి, నావు బలిగాఁడె పుణ్యజనప్రభుండు.605

ఉ. కొమ్ములుఁ దోకలేక జతగూఁడెను నీకు వృషాఖ్య యింద్ర రే
ద్రిమ్మరిదొమ్మికయ్యమున దిట్టతనం బరి పూరిమేసితో
గ్రమ్మినభీతిచే నటులుగావలె నచ్చెరువేల దీనికై
యిమ్మహి నీదుపేరిపసు లెచ్చటఁ జూచినఁ బూరిమేయఁగన్. 606

క. కౌశికలీలను గానన, కౌశికమూలమునఁ దపముగావించెదవో
కౌశిక యటుగాకున్నం, గౌశికగతిగొంది నడఁగఁ గాంక్షించెదవో. 607

క. బలిభాస్వత్తేజంబున, నళుకుచు నీకఁ గౌశికా మహాబిలపదవి
న్నెలఁగు యథార్థాభిఖ్య, న్వలపదు మాతోడఁ బోర వశమే నీకున్. 608

వ. అనిన మదిరాపానఖరిరాంగారసదృశదృశుం డగుచు సహస్రదృశుం డిట్లనియె.

తే. కౌశికుఁడ నౌదుఁగాక రాక్షస యటైనఁ
గౌశికస్ఫూర్తి బలిపుష్టగణము లెట్లు
మనఁగనేర్చు నెఱుంగ వేమనఁగవచ్చు
ననిన విని నవ్వి బలి యిట్లు లనియె నపుడు. 610

సీ. విబుధలోకేంద్రుండు వీరాధి వీరుండు గాఁడె యెన్నండైనఁ గలననోడి
పోవునె యటమొన్న పుణ్యంబునకు స్వర్గమించ్చి తా నడవుల కేగెఁగాక
మరల నెయ్యంబున మముఁగొల్చెఁ గాఁబోలు ఘనభుజాశక్తికిఁ గడమగలదె
యింకఁ దాఁగాక నన్నెవ్వరు నవ్వేద రాహవంబున నోడియరుగుచుండ

తే. నహహా యందులకేమి కర్తానుసార, మాపదలు సంపదలు జయ మపజయంబు
దానికన లేదు దైవకృత్యంబులకును, విఱ్ఱవీఁగుట వ్రేఁగుట వెఱ్ఱితనము. 611

క. వినవోయి యింద్రదైవం, బనుకూలంబైనఁ గలుగు నన్నియుభంబుల్
దనకుఁ బ్రతికూలమైన, చ్చిన నే కార్యంబుఁగాదు సిద్ధము సుమ్మీ. 612

ఉ. మీకొకవేళ నేమమగు మేమొకవేళఁ ద్రిలోకరాజ్యముం
జేకొనియాఁదు మిర్వురకుఁ జేకుఱవొక్కట వాంఛితార్థముల్
లోకచకోరకంబులకుఁ గూడునె కోరిక లొక్కవేళనే
యాకరణిందలంపు త్రిదశాధిప గర్వపుమాట లేటికిన్. 613

క. అని వైరోచని పలికిన, విని బలి నను వాడు దేవవిభుడు కృతఘ్నుం
డని రోయక నరిచేసుక, చనునే మాటాడ రాత్రిచరమూర్ధన్యా. 614

క. ఋణమాత్ర మూరకుండుము, ఋణదాచరకోటి గొలుస సుమతి సహస్రో
ఋణకాయము గూలిచి భ, ఋణముగఁ జేసెనను భూతసంఘంబులకున్. 615

ఉ. గాలికిఁ బోవువాహము నగంబులపత్రములం దెమల్పఁగాఁ
జాలును వాలు సైన్యములు సంగరమన్న గృపాపయుక్తముల్
ప్రోలును బట్టబైట నిజపుత్రకుఁడుం బలుగాకి యిట్టిచో
వేలుపుతేని గెల్చు టొకవిక్రమమే బలిదైత్యవల్ల భా. 616

వ. అని దురాగ్రహగ్రహావేశకిటకిటాయితరక్తనపటలుం డగుచు నిజభుజాగ్ర
జాగ్రన్మంజలాగ్రంబు జలిపించి యాఖండలున కిట్లనియె. 617

క. అబ్బలి సురమృగములకుం, బెబ్బులి యటఁగాకు నీకుఁ బింకంబున్నఁ
గొబ్బున రా బలినేనొక, పెబ్బం బని మార్తు ధరణిఁ గొబ్బునఁ గూలన్. 618

తే. నాసురేంద్రుండు నవ్వి యిన్నాళ్లుగావు
నేఁడు బలివైతి వాహవోన్నిద్ర బాహు
శక్తికని పల్కి బలికి ద్రాసంబు బలియ
నెలిని ఖండించెదను సురల్ బలియుఁ డనఁగ. 619

క. అంతటఁ బోక సురేశ్వరుఁ, డెంతయు రోషమున నభ్రమేసిన మూర్ఛా
క్రాంతుండయ్యెఁ బలి దివి, జాంతకు నరకంబుసూతుఁ డపలికిఁ దినిచెన్. 620

గీ. చెలికానిహానివీక్షించి రోషంబున జంభుండు కదనసంరంభుఁ డగుచు
నిలునిలురా యింద్ర నేఁ డెందుఁ బోయెదు చిక్కితివం చసి సింహనాయముఁ
గదియంగఁదోలి యుద్ధతి గదాదండంబు బిరబిరఁ ద్రిప్పి యాసురుఁ డేర్పు
కరినివైచిన నగి సురసుస్రుక్కుచు ధరణిపై మ్రొగ్గినఁ దత్ఫణంబు

తే. నంచె మాతలి దెచ్చిన హయసహస్ర
రథముపై నెక్కి జంభ శిరంబు దునిమె
వాసవుఁడు గట్టు నెగఁగొట్టువజ్రమునసు
జంభసంభేదమేమి యాశ్చర్య మనఁగ. 621

క. కరహాప్రియుచే నెంతయుఁ, దొలుత న్విసి కనలి వానితోఁబుట్టువుగా
బలపాకనముచు లత్యు, జ్జ్వలశో భాభవనముచులు సంరంభమునన్. 622

క. త్రేతాగ్నులనె ముప్పురు, దైతేయులు సుట్టుముట్టి దారుణశరసం
ఘాతములఁ గప్పఁగాఁ బురు, హూతుం డొప్పారె మేఘయుతమేరుగతిన్.

క. ఎలుఁదు రథంబును దురగం, బులు బొకుఁడు నూతు నముచి భూరిశరములన్
దలియించి యింద్ర నంగక,ములు సించిరి మించి యతఁడు మూర్ఛమునుంగన్.

వ. అంత నంతటంబోక యనలు నంతకు నసుర నధిపు ననిలు నలశేశ్వరు నలికలోచ
ను నన్యు లగునమరుల నతులితంబు లగునస్త్రంబుల నదటణంచి యట్టహాసం
బడరించిన. 625

తే. వెఱచి తెఱగంటిమాఁకలు మొఱలువెట్ట
నమరపతి సేగదేరి యుదగ్రుఁ డగుచుఁ
గులిశధారను ఖండించె బలునిమొదట
వెనుకఁ బ్రాకాసురునిఁ ద్రుంచె విక్రమమున. 626

ఉ. వారలపాటుఁజూచి యనివారితరోషకషాయతాక్షుఁ డై
వీరవతంసుఁడౌ నముచి వి క్రమశాలి యనేకఘంటికో
దారము మత్తహాత్రనవిదారము నైన త్రిశూలమెత్తి హుం
కారముమీఱి వాసవ బిరుదాలుము ఁీన నటించు వైచినన్. 627

వ. అదియుఁ బ్రళయకాలకాలఘాలలోచనకీలికీలాకరాళం బై నిగిడిన యట్టిశూ
లంబు తూలంబులీల నతివేలంబై యాలంబున నేలంబడ వాలంబుననేసి తద్దనుజ
కంఠనాళంబు ఖండింప నాఖండలుం డఖండదోర్దండలమండనాయితం బగు
శతకోటిజలింపించి వైచిన నదియు శతకోటిమార్తాండమండలంబలెఁ జండిలరుచి
మండలవ్రచండతాఖండనపండితమన్యం బగుచు సంవర్తసమయప్రవర్తిత
పుష్కలావర్తప్రముఖచటులతరమేఘపటలనిర్గళదనర్గళజాగ్రద్దీర్ఘనిర్ఘాతసం
ఘాతలింగంబు లగు విస్ఫులింగంబులు తోరంబై నిగుడం గనుంగొని దనుజ
పుంగవుండు గలంగక చెలంగుచు మదీయనఖస్థలికుండనంపుతాళికి నొక య
పూర్వనగ్రంబు లేదు గదా యని వెదకుచుండు నదియుఁ ద్రిదశపతి యంపెనే
కదా యని యెదయించిన వజ్రంబును జనుమఱగ్రుచ్చి వెనువిచ్చి చనలేక
యచ్చటనేయున్నం గనుంగొని వియచ్చరప్రవరుం డిది యేమి యచ్చటనుం
గాన మిట్టి యచ్చెరు వని రిచ్చవడి కనుంగొనుచు వెచ్చనూర్చుచున్న సమ
యంబున నార్ద్రంబును శుష్కంబును గాని దాన నముచిదానవుండు దెగు
నని నిదానంబు దెలిసిన నాకాశవాణి పలుకునాకర్ణించి నలుదిక్కులుం బరికించి
శైత్యప్రభావమానితవజ్రఘనసారం బగుచుఁ గనుపట్టు వారాశిడింభంబు
భవిష్యన్ముచిహాననజనిష్యమాణయశస్సౌరభకారణకుసుమమంజరిం జేపట్టు
విభుఁబున హస్తారవింబంబున హంసంబుచుంచుంబునఁ గనుపట్టుం గైకొని దివ్య
తేజంబుసంధించి యనార్ద్ర శుష్కంబిదియూఁ గదా యని ప్రయోగించిన
నదియు నింద్రప్రతాపభూపాలుని సమీపంబున వెలుంగు చంద్రజ్యోతిఱెఱుం
గున రంగై నిజాభిముఖ విజయలక్ష్మికి సుపర్వాధిపతిసమర్పించు కర్పూరనీరా
జనంబు డంబున విరాజమానం బై బలిదైత్యత్రిలోకాధిపత్యవినాశసూచకం
బై పడునుడువుపడువున బెడంగై నముచిప్రాణాపకర్షణసమాపతన్మృత్యు

దేవతూర్యహాసంబు పోలికి వికాసంబై శైలాదభ్రసితాభ్రంబుసుహృ త్తగు రితి శీతలజలప్రవాహంబు కూల సాలనిర్యూలనానుకూలం బగులీల సురవిరోధి శిరోధిఖండించిన దనుజవరూథినీహాహానాదంబు లుప్పతిల్లె దివిజచమూసమూ హంబులు గాయకహాహానాదంబులు బ్రహ్మర్షి సముచ్చయసముచ్చైర్ఘోషితజయజయేత్యాశీర్వాదంబులు జయదుందుభి రటనంబులు నప్సరోనటనంబులుం జెలంగె నంత. 628

తే. ఏఱులై పాఱు నెత్తురు లెందుఁజూడఁ, గొండలై పడుకండలు గుములుగూడి
దానికై పోరు భూతబేతాళతతులు,గలిగి భీకరమయ్యె సంగరము గరము. 629

తే. మెదడు ముద్దలుగావించి మెసవిమెసవి,కుతిక మ్రోయంగ నెత్తురుల్ గ్రోలికడుపు
నిమిరికొంచు నగ్న్యస్త్రమంత్రములు నొడివి,శతపదంబులు ద్రొక్కుచిక్కాచగణము. 630

క. తుండిలదనుజకబంధము, నందొకగజమస్తకంబు నతికి గజాస్యా
యింపలి కరివిఘ్నంబులఁ, గుందింపకు మనుచు మ్రొక్కుకొనుభూతంబుల్. 631

తే. వేలుపులు వారు దనుజులు వీర లనుచు
భూతబేతాళములపక్షి పొంకపఱిచి
తాను మోహినియంచు రక్తంపుసుధను
బొసఁగ వడ్డించెఁ గామినీభూత మొకటి. 632

మ. కరిగండస్రుతదానవారి యమునాకల్లోలముల్ గా నిశా
చరరక్తంబు సనస్వతీకలన మించె న్వాహలాలాంబువుల్
సురకల్లోలినిగాఁ ద్రిసేనికరణి న్సొంపొందె ఘ్నాతేయసం
గరభూభాగము గాన దానఁబడమోక్షప్రాప్తి సంధిల్లెడిన్. 633

తే. ద్వంద్వయుద్ధంబు గావించు దనుజవిభులు
దక్కురక్కసు లెదురంగ నల్లఁడిలుచుఁ
బఱువ వెన్నాడిపోడించె సుపర్వగణము
లహహ దాయాదిపోరు దుస్సహము గాదె. 634

వ. ఇవ్విధంబున సుపేంద్రసుదర్శనంబునఁ గాలనేమి మాలి సుమాలి మాల్యవం తులు నంభోధరవాహదంభోళిసంరంభంబుల బల జంభ పాక నముచి ప్రముఖ దానవప్రవరులు దక్కినదితిశాధిపతులవలనఁ దగిన సేనాధిపతు లెల్లం ద్రెల్లిన విలోకించి దేశకాలవిశేషవిజ్ఞానవిచక్షణుండు గావున బలీంద్రుండు దనకదివిజ యనమయంబు గాదుగా యని యెఱింగి సంగరరంగంబు దొరంగి శుక్రుసన్నిధి కేగి తదీయసంజీవినీవిద్యఁ దత్ప్రోపదేశవచోవిశేషంబుల బాహ్యాంతఃకరణ దుఃఖంబులఁబాసి, తపంబునకుం జనియెఁ దక్కు రక్కసులు దిక్కులేక పెక్కువగ లం జిక్కువడి నానాదిక్కులకుఁ బఱువఁ బరవరూథినీవరుల వెన్నంటి మున్నిం

టి రోషంబుకొంటు దెఱగంటి చూరలు సమయించలేక వెఱచుచారును, రక్షిం పుండని యఱచువారును, దెసలకుఁ బఱచువారును, వృణంబులు గఱచువా రును, శానసంబులు దూఱువారును, విధిమూఱువారును, మ్రొక్కువారును, నగంబు లెక్కువారును, నొచ్చువారును, సముద్రంబులం జొచ్చువారును నై కలంగిన రక్షోబలంబులపలన దిగంతంబులుం గరుణరసమయంబు లయ్యె నాసమ యంబున. 635

ఉ. గీరమణుండు పంప ననికిం గలహాప్రియుఁ డేగుదెంచి ల క్ష్మీరమణప్రసాదమునఁ జెందితి రింతె యభీష్ట మింక బ్రం దారకులార భీతు లగుదైత్యుల నొంపఁగ నేల యంచుఁదా వారలఁబోరుమాన్పె బితృవాక్య మలంఘ్యము గాదె యేఱికిన్. 636

వ. అంత సుపర్వ సార్వభౌముం డవార్యశౌర్యంబున దుర్వారతరసర్వశార్వరీచర భుజాఖర్వగర్వశార్వరంబు దొఁగించి నిజప్రతాపతపను వెలిఁగించి పలాయ మాన నానాదానవప్రాణత్రాణపరాయణుం డగుచుఁ దచ్ఛిబిరంబుల ధర్మదార లం బట్టింపక ధర్మథారలం బట్టించె నంత. 637

సీ. వృత్రనిర్జర మిత్ర వృత్రపంకజమిత్ర జంభజంభల విభంజనకుఠార పాకవారణపాకపాకల రోషనముచిఖండన భండనప్రచండ బలయుక్తబలభుజాబలమహాబలనాగ కృతపులోమవిరామ కీర్తిధామ జితవిరోచన దైత్య సుతవిలోచనక్షేమ తతగరుద్ధరధారధరనిరోధ

తే. యంచుఁ గొంచక కంచుకు లభినుతింప విజయలక్ష్మీసమేతుఁ డై వెల్లగౌరు సెక్కి సర్వామరులు గొల్వ సింపుబొంపు లమర నమరావతికి నేఁగె నమరవిభుఁడు. 638

మ. అమితానంద మెలర్ప డెందమున దైత్యారాతి గుర్వాజ్ఞా రముగాఁదన్పృహమీఱి వ్రాయు మనుజుల్ రాణింతు రావంద్రతా రముగా శ్రీయుఁ జిరాయు వొంది రుచి రాధారాదితోదారితా రముగా వర్ధిలుఁ గీర్తిగల్గి ఘన సామ్రాజ్యంబున న్భూవరా. 639

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు చెల్ప విని ప్రమోదాన్వితుఁ డై జనమేజయుఁ డవ్వలికథ, యనఘా వినవలతుఁ దెలుపు మని యడుగుటయున్.

మ. నవరత్నో జ్జ్వలధామ దామసుమనో నాళీక నాళీకపా త్రవరామోదనిదాన దానవిలసత్కల్యాణ కల్యాణన మ్రవనీచైత్రవిహార హారు నుగచోమాధుర్య మాధుర్యశా స్త్రవిశాస్యాత్మవిశేష శేషవిలసత్సత్కీర్తి సత్కీర్తితా. 641

క. భర్తృహరిప్రముఖుధీ, కర్తృకృతగ్రంథజలధి కజ్ఞానసుబా
ధర్తృమనీషామంథర, ధర్తృ శ్రీపద్మనాభ తనయవరేణ్యా. 642

ముక్తపదగ్రస్త సింహావలోకన భుజంగప్రయాతము:—

సుధామాధురీ ధుర్య సూక్ష్మైకథామా
కథామాత్రభూతారి కోష్ఠీయథామా
యథామాధవస్వాన్వయాదివ్రథామా
ప్రథామానితామాత్య రాజీసుధామా. 643

గద్య. ఇది శ్రీరామభద్రసయాభిరామభద్రకరకటాక్ష వీక్షావరిప్రాప్తదీప్తతరాష్ట్ర భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయసకలవిద్వత్కవిజనవిధేయ ధరణీదేవుల నాగ నామాత్యసుధాసముద్రసముద్భవపూర్ణిమా చంద్రరామమంత్రీంద్రవ్రణీతం శైవదశావతారచరిత్రం బను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

ఉ. కూర్మావతారకథ సమాప్తము.

*

3. వరాహావతారకథ.

తృతీయాశ్వాసము.

యుక్తధర్మకృష్ణా!
నాయకమణి కృష్ణ హృదయ నాయక కృష్ణా!
నాయకజాధిప సూచక
నాయకమణి కృష్ణపద్మనాభసికృష్ణా. 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ
శేఖరున కిట్టులను వ్యాసశిష్యమౌని
ధారుణీశ వరాహావతార మిఁకను
దెలియఁ జెప్పుద వినుమని తెలుపఁ దొడఁగె. 2

శా. శ్రీదారత్వమునం బ్రసిద్ధుఁడవు లక్ష్మీకాంత నేప్రొద్దుఁవ
క్షోదేశంబునఁ బూనఁగా నని కడుం గోపంబుచే నామహా
యాదోరాశిని డాఁగు భూసతిని దంష్ట్రాగ్రంబునం బూనితా
భూదారత్వమునం జెలంగె ధనళాంభోజాక్షుఁ డుర్వీశ్వరా. 3

సీ. శ్రీవిష్ణుపదభక్తిఁ జెలఁగుసప్తర్షి చంద్రములలో ము న్నెన్నఁదగినమేటి
దిత్యదితుల్యాదిసాధ్యేశిరోరత్నంబు లను ప్రేమఁ జెట్ట బట్టినగృహస్థు
కమలాప్తభుజగేంద్ర ఖగరాజరోహిణీకన్యకారమణులఁ గన్నతండ్రి
రాముచే దానధారాపూర్వముగ భూతధాత్రిగ్రహించిన శ్రోత్రియుండు

తే. తోయరుహసంభవునకుఁ బౌత్రుఁడు మరీచి
పుత్రుఁడు విచిత్ర గుణమణిపాత్రుఁ డఖిల
వేదవేదాంతతత్త్వవివేకశాలి
మహిమఁ జెలువొందుఁ గశ్యపమౌనిమౌళి. 4

క. దితిమొదలగు పదుమువ్వురు, సతులతనికిఁ గలరు సహజసౌశీల్యరమా
సతులు జితాన్యజగత్త్రయ, సతులు వయోరూపభాగ్యసంపద్వ్రతులల్. 5

---

* క. శ్రీరాజితవీరాజిత, భూరాజితలప్రవీణతులలఫణీణా
ధారాధరధారాధర, ధారాధరకీర్తికృష్ణ దవనముకృష్ణా!

క. కులరూపగుణసమృద్ధులు, గలసవతులలోన దితి సగౌరవలీల
స్వీలసిలు గశ్యపకాం దన, కలితాలయరత్నదీప కళికయు పోలెన్. 6

ఉ. ఆరమణీశిరోమణి వయస్యలతో నొకనాడు కేళికా
గారసమీపవర్తితవికస్వరసూచితచిత్రవైత్రికో
దారవిలాసభానురలతావిక సత్ఫలపుష్పభారశృం
గారవనీవిహారకుతుకంబున నేగి తదంతరంబునన్. 7

సీ. పల్లవాధర యల్ల మొల్లతీవలవల్ల నెల్లతావుల తావులుల్లసిల్లే
గొమ్మ యీవిరి గొమ్మ కమ్మదేనియగ్రమ్మ నెమ్మెమీఱెఁ గదమ్మ తుమ్మెదలకు
నింతి సంపెఁగచెంత నెంతబొగాయె సేమంతిబంతులు వింతకాంతి నెరసి
కన్నె గేదఁగికన్న పొన్న చాయనె యున్న సన్న జాజులచెన్న పన్నెమీఱఁ

తే. బంకజాక్షీరొ యీవనంకఁ బొంకమాయె
గుజ్జుమామిడిపజ్జనె గొజ్జఁగులును
జూడు మనుచేడియలతోడఁ గూడియాడి
వనిత విహరించె శృంగారవనితలమున. 8

మ. నిపతత్కుందమరందపూరమున దన్మత్తన్యయీరంబు నా
లపదద్వచ్ఛకశారికాకులము లోలద్వల్లికాజాలము
తీపదుత్రస్తవిహంగమంబు పరితశ్శీర్ణప్రవాళంబు నై
యపు డీతీఁపఁగ నొప్పె నేగిన మజ్జాతీవిహారంబునన్. 9

ఉ. సారెకు గంధసార గిరిసారసమీరకిశోరవారముల్
చేరికఁ జేరి హారి సరసీశరశీకరశీతలత్వముల్
నేరుపుమీఱఁ జూచి హరి నీలమణీరమణీయకుంతలో
చార శరీరసౌరభ మయత్నమవారి హరించె నత్తఱిన్. 10

క. శీతలతలవనకేళీ, కౌతుకమున నున్న దితినిఁ గని యపుడొకనా
రీతిలకము పదనాంభో, జాతమరందాయమాన సరసమృదూక్తిన్. 11

క. తిలకీపు మిడె విచిత్రము, లలనా మారీచమంజులత నతిమందా
నిలలోలమానసత్వము, టలుగుటను బ్రియాళివదలకయె పెనఁగెనన్. 12

క. చెలియా కాంతా మోనము, గలుగనియెడల స్మదాళి కలియునె తమిచేఁ
గలసిన నట నెయ్యదిన, త్కులమంచుఁ గటూక్తిదోషఁ బలికిన దితితోన్. 13

క. నారీకలితోచ్చైస్తన, హారితవిస్ఫూర్తిమించె నది గను మనఁగా
నోరమణీ వ్యర్థోక్తుల, నీరీతిం బలుకనేలనే యని నగుచున్. 14

సీ. తనమనోహరువేరు వినినంతఁగాంతకు మనసురంజిల్లిన మదనుఁ డదియె
సందుచేసుక మానస సరోవరము నిండఁ గాలుగల్ దీర్చినఁ గర్ణవివర

ములవెంటఁగోకిల కలరవచ్ఛలమున నాసను సుమవాసనామిషమునఁ
గనుఁగవ మిథునిత ఖగదర్శనోపాధి నాల్క రసాస్వాదన కపటమునఁ

తే. దనువున హిమానితాశ్లేష జనితపులక, రాజ్ఞికైతవమున రాగరసము నిండి
ధైర్యమునుక్కట్ట నగలింప డాఁబలేక, వల్లభునిపొందఁ గోరె నవ్వారిజాక్షి. 15

తే. వసుధ వాసంతవేళ నెవ్వారి కైన
సంగజోద్రేక మొనరించు నందుమీఁదఁ
గొమరుప్రాయంబుఁ జెలువును గూర్మి గలుగు
దితికి రతివాంఛయరుదె తద్వివరణమున. 16

సీ. నునుదీవె సురపొన్నఁ బెనఁగొన్నఁ గనుఁగొని ప్రాణేశుఁ గౌఁగిలింపఁగఁ దలంచుఁ
గోవెల చిగురాసుఁగోఁతికిన నాథుని యధరంబు గంపిసేయంగ నెంచుఁ
గమరించి పల్కునిల్కడ కోకిరోద విన్న నళిళధ్వనులపై గాంక్షనిలుపుఁ
దమిని బైకొను చకోరములమోహమఁ జూచి పుంభావసంభోగమునకుఁ దివుసు

తే. గలికిరాయంచ ముక్కున గమిచి కమల
నాళభంజంబు బతిఁజ్చు నలువుఁగాంచి
మమత మొనపంటఁ జెలనాకు మడుపుఁగొరికి
చెలుగ్గనకునీయఁగోరు నచ్చిగురుఁబోఁడి. 17

తే. రామ శృంగారకేళికా రామ సీమ, సదృశనస్తునిరీక్షణోజ్జ్వలితసురత
కేళిలీలావిలోలయై యాళిజనము, గాంచి యిట్లనిపల్కె నుత్కంఠ మెఱయ.

కా. ఈయారామమునం బికస్వరము లెంతే వింతగాఁ జల్లనై
డాయం దెమ్మెర వేడ్కతో రమణుతోడంగుడి క్రీడించు నా
ప్రాయంపుం జిగురాకుఁబోఁడులు గణింపం బూర్వజన్మంబులం
దేయేనోములునోఁచి నాకలలా కదే యేణీ కిశోరేక్షణా. 19

ఉ. ప్రాయముగా వసంతము వపాయముగా వినఁ గర్ణసూచికా
ప్రాయముగాఁ బికస్వర ముపాయముగా మరుఁడేఁచు నిట్టినో
దాయఁగదా వియోగిసిని తాళఁగ రా దను బుద్ధియింతలే
దాయెఁగదా మనోహరున కక్కట నేనిక నేని సేయుదున్. 20

క. ఉపవాసంబుల వ్రతములఁ దపములఁ, గృశియింపు బడుగుఁ దపసుల కేలా
కృపవుట్టు మన్మథార్తిత, చపలాలోకనలయందు శశధరముఖి. 21

తే. కన్నకొడుకులు మూఁడులోకముల నేల
నక్కటా ముక్కుఁబట్టుక యనుదినంబుఁ
గ్రిందుజడలంట గూర్చుండుఁ గ్రీడ యుడిగి
యేమి సాధింప నెంచియో యెఱుఁగరాదు. 22

తే. అకట తనకేమికొదవ నేహమున నకల-
భోగభాగ్యంబులను మించి పువ్వుఁబోండ్లు
గలిగియుండంగ ననుభవకాల మెఱిఁగి
పడయనొల్లఁడు సౌఖ్యంబు వెడఁగుఁదపసి. 23

తే. వలపు గలిగిన నిందుజవ్వనిని ననినిఁ, గలయకంటెను సౌఖ్యంబుగలదె వేఱె
యెఱుగఁడే మఱి నాదురగృష్ట మింతె,కాక యాతనిదూరఁగాఁగలదె ఫలము.

ఉ. తానయి చేరఁబిల్చి సురతప్రియుఁ డై యొకనాఁటికైన స
మ్మానము సేయఁగా నెఱుఁగ మానిని యేమని తెల్పుకొందు నే
నేనయి యున్నఁడైనఁ దమిపోచ్చినచోఁ గనుఁజేరి యెంతప్రొ
ద్దైనఁ బదంబులొత్తఁ జిఱు మప్పటికేమొ ఘటించుఁ గోరికల్. 25

చ. అని సురతస్పృహావిపదగ్రమనోజశిఖిత్తత్ర పా
వినయవివేకియై మధుపవేణివసంతవనిఁ హాసంతికం
గనుఁగొనులీలఁ గఁగొనుచుఁ గంజదళాక్షులఁ బాసి యొంటిమై
దనపతియున్న యింటికి ముదంబునవచ్చెఁ బదంబునొత్రిలన్. 26

కం. సంపూర్ణపూర్ణిమా చంద్రబింబము చెన్నుఁ గన్నప్రసన్నవక్త్రంబువాని
వెలిమెట్టతమ్ముల వెలివెట్టఁగాఁజాలుశ్రవణాంతకాంతనేత్రములవాని
శివశేఖరాసనశ్యేంగశృంగశృంగారంబు గబళించునంసభాగములవాని
నతికఠోరనిబస్తనాచలశ్రోదత్తుఁడు వైనవిపులవక్షంబువాని

తే. సూర్యతేజంబు నైకొన్న శుచికిఁ జంద్ర
కాంతియునొసంగుభంగి దుగ్ధముల నగ్ని
హోత్రమెనరించి వేసంజ హోమశాల
నేకతంబున నున్న ప్రాణేశుఁ గాంచి. 27

కం. చంకనవ్వోత్త తాటంకంబు లిరువంకఁ గనుపట్టుచంద్రభాస్కరులు గాఁగ
నలతిపయ్యెదలోని హారము ల్చిలుపవెన్నెలలోనితారకాపళులు గాఁగ
వలిపెంపుకుసుమపూవన్నె చేలమెఱుంగు జగజంపుసంజకెంజాయ గాఁగఁ
గంకణమేఖలాకటకరుచిళంచుళ లమితవిహంగనాదములుగాఁగఁ

తే. గనుబొమ్మ లనంగుఁ జూనుసింగాణి గాఁగ
విప్పుఁగన్నులు విరిగల్వవిరులు గాఁగ
బటువుగుబ్బలు ముకుళితా బ్జములు గాఁగ
సంజచెలువునఁ బతిఁ జేరి కంజనయన. 28

క. తలవంచి మించుసిగ్గువఁ, బలుకకయూరకనెయున్నఁబతియచ్చెలువం
దిలకించి కలికియేమో, తెలుపఁగ వచ్చితి నదేమి చెలువు మటన్నన్. 29

శా. కించిల్లక్షితదంతకోరకరుచు ల్మోవిపై మించుగాఁ
జాంచల్యాంచితలోచనాంచలము లజ్జాలీలసూచింపఁగాఁ
జంచచ్ఛూతపళగ్రసవ్యసనకూజత్కోకిలానంచనా
చుంచువ్యాహృతిమీఱి నిట్లని వచించుఁ బోటిగంభీరతన్. 30

తే. అనవరతసౌఖ్యసంధాత యైననేత, కంటె దైవంబుగల్గునె కామినులకుఁ
గాన మీసేవచేసి నాకాంక్షితంబు, ఫలితముగఁ జేయవచ్చితిఁ బ్రాణనాథ. 31

క. మంచిది యటువలెఁ జేసెద, నంచానతి యిచ్చె దేని యది వినిపింతుం
గొంచక గాకుండిన భా, షించుంగావెఱతు నెంతచెప్పిన నధిపా. 32

క. అని వనితామణి దెల్పిన, విని నవ్వుచు నూనివిభుఁడు వెలఁదీ యిఁకలా
గునసంశయింప నీకుం, జనునే నీమాటనేను జవదాఁటుదునే. 33

సీ. అలసివచ్చినవేళ నడుగులొత్తియనొత్తి విసెమించ్చి సురటిచే విసరుటకును
నాకటఁబడనీక యన్న పానంబుల చేతఁబ్రోద్దువఁ దృప్తి సేయుటకును
సంతరించినయట్టి సకలపదార్థముల్ దగులీలనింటిలో దాఁచుటకును
నతిథుల బంధుల నత్తమామల చిన్ని శిశువులఁ దెలిసి పోషించుటకును

తే. ననవరతమగ్ని హోత్రంబు లరయుటకును, దేవవ్యాటోపకరణము ల్దీర్చుటకును
బత్ని పాల్పడ గృహకృత్య భరములేక, గృహియథేష్టంబుగా సుఖియించు నబల. 34

సీ. సంసారసంభవా ప్తియదుఃఖవారాశి దరియింపఁగాఁజేయతరణి తరుణి
హృదయంగమస్ఫూర్తి నెపుడునామోవంబు గలిగించుతావి చెంగలువ చెలుప
కామితఫలములు ఘటియించి వేలుపుత్రాడు పెంచినచెట్టు రెమ్మకొమ్మ
కంటిదీప మిల్లత్యవికాస మొందింపఁగా మించివున్న మచందమామ రామ

తే. సదనమణిమయదీపికాజ్వాల బాల, వల్లభమనోమదావళివారి నారి
శుభపరంపరవర్షించు సోన చాన, పృథులధర్మార్థమణిగణపేటి బోటి. 35

సీ. అతిథుల నిష్ట మృష్టాన్న తృప్తులఁజేసి యనుదినంబును బుణ్యమందికొనుట
శాస్త్రోక్తపద్ధతి సవనముల్ సవరించి శ్రీహరిసుప్రీతుఁజేసికొనుట
నన్యాశ్రమములయం దతిదుర్లమంబైన మన్మథోద్రేకంబుమాన్పికొనుట
నిజపితృఋణముదీర్చి నిఖిలలోకంబులు పాలించుపుత్త్రులఁ బడయుటయును

తే. గమలలోచన నీవల్ల గాదె యట్టి, సీకుఁ బ్రత్యుపకారంబు నెఱపఁగలనె
యేనుబదివేలజన్మంబు లెత్తియైన, మనసువచ్చినగతిఁ బనిగొనుము నన్ను. 36

తే. దుర్గముల నాశ్రయించినదోర యరాతి, దుర్గముల గెల్చువైఖరి వనిత నీదు
చారువక్షోజ దుర్గముల్ చేరికాదె, కంతుశత్రుజయించెద గడియలోన. 37

క. మహిఁజతుకాశ్రమములలో, గృహి యధికుండట్టిగృహము నీవే "గృహిణీ
గృహముచ్చ"తే" యనందగు, మహితతపోరూఢి వినమె మదగజగమనా. 38

తే. అనిన వల్లభ యీలీల నాడనెంత, దాన నావంటివా రెందత్రైనఁ గలుగ
నగ్రపత్నియటంచు నన్నాదరించి, మీరు నవ్విన వలదనేరఁగాని. 39

తే. ఇంకఁ దాపఁగనేల ప్రాణేశ వినుము, సిగ్గువడి యుండనీయఁడు చిత్తభవుఁడు
కన్నె గేవఁగిరేకుచేక త్తికొద్ది,గ్రమ్ముచున్నాఁడు దయలేదు కొంతయైన. 40

తే. అటులుగానున గామార్త నగుచు నిన్ను, శరణువేఁడెదరక్షింపు సౌఖ్యమొసగి
యార్తజనరక్షణా దక్షులఖిలభూత, సదయులునుగారె మీవంటిసాధు లరయ. 41

మ. అనినఁ లేవగవంకురింప మునికాంతా యింత సంతాపమే
లను మాకుం బ్రియమైనకార్య మిది వాలాయంబుగా నేనుజ
య్యన నీవాంఛితమెల్లఁ దీర్చెదను సంధ్యావేళఁ బోనిమ్ము నా
వనజాతాక్షి స్మరేభమార్గణకర వ్యాభూతచిత్తాబ్జ యై. 42

సీ. మలయాచలాయాతమందానిలము గాదు రణరంగసన్నద్ధరథము గాని
ప్రాగ్దిగీరులచంద్రదివాకరులు గారు కమనీయకనక చక్రములు గాని
సాయంసమున్మృంభసాంధ్యరాగము గాదు కొమరుఁజెంగావి లెక్కములుగాని
సాధారణవిహంగసంరావములు గావు మణికింకిణులఘుణంఘణలు గాని

తే. తారకలు గావు దేవతాద్వంద్వముక్త, నవనమస్కారకనుమబొణములు గాని
సంజగా దిది విరహి నై స్మరుఁడు దండు,వెడలు గోధూళిశుభలగ్న వేళ యధిప. 43

సీ. తిలకింప ద్వాదశార్కులకన్న వేండ్రమై జలజారి పండువెన్నెలలు గాయఁ
బల్లవితాశేషపాదపచ్ఛాయలు విలయాగ్నిలలవిధము చూప
మలయాచలాయాతమందమారుతములు ధూమ్రధూమరుల్లీల సంచరింప
ఫలపుష్పవిప్యంది బహుమరందరసంబు వసుమతి నేకార్ణవంబు నేయఁ

తే. గాలకంఠకఠోరహుంకారములను, దండిదండిని కుసుమకోదండి యడర
విరహిణీలోకసంహారవేళ గాని, యిదివసంతంబుగాదు ప్రాణేశ కంటె. 44

తే. ప్రాణనాయకయిదెచూడు పతులఁగూడి,పాయకుండటంచు సతులకుఁబల్కఁ తేజి
పాదుషాహు శికాచేసి పంపుకొగి, తంపుఫరమానువోలె సుధాకరుండు. 45

చ. అళుకొకయింతలేక కుసుమాస్త్రుఁడు క్రొన్నెలసానదీరుచెం
గలువలకోరులంగులుకు గుబ్బచనుంగవగాఁడనేయఁగాఁ
గళిగొనఁగాఁబురక్తమిదె గన్గొను కుంకుమగాదు నాథపూ
విలుతునిదుండగంబు దగవే సహియింపఁగమీకు నిత్తఱిన్. 46

శా. ఓయాత్రేశ్వర యీవసంతమున శాంతోష్ణాంశుసంతాపముఁ
భూయోదృష్టతమం బధిజ్యధనురంభోజాస్త్ర ముద్యత్పటీ
రాయాతానిలశైత్యము న్నిశేదసరాత్ర్యంశంబు రమ్యంబు నౌ
సాయంకాలవేళ రవిరశ్మిచ్ఛిత్తి కుదిన్నుతోప ముప్పొంగరగన్. 47

తే. ప్రాణనాయక యొకముహూర్తంబుకాళ్లు
మంచునానతియిచ్చితి రంతయేల
యొక్కఁడిణ మొక్కదినమయి యున్న దిపుడు
కాళఁగాఁజాల మత్కాంక్షితంబు దీర్పు. 48

వ. అదియునుంగాక. 49

సీ. తల్లి దైవం బని తగుప్రదక్షిణనమస్కృతులు నింద్రాదులు సేవసేయ
నత్తగా రని భక్తినడుగు లొత్తుచు శచీవనజాక్షి కోడలితనముసెఱప
నవ్వయంచును ప్రేమ నిష్పటిల్లగఁ జేరి మురిపెంపుమనుమఁడు ముద్దుగురియ
దివ్యవాద్యములతో దినదినంబు సికేతనంబున శుభశోభనములు నడుపఁ

తే. జుట్టుటకమున నిచ్చిపుచ్చుకొనుబంధు, జాలమెంతయు గౌరనరణిఁ జూడ
విభవముల విఱ్ఱివీఁగెడువిబుధమాత్రనదితి గని యెట్లు దరియింతు [1]ననవరతము.

సీ. అదితి గన్నకొమార్లయం దొక్కరుండు జగత్త్రయరక్షణాధురంధరతఁ బూన
మఱియొక్కఁ డాకాశమణియై జగత్త్రయీమూర్తియై భువనసంక్షేత్రి మించె
వినతాత్మసంభవుం డనుపమేయబలాఢ్యు వనజాక్షువిశ్వంభరుని భరించెఁ
గద్రుతనూజుండు గహన నానాసము ద్రాహార్యములతోడ నవనిమోచె

తే. మఱియు నీచెట్టవట్టిన మగువలందు, నెవ్వరికి లేరు సత్పుత్త్రు లెంచిచూడ
నందఱు నభీష్టసంపద నలరినారు, కాంత నాభాగ్య మిట్లయ్యెఁ గానిచేడు. 51

క. రమణునిమన్ననవలనఁ, రమణీమణి రమణనొందు రవిమన్ననచేఁ
గమలిని శశిమన్ననచేఁ, గుముదినివలె ననిన సతఁడు గోమలి కనియెన్. 52

సీ. విరియఁబోసినజటావిసరంబు కెంజాయ సాంధ్యరాగంబుపై చొక్కళింపఁ
బ్రేతపనాయాతవాతనీతవిభూతి నికరంబు నెమ్మేన నిండికొనఁగఁ
గృతత ప్తసౌవర్ణగిరివిగ్రహంబైన ఘనవిగ్రహము భయంకరముగాఁగ
వికటాస్థిహారము ల్వీపభరమాలికల్ గజచర్మవసనంబుగంపమిగులఁ

తే. గేలశూలంబుపూని దిగ్భిత్తులగల
నట్టహాసంబుచేయుచు నఖిలభూత
విసరములుగొల్వ మదమత్తవృషభ మెక్కి
రుద్రుఁ డీవేళ మెలఁగెడు రౌద్రముగను. 53

తే. అనలచంద్రార్కనేత్రత్రయంబు దెఱచి
చూచుచున్నాఁడు రోషనిస్ఫురణ దనరి
మఱఁది యనుచుట్టుటకమున మాఱుమసల
వలదు దుర్మార్గులైన నెవ్వారి నైన. 54

---

1 (బ్రాణాళ.

క. శిఖించు నత్పురుషుల, రక్షించుం గడలిఁబొడమిప్రబలినవిషముఁ
భక్షించి జగముఁ గృపచే, వీక్షింపఁడె నీవెఱుంగవే జలజాక్షీ. 55

మ. అనిన న్మందమరుత్కిశోరకులలోలాకాశగంగాతరం
గనికాయంబులు దమ్మిపైఁబొరలు పొంకం బెంతయుఁ బింతగా
ననులేనవ్వు ముఖారవిందమునఁ జిందుల్దొక్కఁ నక్కల్కి యి
ట్లనియెఁ యాఁపన గర్వనిర్వహణ లీలాలోలవాచాలతన్. 56

తే. కుడువఁ గూడును కట్టుకోఁగలకలేక, తోలుగట్టుక తిరుగు బిచ్చాలశివునిఁ
జాల వర్ణింపఁగానేల చాలుఁజాలు, నతనికొకకూఁతు నిచ్చి లోనడలుఁ దండ్రి.

తే. చూడఁ డెడ్డును మంచముకోడుగాని, యేమిసంపద పార్వతి కీశ్వరునకు
మీరు దోఁబుట్టు వంచును మెచ్చుకొనిన, నిచ్చకంబునసైన నే మెచ్చుకొనను.

క. జనకుఁడు పదుమువ్వురుమము, గని మీప్రియుఁడైన వానిఁగైకొనుఁ డన్న
న్నినుఁగోరమె యన్నింటఁ, ఘనుఁడవు గావునను గావునను రతి నవినన్. 59

శా. "శాంతంపాప" మటంచు మౌనివతి హస్తచ్ఛాదితశ్రోత్రుఁడై
యింతైన న్మదిఁగొంకులేక తగునే యీలాగు సిందింపఁగాఁ
గాంతా విశ్వజనీనవైభవ మహాగంభీరశైలేంద్రజా
కాంతద్వేష మనాత్మనీనముగదా కన్గొన్న సైవారికిన్. 60

సీ. అఖలలోకంబుల నధికుండ నేవంచుఁ గర్వించు విధిమస్తకంబుద్రుంచె
నథ్వరంబులఁ దన్ను నవమానమొనరింప మీదఱున కొసంగె మేషశిరము
పుష్పాస్త్రముల రక్షిఁ బుట్టింప గిట్టిన భస్మంబుగావించె బంచశిరుని
వ్యాకులు మును "నదైవంకేవాత్పరం" బనిన బాహాస్తంభ మలవరించె

తే. శౌరి నయనాంబుజమునఁబూజనమొనర్పఁ మెచ్చి చక్రంబొసంగ నమ్మేటిమగని
నెట్లు నిందించెదవె యొడలెఱుఁగలేక, దక్షపుత్రివి గనుక నోతరలనయ్య. 61

సీ. దండధరోద్దండతనడంచు విభుభోక్త యహిఫణామణులూను నస్థిహారి
మనసంపుటిలు సర్వ మంగళాధీశ్వరుఁ డైశ్వర్యశాలి యాఁనాదిభిక్షుఁ
డతివనై యర్ధదేహమొసంగు కామారి యాశ్రితులభుఁ డైనట్టియగ్రుఁ
డధ్వరఫలదాత యైనక్రతుధ్వంసి విపుల్వారథికుఁడైన వృషభహాయుఁడు

తే. హరుఁడు శంకరుఁడును భవుఁ డధవు డిందు
శితవిభానిధి నీలలోహితుఁడు నష్ట
తనుఁడు పంచాననుఁడు త్రిలోచనుఁడు నిర్ధ
నాత్ముఁ డద్దేవుఁ దెలియ శక్యంబె మనకు. 62

తే. అనిన నట్టిదేవుఁ డంగజనకులోంగి, సందెలందు దివముల్లందు విడక
పేయుశత్సరములు వేఱుదిలో రమియించు, యర్ధదేహ మొసఁగఁడా యటన్న.

శా. ఈలాగందురె బాల వాంఛితఫలం బీజాలువిశ్వేశ్వరుం
డేలాగుండిన నుండెఁగాక మఱిమాయాకాపము ల్చిత్రభూ
లీలామగ్నత నుండఁగాదగునె తాల్మిందూలి శాస్త్రోక్తముల్
బాలింపం దగదే గృహస్థులకు సద్భావంబుతో నప్పుడున్. 64

తే. దశమి హరివాసరమున ద్వాదశిని బర్వ, తిథులసంక్రమణంబులతిథుల నన్య
తిథులయందైనఁబగలుసంధ్యలనుఁ బ్రేమ, నంటఁగారాదు సతులగృహస్థులకును.

క. ఋతువై స్నానమునేసిన, సతి నంతర్గృహమునందు సంతానేచ్ఛన్
రతికృతిగాక జుగుప్సా, మతిఁ గలయుట గృహికి యుత్తమం బనిపల్కన్. 66

శా. ఔలెండా యిటువంటిచాందసము లెన్నైనా గలా విందుకున్
వేళల్ గావని చిట్టవట్టితివి చెన్నేనవ్వుతో వల్లభుం
బాలారత్నము కేళికాకుతుక సామర్థ్య క్రియాదూరిత
వ్రీళాసూచకసానురాగవికసద్వీక్షారుచు ల్మీఱఁగన్. 67

తే. వెఱచ దననేల కాసిని విభుసిచెట్ట, వట్టినప్పుడె స్వేదకంపంబు లొదవె
గర్దకిదోచె మోమునఁగాననయ్యె, దీనభావంబు నది యొక్కదిట్టతనమె. 68

తే. నయము చెల్పెడుగతి కంకణములు మొఱయఁ
గానుసలియింపఁ బులకలు గ్రమ్మికొన్న
గుబ్బ యరగానరాఁ బైట కొంగు జాఱ
మగువ యీగతి తెగునతో దిగువ నతఁడు. 69

చ. వల దిది సంజవేళ చెలువా యొకయించుక తాళుమంచు నే
బలుమఱు జెప్పిన న్మనసుఁ బట్టఁగఁజాలక నొంటిపాటున
న్వలనుగిఁగంటి కీపయిన వాని గనుంగొని ప్రేమచొచ్చఁగా
బిలిమిని జేరుజారవిడి బైకొనఁగోరెదు నీకు మేరయే. 70

మత్తకోకిల. ఈమనోరథ మెల్లదీర్చెద నీముహూర్తము దాళవే
కామినీ యిదివేళ గామినిఁ గైకొనంగఁ దలంపనం
చామునీంద్రుఁడు వేఁడినన్వినదయ్యెఁ దొయ్యలియొయ్యెడం
గామమట్టగుణం బటంచనఁగా వినంబడునే కదా. 71

క. ధీరాగ్రేసరుఁ డంతట, నీరేరుహనేత్రచేతి నిర్బంధము దు
ర్వారముగా రుద్రనమ, స్కారము గావించి కేళికాకృతమతి యై. 72

తే. ఎంతచెప్పిన వినవె కా నింక నీవె, యనుభవించెదు రమ్మంచు హసితవదన
యైన మానిని కైదండఁబూనిమానిని, కేళిసదనంబుఁ జేరిన బాలయపుడు. 73

తే. జాళువాకోళ్ళపట్టెమంచంబు మీఁదఁ, దళుకుకుంకుమపఱుపుపై వలువఁబఱిచి
జాతిపట్టుతలాడలు చొక్కఁదెట్టి, కాంతుఁడు శయింపఁ దానుఁ జెంగట వసించి.

క. మదనుండంపినకిల్లా, కిదిగో మనసిమ్మటన్న యేపున నవలా
మొదట నొక మదుపొనంగుచుఁ,బిదప న్బాగాలొనంగె బ్రియునకుఁ బ్రేమన్.

క. వడిగ బిగిగుబ్బజిగి గ,న్నడుజిలుగున్నరిగచెలువ పయ్యంటపయిం
దడిదుడుచుచుఁదెలియాకుక్ష,మడుపులొసఁగిచాలుటయునుమదిదమిబొగలన్.

తే. చెలువ పయ్యెదఁ జొబుకంబు చేత నదిమి
ఱివికె నడలింపఁ దిలకించి రమణుఁ డెంత
సిగ్గరివె యంచుఁ బైటఁదీసినను వేగఁ
గరయుగంబునఁ జనుదోయిఁ గప్పుకొనుచు. 77

మ. అలరుక్ష శయ్యకుఁ జేరి యొత్తిగిలి నయ్యాటంబునక్ష గబ్బిగు
బ్బలు ఱొమ్మానఁగఁ బ్రాణనాథుకటికై బొదంబు కంఠంబునక్ష
వలకేల్గిచ్చి కవుంగిలించి జిగిజాఖ్వా చెల్వపుక్ష ముద్దుచె
క్కిలి ముద్దాడుచు మిక్కుటంబుతమిసొక్కెఁ న్మాంత కన్మోడ్పునన్. 78

చ. పడఁతుక ప్రేమమీఱి యొనపంటఁజొఱుక్కునమోవినొక్కినం
జిడిముడిపాటుతోడ నును జెక్కిలిమీటుచుఁ జాలుఁజాలునే
విడవె గయాళి యంచుఁ బతివేడినఁ జిక్కితి వింకనేలనే
విడువనటంచుఁ గ్రోలె వదవిన్మధుహ్వాలతాంతరంగ యై. 79

తే. కలికి యీరీతిఁ బరిపరిగతులఁ జెనఁగఁ
గతినవఘ్నోజయుగళసంఘట్టనమున
హృదయమున నిద్రవోయెడుమదనుఁ డపుడు
మేలుకొనె నాఁగఁ బతి దమిమీఱి ననియె. 80

మ. అలుకల్ దీరిచి ముద్దువెట్టుకొని సయ్యాటంబునం జంటిపై
జిలుగుంబయ్యెదకొంగుజాఱ్చితమి నాశ్లేషించుచుం బైకొనక్ష
బలిమి న్వల్లభుఁ డప్పుడొల్లమి నటింపంజూచుభూభృంగరీ
తులనొందుం గులకాంత లింతతమి నెయుందుం గాన జంద్రానన. 81

తే. అకుటిలభూశరాసన వనతితీక్ష్ణ, చంచలాలోకవిశిఖవకంచుకాఢ్య
వపుసుషాలాపలాస వయ్యా నతను, సమరసన్నద్ధవగుట యాశ్చర్య మబల. 82

క. అనినర్తోక్తులఁ దనసతి, చనవుం జెల్లింపఁగోరె సమరతికలనక్ష
మునిపతి గులకాంతలు గో, రినకోరికెఁ జిన్న వుత్తురే గృహులనుచున్. 83

తే. సెలఁత రమ్మని తనదుసంకిటికిఁ దిగిచి, చన్నుగవయంటి వాతెఱ చవులదేరి
విడువఁబోయిన నునుపోకమఁడికి గాను, కోమలిచెనంగె సిగ్గుచేఁగొంతదడవు.

తే. నిగనిగల్ గుల్కునధర మాణిక్య మొసఁగె
గుబ్బచనుదోయి బంగారుకుండ లొసఁగె

చెనఁగెఁ దనపోఁకముడికిఁగాఁ బ్రియునితోడ
నీరజాతులు ముగ్ధలుగారె యెందు. 85

తే. నీవి తనయంతటనె జాఱె నీరజాక్షి
కౌర యభిమానరక్షకు లైనవారు
దొలఁగుసమయంబునను దా మెలఁగిపోకఁ
బరులచేఁ ద్రోపుఁబడుదురె పలుచనగుచు. 86

వ. అంత. 87

మ. తను లేలెమ్మనికొమ్మ యెత్తులిడ మోదంబొప్ప నాథుండు పై
కొని యానంరపయోధి నీదుచును వక్షోజాతకుంభంబు లూఁ
దిరస్త్వంబున నంతలోబడలి యెంతే సోలి యోష్ఠామృతం
బునిశాతంబుగఁ గ్రోలి ముద్దనెను శ్రమాంభో వాహినుల్ముంచఁగన్. 88

తే. అనధరక్షత మనఖభేదనమకం, పూజిత మఖాపణ మబంధకుశల మవ్యా
హూనిసురతంబు మానినీమణిని బొర, సౌఖ్యమొసరించి.హూనందవార్ధి దేల్చె.89

తే. అంత సురతాంతవై రాగ్య మనుసరింప,నింతమాత్రసుఖంబున కేలయిట్టి
వేళ బ్రాల్మాలితి వటంచు విభునిమోము, చక్కఁజూడంగ సిగ్గయి శయ్యడిగ్గి.

చ. ప్రిదిలినకట్టుకొంగు నవరించి మిటారపుఁజన్ను దోయి ప
య్యెదఁ గదియించి ముత్తియపుటంచుల కిమ్మలు చక్కనొత్తిరో
వ్వెదఘటియించి ముంగురులు విన్ననువొప్పఁగ దీర్చి నెమ్మదిఁ
గుదిగొనుసిగ్గుతోఁగనుమనోమలి మజ్జనశాల కేఁగినన్. 91

తే. నూని స్నానంబుచేసి నవీనధౌత, చేలములు గట్టి నిర్మలశీతి వసించి
బ్రహ్మగాయత్రి జపియించి భావశుద్ధి, హేమమాలాంగణంబున నున్న యపుడు.

మనోహారిణీవృత్తము. ఉరగము బరువై యున్నను మదిస
మ్మదమును భయమును మల్లడిగొనఁగాఁ
బెదపులు గదుపుచు విత్తగి రమణుం
గదియఁగఁ జనియెను గద్దదిక దగన్. 93

తే. కామమోహితతనగుచు దుష్కాలమునను,సిన్నఁగూడి రమింపఁగ నిలిచె గర్భ
మింకఁదా నేమిచేయునో యెఱుఁగఁబడదు,శ్రీవిష్ణు నవ్వితి లోకైకగురునిహారుని.

అంబురుహవృత్తము. అనిన నిని గమ్మని యి ట్లనిరొన్ 95

సీ. పతిచిత్త మెఱుఁగక రతిఁగోరుటపతివ్రతలకు ధర్మముగామిఁ దలఁపవైతి
విది సంజవేళగా యీవేళ రమియింప ఘోరసాతక మని కొంకవైతి
ఫాలాక్షు వృషవాహు శూలపాణి మహేశ్వరుఁగఱుకంతు జూపినవెఱువవైతి
నితి కశ్యపుని బలాత్కృతిఁబట్టె నని లోకు లాడుకొందు రటంచు నలుకవైతి

తే. మించినసేనెంత దెలుప లజ్జింపనైతి, దడ్డనందనవయ్యో సత్వరము దక్కి-
చిత్తభవునకుం జిక్కి దుష్కృతకుం జొక్కి, యింతచేసితి వేమందు నిందుపదన.

ఉ. కామము ధైర్యవారణనికామము దుర్దమ దుష్కృతాలతా
రామము సత్కృతూధృతివిరామము క్రోధముఖాదిపంచక
క్షేమము నాస్తికత్వమతిసీమము దుర్వ్యసనాబ్ధిరాట్సుధా
ధామము సర్వదుష్టగుణధామము దానిం బరిగ్రహింతురే. 97

సీ. నదినె యంచు నొకింత వాత్సల్యముంచక పొలోమి ముందల బట్టువారు
న్యాయంబు గాదిది యనిబృహస్పతిపల్క వికవికనగి చెంప వ్రేయువారుం
బినతండ్రియని తండ్రి గనమి జయంతుండు వచ్చినఁ జెఱసాలవైచువారు
హారిని నుతించు నటించు నానావేదశాస్త్రము ల్భిలముగా నల్పువారు

తే. నీదుగర్భంబునందు జన్మింతు రబల, సంజరమియించినట్టిదోషంబువలన
రుద్రభృత్యులు భద్రానుభద్ర లనెడు, వారు గడపటఁ దెగుదురు శౌరిచేత. 98

క. అన ముఖవర్ణన్యత్యయ, మున మోహము భేద మగుట మునిపతి దెలియం
గనుఁగొని భయసంభ్రములు, దెనఁగొనఁ దనమనములోన బిత్తరియనియెన్.

తే. వినుమనోహర యొకరసావేశమునను, దనువెఱుంగమి నపుడట్టి తలఁపుపుట్టె
నిపుడు విస్మయమయ్యెడు నెన్నికొనిన, దైవకృత్యంబు గాకేమి తప్ప గలదె.

వ. ఘనశౌర్యంబున వైరినీరవరులఁ ఖండించి లోకంబు లె
ల్లను బాలింపఁగఁ జాలునిద్దఱుసుతుల్మద్గర్భ సంభూతు లై
ననుజాలు న్గలుపాత్తులైన వెఱవం బశ్చాత శ్రీభర్తచే
తను మేను ల్ద్వయియింపఁ గల్గుట గరస్థంబౌ గదా మోక్షమున్. 101

తే. విన సాధునింద కాలయు లగుటను, వగవనలయు వారివారి కైన
విష్ణుదేవుభక్తి విబుధాసురకృతియుఁ, గలుగఁ గరుణ సేయు కాంత యనిన. 102

క. నినితా పశ్చాత్తాపం, బునఁగుందుట నిష్ణుదేవుఁ బొగడుట నన్నుం
గని మని కొల్చుటలన, న్నిను మెచ్చితి శుభముగల్గు నీకిటమీఁదన్. 103

తే. గమణి నీయగ్రసుతుండుహిరణ్యకశిపు, డతనికి జనించుఁ బ్రహ్లాదుఁడనుకృతార్థుఁ
డతఁడు యుత్తమచారిత్ర ముఖలవిష్ణు, భక్తజనముఖ్యులకుమేలుబంతియగును.

క. శ్రీనయుతపాదసేవా, ప్రహ్లాదుఁడు ప్రహ్లాదుడలరు నతిపావనుఁడై
మోహమున నుండుఁబొమ్మని, యాదితి నూరార్చియుండె నతఁడు యథేచ్ఛన్.

వ. అంత. 106

తే. దితికపోలతలంబులు తెల్లవాతె, నదితి నెమ్మోము వెలవెలనయ్యెఁ దోడఁ
బంచికొనెనేమొ రుచియు సాపత్యమునను, గాక సైరింపఁగలదె యేకడ సపత్ని.

క. గర్భమున వృద్ధిఁబొందెడుం, గర్భకులశరీరకాంతి యధికంబై యూ

విర్భూతమయ్యె ననఁగా, గర్భిణికుచచూచుకములఁ గాళిమి దోఁచెన్. 108

క. చిట్టములువుట్టేదాఁ గను, పట్టికి నిటమీఁద ధర్మపథమున నిటులం
బుట్టెడు నరుచియటంచుం, గట్టిగ జనములకుఁ దెల్పుకైవడి దితికిన్. 109

క. ఇటువంటిభూమి నీవిం,కీఁట గైకొను మంచుఁబట్టికెఱిగించుగతిం
గుటిలాలకమృద్భక్షిణ, ఘటితాచరయయ్యె మిగుల గర్భస్థరణన్. 110

సీ. శ్రేష్ఠనిష్ఠురతపోనిష్ఠచేఁ బర మేష్ఠి మెప్పించి వరముఁగా మించనెంచు
జగతీతలంబెల్లఁజాఁపచుట్టుగఁజుట్టి యొకమూలదాఁపగా నుత్సహించు
శతమఖప్రముఖనిర్జరులఁ బాఱఁగఁద్రోలి మెల్లలోకములుఁదానేలఁ దలఁచు
బ్రాహ్మణయూథంబు బాధించి రోధించి యధ్వరభాగంబు లందఁగోరు

తే. నమరకాంతలఁ జెఱలవేయంగఁ దివురు, దేవదేవునితో నిరోధింపఁజూచు
గర్భ మైనది యొడలుగాఁ గస్యపాగ్ర, పత్ని భావంబులోనఁ బ్రాభవము మెఱసి.

తే. బాలకులుఁ గాంచినను బాకభంజనాది, శత్రువులునొత్తురో యను సంశయమున
గర్భము ధరించె నూతేండ్లుగాఢనియతి, జలజలోచన పుత్త్రవాత్సల్యమునను.

సీ. వదనంబుసఱచినవానిఁ గానఁగలేక ధరణీజనంబెల్లఁ దల్లడిల్ల
ఘణిఘణిల్లుమటంచు గగనమార్గంబున వైమానికుల విమానములుదాఁక
రథముపైనున్న మార్తాండుఁజూడఁగలేమి గరుడాగ్రజుఁడు బెట్టుగాఁగబిల్వ
నున్న వాఁడవె యంచు నొద్ది వారలు బింబమంటి శైత్యస్పర్శనబ్బుఁదెలియ

తే. నంబునిధి జాతహాలాహలంబులీల, నదితి దుర్భరగర్భంబునందుఁబొడమి
భూర్భువస్వర్ముఖాశేషభువనములను, గాఢమైనిండె ఘోరాంధకార మొకటి.

తే. అప్పు డింద్రాదికసురాంధు లంధులగుచుఁ, బేరుపేరులనొండొర్లఁ బిలిచికొనుచుఁ
జెట్టఁబాయక శైలాసశిఖరి గనుచు, సత్యలోకంబుఁజేరి విస్మయముమీఱి. 114

మ. అతిచంద్రార్క-తనుద్యుతిచ్ఛటల లోకాంతర్బహీరూఢగా
ఢతమోహారకుఁడై సమస్తమని చూడారత్నసంసేవ్యప
చ్ఛతపత్త్రుండయి భారతీరమణితో సౌవర్ణపీఠంబునం
దతుల ప్రౌఢిఁ జెలంగుఁ బ్రహ్మ గని సాష్టాంగంబు సేవించుచున్. 115

తే. భారతీనాథ సర్వసంపత్సనాథ, ప్రకటతర విశ్వనిర్మాణపారదృశ్య
తేలియఁబడుఁ గాదె కరతలామలకసరణిఁ, ద్రిభువనంబులవృత్తంబు దేవమీకు.

తే. అంధకార మొకటి హాలాహలా గ్రమై, మించి జగములాక్రమించి యున్న
దిందులకు నిమిత్త మెఱిఁగింపు భయమెల్లఁ, దీఱ ననిన భారతీనిధుండు. 117

సీ. ఆదికాలమున "సోహం" బంచు నామానసంబునఁ బుట్టిన జ్ఞానసంతు
లీజగంబాదిగా నెల్లజగంబులఁ దృణలీలఁ జూచివర్తిలువిరక్తు

లుగ్రుడు మొదలుఁ బ్రత్యుత్థాన మొనరించి పూజింపఁగాఁ దగుపూజ్యతములు
నారదాదులకు నెందంబునఁ దోఁపని యర్థముల్ దెల్పు తత్త్వార్థవిదులు

తే. సంతతాత్మానుభవసౌఖ్య జాయమాన
తృప్తిపృప్తాంతరంగులై తిరుగుచుండ్రు
సకలజగముల సనకాది శాంతినిధులు
వారలొకనాఁడు హరిఁజూచువాంఛ యొదవ. 118

సీ. ద్వారకాంచనరంభ లూరుకాండములుగాఁ గలితసోపానము ల్వళులుగాఁగ
గమలాకరస్ఫూర్తి గంభీరనాభిగా నారామరేఖ నూగారుగాఁగ
బదివస్త్రియలతోటపసిఁడి యొడ్డణముగా సౌధశృంగము లురోజములుగాఁగ
భవనాగ్రకేతన పాళి పయ్యెదగాఁగఁ దొగలతోరణము భూర్భుగము గాఁగ

తే. హంసకారావయుతపరిఖాంబుజంబు,లడుగులును ధూపధూమంబు లలకములుగ
శీవిసాత్కరించిన శ్రీవధూటిఁ, బోలిచెలువొందువైకుంఠపురమునకును. 119

క. చని యేలోకంబునఁగాం, చనివైభవ మిందుఁజూడ సమకూరెనటం
చని ప్రాపించికరమ మె, చ్చనివా రన్యోన్య సూక్తి చాతురి మెఱయన్. 120

ఉ. శ్రీవిభుఁ డాద్యుఁ డీశ్వరవిరించిముఖామరసేవ్యుఁడంచు స
ద్భావమునఁ బ్రభంపఁగల భక్తులు ముక్తశరీరులై ముదం
బావహిలంగ నీడజలమాడకలింగశరీరముక్తులే
ధీవిరజానదీమహిమ మెన్న సమర్థులమే సనందనా. 121

ఉ. మందసమీరచంచల సమంజసకంజపరాగపుంజ మెం
దెందురజోగుణంబు వెలుయింపఁ దదీయమరందలాలసేం
దిందిరము ల్దమోగుణముఁ దెల్పెడు నింతియకాని చూడఁగా
నిందురజస్తమోగుణము లెన్నఁడు లేవుగదా తపోధనా. 122

మ. అవిషడ్వర్గము లేమి దుఃఖములపాం దావంతయుఁ లేక శ్రీ
విరజానామతరంగిణీజలములో విధ్యుక్తి సుస్నాతులై
స్థిరభక్తిఁ సమయం బెఱింగి హరిసంసేవించుచుం దుష్టిచే
కుఱహర్షించు సలోక ముక్తులఁ గనుంగొంటే జటీంద్రాగ్రణీ. 123

సీ. మణికిరీటంబులు మకరకుండలములు నాకర్ణధవళనేత్రాంబుజములుఁ
బావనవైజయంతీవనమాలికాకౌస్తుభకలితవక్షఃస్థలములు
శంఖచక్రగదాసిశార్ఙ్గపంచాయుధదుర్వారబాహుచతుష్టయములు
ఘనకటీతటబద్ధకనకాంబరంబులు నాభిశోభితపాండునయనములును

తే. విబుధపతినీలరుచిదివ్యవిగ్రహములు, దర్పకానంతసదృశసౌందర్యములును
గలిగి చెలువొందుచున్నారు కంజెవీరి, విష్ణుసారూప్యవంతులవిమలమతుల.

సీ. పదియాఱువన్నెల బంగారమే కాని యితరలోహంబు లిందెందు లేవు
నవనీయమునగమించు నవరత్నములె కాని యితరోపలంబు లిందెందు లేవు
కామితార్థము లిచ్చు కల్పకంబులె కాని యితరభూరుహము లిందెందులేవు
శ్రుతివచో రచన మించు విహంగములె కాని యితరఖగంబు లిందెందులేవు

తే. సరసిరుహనాభ సారూప్యధరులె కాని
యితరు లైనట్టివార లిందెందు లేరు
తరమె యెంచ గుణాకుంఠతరము ముక్తి
గురుకుచాకంఠసరము వైకుంఠపురము. 125

వ. అని యసీదృశ లోకసాధారణ లోకదురవలోక మణిగణలోక విలోకాయిత శతకోటికోటిలోచన సలోకవాసనివాసవర్గంబు లగు రాజమార్గంబు లవలోకించుచు నత్యక్రమించి నిజసమాగమసమసమయ సమయ దృగ్యభక్తి వినయ ప్రధానప్రధానజన నిటలతటముకుళితకర వందనమాలికా సందీపితారవింద కోరక వందనమాలికాకలిత నిజాగారం బగు హరిహజారంబుఁ బ్రవేశించి వావ వేదండంబులం బోలి బహుకిఙ్కిణీరామంబై గగనకాసారంబులం బోలి సద్వారారూఢంబై కపోతపాలికా లాలితం బయ్యు నసత్యంబై శ్రీకాలిక సత్యంబును నై ఘనతర వజ్రవలభిత్రాణం బయ్యు నసాకం బై నిత్యనాకంబును నై మేచకరుచిరుచిరనీలకంగోత్కంఠాపాదన ప్రవణ హరిన్మణి రమణీయకాంతి కాళికావిలాసం బయ్యు నఖర్జూరనగారామంబై పరిపక్వఖర్జూరనగా రామం బును నై ముక్తావాసంబు గావున ముక్తావాసంబును నీలాభిరామంబు గావున నీలాభిరామంబును శ్రీనివాసంబు గావున శ్రీనివాసంబును నచలోజ్జ్వలంబు గావున నచలోజ్జ్వలంబును ననంతవిలాసభాసురంబు గావున ననంతవిలాస భాసురంబును నష్టాపదమయంబు గావున నష్టాపదమయంబును విష్వక్సేనావృతంబు గావున విష్వక్సేనావృతంబును నగుచుఁ జెల్లొందు త్రిభువనాధిపుభువనాదిరాజంబుఁ బ్రవేశించి యంతిపురంబు వెడలివచ్చు పరిచారకాజనంబుల నంబుజలోచనసమయంబు వేడుసేవాపరాయణుల కిలకలంబులచే నుపలక్షితంబులగు త్రిచతుఃకిఙ్కింతరంబులు గడచి హరినామ సంకీర్తన నర్తనసాముగాన ప్రవర్తనంబులం బరమ భాగవతులం బోలు కీరమయూరశారికల నుపలాలించు మించుబొడ్డులం గనకాంబరునకుఁ జేకానుక లొసంగఁ గనకమంజరులుగట్టు కనకాంగుల మఱియ లక్ష్మీనారాయణవివిధ కైంకర్యపరాయణు లగు శుకవాణులం గనుంగొనుచు నీరంధ్రసౌగంధిక తృణగ్రాహివిపణిమణీ ప్రభానీరంధ్రంబులగు పంచషట్ప్రదేశంబులుం దాటి యవ్వల. 126

మ. కలిత స్తంభము కామినీ హసనరంగచ్ఛుంద్రికాస్విన్న భీ
తలరుక్కాంతనమేత కుడ్యము సరత్నశ్రేణి వైవర్ణ్యము

త్పలమారంద ముద్భ్రువు న్మదకపోలద్వంద్వమై సర్వమై
చెలువయ్యెన్గృహలక్ష్మి సా త్త్వికముచే శ్రీవిష్ణుసంగంబునన్. 127

వ. అని యిందిరారవింద నయనానందకరుం డగు నందకకరునిమండిర సౌందర్యంబు నకు చెందంబున నానందించుచు శేషానందసందను లగు సనకసనందనాదికర్మం దిబృందారకులు బ్రహ్మవిజ్ఞానంబులం దాము తద్దయుఁ బెద్దలయ్యు నద్దేవదేవు నకు ముద్దుల మనుమలుగావునఁ జొవంచ స్రాయంబుల వారలై కనుపట్టి దిగం బరు లయ్యు నంబరమణిరమణీయ ప్రభాడంబర విడంబ నామధేహంబు లగు దేహంబులు ప్రకాశింప దండకమండలువులు నైగొనకుండియుం దమయతి లోక ప్రభావంబు భావంబున భావించి తత్రత్యదేవతాగణంబులు గావించు సాష్టాంగ సేవలకు నుచ్చరించు నారాయణోచ్చారణం బంకారసూచకం బుగా సభ్యంతరగృహంబున కరుగు సమయంబున. 128

క. బాలురుగాన వివేకము, సాలదొ బినబిసన సెందుఁ జనియెద రంచుం
గోలలువై చిరిశేతథృతి, బాలులముందఱను ద్వారపాలకు లలుకన్. 129

వ. ఇవ్విధంబున. 130

క. పోవలదని రోధించిన, దౌవారికజనముఁ గాంచి తాపసవరు లే
లా వారించెద రకట, శ్రీవల్లభుపాదసేవ సేయఁగఁ జనమే. 131

తే. అనిన వేళ గాదు వనజాతనేత్రుండు, తరుణిఁగూడి యంతిపురమునుండు
నున్న వాఁ డటన్న నొక్కింత నవ్వుచు, సనకమౌని వెనుక సనకయసియె. 132

మ. ఇనబింబంబున యోగిమానసనిలుం దే పొగ్గిద శ్రీకాంతతో
వనజాతుండు వసించు మీరెఱుఁగరే వారింపరా రెన్నఁడుం
గనుదమ్మల్వికసింపఁ గన్గొనుదు మర్కస్థాయి నాత్మస్థితుఁ
ఘనవిజ్ఞానవిలోక నంబునఁ గడుం గన్గొందు మిచ్చారతిన్. 133

క. కనుటయుఁగనఁదగు నదియును, గనుఁగొనువాఁ డాత్మయయ్యెఁగనుఁగొనవలదం
చును వారించెద రెవ్వరిఁ, గనుఁగొనఁగా రాదేది కనుఁ గొనుఁడాత్మన్. 134

తే. ఏల యజ్ఞానమొదవె నీవేళ మీకు, నిర్వికారంబు పూర్ణంబు నిర్మలంబు
నైనపరమాత్మ కొక వికారానుభవము, గలుగఁజేసితి రేమనఁగలము మిమ్ము. 135

తే. ఘట[1]మోపాధి భిన్నమౌ గగనమట్లు, ప్రకృతిసంబంధమున భిన్నభంగిదోఁచు
నాత్మ యింతియొకాని వేదాంతయుక్తి, నరసిచూచిన భేద మావంత లేదు. 136

తే. ప్రకృతి భిన్నగుణంబులఁ బ్రభువుఁబోలి
మమ్ము దౌవారికులఁ జేసి మనుపుచోటఁ
దదధికారంబు దప్పింపఁ దరముగా ద
టన్న నటువలె ననఁగరా దదియు వినుఁడు. 137

1 ఘటోపాధి.

క. చనవరుల నడ్డగించం, జనుచే దౌవారికులకు జగదీశునకుం
దనయాత్మజులము మాక, న్నను జనవరు లేరి యిచట నానాగతులన్. 138

క. ఎటువంటి బంధు లయినం, గుటిలాత్ములఁ జేరనీయఁ గూడునె యన్నన్
గుటిలుల మాటయుఁ గాకుం, డుటయును మిథ్యావి మెఱుఁగు నూతేమిటికిన్.

తే. హరికి నెటువలెఁదోచునో యనిన మీకు, వెన్ను నకుభేదమెయ్యది యెన్ని చూడఁ
గరచతుష్టయ వనమాలికాగదాసి, హైమవస్త్రాంబరంబుల నలరినారు. 140

తే. ఇన సమయంబు గాదని యంటిరేని, కన్నులరవీందులును నాభిఁ గమలభవుఁడు
శయ్యయై శేషుఁడుండంగ శౌరిఁగొల్వ, మాకునయ్యంబుగాదె ధీమహితులార.

క. కమలాత్ములఁ గొల్వఁగ నిది, సమయము గాదన్న నేది సమయం బిక నో
విమలాత్ములార యెప్పుడుఁ, గమలాసతి లోమ్ముఁ దించఁగాఁ గన మెందున్.

వ. ఇవ్విధం బంతయు నెఱింగియు నందనంబునం దెలిసి యసుథాంతరంబున నుండు నిదానంబు గైకొనంజను జనులకు మహాభూతంబు లడ్డుపడు తెఱంగున బ్రహ్మ దత్తవిజ్ఞానంబున సన్నిధియగు హరినన్నిధి కరుగు మమ్మువంటి నిష్కాములందు నిష్కారణక్రోధంబు చేసి నిరోధించితిరి గావున నిశ్శేషకామకుండు మంత్ర తంత్రంబుల మహాభూతంబుల నిరసించుచందంబున మత్తపోబలంబున మత్త చిత్తవృత్తుల రగు మిమ్మువంటి సజ్జనకంటకుల నెంటించి పరమపదంబు నిష్కంటకంబు గావించెద మని జయవిజయభూపాతననిమిత్త జాతంబు లగురీతిం బ్రభూతోచ్ఛ్వాసవాతంబులు నిగుడం దదీయనిర్గమన సమయాపవర్గపురద్వార కవాటార్గళవిఘట్టన రటనానుకరణ నిపుణరదనపటల కీటకీట్ట ధ్వానంబులు వెలయ నితఃపరతదాహత జంతు సంతానరక్తసిక్త ధారావలయ సూచ్యరోపారుణాయ మానననయనంబులు వెలుంగ నశేషవృశగుణపదపరమపదజాయమానకోపరూప దోషహేతుధూమకేతుభవద్భ్రుకుటి ఘటిల్లఁ గోపాటోపంబు సైరింపనేరక వై రించి హరిద్వారపాలకుల నవని జనియించి సురద్విషద్వారపాలకులు గమ్మని శపియించిన. 148

క. గడగడ వడఁకుచుఁ బెదవులు, దడుపుచు జయవిజయు లపుడు దాసోహ మటం
చడుగుందమ్ములపైఁ బడి, జడధారుల వేడుకొనిరి సమయమునందున్. 144

సీ. తొడలపై నిడియొత్త నదుము పంటవలంతి జఘనంబుఁ దాఁకించు సరసలీల
మడువుఁ దెమ్మని మోము మలచిచూడనిలీల పచ్చమువైఁ జేసాఁచుకోడిగంబు
వనధికన్యక కిన్క వఱ్ఱఁబు డిగ్గ నొత్తగిలిచే వలగోను దంటతనము
విసరకు మని తాళవృంతపుత్రినదల్చి యందజ నవ్వించు నందగింపు

తే. నొకరొకరెఱుంగనటులు గాఢోపగూహ, చుంబనంబుల సొక్కించి సొగసువగలు
వెలయ దక్షిణనాయకవిలసనమున, శేషశయ్యాశయానుఁడై శ్రీవిభుండు. 145

క. వాకిటికలకలమంతయు, నాకర్ణించుచు సరోరుహాక్షులు దమలో
నేకడకని యూహించుచఁగ, గాకోదర రాజశయ్య గ్రక్కున డిగియెన్. 146

మ. ఉరురాణ్మండల పాండురాగముఖరత్నోదార రత్నంబులొ
పడగల్మించుచఁగ మించు నాగజగతీపాలుండు ప్రా. గెంపుచె
క్కడపుంపంతపుపావలై తనర శృంగారంబుగా మెట్టి యా
కడయంతస్థునఁ బఱిరా జొసఁగుకీ లైక్కదండఁగాఁ బూనుచున్. 147

సీ. కంకణంబులు మ్రోయఁగా సీళయును ధరారమణియం వింజామరములు వైవ
విమలాలకాతస్వి వెలయాకుమడుపుతో నడుగువాయక వెంటనంటి నడువ
మొలకలేనవ్వుతోఁ గలిమిసెచ్చెలిపీఁచు సురటితెమ్మెరల ముంగురులు గదలఁ
తలతలయంచు సూత్రపతీసతీపతి బలసి ముందఱ బరాబరి యొనర్ప

తే. జాలుసిగ కేలనొత్తుచు జాళువా మె, ఱుంగుదుప్పటి పలెవాటు కొంగుజాఱఁ
జీరకెంగేలఁబూన సెచ్చెలియొక్క రై, యంబుజోదరుఁ డంతిపుంగుబెడల. 148

వ. అప్పుడు. 149

సీ. తనమొగ్గకుఁ గినుకఁ గైకొనక లచ్చివిదిర్చువదనఖం బంటినఫాలతలము
వనరాశినంటన నలచి ముద్దాడఁగాఁ దాంబూలమంటిన తళుకుఁగన్ను
లరవిందమందిర 1యామోదముగఁ బీల్చు మొదటిరక్తిమమించు ముద్దుమోవి
కెమ్మోవి నొక్కఁజంకించి యిందిర మీఁటఁ గొనగోరుసోఁకిన మినుకుఁ జెక్కు

తే. చిటులు గస్తూరితిలకంబుఁ జిఱుచెమటయుఁ
గలిగినురతాంత కాంత శృంగారలక్ష్మిఁ
జూటు శ్రీహరిముఖ జలజమున వ్రాలి
మరల నళిపంక్తులట్లు లక్ష్మానిదృష్ట్లు. 150

తే. శ్రీవధూమణిచెక్కుతోఁ జెక్కుఁ జేర్చి, పవ్వళింపంగ మకరికాపత్త్రరేఖ
లంటిన ముకుందుచెక్కిటియందుఁదోఁచు,మకరకుండలమనియెన్ను నూనిజనము.

క. పంకజసదనానసనఖ, కాంకిత వైకుంఠకంఠ మనులేపభవ
త్కుంకుమ పంకజళాంకుర, సంకీర్ణముగాఁగ నెంచు జటికులమెలమిన్. 152

తే. యోగివంద్యుని సందిటియొత్తులకును,రజితకేయూరమణులు గారణముగాఁగఁ
దలఁపుదురు గానిరమ కుపథానమైన,కొప్పునిరు లొత్తు టెఱుఁగరు కొంతయైన.

తే. నీరజాలయగుబ్బ కస్తూరికుంకు, మములసోఁకులు వక్షిస్థలమునఁ జూచి
నిస్తులము లగు శ్రీవత్సకౌస్తుభముల,విభలుప్రసవించెనని కంద్రు విమలమతులు.

తే. కలిమిముద్దియ నిద్దపుఁ గమ్మమేని, వసపునిగ్గులటంచు నేర్వరుపలేక
కటితటంబునఁ గట్టినకనకపటికి, వింతరుచి వచ్చెనని కంద్రు శాంతినిధులు. 155

1 యామూలముగఁ,

తే. అడుగు లొత్తెడు నప్పు డప్పుడమిపడఁతి, గబ్బిగుబ్బలయంగ రాగంబు సోఁకె
నరు కెండిగి చరణంబు లంబుజములు,గానఁ బుప్పొడియందురు వాసినవఱులు.

తే. భువనమోహనశృంగార పూర్ణమగుచు
వెలయు హరిదివ్యమంగళవిగ్రహమున
మగ్నమై చిత్త మానంద మయతఁ గాంచె
విషయవిచ్ఛేదములు లేమి ఋషివరులకు. 157

తే. మౌను లానంద బాష్పాయమాననయను
లగుట నంతట నానతు లగుచు లేచి
బ్రహ్మ దెల్పినరీతి మీభవ్యమూర్తిఁ
గాంచి ధన్యులమైతిమి కమలనయన. 158

శా. భేదాతీతుఁడవై జగన్మయుఁడవై వెంపొందు నీలీల సం
వాదం బేమొనరింప నేర్తుమె "యతోవాచోనివర్తంత" యి
త్యాదిప్రాక్తన సూక్తులాప్త మఱి యేమన్న న్మనఃపీఠి నీ
పాదద్వంద్వము నిల్పికొల్తు మనుకంపం బొప్ప సర్వేశ్వరా. 159

సీ. పద్మరాగప్రభా భాసమానకిరీట మృగమదతిలకజృంభితలలాట
విపులనేత్రాభోగ విజితపంకజవర్ణ మకరకుండలదీప్యమానకర్ణ
మందహాసవిలాస మాధుర్యముఖపద్మ యిందిరాసందీప్తహృదయసద్మ
ఘనకటీతటబద్ధ కాంచనకౌశేయ మణిమయ దివ్యభూషణనికాయ

తే. శంఖచక్రాదిసాధన సహితహస్త, యబ్జనిగ్రహరుచివిగ్రహప్రశస్త
మీకు మ్రొక్కెద శుభనామ మిహిరధామ, శిష్టజనపద్మమిత్ర లక్ష్మీకళత్ర. 160

ఉ. శ్రీపతి తావకీన పరసేవనశీలుర ద్వారపాలురం
గోపముమీఱఁ దిట్టితిమి కుంభిసిఁ బుట్టఁగ నింకనిట్టి బ
ల్లాపముచేత రౌరవము పాలయి కూలక యుండ మమ్ము మీ
ప్రాపుననుంచి పోవిడుము ప్రసన్న జనావన లోకపావనా. 161

మత్తేభగర్భిత సీసము. వినతవద్వాసన విశ్వకర్షణచణా నాళీకపత్రేక్షణా రమేశ
సతతతోయోనిధి సజ్జనవ్రజనుతా తారుణ్యలక్ష్మీయుతా యుపేంద్ర
విజితమత్తాసుర విక్రమోజ్జ్వలభుజా శృంగారలీలానిధీ ముకుంద
మహితకారుణ్యమ మమ్ము బ్రోవుము దయ హేమాంబరాడంబరా మహాత్మ

తే. యనివిచిత్రవచస్సుస్థిరవినుతిసేయ, మౌనిమత్తేభవృత్తంబు మదిని మెచ్చి
యంబుజోదరుఁ డిట్లని యానతిచ్చెఁ, బ్రావృడంభోద గంభీర భాషణములు. 162

క. ముక్తులును విరక్తులు భవ, ముక్తులు హృదయాంబుజాతముఖ్యగుణాళీ
ముక్తులు శాంతతనుత్రా, ముక్తులు మీకేటికలుపములు మునులారా. 163

సీ. ఆఁకొన్నమురలెల్ల వసుధిపం బెవ్వారి క్రతుశాలపంచలఁ గాచియుండ్రు
భజియింతు రెవ్వారి భవనము ల్ప్రీతిమానసమును బితృదేవత ల్ముక్తిగోరి
సకలభూతంబులు సంతృప్తిఁ జెందు నెవ్వరు సేయఁదగుబలి హారణసిద్ధి
నర్చావతారంబు లర్థాంతమునుఁబూజ లందు నెవ్వరిచేత నర్హరీతి

తే. వేదశాస్త్రంబులేరిచే వెలయుచుండు, నెంచు నెవ్వారి దినచర్య స్మృతిచయంబు
లర్కజయ మించ్చు నెవ్వరియగ్ర్యతోయ, మట్టివిప్రుల కెనయెవ్వ రఖలమునను.

శా. ఏమీనాశీకటాక్షలేశమునకై యీశానవాణీశసు
త్రామాదు ల్భయభక్తి యుక్తి నెపుడుం బ్రార్థింతు కాలక్రియొం
తోమోదంబునఁ జేరి పాయదు విరక్తు న్ను నే భూసుర
శ్రీమాహాత్మ్య మెఱింగి కొల్వఁగఁ గదా సిద్ధించు నానార్థముల్. 165

మ. అజమూర్ధాపహవృత్రశాత్రవులు బ్రహ్మద్వేషము ల్సేయఁగా
నజహత్సంపద గాంచలేక కడుభిక్షావృత్తికి న్నర్హులై
త్యజనోద్వృత్తిఁ జిక్కి పొక్కెదరు సత్యం బెందు విప్రావళీ
భజనాచారము లేనివారలకు సౌభాగ్యంబు చేకూరునే. 166

క. అపరాధం బొనరించిన, కపటాత్ములఁ బుణ్యజనులు గంజని కినుకన్
శపియించితి రన్నను మీ, కృప యెంతని పొగడుదుఁ యతీశ్వరులారా. 167

చ. సరసులు ఘర్మకాలమునఁ జండకరోష్ణము సైని బూని యం
తరముల శీతలంబు లగు దారి భవాదృశ సాధుచిత్తముల్
పరిఘటితాపరాధములపట్టునఁ సైపయిఁ గిన్కఁబూనియుం
బొరయవు లోఁ గరోరతఁ బ్రపూర్ణశమాఢ్యము లౌట నెప్పుడున్. 168

క. వీరలు మీ కొనరించిన, నేరంబున ధరణిఁబుట్టి నిశిచరు లగుచుం
బోరున నాచేఁ దెగి నం, జేరెద రని యతులఁ బంచి శ్రీపతి యంతన్. 169

సీ. జయవిజయులఁ జూచి భయనిటులను మున్ను యోగనిద్రాస్థి నున్నవేళ
నాచెంతకురుదేర నలినవాసిని నడ్డగించిన మీసైని గినుకవూనె
నదియుఁదప్పించితి నఁనీసురులశాప మలవియె తప్పింప నవనిలోన
నిక మీరు దైత్యులై యేడుజన్మంబుల దాస్యంబుచే నీపదంబుఁ జేరఁ

తే. గోరెదరొ జన్మములమూఁట వైరులగుచుఁ
జేరెదరొ యన్న వారలు వైరమునఁనె
చేరెద మటంచు మ్రొక్కిక కన్నీరుగొరుఁగ
విన్ననైవిన్నవించిన వెన్నుఁ డపుడు. 170

వ. అటుగావింపుఁడని యంగీకరించి యంగనాసంగతుండై భుజంగపుంగవ శయ
నుం డంతఃపురంబున కరుగ సరగ జయవిజయులు సముద్రమేఖలకుం జని రుద్ర
భృత్యు లగు భద్రాసుభద్రుల రౌద్రాంశంబులం గూడి దితిగర్భంబున నర్భకులై

యున్న వా రిది వారియావిర్భావ సమయంబుగావున నఖల లోకంబు లంధతమ
సమయంబులై యున్న యవి యింకఁజతుర్ముఖ నిర్భరకరుణాతి శయంబున మీరు
నిర్భయులుగాఁగలరని హిరణ్యగర్భుం డానతిచ్చిన హావిర్భుజ్ముఖులు యథేచ్ఛం
జని రంత. 171

తే. శ్రీవిభుని నామ మెక్కఁడఁ జెవులఁబడునో
యంచు మూసినచందాన హస్తపిహిత
కర్ణమై యుద్భవించె నాకళ్యపాగ్ర
దారగర్భంబునందు దైత్యద్వయంబు. 172

పంచచామరము. ధరంబు లొడ్డగిల్లెఁ ద్రెళ్లెఁ దారలాతె నన్ని భా
స్కరుండు మాసెమోసెజంబుకంబు లంబురాసు ల
బ్బురంబుగాఁగఁ గ్రాఁగిపొంగె భూమిగ్రుంగె వాహినీ
ధరంబులింకెఁ గొంకెఁ బంకజాత సూతి యత్తఱిన్. 173

తే. కళ్యపుఁడు వచ్చి కృతజాత కర్మ మడగుచు
నగ్రజుఁడు హిరణ్యకశిపుఁ డని సహోద
రుఁడు హిరణ్యాక్షుఁ డనుచును రూఢిగాఁగ
నామకరణంబు గావించె నందనులకు. 174

వ. అంతఁ బ్రతి దినప్రవర్ధమాను లగు దితిసూనులయం దగ్రజుం డగుహిరణ్యా
క్షుం డతిశయబలంబున మించె నట్టి యెడ. 175

సీ. అంగుష్ఠమునినిల్చె నాకిరీటముదాఁకి పటపట బ్రహ్మాండభాండ మగలు
నట్టెచేతులుసాఁచెనా పూర్వపశ్చిమ చంద్రదినేంద్రులఁజంకనిలుకు
వడిగాఁగ నాలుగై దడుగులు నడిచెనా ధారుణీతలము పాతాళ మంటు
నొకయింత ఘనముగా నొడ లుబ్బఁజేసెనా హరిదంతరములెల్ల నవియఁబారుఁ

తే. గడిఁది నిట్టూర్పుగాడ్పుల గ్రహగణంబు
లొక్క మూలకుఁ జిక్కఁ న త్యుగ్రదృష్టి
నిగుడుచోఁ జెల్ల నిగుఱులై యెగయు నట్ట
హాస మెనరింప విధిగుండె లవియఁజుండు
వానియూర్ధ్వత్వ మెన్న నెవ్వారితరము. 176

మ. అసురాధీశుఁడు రోహణాచల సముద్యద్రత్నముల్ సెక్కిర
మ్మనుసర్వాద్రిని మూలిఁజేయఁ బరభూమావాప్తికై ఘోలదృ
గ్వసుధా భృన్ముఖ లోహముల్ ఘటములై వ్రంద న్మణిప్రాప్తి క
న్నిసముద్రంబులు వెల్లజల్లఁ దలఁచుక మోహమును రూపంబుగన్. 177

వ. అంత నొక్కనాఁడు. 178

క. జలరాసు లేడు నొండై, కలసిన జలకేళి సల్పఁగా నిమ్మగు నీ

యిలయేమి నడుమ ననుచుం, దలఁచి హిరణ్యాక్షుఁ డధిక దర్పస్ఫురణన్. 179

మ. నగరంబు ల్నగము ల్నదంబులు నరణ్యంబు ల్నదుల్ లోనుగా
జగతిం జిత్రపటంబు డంబు గనిపింపం జుట్టి చక్రుశ్రవో
జగతిండాఁచె హిరణ్యనేత్రుఁడు తపశ్చర్యాస పర్యాప్రభా
వ్రగభాషాహృదయేశ దత్తవరదో స్సారంబు భూరంబుగన్. 180

మ. చటులోచ్ఛ్వాస మరుత్పరంపరలచే నర్వంకపాభ్రంలిహా
స్ఫుటిమ న్మించు మహా పయోధిని సముద్యాతోర్మి జాతంబు లు
త్కటభూపంబున ఘూర్ణిల న్జనగదా దండంబుచేఁ జెండుచుఁ
ఘటియించెం జలకేళి హాలికమయి రతిస్సాన్వి యశీణుఁ డై. 181

క. అదిచాలక బ్రహ్మాండం, బుదితము గావించి బాహ్యమున నుదితం బౌ
నుదకమున నీదులాడఁగఁ, మదిఁ దలఁచుచు నుండె దితి కుమారుం డధిపా.

వ. ఆసమయంబున. 183

క. స్వాయమ్భువ మను వొకనాఁ, డాయంబుజభవునిఁ జేరి యతివయుఁ దాను
న్వేయువిధంబులఁ బొగడుచు, నేయనువున సుగతి గల్గు నెఱఁగింపుమనన్. 184

క. వనజాక్షుఁ గూర్చి జన్మము, లొనరించిన సుగతిగలుగు నొండేమిటిచేఁ
గనునేర వనుము నలువకు, మను వనియెం జోటు గాన ముఖమున కనఁగన్. 185

ఉ. ఔ నిదినిక్కువంబు గనకాక్షుఁడు ఘోరతపంబుచేసి నా
చేనవసీతలంబుఁ గొనిచేర్చె నధోభువనంబునందు న
ద్దానవుఁడ్రుంచి భూతల ముదారతరాంబుధిఁ నీరఁ దేల్చఁగా
[1]నేనెసమర్థుఁడౌదుఁ బరు లెవ్వరు తద్ధరనుద్ధరింపఁగాన్. 186

క. అని హరిపలఁచుచుఁ దనలో, నను చింత యొనర్చు బ్రహ్మ నాసారంధ్రం
బునఁ గిటి యొక్కటి వెలువడి, యెను వడి నంగుష్ఠమాత్ర దృశ్యాకృతితోన్.

ఉ. అంతట హంసమాత్ర మయి యాపయి నుఱ్ఱ సదృశ్యమై గజం
బంతయి యంతమీఁదఁ దుహినాచల మంతయి యీజగంబునా
ద్యంతముఁదానయై సితసమంచిత గాత్ర ముదారహోత్రముఁ
దంతురదంష్ట్రలుం దనర దంభకిటీంద్రము దారుణంబుగన్. 188

మ. ప్రళయారంభవిజృంభి తాంబుధర గర్జాతర్జన ప్రోజ్జ్వల
ద్ఘళగంభీర కఠోరఘుర్ఘురలతో గర్జింప లోకేశము
ఖ్యులు వర్ణించిరి నైగమోక్తులను రక్షోరాజ్ఞిగీపావిశృం
ఖలలీలా త్త వరాహ విగ్రహ మమత్కుంజచ్ఛటా విగ్రహున్. 189

వ. అంత. 190

---

1 నేనె సమర్థుడం బరు లీఁకెవ్వరు.

మ. ఘనసూచీముఖ సూచకాగ్ర ధవళాంగ స్తబ్ధ రోమాళి దు
స్సిన బ్రహ్మాండము తూంట్లుబొనవలె భాసిల్లంగ మై వెందుచు
న్వినధు ల్పల్వల లీల పంకిలములై వ ర్తిల్లఁ గ్రీడించుచుం
జని పాతాళము సొచ్చి యెత్తెఁ గిటిరాజన్యుండు కోఱ స్థిరన్. 191

క. జనమేజయ నృప కీటియై, కనకాంబరుఁ డవని నెత్తఁ గనఁడో వినఁడో
కనకాక్షుఁ డూరకుండెనె, యని సేయక సంటివేని యది విను తెలియన్. 192

ఉ. కాటుక కొండఁబోలు మెయి కాంతి జగంబులఁ బిమ్మ చీఁకటుల్
వాటిలఁజేయదే కనకభానుకరత్న విభూషణప్రభ
ల్మీటయి మించకున్న నని మెచ్చి కనుంగొను వార లెన్న దో
షాటకులీనమౌళి కనకాక్షుఁడు దా నొకనాఁడు వేడుకన్. 193

సీ. అంజనాచలమౌళి రంజిలు కమలా ప్త బింబంబు నా గిరీటంబు దనర
మింట స్వాతిపథంబు మించుసంచున మహూరగస్థలీ దార హారములు వెలయ
సపయోజశైవాల జలరాశివృత ధాత్రి గతి విచిత్రాంబర కటి దనర్వ
జేజేల యెకిమీలఁ జెక్కిన గండపెండారంబు పదమున స్థండుమీఱఁ

తే. గాలఫణభృత ఫణాగ్రజాగ్రచ్ఛిరత్న
రత్నసూచికరోర్మికా రాజి మెఱయఁ
గరధృతాయస ముసల సింధురము కరణి
వరగదాదండుఁ డై త్రిదివంబు సొరఁగ. 194

క. అడుగులు దడఁబడఁ బెదవులు, దడవుచు గుండియలు పగుల దడదడయన న
ప్పుడు చెబ్బులిగను మృగముల, వడువునఁ దనుఁ గని సురల్లవంబునఁ బఱవన్

చ. కనుఁగొని కేక వేయుచుఁ గికాకిక నవ్వుచు సైన్యనాథులం
గనుఁగొని యెంతశూరు లిదె గన్గొనుఁ డాసురలన్న గాక స్వా
మిని నెదిరింపఁజాలు నొక మేటి గలండె జగత్త్రయంబునం
దన సహజంబె కా యను సహంకరణోక్తుల బిట్టుపల్కుచున్. 196

మ. అమరావాసము సొచ్చి యచ్చట సుధర్మాస్థాన చింతామణీ
రమణీయ సన వాసియై భట హత ప్రత్యగ్గృహీతామరీ
సముదాయోదిత గాన నాట్య కలనా సంప్రాప్త సమ్మోదుఁ డై
సమరాకాంక్షుఁ గృశానుముఖ్య పదము ల్భర్చించి మార్లేమికిన్. 197

చ. వరుణునిఁ జేరఁబోయి రణవాంఛను వచ్చితిఁ బోరుమన్న నా
శరనిధిభర్త నిన్నెదుర శౌరి సమర్థుఁడు గాక యన్యులో
పరు చనుమన్న బాల్కడలి పజ్జకు నేగుచు నున్న నారదుం
డరుదుగ నేగుదెంచి దనుజాధిప "స్వస్తి" యటంచు వెండియున్. 198

మ. త్వరగాఁ బోయెద వేమికార్య మనినం దైత్యుండు నేఁ బొరికిఁ
స్వరుణుం బిల్చినఁ బోరఁజాలక హరిక్ పర్ణించినం బోయెదక్
హరి వైకుంఠమునం గలండె యన నాహా యిట్టి నీ వాక్రముం
దరగా నే విని భూతిమై చనియెఁ బాతాళంబునం దాఁగఁగన్. 199

తే. ఎందుఁబోయిన బోవ నీ కిపుడు నీవు, వెంటనేపోయి గెలువు మవిష్ణు ననుచుఁ
బలుక నారదమౌని నీపాదమాన, పోవనీనంచుఁ బాతాళమునకు నరిగి. 200

మ. కనియెం దానవ సార్వభౌముఁ డెదుట న్గంభీర పాథోధిమ
ధ్యనిమగ్నావసిథార సంపహన దంష్ట్రాంకూర మంచచ్ఛర
ద్ఘనభృద్దారము వజ్రసారకృత సంథానాంగ రుద్వారముక్
స్తసితా భీలరవానుకారము మహాదారంబు భూదారమున్. 201

వ. ఇట్లు కనుంగొని. 202

తే. నాకచరవైరి శౌరి హా పోకుపోకు, మిదిగో వచ్చితి నందువోయెదవు పంద
తిరుగుతిరుగు మటన్న నుద్వేలరోష,రసభరంబున: గుహా నారహా మపుడు.

తే. కోఱ దనరారు ధరణీచకోరనయన
వారిరాశిని దేల్చె నవారితాత్మ
శ క్తి యూథారముగఁ జేసి శ క్తినాథ
ముఖులు నానాబృహద్బాహుముఖులు వొగడ. 204

తే. పర్వతారాతి గురిసె ముద్యాప్పమేఘ, పుష్పవృష్టిఁ దోడుగాఁ బుష్పవృష్టి
పర్వతారాతి భాస్వర ప్రభల నటియ, దానవోత్పాతమునకు నిదాన మయ్యె.

వ. ఇవ్విధంబున నవ్వరాహమూర్ధన్యం డనన్యసామాన్య విరోధిరమాన్యకార
మాన్య బలంబునం గుపలయంబుచందంబునఁ గమలాకరంబు
నం దేలించి మదాభంగుర మాతంగ పుంగవ సముత్తుంగ బృంహితంబునం
గెరలు కొదమసింగంబు తెఱంగునఁ గిఱుక్కునఁ దిరిగి యిట్టట్టు సనక ఫుల్ల
తోలుగట్టు వేలుపుగట్టువలె పీఁటవెట్టి ముట్టెబిగించి వెన్నుపట లుబ్బ సెలపులు
సప్పరించుచు వేడిమిడుంగుఱులు వొడమ నిడుద క్రొవ్వాడి కోఱలు దీటుచు
దీర్ఘనిర్ఘాత ఘుర్ఘుర ఘుర్ఘుర నిర్ఘోషంబుల బ్రహ్మాండభాండంబు పటపటం బగిలించు
జండ్రనిప్పుల కరణి వేండ్రంబై తీండ్రించుచూపులం జూఱచుఱంగనుచుఁ
గదిసిన నసురపతి యట్టహాసంబుచేసి యిట్లనియె. 206

తే. హరి వగుటఁ జేసి మును పందివగుట సిక్కు
వంబు తుదినేఁడు నీవికారంబు నొంది
పందివైతివి నేను సాంపంది యందుఁ
బందివేఁటాడుటకుఁ గోర్కి ఫలితమయ్యె. 207

ఉ. వాసవదంతి దంతములు వల్ల దిభాస్యునకొంటి కొమ్ముగాఁ
గా సరిపోవ దేకరణిఁగాంతకు దంతపుఁ బావలిత్తునం
చానను గ్రుమ్మరం గలిగె నాదిపరాహమ నీదుకొమ్మునేఁ
జేసిన యత్నము ల్ఫలము జెందెను తావక దర్శనంబునన్. 208

ఉ. వీరుఁడ వంచు నిన్నుఁ బదివేల విధంబులఁ బ్రస్తుతించుచు
న్వారిధిభర్త దెల్ప విని వచ్చితి మెచ్చెద నేఁడు చూపు నీ
వీరతఁ గాండిశీకపద వీరతఁ త్తిని మోరతోఁగొనం
బాతెవనన్నుఁ బోవిడఁడు స్వర్ణవిలోచనుఁడంచు నుగ్రుఁడై. 209

ఉ. దండము వెట్టఁగా సురవితానము లందును భక్తిసేయఁగా
దండము బెట్టుగా విసరిదైత్యుఁడు వ్రేసినఁ బొందెతూఁటి వే
దండముఁ దాఁకినట్లు కిటిదాకి యదంతెట ఖండమైన కో
దండముఁ బూని వాఁడు నిశితప్రదరంబులు గాఁడనేయఁగన్. 210

తే. సెలసికొట్టిన కిటికోఱ జీరవారి
కనకనయనునిబలుమేనఁ గానయ్యె
వలపుమీఱఁగ నిడు మృత్యువనరుహాక్షి
వాఁడి కొనగోఁట జీరె నా వసుమతీశ. 211

ప. అంత. 212

మ. తనకంబుంబలెఁ జుట్టుముట్టుకొను రణోద్వీరు దంష్ట్రాహతిం
దునుకల్చేసి తదీయసైన్యములఁ బొందుల్వాపి తద్రక్తసి
క్త నవీనాంబుధి నోలలాడుచును భూదారేంద్రుఁ డెప్పంటిమే
రను దాల్చెఁ గ సురల్లె గోరఁ దన కోఱ స్థారుణీమండలిన్. 212

సీ. తమ్మికన్ను ల మరందముఁగ్రొవ్వులు జాఱ నెఱదేటి చూపులు చెఱుకుఁజూప
శ్రీలవఱ్ఱోజము ల్ఘర ఘర్మమున దోఁగి మబ్బు వన్నియపైఁట మాటుకొనఁగ
నబ్జాకరాస్య మోహనభంగ విభ్రమ భ్రూవిలాసంబులు బొల్పు మిగుల
మిహితనితంబ బింబము నొరయుచు యమునావేణి వెనుచాయ నటనదెల్ప

తే. రంధ్రినాభియు వనరోమరాజి మెఱయఁ
దనులత చేలింపఁ గపట భూదారకాంత
దంతకోరక ఘట్టితాధర నవోష్ణ
వనుమతీకాంత యానందవార్ధిఁ దేలె. 214

మ. పరికింపం గిటికోఱ దంతమయ దీపస్తంభమై యొప్పె పై
పరిశోభిల్లెడుధాత్రి పాత్రవలెఁజూపట్టెం దదగ్రాల్పపు
ప్కరముల్ తైలములీలఁబో ల్చెంగనక గ్రావంబు దీపంబువై
ఖరిఁ బెంపొందెఁ దదంతదీపశిఖవీఁక న్మించె మేఘాళియున్. 215

వ. అంత. 216

క. దితిజనిశాధవరాహుఁ, శ్రీతదురితేందీవరాహు శ్వేతవరాహుఁ
నుతియించి రవుడు శతధృతి, శతమఖముఖ వహ్ని ముఖులు సన్ముఖు లగుచున్.

శా. ఆహా యజ్ఞవరాహమూర్తి వగు టీవాశ్చర్యమే విస్ఫుర
ద్దేహచ్ఛాయలు పౌండరీకరుచి జ్యోతిష్టోమలీలన్నమ
స్తోమార్యచ్ఛద విచ్ఛిదచ్ఛహరిమేధారూఢిజాటం భవ
న్మాహాత్మ్యంబు సుతింప నేరుతుమె దంభకోడ్డచూడామణీ. 218

సీ. కూర్మరాకోటీరకురువిందములు గాని కురువిందముల నెందు గొచ్చఁబోవు
పరిపంథిబహుర క్తపల్వలంబులఁగాని పల్వలంబులఁగ్రీడఁ బడయఁబోవు
వైరిపీరనిశాటవంశంబులను గాని వంశంబు లెందును వంచఁబోవు
బలసమేధితపలాశులఁగాని పెఱుపలాశులఁ గొమ్ముచే నేలఁ గలుపఁ బోవు

తే. భూనిమాత్రంబవే దితిప్రాణవనుజ, పాణిగతఖండనఖయుధక్షోణి నీల
వేణికోద్ధారచణదంష్ట్రికాణిమేత, రబల శమితా ర్తి కుహనాపరాహమూర్తి.

చ. వలువున సీవు ముద్దుఁగొనవచ్చిన నీదగుమోముసూచి పో
యలసితి వందగాఁడవని యంబుజగేహిని గేళిసేయఁ దా
జెలిమిసి నీకు ముద్దొసఁగఁ జేరినయట్టి తమావధూటితోఁ.
గలసితి వెందు నోర్పు గలకాంత ఋభాన్వితయాఁ గిటీశ్వరా. 220

సీ. గిరిరాజఘర్షీంద్రకరిమదధారనా శ్రీకంధరాకాశిశియనంగ
వజ్రసోథాగ్రభా స్వరహరిన్మణియనఁ గల్పశాఖాకలకంఠి యనఁగ
గౌరాబ్జకోరకకలహంసికయనంగఁ గేతకీకుసుమభృంగిక యనంగ
నూ క్తికాక స్తంభమఘవాశ్మగృహమన వారిభదంతశై వాల మనఁగ

తే. నున్నుఖాహీంద్రలోచనద్యుతి యనంగ, నవ్యతావకదంష్ట్రికా నాళమునను
గువలయంబనఁ జెలువంద నెగువలయంబు, రక్షితావనిదేవ వరాహదేవ. 221

క. అని పొగడెడు బ్రహ్మాదుల, ఘనకృప సీఱించి దంష్ట్రికాభూసతికిఁ
వినుపించె నఖలధర్ము, లనుగపటకిటీంద్ర ముల్లసద్వాక్యములన్. 222

క. తొలుతఁ జెనుగంటి నుట్టుట, వలనం జావలెముడుగు వసుధాస్థలిపైఁ
గులగిరులఁజేసి యెల్లెడ, నిలిపె నజుఁడు ముడుఁగకుండ నేరుపు మెఱయన్. 223

చ. పురము ల్గ్రామములు న్నదు ల్నరసు లంభోధు ల్వనుల్ ద్వీపము
ల్గిరులు న్వి ప్రసృపార్యశూద్రకులు సంకీర్ణోద్భవుల్ తీరులుం
గరులుం దేజులుధేనువు ల్ఘనమణు ల్కాంతాదులుం గల్గి భా
స్వరయజ్ఞేయం ధర యప్పు డంబుసుమాభూసంకల్పమాత్రంబునన్. 224

క. ఆయెడ బహుయజ్ఞంబులు, స్వాయంభువమనువు భక్తిసల్పెఁ లక్ష్మీ
నాయకుఁడుఁ బ్రీతుఁడై ని, శ్రేయసమొసఁగఁ యథేష్టసిద్ధులనొసగెన్. 225

ఉ. శ్వేతవరాహకల్పమిది వేడుక నీకెఱిఁగించితిఁ జగ
త్ఖ్యాతికిటీంద్రచర్య కుతుకంబున విన్నఁ బఠించినఁ జన
వ్రాతము గాంచు నధ్వరవరాహకృప న్నిఖలేప్సితార్థసం
ఘాతము విష్ణుభక్తతిలకా జనమేజయభూమిపాలకా. 226

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు దెల్ప విని ప్రమోదాన్వితుఁడై
జనమేజయుఁ డవ్వలికథ, యనఘా వినవలతుఁ దెల్పుఁ డని యడుగుటయున్.

శా. శ్రీరంగ త్కరుణాకటాక్షతపన శ్రీముష్ణతీక్ష్ణప్రతా
పారామాకుచసుంభఘోణవిలసత్పత్త్రాంకకాశీశ్వర
శ్రీరామేశ్వరకీర్తివారివిధి కాంచీరక్షణోపాయవ్యా
హారప్రౌఢిమ ధైర్యశేషగిరి దృప్తా యోధ్యమాయాతిగా. 228

క. భారతశాస్త్రార్థప్రతి, భారతమత్యూఢ ధరణి భారతమోను
ద్ధారతపారీణయశో, భారతవిఁబౌస్యభృత్య భారతభృతిదా. 229

పంచచామరము. హిరణ్యగర్భముఖ్యదానవాభృష్టశిష్టశేముషీ
హిరణ్యగర్భభామినీసమీహితాంగసుప్రభా
హిరణ్యగర్భవైభవాఢ్య హృత్సరోజవిస్ఫుర
ద్ధిరణ్యగర్భభేదిధైర్య హేమభూమిభృద్వరా. 230

గద్య. ఇదిశ్రీరామభద్రదయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తకావ్య
భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయసకలవిద్వత్కవిజనవిధేయ ధరణిదేవుల నాగ
నామాత్యసుధాసముద్రసమున్నిద్రపూర్ణిమాచంద్ర రామమంత్రీంద్రవ్రణీతం
బైనదశావతారచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

3. వరహావతారకథ సమాప్తము.

౪. నరసింహావతారకథ.

చతుర్థాశ్వాసము.

మద్వేంకటశైల
స్వామి కృపావర్ధమాన వైభవరేఖా
ధామేయ యసమసమర
స్తోమాఖండలనూత్న కృష్ణ మగధలకృష్ణా! 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, శేఖరుని కిట్టులను వ్యాస శిష్యమూని
ధరణినాథ నృసింహావతార మింకను, దెలియఁ జెప్పెద వినుమని తెలుపఁదొడఁగె.

శా. శ్రీలీలావతి నవ్వనేటికిని ఘర్షింపంగ నేనచ్యునో
బాలా సాజసు సింహవక్త్రమున కీపారీంద్ర చిత్రంబు నీ
వాలోకింపు మటంచుఁ గుడ్యమున జాయంజూపి నవ్వింపఁజా
ల్మీ లక్ష్మీనరసింహమూర్తి యొసఁగుఁ క్షేమంబు భక్తాళికిన్. 3

సీ. కనకాంబరునిచేతఁ గనకనేత్రుఁడు గూలె ననుమాట చెవినాటఁగనలీకనక
కశిపుఁ డత్యుగ్రుఁడై కాలకాలాంతకులీల శూలము గేలఁ గీలుగొల్పి
వెలిహజారముఁజేరి విప్రజిత్ప్రాదిదైత్యులఁజూచి వింటిరె యొక్కనింత
హరికిరియై హిరణ్యాక్షువిదారించి చనెనఁట తా నెందుఁ జనెడివాఁడు

తే. చోరతనమున వారాశి జొచ్చెనేనిఁ, గూర్మమై భూధరముక్రిందఁగ్రుంకెనేని
భోత్రియై పనిజేరినఁ బోనిరీక, పట్టి వధియింతు నెంజలిబావుకొందు. 4

క. ఆరీతి దగులకుండిన, సారెకు గోవిప్రహింస సల్పుడుతద్ర
క్షారతిఁ జేరినశౌరిని, వారించెద నంచుఁబంప వారు యథేచ్ఛన్. 5

క. తడ విడిచిన పాములవలెఁ, బుడమునిని నెల్లెడల నిండి భూసురవరుల
నెడపుచు గోగణములఁబడ, నడుచుచుఁ జరియించి గంతకాకృతు లగుచున్.

తే. దైత్యనాయకుఁ డంత సోదరునిపాటుఁ
జూచి శోకార్తుఁ డగుచుఁ దత్సుతుల శకుని

శంబరాదులఁ దత్ప్రియ సతుల జననిఁ
గాంచి యిట్లనుఁ గడువివేకంబు దోరయ. 7

శా. సామాన్యుండె హిరణ్యనేత్రుఁడు భుజాశౌర్యంబుచే భీమసం
గ్రామక్షోణుల గెల్వఁడే మునుపు సుత్రామాదుల న్నిస్సమ
శ్రీమత్వంబున మించఁడే గనఁడె కీర్తిం గాలధర్మంబుచే
నీమేన్వీడినయంత దీని కిటఁ దల్లీ యేల దుఃఖింపఁగన్. 8

శా. వీరుండై జనియించి నప్పుడ రణోర్వి న్వైరుల న్దోర్బలో
దారత్వంబున గెల్వఁగావలయు లేదా యొమ్ముగాయమ్ముల
న్వీరస్వర్గము గాంచఁగావలయు నిం తేకాని వేఱొండులే
చోరా రెండును గాంచె నీతనయుఁ డేలా యింత జాలింబడన్. 9

శా. నీపుత్త్రుం డితఁడంచు దుఃఖపడె వెంతో దేహమో జీవుఁడో
నీపుత్త్రుం డిట దేహమాత్ర మని యంచేఁ కాదు జీవుండన
న్నీ పుత్త్రుండిపు డైనఁగర్మగతి నెంచే పూర్వముం బుట్టఁడో
రేపుఁ బుట్టఁడో యింక నెవ్వరికిఁ బుత్త్రీభావ మావశ్యం బగున్. 10

క. వినవే మున్ను సుయజ్ఞుం, డను నౌశీనరనరేంద్రుఁ డరిహతుఁడై భూ
మినిఁబడ నాతని సైఁబడి, తనయులు పత్నులును బంధుతతి విలపింపన్. 11

క. కాలుం డచటికిఁ దానొక, బాలుండై వచ్చి ప్రేత బంధుల సుతులఁ
బాలామణులం గనుఁగొని, యేలా శోకింప నెఱుఁగరే కాలంబున్. 12

క. తానిత్యుండై పోయిన, వానికిఁ జింతింపఁబోయ వలఁబడుసతికిఁ
లోనడరి యొకకుళింగము, వానికి లోనయ్యె శరము వైవఁగ బిదపన్. 13

క. అని బుద్ధి సెప్పి వారల, ఘనశోకము మాన్పి యముఁడు గ్రమ్మఱెఁగానం
జననీ గతజనులకుం, జనునే దుఃఖింపఁ దత్త్వసంవేదులకున్. 14

సీ. అంభోజసంభవుఁ డాగిగా నల నవబ్రహ్మలు నిర్మాణ పటిమ గనుట
శతపత్త్రనేత్రుండు శత్రులోక భయంకరంబైన దివ్యచక్రంబు గనుట
వెన్నెలవిరిదాల్పువేలుపు భువనమోహనసర్వ మంగళావాప్తుఁ డగుట
భృగుముఖ్యు లగుమహాఋషులు బ్రహ్మాదులఁ శపియింపఁజాలు దౌష్ట్యంబుగనుట
తే. నైదుసంవత్సరములస్రాయమున ధ్రువుఁడు, నిఖలలోకోన్న తంబైన నెలవుగనుట
దపము చేసినయె కాదె యంతటి తపంబు, నేను గావించి కాంచెద నిష్టసిద్ధి. 15

క. అని యనిఁచుకయమ్మతా, ద్యనుపమసుస్తువుల నిచ్చె హరి కీగిరియం
చును మెచ్చుచు మందరనగ, మునకేఁగి తదగ్రసీమమున మునివృత్తిన్. 16

సీ. తృణభక్షణముచేసి తిరుగవె ధేనువు ల్జలముల మనవె యాజలచరములు
గాలియాహారంబుగా నుండవే ఫణు ల్లధుపానమునను ద్రిమ్మరవె తేంట్లు

ఫలరసంబులు గ్రోలి చిలుకలు చెలఁగవె యిగురులుమేసి కోయిలలు దగవె
బిసఖండములుమేసి పెఱుఁగవెరాయంచ లబ్బిందువులఁజాత కాళిమనదె [మున
తే. యొకటి యశనంబుగాఁ గొనియుంట తపమె,యనినిరాహారుఁడై పాదమంగుట
నేల నిల్పి ఖరాంశుపై నిల్పిదృష్టిఁవిబుధపరిపంథితపము గావించుచుండె. 17
వ. అంత. 18
మ. ఒకనాఁడింద్రుఁడు వైజయంతమణి సౌధోపగ్రభాగంబునఁ
సకియల్గొందఱు కుంచగిండిసురటుల్ సామ్రాణి ధూపాలవ
ల్లిక గాళాంజియుఁబూనికొల్వఁగ శచీలీలావతింగూడి గాయక
చంద్రాస్యలగానము ల్వినుచుఁ గొలైవ్వయుండె మోదంబునన్. 19
మ. స్వకదేహంబు తెఱుంగునఁ బహుగవాక్షస్ఫూర్తి రాజిల్లుజా
లకమార్గంబులఁ గేళికాకుతుక బాలాపృత్తవక్షోజ కో
రక కాశ్మీరకురంగికామద విమశ్రంబై త్రివేణీగతిఁ
బ్రకమా నాకధునిం గనుంగొని వధూరత్నంబుతో నిట్లనున్. 20
మ. జిలుగుంబయ్యెద చాటునం గులుకు నీసిబ్బెంపుఁజన్దోయినాఁ
జెలువయ్యెం జలజాతకోశములు హంసీపక్షవిక్షేపచం
చలగంగోర్ములఁజక్రవాకనళలత్కుంబు ల్వికోపంబులం
దుల నిందుం గలిగింపఁగావలదె తోడ్తోఁ బద్మకోశస్తనీ. 21
మ. అనినం జాలు మతేమియంచు శచి యొయ్యారంపులేనవ్వుజం
కెనవాల్చూపులు చిన్ని కీక్కఁదెలుపం గెందమ్మి పూమొగ్గచే
దను వైవం గసి భర్త గుబ్బయని మెత్తన్గోరనొత్త న్నితం
బిని సీత్కారముతోడఁ జొక్కుచును గప్పెం బైటనున్నిద్దునన్. 22
తే. మఱియునాయావిశేషము ల్తత్తభృంగ
వేణి కెఱిఁగించుచును రాజవీథిలోన
సత్వరంబుగఁ జనుదెంచు చారుఁగాంచి
యేవిశేషంబు గల్గెనో యిల నటంచు. 23
క. అక్కడికిఁ బిల్వనంపిన, గ్రక్కునవాఁ డరుగుదెంచి కడువినయముతో
మ్రొక్కి పరాకు సరేశ్వర, యొక్క విశేషంబు గల్గె నుర్వీస్థలిపై. 24
తే. కనకకశిపుండు ధీరుండు గనకకడఁగి, తపము సేయంగఁ దొడఁగె నాతపముశీత
మంచు నెంచక కదలనిమంచుగట్టు, దారిదారితకుధరమదారిభిదుర. 25
చ. తపములకేమి దానవులు దైత్యులు సల్పరొ కోర్కి లందరో
చపలతఁ గొందఱుండు నెలజవ్వనులం గయికోరొ వారితో
నుపమకు రాఁడువీఁడు గడు నుగ్రపు నిష్ఠ వహించెనింకనే
యుపమను మాన్పఁగావలెనొ యూహ మొనర్చు సుపర్వవల్లభా. 26

తే. చండవాతోత్థభూరజో హిండనమునఁ, గొండమెండునఁగదలకయుండుదైత్య
మండలేంద్రునిదేహా ముద్దండముగను, గండకండూతి నొఱయు వేదండగణము. 27

తే. మానస మచంచలంబైన మట్టుపఱెనో
గాక నాసాబిలంబులఁ గ్రందుకొన్న
చిలువగుంపులు మేసెనో తెలియరాదు
వెలివి సరదయ్యె దైత్యేంద్ర విభుసి యూర్పు. 28

తే. పవనమున సిండివానలఁ బడనుగన్న, రజముపైఁ గూళ్లువెట్టిన ద్విజకులంబు
రెట్టలో విత్తుగమి యంకురింపఁజక్ర, శిష్యశేఖరు చెవులలోఁ జెట్లుమొలచె. 29

తే. ఇంక నొకవింత యూదానవేంద్రుకడిది, మేనఁ బుట్టిన పుట్టఱోమెఱుగుఁగోళ్ల
గ్రుచ్చి లేనియఁ గైకొను నిచ్చనిచ్చ, నచ్చభల్లంబు లచ్చట నచ్చపడఁగ. 30

చ. శిరసుననున్న తేనె పెఱశీతమయూఖునిరేఖగా నభం
గురతరదేహయష్టిఁ బెనఁగొన్నభుజంగ కదంబకంబు లా
భరణములై దగ స్ముకవిపాటితచూతఫలస్రవన్మరం
దరసము గంగగాఁ దపము దైత్యుఁ డొనర్పు మహోగ్రవైఖరిన్. 31

క. అని విసిపించిన విసి మిం, చినభయమున నింద్రుఁడనుపఁ జెలువలతోడం
గనకాంగి యల్ల మందర, మునకుం జని హావభావములు దళుకొత్తన్. 32

క. ఆటలఁ బాటల మాటలఁ, దేటల నలపింపలేక దితిజాధీశుం
బాటలగంధి బలానుర, పాటనుకడకేగుదెంచి భయవినయములన్. 33

చ. పలికిన మోముఁ జూపినను బాడిన నాడినఁ గేల నంటిన
న్నలకల నవ్వినన్ననుచు గాభ సెల్లపలాశిబృంద మం
చలవునఁ బోయి నేనలపలాశిని డగ్గతి స్థానువైఖరి
న్నిలువఁగఁ జూచి వచ్చుతిని నేర్పు వితాచనఁగా సురేశ్వరా. 34

క. నీచిత్త మింకమీఁదట, నాచేతం గాదటన్న నారీమణి యిం
కేచంద మనుచుమదినా, లోచనచేయుచు సహస్రలోచనుఁ డుండెన్. 35

ఉ. అంతటఁ గొంతకాలమున కిచ్చటి కొక్కచరుండు వచ్చి పృ
త్వంతక దానవేశ్వరుఁ డుదారతపస్థితి నున్న దేహమా
ద్యంతము మఱిక లైసవె నస్థులనంటుక జీవముంట మా
కింతయుఁదోఁచ దన్న నవిజేశ్వరుఁ డెంతయు సంతసంబునన్. 36

క. మన కిదియే సమయం బిక, నని యన్యనికాటకోటి నణఁగింప నటం
చును వజ్రి కుమారునిఁజూ, చిన మంచిద యనుచు నతఁడు సేనలు గూర్చెన్.

మ. జలధిధ్వంజితశాదము ల్పృథివీయగర్జ న్హేషసంవాదము
ల్దలితక్ష్మాధరపాదము ల్దనుజకాంతాగర్భ నిర్భేదము

లబలవన్నిర్జరమోదము ల్పకటిత బ్రహ్మాండవిచ్ఛేదము
లబలిసె న్భేరినినాదము ల్కృత సురప్రత్యర్థిఖేదంబు లై. 38

సీ. గంధాంధపరిపంథికంధిమంథసంథరా ధరన్మదసింధురములు గదల
సర్వపూర్వానుపర్వ దుర్వారగర్వ దూర్వాపర్వచర్వణార్వములు నడవ
శృంగవన్మదభంగ చుంగరథాంగసంగతతుంగ తరశాంగములు వెడల
దుర్భవగార్భిణ్యగర్భనిర్భేదన ప్రబలార్భటుల వీరభటులు సాగ

తే. వీరదోహళ కాహళీవివిధవాద్య, వారభోపంబు వందిసై వారరవము
దారుణంబయి భూనభోంతరము లలమ, శక్రుఁడసురేంద్రుపట్టణ మాక్రమించి. 39

క. యుద్ధమునేయఁగ నవుడు స, ముత్థబలాధిపులు దానవేంద్రుని తనయుల్
క్రుద్ధులయిదనుజసై నికు, లుద్ధతులై కొలువఁ దాఁకి రుత్సాహముతోన్. 40

క. పెద్దపులి వెడలిచనె నని, గద్దఱితనమునను సక్కఁదుపులుపొదలో
నుద్దవిడిఁబొచ్చి చిఱుతల, యొద్దంబడినట్టు లయ్యె నోయమరేంద్రా. 41

తే. ఎందుఁబోయిన నింకఁబోనీము నిన్నుఁ
బట్టిద్రుంతుము దై త్యేంద్రుపాదమాన
నిలువు తృణమాత్ర మనుచు నిర్నిద్రరోష
రసభరంబున దారుణా స్త్రములు గురియ. 42

మ. శలభీశాబగరున్నరుత్కులముచేఁ జల్లాఱునే దావికి
జ్వలనజ్వాలిక యేల యీ తెఱువ రక్షఃపుత్రులారా తెగ
స్వల చెందేజనుఁ డద్రినిర్దళనమదవ్యగ్రంబు జిల్లేడు రె
మ్మలపైఁ బొఁబడటంచు వానవుఁడు సామర్థ్యంబుసూచించుచున్. 43

మ. శరవర్షంబున ముంప దై త్యతనయు ల్సౌర్యంబుతోఁ బొర ని
ర్జరలోకేశ్వరుఁ డంతవజ్రముగొన సై న్యరింపఁగాలేక కా
తరులై యాడనిబొడి రన్యదనుజతస్తోమము ల్మళ్లి ద్రు
ళ్లి రణోత్సేకముతక్కి యింద్రుఁడు బలాళింగూడి యత్యుద్ధతిఁ. 44

చ. నగరముసొచ్చి హేమ లలనా మణి పట్టదుకూలముఖ్యవ
స్తుగణముఁ గొల్లలాడుచును దోడనె యంతిపురంబు సొచ్చిన
న్మృగపతిఁగన్న పద్మినులయేపున నెంతయుదత్తఱించుచుఁ
మగువలు సాలభంజికల మాటున డాఁగిరి కొంద ఱుత్తరిఁ. 45

సీ. గమనించుచో మ్రోయు కటకము ల్కీలూడ్వమలుచుట్టుబిగియించుమందగమన
యొకమూల డాఁగిమైచక్కచక్ల ల్పరికించి కలఁగిపయ్యెద మేనుఁ గప్పవెఱది
తొట్రిలు భయమునఁ ద్రోవఁగానఁగలేక నివ్వెఱపాటుతో నిలుచుకైలత
గాళ్లు కుప్పవడంగఁ గదలఁజాలక యట్టె నిడిముసుంగిడి శయనించుచెలువ

తే. యుదిరికంబంబు మఱుఁగున నొదుఁగురమణి
డాఁగఁబోయి సముఖంబు డాయుతరుణి
స్వీయు లంచును బరులను వేడు కలికిఁ
గలసి యంతఃపురంబు శిక్షాకుపడియె. 46

చ. అదరున నిల్లుసొచ్చి యమ్మృత్యుశత్రునుఁ డొక్కఁడు దల్పుమూల యం
దొదిఁగినఁ దన్ను నీడ్వఁ బద యూరకె పచ్చెద నంచు నాలుగే
న్పదములు వెంటఁబోయి కలపంబిదె తెచ్చెద నుండుమంచుఁ దా
నదనము చేరి తల్పు గెడసాచె నొకానొకకాంతనేర్పునన్. 47

వ. అప్పుడు. 48

సీ. జిగిమేనియొరలఁ దగునంపజిరలు గొనగోటితాఁకులలోపునూప
వడినొడుగఱచుచో వాలెఱనంటిన మొసపంటివగఁగంటిమురుపు నెఱప
బ్రొమ్మగాయముల రక్తమ్ము గాఢాశ్లిష్ట కుచకుంభలగ్న కుంకుమము దెలుప
నతిరోషశోణంబులగు నేత్రకోణము ల్లీలమై నిద్దురలేమిఁ జాటఁ

తే. జాఱుసికఁదోఁగు చెమ్మట శ్రమముగాఁగ
వీరశృంగారరసములు వియ్యమంద
విజయలక్ష్మీవధూసంగవిశ్రమంబు
లభినయింప నిలింపలోకాధివిభుఁడు. 49

మ. వలచే వజ్రము బొమ్ములో బిగువు గర్వంబుం బ్రమోదంబు మీ
నలలో నవ్వు నొయారముం జెలఁగ నుత్సాహంబుతోఁ బొదమం
జులమంజీరఝళంఝళా ల్వెలయ రక్షోనాథశుద్ధాంతకాం
తల సీఱ్ఱించుచు భీతి దక్కి నలుచెంత ల్మూచుచు న్నుండటన్. 50

మ. కులుకుందంతపు బొమ్మచెక్కడపు బల్కంబంపు మేల్బోదెలం
దళమాసీలపుతాలమూలములపై దార్కొన్ననున్నచ్చపం
జెలదాపించిన కెంపుటట్టికల సందింబొంది రావజ్రగా
శెలఁ జెన్నొనొక గట్టిచప్పరములో రేరాచరాతిన్నియన్. 51

శా. కాంతల్ క్షేమముఁ గోరి సేయు వ్రతసంఘాతంబుచే నంగమ
త్యంతంబుం గృశమయ్యుఁజం ద్రశకలోదారప్రభస్త్రీఱఁగాఁ
జెంతఁ దానవదైత్యరాజ తరుణు ల్సేవింపఁగా నెంతయుం
జింత స్వైందునిశాచరేశ్వరునిరాజీవాక్షి దొడవ్వునన్. 52

తే. తనువిలోకించి సింగంబుఁగనినకరిణి
కరణిఁ దత్తఱమంది మందిరము సొరఁగ
నెందుఁబోయెదవంచుఁ బూర్ణేందువదన
వేణిఁ బట్టిచ్చెఁ గడిసి గీర్వాణవిభుఁడు. 58

చ. తళుకులు గుల్కు బెళ్తుగనుదమ్ముల నక్రమరందబిందునుల్
దొలఁగ మెఱుంగుచన్నొగడదోయి వడంక శిరోజపట్టదా
వలి చెదర స్ఫుజాలతలు వాడ గభోద్ధృత పద్మినీక్రియం
దలఁకె సురారినారి గిరివైరి కరాహృతకేశపాశ యై. 54

తే. దైత్య సామ్రాజ్యలక్ష్మి చందమున నడలు
తరళలోచనఁ దెచ్చి రథంబుమీఁద
నుంచి యమరావతికిఁ జనఁ గాంచినాంగి
మూర్ఛఁ దెప్పిరి యిట్లని మొఱలు వెట్టె. 55

క. ఈయెడ ననుఁ జెఱవెట్టుక, పోయిడి విభుఁ డిందులేమిఁ బురుహూతుం డ
న్యాయము సెన్నకమునుఁగా, రాయనదను నన్నుఁ గావుఁడని మొఱయిడఁగన్. 56

ఉ. గౌరశరీర కాంతితరఁగ ల్జడఁగుంపు ప్రవాళవల్లరి
వారము వల్లకీరవ మవారితనాదముగాఁగ మూర్తమా
తీరధి వైఖరి స్ఫ్రాదయ సీమ సునిష్ఠితనీరజాక్షుఁడై
నారదుఁ జేగుదెంచి సురనాథున కడ్డముసచ్చి యత్తఱిన్. 57

ఉ. ఈనలినాక్షి మొవ్వపై సురేశ్వర నారద మీరెఱుంగరే
దానవసార్వభౌము ననితామణి యాతసి సంగరంబులో
నాని జయించితే సమసె నాతఁడు ఘోరతపంబుచేత న
జ్ఞానివె నొత్తురే తపము సల్పినవార లెఱుంగ వేమియున్. 58

మ. ఇదిగో రేపె తపఃప్రభావమున వాణీశాను మెప్పించి మీ
పదముల్ గైకొన నున్నవాఁడు విబుధ వ్రత్యర్థి సామాన్యుఁడే
త్రిదశాధీశ్వర మీరెఱుంగక మదోద్రేకంబుతో నేఁడు త
త్తుదతీరత్నము నేలతెచ్చి తిటుల నోకింప నంతేసియున్. 59

సీ. కురులు నున్నఁగదువ్వి కొప్పువెట్టైనఁ గాని తోరంపు విరిసరు ల్దురుమఁబోదు
పాలుపొందఁ గుంకుమ బొట్టువెట్టైనఁ గాని ముద్దుగాఁ దిలకంబు దిద్దఁబోదు
పాటిగా నమ్మేనఁ బసుపుపూయఁగ నైనఁ గాని యంచమా కలపమఁ బూయఁబోదు
పతికి నేమముఁగోరి వ్రతముసేయఁగ నైనఁ గాని శృంగారవనివిహారింపఁబోదు

తే. కంటె తాలిబొట్టు కమ్మలు కడియంబు, లూక్కసన్నె మీఁద యొకటిరెండు
వీడియముల నైనఁ గాని విభవముల్ గలిగియు, వల్లకుండు దైత్యపురంధ్రి. 60

క. పరమపతివ్రత యగునీ, కరిగమనమనంబు నొవ్వఁ గాఁదంచిన నీ
దురితం బెంతకుఁజాలదు, సురనాయక నీకురాజ్య సుఖమే దింకన్. 61

క. విక్రమ మని యెంచకు నీ, విక్రమ మక్రమము విడువు మీసతి ననినన్
శుక్రాంతేవాసీనని, శుక్రుఁడు శక్రుండు నలువచూలికి ననియెన్, 62

ఉ. తాపసనాథశేఖర ప్రతాప మటంచును దెచ్చినాఁడనే
గోపనగర్భసీమ నతిఘోర నిశాచరరాజతేజ ము
ద్దీపితమాటఁ జేసి సుమతీమణి పుత్రునిఁ గాంచినప్పుడే
గోపముతోడ వాని శతకోటి హరించెద నంచుఁ దెచ్చితిన్. 63

వ. అనిన సంక్రందనునకు శతానందనందనుం డిట్లనియె. 64

మ. అతినైర్మల్యము గల్గి వైష్ణవకిరీటాలంక్రియాయోగ్య మై
హతదోషంబున వజ్రభేద్యతరమై యష్టాంగయోగాఢ్యమై
యితరాకల్పితరంధ్ర మై సురుచియై యేతన్మహాదైత్యరా
ట్సుతిగర్భాఖ్యఖనిం జనించు శిశువజ్రం బద్రిసిర్భేదనా. 65

క. నీచేసాధ్యుఁడె హరిపూ, జాచతురుఁ డతండు గాన జలజాతముఖి
న్నా చెంత నునిచి బొమ్మన, వాచంయనివరునితోడ వాసవుఁ డనియెన్. 66

మ. తరుణీగర్భసముద్భవుండు హరిభక్తిశ్రేష్ఠకుం డంచు నీ
శ్వర మీరానతి యిచ్చుచు న్నిడిచెదం జంద్రాననం గాని త
ద్వరదోశ్చక్తికి నేఁదలంక బలసూత్రధ్వాననోదారభీ
కరవజ్రంబు కరంబునం గలుగ శంకాలేశముం గల్గునే. 67

క. మంచిది మీరీసతిఁబో, షించుం డని యొప్పగించి సేనలు గొలువ
న్వేంచేసెఁబురికిహరియిట్టుఁ, జంచలలోచనయు మిగుల సంభ్రమ మొదవన్.

తే. చిక్కువడుముంగురులు దీర్చి చెక్కుదోయిఁ
దొలఁకు కన్నీరుఁ బైటఁజేఁ దుడిచికొనుచుఁ
బ్రణుతిసేయ "సుమంగలీ భవ" యటందు
సనఁజ సంభవభవుఁడు దీవెన లొసంగి. 69

తే. బాల చింతిల నేల నీ ప్రాణ విభుఁడు, వరతపశ్చక్తి బ్రహ్మచే వరములంది
లోకపాలుర గెల్చి ముల్లోకములకుఁ, దాన యేలికయాను సత్యంబు నమ్ము. 70

క. నీవిభుఁడు వచ్చునంతకు, నాపనమున నుండు మనుచు నారదముని య
ప్పావనిఁ దోడ్కొని చనియెఁ, దపోవనికి న్నాథు లార్తపోషకులు గదా. 71

చ. వనితయు నాఁటనుండి మునివర్యునకుం బరిచర్యసేయఁ బ
ద్మినయ వివేకసంపదకు వేమఱు మెచ్చి మనంబులోన న
మ్మునిపతి ధర్మమార్గమును ముక్తిలెఁగంగును విష్ణుభక్తియుఁ
దినదినమూనతిచ్చు సుమతీమణి యెంతయు వేడ్కతో వినున్. 72

తే. మునియనుగ్రహమహిమ నేమనఁగవచ్చు, భామగర్భంబులోన నున్న బాలకుండు
హరిమహత్త్వంబుఁ దెలిసితద్ధ్యానమునను, గర్భవేదన నెఱుఁగకగాంచుస్సుఖము.

వ. అంత, 74

తే. దైత్యనాథుని బ్రహ్మరంధ్రంబు పగిలి, భూమ మొక్కటి పొడమె నష్టోకమగుచు
నదియ నిండి యకాండగాఢాంధకార, బంధురత సంఘటించెఁ బ్రపంచమునకు.

తే. వెంటనె తపోగ్ని ఘోరమై వెడలుటయును
శరభు లుడుకెత్తి సురగిరి కరఁగెఁ బుడమి
మంగలంబయ్యె దిక్కులు మూఁడె గృహము
లన్ని యంగార దశనొందె నాఱుణంబ. 76

తే. ఉగ్రతరసప్తజిహ్వాల నూర్ధ్వలోక, దాహమొనరింతు ననురీతిఁ దత్తపోన
లము భువర్లోకమునుమించి యమరనగరి, దగులుకొన్న సుపర్వులు దల్లడిలుచు.

క. వనహవ్యా దవులుకొన్న, న్వినువీథికి నెగురుపక్షివితతులవలె న
య్యనిమిషులందఱు సత్యం, బునకుం జని నలుపపాదముల కానతు లై. 78

మ. దనుజాధీశ తపోనలంబు త్రిజగద్దాహంబుఁ గావింప నెం
దును నిల్వ్వసగాక వచ్చితిమి తోడ్తో వహ్ని వారింపుమా
యన నోర్చు ల్నమకూర్చి తామసము సేయన్నాయమే చేసినం
బునరుద్యోగము సేయఁగావలె జగంబు ల్లల్ల లోకేశ్వరా. 79

తే. ఆనిన జలజాసనము డిగ్గి సనజగర్భుఁ,డంతలో సాది దెచ్చిన యంచతేజి
నెక్కి భృగ్వాదు లయిన యనేక ఋషులు, వెంటరా సత్యలోకంబు వెడలివచ్చి.

సీ. మందరశైలంబునందు నొకానొక కోనలోఁ గానలోఁ గుముఱుగాఁగ
బలసిన వెదురు జొంపముక్రింద దట్టమై పులుచుట్టుకొన్నట్టి పుట్టలోన
నీఁగలు నీమలు మూఁగి మైఁ గలిగిన చర్మంబు రక్తమాంసంబు మెసవ
నెమ్ములఁబింబమై యెప్పటితనినిష్ఠుఁ దప్పక మొగులుచేఁ గప్పఁబడియు

తే. నినుఁడు లోకమ్ములను దపియించు లీల
ఘన తపోనలశిఖల లోకములు వేఁచు
కాశ్యపునిఁ గాంచి విస్మయాక్రాంతుఁ డగుచు
భారతీకాంతుఁ డి ట్లని పలికె నపుడు. 81

సీ. లేలెమ్ము కాశ్యప మేలగు నీకు నీతపము ఫలించు నీతలఁచుగోర్కి
యీయ వచ్చితి వేఁడు మేఁగంటి నీధైర్య మాశయ నద్భుతం బయ్యెమాకు
దేహ మీఁగలుమూఁగిఁ దినిపోవఁ బ్రాణము ల్నల్లగతంబులై నడల నిపుడు
నిట్టితపంబు ము న్నే ఋషివరులు గావింపరు మీఁదఁ గావింపలేరు

తే. జలముగోరక దివ్యవత్సరశతంబు, దనువుభరియింప నెవ్వరి తరము నీకుఁ
జెల్లె గెల్చితి మమ్ముసుస్థిరసమాధిఁ, గోరు కోరినవరము సేకూర్తునీకు. 82

మ. అనుచుం బాణికమండలూదకము దైత్యస్వామిపై సంచె న
త్యనఘోత్సీయ కృపానిరీక్షణసుధా ధారాళ ధారాధ్యమై

తనువెల్లం గడియఁ జగత్త్రితయ సంతానంబు గావింపుమీ
వనుచుం దా నభిషిక్తుఁ జేయుగతి భృగ్వాదుల్ని రీక్షింపఁగన్. 83

ఉ. నీరజశూకమండలు వినిర్గతనిర్మలవారిధార బృం
దారక వైరికుస్థకమునం బడునప్పుడు చూచి నూనిబృం
దారకు లెల్లవిస్మయమున న్మరి నెంచిరి సత్యలోక ని
ర్వారితరై సదాశివ శిరస్థలి వ్రాలిన గంగకైవడిన్. 84

తే. అమృతసేకంబుగలన దైత్యాంగమునను
బలముఁ దేజంబు సౌష్ఠవపాటవములుఁ
గలుగఁజేయుట యరుదె సంకల్పమాత్ర
మునఁ బ్రపంచంబు గల్పించు ప్రౌఢులకును. 85

మ. అతిసంతప్త సువర్ణమా నుదయశైలారూఢబాలప్రభా
పతియో యాజ్య సమిత్సమేధిత బృహద్భానుండో జ్యోతిర్లతా
వృతమో ద్రోణగేంద్రమో యనఁగ నా విర్భూతదేహప్రభా
న్వితుఁడై దైత్యుఁడు పుట్ట వెల్వడి నభోవీథి న్నిరీక్షింపుచున్. 86

తే. అఖలసురమునిసేవ్యుఁడై హంసవాహ, నమునఁ జెలువొందుభారతీనాథుఁగాంచి
పులకలొదవఁ బ్రమోదాశ్రువులు జనింప,నవని సాగిలిమ్రొక్కి యిట్లని సుతించె.

కా. నీవేదైవము ఫీవేసేవ్యుఁడవు నీవేలోకనిర్మాతవు
న్నీవే త్రాతవు నీవె దాతవును నీవే సర్వము న్నీకు వే
ఱొవారెవ్వరు లేరు నాహృదయ మిట్లశ్రాంత మీరీతినిఁ
సేవింపఁ గరుణించి నన్మనుపవే చిద్రూప లోకేశ్వరా. 88

సీ. పరమేష్ఠి నేఁగోరు వరము లన్నియు దయ నిచ్చెదనంటివి యిచ్చెదేని
నీవు సృష్టించిన నిఖలభూతములచే నన్యుచేనైన గేహంబులోన
బయటను భూమిని బగలిట రాత్రిట నరసురాసుర మృగనాగముఖ్య
ఖేచరులచేత నిర్జీవులచేతను నాయింపకుండ జన్యంబులందు

తే. నప్రతిద్వంద్వపౌరుష మఖిలలోక, పాలమహిమంబు సర్వాధిపత్య మొసఁగి
నన్ను మన్నింపుమన్న నన్నలుప యన్ని,వరములొసఁగె ముదంబునవానికపుడు.

క. అమరారిఖరాయుధ భే,ద్యము గాకుండఁగ నొసంగు తనుపన వాణీ
రమణుండు "నఖరాయుధ భే,ద్యము సీతను" వనుచుఁ బలికెఁ దద్దయు వేడ్కన్.

క. అతిదుర్లభ వరములు గో,రితి వన్నియు నిచ్చినాఁడఁ బ్రీతుఁడ వగుచుం
గృతకృత్యుఁడ వని తత్పూ,జితుఁడై యజుఁ డరిగె దివిజ సేవితుఁ డగుచున్. 91

తే. అఖల దిక్పాల లోజంబు లవుచె యాశ్ర,యించి నట్టి లెఱుంగు గాన్పించె సౌర
పటికనార్చిన పదివన్నెపసిఁడిగట్టు, రీతి బిగిఁబూనురక్కసి తేసిమేను. 92

క. ఈకిరణి వరము లన్నియుఁ, జేకొని హర్షించి దైత్యశేఖరుఁ డనుజుఁ
సూకరమై పథియించిన, శ్రీకాంతునిఁ గూల్తునంచుఁ జింతించె మదిన్. 93

తే. నగరమున కేగుదెంచిన నారదమునిఁ, యతనిసతిఁ దెచ్చియిచ్చి ఒలారిచేష్టఁ
దెల్ప నప్పుడె యాజ్ఞాహతి ప్రవృద్ధ, వహ్నిపలె మండె దైత్యవల్లభుండు.

శా. కాసీ వాసవ్రఁ డెందుఁ బోవఁగలఁ డింకం జిక్కె నాచేతిలో
వాని న్వానివధూటిఁ దెచ్చి చెఱపై వంజాలనే లేనిచో
నే నా కశ్యపనందనుండ నె బలా యిసాహసం బెంత ల
క్ష్మీనాథుదులఁ జూడుఁ డింకిటను నాచేఁ భంగపాటొందఁగన్. 95

క. రావిప్రజిత్తి సేనల, రావింపు మటన్న వాఁడు రణజయభేరి
రావాకులిత బ్రహ్మాం,డావళిగా బలముఁ గూర్చ నని కుత్సకుఁడై. 96

సీ. అమరుల గెల్చి మహారాజికుల వ్రాల్చి తుషితుల నొంచి రుద్రుల జయించి
గంధర్వుల నడంచి గరుడుల వారించి వసువుల నడచి భాస్వరులనోడించి
యాదిత్యుల నలంచి యనిలుల శిక్షించి యక్షుల గొట్టి గుహ్యకులఁ బట్టి
విశ్వుల విదళించి విద్యాధరులఁ జించి సాధ్యుల దోలి రాక్షసుల నేలి

తే. యురగులను గింపురుషులఁ గిన్నరులభూత
ములను బితరులను బిశాచములను మనుపు
లను నృపాలుర నోడించి దనుజనాథుఁ
డతుల దోస్శక్తి ముజ్జగం బాక్రమించె. 97

తే. కాలనాభుఁడు మొఱలైన కనకనయన,పుత్త్రుల కొసంగె దిక్పాలపురవరంబు
లమరములకిచ్చెఁ దక్కినయమరనగర,ములునుగొలిచిన దానవేంద్రులకునమఱి. 98

సీ. వేదోక్తపద్ధతి వెలయంగ యాగంబు లలవరించినసోమయాజులకును
బగఱుకు వెన్నిచ్చిపఱపక సంగరక్షోణిఁ గూలినమహాశూరులకును
నన్న దానాంబుదానావ సీదానకన్యాదానములు సేయుననఘులకును
న్యాయంబుదప్పక యఖిలభూప్రజలను రక్షింపనేర్చిన రాజులకును

తే. భారలౌకికఫలమై యవారమహిమ, నాహవశ్లాఘ్యమై యలరుత్రిదివ
మోహవశతంబు గావించి యాక్రమించె, సమరవరజేత పూర్వదేవాధినేత. 99

సీ. పచ్చతాజగతులుఁ బగడంపుగంబము ల్మరకతసోపాన మార్గములును
వైడూర్యవలభులు వజ్రకవాటముల్ గోమేధికోన్నత కుడ్యములును
బుష్యరాగద్వారములుఁ జంద్రకాంతవేదులు నవమాణిక్య తోరణములు
భావచిత్రంబులు బంగారుబొమ్మలు మేలైనముత్యాల మేలుకట్లు

తే. సాంద్రసామ్రాణిధూపవాసనలు వికచ, పారిజాతప్రసూనబంధ్యమాణ
భృంగరవథులు గలసి యొప్పెతు రుధర్మ, బృథులచిరతామణీభద్రపీఠియందు;

సీ. కనకాంగి యపరండి కాళాంజి ధరియింప పొగసుగా మేనక సురటివిసర
శశిరేఖ వలిపెంపు చల్వపావడ వైవ రంభోర్వశులు చామరములు వీవఁ
దారాసరోజాక్షి తాలవృంతముపూనఁ గర్పూరతిలక బొగా లొసంగఁ
జిత్రరేఖ పసిండి చేగిండి భరియింపఁ గ్రతుశుల్కమణి పాదుకలు వహింప

తే. ధాన్యమాలిని నిల్వుటద్దంబు సూప, మంజఘోషాలివేణి సామ్రాణివేయఁ
జంద్రకళ చేరి పాదాంబుజంబు లొత్తఁ, బెద్దగొలువుండె దైతేయభిదురపాణి.

చ. గెలిచితి సర్వదేవతలఁ గేశవుఁ డొక్కఁడు దక్క నాతనిం
గెలిచినఁ గాని యీగెలుపు గెల్చుటగా దదియెట్టు లంటిరేఁ
దొలుతపరాహమై యసుజుఁ ద్రుంచు పెఱుంగరె సూడుదీర్పఁగాఁ
గలుగనిగె ల్పదేల బలగౌరవ మేటికి శౌర్యమేటికిన్. 102

మ. అనుచుం గాలకరాళ కాలహర ఫాలాగ్నిలోలాకులా
శనిలీలాపరిలోలశూలము భుజాగ్రస్థానిఁ గ్రాలన్మహా
జనలోకంబుల వారుసూచి వలసల్సాగం దపోవాసు లొ
య్యనఁ గేల్మోడ్పఁగ సత్యథాములు జయం బొనంచు దీవింపఁగన్. 103

మ. బల మెల్లన్వనుచిక్క నొక్కరుఁడు శుంభద్బాహుదర్పంబునం
దలుపు ల్వీడఁగఁ దన్ని రథ్యగణముం దట్టించి వైకుంఠవా
సులు చెల్లాచెదరై కలంగఁ బురముం జొత్తెంచు దైతేయరా
డ్దిలకంబుం గని విష్ణుసైన్యము మదోద్రేకంబుతోఁ దాఁకినన్. 104

సీ. ఇల తొక్కముక్కాడ నీయకుండిన మోము దెల్లగాఁ జనెఁ బతీవల్లభుండు
బిఱబిఱఁ ద్రిప్పివైచినశూల మసిఁబోవఁ దొలఁకుపేదుకఁ సునందుండు దొలఁగె
నడిచంబుచే రేకుమడఁగఁ గొట్టిన వికాసముదక్కి కడుస్రుక్కి జరిగెఁ గుముదుఁ
డదరింప నల్వంక పెదరుసేనలతోడ నరిగె విష్వక్సేనుఁ డదటుమాని

తే. సింహనాదంబు చేసినఁ జేవదక్కి, పుప్పరంతాది హరిబలంబులు దలంక
నాకచరవైరి దైత్యారినగరు సొచ్చి, విమలమణిమయకిటీ్యంతరములు దాఁటి.

తే. కళుకువిడికెంపురవల చెక్కడపుమేడ, వలపట నెసంగు శృంగారవనములోనఁ
బచ్చపీరుసరాలచే మెచ్చుగులుకు, చిలువతావుల కెందమ్మి కొలనియెదుట.

సీ. నీలంపుతూల కీస్నెరపారిమగతాల యుగ్గుచప్పరముల నిగ్గులీన
జాళువా పడుకీంట చలువ తూజగతీలై గెందమ్మినెత్తావి చందురాల
పచ్చతాతళుకు చప్పరకోళ్ళసకినెల మంచంబుపై నీవిమ్రానికమ్మ
విరిశయ్యనా నంచగరులతెమ్మెర గ్రోలి పఱపైనచిల్వరా పటుపువైని

తే. ఒనసికుబునంబు చలువదుప్పటి వసించి, వేతలాడలనొరఁగి నవీనభోగ
రత్నకాంతులు వెలుగంగ రాణివాసు, సతుల సేవలపొక్కు శ్రీపతినిగాంచి. 107

శా. బొరా వైభవ మింతగోరియును నేలా ముష్కిహిరణ్యాక్షుతో
బోరన్వచ్చితి రాకయుండినను నీభోగంబు నిత్యంబుగా
దా రాజీవదళాక్ష నన్ గొలిచినం దాళంగదా యింక నీ
శూరత్వం బెఱిఁగించు పాఱకు మటంచున్ గేలిగావించుచున్. 108

శా. ఈలాశూలముఁ గేలఁబూని లయకాలేశానుచందంబున
న్రా లఱిఁచి రమామనోహరుఁడు దూరంబందె నేనింక నీ
వేళ నీస్వనిజయింపరాదు పఱవన్వెన్నంటుఁ దోఁబ్రాణముల్
గాలుండుంబలె నేమిసేయుదు నిఁక న్గాలోచితం బెట్టిదో. 109

మ. అని మాయావిజనంబులోపల ఘనుండౌ శౌరి చింతించుచుం
దనలోనుండెడు వానిఁ గన్గొనఁడు ప్రత్యక్షంబు నేగాని యీ
తనినిశ్వాసములందునందు ననుచుం దోసిల్చె సర్వాత్మకుం
డనపాయస్థితి సూక్ష్మరూపుఁడయి స్వీయాకారము న్వాటుచున్. 110

ఉ. అంతటఁ జేరవచ్చి దనుజాధిపుఁ డొయ్యన శేషశయ్య శ్రీ
కాంతునిఁ గాన కయ్యెడలఁ గన్గొని మూలవడంకుచున్న శ్రీ
కాంతనుభూమినీళలను గఱగొని మీ రెరు వేసురాను మీ
కాంతునిఁ జూపుమన్న నలకామిను లన్న యెఱుంగ మంచనన్. 111

చ. యెఱుఁగక యెందుఁబోవు మఱి యీభువనంబులయందు డాఁగిన
న్వెఱచి అవంగఁ దెచ్చి తెగవ్రేయక పోనె హిరణ్యుఁడంచుఁ
జెచ్చెర నలుమూలలం దుపరిభీమను మంచమ్ముక్రిందఁ జూచి ని
వ్వెఱి వెలివెళ్లినో యనుచు వెల్వడె నిందును నందుఁజూడఁగన్. 112

సీ. శంఖచక్రంబులు నడలించువారును వైజయంతిని దీసివైచువారుఁ
గనకాంబరంబులు గడనుంచువారును మకరకుండలములు మాటువారుఁ
గరములు రెండువెన్కకు డాచువారును గరిమను దెలిచల్వ గప్పువారు
ధవళాబ్జలోచనద్వయి మూయువారును దమగుడాకేశంబు లీముడువారుఁ
తే. గదియవచ్చిన శ్రీవత్సకౌస్తుభములు, నిందిరయు లే దురంబున నిదిగోఁజూడు
మేను విష్ణుండఁ గానంచు నిందునందుఁ, జెదరి సారూప్యధరులు దప్పించుకొనఁగ.

మ. నగుచుం బట్టణమంతయు న్వెదకి నానాలోకము ల్వారిధు
ల్నగము ల్నిమ్నగము ల్పురంబులు నరణ్యంబు ల్మహాద్వీపముల్
మృగముల్ బక్షులు గోగణంబులును భూమీదేవతాయోగిప
న్నగదేవర్షిగణంబులు న్వెదకి కానఁ లేక విభ్రాంతుఁడై. 114

మ. అనిశంబు న్వెదకంగ సాగితిని బ్రహ్మాండంబులో నేనుజూ
డనిచోఁబొక్కఁడుగాన, నెట్టియెడఁ దా డాఁగెనుస్మరుఁడుండుఁడాఁ.

గినఁ గన్నట్టుండె భానుపుత్ర పురికేగఁ బోనని వైరినొ
చ్చిన మీఁదం బగచెల్లునే యని మదిం జింతించి నిశ్చింతుఁడై. 115

చ. సనకసనందనాదిమునిచంద్రు లెదుర్కొని స్తోత్ర "స్వస్తి తే
దనుజవరేణ్య" యన్న విని తాపసులార జనార్దనుండు నొ
చ్చెను ననుఁగొల్వుఁ డింకిటను జింతితమిచ్చెద నా నతండువో
యిన మతినీవె కాక యిఁక నెవ్వరటంచు మునీంద్ర లేగినన్. 116

చ. సకలసుపర్వవేణువుల శాంతశిలీముఖధార ద్రుంచి త
త్ప్రకటతకీర్తి మా క్తికవితానము దిక్కులనుంచి యిట్టు లా
త్మకులము వృద్ధిబొందఁగ నుదారభుజాబల మొప్పఁగా హిర
ణ్యకశిపుఁ డేలెఁ స్వర్గము సురాహితదుర్గము గాఁగ నయ్యెడన్. 117

మ. దిగధీశానకిరీటకీలితమణు ల్లెప్పించి జంభాత్మజా
మృగశాబాక్షికిఁ గిల్కుటంబియలు సేయించె న్మచిభామినిఁ
దిగువండయ్యెఁ బదంబు లొత్త నిజపత్నీ వారితోద్ధత్యుఁడై
పగలంబొందియు సాధ్వి లన్యులను నొవ్వంజూడ రెప్పట్టునన్. 118

సీ. క్రతువ్రలందు "హిరణ్య కశిపవే స్వాహా" యటంచు వేల్తురు సోమయాజులెల్ల
హవవాదులను "హిరణ్యకశిపుప్రీత్యర్థ"మనుచు సంకల్పింతు రవనిసురలు
నమ్రులఁ గని "హిరణ్యకశిపు రక్షితు తాన్వ"మని దీవించు సజ్జనము
"కరుణాలయ హిరణ్యకశిపో ప్రసీదమే" యనుచుఁ బ్రార్థించు నానార్థిగణము

తే. దనుభఁజించిన స్వర్గపదంబొసంగుఁ, గొలువకుండిన రౌరవములను ద్రోయు
బ్రహ్మదీవింపఁజను దెంచుఁ బ్రత్యహంబు, హరు తెరుపుఁబోఁడుభిక్షకుఁడగుటనసుర.

తే. లచ్చికడకంట వాణినాల్కను వసింప, గిరిజఁ జెఱవట్టకుండునే సురవిరోధి
యర్ధతనువంగనయుఁగడమర్ధతనువు, పురుషుఁడైకన్నడ జొగుప్ప వొడమెఁ గాక.

సీ. వాన లేదనరాదు వడిఁ బట్టిమెప్పించి పర్జన్యుఁజబుకులపాలు సేయుఁ
దలనొప్పి యనరాదు ధరలోన నెవ్వారు వితతిచికట్టించు నశ్వినుల నొకటఁ
జిమిడెనం చనరాదు శిఖవట్టి యీడ్చి యగ్నిని నీళ్ళవైచి త్రోక్కింపఁబంచు
నపమృత్యు వనఁగరా దాగ్రహవ్యగ్రుఁడై శమనుని యుసుఱుగాలమున వైదుఁ

తే. గడమ కిన్నరగంధర్వఖచరసిద్ధ, సాధ్యపన్నగయక్షనిర్జరులఁ జిటుకు
మన్న నడ్డముపట్టించు ననురవిభుఁడు, చండశాసనుఁ డగుట నుద్దండుఁ డగుచు.

సీ. జలకేళిఁ దేలు నచ్చరసెచ్చెలుఁ తోన గగనగంగాతరంగములలోన
వనవిహారము సల్పు వయసునేల్పులజవ రాండ్రతో నందనాభ్యంతరమున
వాహ్యాళి వెడలు నిర్వంక జేజెలు పావడలూన నుషై చ్చశ్శ్రీవంబు నెక్కి
పురపీథి నే లేఁచుఁ బరిచారయకాంతీ ముందటనుంచి మైరావణంబుమీఁద

తే. మేరుశైలాసరోహణధారుణీధ్ర, ములనువిహరించు గంధర్వ జలజముఖులఁ
భోగిధలనుగూడి పుష్పశారూఢుఁ డగుచు, దిలిసుతుఁ డెందు నప్రతిహతనిరూఢి.

సీ. నారద స్తుతిఁగూర్చు నేరవు నీపు లెమ్మని వీణె టింగుటింగునను మీటు
శిఖ హవిర్భాగ మిచ్చిన మెసంగుచుఁ జప్పనున్న ది యనుచుఁ బై నుమియవచ్చు
జేరి యాశీర్వదించినస ప్తఋషుల గ్రక్కునఁ బల్లకిం బట్టుఁడనుచుఁ బరరు
స్త్రీలుగా నంచఱ సృష్టింప నైతి రంచును నుపథాతలఁ జూచి కెలయు

తే. మఱియు నేమైనఁ దబ్బిబ్బుమాటలాడు, నంగ మెఱుఁగకకొల్వుండునసురవిభుఁడు
గంధగజగామినీముఖకమలగంధ, మహితగంధోత్తమూపాన మత్తుఁ డగుచు.

ఉ. నీచెలువంబు నీసొగసు నీసరసోక్తులు నీవిలాసము
ల్నీ చతురత్వ మింతయిన నిర్జరభర్తకు నేది యాయెలే
చూచితి మెందులేదు వెఱచూపులె యెక్కువటంచుఁ దక్కి దో
షాచరుమేనుబొంగ వెలచానలు గూడుదు రిచ్చకంబునన్ 124

సీ. ఎచట నెవ్వరుఘోర సచటనే వర్షించు బడుగింపలనె పండు బుడమినిండ
నంతగా నెండగాయకయుండు భానుండు కళలువేల్పుల కీయఁదలఁకు శశియు
రత్నాకరుండు నీరముఁజేర్చు రత్నము ల్వలిలెమ్మెరలు వచ్చు బలసినపుడుఁ
గల్పకాదులు ముజ్జగముల కిష్టములిచ్చుఁ బొకంబు దప్పఁగాఁ బ్రబలఁ డగ్ని

తే. దుష్టమృగబాధ లపమృత్యుదోషములును
గలుగ వతఁడేలు మూఁడులోకములలోన
ధర్మమునఁ గాదు వానిహస్తమున నున్న
ధర్మమునఁగాని మేదినీధవ వరేణ్య. 125

క. సురథానియేల రక్కసి, సురథానీలీల నముచి సూచనముఖ్యు
ల్దరిదా పెఱుఁగక మేరువు, దరిదాపున గూడి యిగులఁ బహతహాపడుచున్. 126

మ. హరిసర్వాత్మక లోకరక్షక రమాభ్యర్థిత సరోజాక్ష కా
తరు లన్నము వయాఁవిలోకనములఁ బర్యంచి రక్షింపవే
యరి శిక్షింపవె యంచు నిద్దురయు నాహారంబు లే కెప్పుడు
న్నాఁ వెట్ట న్వీని యభ్రరూపహరి యంభోవాహతీవ్రధ్వనిన్. 127

ఉ. నిష్ఠురతా తపం బధిక నిష్ఠితనృత్తి ఘటించి దేవతా
జ్యేష్ఠునివల్ల దైత్యపతి శ్రేష్ఠవరంబులు గాంచి సర్వభూ
యిష్ఠమహాబలిష్ఠుఁడయి యెల్లనరిష్ఠుల మేఘవాహన
ప్రకృష్టకనిష్ఠులం గెలిచి బాధలఁ బెట్టు లఘిష్ఠబుద్ధియై. 128

చ. ఎఱుఁగుదు నైన వాని హరియించుటకుఁ గ సమయంబుగాదు ముం
దఱ నిఁకనాకు భక్తుఁడని నందనుబాధలఁ బెట్టినప్పుడే

నతిముతో దైత్యవల్లభుని నంతకుఁజేర్చెద నిక్కమింతలో
వెఱవకుఁడన్న వేడ్క వినునీథికి మ్రొక్కుచుఁ బోయి రంతటన్. 179

సీ. ప్రత్యర్థిసురరాజ భయములతోఁగూడఁ దళుకులేఁజెక్కులు పలుచఁబారె
మనుజాశనీముఖ మలినమూచకమునై కుచచూచుకంబులఁ గూడె నల్పు
వనజాక్షి భక్తివృద్ధినివర్ణనంబయి యనవరతంబు మధ్యంబు బలిసె
ఖలకృత్యములు మందగతిఁ గాంచుననురీతి సమదేభయానంబు జడనుపడియెఁ
తే. బతి హరిద్వేషి యితని సంగతి గొఱంత
యనుక్రమంబున రతివాంఛ యలతి యయ్యె
గర్భ తేజం బనంగ నంగంబు మెఱసె
దివ్యదౌహృదవతికి దైతేయ సతికి. 180

తే. ఆగమపురాణములు విను ననుదినంబు, నంబుజోదరు భావించు నాత్మలోనఁ
బ్రాణసఖులకు ధర్మమార్గములు దెలుపు, జలజలోచన యాపన్నసత్త్వయగుట.

క. ప్రొద్దులనెల నంతట నమ్ముద్దియ యనవద్యలగ్నమున మేనిజిగిం
బ్రొద్దులనెల గెలుపఁగనగు, ముద్దుకుమారకునిఁ గనియె మోదము మీఱన్.

తే. తనయలాభంబునకుఁ బ్రమోదంబుఁ గాంచి, కనకకశిపుఁ డొసంగెను గనకకశిపు
ముఖ్యనస్తులు భూదేవముఖ్యులకును, జెఱులువిడిపించె జేజేలచిగురుఁబోండ్లఁ.

క. జనకుని తొలుతటి పుణ్యం,బున వగసుతుఁ డొదవుగనుక పూర్వపుజన్మం
బున హరిగొలిచిన పుణ్యమె, తనయుండై పుట్టెనపుడు దైత్యేంద్రునకున్. 184

తే. ఆటులుఁ గాకున్నఁ బ్రభవించునపుడె జ్ఞాన
భక్తివై రాగ్యములతోడఁ బ్రభవ మొందు
బాలకుల వింటిమే భూమిపాలతిలక
చెప్పఁ బ్రహ్లాదు చిత్తశుద్ధి. 185

తే. ఎందు విందునొ గోవిందనింద దైత్య, మందిరమునందు ననుశంక డెందమంద
రెండుచేతుల గట్టిగా రెండుచెవులు, మూసికొనిపుట్టె దైతేయ ముఖ్యసుతుఁడు.

మ. జననీగర్భ సముద్భవంబయిన విజ్ఞానంబు దీవంబురీ
తిని శూర్పానిలసంగతిం బొలియ I సెందేనిలోకవ్రజం
బునకుం దైత్యకుమారు జ్ఞాన మటులం బోకెంతయున్ రూఢమౌ
టను దావానల లీలనించె నరిషడ్వర్గాటవుల్ మ్రగ్గఁగన్. 187

తే. అంధకార నిరాకరణాభిరామ
కిరణములతోడ నుదయించు నరుణకరణిఁ
బ్రశ్రితా జ్ఞానహరణ కారణము లైన
యమల గుణములతోఁ బుట్టె ననురసుతుఁడు. 188

---

1 సెందే సర్వజీవ వ్రజం.

మ. భళిరా నేఁడు ప్రసంగ సంగతులచేఁ బ్రహ్లాదుఁ గీర్తింపఁగాఁ
గలిగెఁ జిహ్నపవిత్రమయ్యె వినుపక్కాణింతుఁ దద్బాల్యచే
ష్టలు భక్తి న్వినువారి కందఱికి విజ్ఞానంబు వైరాగ్యముఁ
జలజాతేక్షణభక్తియుం గలుగు నాశ్చర్యంబుగా భూవరా. 139

తే. డోలికాకేళి సల్పెడువేళ నుపరి, భాగమణిగుచ్ఛమునను దీపంబునందు
దృష్టినిల్పఁడు హృదయదేదీప్యమాన, పరమహంసత్వమును మదిఁ బడిల మగుట.

ఉ. వూని కడానిడోలికను బొత్తులలోఁ బవళించియుఁ హరి
ధ్యానపరాయణుండు ప్రమదాశ్రులు వూనఁగఁ జూచి నెచ్చెలు
ల్దేనియమోవిపై నగరుదేరెడు గం డడియంట నేల యెం
తేనియ విస్మయంబని గణింతురు కాంతురు మాటిమాటికిన్. 141

క. పొత్తులలోఁ బవళించిన, యత్తఱినూరుపులు నిలువ నంతర్దృష్టిం
జిత్తము హరిహత్తించిన, యత్తముఁ గనుఁగొన్న దాదు లుంకుదురుమదిన్.

తే. అమ్మ బువ్వాబెట్టు మనఁ డొకనాఁడైనఁ, గన్నతల్లి వైడిగిన్నెలోనఁ
బాలు నన్నమిడిన బత్తిలోఁ గృష్ణార్పి, తంబుచేసి మెసవు దైత్యసుతుఁడు. 143

క. రారా ననుఁగనుతండ్రీ, రారా నాముద్దులయ్య రారా యనుచుం
గూరిమిని దల్లిపిలిచినఁ, జేరంగాఁబోఁడు విష్ణు చింతాపరుఁడై. 144

తే. జనని తోనుండి యిదిగొ నాస్వామి వచ్చె, ననుచు డిగ్గనలేచిసాష్టాంగమెఱఁగి
దేవ రఱింపు మంచు నుతించువాఁడు, గాన మొనరించునేఁడుచుఁ గానకున్న.

మ. జనకుం డయ్యలు విద్దె మేది యనఁ గృష్ణా రామ గోవిందయం
చు నటించుం గరతాళవైఖరులతో జోడుండియ ల్లోయ్యఁ జ
క్కనిలేఁ జెక్కుల మద్దికాయలరుచుల్ గన్పట్ట బాలేందుఁ బో
లినఫాలంబున రావిరేక గదలఁ లీలావిలాసంబులన్. 146

స. ఇవ్విధంబున దినదినప్రవర్ధమాన దానవాహిత పదారవిందా నూనధ్యానామృ
తపానంబున దరీదృశ్యమాన ప్రపంచ మంతయు మఱచి విదళిత దేహాభిమానుం
డగుచు నున్నత్తుని లెఱుంగున స్వేచ్ఛాలబ్ధాకాశాచ్ఛాదనుం డగుచు నితరకృ
త్యంబు లుడిగి యాత్మాయత్తచిత్తంబున నవధూతవృత్తిని వర్తిల్లుపుత్రునిం
గని తద్విజనకుండగు కనకకశిపుఁడు చింతాక్రాంతుఁ డగుచు శుక్రకుమారు
లగుచండామార్కులం బిలిపించి యిట్లనియె. 147

క. మునిపుత్రులార నాతన, యునిఁ గంటిరె వీనికేమి యున్మాదంబో
ఘనమగు భూతము పట్టెనో, వినిపింపుఁడు వీనిమహిమ వింత యటన్నన్. 148

క. దానవనాయక చదివినఁ, గాని వివేకంబు రాదు గావున మేమే
వీనిఁ జదివించి మతిగల, వానిం జేసెద మటందు వారు దదాజ్ఞన్. 149

వ. ఒక్కసుముహూర్తంబున దైత్యేశ్వరుతనూజాతుని మంగళస్నాతునిం గలశోత
పరిధానసమేతునిం గలశోత్తరమణీయమణిభూషణాన్వితునిం గావించి యనే
కశతసహస్ర దైత్య దానవ రక్షోఽసుర కుమారవర్గంబుతో బహువిధతూర్య
నినాదఘోషంబులుం బోరుకలంగ రత్నఖచితకనకపుండపాభ్యంతరంబున సకలసు రా
సురబలకలకలంబులు సెలంగ విఘ్నేశ్వరపూజామహోత్సవం బొనరించి 150

ఆ. మానిపుత్రు "లోన్నమశ్శివాయ"యటంచుఁ, బసిఁడిపల్లికమునఁ బొసఁగ వ్రాసి
యుచ్చరించుమనిన నోం "నమోనారాయ, ణాయ"యనియెదైత్యనందనుండు.

క. అనిన నాతీయుం జదివిరి, చినయట్లసె చదువ లెస్స శిక్షింపకచె
ప్పినరీతిఁజదువఁడనిగృహ, మునకుం దోడ్తెచ్చి శుక్రపుత్రకు లచటన్. 152

క. చదివించిరి మునుపటివోలె, జదివిన మాతాడ నీకుఁజనునే మాతో
నిదియేమి యనిన మాధవ, పదభక్తుం డసియె నిగుఁలఁ బ్రాపీణ్యమునన్. 153

ఆ. ఆజహశాశి సేవ్యుఁ డఖిలలోకేశ్వరుఁ, డచ్యుతుండు గలుగ నన్యదేవ
భజనమేల యనుచుఁ బలికితి మాతోడ, మాఅనులకు నేను మానులార. 154

మ. అనిన న్నీకిది బుద్ధిగాదు చదువేంద్రాతి వర్ణింపఁగాఁ
జనునే యాఁచదువింతయైన వినిన న్నైరించునే నేడునీ
జనకుం డాహరిఁ జెప్పనంచు శ్రుతులు న్మాస్త్రంబులు [1]న్గాల్పఁగా
గనవే మానుము వైరిపక్ష మిదియింకన్ దైత్య రాజార్భకా. 156

క. అనుచు బుద్ధులు సెప్పుచు నహరహంబు, నీతిశాస్త్రంబు లెఱిఁగింప నీరజాక్ష
చరణవిన్యస్తచిత్తుఁడై చదివె జ్ఞాని, కర్మమొనరించుగతి ఫలాకాంక్షలేక. 156

తే. దానవేశ్వరుఁ డాకనాఁడు తనయుచదువు, వినవలయునంచుఁబల్కించి వినుతుఁడైన
వాని నక్కునఁ జేర్చి భావంబు సెలఁగఁ, గనకసీతికనుంచియిట్లనుచుఁబల్కె. 157

తే. నీవు చనివినచదువులో నికరమైన, పద్యమొక్కటి చదివి యేర్పాటుగాఁగ
నర్థ మెఱిఁగింపుమనినఁ బ్రహ్లాదుఁడనియెఁ, దండ్రివినిపింతువినుముచిత్తంబునిలిఁ

క. కడివేడు పెరుఁగుఁబిలికి ప, ట్టెడునవనీతంబు గాంచు దీవిని నేఁ
డుడు వేదశాస్త్రములలోఁ, బడసితి నొకసార మధురపాలక వినుమీ. 159

క. అన సారమెఱుఁగనేర్చితె, తనయా యని చుంచుదువ్వి తద్దయుఁ బ్రేవం
బునసేర్చి సారాంశము, వినిపింపు మటన్న దైత్యవిభునకు ననియెన్. 160

క. శారీరకాంతివిజితమ, సారము భక్త్యావనైకచాతుర్యదయా
సారము ఖలభీకరభుజ, సారము హరితత్త్వ మొకటి సారము తండ్రీ. 161

మ. చలచిత్తాంచలచంచలంబయిన సంసారంబుసారంబుగాఁ
దలపంజాలితప్పి సేయుటను గాంతాపుత్రసంమోహశ్రీం

---

1 న్గాల్పఁగా.

ఖలి కాష్ఠంబ్వ నిబద్ధులై గృహమహాకాశాని రోధాక్షినా
కులు లోహారు హరీయటంచు విభు నాక్రోశింప మోక్షం బగున్. 162

సీ. అన్నమాట చెవినాట నాగ్రహవ్యగ్రుడై యమరనాయకుడు శిక్రాత్ముజులను
గనుఁగొని యాచార్య తనయు లంచును మిమ్ముఁ జాల నెమ్మదినమ్మి బాలకునకు
నీతిశాస్త్రము దెల్పి సిపుణునిఁ గావింపుఁ డని వేఁడుకొనిన మీరటులుసేయు
వారమంచును నాకుమారుఁ దోడ్కొనిపోయి వ్రతిపత్తనుతులై న ప్రల్లదములు

తే. గఱపితి రెయంచు మిగుల మార్ఖ్యంబుతోడ, నసిజరీలనదూసి దైత్యాధినేత
బ్రాహ్మణుల ప్రేయఁబూనఁ జేపట్టి పట్టి, గిట్టతన ముట్టిపడ నిట్లు దెలిపె నవుడు.

తే. ఎవ్వఁడు వసించు జనములహృదయతటుల, నట్టివిష్ణుండు శిఖుకుఁ డఖలమునకు
నసురనాయకు యాపరమాత్మ దక్క, నెవ్వ రెవ్వరిచే సాధ్యు లెన్న నసిన. 164

తే. జగదధీశుండ నైన నాసమ్ముఖమున, వేఱె యొక్కని విష్ణుండు విష్ణుఁ డనుచు
మాటిమాటికిఁ బలిపెద వోటలేక, విష్ణుఁ డన నెవ్వఁడోరి వివేకహీన. 165

తే. అరయ నెవ్వఁడు చిద్రూపుఁ డగుచు వెలయు
జగము లెవ్వనిచేఁ గల్గు నంతతంబు
విశ్వ మెవ్వనిరూపమై వెలయు చుండు
నతఁడు విష్ణుండు పరమేశుఁ డతఁడు తండ్రి. 166

క. ఓరి శరీర మొల్లవొ, యేరా పరమేశ్వరుండు నేనుండఁగ నె
వ్వారిం బరమేశ్వరుఁ డని, సారెకుఁ బలికెదవు బుద్ధి సాలదొ నీకున్. 167

తే. ప్రజలకును నీకు నాకును బ్రహ్మమైన, యట్టి విష్ణుండు పరమేశుఁ డతఁడె ధాత
యాతఁడె విధాత యీరకె యలుగనేల, సుప్రసన్నుఁడ వగుము రక్షోవరేణ్య.

క. అతిపాపాత్ముం డెవ్వఁడో, మతిహీనుండైన వీని మది నెలకొనియెఁ
సతతం బటుగావున నీ,గతి దుర్భాషలు పలింపఁ గడఁగెన్బలుచన్. 169

తే. అయ్య వినుమయ్య నాహృదయంబునందె
కాదు నీయందు సకలలోకములయందు
నుండి విష్ణుండు నయ్యె ప్రయోజనములు
దానె గావించు నెవుడు స్వతంత్రుఁ డగుట. 170

క. అనఁబండ్లు గీటి రోషం,బునఁ గన్నెఱ్ఱ చేసి పలలభోజనుఁడు శన
స్తనయుల కొప్పించెం దన,యుని శిఖ యొనర్చ వారియొద్ద నసండున్. 171

తే. మఱయు గొన్నాళ్లు చనిచని మనుజభోజి
మఱల బిలిపించి యెయ్యది మంచిపట్య
మొకటి వినిపింపుమనిన లోకోత్తరుండు
దెలిపె నిటులని పలుకులఁ దేనె లొలుక. 172

తే. తలప నెవ్వానివలనఁ బ్రధానపురుషు,లైరి యెవ్వానివలనఁ జరాచరంబు
గలిగె సర్వనిదానమై వెలయు నెవ్వఁ, డట్టి విష్ణువు సుప్రసన్నాత్ముఁ డగును.

సీ. తుదఁ గెంపుచాయలు దొరయని ధవళాబ్జదళముల గేరు నేత్రములతీరు
గరుడపచ్చవిజాతిగా యంచు నిరసించి మెఱయంగఁజాలు నెమ్మేనిడాలు
కనుబింబమునఁ బద్మకన్యకన్యాయు క్తిఁ బ్రకటించు నీటిమానికముమించు
దనుసీల భూధరంబునకుఁ గైరికదీ ప్తి గలుగఁజూపట్టు బంగారుపట్టు

తే. పాలితాంభశ్చరాదన భద్రకుంజ, రోరుకర నూచనాచారు లూరువులును
బ్రబల నామానసంబునఁ బ్రతిఫలించు, శ్రీమనోహరుఁ డెపుడు రక్షించుఁగాత.

మ. అనిన స్వగ్గునమండి దైత్యపతి యాహా యోరి నేనెంత చె
ప్పిన నీమార్గము మానవైతి వికఁ నీబింకం బడంగింతు నే
నినుఁ బోఁత్తునె యంచు దైత్యభటుల స్వీకీంచి పుత్రుం డటం
చును గొంచించక వీని నొంచుఁ డిపుడంచు స్మద్ర వాలించినన్. 175

శా. ఓపెహాపెహా! యిదియేమియంచు సభలో నున్నట్టి దైత్యాధిపు
ల్హ్లాహాకారమునం గలంగుచును దైత్యస్వామి నేఁ డక్కటా
మోహం బించుకలేక పుత్రునెటుల న్మోత్తించఁ బంచె న్నితృ
ద్రోహం బెటకిఁబేసె వీఁడని దురు క్తు ల్వల్కుచుం జూడఁగన్. 176

తే. ఱుడిగంబులు గావించుచున్న నురలు, విష్ణుభ క్తున కిటువంటి వెత ఘటిల్లె
ననుచుఁ గన్నీరు [1]నించుచు నవనతాస్యు, లగుచు నుండిరి యూను గాదనఁగలేక.

శా. ఆవార్తల్విని గుండె భగ్గురన మూర్ఛాక్రాంతయై తల్లి శో
కావేశంబున హాకుమారక మహోదారా శుభాకారకా
వీ వీపాటున కోర్తువే యనుచు నెంతేఁ దావిలాపింప ద
ద్రావం బంతిపురంబు నిండికొనె నంతం దైత్యు లత్యుద్ధతిన్. 178

తే. పరశుతోమర ముద్గరప్రాస భిండి,వాల శూలాదిసాధనాఢ్యులు లగుచు
వేలసంఖ్యలు పొడువరా వెఱపులేక, నిట్లనుచుఁబల్కె నాదానవేంద్ర సుతుఁడు.

క. మీరాయెడ నాయెడ మీచే, నాయుధము లయందు నిందిరాధిపుఁ డెపుడుం
బాయం డటుగావున మీ, యాయుధములు నన్ను నొంపవని పల్కుటయున్.

సీ. అడిదంబు జళిపించి మెడమీఁద వైచిన నదిఖణిల్లనుచు రెండయ్యె నపుడు
శూలంబు దిగిచి వక్షోవీథిఁ బొడిచిన ముమ్మొన లొక్కట మురిసిపడియె
గదచేత నొక్కఁ డంగంబుబిట్టుగ మోదఁ దుత్తుమురయ్యెఁ దోడ్తోడ నదియు
సింగాణికోలలు చేదినఁ డఱుచుగా నవియెల్ల విఫలంబు లగుచుఁబడియె

తే. మఱియు నేయాయుధంబులమనుజశత్రు, లొప్పిగా వింపఁజూచినయోవ్వఁడయ్యెఁ
గఱకుసానలఁ గెంపుగాఁగలఁగడాని, చికిలియగురీతి మెఱసె బాలకునిమేను.

---

1 గన్నీరు స్రక్కుఁడు.

తే. దనుజనాయకుఁ డంత నందనునిఁగాంచి, బాల యీలీల నూరకె జాలిఁజెంద
నేల యిఁకనైన హరియంచు నెంచకున్న, నభయమిచ్చెదనన్నఁ బ్రహ్లాదుఁ డనియె.
క. తనపేరు దలఁచినంతనె, జననాదిభయంబు లుడుపఁజాలినహరి నా
మనముననుండఁగఁ దండ్రీ, ననుఁ జెందునె యాభయం బనాథుసిభంగిన్. 183
క. నావుడు విని యింకనునీ, కావరమడఁగదె యటంచు ఘనరోషమునన్
దేవారి తఱుకాదుల, రావించి కుమారునిం గఱువఁ బనుచుటయున్. 184
మ. నిజదంష్ట్రాగ్ని సమేధమానవిషవహ్ని జ్వాలికామాలికల్
త్రిజగద్దాహము సేయఁగాఁ గదిసి దైతేయార్భకుం బాదముల్
భుజము ల్పృక్కలు బిక్కలుంగఱచె నా భోగీంద్రము న్నిల్దడన్
భుజగారాతిహయస్మృతి న్మఱచె మేనుం బాలుఁ డాపల్లదియై. 185
క. అతిముఁదొమ్మిదికోటులు, నలువదివేలైనతఱుకాదిమహాయు
ల్కఱకుం గోలవిషములు, దొఱుగఁగనీరీతిఁ గఱచి తూలుచునంతన్. 186
క. పడగలగరత్నంబులు, గడఁబడనొడలుడుక దంష్ట్రకలు పొడిపొడిగాఁ
గడుబాములకున్ లోనై, గడుసరిపాములుదొలంగఁ గడురోషమునన్. 187
మ. దనుజాధీశుఁడు పంప నంతటను దిగ్దంతావళేంద్రంబులం
గొని డీకొల్పిన దద్దజంబులు మదోద్వేగంబునన్ దైత్యపు
త్రుని దుండంబులఁ జుట్టి రాదిగిచి తొడ్తో థాత్రిసైవైచి త
ద్భనవతఱుస్థలిగ్రుమ్ముచో విఱిగె దంతంబు ల్విచిత్రంబుగన్. 188
మ. అంత న్బాలుఁడు దండ్రిఁజూచి దనుజేంద్రాధ్యక్షుకంజే శచీ
కాంతస్ఫారకఠోరవజ్రతులితాకారంబులౌ సర్వది
గ్దంతీంద్రంబుల దంతముల్విఱిగె మద్వక్షంబునం దిట్ట య
త్యంతాంగద్రఢిమక్షహారిస్మరణమాహాత్మ్యంబుగా నెన్నుమీ. 189
మ. అనినం బాలక యేల వ్రేలెదవు పోరా యెంత సీసత్వమం
చును దిగ్దంతులఁ దియ్యగాబసిచి రక్షోవీరులక్ హెచ్చుగా
ననలంబుం దరికొల్పుమంచుఁ బవమానా వీని శోషింపుమీ
వని పంపం దనుజాత్మజుండు శుచియం దారూఢుఁడై యిట్లనున్. 190
సీ. శ్రీమించు గ్రొమ్మావిచిగురు గుంపులు నలుగడఁదోరణంబులు గట్టినట్లు
నిండుపున్నమనాఁటి నెలవిచ్చుచెంగల్వ విరుఁ మేల్కట్టుగావించినట్లు
బాలభానుప్రభం బ్రహసిందు సరుణాబ్జపత్రము ల్పఅువుగాఁ బఱచినట్లు
తావి గల్గిన బంధు జీవప్రసూనము ల్సేసగాఁ దైసఁ వర్షించినట్లు
తే. చుల్లఁగాఁ దోఁచుచున్నది సకలదిశలఁ, బీనపవమాన జాజ్వల్యమానదహన
కీలజాలంబు లౌన్నత్యంబుసీలుకొల్పి, కాలమొనరింప డంకైన దాపవేంద్ర. 191

వ. అనివం దదీయవచన రచనాదోహదధూమస్తోమ పోషితరోషదావడిమాతరు పరిపక్వ ప్రసవపత్రనిచర్మ వర్మనారుణ్యంబున బాలుం గ్రమంగొనుచున్న దను జపాలు న్నిలోకించి భృగునందను లమందమృదుమధురసల్లాపంబుల సంస్తుతించుచు నిట్లనిరి. 192

ఉ. ఏమిటికింతకోప మసురేశ్వర నీసుతుఁ డింతెకాని వీఁ
డేమిపరుండె మున్న ఫలియించెఁ గదా మిముయేల దేవసం
గ్రామమునందె యింక నిటగారణమేమి శమింపఁ జేయుమీ
సామవచోవిశేషముల సాధునొనర్తుము బాలు నిత్తఱిన్. 193

క. నానోపాయంబుల నీ, సూనునకుం బుద్ధిసెప్పి చూచెదమటుగా
దేని హరింతుము మాచెలా, మానలమునఁగృత్య దెచ్చి యద్భుతలీలన్. 194

క. అసికనకకశిపు ననుమత, మున బాలునిఁదోడుకొనుచుఁ బోయిరి గేహం
బునకుఁ శుక్రకుమారులు, సెనరున బద్దేహమునను నెలకొనియతఁడున్. 195

క. గురువులు సెప్పినరీతి, న్నిరతముఁ బఠియించు రాజనీతిని మఱియా
గురువులు లేనియెడ న్వా, లురకు స్వారిభక్తి వత్సలుండై లేలువున్. 196

తే. గురువు సెప్పినచదువెల్లఁగుటిలమనుచు, నెల్లసంసారమును దుఃఖహేతువనుచు
విష్ణుఁడే నేశ్వరుఁ డంచును వివిధగతులఁ, దెలిపి లోఁజేసికొనియెబాలురనుదనకు. 197

తే. ఇటుల బాలుర బోధించు టెటేఁగిఁ గురుఁడు
దనకుఁ జెప్పిన విబుధారి గినుకతోడఁ
దనదువట్టికి విషమిడుఁ డనఁగ వారు
నన్న పానంబులను హాలహలము సిడిరి. 198

ఉ. శ్రీమదనంతయంచు నభిషిక్తముసేసి విషాన్న మెల్ల నెం
తేముదమొప్పఁగా మెసవె ధీరుఁడు దైత్యకుమారుఁ డట్టిచో
నేమివికారముం బొరయఁ డెప్పటికన్నను దృష్టిగాంచె ను
ద్దామహాలాహలం బుదరథామమున స్వసియించె నత్తఱిన్. 199

ఉ. ఆమహిమంబు సూచి దనుజాధిపుఁ డెంతయు భీతచిత్తుఁడై
తామస మేల యింకిటను దైత్యపురోహితులార వీనికిం
కేమిట బుద్ధిరాదు సృజియింపుఁడు కృత్తినటంచుఁ బంప నా
భూమిసురాశను ల్మతిశయ బుద్ధులు చెప్పుచుఁ జేరి బాలకున్. 200

మ. అతిముఖ్యంబు భవత్కులంబు జనకుండన్నం ద్రిలోకేశ్వరుం
డతులైశ్వర్యము వేతె లెల్ల వెలా విష్ణుసేవింపఁగాఁ
బితృసంసేవ సమస్తలోకపతివై పెంపొందరాదే మహా
క్రతువుల్సేసి జగజ్జిగీష గవయే క్రవ్యాదచూడామణీ. 201

మ. అనినం దైత్యసుతుండు భూమిసురులారా వంశము స్తుఖ్యమా
జనకుండుం బతి మూఁడులోకములకున్ ఖ్యాతుండ నే నీతఁ డే
నును సేవించెద గారవంబున ననంతుంగొల్వ వద్దన్న మా
నను నాకుం బురుషార్థ దాయకుఁడు శ్రీనారాయణుం డెమ్మెయిన్. 202

చ. అనవుఁడు శుక్రపుత్రులు దురాగ్రహ మెచ్చుఁగ నోరిదుర్మతీ
యనలభయంబు మాన్పి దనుజాధిపు వేదుక నిన్నుఁదెచ్చి యే
యనువున బుద్ధిచెప్పిన నహంకృతిచే వినలొల్ల వింతలో
ర్చిన దనుజేశ్వరుం డలుగుసృష్టి సృజించెఁ జున్న నవ్వుచున్. 203

క. మీరెవ్వరు రక్షింపఁగ, మీరెవ్వరు శిక్ష సేయ మిమ్మును నన్నుం
గారుణ్యంబున బ్రోవఁగ, శ్రీరమణుం డున్న వాఁడు చింతిం పేలా. 204

తే. అనినఁ బ్రహ్లాదుఁ జూచి బ్రాహ్మణులు మాకు
బుద్ధిచెప్పఁగ వచ్చితె పోరిఁడ యనుచు
నలిగి యభిచార హోమంబు లాచరింప
గృత్యజనియించె హరణైక కృత్య యగుచు. 205

సీ. విరియఁబోసినవల్లె నెండ్రుక ల్లొగులులో గిరిగొను మెఱుఁగుఁదీఁగెల ఘటింప
మస్యపానవిఘూర్ణ మానలోచనములు వినువీథి నంగార వృష్టి గురియ
నాజానులంబివక్షోజతాడనములఁ గులభూధరంబులు గూలఁబడఁగఁ
జరణఘట్టనముల సైరింపఁగాలేక మ్రొగ్గ శేషనితోడ దిగ్గజములు

తే. కహకహార్భటి బ్రహ్మాండ కటముపగుల, నోట నిప్పులు గ్రక్కుచు సాటిలేని
యమటుమీఁదఁగ బ్రహ్లాదుఁడంకరించి, లాఘ వేబూనిచేతికూలమువై చె.

క. వైచిన నదియును నిఖలా, కాచక్రముగాఁగ దాఁకి చక్రిసమేతం
బౌచిన్ని వానిహృదయము, పైచర్మము దూఱలేక భగ్నం బయ్యెన్. 207

తే. అది విలోకించి కృత్తి ప్రాణాత్మ యగుచు
గెరలిహరిభక్తుపైఁ బ్రయోగింపఁ బగుచు
పాపులార యటంచు నాబ్రాహ్మణులను
దవిలి తపియింపుచుసు మ్రింగఁ దఱిమికొనఁగ. 208

క. వెఱపింపఁబోయి వెఱచిన, తెఱఁగున దండహ్యమాన జేహులగుచుఁ జె
చ్చెరఁ బరువిడు విప్రులము, వఱఁగని బ్రహ్లాదుఁడభయు దయుడై వారన్. 209

మ. గరళాహీంద్ర గజాగ్ని వాహములచేఁ గారింపఁగావచ్చిన
ప్పరులన్నైత్రిని గాంతు నేని త్రిజగత్పాలుండ వీవైన నో
హరి సర్వాత్మక విశ్వరూప పరమాత్మా వీరి రక్షింపవే
త్వరగానంచునుతింపఁ గృత్తినసై నంత న్భూసురు ల్వేదుకన్. 210

తే. అర్భకునిఁ జేరి యప్రతిహతబలంబు, నతులితైశ్వర్య పుత్రపౌత్రాభివృద్ధి
ప్రబల వర్ధిల్లు నీవల్ల బ్రతికినార, మనుచు దీవించి పొగడుచు నవనినురులు.

మ. చని యాకృత్తి విధానముం దెలుప నాశ్చర్యంబుతో నప్పుడే
తనయు న్నిర్వ్యాగనంపి దైత్యపతి పుత్రాయుష్టిమాహాత్మ్య మెం
దునుగాన న్మతి నీకుఁ గల్గుటకు మందో మంత్రమో తెల్పుమా
యనఁ బ్రహ్లాదుఁడు దండ్రితోనని యె నయ్యా లేదనం జెల్లునే. 212

సీ. శావత్రయాగ్నిసం స్తంభనం బభ్రాంత మదవదంతశ్శత్రు మారణంబు
కమనీయగుణగణా కర్షణం బాజన్మ సంచితదుష్కృతోచ్చాటనంబు
సజ్జనవశ్య మజ్ఞానభూతనివారణము దుర్విషయ విషనాశనంబు
దుఃఖశోషణము సంతోషవృద్ధికరంబు ముక్తికాంతామణిమోహఘుటిక

తే. మొక్కమంత్రంబు నదియును నొకటిరెండె
యక్షరములు పురశ్చరణాదిబహుళ
యత్నములులేక ఫలియించు నట్టిదెట్టి
దనిన శ్రీహరియను నామ మనుకనాథ. 213

తే. ఔషధంబున నొకవింత యూషధంబు, భక్తితులసీదలంబు శ్రీభర్తపాద
తీర్థమును బానముగఁజేసి దినముసేయ, నేయుదును భవరోగము లీర్ణమంద. 214

మ. అనివల్క న్మతియోజనోన్నతమహాహార్మ్యగ్ర సంస్థాయియూ
దనుజుం డచ్చటనుండి పుత్రకుని గ్రీందంద్రోచినఁ శ్రీహరి
యనుచుఁ వ్రాలెడి విష్ణుభక్తుని రయంబార న్మహీకాంత మె
త్తనిహ స్తంబులు సాచి మెత్తె వెఱగందం జూచువా రయ్యెడన్. 215

క. అందునఁగంసనినందను, చందము గని దైత్యవరుఁడు శంబరుఁ బనుపఁ
బృందారక సందోహా, మందభయప్రదములైన మాయలు వన్నెన్. 216

సీ. వీరదానవకోటి విచ్చుకత్తులతోడఁ బొడుపొడుపొడుమంచుఁ బొదివికొనిన
గల్పాంతకీర్ణ నిర్ఘాతసంఘంబులు పెళపెళపెళమంచుఁ బెటిలిపడిన
నశ్వంకషంబులై యంభోధివీచికల్ ఘళఘళఘళమంచుఁ గప్పుకొనిన
శాకినీభూతపిశాచబేతాళము ల్కహకహకహమంచుఁ గదురుకొనిన

తే. మతియుఁ గోటులసంఖ్యలౌ మాయలెన్ని
గనిన వెఱువక హరిహరి యనుచునుండె
బాలుఁ డవ్వసు శ్రీహరివంపచక్ర
కమలపతివచ్చి మాయాంధకార మణఁచె. 217

మ. మాయలు మాయమైనఁగని మాయురె యంచును శోషకాఖ్యమౌ
ఘాయపు నంపఁగా దితిజవల్లభుఁ డత్తఱి శోషకంబు ద

త్కాయముసొచ్చి శైత్యమును గాఢతరోష్ణము నూప నెమ్మదిం
బాయని చక్రితత్వవన పారణజేసెను బాలుఁ డత్తఱిన్. 218

తే. ఎన్ని బాధలు పెట్టిన నన్ని బాధ, లమ్యుతస్మృతిచేతనే యపనయించి
గురుగృహంబున నెప్పటికరణి సీతి,శాస్త్రమంతయుఁ జదువ నాచార్యసుతుఁడు.

చ. ప్రమదముమీఱ. దజ్జనకుపజ్జకుఁ దోడ్కొనిపోయి దానవో
త్తమ మతిశాలియై చదివె దైత్యగురూదిత సీతులెల్ల నీ
కొమకుఁ డటంచుఁ దెల్ప నయకోవిద రమ్మని చేరఁబిల్చి యం
కము పయినుంచి సీతి వినఁగావలెఁ దెల్పు మటన్న నిట్లనున్. 220

చ. చదివితి నీతి యందు నొకసారములే నది యప్రయోజనం
బది యెటులన్నఁ దెల్పెద హితాహితభేదము దెల్పునందు నీ
హృదయమునందు నాదు మది నెల్లరయందు ముకుందుఁ డుండఁగా
సదమలనీతి నెవ్వరిక శత్రులు మిత్రులు దైత్యవల్లభా. 221

మ. ఇది వ్యామోహక శాస్త్ర మందుల ఫలంబేమున్న నీసీతిసం
పదకు న్నైతుపుగాదు పూర్వజనన ప్రాగర్జకర్మంపుసం
పదకు న్నారణ మెన్న నీతిపరుఁ డాపన్నుండుగా మూర్ఖసం
పదలన్నించుఁగఁ గాంచవే తెలియదే ప్రత్యక్ష మెవ్వారికిన్. 222

సీ. కాముతార్థము లిచ్చు కల్మి గల్గిననేమి దండిశాత్రవులుసై నుండిరేని
దండిశాత్రవకోటి తలలు మెట్టిననేమి భోగపాటవము మైఁ బొదలకున్న
భోగపాటవము మైఁ బొదలియుండిననేమి దేహ మాకల్పంబు దృఢముగామి
దేహమాకల్పంబు దృఢమైనఁదానేమి కల్పాంతరమున భంగంబుగనుట

తే. తలప నివి దుర్లభంబులు గలిగె నేని, యప్రయోజన మూసించి యలయనేల
శాశ్వతానంద పదకాంక్ష సంతతంబు, హరినిగొల్చుట మేలు దైత్యాధినాథ.

మ. అన దంతావళ బృంహితంబు విని శైలాగ్రంబుసైనుండి సై
కొనుసింగంబు తెఱంగుదోఁప బరుషక్రోధానలాభీల లో
చనుఁడై దిగ్గున గద్దెడిగ్గి సుతువక్షఃపీఠి దన్నెం బదం
బున దైత్యేంద్రుఁడు విప్రజిత్తిమొగ లో మూర్ఖల్విలోకింపఁగన్. 224

తే. తన్ని యంతటఁ బోక యద్దానవేంద్రుఁ, డాగ్రహానల శిఖలచే నఖలలోక
దాహ మొనరించుచీతి నుదగ్రుఁ డగుచుఁ, బలికె నిట్లని భీషణభాషణముల. 225

ఆ. ఓయి విప్రజిత్తి యోయి విధుంతుద, బాలు నాగపాశ బద్ధుఁ జేసి
కడలి వైచిరండు గాకున్న వీని మ,నంబె యనుసరించు దైత్యకులము. 226

క. అని పంప నిలింపాహితు, లనుఁగంప యొకింతలేక యాప్రహ్లాదు
న్మున నాగపాశబద్ధుని, నొనరిచి గ్రాహాగ్రహా మహోదధి వైపన్. 227

మ. దితిజాధీశకుమారశేఖరుఁడు మధ్యేవారిధిం గ్రుంకి యం
దతిశక్తిం బొరలంగ వారినిధి వేలాతీతకల్లోల సం
హతుల స్ఫూర్తలమెల్ల నిండిన నిశాంతాధ్వకుఁ డుద్భ్రాంతుఁడై
యతివేగంబున భృత్యులం బిలిచి సాహంకారుఁ డై యిట్లనున్. 228

సీ. తపియింపఁ బోయి తాఁ దపియించె శుచి శోష సేయఁగఁబూని శోషించె గాడ్పు
భేదించు శస్త్రముల్ భిన్నంబులయ్యెను జిలువలు గఱుచ దంష్ట్రికలు వితతిగొఁ
బొడిచిన దిగ్గజంబుల దంతములుప్రీలె మాయలన్నియు మటుమాయలయ్యెఁ
గుఱిఁ జొచ్చిన కాలకూటంబు జీర్ణించఁ గృత్తికృత్యంబు లకృత్యమయ్యెఁ

తే. గాన వీనికి నెందును హానిలేదు, జలధిమధ్యంబులో వైచి శైలతతులు
చైనిఁగట్టింపుఁ డాక్రిందఁబడి సహస్రనర్వములకైనఁ బ్రాణముల్ విడలు జడుఁడు.

క. అని పంప భటులు ప్రహ్లా,దుని జలధిన్వైచి వైని దోడ్తో వెయియో
జనములపట్టు మహా హా,ర్ణవనికాయంబులను గట్టి యరిగిన విడపన్. 230

సీ. పరుష వన్నగపాశ బద్ధుఁడై పాథోధిఁ బడియును దైత్యబాలకుండు
మధ్యాహ్న వేళ నిర్మల మనోజ్ఞాతుఁడై విశ్వప్రపంచంబు విష్ణుఁడనుచు
భావింప నామరూపంబులు నశియించి చిన్మాత్ర మగుచుఁ దోఁచినను దాను
నైక్యమై ''బ్రహ్మహ''మనుబుద్ధి సింధింప నానంద వార్ధిలోఁ బాడుచున్నఁ

తే. దనకుఁ దా వీడై నాగబంధములు వారి, రాశి శోషింపఁ గదలె ధరాతలంబు
నంతఁబ్రహ్లాదుఁ డుపరిబద్ధాద్రిచయము, నేల వడిఁద్రోచి వెలుపలి కేగుదెంచి.

క. గగనాద్యుపలక్షణముల, జగముం గని భేదబుద్ధి జనియించినచో
నగిప్రహ్లాదుఁడనా యని, జగతీశునిఁ బొగడికొనుచు జనకునిఁ జేరెన్. 232

చ. కనుఁగొని విస్మయంబునను గర్వ్యప నందనుఁ డోరిదుర్మతీ
యనలములోన వైచితి మహావిష మిచ్చితి మాయవస్తి తి
ష్ఠనఫణిపాశబంధముల గంధిని ముంచితి నేమిసేసిన
న్మనియెద వింతపోవఁగ రమాపతికైనను శక్తిగల్గునే. 233

వ. అని రూక్షక్షణంబుల నాక్షేపించు రక్షఃకులాధ్యక్షునకుఁ బుండరీకాక్షు భక్తుం
డిట్లనియె. 234

సీ. అతిఘోరతాపత్రయము మాన్పుఘనునకుఁ జిదుగుమంటలఁ జల్లఁజేయు నెంత
మృత్యుభయంబు వారించువైద్యున కపి,ప్రముఖాపమృత్యువు ల్బాపు నెంత
యఖిలప్రపంచమాయ నడంచుమాయావి కిలవైత్యమాయ మాయించు నెంత
విస్తారసంసార విషరాశి దాఁటించు ధీరునకును వార్ధి దేల్చు నెంత

తే. యేలయజ్ఞానమొదవె దైత్యేంద్ర నీకు, విష్ణుచే గానిపను లెల్ల విశ్వమునను
గాననద్దేవుఁగొల్చి మోక్షంబుఁగాంచు,మైహికము తుచ్ఛమంచుఁ బ్రహ్లాదుఁడసిన,

నరసింహావతార దండకము. శ్రీనాథపాదారవిందద్వయారాధనాప్తోదయ బ్రహ్మోదయ నీతీంచి యతీణ రూపోత్తుణుండైయదాతీణ్యవృత్తి స్వహాతుద్రుడై యోరి దుష్పుత్ర పుత్రుండవే నాకు శత్రుండవే కాక లోకైకజైత్రున్మహాగాత్రుగాంగే యనేత్రు న్మృషాహోత్రియై త్రుంచి యీథాత్రిగైకొన్న దుర్భావు డే దేవుడం చుం బ్రశంసించె దాదేవుడెందుండురా మున్ను కంఠీరవా కుంఠశౌర్యంబుతో నల్ల వైకుంఠముంజేరి వైకుంఠసింహీరి యెందెందునుం గాన కేలెంచనా త్రుంచ నాకన్న నాకన్న నాకాదిలోకంబులం దొక్కఁ డున్నాఁడె శిక్షింప రక్షింపనుగా దతుఁడా త్రక్షుఁడైనఁ సహస్రాతుఁడైన స్వచోధ్యక్షుఁడైన న్మదాజ్ఞన్బ్రవర్తింపఁ గాఁ గానవా గానవాచాలతఁ దేవ గంధర్వ కంధర్వ వాణీమణు ల్నన్ను మెప్పిం చఁగాఁ గాంచవే యెంచవేలా యవేలాస్తదీయ ప్రభావంబు భావంబులోనైన నేమాయ సీమాయ దైవంబు సెందుండు దాఁజూపరా చూపఱుగ్గింపనే డిగ్గన న్నుగ్గుగావించెద న్నీవు సిగ్గొందఁ బగ్గాడుకోనేల నీవేళనో బాలకా యూరకే ప్రేలకన్నఁ బరాకన్న నీకన్న చో నేలనున్నాఁడు విన్నాఁడు తన్నాఁడువాక్యంబు లన్నేఁడు నేనాఁడులో లేఁడు దైత్యాళివెన్నాడు మన్నీని నిన్నిట్టె మున్నాడు మన్నీఁడు మున్నాఁడు లేఁడంటివే వాఁడు నిన్నాఁడు కో రాడుగాకయ్య యీకయ్య మేలా శుభశ్రీకి మేలా రమేలామనోహారికి నైర్వారిసంహారికి నౌరికి న్నౌరిక్కవే భక్తికిం జొక్కవే ప్రాజ్యసామ్రాజ్య సంపత్తిచే నిక్కవే కీర్తి బెం పెక్కవే పెక్కువేలేమిఁలించు నబ్జిత్రుంచు పుత్రుండు శ్రీమచ్చరిత్రంబుఁ బెన్న క్కుసుంచెల్వఁ గల్పాంతసంకల్పజాతాహితానల్ప భీమస్వనాకల్ప ఢక్కాడమ త్కార ధిక్కార లీలాచమత్కారహుంకారము ల్ఘోరమై మీఱినోరీదురాత్మా దురాలాపము ల్మానవే రా నవైరానుభావంబొనీకు న్నభావంబొ జీవంబునై లేదొ భావంబు నీకంబుజాతాక్షుసాక్షాద్రిపు న్నాటికిన్నాటికిఁ బోటికిఁ ధూర్తనై కీర్త నల్ సేసెదో దుర్మతీ దుర్మదాంధోటికి న్నేఁటికిఁ న్మామకాస్థాన మధ్యస్థిత స్తంభ గర్భంబునం జూపరా జూపకున్న న్నృపాణంబుచేఁ బ్రాణమున్గొందు నీదేవుఁ డావిష్ణుఁ డేలాగురక్షించునో చూతమంచు న్మహారోషజాజ్వల్య మానేక్షుఁ డయ్యిఁ రణారంభ సంరంభ సంభిన్నజంభారిగంభీరకుంభీంద్రకుంభాగ్ర సం భూత ముక్తావళీగుంభశుంభత్సహోదగ్రమౌ మండలాగ్రంబు చేబూని దిగ్గంధ నాగేంద్రముల్ మ్రొగ్గగా డిగ్గనుం గద్దియండిగ్గి నాలీకనాభాగ్రతఃప్రేషితస్వీయ తేజోవిశేష ప్రభాసూచిరోచిస్స్ఫురద్రత్న పాంచాలికా పాలికా బింబితాశే షరక్షస్సభాస్తార విస్తారి తాత్మీయ గర్భస్థితాబ్జాక్షతాస్తాప్త సరాత్మ కతోష జ్జ్వల త్కాంచన స్తంభముం బూర్వ సంరోపితాశాభ జయ స్తంభ సంభే దనప్రక్రియ న్జించి వ్యాయామ వేళా సునాయాస లీలాక్ష తాఘాత

1 బ్రహ్మడుకోనేల, ప్రజ్ఞ-బగ్గ.

లోలాయిత స్వర్ణశైలాగ్ర సాలాపతత్పుష్పవృష్ట్యా త్మశక్తీ ప్రహృష్టామరో
త్పృష్ట మేధాభవత్తుష్టియా ముష్టిచే వైయసంతో స్థితిల్లుంచు నత్యంత
కల్పాంత దుర్దాంత తంత్యమానానిల శ్రేణి దోధూయమానాభ్ర విభ్రా
జితావభ్ర శుభ్రేతరాభ్రచ్ఛటావిర్భవల్లక్ష్య భోగీంద్రదవ్రేంఖ దుచ్ఛ్వాంఖలా
సంఖ్య పుంఖానుపుంఖోభవద్దీర్ఘసిర్ఘాత నిర్ఘోషము ల్మీతి యత్యుగ్రమై యొక్క
రాపంబుపుట్టెన్ ఖాకారంచు బ్రహ్మాండభాండంబు ప్రీలెన్ ఫణీంద్రుండు సోలెన్
గ్రహశ్రేణిరాలె న్బయోజాతజాతుండు తూలెన్ దిగంతేభము ల్గూలెఁ
బ్రాలేయ శైలాది కుత్కీల ముల్పీలె వారాసులింకెన్ది నేశుండు గ్రుంకెన్మహే
శుండు గొంకెన్ ధరాచక్రమల్లాడె దిగ్భిత్తి కల్బట్టువీడె న్సురేంద్రాదులన్మూర్ఛ
గూడె న్వెలుం గూడనింబొడిచెఁ జీకట్లువై యాడె నానా మహాభూతసంఘంబు
గీపెట్టె విభ్రాన్తులై విప్రజిత్యాది దైత్యప్రకాల్లబ్ధ చక్రాసి కోదండదండాది
నానాయుధోపేతులై జాతసంఘాతులై చెంతకుంజేర నోహెూ భయంబేటికిం
దాళు మంచున్మహాహార్యధైర్యంబు శౌర్యం బవార్యంబుగా దైత్యవర్యుండు
భాస్వద్గదాదండ మసంబుపై జేర్చి రూఢోత్కలం జూడఁగా దాడిత స్తంభ
గర్భంబున న్భగ్గుభగ్గంచుఁ గాలానలజ్వాలిక ల్లక్కుచున్ దిక్కరి శ్రోత్రము
ల్వీల్లఁగా సింహనాదంబు గావించుచుం జండబాహాసహస్రోజ్జ్వలాసితుర ప్రాస
బాణాస కౌమోదకీ శంఖచక్రాది నానాయుధంబు ల్దిగంతస్థులం జిమ్ముచు ఘోర
సంహారవేళా ఫణీంద్రాస్య సాహస్ర జంజన్యమానాగ్ని సంజాతసంకర్షణుండో
మహాకాలుఁడో లేక కాలాగ్నిరుద్రుండో సాక్షాన్మహామృత్యువో యంచు
నూహింపఁగా భక్తజాలాఘ శైలౌఘ విచ్ఛేదనామోఘ లేఖాధినాథాని రేఖా
వళీ చుంకన త్వాదపంకేజ సంకీర్ణహంసావతంస క్రమోత్పాది తాపత్య మత్యా
మహోంగుష్ఠముఖ్యాంగుళీ సంగరంగన్నఖశ్రేణి వీరాభిథాచంద్ర సేనాగ్రణీ
కాహాళీ మోహనిర్వాహ జంఘల్ నరాకారహర్యక్ష పక్ష్మికిడా సూచనో
ద్యాహ సంవర్మితోద్దండ వేదండశుండాయితో రుప్రయంబు న్సవ్యకోయోరు
భాగా చిరాద్బావిరక్తుఁ కులాధ్యక్షవక్షుఁ స్థలాసృక్ప్రవాహైక సంసూచకా
భామినీ మేఖలోద్దామ భాస్వత్కటీరంబు నీరేజజన్మస్ఫుటీకార కాసార గంభీర
నాభీప్రదేశంబు నానాబ్జజాతాండ సంవాసముట్టి ప్రమేయోదరంబున్ బహీ
రూఢ హృద్దాఢరోపస్ఫుర త్కాస్తుభంబు న్మహోదార కాశ్మీరపంకాంక
ముక్తావళీవ్యంజితాగామి దైత్యాంత్రవాళీ మహోరఃస్థలంబు న్మహాబాహు
భోగీంద్రభోగాభ హస్తోజ్జ్వల త్పంచవక్త్రాయ మానాంగుళీ జిహ్వికాజాగ్రదు
గ్రన్నఖాగ్రంబులు న్మాంసలాంసోదయాస్తాచలాగ్ర స్ఫురచ్చంద్రసూర్య ప్రతీ
కాశ నక్రోజ్జ్వలత్కుండలంబు ల్మనుష్యాంగ సింహాగనిర్ణేతృ రేఖా స్ఫురత్కంబు
కంఠంబు సద్వేషదోషాచరాధీశ మోషామణీ రత్నభూషావిశేషావళీ జీర్ణపర్ణ

ప్రపాత ప్రభూత ప్రవాతోగ్ర లోలాధరోష్ఠ ప్రవాళింబు సంవ్యావృతాస్యాఖ్య పాతాళగర్తోద్ధితాహీంద్ర శంకావహ ప్రోచ్చలజ్జిహ్వాయుగ్ దానవద్వేషివిద్వేష ణప్లోష హేమస్ఫుర ద్ధూమకేతూజ్జ్వలజ్వాలికాజాల మోముచ్యమానాస్య శ శ్వత్ప్రసస్రంవృతా శంకిపార్శ్వస్థలస్తాపితశ్వేతదండోల్లసద్దంష్ట్రిక ల్వేషకాకో దరి నాయకాకల్ప శాతోదరీ జన్మహేతుత్తమా భృద్ధరీసోదరీ భూతరీతిస్ఫుర న్నాసికారంధ్రములై వివి సంహారహేమాగ్నికుండాయమానాతులున్నబ్ధకలో కస్తవాకర్ణన స్తబ్ధలీలావహచ్ఛుంకుకర్ణంబులుం దారకామా క్తికశ్రేణికారంధ్ర కృ త్తూచికాగ్రేసరంబు ల్సువక్త్రానలజ్వాలికాదాహశంకాశరస్థాపితామర్త్యథాత్రీ ధరభ్రాంతిక్రుద్దేందుకోటీరముస్తీఉగాగోటినూన్యప్రతీకాశతేజంబుతోడ న్నృ సింహుండు మించ న్నృసింహుస్వలోకించి కించిచ్ఛభయభ్రాంతియు న్లేక నాకారి యత్యద్భుతా లోకుడై లోకమం దేకడం గాన మీజోక యాకార మారార యాకారము న్తానవాకారమా పైని కంఠీరవాస్యంబు సూపట్టె నీపట్టునం బట్టి వాక్యంబు చేపట్టి తా నిట్టిరూపంబునం దిట్టయై పుట్టె గాఁబోలు వైకుంఠుఁ డిం కెట్టువోవచ్చు నం చట్టహాసంబుతోఁ జండ వేపండ శుండాయితోద్దండ దోర్దండ భాస్వద్గదాదండముం ద్రిప్పచుం జేరరాఁగాఁ బతం గేంద్రుఁ డుత్తుంగ రోషంబు వొంగ న్భుజంగంబు లాగించుభంగిన్ నృసింహుండు బాహాసహా స్రంబునం బట్టినం జిక్కి దై తేయుఁ డంచు న్నుపర్వాళి పెల్లార్వఁగా నంత దుర్దాంతదోశ్చక్తి మల్లాడి నిర్ముక్తుడై సాహసోద్యుక్తుడై ఖడ్గఖేటంబులంబూని నీడోద్భవశ్రేణికి న్వాలుశ్యేనంబు చందంబున న్నింగికై చంగునం దాటుచుం గ్రిందికిం దూఁటుచుం బ్రక్కలఁ డాయుచు న్మండలాగ్రంబుచే వ్రేయుచుం బట్ట రాఁ ద్రోయుచుం దిట్టయై పాయుచుం దర్జనల్సేయుచున్ లోకువల్ రోయుచుం జాలఁబోరాడు దై తేయరా డుత్తమంగాంచి యత్యంతరోషంబుతోడన్ నృ సింహుండు గగ్వాంధపూర్వామర గ్రామలోలంబులౌ బాహు లుత్సాహముం జృంభితాస్యాంతరాలోచ్చలజ్జిహ్వా చాపల్యముం గ్రోధజాజ్వల్యమానాతు లుగ్రంబుభీమాట్టహాసంబు హర్షంబు వీరోక్తిగర్వంబు భ్రూభంగలౌల్యం బసూ యన్ సునాయాస సంగ్రామయత్నంబు మత్తత్త్వముంజెల్పగా రౌద్రమా కారమౌలిన నిశ్వాస ధూధూనిల శ్రేణిచేతం బయఃకుంభి కుంభీర కుంభీనసగ్రా హమీనో గ్రయాదస్సమేధంబులౌ నప్తపాథోధు లభ్రంకషోల్లోల కల్లోలమై మించి సప్తాంత రీపంబులం బోలుచున్ దారుణోచ్ఛ్వాస వాతంబుల న్నర్ఘ్యచు న్సంజ్వలద్బాష్పబజ్వాలచేఁ దెర్ఘ్యచుండన్ లలాటస్రనద్ఘర్మతోయంబు దంష్ట్రాగ్ర స్ఖలింగంబులం జుయ్యి చుయ్యంచు మంచుం బొగల్వొట్టఁగా బెట్టుగా నట్ట హాసంబు మీఱంగఁ జేరంగ సారంగముం గాంచి లంఘించు వ్యాఘ్రంబు శీఘ్రంబున న్వెన్ను పట్టోడ్చు వాండంబు పై చిప్ప సోక న్సురా రాతియై నేచి

లంఘించి దైతేయునింబట్టి రేయుంబగల్గాని సంజన్ని వేశంబుఁ బొహ్యా ప్రదేశంబు
నుంగాక మధ్యస్థమా దేహళీసాంగమా మర్త్యరూపంబుఁగంఠీరవాకారముం
గాని సమ్మిశ్రరూపంబుతో భూమి యాకాశముంగాని యూరుద్వయింబెట్టి య
ప్రాణులుం బ్రాణులుంగాని జాగ్రన్నఖాగ్రంబులన్వజ్ర వజ్రంబునం దండి దండం
బునం బొసి పాశంబున న్మూలి శూలంబునం జించఁగా రాని రక్తుఁకులాధ్యక్షు
వక్షఃస్థలిం జించిన న్వ్యాత్పటాపూర్ణరోషంబు సైకుబ్బుచుం గొబ్బునఁ బొమ్ము
వై గ్రమ్ము రక్తంబు హస్తంబుల న్గుంచి తామించి లీలాజయశ్రీపయిం జల్లు
కాశ్మీర తోయంబు శేషం దిశానీథులంజల్లుచుఁ హృత్పుటి న్నీడ వీక్షించి
ఫాలేక్షణస్ఫూర్తిగఁ బట్ట రాలాటదేశంబున న్రక్తపంకంబుచే బొట్టుగాఁ బెట్టు
చుఁ రక్తకర్తరు శ్రీవిడంబింపఁ గంఠంబున న్దేన నాలేపముం జేయుచుం
బెట్టుగాఁ బొట్టపేర్పు ల్వెసందీసి కట్టలక్కతోఁ గంఠహారంబులుం జేయుచు న్తెం
డుగాఁగండలుం దొబ్బలుఁ మాంసముఁ గ్రొవ్వు నొండొంటి రాదీయుచుం
జేరికం జేరఁగా లేక యందంద వాచారు నానామహాశాకినీ ఢాకినీ భూత
బేతాళ రింఖోళికిఁ బ్రేయుచు న్వజ్రసారాస్థిపాళిఁ నెటుక్కించు ఖండించు
చుం బ్రోగుగా నించుచున్నంత విభ్రాంతితో విప్రజిత్యాదిదైత్యుల్ దలల్వీడఁ
గాఁ బాతేరెందెందునుం గొంగఱుం దార్తి బ్రహ్మాదుపార్శ్వంబునం జేరి రక్తుఁ
కులాధ్యక్షుని న్మర్త్యహర్యక్షుఁడై పంకజాక్షుండు శిక్షించె మమ్మింక నక్షీణకా
రుణ్య దాక్షిణ్యవీక్షు న్నిరీక్షించి రక్షింపుడండంచు న్నుతుల్సేసి యాత్మీయ శౌర్యం
బు ధైర్యంబును స్ఫీఱఁగాఁ గుంతకౌక్షేయ బాణాసముఖ్యాయుధ శ్రేణులం
బూని ద్వేషంబు రోషంబు మీఱుం జిగీషం గనుంజేరు దోషాచర వ్యూహా
ముం గాననంబెర్పు కార్పిచ్చులీలఁ ముఖజ్వాలలన్నీరుఁగావించి మాతంగభం
గంబుగావించి తద్రక్తసిక్తాంగమా సింగముంబోలుచుఁ దానవాసృగ్వసంతం
బునం బూయు పర్మ ప్రసూనంబులో నా నఖశ్రేణి రాణింప నుద్యద్దిగేంద్రాంశు
సంఘంబులో సాంధ్యరాగంబులో చుంచులా జాలమా సుందరీ వల్లులో కంజ
కింజల్క పుంజంబొ సంతప్తసౌవర్ణ దండంబులో నాగ శోణాయ మానంబులై
కేసరంబు ల్విరాజిల్లఁగాఁ గొండవై మండు దావాగ్ని విస్ఫూర్తి దైతేయసిం
హాసనాధీశుఁ డై చండరోషంబుతోనుండు జ్వాలానృసింహు న్విలోకింపఁ
గా డాయఁగా సన్నుతుల్సేయఁగాలేక బ్రహ్మేంద్రముఖ్యామరు ల్భీతభీతాత్ము
లై దూరదూరంబున న్నిల్చి రవ్వేళ హర్షంబుతో దేవగంధర్వ కాంతామణుల్
పుష్పవర్షంబువర్షించి రుద్వేలశైత్యంబుతో గంధవద్గంధవాహాహృక్కశ్రేణివీ తెంచెఁ
దోడ్తోమృదంగావళీ ధింధిమధ్వానముల్ శంఖభంభన్ని నాదంబులుఁ భేరి
ధంధం ధణారావముల్ తోరమై మీఱె నాకంబునం దచ్చరల్ నృత్య
వైయాత్యముం గిన్నరు ల్గానచాతుర్యముం జూపి రంత న్నివీథీనముఖ్య

ల్విదూరంబునఁ నిల్చి సాష్టాంగ దండప్రణామంబు గావించి సేవించి జ్వాలానృసింహా ద్విజిహ్వా భజిష్ణూనతాంహా స్తమశ్చక్రసంహార రంహస్వ యంహారి హారిత్తురంగ ప్రభాభూట పాటచ్చ రోధ్వన్మణీ కోటికోటీర కోటీ నిరాఘాటధాటీ సమాటీక నాటోపశోభావళీ ఘూర్ణాకారాంత జాటీగ శాటీ నిశాటీ దృఢోరోజపాటీర చర్చాజటాటంక కోటీరశోభా సము చ్చాటనాటంక పంకేజబంధు ప్రభాబంధురేఖా కటాక్షాకటాక్షానుకంప క్రియా శంసితోద్యన్నిలిం పారిసంపత్ప్రకంపా జగద్వ్యేషిరక్షఃకులాధ్వక్షు సీక్షించి లోకంబు రక్షించి తింకం గృపావీక్ష మక్షుం గటాక్షించు రూక్షాక్షణం బటి కంచుం బ్రశంసించి యద్దేవుప్రాశస్త్యముం గానఁగాలేక ఘాలేఱువేఁడ న్విదా రింతు నేనంచు నత్యుగ్రమూ ర్ధారభాకారముం బూని యప్తాంఘ్రిలఁ శైల రాజంబులం జిమ్ముచుం బద్మజాండంబు నిండారి వ్యాప్తి త్తవక్త్రంబుతోఁ బైకిలం ఘింప శంకింపఁగా సింహవైరి న్విదారించె దేవారి వక్షఃస్థలీదారుణోద్యన్నఖా గ్రంబుల న్మర్దృకంఠీరవం బంత శ్రీసన్నిధిం జేరి తల్లీ భవన్వల్లభుం డెంతయుఁ రోషతంతన్యమానాత్ముఁడై యున్న వాఁ డిట్టివేళం బ్రసన్నాత్ముఁ గావించి యస్మ ద్భయభ్రాంతి వారించి లోకత్రయీరక్షఁ గావింపఁగా మీరెగా కింక నెవ్వా రలుఁ లే రటంచుం దనుం బ్రార్థనల్సేయు బ్రహ్మాదులం జూచి కా నిమ్మటంచుఁ రమాదేవి నెత్తావిపూఁబంతికిం గ్రమ్ము భృంగంబులో నాఁగఁగల్పప్రసూనంబులం గొప్పయై యొప్పు లీల్గొప్పక ప్పునగా నేణికాషట్పదశ్రేణి నెమ్మోము కెందమ్మి నెత్తావి యేమాత్రమో చూచి రమ్మంచు బంప న్ముఖాంభోజ సద్వాసన ల్లోలిచుం బోవఁగా లేని చారాళినామీరు ఫాలస్థకస్తూరికా రేఖయుం దాని రాదాయనంచు న్విలోకించు బాలాళిభృందంబునా రంగులో ముంగురుల్ మోము జాబిల్లి గాన న్విచిత్రంబు గాలేడి లోనూని తల్లోచన ద్వంద్వముం బైనిగవ్వించు లీల న్విరాజిల్లు నేత్రంబులుం బెళ్కువాల్జూపులుం జాతినిద్దంపు కెంపుం దుటారించు కెమ్మోవిపై నందమౌ మందహాసంబు చెన్నొందు క్రొమ్ము త్తెపుం జెక్కడంపుం బదాబ్జాన్నె బంగారపుం గమ్మగ్రొమ్మించు లేచెక్కుటద్దం బుల న్నిద్దములున్నపఁగా జాళువాగిండ్లు పూజెండ్లు దాడింబపండ్లు న్విడంబించు పాలిండ్లపై రత్న హారావళు ల్వెల్వెకళింపఁ వలగ్నంబు జవ్వాడ శ్రోణీమణీమేఖలా కింకిణు ల్మ్రోయఁ జెంగావిమండీర ముంగొంగున న్వింతఁగాఁ గ్రొత్తగా జంట ము త్తెంబులన్దూర్చు చెల్వొనఁబు ల్విలోకించువా రల్పదోశ్చేమమాయస్య తత్ప ద్మమంచుఁ సమానింప నింపొ పదాంభోరుహంబుల్ రణన్మంజుమంజీర శింజా రవంబుల్ చెలంగఁ జగన్మోహనాకార రేఖావయో రూపలావణ్య శృంగార లీలా విలాసంబులుఁ హర్షరోమాంచము న్నించగాఁ జెంతకు న్వచ్చుచో నాథు మధ్యంది నాదిత్యకోటి ప్రతీకాశమౌ మోము వీక్షించి యమ్మక్క యీయక్క

జం బెన్నడుంగాన నేరీతి నేజీరుదుం జేరి యేజాడ మాటాడుదుం బిల్చిమాటా
డిన న్తాలుమాటాడునో యాడఁడో వేడుకం జూచునో చూడఁడో యంచు
నూహించుచు ద్వాదృశప్రేమ మున్తున్నుగా దీయగా ఘోరమౌ దృష్టి వెన్వె
న్కకుం ద్రోయఁగా భీరుభావంబుచేఁ జాల నాందోళితస్వాంత యౌ నిందిరా
కాంత నీఁటించి పంకేజగర్భుండు ప్రహ్లాదుని న్వేఁడ నవ్విష్ణు భక్తాగ్రగణ్యుండు
మందంబుగా మోడ్పు కెంగేలితో సన్నిధిఁజేరి పాదాబ్జము ల్తొల్గిసోఁకంగ
సాష్టాంగవంశప్రణామంబు గావించి శ్రీగంధయోగంబునం జల్లనౌ దవ్వలై
లంబు లీలఁ మహారోషమెల్లం బ్రశాంతంబుగా సుప్రసన్నాత్ముఁడై యానృసిం
హుండు ముంబన్నితోఁ బోరు కంకమ్మి కెంజాయ సొగంధికశ్రీవిడంబింపఁ
గారుణ్యదృష్టి న్వెలోకించి శస్తప్రదాన ప్రశస్తాత్తహస్తంబు ప్రహ్లాదు మస్తం
బునఁ నిల్పినఁ స్వేదరోమాంచ మోదాశ్రగా ద్గద్యయోగంబు భక్త్యంగనా
లింగితత్వంబు మైగాంచి తత్త్వజ్ఞుఁడౌ బాలుఁ డేకాగ్రచిత్తంబుతోడ న్నమస్తే
నమస్తే లసద్రత్న సూళిఁ నమస్తేనమస్తే యనామ న్కృపాళో నమస్తే నిర
స్తేందద్రశ్రోక్ష్యతా రే నమస్తే నమస్తేశ నఃపాహి విష్ణో యటంచుం బునర్వంద
నంబు ల్సనర్పించి లక్ష్మీకళత్రా పవిత్రంబులై పాపపల్లీలవిత్రంబులై చాల చిత్రం
బుగా నీచరిత్రంబులఁ స్తోత్రము ల్సేయఁగా గోత్రపుత్రీకళత్రాదులు న్నేర
రన్నఁ సురామిత్రపుత్రుండ నేనెన్నఁ బాత్రుండనే ముక్తికాంతానురక్తి
న్వీరక్తి న్సుయుక్తి న్భయద్భక్తికిం గావింతుఁ దద్భక్తికిం న్నాటికా వేజపంబుల్
తపంబు ల్మహాదానముల్ ధ్యానము ల్మౌనము ల్యాగము ల్యోగము
ల్త్యాగము ల్కర్మముల్ జేసియు న్నీపదాంభోజ సద్భక్తి గావింపఁగా
లేని యావిప్రికంటెం గృతార్థుండు సీచుండు సీభక్తుఁ డైనఁ యథార్థంబు సం
తాపరూపంబుచే నగ్ని సంలగ్నమై యన్యలోహంబు శోషించుచుం బైఁడికి న్వన్నె
చ్చాయించి తాసీటిలో నాఁటు చందంబునఁ సీదుగోపంబు దుష్టాసురశ్రేణి
ఖండించి కిశ్యాణ భూయిష్టమైనట్టి బ్రహ్మాండము న్వన్నెవాసింగనం జేసె నింక
న్మనింపంగ యుక్తం బటన్నఁ నృసింహుండు హృష్టాత్ముఁడై వత్స నీభక్తికి
న్మెచ్చితిం గోరు నీయిచ్చకు న్వచ్చు నర్థంబు నేనిచ్చెదఁ జొచ్చుగా నన్నఁ
బ్రహ్లాదుఁ డెంతే వినీతాత్ముఁడై స్వామి యేయర్థముంగోరు వాఁడ న్నమస్తంబు
నిత్యంబు శక్రాదిదిక్పాల కైశ్వర్యము ల్మోక్షిధి దేవద్విషద్యోధభాతాకులంబుల్
నిశాటోన్నతు ల్మీ వె వారింతు వట్లౌట నేనేదియు న్వల్లసీవల్లనౌభక్తియే చాలు
పోత్రిస్వరూపంబునం థాత్రికై హేమనేత్రుఁ విదారించి నావంచుఁ దా మించు
రోపంబున న్నాదువాక్యం బసారంబు గావించి సీపైని ద్వేషంబు గావించు
గావించుకైనంబ్రియంబు లభ్యవన్నామ సంకీర్తనంబు ల్మీనుం గొల్తునంచు న్ను
జాలభాధించు మాతండ్రిసిం బాపనిర్మూలనింజేయు నాకీవరంబే ప్రియంబన్న

లేనవ్వుతో స్వామి హార్యక్ష మోవత్స నిక్ష్వాంనుటంజేసి నీతండ్రి ముయ్యేడు వంశంబులంగూడి శుద్ధాత్ముఁడయ్యె నిశ్చిత్రంబె నీవంటినాథ క్తు లేదేశమం దుందురో యట్టిదేశంబులందున్న పాపాత్ములుం జాలపుణ్యాత్ములై యాయురారోగ్య సౌభాగ్యభాగ్యంబులుం గల్గి వర్తింతురంచుం బ్రసన్నాత్ముఁడై యిందిరాకాంత నంకంబుపైనుంచి లక్ష్మీనృసింహాఖ్యుఁడే భక్తులం బూర్ణకారుణ్య దృష్టింగటాక్షించి రక్షించుచున్నించె నెల్లప్పుడుఁ. 286

వ. అంత. 287

శా. ఆదిత్యోల్లసమవర్ణముల్గురియఁ దూర్యారావము ల్మ్రోయ భృ
గ్వాదుల్మంత్రము లుచ్చరింప మణి పీఠారూఢుఁ గావించి ర
క్షోదశ్రుండని దైత్యదానవ మహాసామ్రాజ్యమేలంగఁ బ్ర
హ్లాదుం బట్టముగట్టె బ్రహ్మ జగదాహ్లాదంబు సంధిల్లఁగన్. 288

క. ధరణీశ్వర వినిపించితి, నరహరి చరితంబు పావనంబిది నరులె
వ్వరువిన్న వారికొరవు, న్నభక్తి[1]చిరాయురీహితైశ్వర్యంబుల్. 289

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యులు దెల్ప విని ప్రమోదాన్వితుఁ డై
జనమేజయుఁ డవ్వలికథ, యనఘా వినవలతుఁ దెల్పు మని యడుగుటయున్. 240

శా. ఆత్మానాత్మ విచారచారుతర మేధాధార ధారాధరై
కాత్మత్వప్రతిపాదన ప్రవణదానా సారసారంగవా
హోత్మంబర్యధినాథ నిర్మలతరవ్యాహార హారస్థగా
రుత్మద్రత్న విభా నిదర్శిత హృదారూఢాచ్యుతాంగప్రభా. 241

క. కవిరాజరాజకృతకృతి, కవిరాజవిరాజితనుత ఖలపక్షికపురఃకవిరాజరాజనమధని, కవిరాజవిరాజితాస్య కమనీయయశా. 242

పృథ్వీ. ఫణాధరపణా స్ఫురద్బహుచిరత్న రత్నప్రభా
రుణారుణవిదారణా రుణభుజా మహౌభీషణా
రణాంగణభయానక క్రమజయానక ప్రస్ఫుటా
ధణాధణధణార్భటీదళిత చిత్తవిద్వేషణా. 243

గద్య. ఇది శ్రీ రామభద్రచయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తతరాష్ట భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయసకలవిద్వత్కవిజనవిధేయ ధరణిదేవుల నాగ నామాత్యసుధాసముద్రసమున్నిద్రపూర్ణిమా చంద్రరామమంత్రీంద్రవ్రణీతం బైనదశావతారచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

౪. నరసింహావతారకథ సమాప్తము.

1 చిరాయు సుమహితైశ్వర్యంబుల్.

౫. వామనావతారకథ.

పంచమాశ్వాసము.

సత్యాత్మజవాసవి
నాసత్యవిలాసదాన నవ్య[1]నిధిశ్రే
ణీసాపత్న్యాన్వితయము
నాసరయూకృష్ణ పద్మనాభనికృష్ణా ! 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, శేషిరున కిట్టు లను వ్యాసశిష్యవాని
రాజయిీకవామనావతారక్రమంబుఁ, దెలియఁజెప్పదవినుమని దెలుపఁదొడఁగె.

శా. శ్రీరత్నాకర కన్యకారమణుఁ డారీతిం జగన్మోహనా
కారోదార వధూవిలాసముల రత్నశ్రేణిఁ గన్గ్రొమి సొం
పారంగా నమృతం బొసంగ బలియుండై దేవకైన్యంబుతో
స్వారాజన్యుల గెల్చి యేలుకొనియె న్సావర్ణసామ్రాజ్య మున్. 3

మహాస్రగ్ధర. బలదైత్యారాతి వజ్రప్రతిహతతనుఁడై భండనక్షోణిలోనం
గులశైలంబోయనం భంగురుఁడయినబలిం గొందు బాణాదితత్పు
త్రులు శుక్రాచార్యు జేర్పం దులగనని దయం దోడుతో జీవితంబు
న్గలిగించె న్మంత్రశక్తి న్గలవె గురునిచేఁ గాని కార్యంబు లెందున్. 4

క. బ్రదికినబలి దైత్యేంద్రుం, డెదఁ దనయపజయముఁ దలఁచి యెంతయు వెతచేఁ
గొదుకుచు నిట్లని పలికెం, ద్రిదశాహితగురుని న్యాయనిష్ఠురఫణితిన్. 5

శా. నీ కే శిష్యుఁడనయ్యుఁ దుచ్ఛదివిజానీకంబుచేఁ బన్నముం
గైకొంటింగద చాలదే యిదియయే కార్పణ్య మొందింపఁగా
నా కీజీవిత మిచ్చి నాఁడ వవులే నన్నందఱు న్నవ్వఁగాఁ
బాకారాతికి నింటి బంటుగ నొనర్పంజూచితే భార్గవా. 6

మ. అని నమ్రాననుఁడైన దైత్యపతి పల్కాలించి నీకేలజా
లినిజెంకంగ వితా జయాపజయ ము ల్లేవా గణింపం జగం

---

1 నదీశ్రేణి.

బున నీవొక్కఁడవే పరాజితుఁడవా పూర్వంబు శక్రాదులెం
దును మీకోడరె మీకె కాదు కలుగు న్లోకాన గెల్పోటములో. 7

మ. అదియుంగాక రమామనోహరుఁడు సాహాయ్యంబు గావింపఁగాఁ
గదనక్షోణిని గెల్చేఁ గాని సముద్యంబైన నీ తేజమున్
ద్రిదశాధీశుఁడు సైఁపఁగాఁగలఁడె యెంతేభక్తితో మున్ను నీ
పదముల్ గొల్చుట ముజ్జగం బెఱుఁగదే ప్రహ్లాదవంశాగ్రణీ. 8

మ. విను మీతాతను గన్న తండ్రి హరితో ద్వేషించి నాశంబుగాం
చెను మీతాత సమస్తపూజ్యత వహించె నైష్ణవీభక్తిచే
పనధీశానుతాధినాథపదసేవం గల్గు నిష్టంబు త
ద్ధ్వసనైరంబున నొందు నంతమిది నిక్కం బంచునూహింపుమా. 9

ఉ. కావున వాసుదేవ పదకంజయుగంబు సమాశ్రయించి స
ద్భావముతో విచారములఁ బాసి యెనర్పుము విశ్వజిన్ముఖం
బే విజయంబుగల్గ ఘటియించెద నీకు జగత్త్రయంబున
న్నాపుడుఁ దన్మహాధ్వర మొనర్చె బలీంద్రుఁడు శాస్త్రపద్ధతిన్. 10

మ. బలి యారీతి గురూక్తమార్గమున శ్రీభామామనోనాథప
జ్జలజధ్యాన పరాయణుం డయి యొనర్చె న్నిశ్వజిద్యాగముల్
జ్వలనాభ్యంతరసీమ వెల్వడియె హేమాశ్వరథాశ్వంబు ప్రో
జ్జ్వలసింహధ్వజ మైనయొక్కరథ మత్యుగ్ర ప్రభావోన్నతిన్. 11

తే. ఆహవంబునఁ బ్రత్యక్ష మగుచు బలిని
నాహవంబునగెల్చెద నఖలసురుల
ననుచుఁ దపనీయమయమైన యబ్జసరము
ననుచువేడుకతో నిచ్చిచనియె నలువ. 12

క. దరమిది నీచేఁజూచిన, దరమొందుబురందరాది దైవతబలము
ల్దరమా పొగడఁగ ననియా, దరమున గురుఁడొసఁగె నొక్క దరముం బలికిన్. 13

శా. కూశ్మాండుండును గూర్పకర్ణుఁడనఁగాఁ గోటిప్రధానాగ్రణు
ల్గూశ్మాండోదరు లక్కసన్నిభముఖుల్ గూశీరకుర్మైతోస్ముఖు
ల్కాశ్మీరారుణకాంతివేష్మ నయను ల్గాలాంతకా కారులు
గ్రాశ్మోరస్థలు లేగుదెంచిరి యసంఖ్యంబైన సైన్యంబుతోఁ. 14

వ. అంత. 15

సీ. మధ్యాహ్న మార్తాండ మండలంబులఁబోలు పది వేల కెంపురా బండికండ్లు
అట్టివిజృంభములం దట్టాంగములుమించు గొప్పుగాంచినవజ్ర కూబరములు
గౌరమాయూరచాకోరగారుత్మతచ్ఛవిదనర్చిన లక్ష సైంధవములు
గంగాపయఃపాలి గజరాజు గాలిచే వారించుకంఠీరవధ్వజంబు

తే. దివ్యశస్త్రాస్త్రజాలముల్ దీ ప్తరత్న, ఘంటికాకోటి ఘణఘణల్ గల్గి యంద
మగుచు శతయోజనోన్నతం బైనయట్టి, స్యందనం బెక్కి దైత్యసంక్రందనుండు.

సీ. విబుధ శైలేంద్రంబు విశ్వరూపముచూపె ననగొప్ప కాంచనస్యందనములు
ఘనసంఘములు విశ్వేజ్జలవృత్తి నడయాడు చెల్వగాంచినగంధసింధురములు
సంవర్తసమ్మిళ త్సప్తార్ణవీతరంగములఁబోలిన తురంగమములగములు
కల్పాంతదీర్ఘ నిర్ఘాతము ల్పురుషులై వెలసెనో యనమీఁదు వీరభటులు

తే. కోటి దశకోటి శతకోటి కోటికోటి, సంఖ్యలనుమీఱి వెంటరాఁ జటులవిక్ర
మక్రమంబున బలి దేవ మర్దనుండు, దైవగంగాతటంబున దండువిడిసి. 17

సీ. ఘనచక్రి చక్రఘర్ఘర రావములకన్న సమదవారణబృంహితములకన్న
రంగదుత్తుంగ తరంగ ఘోషలకన్న రణసమున్మటభటార్భటులకన్నఁ
దతభేరికా ధణంధణనాదములకన్న నమితశాన్యతూర్యఘోషములకన్న
వందిమాగధుల కైవారంబు రొదకన్నఁ బ్రబలంపు సబళంపురవళికన్నఁ

తే. జటులమై మించె గీర్వాణసార్వభౌమ, ధైర్యకైతవచక్రాంగథావనోప
దేశ దేశికఘనరవా దేశదైత్య, నాథజయశంఖ ధుంధుంనినాదమపుడు. 18

చ. అదివిని నంత నిండుకొలువైన సుపర్వవిభుండుగొల్వులోఁ
ద్రిదశులఁజూచి యెవ్వడొకొ దిట్టతనంబున బోరు సేయఁగాఁ
గదిసెను శంఖరావ మిది గ్రక్కున లెండనునంతలో ఘన
స్యదమునఁ జేర వచ్చి యొకచారుఁడు మ్రొక్కి వినీతి నిట్లనున్. 19

తే. అవధరింపుము విబుధలోకాధినాథ
యిదిగొ బలి దైత్య విభుఁడు మిన్నేటిచెంత
దండుదిగినాఁడు భండనోద్దండుఁ డగుచుఁ
బ్రతిబళంబుగ సేనలఁ బంపువేగ. 20

క. అని తెల్పుచున్న వేళం, దను నిలుమని యడ్డగించు దౌవారికులం
గనుగొనక ద్రోచ్చు కొంచుం, దనుజుం డొకరుండువచ్చి దర్పమెల్వరన్. 21

ఉ. ముక్కున గవ్వగుట్టి నిను ముందుగ నీడిచి తెమ్మటంచు మా
రక్కసితేఁడుపంపె వినరా దివిజన్నభ యింక నట్టిటున్
దిక్కులుసూచిన న్విడుము దేవర వైనను నీకు వెన్కనే
మ్రొక్కెద గాని రమ్మనుచు ముందలఁ బట్టుగడంగ సుద్ధతిన్. 22

శా. హాహాహా యని వేగలేచి శమనుం డట్టాగితన్ దోర్బయఁగా
నోహెూహెూ బలశాలివే యనుచు దైత్యుం డుగ్రుడై చేరి త
ద్బాహాభ్యంతరసీమఁదన్ని న మదస్తంభేరమంబో యనన్
వాహరాతి హయుండు తూలె జవనత్త్వస్ఫూర్తి వమ్మై చనన్. 23

ఉ. అప్పు డిదౌరయంచుఁ ద్రిదశాధిపుఁ జెంతయు నాగ్రహంబుతో
గుప్పున గద్దె డిగ్గి శతకోటి సిశాటునివ్రేయఁ బూనుఁడుం
గొప్పు విడంగ గబ్బిచను గుబ్బలు గుల్కఁ బదంబు మెట్టియ
ల్చప్పుడుమీఱఁ జేరి శచి చయ్యన నాథుసి కేలు పట్టినన్. 24

చ. విడువిడు పట్టరాకు మలివేణియటంచును జాతికెంపురా
కడియపు కేలు ఘల్లురనఁగా విరిచించి నురేంద్రుఁ డల్కతో
జడియక పూవుఁబోఁడి బలశాసన దూతను జంపనీతియే
వెడలఁగ దోర్బియుఁడన్న సురవీరుఁడు నట్లయెనర్చి నివ్వెరన్. 25

చ. గురునిముఖంబు సూచి శతకోటిని నిన్నను మొన్ననోకదా
గురుభుజశక్తియు శక్తి బలీఁగూలిచి వచ్చితి నేఁడు వచ్చె నే
వెరవున హేచ్చెనీబలము విక్రమ మన్నను శుక్ర సేవచే
దొరకెను వాని తేజమిఁక దుస్సహ మింద్ర దోలంగు మీవనన్. 26

సీ. రంభోరురంభాది గంధర్వపుంభావ సంభోగ సంభూతసంభ్రమములు
శృంగార భృంగాళి రంగాతిథుంగాబ్జ గంగాతరంగానుగాహనములు
పారావతారావధీరారి వారావళీకాంతారోహ గౌరవములు
బాలానిలాలోల జాలావళీలాస్య లీలావనాలోల ఖేలనంబు

తే. లెటుల విడఁజాలెనొక్కొ దై త్యేంద్రుదాడి
కోడి దివిపీడి శచిగూడి యుర్విసేరె
నడుగు చూపరి జడదారియొడయ నింటి
కోడి కోడిగములవేల్పు ప్రోడ యపుడు. 27

తే. పరఁగఁగలకొద్ది సురలకుఁ బంచియొసఁగఁ
జాలువృత్రారి యగురాజు మూలఁబడిన
బలితమయ్యె విరోచన ప్రభవతేజ
మమర గాఢతర స్ఫూర్తి నపనయించి. 28

శా. ఈలాగింద్రుని బాఱఁద్రోలి బలితానేకాతపత్రంబుఁగాఁ
దై త్యశ్రీలోక్యం బటులేలుచుం గృతమరుత్తాప ప్రతాపంబుతో
భూలో కాధ్వర భాగముల్ గొనుచు సంభోజాతసంప్రీతిగాఁ
జాలాజన్నము లాచరించె గుణిదై శాస్త్రోక్తమార్గంబునన్. 29

మ. తళుకు న్నుత్తెపుఁ గొల్వుకూటమున సిద్ధాసీంగపుంగద్దెపైఁ
గొలువైయుండె సురానురాదులు కెలంకుల్జేరి సేవింపఁగా
బలిదైత్యుం డొకనాఁడు వైభవమెలర్పం జూమగ్రాహిణీ
కలనిశ్వాణ కరాగ్రకంకణఝణత్కారంబు తోరంబుగన్. 30

తే. అప్పుడొక చారుఁ డేతెంచి యసురనాథ
నీకు జయమెట్టుచున్నారు నిఖిలజనులుఁ
గొడవ వలదెందు హిమగిరికూటమునను
గంటి నొక్కవిశేషంబుఁ గన్నులార. 81

సీ. అతిఘోర గహనమధ్యమున వర్తించుచో మేఘంబులోని క్రొమ్మెఱుఁగు కరణిఁ
జలికాలమున జలాశయమున నుండుచోఁ గొలనిలో రాయంచకొదమపగిదిఁ
గడగిపంచాగ్నుల నడుమచక్కి నిలుచుచో లలితమాపసిఁడి సలాకజోకఁ
బుడమిఁ బాదాంగుష్ఠమున నెలకొన్నచోఁ బాదులోలేదీఁగె బాగుమీఱఁ

తే. జలుకపలెఁ గోయిలవిధాన ఫలముపర్ణ
ములు మెసంగుచుఁ గొన్నాళ్లు జలము మొదలు
గ్రోల కిప్పుడు రత్నపాంచాలి లీలఁ
దపము సలిపెడు సురమాత దైత్యనేత. 82

క. అని విన్నవించినప్పుడె, విని చిన్నంబోయె దైత్యవీరుఁడు మదియో
జనచేసి యొకయుపాయము, గని దైత్యులఁ బంప వారు గానిమ్మనుచున్. 83

తే. పరఁగ నిరువరియైదేండ్లప్రాయ మలరు
విప్పగన్నులు దైజనవిగ్రహములుఁ
గలుగు వేల్పుల రూపము ల్గాంచి తత్ర
దుచితవస్త్రాభరణ శస్త్రనిచయ మూని. 84

వ. అంత.

చ. జడనిధి నీవహీనగుణ సంగ మెఱుంగవు హేమచేలికిం
బడుచు నొసంగి దుర్విషము భర్గున కిచ్చితిపంచు నవ్వి దా
పడుచు నొసంగె భర్గునకు భాసురకీర్తి హిమంబువేరిటం
జడిగొననొప్ప నత్తుహిన శైలముమీఁదికిఁ బోయియచ్చటన్. 85

మ. చరణాంగుష్ఠము నేలనూఁది భుజము ల్సారించి భూరేణుధూ
సరితాసీలజటాభరంబు గుదులన్సంధించి మోమెత్తి యం
బరమున్సూచుచు శ్వాసవాయువుల నిర్బంధించి యత్యంత దు
స్తరమైనట్టి తపంబుసేయు నదితిం దర్శించివే మ్రొక్కుచున్. 86

శా. తల్లీ యేల తపంబుచేసెదు నవోద్యానస్థలీ మల్లికా
వల్లీజైత్రము నీదుగాత్రము వనావాసైకపాత్రంబుగా
నిల్లీలన్నొగిలింప నాయమగునే యేపాటిదీనం ఫలం
బిల్లీపాటిని జేరు మోసమగునుమ్మి దానవు ల్సూచినన్. 87

చ. తనువుగృశింపఁ జేయునది ధర్మము గాదని పెద్దలాడఁగా
వినివినియుండి యేటికి వివేకములేక తపంబుసేయఁ బూ

నిననిను నేమనంగలము నేరము లెంచఁగరాదు గాని యో
జనని యభీష్టమొందుటకు సాధ్వులకుం బతిభక్తి సాలదే. 38

తే. ప్రాణవిభుఁబాసి యతిథిసపర్య ద్రోసి, బంధువులరోసి పుత్రులఁబలుచఁజేసి
యట్టిజిగిదిసి యిట్టి కారడవి డాసి, గాసిఁ జెందఁగ నిందేమి గలిగె వాసి. 39

ఉ. అమ్మరొ నిన్నుఁబాసి ఋణమైనను రిక్తగృహంబునందు మే
మెమ్మెయి నుండువార మట నెందఱు గల్గిన నీవులేనిగే
హమ్మది యేల బోద మిపుడాలయసీమకుఱమ్ము మావిచా
రమ్ముడిగింపు మింపుగను రక్ష యొనర్పుము దీర్ఘమాపదల్. 40

క. రోగి దరిద్రుఁడు వరదే, శాగతుఁడుం దల్లిఁజూచి యానందించు
నో భగము భాగ్యము రాజ్య, శ్రీగలవారలకు వేఱె చెప్పఁగవలెనే. 41

క. అని యెన్ని విధంబులఁ దె, ల్పిననిం చుక వినకయున్న బెదరించుచు న
ద్దనుజులు భీషణరోషం, బున నిజదంష్ట్రికల నగ్గిఁ బుట్టించుటయున్. 42

మ. అమితంబై యదివేణు వహ్నిగతి దైత్యశ్రేణితోఁగూడ ద
గ్ధముచేసె న్మతయోజనోన్నత మహాకాంతార మంతన్ రమా
రమణప్రేరిత చక్రరక్ష నదితిం బ్రాపింపవయ్యె న్విచి
త్రమె నిష్కారణ వైరికార్తి హరిభక్తద్వేషమున్ బాపరా. 43

మ. హరిభక్తాగ్రణి యున్న చోట హరిభాపాధీశరుద్రాదులుం
దురు దుష్టగ్రహరోగ వహ్ని భయము ల్దూరంబుగా లక్ష్మిసు
స్థిరయైనిల్చు విపద్దశ ల్దొలఁగుఁ బద్దేశంబు కాశీగయా
ద్యురుపుణ్యస్థలకోటికెక్కుఁ డనఁగా నొప్పు న్జగద్ధేయమై. 44

క. కానం దన నెమ్మదికొల, కానందము మీఱి విష్ణుహాంసము సువివే
కానందమ్మున వలిమల, కానం దపమూను నదితి గనియెఁ శుభంబుల్. 45

తే. అదితి యీరీతి నివ్య సహస్రవర్ష, ములు నిరాహారయై ఘోరముగఁ దపంబు
సేయు రక్షోసురేంద్ర వై తేయదాన, వాళి భీతిలె సురపాళియలరె నంత. 46

సీ. కలిమించిల్కుల కొల్కి గబ్బిగుబ్బలగట్టితన మెఱింగిన యురఃస్థలము మెఱయఁ
గలికి జక్కవపిట్టకవఁగూర్పు విప్పంగ దరమైన కనుదోయి దయపలర్ప
సురలచేవంచ యుసుఱులు మెనవంగఁ దూకొను నైదుశైదుస్రులు పొదల
నొఱపైన కటితెటి నొఱకుసచ్చుపదాలు వన్నెదుప్పటి వింత వన్నె మీఱఁ

తే. గమలగర్భేశముఖులిరుగడలనడువ, జయజయధ్వానముల యోగిజనము పొగడ
గరుడవాహనమెక్కి శృంగార మమర, సమరమాతకు శౌరి ప్రత్యక్ష మయ్యె.

ఉ. వశ్యలలాటజూటతటపాటలనూచిత రాగచంద్ర స
ద్వశ్యకృతోపగూహనపదశ్రితపన్నఖతారుఁ డభ్ర సా

దృశ్యశరీరుఁ డచ్యుతుఁడు దృశ్యుఁడుగా ముదమంది కశ్యపా
దృశ్యవలగ్న యిట్లనితిఁచె నిజోచిత వాక్యవైఖరిన్. 48

ప్రాకృతసీసము.

భచ్ఛిత్థణాహేయ లలి అ హత్థపయో అ బొమ్మలోఅణళో అవూ అణిజ్జ
ఖఅవర ఆణేఅ గఅరాఅరఖ్ఖ అ[1]ఖ అరఖందు సిఖ అరఅణి ఆస?
[2] ఈసరజణఅ మహేసరభ అణిజ్జ దిక్కమజాహ? తెల్లొక్కణాహ
పుణ్ణమి అంకలావణ్ణస్స మందరఖి ఇధరధారఅ కీసణవణ్ణ

తే. భక్తకామి అఫలదాణపారి ఆఆ, యాయయాయ జణచ్ఛిఅ యాయరూఅ
వాసుదేవ సఆణంద వణజణాభ, [3]కిత్తణీజ్జణఅ హీ్నరచ్ఛిఅ? దేఅ. 49

తే. అనుచు నప్రాకృత చరిత్రమైన యదితి, ప్రాకృతోదితవైదగ్ధి బ్రస్తుతింప
బ్రాకృతగుణ న్యతీతుండు భక్తసులభుఁ, డైన ప్రహ్లాదవరదుఁ డాహ్లాదమునను. 50

తే. మొలకనవ్వులఁ జికిలివెన్నెలలుగాయఁ, గాయమెంతయుఁబడలెనుగాయటంచు
నతిపవిత్రకరంబున నదితిమేను, నిమిటి నీవాంఛితంబేమి నెలఁత యనిన. 51

క. స్వామివి జగములకంత, ర్యామివి జనములకు జపిత కర్ణమొసంగే
సామివి భక్తులకంతిక, గామివి నీ వెఱుఁగనట్టి కార్యము గలదే. 52

క. ఐన న్వినుపించెద విను, శ్రీనాయక మత్తదైత్యసేనలచే నా
సూనులు వసూనులై హరి, సూనుప్రభృతులును దలకఁ జూడంగలసే. 53

క. దితిసుతుల సంహరింపక, యతులితమైనట్టి వారి యైశ్వర్యము నా
సుతుల కొసంగుము చాలును, దితిజులు నాసుతులుగారె దీనశరణ్యా. 54

తే. అనిశనెంతయుమెచ్చి మాయమ్మ వైదు, వదితియనికొఁగిలించిదైత్యారియనియె
సవతిబిడ్డలయందు మత్సరములేని, యప్రుడె నీసాటిగలరె యీయఖలమునను.

చ. తనసుతులం బరాత్మజులఁ దద్దయుఁ బ్రేమఁ దగన్సమంబుగాఁ
గనుఁగొను పుణ్యమూర్తులకుఁ గల్గదు సంచనశోక మింక నీ
తనయుఁడనై జనించి బలిదర్పము మాన్చి తదీయలక్ష్మి నీ
తనయులకిత్తు నీతి నయధర్మవివేకముగాఁగ నాపదుఁన్. 56

---

1 ఖందసింఖయరణీయయాస. 2 యాసకజణయ. 3 కిత్తణిజ్జవయహ్నీరచ్ఛేయదీయ.

ఛాయ. లక్ష్మీస్తనాఢ్యేయ లలితహస్తపద్మోజ పద్మలోచనలోకపూజనీయ
ఖగవరయానేయ గజరాజరక్షక.....
ఈశ్వరజనక మహేశ్వర భజనీయ.....త్రైలోక్యనాథ
పూర్ణమృగాంకలావణ్యాస్య మందరక్షితిధర ధారక కృష్ణవర్ణ
తే. భక్తకామితఫలదాన పారిజాత, యాయజూక జనధ్యేయ (జ్ఞేయ) యాగరూప
వాసుదేవ శతానంద వనజనాభ, కర్తనీయజనీ.....

క. ప్రతిరోమకూపభాసుర, శతపత్రభవాండకోటి సాహస్రుఁడ వీ
వలిలోకచరిత్రుఁడ వే, గతిగర్భమునఁ ధరింతుఁ గమలభవాక్షా. 58

మ. అసిన స్నీ వనుమాట నిక్క మదితీ యైనఁ రహస్యంబు నీ
కు నెఱింగించెద నాదుభక్తులు విరక్తు ల్యోగసక్తు ల్సుధీ
జనరక్తు ల్వితృభక్తియుక్తులు పరేశ్వాముక్తు లాచారన
ర్ధనయుక్తు ల్సతులు న్భరింతురు ననుం దథ్యంబు సాధ్వీమణీ. 59

ఉ. నీవు సమస్త భూతహితనిర్మల చిత్తవు పుణ్యశీలవుం
గావున నన్నుఁ బుత్రునిగఁ గాంచెద పంచును గంఠమాలికఁ
శ్రీవెలయంగ నిచ్చి దయచే నభయంబు నొసంగి దేవతా
సేవితుఁడై వికుంఠపురిఁజేరె సరోరుహనాభుఁ డంతటన్. 60

తే. అదితి యింటఁ బయోవ్రత మాచరించి, భర్తృసంగతి సౌఖ్య సంపదలఁబొడల
నెలమనలె వెల్లజిగి గల్లములనెదిర్చె, నెలమనలె నెలల్ దొమ్మిది నిండెనంత.

తే. కంజనేత్రుఁడు శుక్లపక్షంబునందు
శ్రవణమున ద్వాదశీదివసమునవిజయ
యనుముహూర్తంబునందు మధ్యాహ్న వేళ
నదితికి జనించె వామనుండగుచు నపుడు. 62

తే. కురిసెఁ బుష్పలవానలు మెఱసెదిశలు, విరిసెఁ గావిరి దుందుభుల్మోరసె దివిని
దొరసె గంధర్వగాన మచ్ఛరలయాట, నెరసె జగముల వేడుక ల్చెరసెనంత.

మ. మణికోటీరము నక్రకుండలములు న్హాణిక్య కేయూరకం
కణకాంచీకటి సూత్ర హేమవసనన్నై వేయమంజీరము
ల్ఫణిభోగాభ చతుర్భుజంబులు దగ న్బాసిల్లులోకైకర
ఋణుని న్వామనుఁజూచి కశ్యపతపస్యాశాలి హృష్టాత్ముఁ డై. 64

క. పటుభక్తిమ్రొక్కి యంజలి, ఘటియించి నుతించె వికచకైరవవేళా
నటధూర్జటి చరణకటాత్కటక ఫణీంద్రానుకారి గంభీరోక్తిన్. 65

మ. రవికోటిప్రతికోటి తేజము శరద్రాకేందు బింబాస్యముఁ
ధవళాంభోరుహ లోచనంబులు సుధాదధ్యన్నహస్తాబ్జము
న్నవలావణ్యవిశేషముం గల నినుం దర్శింతు ధన్యుండనై
శివముల్గంటి దయాచికాంక్షియగళీ సేవామనా వామనా. 66

క. అనిపొగడ నీకుమేలగు, జనకా మీయందు రెండుజన్మంబుల నే
దనయుఁడ నైతిని మీదం, దనయుఁడనై మీకు వాంఛితం బొనఁగూర్తున్. 67

తే. అనుచుఁ దనరూపుమాటి యవ్వినజనాభుఁ
డర్భకునిలీలఁ గావుకావనుచుఁ బోర

నెన్ని నేర్చితి ననుఁగన్న చిన్ని తండ్రి
యనుచు ముద్దాడుచును దల్లి యక్కుఁజేర్చె. 68

మ. అలరున్నూనె దలంటు గందము నలుం గందంబు పన్నీటిచే
జలకంబున్నును జల్వపొత్తులును రక్షారక్ష యుయ్యాల పా
టలు చక్రవ్రాపుడు లెంతసంతసము పుట్టంజేసె సృష్టిస్థితి
ప్రళయాపాదికి దైత్యభేది కదితీభాగ్యంబు దానెట్టిదో. 69

క. ముజ్జగము లుజ్జగింపని, బొజ్జగదల పాదపద్మముల జిగిజాళ్వా
గజ్జెలు మెరయఁగ వజ్రల, హజ్జలిడుం గుజ్జు తల్లి యానందింపన్. 70

క. విద్దెము విద్దెమటంచు, స్తుద్ధియ లిరుగేలనూన ముద్దులకొడుకు
స్విద్దెములు సేయఁ దళుకుం, గద్దతిచెక్కులను మద్దికాయలు గదులన్. 71

క. ఉపనయనము గలవేలుపు, దపసులు విధిముఖులు రాఁగ దనయునకుందా
నుపనయనము సేయఁగ గశ్యపమని నమకట్టె సకలసంభ్రమ మలరన్. 72

మ. అలరుందావులు ధూపవాసనలు దూర్యారావము ల్పెండ్లిపా
టలు మాణిక్యపు దోరణంబులును గాటంబైన యాపెండ్లిపం
దిలిలో మానులు సుట్టుకొన్న మణివేదిక హేమపీఠంబుపై
నలరారెం బితృమధ్య భాగమున మాయావామనుం డయ్యెడన్. 78

సీ. తపసుడు సావిత్రి నుపదేశ మొనరింప బ్రహ్మసూత్రము బృహస్పతి ఘటింప
జనకుఁడు పచ్చనున్ననిమించి మొలఁగట్ట నవని యెసంగఁ గృష్ణాజినంబు
శంబరథారి దండంబు కేలనమర్పఁ బ్రేమతోఁదల్లి కౌపీనమొసఁగ
పాథోదపద మాతపత్రంబు సవరింప నలినగర్భుఁడు కమండలుపుపూర్ప

తే. సప్తఋషులు పవిత్రముల్ శారదాంబ
యక్షమాలికయాయఁ జెల్వయ్యె మిగులఁ
బ్రణతరక్షా విచారి సద్భక్తహృదయ
పద్మసంచారి వామన బ్రహ్మచారి. 74

శా. అక్షీణం బగునట్టికల్మగల మాయావామనుం డంతటఁ
యజ్ఞేశార్పిత పాత్రనైకొని కులాఖ్య ల్పెప్పుచుఁ మ్రొక్కి తా
'భిక్షాందేహి' యటంచువేఁడ గిరిజాబింబాస్థి వెట్టె న్మణీ
భిక్షం బంచల వీక్షణాంచలములం బెంపారు లేనవ్వునన్. 75

కే. అంతఁ గ్రమమున శారద యతిథి సప్తఋషిపురంధ్రులు శచియు దిగీశసతులు
వెట్టు బంగారు భిక్షంబువియ్య మద్రి, పగిది మించె బృహస్పతిభట్టుచెంత. 76

క. కాలిమిమీఱఁగ నెప్పటి, మాలిమితో దేవగురుఁడు మంత్రము దెలుప
స్థలిసేసె మృగాంపని, మేలిమిగను రక్షయిడె సుమేఖుఁడు సుమటన్. 77

క. రతిపతియహితునిసతి భా,రతి జతయై కంకణము లొరయ ముత్తెపుటా
రతి మెత్తిరి వామనునకు, రతిభోటుల పాటతేట లాలుగరంగన్. 78

మ. పరమేశాన పయోజసంభవులు దిశ్వాలుర్ క్రమం బొప్పగా
బరమాహ్లాదము మీఱ నొండొరులు పైపై నిచ్చుపట్టాంశుకా
భరణశ్రేణులు కేలఁ గైకొని సభాభాగంబున న్నిల్చి సు
స్వరుఁడై దేవగురుండు వీడుచదివె న్సర్వాగమ న్మూర్తులన్. 79

ఉ. ఇవ్విధంబునఁ గశ్యపబ్రహ్మ సకలబ్రహ్మర్షి సమేతుండై తనూజాతు నుపనీతుం
గావించి దిగంతరాగత శిష్టజన వ్రాతంబుల నశ్లిష్ట మృష్టాన్నంబుల దటీణ
తాంబూలంబుల సంతుష్టులంజేయుచు మహోత్సవ దినచతుష్టయంబు గడపె
నంత. 80

చ. బలి జగదేకదాత యని పల్కుఱు భూమిసుధాశనోత్తము
ల్పలుక ముదంబుతో విని సుపర్వమనోరథ సాధనోద్యమం
బలర మృషావటుండు బలి యాచనసేయుటకై నివేశము
న్వెలువడె నింక నెవ్వరొరు వేడనివారలు వేశవచ్చినన్. 81

తే. కురిసెఁ బుష్పలవానలు మెఱసెదిశలు
విరిసెఁ గావిరి దుందుభుల్మోరసె దివిని
దొరసె గంధర్వ గాన మచ్చరలయాట
మెఱసె జగములు వేడుకఁ బొరసె నపుడు. 82

సీ. ఒకవింతహారువై న యూర్ధ్వపుండ్రంబుపైఁ బెట్టినమేథావిబొట్టు దనర
నీలంపుఛాయగన్నులు సిగగంటు నవరత్న ఖచితకుండలము ఘటిల్ల
నపమైన కృష్ణాజినముతున్క మెలిగొన్న ధవళయజ్ఞోపవీతంబు మెఱయ
ముప్పేటఁ బెనఁగొన్నముంజి పచ్చనిగోఁచి వెలిపట్టుఘంటము మొలఁ దనర్ప

తే. మణిపవిత్రము దండకమండలువులు
గొడుగు పావాలు పాత్రిక పెడఁగుమీఱఁ
బసుపుఁబూసిన టెంకాయఁబాణిఁబూని
వామనుఁడు వచ్చె బలి యజ్ఞవాటమునకు.

తే. కపటవటు దివ్యతేజఃప్రకాశనంబుఁ, గాంచి భయమప్పుడు విజ్ఞానఘనులు :
లేచి కరములు మునుళింపఁ జూచి శుక్రుఁ, డసురవల్లభుతోడ నేకాంచి విష్ణు
వే బలీంద్రా.

మ. అదిగోఁజూచితె బ్రహ్మచారివలె దైత్యశ్రాతి యేతెంచె న
త్రిదశాధ్యక్షున కెల్లసంపదలు సెంతే ప్రేమతోసీయఁగా
నదితీగర్భమునం జనించె నితఁడే మర్ధింప నీ వీయఁగా
మదిలోసెంచకు మీయసెంచినను సామ్రాజ్యంబు లేదింకిటన్.

తే. ఆత్మబుద్ధి సుఖం బిచ్చు నంతకన్న, గురుప్రసాద సద్బుద్ధి పరుఁ 107

కొడవదెచ్చును స్త్రీబుద్ధి కులముఁ జెఱచుఁ, గాన నాబుద్ధివిని సీరు ల్లనుము నీవు.

మ. అనిన ధర్తవిరోధ మిట్లనుట గా దాచార్య వేదార్థవి
జ్ఞను లేదేవునకుం బ్రియంబుగ నొవర్పంజూతు రశ్రాంతముఁ
ఘనయాగంబుల నట్టిదేవుఁ డిట సాక్షాత్కారమై నిల్చి వే
డిన బ్రాణంబులు నిత్తుఁ బ్రాణములకం టఁ బోచ్చు త్రైలోక్యమున్. 87

క. అఘటనఘటనాసామ, ర్థ్యఘనుఁ డీశ్వరుఁ డతండు దలఁచినకార్యం
బఘటింపకుండ్నె యీలో, నఘహర మగు గీర్తిగాంచు టర్హ్యమునుమ్మీ. 88

తే. శిబి ధధీచి విరోచను ల్చిత్రముగను, యాచకులకిచ్చి రట యంగ మట్టికీర్తి
యొయ్యఁగ లేనట్టినాదాన మేమి యనుచుఁ, గుందుచుండదు నవిదారకొనదెనేఁడు.

వ. అనిపలుకుచున్న సమయంబున. 90

సీ. వివిధదేశాయాత విద్వన్మిథఃకృత లఘుశాస్త్రవాదకోలాహలంబు
నవనత తత్కీర్తి యా శంఖ్యపద్మప్ర సాధా తరార్పణదక్ష హేతృకంబు
మహీపీవచస్సత్య మహిమజ్వాల తప్తీవర్ధ్యక్షీర శిఖశిఖాక్రాంత నభము
ధూమగంధిల వసా హోమ వేళా సర్వజనక్లప్త కరతాళ సంకులంబు

తే. ఖదిరబిల్వాదియూపయు క్తంబు రుక్మ, పక్షపక్షీంద్రచయన విభ్రాజితంబు
నగుచు మించుబలీంద్రుని యశ్వమేధ, యాగశాలకువచ్చె మాయాపటుండు. 91

శ్లో. దదాతు లక్ష్మీం తవలోకనాథో, వశంగ తేంద్రస్య జగద్ధితస్య
సంప్రాప్తభూరర్థ స్సుత లాభతాంచ, భవా న్వదాన్యోహి బలే సురాణాం. 92

క. అని యుభయార్థంబుల దీ, వనతో డెంకాయ యొనఁగ వామనుచేఁ గై
కొని బలి పట్టుని వరాసన, మునినిడి తగనర్ఘ్యముఖ్యపూజ లొనర్చెన్. 93

క. ఒనరించి ధన్యమయ్యెం, జననము పుణ్యుండనైతి సవఫల మొదవె
న్నిను నేవించితి గావున, ననఘా నీవాంఛఁ దెల్పు మది చేకూర్తున్. 94

వ. అనిన దంభడింభకుం డిట్లనియె. 95

ఖే. శక్రపాణి జయించి సకలలోకము లేలె ఘనశక్తిని హిరణ్య కశిపుఁడాది
క్షణనియసకలసద్గుణరత్న రాశియై యలరారెఁ బ్రహ్లాదుఁ డంచువెనుక
ర్ణ్ణవేషములదన్ను వేడువేలువులకుఁ దను వొసంగెను విరోచనుఁడు మొన్న

వ. అవుడవామ ప్రీతిగా శతక్రతువులు చేసినాఁడవు సర్వజేతవగుచు

శా. వినుఁ వామనుఁడెంచి యో దనుజనాథ, తపము సేయుటకై పదత్రయధరిత్రి
గనుఁగొచ్చితి యోగ్యుఁడ నంతమాత్ర, మిచ్చి యంపింపుమనిన బలీంద్రుఁడనియె.

యనుచుతల్పమహీరుహో త్తమము డాయంబోయి కారాకువే
వినరా నిర్ధను నేమివేఁడితివి కంటే సాదు సామ్రాజ్యము

మ. అరవిందాయ్యములుం దుకూలములు రత్నంబుల్ యథేష్టంబుగా
స్మరణఁ మిమ్మోను నన్ను వేడుజనుఁ డన్య స్వేఁడఁగాఁ జెల్లునే. 97

వ. అనినఁ జతుర వచనరచనాపటుం డగు కుహనావటుం డిట్లనియె. 98

చ. అడిగినవారిఁజూచిన భయంపడి వెల్వెలఁ బాఱుమోముతో
జడియక యాదరించుచుఁ బ్రసన్నుఁడవై యభిలాష మేమియం
చడుగుచు ముందుగా నడిగినందుల కెచ్చుగ నిత్తునంటి వీ
యెడ నినుఁబోలుదాత గలఁడే త్రిజగంబుల నెంచిచూడఁగన్. 99

మ. అమరారీశ్వర బ్రహ్మచారులకు రాజ్యం బేల కాంక్షించుమా
త్రము భూమిం దయసేయు మేఁదప మొనర్పంబోయెద న్స్వల్పదా
నముచే నేనిఫలం బటంచనకు నానాదానము ల్పామా
త్రమహీదానముఁ బోలదందురు సుమీ తర్కంబు లింకేటికిన్. 100

మ. అవనీదాన మహత్త్వముం దెలియలే రంభోజగర్భాదులు
న్నివరింతు న్నిను సత్కుటుంబినికిఁ బృథ్వీదానముం జేసిన
న్నృపపాశంబులఁ బాసిమోక్షపదవి న్బ్రాపించు హత్యాదిపా
పవిముక్తుం డయి యెట్టి మూర్ఖుఁడును జిత్పా్రపీణ్యమేపాఱఁగన్. 101

తే. విప్రవరునకుఁ దూమెఁడు విత్తనముల, నేలయొసఁగిన ఫలమ్ము వర్ణింతు వినుము
లోకపావని యగు గంగలోనఁ ద్రిదిన, మజ్జనముసేయు ఫలము గును మనుజులకును.

క. చెలఁగుచు నిద్దుము విత్తన, ములనేల కుటుంబి కొసఁగు పుణ్యోత్తునకు
న్నలుగు నృతహాయమేధం, బులు గంగాతటిని జేయుపూర్ణఫలంబుల్. 103

ఉ. పుట్టెడు విత్తనంబులకు భూమివిశిష్టున కీయఁజాలు నా
పట్టపుదాతకుం గలుగుఁ బంకజనాభు పదాంబుజంబునం
బుట్టిన యేటిచెంతఁ బరిపూర్ణముగా హయమేధ మాది మై
నట్టి ముఖంబులు నృతసహస్రములు నిట్టియించు పుణ్యములో. 104

క. కలదొక యితిహాసం బిం, దులకు న్నినుపెంతు వినుము దురితము దొలఁగున్
నలుగును భూదాన ఫలం, బలఘుతరం బగుచుఁ ద్రిస్థవ నైకవదాన్యా[illegible] 105

సీ. మునుబ్రహ్మకల్పంబునను భద్రమతియను విప్రోత్తముఁ డొకండు వేదశా[illegible]
సిపుణుఁడు గలఁ డాతనికి భార్య లాఖ్యురు నందను లిన్నూటనలుపదిగురు
గల రతఁ డత్యంత కష్టదారిద్ర్యుఁడై కుడువఁగాఁడును గట్టఁ గోకలేక 88
వగనొంది వేసరి వసుమతి దానంబు గావింప కిలేమి పోవ దనుచుఁ [illegible]

తే. గోరి కాళాంబిలోన సుఘోషువలనఁ, బంక్తిహస్తావని బ్రతిగ్రహింతమునను.
భక్తుని కొసంగి సకలసంపదలఁ బొందలి, వెనుక మోక్షంబుగాఁ వింటి

తే. కాన భూదాన మొనరించుకంటె నధిక
మైన దానంబులేదు నే నడిగినట్టి
పుడమి మూఁడడుగు లొసంగి భువనమహిత
యశము బుణ్యంబు గైకొనుమన్న నలరి. 85

బుద్ధి

తే. హేమపట్టా భరసుస్థిరుండు బలిదై త్యేంద్రుండు వింధ్యావళీ
వామారత్నము రత్నకుంభజలము ల్వంపన్నృపావామన
శ్రీమత్పాదయుగాభిషేచన మొనర్చె న్బ్రహ్మరుద్రాదు లో
హో మేముం గనలేనిఁ ర్తిఁ గనె దైత్యుం డంచుఁ గీర్తింపఁగన్. 108

క. క్రమ్యాద విభుఁడువామన, దివ్య శ్రీపాదపద్మ తీర్థంబు శిర
స్సేవ్యము గావించి బుధ, స్తవ్యమతిసి ధారవోయు సమయమునందున్. 109

తే. వామనుఁడు దర్భగిండిలో వారిధార, కడ్డమైయున్న శుక్రుని యక్షిఁ బొడువ
మిక్కిలిపడి కన్ను వోయిన లొట్టవో యె,ననుచు నవ్వుచుఁ జేసాచియడుగుటయును.

క. ఉమ మూఁడడుగులు బలియ, త్తమభ క్తి "సగతీణం సతాంబూలం తు
భ్యమహం సంప్రదదేదం, నమమ" యనుచు ధారవోసె నలినాక్షునకున్.111

మ. పెరిఁగె న్వామనుఁడంత దంతిపొడవై పృథ్వీధరం బంతయై
శరదంభోరుహమిత్రశీతకర నక్షత్రగ్రహస్వర్గహా
స్ఫురితుండై జనలోక మవ్వలిజగంబు న్నత్యము న్నించుచుక్
హరి దంతంబులు నిండి మెండుకొనె నత్యాశ్చర్య మేపారఁగన్. 112

సీ. పద్మరాగప్రభా భానమానకీరీట మరవిందజాండకర్పరము నొరయ
శతయోజనాయత శతపత్రపత్రైక్షము లైన వివులనేత్రములు మెఱయఁ
బరిపూర్ణ చంద్రబింబ సహస్రవిస్మృతం బగుమోము మందహాసంబు దొరయ
దశదిగంతవ్యాప్త తతబాహువులు శంఖచక్రాది వివిధశస్త్రములు నెరయ

తే. కవదొనలు నక్రకుండల కౌస్తుభములు
వైజయంతియు లక్ష్మీ శ్రీవత్స కాంచ
నాంబరము లొప్ప బ్రహ్మాండ మనెడు భరణిఁ
కస్తూరియుఁబోలె దనుఁ ద్రివిక్రమవిభుండు. 113

ఉ. ఈరీతిఁ ద్రివిక్రమాకృతిని బ్రహ్మాండంబునక్ నిండి యా
శ్రీ కరణాంగంబుల సర్వలోకములు మించుక బ్రహ్మరుద్రాది ని
ర్జరు లగ్గింపఁగ నందముఖ్య భటవ్రాతంబు సేవింప దు
ర్జర తేజంబున రాజిలక్ బలి కృతార్థంమన్యుఁ డయ్యెక్ మదిన్. 114

గద్యము. 115

తే. ననుచు డోహో జనులార విష్ణుఁ డొకఁడే విశ్వాధికుం డాద్యుఁడుం
నడుగవోన్నా రెకదా మహామహిమ మింకఁ భక్తితోఁ గొల్వుఁడీ

మ. అనఘా జాటుచు జాంబవంతుఁడు సమువ్యధ్వేరి మ్రొయించుచుక్
డినజాడ న్వాదియొక్కమా ర్వలగొనెక్ విష్ణుక్ విరాడ్విగ్రహున్. 116
ధనము ల్ధాతనేత్రుఁ డంతటఁ నతుల్యుఁడైన త్రివిక్రమ
నొనగూ ర్చు నించుఁ బదారుబుజం బొకటిచే క్షోణీస్థలిం గొల్చి యం

బరమార్థంబున నొక్కయంఘ్రినిడఁ దత్పాదాంబుజాంగుష్ఠశే
ఖరదివ్య స్నఖరంబు సోఁకి పగిలెఁ కంజాతాండం బొగిన్. 117

గంగావతరణ వచనము. ఈక్రమంబునఁ ద్రివిక్రమ ప్రసారిత వామచరణాంగుష్ఠ నిష్ఠురనఖర శిఖావిఘటిత బ్రహ్మాండ కరండోపరి పరిజనితరంధ్ర సీగంద్ర నిరర్గళ దనర్గళ మధుర శిశిర పాండుర లఘుతర గురుతర ప్రభావాభరణ బహిఃప్రావ రణ వారిపూర్ణంబు యోగిమనఃకమల సంతత సంచరణంబును లక్ష్మీకుచ శాతకుంభ పూర్ణకుంభ సంభావిత నుతస్థల వాచరణంబును నగు హరి చరణంబునం దొరంగి తరంగితంబై రథాంగధర పదప్రక్షాళనంబున నభంగురతర ప్రభావంబును లోకైక పావనంబును బ్రహ్మహత్యాది పాపహరో దకంబు నగుచు నప్పావనోదకంబు కుంభధరచరణాంబుజ మరందంబు చందం బున నంబుధరవర్ణపవనఖ సాంద్రతర చంద్రికలయందంబున దనుజారిపదంబు దిగజాతి గగనకాయమాన సూనమాలికల పోలికలు ముక్తికలకంఠ కంఠీకాకంఠ మాలికలలీల నాలోలవాతూల జాలంబుల బహుధారారూపంబు లై సత్యతపో జనమహస్వర్లోకవాసి బ్రహ్మబ్రహ్మర్షి సనకాదియోగీంద్ర వై భ్రాజికధ్రువస ప్తర్షి శ్లేష్మసందితానందితస్తుత స్నాతాంతర్గృహీత కమండలు పరిపూరితంబై గాయమాన గంధర్వగజరాజగామినీగాన ద్రవన్మహేంద్ర నగరచంద్రశాలికా కాంతచంద్రకాంత నిరంతర స్రవజ్జలధారానుగతంబును బరిసరహరిహయపుర వర మరకతమణిమయ భవన సురుచిర రుచిరచిత శై వాలవల్లికావేల్లిగంబును వలనిశాటపాటన పటుపుటభేదన నాటకశాలికా నటనటప్పరః కుటిలాలకాపద పుట కరటత్కటుక మురజ వాదిత్ర నాదాచ్ఛాదక నలభి పతనవేళా ఘళఘళా రావసంకులంబును నందనవనపాదపవిటపసంసక్త నిజసలిల కణ ద్విగుణిత కుసు మజాలకంబును విస్మయాకుల ప్రేక్షమాణ గీర్వాణముగ్ధజలజేక్షణా వీక్షణస్నిగ్ధ సోసూచ్యమానవలమాన మీన వితానంబును నిర్మలభర్మనిర్మిత నర్మహర్మ్య స్రాంగణ మాణిక్య విత్తర్ది కాశయాననాయక ప్రార్థ్యమాన పురుషాయిత కేళికా నకూల లజ్జాకుల సభ్రూభంగవిలాస విలోకనో త్తిష్ఠమాన మానవతీ వేణికా హాకర్షణ విశ్లథతథితఃపతితనఘగతమా క్తికసూచక తత్తత్పురహూత ళధౌత శృంగారసౌధ శృంగావతోత్పతిత జలబిందు సందోహ కందలితమం దార కుసుమకోరకాలంకృత నికటతటకందుక కేళికానంకబృందారకసుందరీ చికురభారంబును సుగచకోర లోచనారతిశ్రమహరణ నిపుణతరమందానిల సందానితశైత్యంబును జారణస్తూయమానంబును గిన్నర జేగీయమానంబును నిజావలోకనమాత్రసంత్యక్తబలీకృతమృత్తాప సలీలాహృత్తాపస విబుధ ప్రార్థ్య మానంబును నమరావతీపురవరపరిఖాయమానంబును జలకేళికాలోలదివి జకులపాలికాపాళికా కుచపాళికాశ్మీర పాళికామసీయక తదీయ సౌర

భ్యఘుమఘుమాయమానంబును శంఖబుద్బుదవజ్రమౌక్తికకుముదఫేనఖణ్డకర
కాయితతారకావారకంబును నిజనైర్మల్య నిమృష్టనిష్కళంక మృగాంకమణ్డల
గళత్సుధారస ధారాసధారా సంవర్ధమానంబును ఖంజోపరిభాగీరథీపతనవిస్మి
తాసూరుసారథి స్తవనీయంబును బ్రణయకలహదూరస్థిత నిజనీరధారాసిక్త
మృదులాంగ సంసక్తదుకూల చేలాంతరపరిదృశ్యమాన కుచలికుచనితంబబిం
బరంభోరువిజృంభమాణావలోకనోత్సుకనాయకదత్త నూతనవసనయాచమా
నవైమానికమానినీ జనజనితస్తీత్కారమానితంబును నవర్షవర్ష ప్రకర్షనిదర్శక
వలాహక పదమోముచ్యమానంబును నసమయసమయన్ని ఱజలబిందుతుందిలచా
తకవ్రాతంబునగుచుం దెఱగంటి దొరకువెఱచి తనతనయు వరుణునియింట దాఁ
చి వెలవెలనగుచు మంచుమలనే మంచుగట్టులకుఁ బట్టంబుగట్టెనని నలుజడ్డిగం
బుల బిడ్డనొడ్డారించి బొడ్డుతామర దొడ్డవేల్పు పుడమిదాల్పులకు నేలీకవుగమ్మని
కమ్మని కుంచనంపుజిగిని దన తేజంబు మెఱయించు జేజేలవిడిపట్టున కభిమేకం
బుచేసిన తెఱంగునఁబసిడికొండ తుదను బదివేలయోజనంబుల పఱపున నున్న
యన్నలువపట్టణంబునఁ బోరునం దొట్టిపట్టు సాలక నలుప నలుమోములందు
వెడలునలుదొలిపల్కులనలువున నలువాకిళ్ల నలుదెఱంగులై వస్తోకసారాది
దిక్పాలకపురంబు లొరసికొని వెలువడి తనవడి బెండువడి బెడబెడమని దొరలి
పడు పెడపెడగుండ్లచప్పుడుల కులుకుచప్పుడెడనెడఁబర్వులిడుజంట నలుహజ్జ
లమెకంబుల నెఱుఁగక తోడంబఱచు తెఱనోరిమెకంబులఁ గాన వెనుదవులు
గొరులతోడనరుగు మున్వైన్నె మెకంబుల నంటిపాఱు నొంటికొండ్రసందునంబడు
దున్నల పిఱుందం జనుసెలుఁగులబలగంబునకుఁ జంగుచంగునం దాఁటు కన్నె
లేళ్ళ కందంద నడ్డంబగుచుఁ గోనలలోనఁ జిగురువిలుకాని కేలిందేలుచు
నగరిపాటునం జూచి యదరిపడి లేచి తమతమ క్రొత్తముత్తియపుఁ జెఱు
గులచెంగావులఁ గటీతటంబుల నొకకొంగు పచ్చినునుగోటి తాఁకులం జిలుప
చిలుప నెత్తురులుగ్రమ్ము గుత్తంపుసలిగుబ్బచన్నుల నొకకొంగు నవరించి యఱ
జాఱు క్రొవ్వేదలు పువ్వులవాన గురియఁ గొనుజడియ బెళుకుచూపుల బెగడు
కోడెబీడిసలవి త్తఱింపుటూర్పుల మృగనాభిపరిమళంబులు గుప్పళించుచు బలి
తంబులై మెలఁగు గిలుకు మట్టియల రొదలతోఁ గడలకుంజని మును తా ము
కడలసిడిన తొడవులం దా లోఁగొనిన నర్పితంబులసేయ నెయ్యంపు కర్పూర
గంధులనేర్పులకు నగుచుఁదచ్చనలాడు బృందారకకుమారులమందహాసరుచిఁ ంద
ళంబులతో సందడించుచుఁ బ్రస్రవణరుగ్ధరన్నిర్ఝరంబులం బ్రవృద్ధం బగుచు
గిరిశాలింగనసంగత కుంకుమపంకంబునఁ బొంకంబగు నకలంకధాతురాగంబుల
జాజువారుచుం గమలకల్హారకైరవ కువలయకోకనదాదికుసుమ సౌరభలోభ
చంచలచంచరీకచక్రాంగచక్రవాకధుంకార క్రేంకార చంకనత్సరోవరంబులఁ

గళింపకన్యకాసరస్వత్యాదినదుల నెచ్చెలులంబోలెఁ గల్పొకొనుచు వాహంబు తెఱంగునం దుముకుచు వజ్రశైత్యంబునం గొండలుం దెగఁబాఱుచు మతంగ జంబు భంగిఁ గర్పూరకదళికాకాంతారంబుల భంగించుచు భూరుల్లభుశేవం బ్రతికూలతరుల నిర్ధూలించుచుఁ బతిత తరు శాఖల నున్న తమ్ముం జుట్టుకొను ప్రవాహాగతసర్పంబుల కుత్తుకలు చెండుచేతులం గట్టిగాఁ బట్టికొని బిట్టుల్కి చూడంజాలక మార్తాగంబులు వెట్టు శాఖామృగంబులం గని కిలాకిల నగుచు మార్గగండోపలంబులపై వసియించు చెంచుమిందుఁబోడుల వెనుకమర్లుగా వచ్చి యవరిపాటున భుజంబులువట్టి త్రోయు తెఱంగున వెఱపించు చెంచునా యకుల నదలించుచుఁగడువడినడరు బెడబెడలకు జడిసి కడఁకు నిగుడ నొక్కిం డగుండులంబడఁదివియుచు దను గనుంగొనిన వినిన నంటిన సీకరములు సోకిన వై తెమ్మెరలు దొరసిన మాత్రంబున భూతప్రేతపిశాచ శాకినీఢాకినీకూష్మాండాది గ్రహంబులు దమతమ విగ్రహంబులు మాని మానితవైమానికరూపంబులు పూని ధగద్ధగితమణి గణస్థగిత కీరీట కటక కేయూరహారాది సురుచిరాకల్పం బులు కల్పప్రసవ దామంబులు కనకాంబరంబులు దివ్యచందనానులేపనంబులు రతిమనోహర మనోహరాకారంబులు గలిగి దివ్యతరతేజంబులు నిగుడఁ దెగబాఱెడు క్ష్వేడ్జలుం దొగతోనినగుమొగంబులు చెగడు దోడినలంబోలు వాలుగన్నులు నిగనిగని జిగిమోవిమానికంబులు మగతాలనేలుపలు వరుస బిగిగుబ్బచన్నులు మృగరాజమధ్యంబులుఁ జగురుటడుగులుఁగలిగి చిలుకతేజీ జిరుని చిలుకుటమ్ములు ముద్దుఁజిల్కు తెఱగంటి చిల్కలకొలుకులు వేనవేలు గొల్వ భాసనూన రవికరావమానకరణ దురభిమాన మణిమయవి మానారూఢులై యచ్చరమచ్చెకంటు లిరుకెలంకుల నకలంకరత్నకంకణ క్రేం కారమ్ము లొలయ వింజామరములు వైవ రంజిల్లుచు నంజలిబంధంబులతో నుతు లుసేయుచుఁ గొంతచవ్వ వెంబడి నిగిడి దివంబునకరుగ నట్టిక్రమంబునఁ జేసి నిజ సలిలాకృష్టధరాతలపురాజనానాంతర ప్లుష్టశరీరనరకనివిష్ట దుష్టజనంబులు యమా దులకాశ్చర్యకరు లగుచుం బుణ్యలోకంబుల కేగ సకలపుణ్యనదీనదంబుల దురి తాపహకీర్తిమూర్తిభవించి తన్నుఁజేరుతెఱంగున రంగగుచుఁ జక్రాంగంబులు వ్రాలి నినుం గనుంగొను జనులయందు వసియింప కుండంజేసితి వింకమాకు గతి యెయ్యది యని తత్తజ్జనులపాపంబులు రూపంబులు గైకొని తాపంబున మెర లువెట్టునట్టి తెఱంగున రోలంబజాలంబులు ఝంకారంబులు సేయ నభంగతర తరంగత్వరంగమృదంగరంగథ్వానంబులకుం జెలుగుచు బెళుకుబిత్తఱికోఁబెడి సలు మత్స్యపుటంబులువైవం బ్రవాహవేగంబునం బెందుఱడి తోడనడరు పెద్ద పెద్దకొండల గండూపఁబుల మెండున నింపుకొనియుండు మకర నక్రగ్రాహ కర్కటకాదిజలజంతుసంతానంబులు వెలయం దీరంబులనిల్చి పుణ్యపురంధ్రిజ

నంబు లెత్తుము త్తెవుటారతుల లెఱుంగునం జెంగల్వలవలగొను నుడులు, చెడంగుసూప సంపన్ను లగుజనులు భక్తిపూర్వకంబుగా నొసంగుపట్టాం శుకమణిభూషణంబులన లోపల వెలికి నడరుమా క్తికంబుల నిగ్గుల బుగ్గ లగ్గలముగ దత్తత్పౌరజన సమర్పితరథదీపంబులకు వెలుంగు లొసంగుప్రవా హాగతభుజంగపుంగవ ఫణారమణీయమణి గణప్రభలు బొసంగఁగమలాంతర కాంత కమలాకాంతాభిషేకంబునకుం బలె జలవేదండ షండంబులు దుం డంబు లెత్త సరసప్రదేశంబుల నాశుకవితరీతి నతిత్వరితగతి యగుచుం బ్రతిహతస్థలంబుల నభిమానిజనయాచన చందంబున మందంబగుచుఁ గనిచిత్తు లకుందొలంగి చనుసజ్జనునిలెఱుంగున గగనంబునకుం దొట్టుగట్టుల కెడ గల్గుచుఁ దూర్పున సీతాభిదానంబున నభిరామలీల మెఱయ మేరుకమల కేసర కేసరాచల గంధమాధనవనుంధరధర భద్రాశ్వవర్ష మార్గంబునఁ బశ్చిమంబునఁ జఱువనుపేర లోలమాన మీన కటాక్షంబుల సుపర్వాశ్చర్యకరమాల్యవన్మాల్య వద్భూధర కేతుమాలవర్షంబుల సరణిని నుత్తరంబున భద్రాఖ్యను స్మరణశీల భద్రప్రదయగుచు నభ్రంకషశృంగశృంగ వాపర్వతో త్తరకురు దేశపదంబున దక్షిణంబున నలకనంద నామధేయంబున సనారవింద నందన్నిఁదాలకాయై గగనసరఃకనక కమలాయమాన హేమకూటహేమకూటకుధరభారతవర్ష పదవిం బ్రవహించి దిక్కూలమున్మద్రుజ సముద్రవాతూలలోల్లోల కోలాహలం బవా ర్యతూర్యఘోషంబులై మెరయ నౌర్వాగ్ని సాక్షియై వెలుఁగం బ్రతిరవణ ద్విజకలకలంబు మాత్రకులంబులై నించుఁ గలకంఠికాగానంబులు పెండ్లిపాటల సీటుసూప విష్ణుధారావత్తయగు గంగానదియుఁ బరంగిణీరమణుండును వేల యనుతెరకిరుగడల నిలిచి బుద్బుదపులకాంకురములు గువలయనయన వికా సంబు గుముద ప్రభామందహాసంబునుం జెలువొంద నొండొరులునుం గరంగ హస్తంబుల శీకరమా క్తికంబులం దలఁబ్రాలువోయుచు ననోన్యమాన వీక్షణం బులుం దారసిలఁ గలసి జలనికర వీచికాస్వీకృతమా క్తిక విద్రుమాది మణిమణ్డిత శైవాలవల్లికా కాచమణి రమణీయ మంగళసూత్రాలంకృతకంబుకంధర యగుచుఁ బవమాన విప్రకులంబు భృంగాశీర్నినాదంబులతో వేలావనకసుమ కేసరాక్షితంబులు వధూవరులపైఁ జల్లఁ గరకమల భ్రమరమాలికా కౌతుక బంధుండును ఫేనదుకూలచేలుండును బహుళతర రత్నోర్మికాభరణుండును తటవన తరుచ్యవమాన సుచ్యకుసుమవిసరశేఖరుండును నగురత్నాకరవరునకు నర్ధాంగలక్ష్మియై యబ్బించుచు సుఖక్రీవిలాసంబునం జెలంగె నంత. 118

తే. పద్మలోచనుఁ డెప్పటిబ్రహ్మచారి
వేషమున నున్నఁ గనుఁగొనివిప్రజితి

ముఖ్యదైత్యులు దనుజేంద్రు మోసపఱిచి
సిరులు హరియించె హరి యంచుఁ గెరలి యపుడు. 119

మ. బలవంచుం బలి దెల్పిన న్వినక గర్వస్ఫూర్తి గర్జించుచుం
బ్రళయాభ్ర ప్రభలన్హరింబొదువ జాగ్రత్ఖడ్గ విద్యుజ్జ్వాల
జ్వలనజ్వాలిక లాక్రమించెదశదిక్చక్రంబు లొక్కుమ్మడిఁ
దళమయ్యె న్మరసృష్టితోఁ దొరిగె శస్త్రవ్రాత నిర్ఘాతముల్. 120

శా. ఆలో నందసునంఁబముఖ్య హరిసైన్యవ్రాత వాతూలముల్
తూలించెం దనుజాభ్రజాలములఁ దోడ్తో మాధవానుజ్ఞనా
వేళ న్వారుణపాశబంధితుఁడు గావించె న్వదాన్యు న్బలిఁ
న్వ్యాళాహారి సమస్తదేవతలు హాహాకారముల్ చేయఁగన్. 121

ఉ. కట్టినఁ గట్టుఁగాక హరికట్టఁడచేసినకేలు మున్ను గా
గట్టక వెన్క నేమిటికిఁ గట్టె వివాంగవరేణ్యుఁ డిట్టు లిం
కెట్టు నమస్కరింతు హరికే నని కన్నులమ్రొక్కుఁ గాని యా
కట్టున కింతయైనను వికారము సెందఁడు దైత్యుఁ డత్తఱిన్. 122

క. ఆయాచార్యము ధైర్యం, బాయాస్తికబుద్ధిఁజూచి యాశాయనుచుఁ
వేయువిధంబుల సన్నుతి, సేయుచుఁ గనుఁగొనిరి దనుజశేఖరు దివిజుల్. 123

తే. అంతఁ బిఱునవ్వుతోడ మాయాచటుండు
దైత్యపతిఁజేరి యోయి యదాన్యచంద్ర
యవనిపాదత్రయము నిత్తునంటి వేది
కడమపాదంబునకుఁ బోటు గలదె చెపుమ. 124

క. ఇచ్చెదనని యీకున్న, న్వచ్చుం బొపంబు రౌరవం బగు నీక నీ
యిచ్చ యన న్వినిమరుదసు, హృచ్చక్రేశ్వరుడు పల్కె సెంతయుభ క్తిన్.

క. లేదనఁనేటికి సిచ్చెద, నాదుశిరంబునను నిల్పు నళినేక్షణ నీ
పాదాబ్జము నేనుం బ్రహ్లాదునివలె సుకృతి నగుదు ననుసమయమునన్. 126

ఉ. శ్రీదనర స్వశాలకటసీమ ధరించిన హేమచేలము
స్తోదరమేఘమేచకసమిద్ధ చకచ్చకితాంగముం బతం
గోదయరంగదంబుజదళోపమ లోచనము ల్చెలంగఁ బ్ర
హ్లాదుఁడు ఎచ్చె మాఱుట విహంగతురంగుని రంగెసంగఁగన్. 127

తే. వచ్చి తనుఁజూచి బంధంబు వాన వినుతి
సేయలేమికి చనలోన సిగ్గువడుచుఁ
గన్నుఁగవ నశ్రువులు గ్రమ్మనున్న బలిని
గాంచి హరిఁజూచి పల్కె నిట్లనుచు నపుడు. 128

క. సురపద మేటికి నొసఁగుము, చరణాంబుజ భక్తి దైత్య సామ్రాజ్యంబు
న్వరియించి మేలు చేసితి, కరుణింపుము బంధముక్తుఁగా బలిని హరీ. 129

వ. అని పల్కు సమయంబున. 130

ఉ. వల్లభుఁ డిట్లు కట్టువడువార్త చెవింబడ గుండెజల్లనం
దల్లడమందియద్దనుజ [1]పత్నియుఁబల్లవపాణి చెక్కుల
న్వెల్లువగట్ట నశ్రువులు వెల్వెలఁబోవ మొగంబు నమ్మ నే
జెల్ల నిదేమియంచు హరిఁజేరి నమస్కృతిచేసి యిట్లనున్. 131

తే. నీకుఁ బ్రియముగ దానంబు నెఱపువారు, మోక్షమందఁగఁబురుషార్థములనొసంగు
నీదుకే ల్కిందు తనకేలు మీఁదుగాఁగ, దానమొసఁగిన బలికి బంధంబుదగునె. 132

క. విడిపింపుము నిను రాజ్యం, బడుగము నీవలయువారి కర్పింపుము మే
మడవుల నుండెద మింకనీ, యడుగులు మదిఁదలఁచికొనుచు నార్తశరణ్యా. 133

మ. అని దైన్యంబున విష్ణుపావనతయై ప్రార్థించు వింధ్యావళీ
వనితారత్నముఁజూచి యేచినవయ న్వాణీమనోనాథుఁ డో
వనజాక్షా బలిబంధనంబు తగవే వారింపు మన్నన్నగ
జ్జనకుం డిట్లనియెన్ సుధామధురవాచా పీచివాచాలతన్. 134

తే. ఎవ్వని ననుగ్రహింప నేనిచ్చుచెంతు, వానిసంపద హరియింతు వనజగర్భ
యటులుగావున బలిభక్తి కాత్త మెచ్చి, యిటులుగొంటి సంపదలెల్ల నేను. 135

వ. అనిపలికి బలి కిట్లనియె. 136

క. వినుము విరోచననందన, ఘనుఁడవు నీవన్నిటఁ జగంబుల నీతో
నెనయైన దాత గలఁడే, తనరారితి త్రిభువనైక దాత యనంగన్. 137

తే. భావిమనువేళ దేవేంద్రపట్టమునను, సిన్నసిన్నైద నందాక నీవుసుతల
మందు వసియింపుమనుచుఁ బ్రహ్లాదుఁ గూర్చి, వనుజ సేనలతోనంపె దైత్యవిభుని. 138

తే. కడమయజ్ఞంబు సమదృష్టి గలిగి సర్వ, హింపు శుక్ర యటన్ననువేంద్రుఁజూచి
యేకదృష్టిని నే నిర్వహింతుసామి, కరుణచేనంచువల్కి నాసురగురుండు. 139

మ. వనజాతాక్షుఁడు మాటమాత్రమునసే వైరోచనశ్రీలఁగై
కొని యీరీతి జగజ్జనుల్ పొగడఁగా క్షోణీధరారాతికి
చ్చిన బ్రహ్మాదు లుపేంద్రగాహరిశుభశ్రీసాంద్ర దేవేంద్ర నిం
ద్రునిగాఁ బట్టముగట్టి వెల్లరకు సంతోషంబు వాటిల్లఁగన్. 140

క. అదితియుఁ గశ్యపుఁడెటునఁ, ముదమందిరొ యటులు చెలఁగె ముజ్జగములు న
భ్యుదయం బ్రిందోవేంద్రులు, పొదలింపఁగఁ గ్లేశలేశమును లేదయ్యెన్. 141

సీ. ఘనగదాపాణిండంబు గైకొని యిందికాకాంతుఁడు వాకిలి గాచియుండఁ
దనకులోఁగాని యుద్ధతుల యుద్ధతిమాన్పు పనిపట్ల చక్రంబు పంపుసేయ

---

1 తల్లజిపల్లవపాణి.

నేకార్యమునకైన లోకపాలాదికు లనిశంబు దనుబుద్ధియడిగి కొనఁగ
లలితరూపవిలాస లావణ్య వతులైన కన్యకామణు లూడిగములు సల్ప

తే. స్వర్గలోకంబుకంటెను శతసహస్ర, గుణము లెక్కుడుగాఁగల్గి ప్రణుతికెక్కు-
నుతలమున నేఁడు నున్న వాఁ డతులకీర్తి, చక్రిమతవర్తి బలిదైత్యచక్రవర్తి.

మ. ఇలలోఁ జీకటిగల్గఁ దెల్పుదు రదే యించేల లేదంచుము
గ్ధలువేఁడం జెలులార మీముఖరుచిం గన్పట్టఁగాలేక కొ
ప్పలలోఁ డాఁగెనటన్నఁగుంతలసుమంబుల్ దీసి వీక్షారుచి
న్నలు పైతోఁపనివే యనం బతినగుఁ దై త్యేంద్రవాసంబునన్. 143

మ. జలకేళీ సమయంబులం గలఁగిపోఁ జక్రంబులం దోలెనో
లలనా నీనగుమోముచందురుని లీలంగాచితే యన్న వి
తలువింటింగద చంద్రుఁ డెవ్వఁడొకొ నాథాతెల్పుమంచన్నఁ గెం
పులయందంబునఁ దన్ముఖాంబుజముఁజూపుఁ వల్లభుం డచ్చటన్. 144

మ. అతిపాత్రంబగు పద్మనేత్రునకు నత్యౌదార్య లీలా ప్తిచే
ప్తితిదానంబొసఁగ నొప్పసంగుబలికిం జేకూరెఁగా కద్దిరా
నుతలావాసము గల్గునే యెరులకుఁ ద్రుద్రప్రదానంబునఁ
స్తుతవైకుంఠముఁబాసి యచ్చటవసించుం జక్రిభోగార్థియై. 145

తే. అఖిల సద్వార పాలకుఁ డైనలోక, వల్లభుఁడు ద్వారపాలకవంశజులకు
ద్వారపాలకుఁడొట తద్భక్తిఋణము, దీఱ దేమించ్చిన నటంచుఁ దెలిసికాదె.

తే. తమపితామహులీతనికి ద్వారపాలు, రైరియదిపుణ్యమున కింతెయనుచుఁగొల్వ
ధరణిపాదత్రయి[1]మొసంగి తానుజేసె, వెన్నుడుఁ బలిమాటకు వన్నెగలుగ.

క. శ్రీవామనావతారక, థావిభవము విన్న జనుఁడు ధనధాన్యయశ
శ్రీవెలయఁగ భువివర్థిల్లి, యావెనుక స్వోక్షలక్ష్మీ కథ్యకుఁ డగున్. 148

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు దెల్ప విని ప్రమోదాన్వితుఁ డై
జనమేజయుఁ డవ్వలికథ, యనఘా విన వలతుఁ దెల్పు మని యడుగుటయున్.

మ. జలజాతీమణికింకణి క్వణనచంచచ్చంచలాచామర
చ్చల చక్రాంగగరుద్విచాలనచలాంచచ్చంచరీకచ్ఛటా
కలనాసూచక కుంతలద్యుతితరంగస్థేరవక్త్రాంబుజో
జ్జ్వలపత్త్రాయతనేత్రకోణవిహరత్సౌభాగ్యలక్ష్మీయుతా. 150

క. తారకదారక దారక, తారకవిధి దారకాంత తతయశ కవిబృం
దారకమందారక బృం, దారకవర వైభవా త్యుదారకళాధ్యా. 151

1 మొసంగి ద్వారపాలుఁ, జేసె వెన్నని బలిమాట వాసిగలుగ.

మాలినీ. మగదలకులవర్యా మందరాహార్య ధైర్యా
జగదభినుతచర్యా శాశ్వతౌదార్య శౌర్యా
నిగమపదవిహారా సీతికార్యానుసారా
ప్రగుణ నుగుణహారా రంగమాంబాకుమారా. 152

గద్య. ఇది శ్రీరామభద్రదయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షావరిప్రాప్తదివ్యతరాష్ట్ర భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయసకలవిద్వత్కవిజనవిధేయ ధరణిదేవుల నాగనామాత్యసుధాసముద్రసమున్నిద్రపూర్ణిమాచంద్రరామమంత్రీంద్రవ్రణీతం దైనదశావతారచరిత్రం బనుమహాప్రబంధంబునందు పంచమాశ్వాసము.

శ్రీ. వామనావతారకథ సమాప్తము.

౬. భృగురామావతారకథ.

షష్ఠాశ్వాసము.

ధవకథాసుధారస
మాధుర్యాధీనహృదయ మగదళశలపా
థోధికళానిధి నకలక
ళాదికనైపుణ్య కృష్ణయార్య వరేణ్యా! 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ
శేఖరున కిట్టులను వ్యాసశిష్యనూసి
ధరణివర భృగురామావతారక మింకను
నెలియఁ జెప్పెద వినుమని తెలుపఁ దొడఁగె. 2

శా. శ్రీకాంతోజ్జ్వల దంతవాస మలకాతీర్ణ ప్రభావాప్తము
ద్రాక్షారాజవిరాజమానమునఁ గళారమ్యంబు శుద్ధద్విజా
లోకం బుత్కట హేమధామవర వల్లుస్ఫూర్తి చిత్రంబు క
న్యాకుబ్జంబు కకుబ్జనస్తుతినిఁ జెల్వొందెఁ ముఖాబ్జంబునన్. 3

ఉ. ఆపురమేలు గాధి మనుజాధిప శైలనిరోధి బాధితా
టోపవిరోధి సాధిత కఠోరధరాంత పయోధి యూథికా
భాపటు కీర్తిశోధితకపర్దిశిరోధి సమేధితాత్మమే
ధాపరివూరితాంబుధిసుతాగృహమేధి మహశ్వమేధియై. 4

చ. అతఁ డొకనాఁడు వేడుక నొయారులు గొందఱు గొల్వ్ సేయఁగా
రతనపుమేడనున్న తఱి కాఁగ రుచీకుఁడు చారుభక్తితో
నతిథిసపర్యలం బ్రముదితాత్మునిఁ జేసి మణీమయాసన
స్థితు నొనరించి తా నతనిచెంత వసించె వినీతి నత్తఱిన్. 5

తే. పడుచుఁ దనమున- బైపక్కఁ బడుచునున్న
పడుచునొక్కఁ తె వేడుకపడుచుఁ గాంచి
రాజ యీకన్య నీకూఁతు రా మతేమి
భాగ్యశాలివి సకలసంపదల నీవు. 6

క. వీక్షించినపుడె తెలిసెక్, లక్షణసతియంచు రాజనందనిహస్తం
బీక్షించి తపసి సతియగు, లక్షణమున్నయది నాతలఁపు చేకూరెన్. 7

క. కన్యార్థినగుచు వచ్చితి, ధన్యా నీయింటికడకుఁ దడయక నాకుం
గన్యాదానముచేసి య,నన్యాదృశ సుకృత మొందుమా నృపసోమా. 8

వ. అనిపలికిన జడదారిపలుకులు ములుకులై చెవినాటిన నుల్కిపడి యప్పుడప్పు
డమితోడు తనమనంబున. 9

తే. ఆకునలము మెసవి యడవిలో వసియించు, తపసులేడ రాజతనయలేడ
నంచు నించుకైన నెంచక యక్కటా, యడుగవచ్చె నిట్లు వెడఁగుఁదవసి. 10

తే. ముక్కునసె యుండుఁ గోపంబు ననులకెల్లఁ
జెల్లఁబో యీయన శపించినను శిరించు
నటులుగావున నొకయుపాయమున దీనిఁ
గడపెదనటంచు నిట్లను గౌరవమున. 11

మ. అమలాత్మా నినువంటి ధన్యునకుఁ గన్యాదానముం జేయఁభా
గ్యము సామాన్యమె యైనఁ జంద్రధవళాంగ శ్యామకర్ణాగ్రవా
హముల న్వేయినొసంగఁ గావలయుఁ గన్యాశుల్క మస్మత్కుల
క్రమ మీరీతి నొసంగి కైకొనుమిదే కన్యామణి న్నావుడున్. 12

చ. వెలవెలఁబోవు మోమునను విప్రకుమారకుఁ డొర యెవ్వరుం
దలఁపరు తోల్లి యీతలఁపు థారుణిలోపల నిట్టిగుఱ్ఱము
ల్గలుగునె గల్గెనా యొకటిగా పరిగావు సహస్రవాహము
ల్గలుగునె యేనిసేయుదును గన్నియఁజూచిన నాసయయ్యెడిన్. 13

మ. అనుచు న్నెమ్మదిఁ గొంతచింతయిడి రాజా మంచిదే తెత్తునం
చని యంపించుక భూమిఁగల్గు సకలశ్రోత్రీశులన్వేఁడి యెం
దును దాదృక్తురగంబు లేక మదిలోనూల్కొన్న చింతాభరం
బున నిట్లంచుఁ దలంచె మూని యపరాంభోరాశి తీరస్థుఁడై. 14

సీ. నాఁటివేణిఁగూడని నెఱులు నెన్నుదుటిపై కస్మకస్తూరి తిలకమున నెరయఁ
దెలివాలుగనుకెలంకుల సానదేఁటి చికిలిచూపులొకింత సిగ్గుగులుక
గోనొక్కిన పాలుగాఱు కెంజెక్కుల నుదిరిమ్మలకాంతి యుదుటుసూప
నొరులచూ పొరయుచో నుసిరికాయమెఱుంగు చన్నుల పయ్యెదచాటుకొనఁగఁ

తే. గొమరు ప్రాయంబునను ముద్దుగులుకుచున్న
కన్నెఁజూచిన మొగలు నాకన్నుఁ గవకు
నిదురగాన హాయంబుల నెమకిగాన
గాన నీచింతదరిఁజేరు క్రమముగాన. 15

మ. అనియత్యంత దురంతచింత మునికా జోక్వానలజ్వాలికా
ఘనసంతాప పరిప్లవన్మకర నక్రగ్రాహ మీనాదిజం
తునికాయాభ్ర నదీ నివాస కరుణోద్యుక్తోర్మికా హస్తమై
కనసొవాధి గుభిల్లునం దుమికె నక్రస్ఫూర్తి వర్తిల్లగన్. 16

చ. దుముకి మునీంద్రనందనుడు తోడనె వారుణభృత్యులెందఱో
సమధికభక్తిఁజేరి కడుచక్కనిమార్గము సూపఁగా నుపా
యమున నగాలిగోసరిలి యయ్యమరావతి సేరివచ్చు నం
యమి యమితప్రభావమున కప్పతి విస్మయ ముప్పతిల్లగన్. 17

క. ఎదురుగవచ్చి ముసీంద్రుని, పదములు పన్నీటఁగడిగి బంగరువిరుల
న్నవమల భయభక్తులు మఱిఁ, బొదలం బూజించి యతని బొగడుచు ననియెన్.

శా. సామాన్యుండె భవద్గురుండు భృగుఁ డత్యు ప్రభావాఢ్యుఁ డై
యామూర్తి త్రయిచేతఁ బూజగొనె నింద్రాదు ల్భనత్కింకరు
ల్నీమాహాత్మ్యము కొంచెమే కలిగెఁగా నీపాదముల్దొల్వఁగా
నే ము న్నేమితపంబు చేసితినొకో భృగ్వాన్వయ గ్రామణీ. 19

వ. అనిన నరుణు వినీతవృత్తికి వినీతప్రాప్తి యగునని సంతసిల్లి మునివల్లభుం డిట్లనియె. 20

మ. చెవి నల్పుం దనువెల్లఁ దెల్పుగల తేజుల్వోయిటిం గోరి నే
భవభై కాశ్వని మేషవాహనుని గంధర్వద్విషద్వాహు మా
నవవాహు న్నిరసించి కాండపతిని న్యాచింపఁగా వచ్చితి
న్భువనాధీశ్వర యిచ్చిపంపుము శుభంబు ల్నీకుఁ జేకూరెడిన్. 21

మ. అనిన న్భాగ్యము చేసితి న్తనికులాధ్యక్షుఁ సహస్రాశ్వము
ల్గాను నేనిచ్చెద నంచు నట్టివొసఁగఁ ద్రోణీసురేంద్రుండు గ్ర
క్కున గంగానదితీనగా వెడలెఁ దత్కాంభోణజాతంబునం
దనరారెఁ హయతీర్థ మన్నదినిఁ గన్యాకుబ్జ పార్శ్వంబునన్. 22

క. జటివరుఁ డిటువలె గంగా,తటిని గృపీటముల వెడలి తతఘోరశురా
స్ఫుటితధరాచటులరజః, పటలారుణితాంశుఁ డగుచుఁ బఱతెంచుటయున్. 23

చ. పరనృపుఁ డెవ్వఁడో పురముపై జనుదెంచెనటంచు గాధిభూ
వరుఁడు మహారథ ద్విరద బంధుపదాతుల తోడఁగూడి ము
ద్దరకరవాల తోమరగదాపరిఘ తూరికాదిసాధనో
త్కరము వెలుంగఁ బెట్టెదురఁ గన్గొని డగ్గఱివిల్కుఁ డిట్లనున్. 24

శా. మామా తెచ్చితి వేయిగుఱ్ఱములు కొమ్మా నాకు నీకన్య ని
మ్మా మాట ల్వోయియేల యంచసిన గోత్రాధీశుఁ డౌదార్యని

స్నామాన్యంబు తపోవిశేషమెఱదా జామాతయ య్యె స్థలీ
యామాసీంద్రుఁడు నాకు నాకులము యెంతే పావనంబయ్యెడిన్. 25

తే. అనుచు ముదమున మునిఁ దోడుకొనుచుఁ బురము
సేరి పుర మెల్ల మిగులఁ గైసేయఁ బనిచి
వేగ మాహూ ర్తికులను రావించి లగ్న
నిర్ణయముచేసె గాధిభూనేత యంత. 26

సీ. చెలువయొక్క తెనూనె చిలికించి జడవిప్పి సిదురరాఁ బలయం బెనేర్పుమీఱఁ
జెలియోర్తు కుంకుమ నలుగిడె భసితావలి ప్రతదేహము సైమపీ ష్టి మెఱయ
గంధ మిందేలన గందపు టఱకలిఁ బెట్టె నవ్వుచు నొక్క బిసరుహాక్షి
యుష్ణాంబువులటంచు నొడ్డుకోఁ గోర్చెచ్చ జలముల నొకకల్కి జలకమార్చె

తే. చెలువలరిచ్చె నొకచెల్వ వెలఁదినవ్వు
లు త్తరీయము లంచుఁ జేనొడియ మాల్య
భూషణంబులఁ గైసేసెఁ బొలఁతియొకతె
రాజులమె యంచు నమ్మునిరాజు సెలఁగ. 27

తే. ఇవ్విధంబున రుచికమునీంద్రచంద్రుఁ, బెండ్లికొడుకునుజేసినఁ బ్రేమమీఱఁ
గన్యకామణి సకలశృంగారములను, చెలులు గైచేసి రటమున్ను చెలువుమీఱ.

సీ. అటగాధిభూపాలుఁ డత్యంతముదమతో జాతిముత్యపుపెండ్లిచవికెలోనఁ
దోరమై మంగళతూర్యఘోషంబులు భూనభోంతరముల బొరుకలఁగఁ
బాటలగంధపు పాటలుపాడంగ మమతతో రుచికుపాదములు గడిగి
మధుపర్క మొసఁగి సమ్మతి సత్యవతిఁ దనపుత్త్రికామణి ధారవోసియిచ్చి

తే. యంత నాల్గుదినంబులు నైనపిదప, భూరిమణిస్తువాహన భూషణంబు
లరణముగ నిచ్చి యల్లుని నాఁడుబిడ్డఁ, దనపురంబున నిల్పఁ జిత్తమునఁ దలఁచి.

మ. అనఘా మానసశుద్ధి గల్గిన నరణ్యానిం బ్రశస్తర్షిల్లుట
ల్లనకాగారమునందు నుంట సరియేకాదే తమోహారుఁడై
జనకుండేలఁడె భూమి మీరటులు నస్తత్పట్టణాభ్యంతరం
బునఁ గొన్నాళ్లు వసించు టొప్పనె యన న్భూమీసురుం డిట్లనున్. 30

ఉ. మంచిది సార్వభౌముని కుమారికిఁ గు స్నవావాసభేదమే
ట్లించు నటంచు నెంచి వసియించెద 1నట్లనె దీన నేరమే
మంచుఁ దదీయ పట్టణమునం దొకకాంచన మంగిరంబునం
జంచలనేత్రతోడఁ బతి సల్పె సమస్త గృహస్థధర్మముల్. 31

చ. గురుకుచకుంభము ల్లదలఁ గ్రొవ్వెదజాఱఁ గడాని కమ్మ్రొ
మ్మెఱుగులు వళ్ళుచెక్కులనుమించ మిటారపుఁ గల్కిచూపులం

---

1 నట్లగుఁ గాక నేరమే,

దొరసిన సిగ్గుతో నళుకుతో సతతంబును గ్రొత్తపెండ్లి కూ
తురు పరిచర్యసేయఁ బతితోరపువేడ్క నొనర్పు సత్క్రియల్. 32

సీ. ఔపాసనంబున కక్షత లైమ్మన్న తఱిని చ్చు నవుడు తత్తఱముపేర్మి
నానటే నైవేద్య మాయెనాయన నాఁకు నరక పదార్థంబు లనుచు నేరు
పడుగకమున్న మాఱడఁదెచ్చి యాతఁడేమాత్రంబు పలదన మగుడు సిగ్గు
మడుపులన్నియు నొక్కమఱియించిభగ్నియింపఁజనుమన్న నొండొండొసంగుప్రేమ

తే. విశ్రమింపఁగ శయ్యగావించు నెనరు, వీజనం బల్లనల్లన వినరుమమత
యెయ్యనొయ్యన పాదంబులొత్తు భక్తి, బతినిఁజొక్కింపమెలఁగునప్పద్మగంధి.

సీ. అంతట నొక్కనాఁ డాగాధినృపపత్ని పతినికోలాటంపు ప్రతిమజోళ్లు
తీరైనమంజిష్ఠ తెరతోడి పచ్చల పల్లకీ యక్కి ప్రాభవము మెఱయ
నిరువంకనుడిగంపు విరిఁబొండ్లు రా నన్న గళముండిసంపడిఁ గడలగ్రొత్త
రంగులఱవికెలు బంగారుపూతొప్పెసవరము ల్వగవగ [1]సన్నచీర

తే. లద్దము ల్పరిమళములు నాదిగాఁగఁ, బెట్టియలతోడరాఁ దనపట్టియున్న
నగరికేతేర నారాజనంబనియను, మోదమునఁ దల్లిపాదాబ్జములకు మ్రొక్కి.

తే. మ్రొక్కినను లేపనెత్తి యమ్ముద్దుఁగూఁతు,నక్కునంజేర్చియో యమ్మ యగ్రవర్ణ
చెట్టనట్టియ దండంబు వెట్టఁదగునె, రాచవారికి నంచు నారాజవదన. 35

క. నునుసిగ్గునఁ దలవంచిన, తినయకు వస్తువులొసంగి తవనీయగృహం
బున నొక్కరత్నపీఠిని, నెనరుగఁ గూర్చుండి యిట్లనియెఁ గూఁతురికిన్. 36

ఉ. కన్నియ నేఁడు నీముఖవికాసము దెల్వ సమస్తసౌఖ్య మై
నన్నిసువేఁడ వేడుకగు నాథుఁడు నిచ్చలు నింగితజ్ఞుఁడై
మన్ననసేయునే లెలుపుమా యెలఁబ్రాయపు ముద్దుఁగూఁతు మే
లెన్నక యిచ్చితిం జడున కేనని నీజనకుండు చింతిలున్. 37

తే. అనిన నేమనకున్న సత్యవతిఁజూచి, సఖులు దెల్వఁగరాదఁటే జననిచెంత
సిగ్గువడనేల మాతోడఁ జెలగిచెప్పఁగి, పతిచతురుఁడంచుఁ దెల్పుదేప్రతిదినంబు.

తే. అమ్మయిది దెల్పకున్న నేమాయె వినుము
తనమనోహరు సాటిగా రనుచుఁ బలుకు
నింద్రుఁడంద్రుని నెడఁబాయ దింతతడవు
నేమిమర్త్ర మెఱుంగునో ఋషిసుతుండు. 39

చ. అనవిని యంతెచాలుఁ జెలులార మహత్తులుగాని తాపసు
ల్వనితల కింపుసేయఁదగువారిఁగూడి మెలంగఁజాలరే
యనిశము నవ్వనేల యనియూరకునాథకుమారపత్ని త
త్తనయను గౌఁగిలించి ప్రమదంబున నిట్లనియె న్మృదూక్తులన్. 40

1 వస్త్రచీర.

తే. కన్య నినుఁగన్న కతమున ధన్యమయ్యె, నాకులంబంతయును నైన నాకులంబు
గాకమానదు నామది నాకుబలెనె, నీకుఁదనయుండు లేమికి నీరజాక్షి. 41

క. పతివేడికొనుము పుత్రుని, సతుల తపోన్వితుఁడుగాన సతఁడొసఁగెడియా
సుతుఁ డుభయ కులంబునకుం, గతియొసఁగెడి ననుచుఁ దెల్పి క్రమ్మఱఁజనియెన్. 42

ఉ. బాలికనాఁటిరేయి పతిపజ్జకుఁబోయి పయింటఁకొంగు కెం
గేలబిగించుచు న్నెలనుగేరెడు లేనగుమోమువంచి వా
చాలతఁజూపలే కిగురుచాయల మోవి గదల్పుచున్న నీ
లాలక చెట్టవట్టి తనయంకమునందిడి మూని యిట్లనున్. 43

తే. యేమి యడుగంగవచ్చితి వింతలోన, సిగ్గువడనేల తెల్పవే చిగురుఁబోఁడి
యెద్దియైన ఘటింపఁజెద నే నటన్న, జననివాక్యంబు సతి దెల్ప మునివరుండు. 44

క. కనిపెంచువయసు గాదే, తనకేటికి లేకపోవుఁదనయుం డింకనీ
కును నీజననికి నుత్తమ, తనయులు గల్గుటకుఁజర్వ్వఁదగఁగావింతున్. 45

క. అని యున్నతఁడని భృగుముని, సనుదేరఁగ రుచికమూని సతిమణికలశం
బునఁ బన్నీరము ఁంచఁగ, జనకుని పాదములు గడిగి సంతనమెనఁగన్. 46

తే. చొక్కమైమించు దంతంపుఁజవికెలోన, రత్నమయపీఠమైనుంచి ప్రకటభక్తి
పాసఁగ బంగారు పువ్వులఁ బూజసేసి, వినయమునడాసి వీవన విసరుచున్న. 47

ఉ. వేడుకమీఱఁగా విభుని వీవన గైకొని చల్ల తెమ్మెరల్
గూడఁగ మెల్లనేవిసరుకోడలి వల్లభభక్తి యెందునుం
జూడని సద్గుణంబులును జూచి ముదంబున నమ్మునీంద్రుఁ డి
ట్లాడె వధూమణీ యడిగినర్థ మెసంగెద వేఁడుమీవనన్. 48

క. వనజముఖ పలుకకున్నం, దనతల్లికిఁ దనకు మంచితనయులు పలెనం
చునువేఁడె నిన్న రేన, న్నని రుచికుఁడుదెల్ప సతి త్రపాన్విత యగుచున్. 49

తే. తలఁగిపోయిన భృగునామాని తనయుఁ జూచి
యాత్మజులు గల్గుటకు నుపాయంబు దెల్పి
శములకేటికి నృపనివేశములఁ బుత్రుఁ
బడసి వసిసుండు మీవని పలికి చనిన. 50

ఉ. అంతట భార్గవుండు తనయంగనఁ గన్గొని సిగ్గికేటికే
యింతిరో నీదుకోర్కి ఫలియించెను నీజనయిత్రి సీవు ఋ
త్వంతమునందుఁ బిప్పలము న త్తియుఁగొగిట నొత్తిరండు నా
చెంతకు నీకు నేఁజరువుఁజేసి యొసంగెదనంచుఁ బంచినన్. 51

క. సరభసముగ సత్యవతీ, తరుణీమణి యవ్విధంబుఁ దనకెఱిఁగింపం
బరితోషంబున నరవర, సురపతినతి ఋతువు కెదురుసూచుచు నెలమిన్. 52

సీ. మును దాను గడకుఁబోయినదినం బాదిగాఁదెచ్చుక దినమును దినము లెన్ను
మధురము ల్ప్రియమైన మాని భోజనవేళ సారెకునాఁపచ్చళ్లు మెసవుఁ
దుఱుమునొకవువ్వదుఱుమునెచ్చెలియొ ర్తులెఱపుప్పపతివై తివనబ్రమయు
నలవోకఁదొడమిఁదివలువ కుంకుమకఱ్ఱగనుఁగొనితొలఁగితిననుచుఁ దొలఁగుఁ

తే. దెలిసి శాకున్నవగచు నజ్జలరుహాక్షి, యంతనెలయైనఋతువై నయాత్మజయును
దానుమూన్నాళ్లు మూఁడేండ్లుగానుగడపి, నాలవదినంబునందుస్నానములుచేసి.

వ. నిబ్బరంబగు నబ్బురపుసంతసపుకబ్బినుబ్బితబ్బిబ్బగు నబ్బిబ్బోకపతులు రుచికుం
డాజినక్రమంబు వోనాడి వాఁడిచనుమొనలు గాఁడిపాఱఁ బుడమితేనిపూఁ
బోఁడి మేడియను రుచికమునిలినుచకుచ రావియును గౌఁగిలించి పనుపాడిన
రాచిల్కలవడువున నడివీథినడతేరునపుడు తమరాక మునుగల్గుసౌవిదల్లులవలన
విని చంకలనిండుపసిబిడ్డలు గల్గుతల్లులు సరగమఱుఁగునకరుగమందిరంబున కరిగి.

తే. మౌనిపతి బ్రాహ్మనపుత్ర మంత్రములను, జరువుగావించి యటయుంచినవిధనదికిఁ
జనిన నావేళ మెసవిరి తనయచరువు, జనని జనయిత్రిచరువుఁదత్తనయ వదరి.

ఉ. అంతట మౌనివచ్చి యదియంతయు నాత్మ నెఱింగి కిన్కతోఁ
గాంతరొ నీదుగర్భమున పుత్రకులాంతకరుండుపుట్టెడి
న్మాంతిథనుండు బ్రహ్మఋషిచంద్రుఁడు పుట్టెడి నీదుతల్లికిఁ
భ్రాంతిని నీ వొనర్చినవిపర్యయ మిట్లు ఫలించు నావుడున్. 56

చ. భయపడి యంత సత్యవతి భర్తృపదంబులవ్రాలి రాజహం
డయినకుమారునొల్ల సదయాత్ము నొసంగు మటంచువేఁడిన
న్దయ ముని నీసుతుండగు నుదాత్తుఁడు దత్తనయుండు ఘాతుకుం
డయిజనియించు నీజననియందు మహర్షివరుండు పుట్టెడిన్. 57

క. అనివల్కిన ముదమందిరి, వనితామణు లంత సత్యవతి జమదగ్నిం
గనియె జగత్త్రయనజ్జన, వినుతుని నృపపత్ని గనియె విశ్వామిత్రున్. 58

శా. విశ్వామిత్రుఁ డమిత్ర భీకరభుజావార్యం బవార్యంబుగా
విశ్వంభోవి వసిష్ఠమానిపతితో విద్వేషియై యంతట
న్మశ్వోద్యత్ప్రహ్వ ఋషిత్వముం గనియె సాహాద్యత్ప్రహ్వ దేవాగ్రణీ
విశ్వేశాదులు సన్నుతింపఁగ జగద్విఖ్యాతశీలంబునన్. 59

క. జమదగ్ని మునియు సకలా, గమనిగమ పురాణశాస్త్రకలనాచణుఁడై
శమదమయమ నియమాదిమ, సమధికగుణశాలియగుచు సన్నుతికెక్కెన్. 60

వ. అక్కాలంబున. 61

క. రేణుకభూపకుమారి క, రేణుక గుణగణనగణ్య ఋషిధరిత్రీ
రేణుకగతి జితసమద, రేణుక విలసిల్లు రూపరేఖలకలిమిన్. 62

క. ఆకస్మి కౌచికుఁడు ప్ర,ణోకృతఁ గావించి కాంచె నలుగురనుతుల
స్మీకాంతుఁ డైదవసుతుం,డై కూరిమి నెఱపె నతని కపనీనాథా. 63

క. అనవుఁడు నమ్మునిఁ గనుఁగొని, జనపతి యిట్లనియె శౌరి జమదగ్నికినం
దనుఁడై జనియించుట కే,మి నిమిత్తం బనిన మౌని మృదుగతిఁ దెల్పెన్. 64

ఉ. నారదమౌనిచంద్రుఁ డొకనాఁడు వినోదముగాఁగ నాసభా
స్థారముఁజేరి భాస్కర సహస్రనిదర్శన యోసుపర్శనా
వైరి నిశాటకోటి నసివారణద్రుంచుట నీదుశక్తియో
సారసపత్రనేత్ర భుజశక్తియె మా కెఱుఁగంగఁ జెప్పుమా. 65

చ. అనవుడుఁ జక్రమూర్తి కమలాసనసూనునిఁ జూచి నవ్వుచున్
వినుఁ మొకమాట దెల్పెద వివేకముతోఁ జలవాహనిర్గతా
శని గిరిభిన్నమాట పవిశక్తియె యల్లపయోదశక్తియో
కనుఁగొను మట్ల శౌరి యొకకారణ మేన హరింతు శత్రులన్. 66

చ. అనవిని శౌరిఁ జేరి కలహాశనుఁ డబ్జపలాశలోచనా
ధనుజవరేణ్యఖండనము తావకశక్తియె చక్రశక్తియో
యనవుఁడుఁ జక్ర మేమిపని యస్మదుదారబలంబెకాక విం
టనుహరియించెనో యసినడంచెనొ వైరుల నీవెఱుంగవే. 67

మ. అనిన స్వేస్మినీజూచి మాని కమలాక్షుఁ నీవు నీశక్తియం
చును నీచక్రము వేడిన స్వబలమంచుం బల్క నిందేదియొ
క్కొ నిజంబన్నను నవ్వి యట్లయిన నీకుం దేటఁగా నింకనే
నును థాత్రిం జనియింతుఁ బోరుటకుఁ దానుం బుట్టుగా కుర్వరన్. 68

మ. అని పద్మాక్షుఁడు పంపఁ జక్రము హసాదంచుం బ్రమోదంబు మీ
అను మాహిష్మతి నేలుచున్న కృతవీర్యక్ష్మోణి పాలాగ్రగ
ణ్యనకుంబుట్టె సహస్రబాహులయి నైజోగ్రారము ల్మించ న
ర్జునసామంబున ధీరతాసుగుణతాశూరత్వము ల్మొభిలన్. 69

మ. అణుమాత్రేతర భక్తియుక్తుఁడయి దత్తాత్రేయు సేవించి య
య్యణిమాద్యష్టవిభూతులం బడసి సప్తాంభోధిసంవేష్టితా
గణితోర్వీస్తుత పక్షిహృగృహరక్షాలీల రక్షించెఁ దా
రుణుఁడై తోఁచుదు సెందు యోగమహిమం గ్రూరాత్ములం ద్రుంచుచున్. 70

సీ. మఖభోక్తలయజ్ఞర్తి మాన్యంగా వేలుపువెజ్జు మందులుసారె వెతకసాగె
హెూమధూమంబుల నుబ్బుమబ్బులు మరుస్నే తశృఙ్ఖలలలో నిల్వవయ్యె
వివిధకాండులఁ జెంది ద్విజులు గృతార్థులై దేవతాతతులఁ బ్రార్థింపరైరి
యెడలేదు నువుగింజ యిడఁగ స ప్తద్వీపములయందు యూపము ల్వాదలుకతన

తే. నర్జునక్షోణిపాలకుఁ డహరహంబు, సేయుయాగంబుల నతండు సేసినట్లు
ధర్మములుచేసినట్టి భూధవునిఁగాన, భూతభావిభవత్కాలముల నరేంద్ర. 71

సీ. ఉడురాజముఖులతో నొకనాఁడు జలకేళి సవరించుచునువిలాసంబుగాఁగ
జేతులచేత రేవాతోయములు గట్టి యొకయిన్ని యవ్వలి కుబుకనీక
యంతటవిడువ నయ్యంబుప్రవాహంబు సైకతలింగపూజన మొనర్చు
రావణు ముంప విభ్రాంతుఁడై కోపించి కలహించి వచ్చినఁ గాంచి నవ్వి

తే. వానిఁ గొనిచని చెఱసాల వైచెనంతఁ, బౌత్రునకుఁగాఁ బులస్త్యుండు బ్రార్థనంబు
సేయ దశకంఠుఁవిడిచె రక్షితరణాహ్వ, తార్జనుం డగు కార్తవీర్యార్జనుండు. 72

సీ. మఱియొక్కనాఁ డల్లమహిపుఁడొల్వున కొక్కబ్రాహ్మణుఁ డరుదెంచి పార్థివేంద్ర
యాఁకలిగొంటినే నడిగినయన్నంబు వెట్టింపుమనవుఁడు బ్రీతి నతఁడు
నటుపలెఁ బెట్టింతు నవని నే దహనుండ నీదేహమాహుతి యిమ్మటన్నఁ
బొంకక దావెంటఁ బోవుచు శిఖినార్చువారి వారించుచు వనులు పురము

తే. లాదిగాఁ గాల్పసీయ నిజాశ్రమంబు, దగుల వగచుచు వరుణనందనుఁడురామ
దళితభుజుఁ డవుగమ్మని యిలుకఁబలుక, యలికియంతట నర్జునుం డుంఁజేబురిని.

చ. హరియను రేణుకాజలరుహాయతనేత్రకు జామదగ్ని నా
ధరణిజనించి జాత్యుచితతాపసవేషముమీఱ శూరుఁడై
పరశువు బూని మానిజనబాధకసింహహయద్విపన్మృగో
త్కరకరిముఖ్యసత్త్వముల దైత్యులఁ ద్రుంచుచునుండె నెల్లెడన్. 74

చ. అట నొకనాఁడు రేణుక మహర్షి పురంధ్రులతోడఁగూడి యె
వ్వటివలె గంగకేగియతిపావనతీర్థములాడి యన్యదు
ర్ఘటముగవాలుకాపటలి గట్టి ఘటిక్రఘటియించి నీటితోఁ
గటితటినుంచి దోఁతులు గాలికిఁ బైనడతేర వచ్చుచోన్. 75

సీ. అలతిజక్కవపిట్ట లంచుఁబట్టితిఁగానిగుబ్బలం చెఱుఁగనే కోమలాంగి
నునునాచుతీవియ యనియొడిసితిఁగాని వేణియం చెఱుఁగనే విద్రుమోష్ఠి
సుడియంచు మునివ్రేళ్ళఁ బుడికించుచితిఁగాని నాభియం చెఱుఁగనే నలినగంధి
తామరవిరియంచుఁ దావిగ్రోలితిఁగాని మోమంచు నెఱుఁగనే ముద్దులాఁడి

తే. యంచునర్థోక్తిఁ జెనకుచు వించుఁబోండ్లఁ
గూడి జలకేళిఁ గావించు కోడెకాని
తలిరువిల్కాని నగుచక్కఁదనమువాని
నొక్కగంధర్వుఁ గాంచి యయ్యుత్పలాక్షి. 76

శా. ఏమే రేణుక కూడిరాఁగదవె నీవెవ్వారి నీక్షించెదే
నామాట ల్వినవేయ టంచు మునిభామారత్నము ల్బిల్వ నో

హాహా మీ కెంతటితీవ్రమే నిలువరే యొక్కింత సేపంచు న
క్కామిన్యుత్తము నిల్చెఁ దోడిసతులేగ న్వానివీక్షించుచున్. 77

తే. మతియు మతియును వానిమన్మథవికార
ములు విలోకించుచును వేత్రెతలఁపులేక
బ్రమసి యసుర క్తయై యున్న పంచబాణ
కాండ మగలించె ననఁ గటిఘటము పగిలి. 78

క. జలములఁ జేలముదడసినఁ, జెలి యది యపుడెఱఁగి యకట చేసడలె నటం
చలగంగయిసుకనెప్పటి, పలెఘటముం జేయఁబోయి వసగాకున్నన్. 79

క. తనపాతివ్రత్యంబున,కును భంగము వచ్చెనేలొకో యని చిత్తం
బునఁ దలఁచుచు గుండియఁజల్లన నిఁక నేనెందుఁ జొత్తు నని సతివగతోన్. 80

శా. నానారీతులఁ బిల్చునెచ్చెలుల వెంటం బోవ కేనూరకే
యీనిశ్శబ్దము నిట్లేల సూచితిని నాకీభంగపాటొందె నే
లా నాపాలివిధాత నానొసట వ్రాయంబోలు నీరీతి నిం
కేనేమందును గంగలోఁ బడుదునో యీదుర్యశం బింకఁగన్. 81

తే. అనుచుఁ జింతించుచును రిక్తహస్తములను
గదియవచ్చిన యిల్లాలిఁగాంచి నాథుఁ
డెంతప్రొద్దాయెఁ బోయి నీవింతతడవు
నెచటనుంటివి జలఘటం బేది యనిన. 82

క. ఏమన నేరక యూరక, కామిని తలవంచికొనినఁ గపటజ్ఞుండౌ
నామునికి వచ్చెఁగోపం, బేమాత్రమొ నాటికోప మీశ్వరుఁ డెఱుఁగున్. 83

క. జటిపిరుఁ డిటుపలెఁ గనలుచుఁ, జిటచిటనిప్పకలు సెదర జిగికనుఁగొనలం
దటతటకటతటు లదరఁగఁ, గిటకిటమన రచనపటలి గీఁటుచుఁ బలికెన్. 84

శా. బ్రౌనే యోసి దురాత్మురాల నిను నిల్లాలంచు నేనమ్మియుం
టే నీవిట్టి దురాశఁ జెందఁదగునే నీభోగము ల్వెల్లునే
కానిమ్మంచును శుక్ల్వంత యిదిగోఁగన్గొంటి దుశ్చేష్టిత
దీనిక్ద్రుంపుము శస్త్రపాణివయి మాతృస్నేహ మింకేటికిన్. 85

తే. అనిన శ్రీరామరామ యటంచు మౌని
నందనుఁడు హస్తములను గర్ణములుమూసి
యెంతమా టానతిచ్చితి రింతసేయ
నేమినేరంబు గావించె నీపురంధ్రి. 86

వ. అని మతియు స్వేచ్ఛాగర్భతు లగుసతులనైతంబు నోర్చి కూర్చుకొను
బృహస్పతిప్రభృతుల వినమే యట్టికాయికదోషం బణురేణుమాత్రం బీరేణుక

యందు లేదుగదా మానసికదోషంబునకుం దగినప్రాయశ్చిత్తంబు చిత్తగించుట యుత్తమం బిది నీచిత్తంబునకు రాకున్న నిమ్మత్తకాశిని వర్జించు టంతియకాక క్రూరకర్మంబు బ్రాహ్మణునకు ధర్మంబు గాదని పలుకు రుక్మవంతుతోఁ గూడ వివస్వత్సుషేణవిశ్వావసులను మువ్వురు సుతులట్లపలికిన దురాధర్షామర్షంబున నమ్మహర్షి దురాత్ములారా మాకుధర్మోపదేశంబు సేయవచ్చితిరే యలంఘ్యమ ద్వచనోల్లంఘనదోషంబున నజ్ఞానులై వనజంతుసంతతులంగూడి తపింపుండని శపించి యాముని చెంతనున్న పరశురాము విలోకించి నీవైన నీచంచలాత్మఁ ద్రుంచెదవో లేదోయని యడుగ గడగడవడంకుచు కేలుమొగిచి మీరునోడి వినవడువున నడంచెద ననిన తడవు సేయకు మని తండ్రి తరువిడఁ బెల్లడరు నడలున భార్గవుం డనర్గళధారాశ్రోరంబగు కుఠారంబు దెసచూచినఁ గని కొడు కులారా మిమ్ము నెడఁబాసిపోయెదనని కన్నీరునించుతల్లింగాంచి రుక్మవం తుండు మొదలైన నలుపురుసుతులు మాతృస్నేహంబువలని దుఃఖావేశంబున జననికంఠంబు వట్టికొని తోఁబుట్టువుల మమ్ము మొదట మట్టుపెట్టి మఱిమీఁదట మాతృశిరంబుఁ గొట్టి కీర్తిగట్టుకొమ్మని చెట్టు చలపెట్టిన వారలసైట్టు విడిపింప లేక పరశ్వధాయుధుండు దనమోము చూచిన జమదగ్ని యస్మివిధంబున బగ్గున మండిపడి రుక్మత్పృభృతులమున్నుగా మాతులం గావించి పిదప రేణు కను దెగవ్రేయు మని త్వరపెట్టిన చెట్టుల్కి యిట్టికట్టిడితనంబున కొడిగట్టుట కెట్టిపాపంబు చేసితినో యని యెదఁ బట్టుసాలక సైట్టుకొనుదట్టపు నెవ్వగ నిట్టట్టై యట్టకేలకు నొడంబడి దిట్టతనంబునఁ దనతోఁబుట్టువుల నొకరొకరిఁ జెట్టవట్టి కడకు రాదిగుచుచు వారు తమ్ముఁడా నీకిది ధర్మంబుగాదని వాపో వుచు నొకకేల మాతృకంఠంబు విడక నొకకేల నొడ్డించుకొన నొడ్డారంబు మానక గండగొడ్డంట నన్నలువుర న్నలజడ్డిగంబులు ద్రెంచిన దిగువంబడ్డ తత్కళేబరంబులపై వాలి వారిబిడ్డలు నిల్లాండ్రు కన్నీరు మున్నీరై దొరుగ నురంబులు శిరంబులు మోదికొనుచు బహువిధంబుల విల పించుచుఁ గట్టా యిట్టి శోకం బెట్టు భరింపఁ గలవారము రామా పరశ్వథంబుననే యిఁక మావధంబునుంగావించి యధిపులం జేర్చి యధికపుణ్య పదంబునం బొమ్మని వేఁడుకొనిన నట్టిక్రూరకర్ముండ నౌగదాయని రెట్టించుచుఁగ రైణుకేయుండు దల్లికిం బ్రణమిల్లి యమ్మా భావంబున నిష్టదైవంబుఁదలంచు కొమ్మనిన నమ్మాసిని నాకింక నితరదైవంబున్నదే యనిపతికి నమస్కృతిచేసి మహాత్మా మనోవాక్కాయ కర్మంబుల నీవ దైవంబని యుండుదుంగాని యెం దెఱుంగఁ బురాకృతపశంబున నిప్పుడిట్టిమానసికదోషం బనుభవించితి నీదోషంబు మరణాంత ప్రాయశ్చిత్తంబున నివృత్తంబుగావించి నాజన్మ జన్మాంతరంబుల మీకే

దాసినై పరిచర్య సేయుటకు ననుగ్రహింపుం డని పునర్వందనంబు చేసి కరగత పరశుధారాభీముం డగుపరశురాముం గనుంగొని కుమారకా క్షణభంగురం బైన యీశరీరంబునకుఁ గా విచారంబు వలదు జనకవాక్యోల్లంఘనంబున రుక్మ వదాదులిట్లయిరి గదా సీవైన జనకవాక్యప్రతిపాలనంబున దీర్ఘాయుష్మంతుఁడవై కులంబు నిలుపుమని రేణుక పద్మాసనాసీనయై పుత్త్రా యన్యుల నియమింపక నా పతి నిన్ను నియమించిమేలుచేసెఁగనుక చెదరక ధారదప్పక యొక్కపెట్టునం దె గనఱుకుసీనేరుపు సూతమను మాత తెగువసూచి తల్లి తెగనఱుకుమంచుఁ బెంచి లివే యీచేతులంచుఁ బలపలకస్నిరునించి యొడలు గడగడవడఁక జమదగ్ని దు రాగ్రహదుర్గకుం బలిపెట్టుచందంబున సెట్టకేలకుఁ గోలికుఠారంబున రేణుకశిరం బు గఱుక్కనం దెగనఱికినఁ దలమిడిసి యల్లంతటంబడియెఁ దక్కంతనాళంబున జొల్లున రక్తంబువెడలునప్పుడు హాహాకారంబులు సేయువారును రేణుకపలన నే మిపాపం బిది యధర్మం బనువారును నిట్లయిన స్త్రీలకింకఁబాతివ్రత్య మతిదుర్లభం బనువారును ఋషుల కింతరోపంబు చెల్లునే యనువారును పరశురాముం డతి క్రూరకర్ముండు బొమ్మనువారును రాముండేమిసేయుఁ దండ్రిచెప్పనయట్లు నేసె ననువారును దండ్రి ముదిముది తప్పచెప్పిన నకార్యంబు రామునకుం జేయఁ ద గునే యనువారును జేయకున్న నన్నలపా టొందఁజేయనువారును సెట్టిపాటొం దినఁదానేమి యిట్టిక్రూరకర్మంబున కొడిగట్టఁదగునే బ్రాహ్మణున కనువారును వీ రెక్కడిబ్రాహ్మణులు జన్మాంతరంబున బోయలనువారును బోయలైనం దమవారిం దెగఁజూతురేయనువారును నిట్టియుత్కృష్టకర్మంబున జమదగ్ని కిచ్చటనె యను భవంబునకు రాకపోవునే యనువారును జమదగ్ని సర్వజ్ఞుం డతఁ డెఱుఁగఁడే యిదియెట్టి ధర్మసూక్ష్మంబో యనువారు నైరి యయ్యాశ్రమవాసు లయ్యెడ గరుడగంధర్వసిద్ధవిద్యాధరాదులతోఁగూడ బ్రహ్మరుద్రేంద్రాదు లంబరంబున నిల్చి యాసాహసకర్మం బద్భుతంబని చూచుచుండి రయ్యవసరంబున. 87

చ. బళిబళి నిన్ను మెచ్చితి నపారభుజాబలధామ రామ నీ
వలయు వరంబు వేఁడు మనివారణ నిచ్చెద నన్నఁదండ్రి ప
జ్జలజములందు వ్రాలి మునిచంద్ర యెసంగుము జీవితంబు ల
న్నలకును నాదుతల్లి కనినం జమదగ్ని ప్రహృష్టచిత్తుఁడై. 88

తే. వారివారితలలు వారివారికబంధ, ముల నమర్చంబంచి మునివరుండు
గరకమండలూదకములు పైఁ జల్లిన, సుతులతోఁడ బ్రతికె సతియు నంత. 89

ఉ. నిద్దురవోయిలేచుగతి సీరజలోచన లేచి నవ్వులే
ముద్దుమొగంబుతోఁ బలికి మ్రొక్కిపదానతులైన పుత్త్రులం
దద్దయుఁ గౌఁగిలించి మునిదారలతోఁ దగసుద్దులాడుచున్
నిద్దపువేడ్క నందఱను సివ్వెరపాటున ముంచె నత్తఱిన్. 90

క. విరిసోనగురిసె మొరసె, న్నురదుందుభు లపుడు మిగులఁ జోద్యములనుదుం
బరితోషంబున వేలుపు, దొర లెన్నిరి వందిమాగధులవలె నంతన్. 91

క. జమదగ్ని యొసఁగె రామున, కమితభుజాబలము సంగరాంగణవిజయం
బమరనరాజేయత్వము, నమరత్వము లోనుగాఁగ నఖిలవరములున్. 92

క. హర శిష్యుండై నురరిపు, హరణం బొనరించి శివుదయఁ దివ్యాస్త్రో
త్కరముఁగని గుహునిపై మ, చ్చరమున భేదించె గ్రౌంచధరమొకకోలన్.

సీ. అంతటఁగార్తవీర్యార్జునుం డొకనాఁడు వేటలాడఁగవచ్చి విపినవాటి
గజగండభేరుండఖడ్గాదిదుష్ట సత్త్వములను ఖండించి శ్రమముమించి
జమదగ్ని యాశ్రమస్థలముఁ బ్రవేశించి యతఁడు విందొనరింప నారగించి
కామధేనువుఁగాంచి కలుగదొకో యిట్టి యావునావంటిజనాధిపతికి

తే. నంచు నెంచుచుఁ బురమున కరుగ నతని
చిత్తమెఱిఁగి కుమారు లుద్వృత్తు లగుచు
రాముఁ డటలేనివేళ నాశ్రమముసొచ్చి
కామగవిఁదెచ్చి తమయింటఁ గట్టికొనిరి. 94

శా. ఆవార్తల్వీని భార్గవుండు పటురోషావేశసందీప్తనే
త్రావిర్భూతహుతాశనప్రభవ ధూమాకార ఫాలస్థల
వ్యాపల్లద్భృకుటీ మహోగ్రుఁడయి దోరంచక్కఁ గారంబుతో
వే వచ్చెన్నగరాటవీ జనపదాన్వేషంబు గావించుచున్. 95

చ. అల గాధేయుఁడు చక్రవాళ కులశైలాంభోధిదేవాప్సరో
లలనాదిప్రతిసృష్టిచేసె నన సాలంబు ల్మహాసౌధరా
జులు శోయంబు నృపుల్సుతు ల్మొగలుగా సొంపొందు మాహిష్మతిం
దిలకించెఁ భృగురాముఁ డద్భుతరసోన్మేషనిమేషంబుగన్. 96

మ. కని యాకా కృతవీర్యనందనునిభాగ్యం బంచుఁ దద్రోపురం
బున నుగ్రాకృతి నిల్వ నచ్చటిజనంబు ల్భర్గ్వతోఁ బోయి య
ర్జునభూభర్తకుఁ దెల్ప నాతఁడు గడుం బ్రోద్యంబుతోఁ దోడితె
మ్మనుచు న్నైజపురోహితుం బనుప నయ్యార్యుండు శీఘ్రంబునన్. 97

తే. ఎదురుగావచ్చి నృపతి మిమ్మిపుడుతోడి, తెమ్మనియఁబ్రేమ భృగురామరమ్మటన్న
భార్గవుఁ డనర్గళాగ్రహభర్గపటిమ, నిట్లనుచుఁబల్కె నృపపురోహితునితోడ.

క. మేమేటికి వచ్చెద మటు, కామగవిం దెచ్చి యొసగు గ్రక్కునననినఁ
భూమీసురుఁ డెఱిఁగి ధరి, త్రీమండలపతికిఁదెల్ప ధీరతనతఁడున్. 99

క. తనయులకుఁ జెప్పిపంపిన, విని వార లొసంగ మనిన విభుఁడు నుతులఁ గా
దనలేక గోసహస్రము, వినయంబున నొసఁగఁబనుప విప్రుఁడు నటులున్.100

క. ఒసఁగినఁ గనుఁగొని కనుఁగొన, నెసఁగినకెంజాయపాసఁగ ఋషిపతి మద్ధే
నుసమానులె యీధేనులు, మసారమున కెనయె గాజుమణు లెన్నైనన్. 101

తే. వలదుపొమ్మన విప్రుఁడావార్తఁ దెలుప
విని నృపాలుఁడు మాతోడ వికటమేల
విప్రుఁ డేమాత్రమునైన వేడ్కఁ జెంద
వలయు ననుమాట వినఁడె భూవలయమునను. 102

తే. అటులుగాకున్న దనయిచ్చు యాత్మజులకుఁ, జెప్పిపంపిన విన రేమిసేయువాఁడ
ననిన నామాట విప్రుచే నాలకించి, యేల కించిత్తు నన్నించుఁ డితఁ డటంచు.

ఉ. మున్నుగ ద్వారరక్షుల సముద్ధతసంగరరంగదక్షులఁ
ఛిన్నులసేయు భార్గవుని సేనలుగూడి యుదుర్వ భూధరా
భ్యున్నత మత్తదంతి హయతుంగశతాంగభటవ్రతానముఁ
ఛిన్నముచేసె రాముఁ డతిభీమ కఠోర కుఠారధారలన్. 104

తే. అంత హతశేషమైన సైన్యంబు గొంత
యెంతయును భీతినేఁగె దిగంతములకు
నంతయును విని రోషితస్వాంతుఁ డగుచుఁ
జింతఁ జేయుచు మేదినీకాంతవరుఁడు. 105

క. తనచేతనున్న చాపముఁ, బనిచి నిషంగంబు మెట్టఁబనిచిన నదియుం
జని గొనయమెక్కి చాపము, దనయంతనె సంధిలె న్నిశితప్రదరములన్. 106

క. సంధిలుచు భూనభోంతర, బంధురతన్నిగుడుబాణపంక్తులు దునిమెం
గంధరగణముల సప్త, స్కంధముగతి రాముఁడల్లచాపము దునిమెన్. 107

క. చాపము దునిసిన నిషునిధి, రోపంబులు వెడలి తనదు యొమ్మగలింపం
గోపంబున భృగుపతి ప్రతి, రోపంబుల నృపునిశరధి రూపఁడగించెన్. 108

ఉ. అంతట నర్జునుండనుప నాయుధము ల్బహురూపధారులై
యంతకదండదారుణములై శతకోటి శితంబులై హయాఃకాంతకరోజ్జ్వలంబులయి కాలమహాభుజగాదిరాజదు
ర్దాంతములై హుతాశన కరాళములై తనపైపయింబడన్. 109

క. పరశువున రాముఁ డన్నిటి, నిరసింపఁగ నృపతి యణిమనేర్పున నణువై
పరికింపఁగ వచ్చినదనుఁ, బరమమహా యోగిదెలిసిపట్టఁ దివురుటన్. 110

చ. దివి భువి నిండియున్న ఘనదేహము మేరులసత్కిరీటము
న్వివిధ విభూషణంబులును వేయి విధంబుల నాయుధంబు ల
త్యవితథ తేజము న్మహిమనంది త్రివిక్రముఁబోలియున్నన
య్యవనిపుఁడించె నంచిత శరావలి రాముఁ డచంచలాత్ముఁ డై. 111

మ. గరిమన్ ధారుణీ ద్రోక్కెడిక్కరులు మ్రొగ్గం గట్టు లిట్టట్టుగా
ధరణీవల్లభు డంత భార్గవుఁడు తత్పాదంబు నుగ్రాశుగ
స్ఫురణ న్నించిన ఖడ్గఖేటధరుఁడై భూమీశుఁ డత్యాశుగ
త్వరతో మింటఁ జరించుచున్ లఘిమచే దర్పం బనల్పంబుగన్. 112

క. ఖగగతి వ్రాలి ఖరాసి, నభృగురాము శిరంబువ్రేయ ఋషి పరశున్నతం
దెగనఱికినఁ దత్ఖడ్గము, జగతీనాయకుఁడు ప్రాప్త సౌభాగ్యమునన్. 113

ఉ. హా యనిచేయిసాఁప బహుళాయుధము ల్చెయిగూడు నన్నియు
న్వేయివిధంబులం దునుము వేగ భృగూద్వహుఁ డంతలోనఁ బె
ళ్కాయుధము ల్ధరించు మనుజాధిపుఁ డంతనె త్రుంచు రాముఁడు
న్నాయక కోటులేసి సురసంఘము విస్మయమంది చూడఁగన్. 114

క. అహమిక భార్గవు డిటువలె, బహులాయుధ తతులఁదునుచుఁ బ్రాకామ్యమహా
మహిమాధ్యుఁడు నీరమురహి, మహిలీయముగాఁ గుఠారి మహి భేదించెన్.

మ. ఒకచోఁదేలి మహీశుఁ డీశతగిరిం ద్రోస్యధ్వ ధారోహుఁడో
త్సుకుఁడై సేనకుఁ జేయివీచిన భటుల్ఖుల్లాది నానాయుధ
ప్రకరంబు ల్వెలుఁగ నృభృగూద్వహుని పైపైఁబర్వ సుర్వీజముల్
వెకలిం గట్టుచనంతఁదా నెగసివార్లిలె న్రాముపై నత్తఱిన్. 116

సీ. నిబిడరోషజ్వాల నేత్రాగ్నిశిఖలతోఁ బటుతరోగ్ర ప్రతాపంబువెలుఁగ
నిటలవక్రీభవ చ్ఛటుల భ్రూకుటితోడఁ గోదండనండంబు గొనయమెక్కఁ
గటువంతనంఘర్ష కిటకిటస్వనముతో శింజినీనినదంబు సెన్నుదుపఱుప
ద్వేషణభీషణ భాషణంబులఁగూడి క్రొవ్వాఁడితూపులు గుదులుగొనఁగఁ

తే.జించి చెండాడె ధరణిలో దంచదహిత
హైహయాధీశసేనల నగవితతుల
జలజములు ద్రుంచు మదమదావళము లేవ
రాముఁ డాహవవిజయాభిరాముఁ డగుచు. 117

తే. శితచే నంత ధారుణీ వల్లభుండు, మెఱుఁగుమెఱసిన రీతి భ్రమించుచుండి
యఖిల సైక్కులఁ దానయై యనుపమాన, మానమున నిట్టులనియె నస్మాన్నిగాంచి.

ఉ. భార్గవరామ నీవు నొకపౌరుషశాలివిఁగా లె మచ్చమూ
వర్గముతోడఁ బోరెదవు వద్దిక సాహస మస్మదీయదో
ర్దర్పళనిర్గళద్బహువిధాస్త్ర పరంపర కోర్చి నీవ్రఁగా
భర్గుఁడవో ముకుందుఁడవొ పాఱుఁడ వింతియకాక పాఱుమీ. 119

చ. ధరణిసురుండ వంచుఁ జెయి దాఁటితిగాని పరుండవైన దు
ర్భరశరమండలిం గెడపి భండనసీమ బరుండ నుంతు సం

గరముద్యమించు మింకయినఁగాక యెదిర్చిన నోర్వఁ జెప్పితిఁ
దురితము లేదు నాకిఁకను దోఁచినరీతి నొనర్తు గ్రక్కునన్. 120

చ. పొలుపుగఁ గొండకట్టెలకుఁ బోఁబోడివానివిధంబుదోఁప గొ
డ్డలి యిదియేమి దీనజగడం బొనరింపఁగ వచ్చితే బళా
బళ భృగురామ యన్న నరపాల సిజంబు సమిత్ప్రియుండనై
నలుప్రగ నర్జునచ్ఛికమొనర్పఁగ వచ్చితి నంచు రాముఁడున్. 121

శా. పౌరా వి ప్రుఁడ నంచు నం జులకసేయ న్వచ్చితే మంచిదే
రారమ్మా ధనుపూని నీకయినశౌర్యం బేను వీక్షించెద
న్మారత్వంబులు మీకె యంచు నజుఁ డెచ్చో ముద్ర గావించెనే
లేరా బ్రాహ్మణకూరు నింకిటను గల్పింతు న్ననుం జూడుమా. 122

మ. ప్రమథేంద్రుండు నుతింప నంపమొనచేఁ గ్రౌంచాద్రి భేదించి మా
ర్గముఁ గల్పించితిఁ దొల్ల నంచలకుఁ దత్కాండంబుల న్నీ దువ
క్షము భేదించి మదీయకీర్తినవహంసం బెల్లచోఁబోవ మా
ర్గముఁ గల్పించెద నాబలంబుగను మింకం గార్తవీర్యార్జునా. 123

తే. అనుచు రాముఁడు ఘనరీతిఁ దనపృషత్క, తతి సహస్రకరస్ఫూర్తి దరలఁ జేయఁ
బఱచె నంతటఁ నర్జున పక్షబలము, మానసమున కధీనమై మనుజసమున. 124

ఉ. అంతట భార్గవుండు బిధురాగ్రకఠోర కుఠార ధార దు
ర్దాంతమహాకృతారి ధనితా జనితాస్రము కార్తవీర్యభూ
కాంతభుజాసహస్రము సగర్వసహస్రముగాఁగ మించివి
భ్రాంతునిఁజేసి కుత్తుకకుఁబాసెశరంబున దక్షిణంబునన్. 125

తే. కార్తవీర్యుఁడు ఘనసమీకార్తవీర్యు
డగుచుఁ గూలిన ననోన్య మయుతు లగుచు
నతని పుత్త్రకు లయుత సంఖ్యాతు లెల్ల
కడల కేగిరి ప్రాణము ల్గాచి కొనఁగ. 126

చ. అనఘృతకీర్తికామగవి నాజిశరత్కబలీకృతార్జునుం
దెసలఁ జరింపఁబంచి జగతీవరజాహృతకామధేనువుఁ
మసలక తెచ్చియిచ్చి నృపమారణముఁ జమదగ్ని మౌని కిం
పెసఁగఁ గుఠారి దెల్ప నతఁ డిట్లనియెఁ సవిషాదచిత్తుఁడై. 127

సీ. నిరతంబుఁ గొల్వఁడే దురితంబు లణఁగించు దానేప్సితార్థాగి దత్తయోగి
భుజశీమ నిల్వఁడే నిజధామసంరక్షితాబ్ధి చతుష్కాంత నవనికాంతఁ
జెఱసాలవెట్టఁడె మెఱ సాలవెట్టంగఁ బ్రభనజయోత్కంఠుఁ బ జ్జిక్కకంతు
ధృతిదృప్తుఁజేయఁడే యతితప్తుఁడై వేఁడు సకలదాహాపహారుజాతవేదు

తే. నకట సామాన్యుఁడే యణిమాదిసిద్ధి, సిద్ధకీర్తిభువన ప్రసిద్ధకీర్తి
స్నిగ్ధసద్గుణరత్న ప్రసిద్ధమూర్తి, శత్రుసమవర్తి యర్జునచక్రవర్తి. 128

క. ఒకయావున కై నృపునే, టికిఁ జంపితి వింతకటికిఁదెందము దగునే
యకటా విప్రున కఘనా, శకముగ నిఁకఁ దీర్థయాత్ర సలుపుము పుత్రా. 129

క. అనినం గాసిమ్మని పని, విసియె భృగూద్వహుఁడు కార్తవీర్యసుతులు తం
డ్రిని జంపిన పగ తీరుచు, నొనవలెనని పొంచియుండి క్రూరాత్ములై. 130

మ. ఒకనాఁ డాశ్రమవేదికాంతరమున న్యోగాధ్యులై యున్న య
య్యకలంకున్ జమదగ్నిఁ జుట్టుకొని చేయంటఁ జడల్పట్టి మ
స్తకముం బాణి కృపాణిఁగొట్టి ధరమీఁదన్ వ్రాల్చి వేచున్న రే
ణుక హానాథ యటంచు మోదికొనియెఁ శోకంబుతోఁ బల్మఱున్. 131

తే. వీఁటిలోపలఁ దీర్థంబు లెల్లఁ దిరిగి, యప్పుడచటికి భార్గవుఁ డరుగుదెంచి
తండ్రిఁ గనుగొని శోక దందహ్యమాన,మానసుండయి విలపించె దీనుఁడగుచు. 132

క. కల్పనై నఁ బరుల కాపదఁ, దలఁపని నీట్టిటీడు దైవముదలఁచెం
దలక్రొవ్వి నేనొనర్చిన, కలుషంబున నేమి సేయఁగల నిఁక తండ్రీ. 133

తే. అనుచు వగచుచునున్న చో మునులు రుచిర
వాగమృతధారఁవచ్చోకవహ్ని నణఁచి
తండ్రికై తర్పణాది కృత్యములు దీర్పు
మనిన భార్గవుఁ డనియె నత్యాగ్రహమున. 134

క. అనదవలె నదిజలంబుల, జనకునకుం దర్పణం బొసంగుదునే య
ర్జునసుతశోణితములచే, నొనరుతు వినుఁ డదియుఁగాక నొక్కప్రతిజ్ఞన్. 135

చ. ఇరువదియొక్కమాఱు జనయిత్రి యురఃస్థలి మోదికొంట నే
నరసితి నన్నిమాఱులు నృపాన్వయజాతుల దుర్వినీతులఁ
దురితసమేతులఁ ఖలులఁ ద్రుంపకమాన నటంచుఁ గ్రోధియై
పరశువుఁబూని యర్జుననృపాలకుమారజిఘాంస నత్తఱిన్. 136

సీ. మునుమున్న నతిరయంబునను మాహిష్మతి కరిగి తన్గనుఁగొని యార్తులగుచు
నెఱుఁగకచేసితి మితప్పు నైరింపు రామరామయటంచుఁ బ్రాణభీతి
బతిమాలివేఁడినఁబదములువాఱిన సందులుసొచ్చిన శరణమనినఁ
దలవీడ మొలవీడ నలుగడఁబఱచినఁ బూరిగ్రసించినఁ బోవనీక

తే. బ్రహ్మఘాతుకులార దురాత్ములార, దయయుథర్మంబుమీయందుఁనఁ బదగునె
యనుచు గోచరులైన యర్జునసుతులను,బాఁతిగొఱియల నఱకిన పగిది నఱకి.137

చ. పురముల కేగు భూవరులఁబోరికిరమ్మని చీరు వచ్చినం
బరశువుచేతఁ జీరు భయపడ్డనృపాలురు రాకయున్న స

త్వరమున నీడ్చి తెచ్చి యమవాసముఁ జేరుచు నిట్లు ధారుణిం
దిరుగుచు నెల్ల రాజుల వధించె భృగూద్వహుఁ డట్టివేళలన్. 138

సీ. కొట్టివై చినతల ల్గుట్టలై కాటుకకొండలదండిని మెండుసూప
భూరిమాంసంబులు ప్రోపులై మించుచుఁ గాంచనాచలములకరణిఁ గాంచ
నాకసం బంటిన కీకసరాసులు రజితశైలంబుల రహిఁగహింప
నెఱ్ఱనై నెత్తురుటేఱులువాఱుచు శోణనదంబుల సొంపు నింపఁ

తే. జెలఁగి మెసవుచు భూతము ల్సందులాడె
కంకగృధ్రాదిఖగముల కలువుదీఱె
నారదుఁడు మెచ్చుచును దందనాలుపాడె
ధరణి నిర్భరయగుచు సంతసముఁగాంచె. 139

తే. ఏనుమడుగు లగుచు నిల రాజరక్తంబు, గనె శమంతపంచకప్రసిద్ధి
రాముఁ డాజివిజయరమఁగూడి క్రీడింప, నలరుకుంకుమంపుఁగొలనులనఁగ. 140

సీ. ఇవ్విధంబున రాముఁ డెల్ల రాజుల ద్రుంచి చిత్రశక్తిని గురుక్షేత్రమునను
బరిహృతపాతకపంచకంబుగ క్షోణినాయకరక్తంబునను శమంత
పంచక మొనరించి భక్తితోనటఁబితృ తర్పణంబు ఘటించి ధన్యుఁడగుచు
నశ్వమేధముచేసి యలసరస్వతిలోన నవభృథస్నానంబు లాచరించి

తే. యవని దక్షిణగాఁగశ్యపున కొసంగఁ
దన్మహత్త్వంబునను జమదగ్ని శీర్ష
యుక్తుఁడై స స్తబుషులలో నొక్కఁ డగుచు
వెలుఁగుచున్నాఁడు నక్షత్రవీథియందు. 141

ఉ. అంతట శాంతిఁగైకొని వనాంతమునం దపమాచరించె దు
ర్దాంతమహాభిరాముఁ డగురాముఁడు నయ్యెడ గాధిమేదినీ
కాంతకుమారపౌత్రుఁ డతిఘాతుకబుద్ధి పరావసుండు తా
త్రాతకుఁజేరవచ్చి దురహంకృతిమీఱఁ దృణీకరించుచున్. 142

మ. మును మున్నీటిపుప్రతిజ్ఞ చేసితివి నిర్మూలింతు క్షత్రం బటం
చును నేఁడేల భయంబుఁజెందితివి యిచ్చో నట్లుగాదే ప్రవ
ర్ధనరాణ్ముఖ్యులనొంపవేమిటికిఁగారా వారు రాజు ల్గినుం
గనినం బోవఁగనిత్తురే తొలఁగు మింకన్ దుష్ప్రతిజ్ఞానిధీ. 143

వ. అని సదృక్షమునిసమక్షమంబునం బరావసుం డధిక్షేపించిన నతనిపక్షరూక్ష
ణుండై భృగుకులాధ్యక్షుం డిట్లనియె. 144

క. బాలురు వృద్ధు లటంచును, జాలించితిఁగాకవెఱచి క్షత్రియుల కీకన్
నేలంగల రాజులను స, మూలం బాబాలవృద్ధముగ ఖండింతున్. 145

మ. అని యత్యుగ్రత భార్గవుం డవనిలో నాబాలపృథ్వంబుగాఁ
దునిమెన్ రాజుల నేమిచెప్పుదును దద్రోషంబు రాజాంగనా
జనగర్భంబుల నూఁచె హుంకృతి ధనుజ్యాటంకృతిన్ ఘోరగ
ర్జనలన్ రూక్షనిరీక్షణచ్ఛటల దుర్దాంతాట్టహాసంబులన్. 146

తే. ఇవ్విధంబున రాజుల నెల్లఁద్రుంచి, యరిగి మఱికొన్ని నాళ్ళకుఁదిరిగివచ్చి
ఆదిదనృపృష్టిపథమున కందనట్టి, గర్భములఁ బుట్టుశిశువులఁ గని వధించు. 147

కా. ఈలా గిర్వదియొక్కమాఱు నృపులన్ హేలాగతిన్ రాముఁడా
బాలప్రౌఢజనంబుగాఁగ వధియింపన్ రాజకాంతావిలా
పాలాపంబులు భూమినెల్లెడల మెండై నిండెఁ దద్దైన్యము
న్మాలించె న్మదినించి కశ్యపుఁడు రాముం జేరి దీవించుచున్. 148

మ. ఇల నిక్షత్రమొనర్చి చేసితి మఖం బీవిశ్వవిశ్వంభరన్
బలిరే దక్షిణగాఁగ నిచ్చితివి దానక్షత్రధర్మంబులం
గలరే నీసరి యీక్షితిస్థితిని సాక్షాత్పంకజాక్షుండ వీ
వలఘుస్తోమయశోభిరామ భృగురామా సార్వభౌమాంతకా. 149

క. మాకొనఁగిన వసుమతిలో, నీకేటికి సంచరింప నిఁక దక్షిణర
త్నాకరతీరముఁజేరుప్ర, భాకరశశికులవిరామ భార్గవరామా. 150

క. అన మంచివి యని రాముఁడు, చని చాపంబెక్కువెట్టి శరము [1]దొడిగి వా
ర్ధినిఁ గొట్టఁ బోయి నంతసె, తనరంగా కొంతచోటు తత్క్షణ మొసఁగెన్.

తే. అందు విహరించె రాముఁ డనంత నంత
బ్రాహ్మణులకిచ్చి యంతఁ దపంబుసేయఁ
జనియెఁ గశ్యపుఁ డవని కాస్యప యనంగ
నమరె నదియాది మతియుర్వి యీఁట వినుము. 152

చ. క్షితిసురు లిట్లుకశ్యపునిచే మహిగాంచి ప్రభుత్వమొప్ప సం
తతమును రాజభోగపరతంత్రత భార్గవుచే ననాథలై
గతిమఱి యొండులేమి నృపకాంతల సమ్మతి బల్మినైన సం
గతియొనరించుచుం గ్రతుమఖక్రియ లన్నియు నీఁగి రయ్యెడన్. 153

తే. తగిన దండంబులేమి నుద్దండవృత్తి, వైశ్యులును శూద్రులును విప్రవరు లుదార
గోధనాదుల బలిమిఁ గైకొనఁగఁ దొడఁగి, రిట్లురాజకమై ధర్మ మెల్లఁ జెడిన. 154

క. కుతలం బతలం బంటిన, వెతలం బడుచున్న జనుల విని కశ్యపుఁ డూ
రుతలంబున నెత్తఁగ శ్లో, శితలం బుర్వీయనఁ బరఁగు నృపకులతిలకా. 155

---

1 దొడిపరెం, ధనిశోభుఁవేడఁజుట్టుం, దనలోఁ జేటంతచోటుఁ దటమున నొసఁగెన్.

వ. ఇవ్విధంబున కశ్యపమునివలన సముద్ధరింపంబడిన ధరావరోహ యద్ధీరాగ్రణి కిట్లనియె. 156

మ. అనఘా విప్రులు బ్రోవలేరు నను బ్రోద్యద్బాహుశౌర్యంబుచే
ఘనులే రాజులె గాని భార్గవమహాగ్రక్రోధదావాగ్ని ద
ప్పినవార ల్లలరందు నందు నృపతు ల్వేరొక్కిందు నన్నామము
ల్వినిరప్పింపుము వారి ధర్మపరుల న్విఖ్యాతశోభ్యులన్. 157

సీ. కశ్యపమునినాథ కాచితిఁగొందఱ హైహయులను గుహలందు దాఁచి
పౌరవాన్వయుఁడు విదూరథతనయుండు ఋక్షవద్గిరియందు ఋక్షరజు
సౌదాసవర్యుండు శక్తిజ శరణొంది దధివాహసుతుఁడు గౌతమునిఁ గొలిచి
గోపాలనముఁజేసి గోపతియనురాజు వత్సముల్వేఁడుచు వత్సనృపుడు

తే. గృధ్రకూటమనెడు గిరినికోలాంగూల, జాతివలనభూతి జలధిచే మ
రుత్తుసుతులు మువ్వురును బ్రతికిరివారిఁ, బతులఁజేయు నాకు భవ్యమతుల. 158

మ. అని ప్రార్థించిన మంచిదే యని దయాయత్తచిత్తంబుతో
మునిచూడామణి శిష్యులం బనిచి సమ్మోదంబుతోఁ దెచ్చి వా
రిని సామ్రాజ్యపదాభిషిక్తుల నొనర్చె న్వారలుఁ భూమిపా
లనముంజేసిరి ధర్మమెచ్చ జన ముల్లాసంబుఁ గాంచె న్నృపా. 159

తే. విప్రులకు రాజసతుల కావిర్భవించి, రుత్తమక్షత్రియులు ధర్మయుక్తు లగుచు
నంతటను వారి సంతతులతిశయిల్లె, ధరణి నంతటఁ దామర తంపరగుచు. 160

తే. భార్గవుం డిప్పుడు మహేంద్రపర్వతమున
నున్న వాఁడు తపోధను ల్దన్నుఁగొలువ
నాతఁడేగాదె భీష్మకర్ణాదులకును
జాపవిద్యోపదేష్టయై జయము లొసఁగె. 161

మ. అనఘా యీభృగురామచర్య వినువా రత్యంత పుణ్యాత్ములై
యనిశంబుఁ బహుభోగభాగ్యములు దీర్ఘాయుష్యమై దుష్యముల్
ధనదాన్యంబులు బుత్రపౌత్రులును భద్రంబు ల్మనోభీష్టము
ల్గని రాజిల్లుదు రెందుఁ గాంతురు తుదిం గైవల్య సామ్రాజ్యమున్. 162

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు దెల్ప విని ప్రమోదాన్వితుఁడై
జనమేజయుఁ డవ్వాలికథ, యనఘా వినవలతుఁ దెలుపు మని యడుగుటయున్.

ఉ. తీక్ష్ణమహామహోనిధిసుధీయత దారకతాగదారకా
కక్ష్యకలావిహార యదుజాలసమాచ్ఛవివార యాశ్రితా
భీష్ణముపంచితాత్మ యవిభిన్నదృశోరచితాత్మమేదినీ
రక్షవిధాన దానచతురన్న యశోధన శ్రీయశోధనా. 164

క. పుంఖ్యాతియుత సరస్వతి, సాంఖ్యవిశేషజ్ఞ యోగశాస్త్రాభిజ్ఞా
సంఖ్యావత్పరిపోషక, సంఖ్యాతిగసుగుణధామ సచివలలామా. 165

పంచచామరము. ధరాజరాజరాధిరాజదాతృతాజితాంగణా
ధరాజరాజరాజ దేవతావధూప్రదానసుధా
ధరాధరాధరాధరామృతస్పృహా మహావసుంధరా
ధరాధరాతిశౌర్య ధైర్య దారితారికంధరా. 166

గద్య. ఇదిశ్రీరామభద్రదయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తతరాష్ట్ర
భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయ సకలవిద్వత్కవిజనవిధేయ భరణిదేవుల నాగ
నామాత్యసుధాసముద్రసమున్నిద్రపూర్ణిమాచంద్రరామమంత్రీంద్రవ్రణీతం
బైన దశావతారచరిత్రం బనుమహా ప్రబంధంబునందు షష్ఠాశ్వాసము.

౬. భృగురామావతారకథ సమాప్తము.

౭. శ్రీ రామావతార కథ.

సప్తమాశ్వాసము.

శ్రీయుతధామదిశాక్షౌ
మాయతసితకీర్తిధామ మగడలకులధౌ
రేయభుజావిక్రమగౌ
రేయసుధీగేయసత్యకృష్ణామాత్యా.

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, శేఖరున కిట్టులను వ్యాస శిష్యమౌని
ధరణినాయక రామావతార మిఁకను, దెలియఁ జెప్పెద వినుమని తెలుపఁదొడఁగె.

సీ. హరిబింబరమావిహారకేళీశ్రాంతి హరికేతనమనోహరిరథము
గంధనాగధుతాభ్రగంధవతీజాత గంధవ్రసూనసగంధపదము
వాహనైకగతిప్రవాహ పాంసులగంధవాహధూసరి తాంబువాహఘటము
వీరరసోన్నద్రవీరభద్ర హసద్గవీరమాహవ మహావీరభటము

తే. ధర్మపరధర్మసాధర్మ్యభర్మవిశ్వ, కర్మనిర్మితశర్మదనర్మహర్మ్య
నిర్మలాభోర్మిదృశిధాతుకర్మితాచ్య, తాభ్రమథ్యాపురం బయోధ్యాపురంబు.

క. ఆపురమేలుఁ దశరథ, భూపాలకుఁ డాజివిజయభుజభుజగమహా
చాపాహితరోపాహృత, కోపాసృతవిమతనృపతి కులపాలకుఁ డై.

చ. అతఁ డొకనాఁడు నిండుకొలువై చెలువై బలవైరికెంతయుం
బ్రతియగు తీవిమీఱఁగ బరాకుపరాకు పరాకటించు వం
దితతులుసారె మ్రొక్కు ధరణీతరుణీ పరిణీవరాళి ను
న్నతరుచిఁ దెల్పఁ గానకలనా లలనాకలనాదముల్వినన్.

సీ. విశ్వంభరా భారవిధుర కుంభీనస ప్రతిసృష్టి యెవ్వాని బ్రహ్మయష్టి
గాఢాంధకారనిర్గంధ నఖమసరోజపకరం బెవ్వానిజపసరంబు
ఘటజాత గౌరవోత్కటహర్షి తార్థ విగ్రహచండి యెవ్వానిమహితకుండి
కనకగర్భాసాధ్యశాశికే ష్టనిధానతోషితం బెవ్వానిభాషితంబు

తే. కమలసంభవకమలేశ కమలభృత్క, లాకలాపాది సురలోకలోకభయద
కలశదత్తాత్మి యెవ్వాని జలరుహాక్షి, యట్టిఘనుఁడు వసిష్ఠసంయమధనుండు.

క. చేనుదెంచిన నెదురుగఁ జని, వినయంబునఁ దోడితెచ్చి విభుఁడు సువర్ణా
సనమున నునిచి సపర్యలు, నొనరిచి యిట్లనియె నతిమృదూక్తులుమెఱయన్. 7

మ. అనఘూత్తా యనపత్యతాదురిత మత్తాళీంద్రమస్మన్మనో
వనజాతాని శజాతమోదరసనేవంజొక్క నేసౌఖ్యముం
గనలేనైతి సమగ్రభోగముల నింకం దన్మిలిందంబు గ్ర
క్కున వారింపుము భూరిసంతతి యొసంగం జాలఁ బ్రార్థించెదన్. 8

తే. అనిన సమ్మతి ఋశ్యశృంగాదినూని, పతులఁగూడియరుంధతీప్రాణనాథుఁ
డశ్వమేధంబు సేయించి యధిపుచేతఁ, బుత్రకామేష్టి వేల్పింపఁ బూనునపుడు.

సీ. శచిముద్దుమోమునఁ జక్కగాఁ దిలకంబు దిద్దిపెద్దకవచ్చె దేవభర్త
కులశైలతనయ చెక్కులయందు మకరికా ల్వ్రాసివ్రాయకవచ్చె వామదేవుఁ
దొడికంబుగా వాణినిడువాలుకీర్జడ యల్లియల్లకవచ్చె నబ్జభవుఁడు
కలిమిపూఁబోడి గుబ్బల కస్తూరి పూసిపూయకవచ్చె వాసుదేవుఁ

తే. డన్యదివిజులు చామున్న యట్లు వచ్చి
రింతయును దామసములేక ఋశ్యశృంగ
మౌనిమంత్రబలాహూయయానను లగుచు
సహహ కొనియాడఁ దరమె యయ్యనఘుమహిమ. 10

మ. హవిరర్థాగతదేవతావిరహరుష్యన్నిర్జరీభేదన
వ్రవణానంగసమాహృతవ్రసవసర్వస్వామృతాహారలో
కవనీదోహదధూమమో యన వపాగంధస్ఫురద్ధూమధూ
మవితానంబు నభోంతరాళపదవిం బర్వెఁ ఘనశ్యామమై. 11

క. ఆయెడ శిఖభవ పురుషుఁడు, పాయసభాజన మొసంగె బహువిధమంతో
పాయసభాజనక్లప్తన్, పాయసభాజనములలర నవనీపతికిన్. 12

సీ. దశరథమేదినీధవుఁడు పాయస మగ్రసతికిఁ గౌసల్యకు సగమొసంగి
పిమ్మటఁ గైకేయ ప్రియురాలు గావున కడమ యియ్యఁదలంచి కైకకన్నఁ
బ్రాయంబుచేఁ బెద్దపత్ని నుదాసింపఁ బాడిగాదంచును బరికపాలు
మాత్రంబొసంగి సుమిత్రకుఁ గైకకుఁ బాతికె పాలిచ్చి పరకపాలు

తే. మరలి యల్లసుమిత్రకె మమతనొసఁగె
మునుపుఁగొంచెమె యిచ్చితి ననుచునెంచి
యంతఁగాంతలు దత్పాయసాంశములను
మెసవి యారూఢగర్భలై యెసఁగుటయును. 18

సీ. హరువుగా మృగనాభి యలఁదితే కుచచూచుకంబుల సైల్యంబు గదియనేల
విడియంపుకప్పురంపువెలిడాలుగ్రమ్మెనే పసిఁడిచెక్కులువెల్ల బాఱనేల

కటికుచంబుల సీర్ష్యగాంచెనే నేఁడైన బలువుఁజూపె నదేమొ యలఁతినడుము
పరమాన్నరుచి గ్రోలఁబరపదార్థములందు నరుచిపుట్టెనొ పల్చనయ్యెఁదనువు

తే. పనులుపఱుచయ్యెనే యింత బడలనేల
లేలువేఁగింతురే పగలేల నిద్ర
యనుచు దశరథుఁ డతిమోదమెనయు నర్మ
వచనములఁ దేర్చె దౌహృదవతుల సతుల. 14

ఉ. మేటిగఁ జైత్రశుద్ధనవమీబుధవారపునర్వసూడుక
ర్కాటకలగ్న వేళ గురురాజులు గూడ గ్రహంబులుచ్చతం
బాటిల నైదుఁ గోసలనృపాలసుతామణిగర్భవారిధిం
గోటిశశాంకతేజముఁజిగురొక్కిన విష్ణుఁడుపుట్టె రాముఁడై. 15

తే. అచ్యుతాంశార్ధమున రాముఁ డవతరింప
హరిచతుర్థాంశమున్నగైక భరతుఁ గనియె
సలసుమిత్రకు వెనుకఁబాయసము గొనియ
నాథునుద్దేశమే ప్రథానంబుగాఁగ. 16

క. గుణవతి సుమిత్ర సుజన, వ్రణతుల హరి పరకపరకపా లొసఁగఁగ ల
క్ష్మణశత్రుఘ్నుల శుభల, క్ష్మణుల న్యుజ్జగమువారుఁ గడుహర్షింపన్. 17

సీ. దివిపిక్కటిలమ్రోయు దివ్యదుందుభుల సంశావంబు లభ్రగర్జనలుగాఁగ
నటియించు నప్సరఃకుటిలాలకలమేని మెఱుఁగులు తొలుకరి మెఱుఁగులుగను
దిలకించు వైమానికులచిత్రభూషణాంబరకాంతి యింద్రచాపంబుగాఁగ
మలయాచలాయాత మందమారుతములు తతశీతవాతపోతములుగాఁగ

తే. జనముదశ్రప్రవాహాము ల్నందడింప, మునిజనానందకందము ల్లోలకలొ త్త
రావణగ్రీష్మతప్తధరాతలంబు, శైత్య మొందంగఁబుష్పవర్షములు గురిసె. 18

వ. అంత. 19

క. సరభసగమనయుళింయుళ, చరణమణినూపురములు సగమెఱిఁగింపం
దరుణులు దెలిపరి యంతఃపురవనితలు సుతులఁ గనుట భూపాలునకున్. 20

మ. ఘనసంతోషము మీఱఁగా దశరథత్మాపాలచంద్రుండు వే
చనికాంచెం బురుటింటిలోపలను గౌసల్యాంక భాగంబునం
గనియైు నిల్చెనొ సర్వలోకముల శృంగారం బనా మీఱురా
ముని గల్యాణగుణాభిరాముని జగన్మోహప్రభాధాముసిన్. 21

తే. దశరథుఁడు రాముఁడై పుట్టె ధరణిలోన, నాత్మయే పుత్రుఁడైపుట్టు ననఁగ వినమె
యట్టియాత్మావలోకనం బవనిపతికి, సమ్మదముఁజేయు నేమియాశ్చర్య మవుడు.

క. పుత్రోత్పత్తిన మొనరించెన్, ధాత్రీపతి రత్న ధాన్య ధనముల విశ్వా
మిత్రుఁడు దనలోఁ దలఁచెం, జైత్రంబుగ నుత్సవంబు సలుపఁగ నంతన్. 22

తే.నామకరణాదికము లుపనయన మొనరి
రమణుఁ డొనరింపఁ గ్రమమున రాముఁ డనుజ
సహితనుగ వంశగురుచెంత సకలవిద్య
లభ్యసించి ప్రవీణుఁడై యధివసించె. 24

క. అట నొక్కనాఁడు కౌశిక, జటివరుఁ డరుదెంచి సవన సంరక్షణముక్
ఘటియింప రాముఁవేడినఁ, గటకట పడుదశరథేంద్రుఁ గని గురుఁడనియెన్. 25

సీ. ధరణి నేకాతపత్రంబుగాఁ బాలించె బ్రహ్మఋశ్వరపదముఁగాంచి
మేనకాధరసుధాపానంబునకుఁజొక్కి రంభనుదిట్టిఁ జట్రాయిగాఁగ
నలుకశక్త్యాదిత్రుల మన్నించిగొనిపించె బభ్రుసుద్విజపుత్రు బ్రతుకఁజేసె
గురుశాపహతుఁ ద్రిశంకుని దివంబుననిల్వఁ బీడించెఁదత్పుత్రుఁ బెక్కుగతుల

తే. వేదమాతను గాయత్రి వెలయఁజేసె, వివిధశస్త్రాస్త్రము లెఱిఁగె విశ్వదమువును
వినవిచిత్రము గాధిపుత్రునిచరిత్ర, మనఘగుణగణ్య దశరథజనపరేణ్య. 26

క. సుతుఁబంపు మితనివెంటం, గ్రతురక్షణమునకు శుభము గలుగు నటన్నన్
క్షితిపతి కుతుకంబున రఘు,పతిఁ బిలువఁగ నూడిగముఁడ బనుపఁగవారున్. 27

సీ. సిగకునందక వెన్కఁజెరలాడుకురులతో లాగియూ మట్టికుళ్లాయి దనరఁ
జిన్నారినొసటి క్రొంజెమట యూడిగములు వలిపెంపు జల్వపావడలఁ దుడుప
నునువెడందయురంబునను జీనిసరిపెణ ల్తిన్న జన్నిదముతో మేలఁ గొనఁగ
బెడఁగుచెంగావిచల్లడముపై బిగియించికట్టినక్రొంబట్టు దట్టికనఁగ

తే. సంజకెంజాయ దగునీలజలద మనఁగ
మెఱుఁగు లెఱుమట్టిజిగితోడి మేను మెఱయఁ
జిగిలిసానాకరంబునఁ జెలువుగులుక
గరిడి వెలుగడివచ్చు రాఘవునిఁగాంచి. 28

చ. వినయముమీఱఁ జేరి రఘువీర పరాకు నృపాలమౌళి చ
య్యనఁ బిలుమన్న వచ్చితి మటన్న విశేషము లేమి కొల్వులో
ననుచు రఘూద్వహుం డతిరయంబున లక్ష్మణుకేలుగండతో
మినుకుఁగడానివ్రాతపని మేలరిగె ల్పయిపై నటింపఁగన్ 29

సీ. శిరసెత్త మునివ్రేలివరుస గన్పులుగల్గు బలుకొమ్ముమగతాల పనులపైఁ డి
సింహలలాటంబు జీవసంతంబులగొడియలు గడవన్నెగొప్పగిండ్లుఁ
బచ్చసూర్యపుటంపుఁ బన్నాగమును మేలి పట్టెచట్టంబు కెంబట్టుపటము
సన్నజీనామాలిజాళువాపిడికుచ్చు ముసనాబుకుచ్చులు పసిఁడిసరిగె

తే. కుట్టుతాపెతబటువులు కొద్దిసులుపు, పట్టయొరఁగును గుంకుమపఱపుచెలువ
పైఠి సీచేలకప్పుఁజొప్పడుకుమార, యంచలం బెక్కె శ్రీరఘునందనుండు. 30

క. అడుగుందమ్ముల రజముం, దుడిచె న్నిబిశావహుండు తోడనె యొకడ
ప్పుడు వడిగ మైత్రినొందుచు, నడకువ సౌమిత్రినడచె నగ్రజువెంటన్. 31

సీ. నగరువాకిటనె యందలము డిగ్గిబుజాన వలెవాటువైచిన జిలుగుఁజేల
కటితటంబునఁజుట్టి గండూష మొసరించి భయభక్తు లమర లోపలికి నరిగి
యొడ్డోలగంబయి యున్న తండ్రినిఁ జేరి జనపతి కౌశికమునిఁ యితండు
నతిసేయు రామ యన్నను బ్రేమ మ్రొక్కిన "శీఘ్రమేవ వివాహసిద్ధిరస్తు"
తే. అనుచు రామునిదీవించి మునివరేణ్యుఁ, డెత్తియక్కునఁ జేర్చుక యేకపీఠ
సీమవసియింప రామ కౌశికులవారి, వాఁడవైతివె యని నృపవర్యుఁ డనిన. 32

తే. మునులపాలిటివాఁడె రాముఁడు నృపాల
నిజమె పల్కితివనుచు భూభృజుఁడు వనుప
రామలక్ష్మణు లిరువురుఁ బ్రేమవెంట
రా మునీశ్వరుఁ డాశ్రమసీమ కరుగ. 33

మ. తలసొంబట్టుకులాయలుం దళుకుసిద్ధాయెంట్లుఁ గస్తూరిప
ట్టెలుఁగర్పూరపునామము ల్దగటుబట్టీచల్లాడల్ ఖడ్గము
ల్మాలవంకు ల్వీలునమ్ములుం గనదొన ల్తుంగొంగుబంగారు దు
వ్వలువ ల్చెల్వుగ రామలక్ష్మణులు విశ్వామిత్రుతో వచ్చుచోన్. 34

సీ. అటునిక్కిచూచిన నమరావతీపురి వీథివారలు వెఱ వేఁకివడఁగ
నిటుబొరసాఁప దిగీశానపురవాసు లళుకొంది సందుగొందులకుఁబొఱ
నటుద్రొక్కి నడచిన నణఁగుభూమిభరంబు భరియింప ఫణిరాజు పడగలెత్త
నిటుగేరినవ్విన సింద్రాగ్ని యమముఖ్య దివిజులంగుళములు నెవులఁ జొనుపఁ
తే. గఱుకుఁగోఱలు మిడిగ్రుడ్లుఁ జుఱుకుఁజూపు
వ్రేలుఁజన్నులుఁ దెఱనోరు వికృతముగను
గదియుతాటకిఁగూల్చె రాఘవుఁడు జటిలు
మూట జవదాఁటకట వనమార్గమునను. 35

వ. ఇవ్విధంబున. 36

ఉ. తావచియించుమూట జవదాఁటక తాటక నొక్కకోలచే
గ్రావముగల్చువజ్రికడకం బడనేసిన రాము మెచ్చుచున్
దేవసియక్కుఁడై యొసఁగె దివ్యతరంబయి మించు నస్త్రశ
స్త్రావళి నెల్లఁ గౌశికుఁ డుదారునకున్ రఘువీరమౌళికిన్. 37

ఉ. కాచె రఘుప్రవీరుఁ డటఁ గౌశికయాగము సత్క్రియాగము
స్నీచవిచారులై దనుగణించక విఘ్నము సేయవచ్చు మా
రీచుఁ బయోధిఁ గూలిచి హరించె సుబాహుని బాహుశక్తి దో
షాచరసేనలం దునిమె సర్వమునీంద్రులు సన్నుతింపఁగన్. 38

తే. గాధిసుతుఁ డంత శ్రీరాముఁ గొఁగిలించి
యాది సమరుల కొసఁగితి వమృత మిప్పు
డాహవాంతంబున విరోధికీహవాంత
మునను మాకు ఘటించితి వనరుహాక్ష. 39

చ. క్రతుఫలదాయి సీకిక ధరాతనయామధురాధరాధరా
మృతము ఘటింపఁజేసెదము మెచ్చుగఁ బోవలె రమ్ము మైథిల
క్షితిపతిజన్నముం గనఁగ సీతవిలాసము సన్నుతింప భా
రతిపతి నేరఁడన్నఁగలరా యిల రామకు నీడుజోడిలన్. 40

మ పులునవ్వు న్తైయితావి విచ్చునుధచేఁ బొంగారుబంగారుక
మ్మిరగంబానును మేను గొను నగుఁదా మిన్నంటి వె న్నంటియా
కుగలె న్వాన్లెలనన్నఁజన్ను లరిరంగున్మించుఁగ్రొమ్మించులక్
హవణించుం గనుమిన్న లెన్న:దరమాయాబోటినాబోటికిన్. 41

క. వెన్నెలవన్నెలకు న్నెల, వన్నెలతవరస్తితంబు లందము జేజే
కన్నెల చిన్నెల వన్నెల, క్రొన్నెల నెన్నుదురు మహిజ కొలఁదియె పొగడన్.

క. అనివర్ణించుచు మిథిలకుఁ, జనుచో బహువిధకథాప్రసంగంబులచే
తను దొలఁగించుచు పథసం, జనితవరశ్రాంతి యల్లజనఁజనెదుటన్. 43

సీ. వికచపద్మకడుంగవిహారమాణరథాంగహంచరచ్చక్రాంగచటులభృంగ
గాహమానపతంగకరత ప్తమాతంగమదగంధిలతరంగమయశుభాంగ
తీరజాతలవంగనారంగతరుసంగకలనినాదవిహంగకలుషభంగ
బహుళశ్రమోత్సంగ పథికహర్షణచంగ సురభిశీతకురంగ వరతురంగ

తే. సురగశయనపదాంగజార్యుత్తమాంగ, జీవితోత్తుంగ జనన్థితిప్రసంగ
కనకగిరిశృంగ నిర్గళద్ధ్వనమృదంగ, ఘనరవజలానుషంగ నాకాశగంగ. 44

మ. కనిశ్రీరామవిభుండు కౌశికనిచే గంగామహత్వంబు వి
చును బల్మాఱు భగీరథక్షితిపతిక స్తోత్రంబు గావించి మ
జ్జనముఖ్య క్రియలాచరించి యటఁగౌశాంబీపురీరాజపూ
జనము ల్గైకొని మైథిలోపవనవీథిం జొక్కి తాన్లక్ష్మణక. 45

క. విమలాత్మక యేమునియా, శ్రమ మిది వికచప్రసూన సత్ఫలపాళీ
రమణీయ మయ్యె జనసం, గమరర్జిత మాట కేమికారణ మొక్కో. 46

క. అనవినిరామునిఁగని రా, ముని యిట్లను రామ గౌతమునిమాశ్రమ మి
వ్వని నెఱ్ఱనిఁగసకుండుట, వినుఁ డించెద వినుము పూర్వవృత్తాంతంబున్. 47

చ. మునుపు రమామనోహరుఁడు మోహినియై భ్రమయింపఁగాఁ ద్రిలో
చనుఁడు సురాసురల్మిగులఁజవ్వఁగ నెంచిరి నాఁడుసృష్టిఁగ

లీనమధుకాధరామణులఁగేవలమేనిక నంతకన్నఁజ
క్కనినసనిత స్పృజింతు నని కంజభవుం డధికప్రయత్నుఁడై. 48

సీ. జలజవికాసంబుఁ జంద్రరశ్మత్వంబు ముకురంబులేటు నెమ్మొగముసేసి
కలికిబేడిస చెళ్కుకలువరేకంబు ఖంజనదీప్తిఁగన్గవ రచించి
తలిరుపల్చదనంబు జళుకుకెంపు మెఱుంగు నమృతంబు రుచి నధరముఘటించి
కనకకుంభచ్ఛాయ గట్టుగట్టికొనంబు బంతిసోయగము గుబ్బల నమర్చి

తే. మించుమించును సంపెంగమించుతావి, తరుణశైరీషకునుమమార్దవము భానురాంగకము చేసి సృష్టించె నఖలలోక, మోహనముగ నహల్యయ న్మోహనాంగి. 49

సీ. లక్ష్మ్యాదికులసతు ల్పతుఁడబాయ రొకప్ప డలకాంతఁజూతురోయనుభయమున
నజుకొల్వునకు సారె కరుదేరుసనకాదు లతిచంచలము చిత్త మంచునెంచి
తక్కినరాజర్షు లెక్కునమక్కువ జిక్కి వొక్కుదుపు వీక్షించినంత
నేకల్పమునఁగాన మెటులు సృజించితి వనినుతింతురు హర్షి హారియు హరుఁడు

తే. గరుడగంధర్వ సాధ్యవిద్యాధరుల లైన, దినముఁ బదిమార్లుపత్తు రర్చనితఁజూడ
నొకడుఁదన కిమ్మటనివేడ డువిడకేను, దగవటించును దగదెయమ్మగువఁబొగడ. 50

క. అటనొకనాఁడు సుధాశన, కటకేంద్రుఁడు బ్రహ్మఁగొల్వ గాఁజని యచటం
గుటిలాలక యొయ్యారము, తటకాపడి చూచెఁ బూర్ణతమి దీరంగన్. 51

సీ. కిసలయాధర కప్పగీర్లొప్పుఁబరికింప మోహాంధకారంబు ముంచుకొనియెఁ
గలకంఠిచెళుకువాల్గనుదోయిపరికింప స్వాంతమంతంతకుఁ జంచలించె
మోహనాంగిమెఱుంగుమోవి విలోకింప ననురాగవల్లిక ల్గానలుసాఁగె
మనజాయతాక్షి లేనునుగౌను నిలకింప ధృతికిఁ బ్రాణించె నదృశ్యలీల

తే. యర్ధ మనసచ్చు నొకదారి నది బలారి
కువిదలావణ్యవారాశి నోలలాడ
నతనుతాపంబు జనియించు టరిది గాని
యిటులుమోహితుఁ డగుచు సురేంద్రుఁ డపుడు. 52

సీ. కలికిగుబ్బలఁ బొడగా నిమ్మపండులు దొరలకుఁజేకాన్కతరము లయ్యెఁ
జిలుకలకొల్కిచెక్కులడాలు గులుకఁగాఁ దళుకుబెడ్డమునూడఁ దగినదయ్యె
నొసపరిమిసిమి నెన్నొసలిపసల్గాంచ మొలకకొన్నెల జను ల్మొక్క నయ్యెఁ
దరుణికమ్మనిమేనితావి గ్రమ్మఁగబూవు లెత్తులు శిరసావహింప నయ్యె

తే. మగున నిఁకఁబెండ్లియాడఁగాఁ దగినధన్యుఁ
డఖలలోకైకమూర్ధన్యుఁ డగుట యరుదె
యంచుఁ దమిమించుఁ బదరి యాచంచలాక్షి
నిమ్మనుచువేఁడ నగి బ్రహ్మ యీయనినిన. 53

ఉ. గుండియ జల్లనంగ నెదగుందుచుఁ గొంతొక ధైర్యమూదియా
ఖండలుఁ డబ్బజుండు మదిగాంచక నీగతి నాడెఁగాకయీ
యండజరాజయాన కెనయౌ పురుషుండు మదన్యుఁ డీజగ
న్మండలి నెవ్వడంచు భిగుమానముతోఁ బురికోఁగె నంతటన్. 54

తే. నైష్ఠికబ్రహ్మచర్యంబునను దపంబు
నలుపుగౌతమునకుఁ బరిచర్యసేయ
నజుఁ డహల్యను నియమించె నతనిధైర్య
కంచుకము చించ నించువిల్కాఁడు బొంచె. 55

మ. కులుకుంగుబ్బలు మోవితేనె జిలుక న్లొంచవళ్కు మేన్మించులం
దొలఁకన్మాటనుఁ జిల్క మూఁపులకఁ దోర్మూలము ల్లుంచనం
బొలుకం జూపుల గండుమీలుచెలుక న్లోమాదులం దెల్లదో
య్యలి నిచ్చ ల్పరిచర్యసేయ నళుకం దమ్మోని పూవింటికిన్. 56

క. శతధృతియట గౌతమమును, పతియతిధృతిగతికి లేదు వ్రతి యని సతిఁగా
శతపత్రనేత్ర నొసఁగిన, నతఁడుఁ గార్తస్వ్రసౌఖ్యమందుచు చెలఁగెన్. 57

క. పడఁతుక మునిఁ జేరుటఁ గని, జడిసి మనోజాతవిశిఖజాలమునకు లో
పడియడలుచు ననిమిషపతి, మిడికెం గడునెడఁద మిట్టి మీనై పడుచున్. 58

చ. ముదమున నేను వేడుకొన మోహమెఱింగి యొసంగ కయ్యయో
ముదిసుదిదప్పి యీభువనమోహిని నేమని మానికిచ్చె నీ
విధి కీకనేని సేయును వివేకముసాల దొకింత యెట్లుగా
బ్రదికెనొ యిన్ని నాళ్లు నిజపట్టము గట్టుక సృష్టికర్తయై. 59

సీ. కలవారి కొనఁగడుఁ బలయుకుమారుల నతిరిక్తునకుఁ బెక్కు-సుతులఁ గూర్చు
స్వల్పాయువుల్ఁ జేయు సకలగుణాఢ్యుల వ్యర్థదీవికొసంగు వర్షశతము
కష్టలోభి కొసంగు ఘనతరైశ్వర్యంబు నెఱుదాత కొనఁగూర్చు నెఱయలేమి
నీర్ష్యరోగిని జేయు దివిరినంపన్ను ని యారోగ్యమొసఁగు ఋషాతురునకు

తే. నజున కెయ్యది సువివేక మటులుగాన, నాకునొసఁగక కానలో నాకునలము
మెసవుతపసికి నొసఁగె నిక్కు-సుమగంధి, నేమి సేయుదు నసుచు సురేశ్వరుండు.

క. నేలామంచముఁ బట్టక, చాలా జాలిం దపించె శతమఖుఁడు నిజ
శ్రీలోక్యరాజలక్ష్మీ, పాలనమును పకలి మరుఁడు పాతకుఁడు సుమీ. 61

వ. అనిన మంసహానకంపితపదనారవిందుం డగుచు సుమిత్రానందనుం డిట్లనియె.

క. ఏమోయని యుంటిమి సు, త్రాముని గుట్టెల్లఁ దెలిసెఁ గ్రతుభుజులకుఁ దా
నేమని పట్టుగట్టెనొ, తామరసభవుండు వానితర మెఱుఁగఁడు గా. 63

తే. అనిన లక్ష్మణ వారి నేమనఁగవచ్చు
దేవతలు నేయుపనులకుఁ దెగడఁదగునె

యనుచు శ్రీరామచంద్రుఁ డోమునివరేణ్య
యవలికథ యానతిమ్మన్న నతఁడు వలికె. 64

క. వరులకొకనింద గల్గినఁ, బరికింపవు గుణమెకాని పాటింపఁగ నీ
సరిదొరలు గలరె జగముల, వరసద్గుణధామ రామవనదశ్యామా. 65

తే. నీగుణంబులు పొగడ నేనెంతవాఁడ, వినుము మీఁదటికథ యిట్లు విబుధవర్యుఁ
డలనుపండిత శాస్త్రవిద్యావిశేష, నిగ్రహస్థానగతుఁడు నై నెఱయఁ బొగిలి. 66

చ. పొరుగిగుగాశ్రమంబులకుఁ బోవ నొకానొకవేళవచ్చు దృ
క్పరణునియాశ్రమంబునకు సంయమి నేమముమీఱి దేవతా
తరుసుమమూల్యమిచ్చు జడదారుల కేలని యాతఁ డంతలోఁ
దరుణి కొసంగఁ దన్వి దలదాల్పఁ గృతార్థుగనెంచు దన్మదిన్. 67

క. సురవరుఁ డందఱుముందఱఁ, దరుణీమణి నట్టెచూచుఁ దప్పకకామా
తురులను భయమును లజ్జయుఁ, బొరయవన న్వినమె రామభూపాలమణీ. 68

మ. ఎలనాఁగా ఱుభమానై ముజ్జగము మీరాలెంగ మావంటివా
రలకు న్నేమమె కాకయేమియవు నీప్రాణేశుఁ డెందేగె వ
న్యలకుంబోయెను బోదుమే యతఁడు రా నాతిథ్యముంగాంచి పొం
డులతాంగీమణి నీవొసంగు మని వేఁడున్వజ్రి యొక్కొక్కెఁడన్. 69

శా. దేవాధీశ్వరుఁ డాశ్రమంబునకు నేతేరంగ నాతిథ్యముం
గావించు న్తనియన్న వేళ మధుపర్కంబిచ్చి యచ్చో నవా
ల్యావామాక్షి సుధాధరంబుగను నాహ్లాదంబుతో నింద్రుఁ డా
భావంబెంచి తలంగు మాహ్వోగముతోఁ బద్మాక్షి లేవవ్వలన్. 70

చ. సురపతి నట్టెచూచుఁ దను జూచినయంతనె చూపుద్రిప్పి వే
మరు గనుసన్న సేయుఁ గని మాహ్వోగమాఁ గననట్ల దీనుఁడై
కరమున మ్రొక్కు మ్రొక్కు నెడఁ గ్రమ్మఱఁ గేల్దవ మోడ్చుచు న్నిజా
ధర మరపంట నొక్కఁగని తన్వి నుచుక్కను నొంటిపాటునన్. 71

వ. ఇవ్విధంబున విబుధనాథుం డహల్యావిలాసవిభ్రమంబులఁ దగిలి తదాశ్రమంబు
నకు వచ్చుచుం బోవుచునున్న యెడ. 72

సీ. మట్టెలుంగక యాకు మడుపు లొందుట యొద్దఁబవళింపఁ బ్రక్కకుఁదివియకుంట
కొఁగిలించినబ్రబ్బుగాఁ గౌఁగిలించుట యురక చెక్కున మోములుంచుకొనుట
వలసివల్లములుగా వాతెఱయానుట యలవోకగా గుబ్బ లంటుటయును
సరసోక్తులకు సదు త్తర మీయకుండుట చూపులేకయె రిత్తచూచుటయును

తే. బలిమి దానయి పైకొన్న పారవశ్య, మొంది చొక్కమిఁగనుగొనియున్ను అనుచు
శచివగలఁగుందు నాథుఁ డేజలజనుఖకొ, మేలువాఁ డయ్యెననిరహఃకేళికలను.

మ. కొలువై డిగ్గునగద్దెడిగ్గు వనికేఁగు న్మర్లు గేహంబులో
దలిరుంబాన్పునమర్లునంబొరలు సౌధంబెక్కు మందాకినిం
దిలకింపుం జనునిల్చుచోట నిలఁ జెంతే కంతుసంతాపవి
హ్వలుఁడై చిత్తగతాంగనానయనకాల్యాధిష్ఠమార్గంబునన్. 74

చ. వనితరొ నేటికైన దయవచ్చెనె యెంతటి నిర్దయాత్మవే
పనివడి నీకుఁగాఁబడిన పాటులు దేవుఁడెఱుంగు నింకనే
లను గతతోయబంధ మబలాయని కౌఁగిటఁ జేర్చు భ్రాంతి దో
చిన నవలా[1]నిజాలవగఁ జెందెడు నాతని మోహ మెట్టిదో. 75

వ. ఇవ్విధంబునకంతుదురంతలతాంతకుంతతంత్యమానసంతాపసంతప్తస్వాంతుఁడ
గుచు శచీకాంతుం డొక్కనాఁ డేకాంతంబున విశ్వకర్మనంపని యగుమనో
రంజసిఁ బలిచి నిజాభిప్రాయంబు దేటపడంబలికి యెటులనైన యీకార్యంబు
సఫలంబు సేయుమని ప్రియంబు సెప్పిన నప్పద్మనయనయు నప్పుడ కదలి గౌత
మాశ్రమంబున నొక్కపూదోఁటలో దేవపూజకుఁగనుమంబులు గోయుచున్న
యహల్యం గనుంగొని యయ్యంగన భువనమోహనశృంగారాదిగుణంబులకు
నచ్చెరువడి మెచ్చుచుం జేరంజనిఁ యహల్య కిట్లనియె. 76

చ. అలికులవేణి వెవ్వతె వహల్యవొ కావలె కాకయున్న నీ
చెలువముగల్గునే కడమచెల్వల కన్న నహల్య మెచ్చఁగా
వలయునె బోటియేటిచెలువంబు తపోధనకాంత కీంద్రునిం
గలసి రమింపఁజాలుశచిగౌరవ మెన్ను ము నేర్పుగల్గినన్. 77

వ. అని పలికినచిలుకలకొలికి సారస్యంబుగలిగిన ట్లైనం జెలంగియచ్చెలువయిట్లనియె.

ఉ. ఇంతిరొ నీదుభాగ్య మిపుడెంతని సన్నుతిసేయుదాన వి
క్రాంతదిగంతకాంతులు శిఖామణి కాంతులఁగూడమోడ్పు కే
లెంతయుఁదాల్తురెవ్వని యహీనకటాక్షముఁగోరి యాశచీ
కాంతుఁడు గాచినాఁడు కుతుకంబున నీదుకటాక్షవీక్షకున్. 79

చ. రమణిరొ రుద్రిపత్త్రములు రాలఁగజేసినదూఱువోవ నీ
కొమరుమిటారిగబ్బిచనుగొండల పత్త్రముల న్రచింపఁగాఁ
బ్రమదము నొందినాఁడు సురరాజ్యధురంధరుఁ డట్టివానియ
త్తనుఫలియింపఁజేయుము కనందగు నీకును గోరుకోరికల్. 80

వ. అనిన లజ్జావనతముఖియై శశిముఖి సఖీమణి కిట్లనియె. 81

ఖా. ఔనౌనే వెలయాలనా యిటులునీవాడక్క బలా చాలుఁబో
పోనవ్వే రెవరైన విన్ననిట నేర్పుల్సూపఁగా వచ్చితో

---

1 నిజాలతును దెల్వయటంచును మోహ మెట్టిదో.

నానాఖండిదివిన్న యంతఁదనకు న్నాకు న్మహాహాని రా
దా నావంటికులాంగనామణికి న్యాయంబొనె యీమార్గముల్. 82

మ. తగవౌనే తనవంటివాఁడు పతికాంతంగోర సామాన్యుఁడే
మగువా తానుశతాశ్వమేధి త్రిజగన్మాన్యుండు నేఁజెల్లయీ
వగవ ర్తించిన యాగభాగములఁ బిల్వంజూతురే బ్రాహ్మణు
ల్నగరే తోడిసుర ల్మహాఋషులచెంతఁ గౌరవం బబ్బునే. 83

వ. అనిన విని నవ్వి యవ్వీలాసిని యిట్లనియె. 84

చ. వయసునఁగంటికింపయినవానిరమించుట ధర్మ మింతి క
ట్లయె మగవాఁడు చక్కనిమిటారికిఁ దక్కి రమింపఁగావలె
న్న యమిది న్యాయశాస్త్రముల నమ్మకు మొజ్జలుపుచ్చకాయ యా
నయవిదుఁడౌగురుండు మదనత్వర నగ్రజభార్య గూడఁడే. 85

ఉ. వేడుక లెస్సఁగా ననుభవించుట యొక్కటి తక్కిఁదగానియం
దేడఁదిధర్మశాస్త్రగతు లెక్కడిపుణ్యము లేడపాపముల్
సూడవుగాక నీవు బలమూఁకనుఁబాడు సుపర్వ లన్యులం
గూడి యెకాక నందనులఁ గూరిమిపత్నులయందుఁగాంచిరే. 86

ఉ. వింతలె నిన్నువంటి యవివేకిను లెందఱులేరు వారినే
వంతుకుదేను నామనసు వచ్చినజాణయ కర్త తారయే
కాంతునిపజ్జమాని పగకాఁడగు చంద్రుసిఁదక్క నేలఁదా
నెంతయుఁగాక నేమి చనయిచ్చఁగరంగిన సౌఖ్యమబ్బునే. 87

చ. అలుగుటో యల్గినప్పుడె భయంబున నంఘ్రుల వ్రాలివేఁడుటో
కలయఁగఁబల్కుటో బలిమిఁ గౌగిటఁజేరిచి మోవినొక్కుటో
చలము మిటారిచూపొరఁ జంకెనయో ముడిబొమ్మె తక్కుచె
య్వలుగలవో తపస్వీరతియుఁ రతియే వెతగాక కామినీ. 88

తే. ఉదిత నినుఁజూచినప్పటినుండి నా కీదియె విచారంబు కటకటా దేవుఁ డిట్టి
చక్కనిమిటారి నేమని జడునకిచ్చెనని తలంకుదు వైన నేమాయి వినుము. 89

శా. దోషారంభము సంభ్రమం బొనఁగ నాఖుఁ సాధుమేషాసము
న్మేషా ప్తిం గికురించి యెంటిఁజని యన్వేషించు నజ్జారునా
శ్లేషింపంగల సౌఖ్యమిందుముఖికిఁ లేదెందుఁ బద్మాననా
"యోషా జార మివ ప్రియం" బనెడి శ్రుత్యుక్తి స్విచారింపవే. 90

సీ. అంగన పతిఁగాని యన్యపురుషుఁ జెంద ధర్మవుగాదని తలఁచితేని
చంద్రగంధర్వకృ ష్ణాను లన్యులుగారె వారుదేవతలన్న వారికెల్ల
నేలికయైన దేవేంద్రుఁడు గొంచెమా యహిశ్రుతిచోదిత మంటివేని
నలినారి శుద్ధగంధర్వుండు శుభవాణి యఖిలపావనతవఃఖ్యాతి యొసఁగ

తే. వనరువాకులు పరమపావనులు వారి
కెడయు వ్యభిచారదోషంబు ఋతువులన
నని మనుస్మృతి దలపఁగా వినవె యెందు
నిందు వలవనియంతియ మేల విడువు. 91

క. అదియటులుండె న్వినుమా, మదవతి నీమీఁదఁగలుగు మక్కువ వలన
న్మదనాస్త్రములకుఁ జిక్కిన, త్రిదశేంద్రుని వెతలుగొన్ని దెలిసెద సీసన్. 92

సీ. కలకంఠకంఠినీ గుబ్బిగుబ్బలటంచు మేలిపూబంతులు కేలనలముఁ
జిలుకలకొలికి నీచిన్న వాకొమ్మయందుఁ బాళితోఁ గరకాకుఁ బంటనొక్కుఁ
గలికి సీతళుకుఁ జెక్కులటంచు లవళీదలముల ముద్దాడు మేలంబు దనర
నొప్పులకుప్పసీ యదుటుపెందొడలంచుఁ గదళికాతరుల నఖంబులుంచు

తే. నందనవిహారవేళ సంక్రందనుండు, మదనకనకాస్త్ర విస్మృతోన్మాదుఁ డగుచుఁ
జూచి రంభాదికాంతలు చోద్యమందఁ, గల్లఁగాదిది నీయాన కరటియాన. 93

సీ. నునుబాలకాయయెంటులు జాతి నిద్దంపు నీలంపుఁబాగులు సీటుసూప
వలకేలుబూసిన తెలిచాయ సూరుదారలవాలు గతి చిల్వచెల్వుఁ దెల్ప
నెసమైననలఁదిన కస్తుగంధపుఁబూత కస్తూరికాకాంతి గడలుకొనఁగ
గళమునం దగుకల్పక ప్రసూనసరంబు నీలోత్పలంబుల సీటుసూప

తే. సిగ్గులీనెడు తలఁపు మాసికపుగద్దె
దొగలవగదాయ తాలీల రగలుకొనఁగ
నెగ వసముగాక దిగధిపుల్వగల బొగుల
వజ్రి కొలుపండు మదనసంజ్వరమువలన. 94

తే. ఇంతమన్మథసంతాప మేలనచ్చె, శక్రుఁ డెక్కడఁ జూచె నాచక్కఁదనము
ననుచు నడిగినఁ దెలిపెద వినుమదేభ, కుంభజృంభితవక్షోజకుంభయుగళ. 95

సీ. కమలసంభవుపీఁటఁ గాంచెసి న్వేడుక నదిమొన లృనసు నీయంచెతగిలె
నెన్నఁడు నీపు నన్నెదనుంతువో యంచు నీచక్కఁదనము వర్ణించుచెపుడుఁ
గంటికి నిద్దురగానఁడు రేవగ ల్చిగురుకైదువుకాని చేతఁ జిక్కె
నమృతంబు పైనైత మరుచిజనించెను నినుఁజూర్చుమని వేఁడుకొనునుసఖులఁ

తే. గాకవసగాక పడుబయ ల్గొగిలించు, మూర్ఛసా లగు నీమీఁదిమోహమున సు
రేశుఁ డేకాదశావస్థ నిటులుచెందె, సింకనైనను దయఁజూడవే లతాంగి. 96

తే. అనినఁ జిఱునవ్వునవ్వి యయ్యంబుజాక్షి, వేల్పురాయఁడు నీగలవెఱ్ఱివాఁడు
గాక యెవ్వరిసొమ్ముకుఁ గాంక్షసేసి, యింతవలవంతఁ గుందెడు నింతియనిన. 97

సీ. మంచిపున్నమచందమామఁజూడనె కాని వేఱుకతోడ ముద్దాడవశమె
యూరకచూచి నోరూరుటింతియెకాని యందనిమ్రాని పండ్లందవశమె

తళుకుతళ్కని మించుతో లుకారు మించుఁగాంచనెకాని కాఁగిలించుంగవశమె
కనకాద్రిశృంగము ల్లనుఁగొనఁనేకాని సులభంబుగాఁ బట్టిచూడ వశమె
తే. యటులు పరకాంత నగుమొగం బధరబింబ
మంగనల్లియుఁ జనుదోయి యలరుఁబోఁడి
కోరుటయె కాక యేల చేకూరుఁ దనకు
వలవనిదురాశ యేటికి వలదుపొమ్ము. 98

ఉ. చీమ చిటుక్కుమన్న వెతఁ జెందెడిచిత్తముతోడ జారతో
నేమిసుఖంబు గాంచు విటుఁ డేటికి యీభ్రమ పట్టిపావమిం
తే మతియేమిలేదు పెఱ తెర్వులఁబోవుట గాదటంచనో
కామిని నేఁడునామనవిగా వినిపింపు సిలింపభర్తకున్. 99

తే. అమ్మనేఁ జెల్ల యెంతప్రౌఢాయెఁ జూడు, మగువ మాటలసందడి మఱచియుంటిఁ
బోయివచ్చెద ననికొన్ని పూలు గొనుచు, బాలికామణి తనపర్ణశాల కరుగ. 100

క. అనిమిషపతి దూతికయును, దనరాకల కెదురుచూచు ధరణీధరభే
దనుఁజేరఁ జనిన నతఁడును, గనుఁగొని మోదమున నొంటిగా నిట్లనియెన్. 101

శా. నీరేజానన పోయివచ్చితివె కంజే పూర్ణచంద్రాననం
గారామొప్పఁగ మాటలాడెనె పొసంగం గేళిసంకేతమే
యోరం జూపెను నేఁడొతేపొ చెపుమా యల్లంబు రంజిల్లనా
వై రాగం బొకయింతయుండు మును నేభావించుతఁచ్చేష్టలన్. 102

చ. తెలియఁగలేకయున్న భవదీయవచోరచనాచమత్కృతిం
గలుగకపోవుటెట్లు కలకంఠికి నాపయి మోహమంచు వే
ల్పులదొర యప్పుఁడే మృగవిలోచన దక్కినయట్లు పల్కఁగాఁ
బలికె లతాంగి లేనగవుపల్కులఁ గప్రపువల్కు లొల్కఁగన్. 103

తే. వనిత చక్కనివాని నెవ్వానిఁ గనినఁ, జెమ్మగిలకుండ దాఁచోటు చెప్పనేల
నిన్నుఁ జూచునహల్యకు నెనరులేదె, హృదయ మియ్యదు పతిస్థితి యింతెగాక.

చ. అనుటయు నున్నురంచు విబుధాధిపుఁడింకిట నేమిసేయుదు
న్వనితను గూర్చునంచు నెదనమ్మిన నిచ్చెలి యిట్లుచేసె గ్రొ
న్ననవిలుకానిముల్క యెదనాటి కలంపఁగనోర్వఁజాలని
త్తనువుఁ ద్యజింతు నన్నను విధాత యమర్త్యునిఁగా సృజించెఁగా. 105

తే. అకటకలనైన నప్పాలంతుఁగలయదుఁ, గాకయని యెంచ నిద్దుర లేకయుండఁ
జేసినాఁ డొంట రెంటను జెఱిచినాఁడె, యెల్లవంకలఁ జెఱచెఁగాయింద్రనజ్ఞుఁడు.

వ. అని చింతించుచునిలింపపాలకుండు శంపాలతాంగిం బంపి నిరనుకంపచంపక
గంధిగంధననందన వనకుసుమవిశిఖశిఖిశిఖాసంతాపితసంత ప్తహృదయుం డగుచు
నొక్కరుండును సురతరంగిణి కరిగి వనవిహారంబునం బ్రొద్దు గడపుచున్న యెడ.

సీ. గౌతముం డఱుకొలఁదగస్నుచూపె నటంచు హరిపదంబునఁజూపు నక్షులనఁగ
ననినకీ దివియుచో ననురాగమున:గాంచ మొనయు సతీపతీముఖము లనఁగఁ
బ్రతిబింబబహుళతఁ బరికింపఁగా వ్రేలఁబట్టిన రత్న దర్పణము లనఁగ
సమయాంబువాహి యంసమునమించుక డానిర్మ్మించుకాపడి కుండ లనఁగఁ
తే. పూర్వపశ్చిమ పర్వతంబుల. దనర్చె, శశిదివాకరబింబము ల్సాయముసను
జాతె రవియంతఁ జంద్రుఁడు మీతెఁవిని,బండువెన్నెల నిండెభూమండలమున.

క. తెరుగరియెండకునోర్వక, సరగున నొకయెడను జేరఁ జనఁదవవై శ్వా
నరుఁ డడరినవడు వేర్పడ, సురపతి సురసురను నృక్కె శ్లోణిగతుండై. 109

తే. ఒకయుపాయంబు చింతించి యుత్సహించి, యాశ్రమంబున కేతెంచియఱిపాదు
సుటజమునఁబొంచె నించువిల్లూనుమించు, చినిశాండాడఁబవిపాణిపంచనమున.

క. ఆనాటినిశినహల్యా, మానిని పతిపనముల్ తి మక్కువమీఱం
గా నొద్దఁబవ్వళించిన, నానాతిమనం బెతేంగి యాతఁడు నగుచున్. 111

శా. ఇంతీపర్వము నేఁడటన్న నవులే యేమైనఁదానేమిపో
యం తేకాక మతేమి యందులకు విమ్మర్థించినానే బళా
యెంతే కంటికి నిద్ర గొట్టుకొనిరా నీచెంత గోరంతని
ద్రింతుం గాకని పండినా ననుచు నీరేజాక్షి లేనవ్వునన్. 112

ఉ. మాఱుమొగంబు వెట్టుకొని మారునివేదన తాళలేక వే
మారుఁగటాక్షనీక్షి సుకుమారతనుం బ్రియుఁజూచుకొం చయో
గోరినవేళ నాయకుని కూటమి గల్గిసుఖించువాగ లే
మేరను నోచిరో యనుచు నించినచింత నొకింత గూర్కగన్. 113

ఉ. ఆమెడ కోడియై మఘవుఁ డంబుజబాణున కోడి కొక్కరో
కోయని కూయ వేగెనని గొబ్బున గౌతమమౌని యేటికిం
బోయినఁదాను గౌతమునిపోలికె వేషముధూని దేవతా
నాయకుఁడేగుదేర లలనామణి వాకిటనుండి చూడఁగన్. 114

తే. వెలది చూపులు దేవతావిభునిమీఁద
నెరసి నీలోత్పలంబులనీటు సూపి
యవియె సూచించె భావిసహస్రలోచ
నములబెడఁగుసృక్కుల క్రమముమెఱయ. 115

వ. అంత. 116

ఉ. పల్లవ యింతలో మరలివచ్చితి రేమని విస్మయంబుతో
బల్లవపాణి పల్క సురపాలకుఁ డుల్లము పల్లవింప నో
హల్లకగంధి నీచెలువ మట్టె తలంచిన ప్రేమమించెనే
కొల్లలుగాఁగ నిక్కరతులఁ గూడఁగ వచ్చితి రమ్ము నాప్రాణా. 117

ఉ. ప్రేమయు గద్గదస్వరము భీతియుఁగంపముఁదొట్రుపాటు నా
నామధురోక్తిగల్గు కుహనామునిఁ దప్పక యట్టెచూచి సు
త్రాముని గానెఱింగి యవురా యని కాముని మెచ్చి యాముని
గ్రామణిరాణి యిట్లనియెఁ భార్గవచోరచనాచమత్కృతిన్. 118

ఉ. మేనకనో తిలోత్తమనొ మెచ్చుగ రంభనొ చంద్రరేఖనో
నేనొకచారురూపవతినో ఖ్యాతి దేవవరేణ్య యేల నా
పైనిటువంటి ప్రేమమును బర్వ మటంటిరి పర్వమయ్యెనే
సూనశరానుచేత భయఁజూడఁదుగా యతఁ డెంతపెద్దలన్. 119

వ. అని చాతుర్యంబుగాఁ బల్కుజలజాతముఖికిఁ గైతవ గౌతమముని పురు
హూతుం డిట్లనియె. 120

సీ. రంభ సీమృదులోరుజృంభణం బొకయింతఁగనుఁగొన్న లో మెత్తగాక యున్నె
శశిరేఖ సీఫాలసౌందర్యమొకయింత భావింప నొకవంకఁ బోవకున్నె
హరిణి సీకన్దోయి యందఁ మొకించుక గాంచినచోఁ బూరి గఱవకున్నె
యూర్వసి సీవేణి యొప్పిదం బొకయింత తిలకింపఁ జాయలు దేరకున్నె

తే. యితరకాంతల నెన్నఁగా నేల వారి, రోసియేకాదె నినుఁగోరె వాసవుండు
మున్ను నాపుణ్యఫల మన నిన్నొసంగె, నలువ ఋణ మేమిటను దీర్తుఁగలువకంటి.

ఉ. మాటల జాగుసేయకుము మన్మథవేదనఁ దాళఁజాల నో
పాటలగంధి నీదుకుచపాలికఁ జేర్పుము తెల్లవాఱిన
న్వాటముగా దఱుంచు సురవల్లభుఁ డంగనకే ల్దిమల్చుచుం
బైటఁ దొలంగఁ జన్నుగవపైఁ బడి కౌఁగిట కాసచేయుచున్. 122

చ. నిలువునకుం జెమర్చె రమణీమణి మోహమొ కాక భీతియో
తెలియగఁ గూడగప్పు డలచేవిభుండును గంపమొందె మి
క్కిలి యొఱఁబాటులేని పరకీయకరంబుఁ దెమల్పఁ గౌఁగిటం
గలయఁగ దొడ్డసాహసముగాదె బలారికిఁ జెల్లె నయ్యెడన్. 123

క. ఇటులు బలాత్కారంబునఁ, బటుకునఁ బైఁబడిన దేవతాపతి కెడగా
నటునిలిచి కుటిలకుంతల, యిటులనియె న్మోహభీతు లెదఁ బెనఁగొనఁగన్. 124

చ. ఇదె తెలవాఱువచ్చెఁ గదవే యిచెసంధ్యకు వేళగాదె స
మ్మదమున నిత్యకర్మవిధి మానకదీర్పుదు రాత్రివేళ మీ
మదిసరిపోవురీతి నను మన్ననచేసెద రింతెకాక నీ
యధవవ మేరగా ననిమృగాక్షి గృహాంతరసీమ కేఁగఁగన్. 125

చ. వెంటనెయంటి పద్మముఖవేణి కరంబున నంటి నిల్పి నీ
కంటికి నింపుగా నెనరు గైకొనకేగెదు చొక్కచేసి నీ

వంటి కులాంగనామణికి వర్ణనమే యిది యేమిచేయునో
దంటగదా మరుండు దురితం బగు వేఱొకటైన భామినీ. 126

క. అన విని నవ్వుచు జవ్వని, వినునాయక నూతిసీళ్లు వెల్లుఁగ బోనే
వెనుక నగుఁగాక పొమ్మన, వినక యతఁడు మల్లువెనుక వికువకయతఁడున్. 127

చ. వెనఁగి లతాంగివేణి విడిపించుక జంకెన వాఁడిచూపుతోఁ
గనుఁగొని నీవునాపతివెకావు నిశాటుఁడ వింతెకాక యా
తని ముసివేష మూనితివి తప్పక దెల్పుము నాదుభర్తకీ
ఘన మగుప్రేమ గాన నిఁకఁ గల్లలువల్క శపింతు నంచనన్. 128

క. గడగడయొడలు వడంక, న్బడఁతుక యడుగులను వ్రాలి పడఁతీ నేనిం
ద్రుఁడ సీవెటువలెఁ జేసినఁ, గడుమంచిది మదనుచేత గాసిలుకంటెన్. 129

చ. అనవుఁడు నింద్రుఁడంతఘనుఁ డంఘ్రులపైఁబడి యింతవేఁడఁగా
వినమి గడుం గొఱంతయని వేడుకమీఱఁగ లేవనెత్తి యో
యనిమిషనాథనీకుఁ బగవా ననుబోటికిమ్రొక్క నంచుఁ దా
స్తనలికుచంబు లొత్తె స్మరతాతశరవ్రణపీడ వీడఁగన్. 130

చ. గమకపుగుబ్బచన్ను లెదఁగాడఁగ నింద్రునిఁ గౌఁగిలించుచో
దమిని నహల్య దొంటిసుకృతంబునఁ గల్గెడుఁగాక నింద్రభో
గము సమకూరునే యితరకాంతల కంచును మేనువొంగ భా
వమునఁ దలంచె నాఁటి శ్రుతివాక్యము వాసవదూతి మెచ్చుచున్. 131

ఉ. కామినిఁ గౌఁగిటందగిలి కాయము గీయ మెఱుంగఁ డయ్యె సు
త్రాముఁడు గొంత నేపునకుఁ దత్కుచచూచుకభేదనంబుచే
నేమి యొకింతమై దెలిసి యింపునఁ జెక్కిలి ముద్దుగొంచు నై
మ్రోమున మోముఁజేర్చి జిగిమోవికి మెల్లనె యాససేయఁగన్. 132

క. బొరా మోహ మటంచును, నారీమణి మోముద్రిప్పి నాకాధీశు
న్గూరిమినిఁ జెట్టపట్టుక, చేరువఁ దనశయ్యఁజేరి చిత్తంబలరన్. 133

సీ. పంట నొక్కిఁటంచు బాసచేసినఁగాని తేనెలూరెడి మోవియానసీయ
గోటనొక్క నటంచుఁ జాటిపల్కినఁగాని బటువుగుబ్బలుకేల బట్టసీయ
నాదుసేయ నటంచు నమ్మి కిచ్చినఁగాని మినుకుఁ జెక్కిలి ముద్దుగొనఁగసీయ
నగడుసేయ నటంచు నానవెట్టినఁగానిహళితో రతికేళిఁ జేలసీయ

తే. వినుము నెఱజాణ నీచక్కఁదనముసూచి
వలచి యొప్పినయప్పుడో వారవనిత
గాను మగనాలఁ గాన నీక్రమముఁ దెలిసి
యిందు కొడఁబడి వన్నెలుమీఱు సురేంద్ర. 134

తే. అనుచు నొడఁబాటుగావించె నాదిసింధ్రుఁ, డింతియేకాని వెనుక యథేప్సితముగ
నఖరదంతక్షతాదుల నడఁచెఁగాక, తెలియమంచన గుఱికట్లు నిలుచు నెట్లు.

మ. అసకృచ్చుంబనము ల్లుహుల్లుహుదుదారాశ్లేషము ల్ఘశ్వాదు
చ్ఛ్వసితవ్యాపృతము ల్పనఃపున రుదంచద్దంతసంలక్షిత
వ్యసనావిష్కృతసీత్కృతంబులు మనాగ్వర్ధిష్ణుదీనోక్తులై
యెసఁగెం గౌతమగేహినీదివిజలోకేశానసంభోగముల్. 136

సీ. మోవియానుచుఁబంటమొనసొక్కివిడుమంచుసీత్కృతితోఁగోటఁజెక్కుమీటు
పలిగుబ్బలంటుచు సెలఁగంకలుంచినఁ గోపించి కీల్బడఁగొట్టివిసరు
రతిశ్రాంతంబు ప్రార్థనసేయుచును బాదములవ్రాలఁగిన్కతోఁ దొలఁగఁజేయు
మమతఁజైకొన జుబుకముఁబట్టి వేడినఁదలకుసిగ్గునఁ గేలు చట్టిచ్చుఁ

తే. జెవినిజిఱుబూతు లాడవచ్చిన నవల్చు, వలదు మెల్లన యని రతిత్వర నడంచు
జాలు విడరా యటంచుఁ గెంగేల మ్రొక్కు, జలజలోచననూతనసంగమమున.

తే. ఎంత కామాతురుఁడో కాని యింద్రుఁ డహహా
యలసి తొయ్యలి గబ్బిగుబ్బలను వ్రాలి
గడియ సాలదె యిట్టిభోగంబు వెనుక
నేమిజైనను మేలంచు నెంచె మదిని. 138

చ. చెలువ రతాంతవేళ బలుసిగ్గున నంగము దాఁచికొంచు దు
వ్వలువగ్రహించిచిక్కికొన వల్లభుఁ డొయ్యఁ జెఱంగువట్టియో
కలికిరొ యింతసేపుఁబొడగానని సిగ్గిపు డెట్టువచ్చె నే
కొలసముదీరె నంచుఁగనుగట్టిరొ ముం గడనుంచుప్రీడకున్. 139

ఉ. పొంకమె యిట్టులైన నటుపొమ్మను లజ్జ నదేల యంటివా
యింకొకసారియైన రమియింపక నాతమి దీరదన్న నే
ణాంకముఖీలలామ యమరాధిప నీతమిదీఱకున్న నీ
వింకిట నేమి సేయఁగల వీతమిదీఱె నటంచు నవ్వుచున్. 140

తే. చెల్ల పసులకుఁ బోవలెఁజేలవిడువు, మతఁడు రావేళయయ్యె నటంచుఁ బెనఁగఁ
జేలవిడువంటి పటువలెఁజేయువాఁడ, భామ పదరకు తెలవాఱ జాముగలదు.

క. అనవుడు నేటికిబ్రమసెదు, విన వృద్ధశ్రవుఁడ వౌట వినవో యేలా
వినవైతి కోడిగూసెం, దనరవమైమరునిధర్మధార యనంగన్. 142

ఉ. నాచ్రదు నవ్వి యవ్విబుధనాథుఁడు నే భ్రమఁజెంద నొక్కనాఁ
డీవిభుఁ డీపునుం భ్రమయుఁ డింతియె యెట్లునఁ గైతవంబున
స్త్రీవిభురూపుబూనుగతి నే మును గుక్కుటమై నిధిని
స్త్రీవిభు నంపితి న్నదికి నేరుపు మెచ్చువుగా విలాసినీ. 143

క. అన వెఱఁగందుచు నింద్రుని, గనుఁగొని నాతోడు సీకుఁగల్లయె నిజమో
వినిపింపు మిదియు నిజమై, నను వలసినవేడ్కఁ గనమె నానాగతులన్. 144

తే. అనిన నిజమౌను నీయాన హంసయాన, కల్లగా దన వల్లభుఁ గాంచి యలరి
మేలు నెఱిఁగి యెటులైన మెచ్చవచ్చు, ననుచుఁ జెయిలోనఁ జెయిప్రేసి వనితనగిన.

ఉ. ఇంతిరొ వట్టిమెచ్చు లివియేటికి నీవియొసంగు మంచుఁ దా
నెంతయు నేర్పుతోఁ బెనఁగ నింద్రుఁడ సీకిఁక నేమి యిచ్చెపం
గాంతుఁడ రెండుచక్రములు గావలెనన్న నొసంగుదాన నా
కింతియెకాక వేఱొకటి యెయ్యది యీపసినంచు నవ్వుచున్. 146

తే. అంత నరవిరిమజ్జనం బాచరించి, నపముగా మేన హరిచందనం బలంది
విరులుకొప్పనఁదుఁటిమియ వ్వెలఁది విభుఁడు, తారసిలిరప్పడుపునారతంబునకును.

సీ. పతి కప్పురపుఁదావి బాగాలు గైకొన్న మదిరాక్షి సగమాకుమడుపు లొసఁగె
నెనరుతోఁ గాంతుఁ డొయ్యనఁ గెంగిలించినఁగొమ్మ గుబ్బలయొమ్ము గ్రుమ్మిక మ్మె
బ్రాణనాథుఁడు మోవివైఁ గంటుచేసిన నలివేణిపారవశ్యమునఁజొక్కె
విభుఁడు నిల్కడఁగేకవిధమున రొదగుల్క లోలాక్షి చెవియొగ్గి యాలకించె

తే. మోహనాంగుఁడు నునుపోకముడి సడల్ప
దరుణి జతయయ్యె చిత్రబంధంబులకునుఁ
గూర్మివల్లభుఁ డొకకొంతఁ గూడియలయఁ
గునుమకోమలి దాను సైకొని రమించె. 148

ఉ. ఎన్నఁడు నేర్చెనో తెలియదే జగదేకమనోహరాంగి యా
చిన్నె లదేమిదెల్ప విటశేఖరుఁ డూరక చూచుచుండె నా
చన్నులకుల్కు లాసగముజాఱెడివేనలి యాయెయార మా
కన్నులబెళ్కు లాకదళికల్గనుపాంకము లావిలాసముల్. 149

తే. అతివయొగతి నుపరతినలసి సొలసి, యప్పళించుక వ్రాలె నాయకుని యెదను
సరిబెనంగుట గన్గొని శంబరారి, చెలఁగి యిరుపుర నొక్కటిచేసె ననఁగ. 150

చ. అరవిరికల్వకొవ్వి విరుల యందమునొందిన కన్నులు న్నుదా
కరకళలం ద్రవించు శశికాంతముఁబోలిన చెక్కుటద్దము
ల్సరభసదశీనానిలము చాటున్పనఁగ్రమ్మెడు కమ్మయూరుపుల్
గరుసపు రెండ సోలులతికైవడి వ్రాలినిజాంగముం దగన్. 151

చ. ఎడపయి వ్రాలియున్న తరళేక్షణ సిద్ధపునిందుకొంగిటం
ద్రిరశిఖవరేణ్యుఁడు స్మరతిక్రియఁ బొక్కియ మున్ను మున్ను గా
మగనతి మోవిపానకము మాటికిఁ గ్రోలుచు నేదదేలె
దత్సుదతియు నట్లదేరికొనెఁ జుంబితశంబరరోష్ఠబింబ యై. 152

వ. అంత. 153

చ. కమలదళాక్షి దువ్వలువఁ గైకొనిలేచి కటీతటంబునం
గొమరుగఁ గట్టిగట్టిగను గ్రొమ్ముడిఁబెట్టి మిటారిగుబ్బలం
జిమచిమగుల్కు గోటికొనజీరలకు న్విడికెంపు కెంపుమీ
అుమెఱుగుమోవిపై జుఱుచుఱుక్కును కెంపులకుం దలంకఁగన్. 154

మ. ప్రమదా నేనిఁకఁ బోయివచ్చెదను నాపై నీకృపావేశముం
చుము నీవాఁడ నటంచు దేవపతి యభ్యుత్కస్పృహాయంగమం
దముగా వేడిన గుండెజల్లుమనఁ గాంతారత్న మొక్కింత దై
న్యముతో నక్కున మోవిఁజేర్చి నినుఁబాయన్నేర్తునే వల్లభా. 155

ఉ. నీపయి నాకు నాపయిని నీకును గూరిమి గల్గుజూచియుం
బాపపుదైవ మిట్టు లెడఁబాయఁగఁ జేసెను దొంటిపుట్టువం
దేపగఁ జేసినామొ విధి కేమిటి కీగతతోయబంధము
ల్నాపయిఁ బ్రేమయుంచు సురనాయక మర్వక నన్నొకప్పుడున్. 156

తే. అనిన నామీఁదనింత మోహంబు గలిగె, నేని నావెంటరమ్ము మత్తేభగమన
యెంతపసిదైన నేనిర్వహింతు నంత, నడ్డసేయకు జుమ్ము ముజ్జగమువారి. 157

ఉ. నాపుడు నింతయేల సురనాయక నన్నిటఁ దక్కసిచ్చునే
నావిభుఁ డట్టులైన నుడునాయనఁజేరిన తారరీతి మా
కావిధమింతలేశాక కలదా యొకయింత ప్రయోజనంబు నా
భావమునందుఁ దోఁచిన యుపాయము చెప్పెద నాలకింపుమా. 158

సీ. దేవపూజకు విరుద్ధేచ్ఛదనంచును ఋనికాంతరములకు వచ్చునపుడు
నివ్వరిధాన్యము ల్నెమకంగఁగేదార పరిసరంబులయందుఁ దిరుగునపుడుఁ
గడువేడ్క నన్నోదకంబులఁ గొనితేర దూరతటాకంబు సేరునపుడుఁ
జెఱగుమాసె నటంచుఁ జెప్పియూరకయైన నొంటిగాఁ గడయింట నుండునపుడు

తే. వచ్చి నామచ్చట ల్దీర్చు మెచ్చుగాను
నిచ్చ తచ్చనగాదు వియచ్చరేంద్ర
యనుచు నక్కునఁజేర్చి మోహమునఁ జెక్కు
ముద్దుగొని పంపె నింద్ర నమ్మోహనాంగి. 159

ఉ. అంపినయప్పు డమ్మఘవుఁ డవ్వలఁ బోవఁగలేక ప్రేమతోఁ
జంపకగంధి గబ్బివలిచన్నులపయ్యెద జక్కఁజేర్చుచున్
సొంపునఁ జెక్కులుం బుణుకుచు న్మధుశాధర పోయివత్తునే
యంపితివా యటంచు నిలయంబట వెల్వడి యెట్టకేలకున్. 160

చ. ముని యెదురౌనొ యంచు సురముఖ్యుఁడు భీతిని బోవునంతలో
నసఘుని గౌతముం గనియె నట్లపదుండును వేషధారినిం

ద్రునిగ నెఱింగి యిట్టులను రోషసముజ్జ్వలితాత్ముఁ డౌటఁ జెం
దిన యఱకాలిమంట నడునెత్తికి నెక్కఁ ఱుటారుటంబునన్. 161

క. ముష్కరహితవృత్తినిఁ బర, పుష్కరపత్త్రాక్షిఁబట్టి భోగించుటచే
ముష్కరహితుఁడవు గమ్మని, నిష్కరుణ శపించి మాని నిలయముఁజేరన్. 162

తే. తరుణి దానేమి యెఱుఁగనిదానిరీతి, నేఁడు గనుగొని కాళ్ళకు నిల్లుదేఁగ
నలుక నమ్ముని యోసి దురాత్మకాల, యంటనర్హుఁడ నీచేతియంబు లీకను. 163

ఉ. కల్లరివేషమూని యలికాముకుఁడై సురరాజువేడుచో
సుల్లము తాయిఁజేసికొని యూరకయుండక నీవు లోనుఁగా
జెల్లునె యిట్టిదుష్కృతముచే రఘురాముపదాబ్జదాసకా
నెల్లను తాయిగాఁగ వసియింపుము నిర్జన మిచ్వినంబునన్. 164

క. అని శపియించి హిమాద్రికిఁ, జనియెఁ గౌతముఁడు జంభశాసను మేపాం
డునిఁ జేసి రశ్వినీసుతు, లనుపమ దివ్యౌషధముల నమరులు మెచ్చన్. 165

భుజంగప్రయాతము.

బలారాతిరూపంబు భావించె గానం, బలారాతి రూపంబే బ్రాపించెఁ గానం
శిలాహారినారిన్ని షేధింపుమింక, న్నిలాహారిరూపంబు శేషాఘ మింకన్. 166

క. అని ముని భవతారకనా, ముని రాముని నల్లగౌతమునివనికిం దో
డ్కొనివచ్చు నెడను దత్పద, వనజరజం బింత వాయువహమున సోఁకన్. 167

క. వనరాశి జనించిన శ్రీ, వనజాక్షియె యెదురుకొనిన ఁనదేపతయో
వనవనదావళిమించో, యని యెంచఁగ తాయి చెలువమై చెలువగుచున్. 168

సీ. మును దలమున్కయా మోహాంధకారంబు వెనుకదీసినరీతి వేణిఁ దనర
శాపరూపదినాంత చంద్రోదయములీల మొలకనవ్వుల ముద్దుమోము మెఱయ
బహుకాలపరిచితోపలత యంటినమాడ్కి కఠినపక్షోజయుగ్మంబు గులుకఁ
దనదృశ్యభాపంబు దవిలిపోవనితీవిఁగడుసన్న మైన లేఁగొమ్మను వడంక

తే. క్షితిని లోహంబుఁగను బైడిసేయు స్పర్శ, వేదివలె రామపాదారవిందరజము
పూని శిలఁబైడిసేసెనామేను మించఁ, గాంతయై మించెగౌతమకాంతయుడు.

క. తనమునుపటిపృత్తాంతము, మునిపతి వీరలకుఁ దెల్పుమునుపే యనుచుఁ
గనలజ్జానతముఖయా, వనితకు రఘునందనుండు వందన మిడియెన్. 170

తే. పెండ్లికొడుకవు గమ్మని ప్రేమ మాని
రామ దీవించి శ్రీరఘురామవిభుని
పూజఁగావించుచున్న నద్భుతముగాఁగ
గౌతముఁడు వచ్చి యారామ మేగెఁ బ్రాగ్దెఁ. 171

ఖడ్గబంధము.

క. సౌరభరధీర రఘువర, పారదదరనీరజారిభవకీ ర్తిరమా
మారిచమదవిరామా, నీరదనిభధామ రామ నృపతిలలామా. 172

ఉ. శ్రీరఘురామ నిన్ను నుతి సేయఁగ నెంతటివాఁడ నేను నీ
పేరు దలంచినంత నతిశీఘ్రకర దుష్కృతము ల్దొలంగు నీ
చారుపదాబ్జసంగతిని సంభవయాట పవిత్రగాదె భా
గీరథిలీల నీభ్రమరకేళిని యంచు నహల్యఁ జేకొనన్. 173

మ. శివివర్షించె బ్రసూనవర్ష మపు డందె ల్లోయ నాఁ జెన్నువా
సివధూబృందము దివ్యదుందుభులు మ్రోసెఁ ధింధిమిధ్వానమై
యివతాళించె ను గంధగంధవహ మెంతే రామపాదాబ్జప
ల్లవసంజాతపరాగచాతురి నహల్యాగౌతము ల్గూడఁగన్. 174

తే. అంత నంతుష్టచిత్తుఁడై యఖిపాదుఁ
డధిప మాఁదమయ్యె నీయంఘ్రిపద్మ
మనుచుఁబొగడుచుఁ గాంత.దోకొనుచుఁజనియెఁ
గౌశికుండును జనుచు రాఘవుల కనియె. 175

మ. కనుఁగొంటే మిథిలాపురంబు ధరణీకన్యాపదాంభోజమో
హనమంజీరరుళంఝళత్వ్రబలనాదాకృష్టమందాకినీ
కనకాంభోరుహకర్ణికాంతర-చరత్కాదంబికామేడ్రితా
యనఖండాభ్రగకేళిసౌధమయి చెల్వయ్యెఁ రఘుగ్రామణీ. 176

తే. అ స్తమయవేళఁబురమున కరుగనేల, నేటి కీకేళివనిలోన నిద్రించేవు
పోవ మేలగు నని మౌనిపుంగవుండు, రాఘవులతో వనాభ్యంతరమునకరిగి.

సీ. గుబ్బకస్తూరికుంకుమ యంటినది కొమ్మ గోరంట కొగిట గ్రుచ్చెనేమొ
యంఘ్రిలాక్షారస మంటియున్నది లతాతన్వి యశోకంబుఁదన్నెనేమొ
మధువాసనలు గుల్కె మంజుళకేసరం బువిద పుక్కిటిరసం బుమిసెనేమొ
యసమయంబునఁ బూచినది సహకారంబు భామాలలామ చేపట్టెనేమొ

తే. రామ కనుఁగొంటె కేళికారామసీమ, సహజవాత్సల్యమున భూమిజాతసీత
ప్రోదిసేసినభూరుహంబులు సురేంద్రు, తగులనవ్వుదు నున్న వి విరులసిరుల. 178

క. అని సీతాకేళీవనిఁ, గనుగొని మువ్వురును సాంధ్యకరణీయంబుల్
వొనరిచి క్రొన్ననలీమము, లను వసియించిరి కుతూహలంబుననంతన్. 179

సీ. శ్రీరామునకుఁ బెండ్లితేపని వరుణున కెఱుఁగింపఁ జనుమాఁక్కి నిమ్ముడు గ్రుంకె
హేమాగ్నిశిఖ లిట్టు లుల్లసిల్లు నటన్నఁ జైనడి సాంధ్యరాగములు మెరసె
మొనయుసంపతులకు మోహమీ వైఖరి యనుమాక్కిఁడీకటు లలమె దిశలఁ
దలఁబ్రాలుముత్యము ల్దలసించునంచును గనుపట్టె దివిని నక్షత్రగణము

తే. తెరమఱుఁగువాసి యీలీలఁదీరుసూపు, సీత మొగ మను క్రమమున శీతకరుఁడు
దోఁచెనచ్చెల్వ దృష్టినాఁదొగలు సెలఁగె, నించె సీనవ్వులనఁగ వెన్నెలలుగంటె.

క. అని పలికి ప్రొద్దుపో యెఁ, జనవర నిద్రింపు మనుచు సంయమివర్యుం
డనుజుండును శయనింపఁగఁ, దనకంటికి నిదురరాక తద్దయుఁ బ్రేమన్. 181

ఉ. కన్నులఁ జూడకున్న ముపికన్యక తాదృశకాశికోక్తులం
గన్నులఁగట్టినట్లయినఁ గన్నులవింటివజీరు నిద్దపుం
గ్రొన్ననవాడితూపు లెదఁగ్రుచ్చుక వెన్నున దుస్సిపాఱఁగా
విన్నదనంబుదోప రఘువీరుఁడు మోహముచేఁ దలంకుచున్. 182

ఉ. ఎప్పుడు తెల్లవాఱు నికనెప్పుడు మైథిలిరాజుఁ గాంతునే
నెప్పుడు చంద్రమౌళిధను వెక్కిడుదుం ధరణీకుమారినే
నెప్పుడు చెట్టపట్టుదు నభీష్టము లెప్పుడు గాంతునంచుఁ దా
నెప్పుడు నెంచుఁగాని యెనయింపఁ డొకప్పుడు నిద్రకంటికిన్. 183

వ. ఇ ట్లెఱుంగున సీతాకాంతనుం దలంచి యంతయు నంతరంగంబునఁబింతించు రఘు
కాంతుం డొక్కింతనిదురింప నంత వందిజనులచెలు నంది ద్విజబృందంబులు కల
కలధ్వనుల మేల్కొని యర్ఘ్యప్రదానంబున నరవిందసఖునకు మందేహజయంబు
నొందించి విదేహరాజపురంబునకుఁ జను నెడ విరహాచ్ఛిదేహ విదేహాశరవ్యూహ
కీలిత దేహుండగు రఘూద్వహునకుం గౌశికుం డిట్లనియె. 184

మ. అదె కర్ణోంటివె వజ్రసాల మదెఖేయవ్యాజపాథోధి య
ల్లదె వై దేహనృపాలశేఖరమ హైహేయద్రత్న సౌధాగ్ర మ
ల్లదె రథ్యాగృహకేతుజాతమదవే ళ్యాభర్తృహర్త్యాళి య
ల్లదె యత్యుత్తమవాజిశాల యని యాయాదిక్కులం జూపుచున్. 185

సీ. ఆరెకట్టికవార లందంద కుంతము ల్గొని ముందుగాఁగ డీకొల్పుచుండ
హరిదంతదంతిజయంబును సూచించు కరణిని డవిఁజిమలహరులు మొఱయ
ధరబూను మనుచుఁ బొదముఁ బట్టివిడువని చిలువతేఁ డన వెండిగొలుసు దనర
గంధాంధమధుపసంఘంబులు మూత్రమె కాని సరసఁజేరక భీతి జనము దొలఁగఁ
తే. జాల మదమున మాపంతు గాలుమీఱి, వచ్చుపదంతావళముఁ గంటె పసుమతీశ
కేలు మొగుచుచు నున్న దీవేళ నీకుఁ, బుడమికన్ని య నడలకు జడిసి కాదె. 186

క. అని దాని కోసరిల్లుచు, మనుజేంద్రకుమారుతీరు మానుల మేమా
టను దాని కోసరిల్లుట, సనునె కదా యనుచు సరససల్లాపములన్. 187

సీ. నగరివిద్వాంసు లందలములు డిగ నూరకందలం బెక్కి పొం డని నుడువుచు
నల్లంతఁ గనినంతఁ బల్లకీల్డిగ్గి భూవల్లభ ల్మ్రొక్కి దీవన లొసఁగుచుఁ
గేవలభక్తితో లేవణిక్కులఁ గ్రేవలనటుఁ గటాక్షించికొనుచు
రాము సౌందర్యంబు ప్రేమఁజూచుచువచ్చు కామినీజనులఁ గ్రేగంటఁ గనుచు

తే. వేడ్క గాధేయుఁ డేతేర విని విధేయుఁ
డగుచు మిథిలాధినాథుండు నగరువెడలి,
యమితగజవాజి భటసంకులముగ నెదురు
కొని సపర్య లొసంగి తోకొనుచు వచ్చి. 188

మ. జనకత్రోపతి కొల్వుకూటమున విశ్వామిత్రు శ్రీరామచం
ద్రుని సౌమిత్రి యథోచితాసనములందు న్నిల్పి పీఠస్థుఁడై
మునిజంభారి ఫలించె నామఘ మఖంబు ల్దూరమైపోయెఁ బా
వనమయ్యెం గులముం గులంబు ననుచు న్వాక్పౌఢి వర్ణింపఁగన్. 189

తే. జనకచిత్తంబు శ్రీరామచంద్రుఁ దగిలి, కనియె బ్రహ్మానుసంధానమునను గాంచఁ
దవిలినానంద మపుడు ప్రత్యక్షమైన, సగుణ మట్టి ప్రమోద మెసంగు టరుదె. 190

వ. ఈచందంబున రఘునందను శతకోటికందర్పసౌందర్యుని దర్శించి యమందానం
దంబునొంది జనకజగతీసంక్రందనుం డిట్లని వితర్కించె. 191

సీ. సృష్టికిం బ్రతిసృష్టి చేసెనంచును వింటి మీముసిం ద్రునిఁ దొల్లి యిపుడు నిచట
నొకట సంద్రోపేంద్రులకుఁ బ్రతినిర్మించెనో లేకసూర్యచంద్రులకుఁ బ్రతియె
మన్మథునకుఁ బ్రతిమన్మథులో యటు గాకున్న రాజలోకంబునందుఁ
గలుగునే యింతచక్కఁదనంబు పురుషులమనసుహరించె స్త్రీజనము లెంత

తే. యందు నీయుగ్రజునిచెల్వ మరిది పొగడ
నితనికిఁ గుమారినొసఁగి నాయింటనుంచి
కొనెడిభాగ్యంబు దొరకునొకో యటేల
గలుగు దుష్టప్రతిజ్ఞుఁడఁ గాన నేను. 192

శా. ఏలాచేసితి దుష్ప్రతిజ్ఞ యిఁకఁజండీశానకోదండమీ
బాలుం డెక్కిడఁ జాలకుండిన వృథా పంపింపఁగా నేర్తునే
చాలింపం దగునే ప్రతిజ్ఞ నగరే త్రోపాలకు ల్వచ్చినాం
దోళం చేనిక నెట్టిచందమునఁ దీర్తుం ధర్మసందేహమున్. 193

తే. అని మహాక్షోభమున విదేహాధినేత, వీరలెవ్వారలో సుకుమారమూర్తు
లనిన దశరథరాజనందనులు వీరు, ధనువుఁ జూడంగ వచ్చినా రనియె మౌని. 194

క. అనవుఁడు పరమాద్భుతమున, జనకుఁడు దశరథున కిట్టి సంతానము గ
ల్గెనె యిట్టి సఫలమయ్యెనె, కనుఁగొంటిమి నాఁటి యత్న గౌరవ మెల్లన్. 195

ఉ. శ్రీశుఁడు క్షీరవార్ధి వసియించుట మాని మహిత్ర మహీశుఁడై
యీశశరాస మెక్కిడిన నెక్కిడెఁగాక మనుష్యమాత్ర లీ
యీశలఁ జెండనేటికి సురాధిపముఖ్యులచేత నైనఁగా
దీశిశువు ల్గనుంగొనఁగ నేమిఫలంబు తపోధనాధిపా. 196

చ. అనవుడు విక్ర మౌను మనుజాధిప నీవనుమాట యైన యీ
జనవరనందను ల్గనఁగ సంతసమందినవారుఁ జూడనీ
ధనువులు వీరిముచ్చట వితావితసేయకు మన్న మౌని మీ
మన సనుచు న్వి దేహనృపమౌళి యనేకులఁబంప వారలున్. 197

చ. మమత సురాసురు ల్దొలుత మందరభూమిధరంబుఁ దెచ్చుచం
దమున మహేశచాపసముసంచిత పేటికఁ దెచ్చియుంచినం
బ్రమదముపూని మౌని రఘురామ కనుంగొను మీ శరాసముం
దెమలుప నేర్తువే యనిన ధీరుఁడు శ్రీరఘువీరుఁ డయ్యెడన్. 198

సీ. తనవిల్లునమ్ములుఁదమ్మునిచేనిచ్చి మేరుగిరీంద్రంబు మీఁదనుండి
దుమికెడి కొదమసింగముమాడ్కి మణిపీఠిడిగి నగుముద్దునెమ్మొగముతోడ
జాతెడిసిగ కేలఁజక్కనొక్కుచునుఁ జెక్కులను గట్టాణిచొకళి నటింప
వలెవాటు నెఱనీటు వలివెచందురుకావి చేలచెఱంగులునేలఁదీర

తే. దివ్యభూషణకాంతులు తేజరిల్ల, సీత నెచ్చెలు లాడాడఁ జేరిచూడ
నఖలరాజన్యు లచ్చెరువంద దివిని, సొంపుమీఱి నిలింపులుగుంపుగొనఁగ. 199

తే. నకలలోకైకమోహనచారురూప, సంపద లెసంగ శ్రీరామచంద్రుఁ డపుడు
గంధమంథరసింధురగమనలీలఁ, జెలువుమీఱంగ నల్లనఁ జేరనరిగి. 200

క. మందసముత్సాహుల కీక, మందుసుమీ యసమనంగ మనుజులు హరువి
ల్మందసముఁదెఱచిచూచె, న్మందసముద్రేకహారకుమారుఁడు గడిమిన్. 201

సీ. ప్రత్యక్షమై మించుభర్మశైలముఁబోలి బహునుపర్వాధ్యమై పరిఢవిలుచు
దృగ్గోచరంబైన దృక్కర్ణవతిఁబోలి జ్యాసహనోచితసార మగుచు
సాహిత్కరించిన శైవధర్మముఁబోలి ద్రిపురసంహారాపణవిపుణ మగుచు
నెదుటఁదోఁచినవిర్జరేంద్రచాపముఁబోలి బహువర్ణసూచకప్రబల మగుచుఁ

తే. గనకమయచిత్రకాండప్రకాండ మగుచు, బద్ధమణిఘంటికాకోటిభాగ మగుచు
సర్వభూభృద్భయనవజ్రసారమగుచు, నద్భుతంబైన శింశుశరాసనంబు. 202

క. కనుఁగొని శ్రీరఘువీరుఁడు, వినతానందనుఁడు నవ్వి భుఁ బట్టెడుమా
డ్కిని కుంభీంద్రము రంభా, వసిజముఁ బెకలించుస్రాభవం బలరారన్. 203

సీ. లీలఁగొంగేలఁ గీలించి లేనగవుతో ధరణీశతాతతరమునాఁటి
పాతవంచారంబు పనలేదు వేఱె త్తె నిదివృథాస్థూల మిందేది బలము
అని మింటికొప్పు గల్గినవానిబలువింటి కొప్పున జానకీకొప్పుమీఁదఁ
గేలుంచువేపుకఁగీలించి యటుపంచి ధర్మంబు సుగుణయు క్తంబుచేసి

తే. శీవిఁ గళ్యాణవార్తఁజాటించుశోవ, నారిమొఱయించి తెగనిండ నారిదిగిచి
లస్తక స్థలవిన్యస్తహస్త మింత, సళ్ళ ఫెళఫెళఫెళమంచు విల్లువిఱిగె. 204

సీ. ఎదఁజొక్కి నిదురవో యెడికుంభకర్ణుండు బబ్బరించుచులేచి ప్రాఁకులాఁడఁ
గల్పాంతదీర్ఘనిశ్చాతశంక జనింప నేం డ్లెన్నికొనియె వాణీశ్వరుండు
భయచంచలితవామపాణిహతాశ్లేష మబ్బెవం భూతవామాంగకునకు
దానును ద్రిపురారిధను వౌటనో మేరుగిరి ప్రతిధ్వనులచే మొఱలువెట్టె

తే. జనకకౌశికరామలక్ష్మణులు దక్క, దక్కుగలవారు మూర్ఛిల్లి తగఁదెలిసిరి
తత్త్రిలోచనచండకోదండదళన, నినద మబ్బభవాండంబు నిండునపుడు. 205

క. ఒకరినిబట్టం బదుగురు, సకలాశుభవార్త దెల్ప జానకి లజ్జన్
మొకమింతవంచియాకా, తుకమునకుందెలిసి యొసఁగెఁ దోరపుపొమ్ముల్. 206

తే. అంత జనకానుమతిని స్వయంవరోత్స, వమునకై నెచ్చెలులు పంటవలఁతిపట్టిఁ
జందనాలేపరత్నభూషాప్రసూన, చీనిచీనాంబరములఁ గైచేసిరపుడు. 207

సీ. కడువేడ్క నుబ్బు జక్కవగుబ్బచనుదోయి బిగిజంటఱవికెలోఁ బిక్కటిల్ల
జిలిబిలిపంచదారలుగుల్ల బొమ్మంచు మోవిపైఁ జిఱునవ్వ ముద్దుగురియఁ
నునుతెప్పవాల్చి క్రేగంటఁగన్గొనుచూపు మారునారసముతో మాఱుమలయ
జఘనభారంబున జడియునెన్నెడఁబొదకటకముల్ఘల్లుఘల్లుఘల్లు మనఁగఁ

తే. గేలఁజెంగల్వపూదండ గీలుకొల్పి, సిగ్గు నొయ్యారమును మీఱఁ జెలులువేన
వేలు దనవెంటఁగొల్చిరా విభవమునను, జనకకన్యక చనుదెంచెజనకుసభకు 208

ఉ. ఆజనకేంద్రకన్యరుచిరాంగవిలాసము జూచునంతలో
రేజిగురాకు నిద్దపుగలీపుననుంచిన తమ్మిరేకుఖం
డాజళిపించి మారుఁడు తటాలునఁబోరెదఁజూచి వైవఁగా
రాజన్యపాలశేఖరుఁడు రామన్యపాలుఁడు సొక్కి నెమ్మదిన్. 209

తే. కంటిమో వింటిమో యిటువంటివాలుఁ
గంటి ధరయందె కాదు వేఱంటి నగరిఁ
గలుగు తెఱఁగంటి తెలిగంటిగముల నైన
నెటులుసృజియించె ధాత యీయింతముఖిని. 210

ఉ. పూపమిటారిచన్నుఁగవపోఁకలపీకలఁజొక్కసేయు నా
రా పలుచాలు మేలుమగరాతసరాల నిరాకరించు నా
హా పగడంపువాతెఱయొయారము చిల్కపటానిపాదుపా
తూపులకోపుసూపుఁ జెలితోరపుఁజూపులయేపు బాపురే. 211

క. కన్నె రతనంపుమిన్నా, మిన్నా నడు మనఁటియాకు మేకొను వెన్నా
వెన్నా పలుకులు పొక్కిలి, పొన్నా పొన్నా మెఱుంగుఁబోఁడికి నదిరా. 212

సీ. వనజాక్షి కటితటం బనుమహీధ్రాగంబు బటువుగుబ్బలపేరి పర్వతములు
హరిమధ్యమధ్యమ మనునంబరంబును మెఱుఁగుముంగురులను మేఘములును

సఖయమో మనుపూర్ణ చంద్రమండలమును రదప ట్టి పేరి తారాగణంబు
కలకంఠినగ వసుగంగా ప్రవాహంబు బెళుకువాల్చుపులపేరి యమున
తే. సృష్టి చేసెనో యజుసైై నీర్వ్య మరుఁడు, దానుపద్మోద్భవుఁడుగానఁగానిచోట
బ్రహ్మసృష్టిని యిటువంటి భామ గలదె, మనసుమాయ యేకానియీ మంజువాణి.
మ. అలకవ్యాజముచేతఁ బైకొనెడి నారారా కురుల్వీఁకటు
ల్వలెనంచు న్ముఖచంద్రుం డంప నుడుజాలంబంత సీమంతపుం
గళుకుంబాపట వేరఁ ద్రొక్కికొనిరాఁగా వీఁగి పాదాంబుజం
బుల వ్రాలెం జెలివేణి ప్రోవఁదగదే మూర్ధన్యసంతానమున్. 214
శా. నాసామౌక్తికరోహిణీరమణి కాంతావక్త్రచంద్రాధరం
బాసింపం గనుఁగొన్న తారకలకుం బ్రాపింప లజ్జాభరం
బానన్న త్రుతికుండలస్ఫురితముక్తాభిఖ్యతారాళితో
నాసాదింపఁగఁ జేరెఁ గానియెడ నేలా యోరఁగాఁ జూడఁగన్. 215
తే. కమ్మవిలుచెంచుజోనిచిక్కమునఁ దగులు, కొదమజక్కవపిట్టల యుదుటుఁదెగడి
జిలుగుపై ఠాణిఅవికెలోఁగులుకు గబ్బి, గుబ్బచనుదోయియాముద్దుగుమ్మకవుర.
చ. అని తనుఁజూచుచున్న జనకాత్మజ నెమ్మది లజ్జ ప్రేమయుం
బెనఁగొన నాలుగేను మణిపీఠికమెట్టిక లెక్కి రాజనం
దను గళసీమఁ జెంగలువదండ యమర్చెను వర్ష మంబుదం
బునఁ దిరమొందఁ గ్రొమ్మెఱుగుబూన్చుగతి న్నిజరాగ మేర్పఁడన్. 217
తే. శ్రీరఘూత్తముఁ డిత్తఱినీతకేలు, వట్టికొండమీఁదఁగూర్చుండఁబెట్టుకొనెడి
యంతమోహంబుతో నుండె నవనికన్య, యంత నంతఃపురంబున కరిగె నరుగ.
చ. ఇతఁడు మనుష్యమాత్రుఁడని యెంచితిఁగాని యెఱుంగనైతి శ్రీ
పతియని యాత్మహీతనయ పద్మనివాసిని యీట సిక్ర మీ
గతి రవిచంద్రవంశములు గౌరవమొంద జనించినారలో
వ్రతికులనేత నీవెఱుఁగవా సకలజ్ఞుఁడ వెన్నిచూడఁగన్. 219
తే. అని జనకనేత దశరథజనవరేణ్య, రాఘవులపెండ్లికిని సాగి రమ్మటంచు
ను త్తరము వ్రాయఁబంచి సియోగిఁ బనుపఁ, బరిభవముమీఱనతఁడునప్పరికినరిగి.
తే. అవసరంబులవారిచే నధిపునకును, దనదురాక నెఱిఁగించి మునుపుగాను
వారు దోడ్కొనిపోవ భూవరబలారి, కడుగరలొసంగి పొడగని యొద్దనుండి.
క. జనకనృపు ను త్తరం బని, జనపతికిం దెల్పి రాయసమువ్రాయు నియో
గినిబిలిచి యొసఁగి నతఁడును, జనపతికినుసన్న నదియ సరభసఫణితిన్. 222
సీ. శ్రీమతుజనకథా త్రీతలనాథుండు దశరథమేదినీధవసురేంద్ర
చాలుమానుసులకు సంప్రీతిఁబు ట్టించిన ప్రయోజనము దమనందనుండు

రఘువీరుఁ డిలఁగల్గురాజన్యులెవ్వరు నెక్కిడనోపని యీశుచాప
మెక్కిడి విఱిచిన నెంతయుహర్షించి సీత నొసంగ నెంచితిమి మేము

తే. తనయులును దాము రాఁబలెననుచుఁజాలు, మానుషులుదశరథరాజమౌళితోడ
దెలిపెడిది యనువక్కణ గలిగినట్టి, యుత్తరంబును వినుపింప నుత్సహించి. 228

తే. తనదు సారిగఁదెల్పు ప్రధానమణికిఁ, గనకపటభూషణము లిచ్చి గౌరవమున
మంచిదేకద జనకసంబంధ మనుచు, బంధువులతోడ యోజించి పైన మనుచు.

సీ. గోరథంబులనెక్కి కులగురుఁ డాదియా తాపసోత్తములు నందంద నడువ
భద్రేభములమీఁద భరతశత్రుఘ్నులు సరిగాఁగ సుభయమపార్శ్వములనడువఁ
గౌసల్య మొదలైనగతితల ముచ్చుపనాగంపుపల్లకీ లుండునడువ
వెనుక డెబ్బదిరెండు వినియోగములవారు నాప్తులు నృపులు నందందనడువఁ

తే. జిమటపని మీనములకప్పఁ జెంపకరులు, నెదను గస్తూరిపట్టెలు నుదుటితిలక
మలర వెలువడె దశరథుఁ డౌర మునలి, సొగ ననుచువారకాంతలూఁచినగఁగ.

తే. ఎదురుగా వచ్చి జనకనరేంద్రుడంత
యేనుఁగులమీఁద సంధించి మానవేంద్రుఁ
బురికిదోడ్తెచ్చి తనసహోదరునివీడు
విడిది గావించి యులుప నెక్కుడుగ నొసఁగె. 226

తే. శౌశికుఁడు రేయి రామలక్ష్మణులఁ దోడ్కొనుచు వచ్చిన హర్షించి కుశికసుతునిఁ
బొగడి తనయుల యాశ్లేషమునను దనిసె, బంతి తేరులపంటవలంతిమగఁడు. 227

సీ. మఱునాఁడు జనకునిమంత్రులు పిలువరా గొలుపుసింగారమై కలిమిమెఱయ
దశరథరాజు నందనులతో నగరికిఁజనుదేర నెఱిఁగి హజారమునకె
యెదురుగా జనకరాజేంద్రుఁడు సనుదెంచి కేలుమోడ్చినతోడఁ గేలుమోడ్చె
గేలునుగేలును గీలించి సనుదెంచి మునివరు ల్మున్నుగా గనకపీఠ

తే. ములను వసియింపఁ దదుభయకులనృపాల, కులవసిష్ఠశతానందకులు గణింప
నింత యెప్పనై సంబంధ మిందియటంచు, నెల్ల వారును మది సంతసిల్లిరపుడు.228

తే. మనుకులో త్తమ సీత రామున కొసంగి, లక్ష్మణకుమారకున కూర్మిళాకుమారి
చేనొసంగెద నని జనకేంద్రుఁ డనిన, నెదశశ్యందనునిమోద మినుమడించె.229

తే. తోడుతోఁ తత భరతశత్రుఘ్నులకును, సీకుశధ్వజతనయుల నిమ్మటంచుఁ
గౌశికుఁడుపల్క జనకుఁడౌఁగాకయనఁగ, నలదశశ్యందనముదంబునలుమడించె.

వ. ఇవ్విధంబున రామలక్ష్మణభరతశత్రుఘ్నులకుం గ్రమంబునఁ సీతోర్మిళామాళవీ
శ్రుతకీర్తుల నొసంగనిశ్చయించి జనకభూపాలుండు గురుముఖంబున మఱునాఁటి
వైవాహికలగ్నంబు శుభప్రదంబని వచించిన నట్లయ్యాఁగాకయని సంతుష్టాం
తరంగుఁడై కొడుకులతో విడిదికిం జని మఱునాఁడు ప్రాతఃకాలంబునఁ దనూభ
వులకు శుభంబుగా గోదానాదిదానంబు లొనరించుచుండె నప్పుడు. 231

సీ. పట్టెవర్ధనములపైఁబట్టెఁడఱుత ల్బంగారుబ్రోఁగులు నుంగరములుఁ
బైగప్పుకొన్నట్టిపట్టుపచ్చడములు వెలిచాయగల శిరోవేష్టనములు
గన్నెరువన్నె సీర్కావిదోవతులును శిష్యులతోడను జెలువుమీఱ
మాకు వేదమువచ్చు మాకుశాస్త్రమువచ్చు మాకు స్మృతుల్వచ్చు మాకుశ్రోత

తే. మంతయనువచ్చుఁదారతమ్యంబుఁదెలిపి, యథిపుచేదానమిప్పింపుఁడనుచునృపతి
విడిదికేఁగు వసిష్ఠులవెంటఁ బడిరి, తొలఁగద్రొబ్బఁగరాక విద్వాంసు లపుడు. 287

తే. ధీరులయ్యు స్వతస్సిద్ధదీనవృత్తి, వేఁడి రింతయెకాని యవిస్పష్టుఁడుదాన
వేళ వీథులవీథుల వెకటెత్తి, విప్రుల కొసంగె దానము ల్వేనవేలు. 288

సీ. ఏమిదానంబు మీకిచ్చిరోజాబాలి స్వర్ణధేనువుగాఁ వామదేవ
ఘటసూతికి హిరణ్యగర్భ మిచ్చిరదేమి యతఁడు సేసినపుణ్య మట్లుగలిగెఁ
దగవసిష్ఠుఁడు తారతమ్యంబులెఱుఁగఁడె యొక్కఁడాసంపడి యెఱుఁగు నెట్లు
మీకేమియిచ్చిరో మేము దానముఁబట్టుమంటిమి మీరింత యధికులౌట

తే. లెఱుఁగ కంటిమి లేవంచు సీర్ష్యదోషఁ, బలికికొంచునుదానము ల్పట్టినట్టి
బ్రాహ్మణులు ధనమణులుగంపలను భృత్య, వరులు గొనితేర నిండ్లకునరిగిరపుడు. 289

తే. అంతనిక్కఁడ జనకజనాధినాథు, పంపునను సీత మొదలైన పద్మముఖుల
నలుపురను బెండ్లికూఁతులఁజలుపఁజెలువ, లుదిరిబంగరుపీఁటలనుంచి రపుడు.

తే. అలయరుంధతి దీవించి యక్షతములు, నుదుటఁబెట్టినఁ గనుపట్టె సుపతిమోము
ప్రణయకుపితాత్మరోహిణి పాపలాక్షఁ,దోరసిచెలువందు పూర్ణచంద్రుం డనంగ.

క. తలయంటె నొకతె సీతా, కలకంఠికిఁగలితరత్నకంకణరణనా
కులదళికులములతోఁగర, జలరుహమధ్యమునఁ జకురజాలము వొదలన్. 287

క. కమలాస్త్రుఁడు కెంబిగురుం, జముదాళిని కమ్మ తేనె చమిరెడిభంగిన్
రమణీమణి యొక్కతె సీ, తమెఱుఁగు నెస్తేన గంధతైలం బిడియెన్. 288

క. జలరుహగంధికిఁగుంకుమ, నలుఁగిడియెన్ బోటియొకతె నఖములసోకన్
నిలిగింతగొనెడి వలిగు, బ్బలపయ్యెదచెఱుగుమాటఁబకపకనగుచున్. 289

తే. తళుకుతళుకన మించు కుందనపుబొమ్మఁ, బటికనార్చువిధంబునఁ బ్రౌఢయొకతె
మంచిగంధంపుటటకలి నించిమేనఁ, జంద్రపదనకుఁ బన్నీట జలకమార్చె. 240

తే. సరసి నడయాడు రాజహంసంబుపఱ్ఱ, వలనమునఁగప్పతైవాలవల్లి యనఁగఁ
జలువపానడపలగొన్న చెలువకరులు, సరసమైమించెఁ దడియొత్తుసమయమునను.

తే. వలిపెపైపై రాణిచలువదువ్వలువ లోన, సరిగె చెంగావిపావడ సగ్గులీనె
జంచలేఱుణమేన వ్యాపించినట్టి, తలిరువిల్కానికీర్తిప్రతాపము లను. 242

తే. మేదినీసుత చెవిసోర మిగిలియున్న, దశరథకుమారగుణసముదాయ మనఁగఁ
దనరెముత్యాలకమ్మలు తరణికులుఁడ, నంతకల్యాణగుణశాలి యనఁగ విసమె. 248

క. నవమణిమయభూషణముల, నవనిజఁ గైచేసి రప్పు డతివలు మిగులం
దొవరాయల్లుని కెంబిగి, చిన్నకాకుంబాకు చికిలిచేసినమాటిన్. 244

తే. జగము గెలువఁగ నొకయమ్మె చాలుననుచుఁ
గడమనాల్గమ్ములను రాజకన్యలుగను
రతిపతి సృజించె రఘుకుమారకుల గెలువ
ననఁగ సీతాది కన్యక ల్దనరి రఘుడు. 245

సీ. వలకారియంచ గావలెఁ గాకయున్నచో నధరంబు చరణంబు లరుణ మగునె
కలికికాచిలుక గావలెఁ గాకయున్నచో ననవిల్తువిజయించుకొనఁగఁ గలదె
కథకురత్నంబు గావలెఁ గాకయున్నచోఁ గన్నభూసతి రత్నగర్భ యగునె
తొలుకాఱు మెఱుఁగు గావలెఁగాకయున్నచోఁ జంచలాలోకములల్గంఘటిలునె

తే. కంతుబాణంబు గావలెఁ గాకయున్న
భువనమోహనశృంగారపూజ్య యగునె
యనుచుఁ బొగడంగ సకలలోకైకమాన్య
యయ్యెను సమాన్యయై మించె నవనికన్య. 246

వ. అంత జనకమహీకాంతానుమతంబున వివాహముహూర్తంబు సమీపంబయ్యె
నని పురోహితులు పిలువ వచ్చిన. 247

సీ. ఒరపుగా విరజాజినరులతో సిగవైచి లాగియా బురుసాకులాయి బెట్టి
గీరికప్రంపు చిక్కెంట నామముదీర్చి శ్రీచూర్ణరేఖ రంజిల్లఁజేసి
మురుపుగా హరుమంజిమురుపుతో వీనుల కట్టాణిగొప్పచొక్కట్లు దాల్చి
మణిహారముల కుంకుమపుపూత దెలియంగ రంగైనముత్యాలయంగి దొడిగి

తే. పెద్దపీతాంబరము గండపెండరంపు, కటకకటిసూత్రకేయూరకంకణాది
దివ్యభూషణజాలంబుఁ దేజరిల్ల, రాముఁ డభినవశృంగారధాముఁ డయ్యె. 248

తే. చెలులు గైచేసి రటువలెఁ జెలువుమీఱఁ, దోనలత్కుణభరతశత్రుఘ్నులకును
నృపసుతచతుష్టయంబు సుసృజ్జనైక, మోహనంబయి తగెఁ జతుర్వ్యూహగరిమ. 249

వ. ఇత్తెఱంగున రఘుపుంగవుండు దమ్ములుం దానును గల్యాణోచిత కల్యాణమణి
మయకల్యాణప్రసూనప్రముఖప్రసూనమాలికాకనకాంబరాది చతుర్విధశృంగా
రంబు లంగీకరించి మునిపతంగ మంగళాశీర్వచనపురస్సరంబుగా గృహాంగ
ణంబు వెలువడి చతుర్దంతంబులు హరిదంతదంతి సప్తాంబులుం గుందదంత
ప్రభాంగంబులు నగుదంతాశ్వచతుష్టయంబు నెక్కి కరంబుల నంకుశంబు
లంకించి తదగ్రంబులం జూళికలసోఁకించుచు వచ్చునప్పుడు. 250

సీ. పార్శ్వభాగంబులఁ బట్టినపరివేలపగలుపత్తులుఁ బట్టపగలుసేయఁ
దగిలించఁ జిల్లనెగయునాకాశభాణంబు లంబరవిమానములదాఁట

దురుసుగా వెడలెడి బిఱుసులవూవులు భూనభోంతరములఁ బొదివికొనఁగ
నందందమర్చిన యట్టివిచిత్రంబు బాణవిద్య సురాళిభ్రమయఁజేయ
తే. నవరువ్రేటులరొదల బ్రహ్మాండ మగల, నెందుఁజూచినదివ్వెటిలే వెలుంగ
భూరిశోభనవాద్యము ల్భోరుకలఁగ, బలిసియెల్లడఁ జతురంగబలము గొలువ.
తే. పదియునాఱేండ్లప్రాయంపు పద్మముఖులు, కాసెగట్టుక మిగులశృంగారమునను
దశరథేంద్రునిమీఁది పదమ్మువాడి, యభినయించుచు నెదుట నృత్యంబు సలువ.
సీ. "జయజీన వర్ధస్వజగతాంపతే" యంచుఁ జేరిమౌనీంద్రు లాశీర్వదింపఁ
"జండీశచండకోదండఖండన విచక్షణ" యంచు వందిమాగధులు వొగడ
శోభనంబులుపాడుచును బుణ్యాంగనలు ముసుపుగా గ్రంతలుగొనుచు నడువ
నాప్తమంత్రులును రాజాధిరాజులు దోర ల్నలువంకఁ గ్రమ్ముక కొలిచిరాఁగ
తే. ముగురుతమ్ములు సరిగ నేనుఁగులెక్కి, వెంటనేతేరఁగా రాజవీథి వేడ్క
వచ్చే గోటిసురేంద్రుల వైభవమున, భద్రకరిసెక్కి శ్రీరామభద్రుఁ డపుడు.
ఉ. కాంతరొ వీరునల్వురును గంతుజయంతనసంతరోహిణీ
కాంతులలో కాకయున్న మఱేఁగల్లునె యీభరనైకమోహనా
త్యంతవిలాసరేఖలవిధం బని యొండొరు లాడుకొంచు సీ
తాంతరరాజరాజముఖు లారసి యారసికాగ్రగణ్యులన్. 254
చ. వనితరొ వీరిలో మనసుపచ్చినరాజకుమారుఁ డెవ్వఁడే
యని యొకరాజకన్యఁజెలి యాడినఁ బో యిదియేటిమాట యం
చును నునుసిగ్గుమీఱఁ దనుఁజూచినఁ గాదని రూపరేఖక
న్నను గఘురాముఁడే యనిన నవ్విరి తోడిసకు ల్కిలాకిలన్. 255
మ. వనజాతాయతపత్రలోచనలు భావంబిట్లు రంజిల్లఁగాఁ
గనుచు న్నేసలుజల్ల నుల్లసితశృంగారంబు భాసిల్ల న
ల్లన నేతెంచి విదేహవల్లభుని జాల్వాసెద్దమోసాలఁ జం
గున దంతీంద్రుల డిగ్గి యారతులు సైకొంచుఁ రఘుగ్రామణుల్. 256
మ. జనకక్ష్మావిభువెంబడి న్నడచి చంచద్దివ్యమాణిక్యదీ
పనికాయంబు ఫలోల్లసత్కనకరంభా స్తంభసంభావితం
బును స్వర్ణార్జబపటీవితానకలితంబు న్సర్వలోకైకమో
హనమా హేమవివాహమండపమున న్వైనర్ణపీఠంబులన్. 257
క. ఆసీనులైన యత్తఱి, శ్రీసీతాకన్యకాది సీమంతినులఁ
రాసుతులఁ దోడితెచ్చిరి, భాసురతనుకాంతి బయలు బంగరుసేయన్. 258
వ. అంతవసిష్ఠవిశ్వామిత్రశతానందాది మునిప్రవరసముదిత మంత్రపూర్వకం
బుగా లక్ష్మణపూర్వజు పదారవిందంబులు గడిగి మణిమయభూషణాదిపరిణయ
దక్షిణాసంపర్కం బగుమధుపర్కం బొసంగి, 259

శా. ఏపట్ల న్నహధర్మచారిణిగ నీకీసీత నాకన్య థా
రాపూర్వంబుగ నిచ్చితిం గలుగుభద్రం బెప్పుడు స్నీవీరక్ష
బేపట్టందగు నంచు మైథిలనృపశ్రేష్ఠుండు వల్కంగ నీ
తాపాణిగ్రహణం బొనర్చె రఘునాథస్వామి హృష్టాత్ముడై. 260

తే. ఊర్మిళను లక్ష్మణునకు మహోత్సవాఢ్యి, యైనమాళవి భరతున కనుపమాన
కీర్తిశత్రుఘ్ననకు శ్రుతకీర్తి నొసఁగె, జనకమహీకాంతుఁ డెంతయుసంతసమున. 261

క. అప్పుడు పుష్పలవానలు, దెప్పలుగాఁగురిసె మొరసె దివిదుందుభులుల్
ముప్పిరిగొను మోదముఁగని, యొప్పిరి జను లెల్లనమ్మహోత్సవవేళన్. 262

శా. ఊర్వీదేవులు మంగళాష్టకము లత్యుత్సాహసమ్మోదము
ల్పర్వ స్మెమ్మది బెట్టుగాఁ జదువుచుం బల్మాఱు నాయత్తమా
సర్వాయత్త మటంచు నంతఁ దెగవంచం జానకీరాఘవుల్
పర్వేంమాపమవక్రము ల్గనిరి దృక్పర్వంబుగా నొండొరుల్. 263

క. మంగళసూత్రము శ్రీసీ, తాంగనగళమునను రాఘవాధీశుండు గ
ట్టెం గదిసి మోహితనమో, ముం గ్రొగిలితనదు ముఖముం గోరంగన్. 264

సీ. కథకుముత్యపుకమ్మకమ్మపూబంతులఁగలితకటాక్షభృంగములు గదియఁ
జీనిచక్కెరలొల్లు చిగురాకుమోవిపై మొలకనవ్వులమంచు ముంచుకొనఁగ
రమణీయశృంగారరసపూర్ణకుచఫలభర మోరువఁ మధ్యభాగ మలయ
నికరంపుఁజిలుపతేనెలఁదొప్పదోగినచెలువున మేనఁ గ్రొంజెమట వొడమ

తే. భక్తజనులకుఁ గామితఫలము లొసఁగు, మమత ముంగిటియాలవాలమునఁదనరు
కల్పలతవోలె మేదినీకన్య యపుడు, వీవిఁదగు మెట్టుప్రాలపుట్టికను నిలిచి. 265

చ. నిజభుజమూలకాంతులకు నివ్వెఱగందుచు నున్న రామభూ
భుజుని కిరీటభాగమున భూసుతవేతలఁబ్రాలు నించె నం
బుజముఖులెల్ల సీత చెయిముంచె నటంచు నుతింప నంత నం
గజనిభమూర్తియైన రఘుకాంతుఁడు నించెఁదదీయవేణికన్. 266

క. ముడిపడె నని యెడఁదం జిడి, ముడివడకుఁడుమీకుఁగొంగు ముడిఫలమనుచున్
నొడివెడికడుక వసిష్ఠుఁడు, తొడిఁబడ ముడివై చె దంపతులచేలంబుల్. 267

క. నునుసిగ్గుం బ్రేమచెనఁగొన, నొసరించె నిలాజ లాజహోమము రఘువ
ర్యునికరములఁ బొదువఁజెమ, ర్చినదోయిటిలాజ లగ్నిఁ జిటపొటమనఁగన్. 268

ఉ. కొంచక పావపల్లవముఁ గొంచుఁ గఠోరపు సప్తకల్లుఁ దాఁ
కించెదవంచు నల్కఁ దిలకింపదు జానకి పాదమంటి ప్రా
ర్థించెదఁగాక యంచును సతీసఖగర్జిత రామచంద్రుఁ డొ
క్కించుక నవ్వకొంచు శుభకృత్యములన్ ఘటియించు వేడుకన్. 269

తే. కేలఁ గీలించి జానకీనీలవేణి
చరణకమలంబు కెంపురాసన్నెకంటఁ
గదియఁదాఁకించియంతలోఁ గందెననుచు
మరలెఁ దత్కాంతి దొరసి యత్యరుణమైన. 270

క. వలగొనిరి శిఖికి వేడుక, వెలయఁగ ఫలకాంక్ష పల్లవితచూతంబున్
వలగొను శుకదంపతులుం, బలెను వధూవరులు చెట్టవట్టుకప్రేమన్. 271

తే. చూపి ధ్రువు నూరకయ వసిష్ఠుండు నిలువ
నగుచుఁ గౌశికమని యరుంధతిసిఁ జూపె
మాపురోహితుశాలును మ్మాపురంధ్రి
దయఁగటాక్షించుమంచును ధరణిసుతకు. 272

సీ. మంగళం బంభోజ మంజుశేక్షణునకు మంగళం బంగనామన్మథునకు
మంగళం బంభోజమహనీయమూ ర్తికి మంగళం బసురేంద్రమర్దనునకు
మంగళం బాకాశమణివంశమౌళికి మంగళం బురుకీ ర్తిమండనునకు
మంగళం బుర్వీకుమారికేశ్వరునకు మంగళం బాజికుమారునకును

తే. ననుచుఁబాటలువాడుచునతులగతుల,సతులుకంకణఝణఝణత్కృతులుశ్రుతుల
రహి వహింపంగ జానకీరాఘవులకు, మంగళారతు లిచ్చిరి మమతనంత. 273

మ. తలుపు ల్వట్టుక వేర్లు సెప్ప మని కాంతారత్న ముల్వల్క మె
చ్చులకుఁ సీతయు నేనువచ్చితి నటంచుఁ రామచంద్రుండు సి
గ్గొలయఁ రాఘవుఁ డేను వచ్చితి నటంచుర్వీజయుం బల్కుచుం
గులదైవంబు భజించి పెద్దలకు మ్రొక్కు-ల్వెట్టి హర్షంబునన్. 274

తే. నిఖలబంధులతోడ మాణిక్యదీప, జాలముం వెలుంగు పెండిలిచవికలోనఁ
బసిఁడిపీఁటల బువ్వంపుబంతిసాగి, సోదరులతోడఁ బ్రేమఁ గూర్చున్న వేళ. 275

సీ. నడిచక్కిఁ జేరోజనపుఁజెక్కడపుపైఁడిపళ్లెంబు ముక్కాలిపై ఘటించి
కడవన్నెతళుకుబంగరుగిన్నియలు చుట్టు నమరించి కూర లందంద నిలిపి
పడమటిపన్నీటికుడినీరు రాయించిగిండులు చెంగటఁ గీలుకొల్పి
వలయుపదార్థము ల్వడ్డించి కెలఁకుల వనజలోచనలు వీవనలు విసర

తే. సఖులు వడ్డించు వింతరుజ్జముల మర్మ
మెఱిఁగి త్రోయుచుఁ గైకొంచు నిష్టములను
వెలఁదికందిచ్చుచును రామవిభుఁడు వేడ్క
మించుబువ్వంపువిం దారగించునపుడు. 276

సీ. ప్రొద్దుపోయె నటన్న భూపాలయిటువలెఁ బ్రొద్దుపోవలెనంచుఁబొగడికొనుచు
వింతపదార్థము ల్మంతరించు మటన్న నింతకన్నను వింత లెవ్వియనుచుఁ

గలిగినయపచారములు క్షమింపు మటన్న నిట వింతసేయ నేమిటి కటంచు
ధన్యుఁడ నీదుబాంధవమున ననిన నేమాడువాక్యంబు నీవాడితనుచు

తే. జనకనృపమౌళి దశరథజనవిభుండుఁ, గూర్మి నుపచారములు వల్కికొనుచు సకల
బంధుజనములతోఁ గూడి బంతిసాగి, పెండ్లివిందారగించిరి ప్రేమతోడ. 277

మ. కలయం జేతులువార్చి యున్న యెడ బాగాలిచ్చి వే వియ్యపుం
గులుకుంగుబ్బెత యోర్తు మేలి లెలియాకుం జుట్టు లందిచ్చుచోఁ
గళుకుం గేదఁగిరేకుఁజుట్టి యొసగంగా నంది బొమ్మంచుకెం
దలిరున్నోవిగదింప లక్ష్మణుని గాంత ల్నవ్వి రొక్కుమ్మడిన్. 278

ఉ. చక్కనిపైటలోన జలజాతముమాడ్కి యిదేమి తెల్పుమా
గ్రక్కునఁనంచుఁదన్ను నొకకామిని వేడినఁబైటలోనివా
చిక్కని చన్నుదోయి యిఁకఁ జెప్పెడి దేమని లక్ష్మణుండనం
బక్కున నవ్వి రవ్వికచపంకజలోచన మోముపంచఁగన్. 279

మ. విరికెందామరలోని మిద్దియ కడుఁ బిన్నాణమయ్యె న్మరం
దరసంబుబ్బెడిఁ జుట్టుఁ గేసరము లందంబాయె లేఁదేటిరా
గరులం బోలెదినంచు నొక్కనవలా కింజంబుఁ గాన్కిచ్చిన
న్నరసోక్తుల్ పచరించె లక్ష్మణుఁడు హాస్యప్రౌఢి రంజిల్లఁగన్. 280

వ. అంత. 281

సీ. కమ్మఱి వ్వారి మేలుకట్ల ఘుమ్మనిమించు జాభువానాటకశాలలోనఁ
జికిలిదంతపుబొమ్మ చెక్కఁడంపుకడాని కళుకుకంబములయంకణమునడుమఁ
బఱచిన రత్నకంబళిమీఁది పచ్చసూర్యపుటంపు గద్దియ నంపమైన
బురుసాతివాసిపై నిరుగడలబలుదిండ్లు తలగడ నొఱగి యద్దశరథుండు

తే. జనకనృపమౌళి గొలువున్న సవిధమునను, రాఘవాదికుమారసార్వంబు మునులు
నవల బంధులు రాజులు నాప్తజనులు, నిండి కనుఁగొనఁ గన్నులపండువుగను.

ఉ. అట ధిమ్మంచు మృదంగతాళములు మ్రోయఁ ఘంగునఁ తాయిగా
బటుపుం గుబ్బెతదోయి రాగమనియె న్వాడెం బదం బొండు నం
తట గ్రొమ్మతెవు తీఁగమోడి తెరయెత్త స్నేహములాబ్జి వి
స్ఫుటలో చంద్రకళల్వలె స్వేఛలి రంభోజాతపత్రేక్షణల్. 283

క. నెలకొని చక్కఁగఁ బుష్పా,జలియించి నటించి రంత సఖయలు బహుభం
గుల వారియాటపాటల, శీలలు గరంగె నన జనుల చిత్తము లరుదే. 284

సీ. నెలకొని చక్కఁగా సిలిచిన నిలుకడ మిహికుంచనపుబొమ్మ మహిని నిలుపఁ
జికిలికోవులుకమ్మచేకత్తిమాట్టిని చికటూరిబొదలికఁ జెలుపుగులుక
నభినయించుచును బదార్థము ల్దెలుపుచో రతిముద్దురాచిల్కఁరహిం పహింప
తీవిగాఁ దిరుపుగట్టి తటానఁ దిరుపుచోఁ దోలుకరిమెఱుఁగులు దులకరింపఁ

తే. గొసరుచూపుల బెళుకు బెడిసలునిగుడ,సొగసు ముత్యాలచనుకట్టుబిగువుసూప
దళుకుఁ జెంగావికాసెబి త్తఱము నెఱపఁ, జెలఁగిపదచాళిపిపించెఁ జెలువయొక తె.

తే. దురుపదంబులుసొక్కు మైసిరులు వొసఁగ, సరిగ నిరుగెలగుంచియ ల్సవదరించి
పెక్కువగ జక్కిణీకోపు ద్రొక్కె నొక్క, చక్కనిమిటారి నరపతుల్సొక్కిచూడ.

క. ఎఱుకో యెఱుక యటంచుం, గొరవంజి నటించె నొక్కొ గురుకుచ చుంక్ర
బురుకఁడు బంగరుబుట్టియు, సొరిదిం గొల్లాపురమ్ముద్దులు వెలయన్. 287

క. తరకటబురకట గాదే, తరుణీ నామాట నీకుఁ దార్కాణగునే
బురుకనికి బువ్వదేవే, యెఱుకఁడగవె యంచు నొక్కయింతి నటించెన్. 288

తే. ఇంతియొక్కతె యర్ధనారీశవేష
మూని సాత్కొత్కరించిన మూసిజనులు
బ్రమసి సద్భక్తి "జయజయ పార్వతీశ"
యనుచు మ్రొక్కిరి నృపులు గన్గొనుచు నగఁగ. 289

క. చెలి తకతోం తకతోం ద, త్తళంగతోంధిక్కుతోంత తధిగిణతో మం
చులవోక దీరెఁ బెరణి, వెలయించుచుఁ జూచువారు విస్మయమందన్. 290

తే. తరుణవిటులు నటించిన దశరథుఁడును,జెలఁగి రత్నాభిషేకంబు చేసి యంత
నటులకునువర్ణమణిభూషణములొసంగి,చాలబహుమానములొనర్చెసంతసమున.

తే. కలయఁగుంకుమ కస్తురి కిప్పరంపు, వీడెములొసంగి దశరథు విడిదికంపి
యంచితోల్లాసమున జనకావనీంద్ర, చంద్రుఁడు శయించె వేకువజాము వేళ.

వ. ఇవ్విధంబున సకలసంభ్రమంబులు గలిగి లక్ష్మీనారాయణుల కల్యాణంబునుం
బోలె నమందరాగాధిష్ఠితంబై పార్వతీపరమేశ్వరుల పరిణయంబునుంబోలె
సమరసాభిరామంబై పొలోమిపాకశాసనుల పాణిగ్రహణంబునుంబోలె జనక
సమ్మదంబై సీతారామమహోత్సవంబు వెలసె నంత. 293

క. కవిగాయకాదియాచక, నివహములకుఁ ద్యాగమొసఁగి నృపతులకుం బం
ధువులకు దశరథముఖభూ, ధవులకు బహుమతి యొనర్చె దగువైఖరులన్.

సీ. మదమేనుఁగులు మించుమావు తేజీలు మేలాయుధంబులబోళ్లు నరదములను
సకలపట్టెమంచంబులు.పచ్చలపల్లకీల్ రాచిల్కపంజరములు
సరిగెడినవడిని సురటీలు నిలుపుటద్దంబులు నుడిగెంపుదండురుబోండ్లు
పట్టంబరంబులు పరిమళవేటిక ల్లుఖ్యభూషణములు మొదలుగాఁగ

తే. సన్యకన్యాజనకగర్వహారణముగను, హారణముగ నిచ్చెనల్లుండ్రకాడుబిడ్డ
లనునువెయ్యేనిగ్రామము ల్పసుపునకు నొ, సంగిపంచె విదేహభూజాసియంత.

చ. దశరథదారుణీధవసుధాకిరుఁ డెంతయుఁ క్తిమీఱ న
క్కుశిక కుమారు నంపి కొడుకు ల్సహిజాదివధూజనంబులుఁ

శశిముఖు లేగుదేర నిజసైన్యముతో బహుతూర్యఘోషముల్
దశదిశలఁ ఘనంబయి చెలంగ నయోధ్యకు వచ్చుచుండఁగన్. 296

సీ. రాజహంసాళి దుర్ధర్ష కామర్ష వర్షాతటిచ్ఛటులునా జడలు దనర
స్వకృతరక్తాహ్రదసంనూచకంబులై దహనోగ్ర కృత్తనేత్రములు వెలుఁగ
నిబిడనిటిలోచ్ఛ్వాసనిశ్వాసపవనతీవ్రమున నా నధర ప్రవాళమదర
శాంతి నిర్దమనావసరముఖాద్విశ్లేథార్థఫలనా దంతసంఘర్ష మొదవఁ

తే. బాదఘట్టన మేదినీభాగ మగల, గండ్రగొడ్డలిభుజమునఁగ్రాలవేఁడి
వేఁడిరాముఁ డటుంచును విలయరుద్ర, రౌద్రమున వచ్చెభార్గవరాముఁడపుడు.

సీ. ఇఁక నేమిసేయుద మెందు డాఁగుదమంచు దశరథేశ్వరుఁ డెదఁ దల్లడిల్ల
సంయమిఁ బుత్రభిక్ష యెసంగు మని వేఁడుదునొయంచుఁగోసలతనయగలఁగ
నిన్ననయ్యెను బెండ్లి నేఁడిట్టియలజడి వచ్చెనే యని సీత వగలఁబొగుల
మనచే నసాధ్యుఁ డేమనవచ్చు నిఁకనంచు ననుజు లింతింత నాయత్తపడఁగ

తే. నలవసిష్ఠాదు లర్ఘ్యపాద్యములు గొనుచు, నలికి చేరకయూరక నిలిచియుండఁ
జేరి ప్రణమిల్లి యంజలిచేసి యున్న, రాముఁగనుఁగొని భార్గవరాముఁ డనియె.

సీ. ఖండించె నేసిరకార్తవీర్యావార్యఘనభుజాకదలికాకాననంబుఁ
జండించెనేమహాశ్వరకుమారునితోడఁగొంచభూధరవిదారణనిరూఢి
మండించె నేమహాహైహయద్రండప్రతాపవైశ్వానరుచే రాజవంశములను
బండించె నేయాగఫలముతండ్రికిని శాశ్వతమగుసప్తర్షి స్థానమొసఁగి

తే. యహహసాపూన్యుఁడనె మించనన్వమేధ, సవనదీక్షాంతకర్మావసంయమీంద్ర
దత్తసప్తసముద్రాంతధరణితలుఁడ, భార్గవుఁడ శావదరివాసభార్గవుఁడను. 299

తే. బాల్చురే నన్ను వీరబాహపనివిభంబు
ననుఁ గనుంగొని యర్ఘ్యదానంబొసంగ
వచ్చితివె యంచు రోషంబు పెచ్చుపెరుఁగ
రామచంద్రున కనియె భార్గవుఁడు మతియు. 300

శా. ఓరీ రాజకులాధమా తెలిసె నోహో నీదుబ్రాహ్మణ్య మీ
ఘోరాస్త్రంబుల దానవీహరణయే కోపంచుఁగావించి తీ
వారా తాటకతల్లిగాదు గదవయ్యా భూమి నిఃక్షత్రగా
నేరాసేయుట సత్యవాదివపు లే నేనెవ్వడఁ దెల్పుమా. 301

మ. అనుచుఁ భార్గవరోషపోషణపటువ్యాహారము ల్మీఱఁ ద
ద్ధనువుం తేజముతోడఁ గైకొని సముద్యద్బాహుపర్వంబునం
గొనయంబెక్కిడి యమ్ముగూర్చి యిఁక నీకుం శాస్తి గావింపఁకే
జన నాబాణ మమోఘమంచు ధరణీజాభర్త యత్యుగ్రుఁడై. 302

తే. భార్గవుఁడు వెక్కు-నాళ్లుతపంబువలనఁ, గూర్చు స్వర్లోకములనెల్ల గూల్చెనొక్క-
కోలఁ 'గుమ్మరికేడును గుదియకొక్క, పె'ట్టటంచును బల్కఁగాఁ బృథివివినమె.

తే. జామదగ్న్యుండు విష్ణు తేజంబుసనిన
రామచంద్రనృపాల మార్తాండు దండఁ
జందురుఁడుపోలి కనుపట్టె సవినయముగఁ
దొలఁగెఁ దా మున్నువచ్చిన త్రోవఁ బట్టి. 304

తే. సకలజనము సెలఁగె జానకీకల్యాణ, వేళకన్న రామవిజయలక్ష్మి
కలసియున్న రాముఁగాంచి సీతయు మెచ్చె, సవతిమత్సరంబు సతికిఁగలదె. 305

వ. అంత. 306

మ. జనకుండుక జనను ల్నహోపరులుఁ దజ్జాయ ల్మునిజ్యాయలుక
జననాథు ల్మితులుం బురోహితవరు లై న్యంబు లే తేరఁగా
జనకక్ష్మోణివరాగ్రగణ్యసుతతో శత్రుంజయారూఢుఁడై
తనసాకేతపురంబు సొచ్చె రఘునాథస్వామి హర్షంబునన్. 307

సీ. అకలంకమణికంకణకళంకరహిత లేందుమహితతాస్య లుభయచామరలు వీవ
నుడిగంపువిడికెంపుపొడికెంపునుమోవిపడఁతులు వన్నెసావడలు వైభ
మరుదధ్వచరదధ్వబిరుదధ్వజచ్ఛాయ నేఁకు నీలి బూర్ణిసుగాఁగ
నెలవంకవలపంక నలశంకరకుమారుఁడ బ్రతిఘటింపఁగఁజాలు భటులు గొలువఁ

తే. పౌరవారిజముఖులు సొం పౌరయనుచు, సేసకొప్పలు గదలంగ సేసఁజల్ల
రామభూజాని జానకీరామతోడ, నగరుచిరసౌధ మగుతన నగరుసొచ్చె. 308

వ. అంత. 309

సీ. చికిలికెమ్మోవికెంజిగురు మిటారింప గంతకోరకము లంకురంబుగాఁగ
మవ్వంపుఁజిఱునవ్వుంబువ్వ నివ్వటిం గఁగ బొదలువాలుచ్చాయతుమ్మెదలు మెఱలఁ
గలకలఁగోయిల పలుకులు చెలరేఁగఁ గలితనాసాచంపకము దనర్వ
జెన్నుగాఁ బొక్కిలి పొన్న క్రొవ్విరిమించ గుత్తంపుగుబ్బపూఁగుత్తు లలరఁ

తే. బ్రథమముహూర్తమతియయ్యె ధరాతనూజ, శుభదినంబున నంతట శోభనంబు
సేసి రారేయి రఘుపతి చిత్తజాత, కేళికాలోలుఁడై కేళిగృహమునందు. 310

చ. పగడపుఁగోళ్లుగుందనపుఁబట్టెలు గుజ్జరినేతపట్టెయం
చగరులపాన్పు జాజివిరిశయ్య దుకూలము వై తలాడులక
జిగిదళుకొత్తు చప్పరము చెందొవ క్రొవ్విరిచందువాలతా
విగలితమించు మంచమున వేడుక శ్రీరఘురాముఁ డున్నెడన్. 311

సీ. తళుకుముత్యపుకొప్ప వలనిగ్గు మదబంధ రాళికి విరిగుత్తి మూఁగఁగొలుపఁ
జుఱుకుకెంపులకమ్మ మెఱుఁగువేఁ జెక్కులఁగుంకుమమకరికల్ గుదురుకొలుపఁ

గడకంటికొంజాయ గర్ణాంతరంబుల నలగొని మేనిజవ్వాది యుంచఁ
గస్తూరితిలకంబుకాంతి దీవెలుసాగి చెదరుముంగురుల యొప్పిరము గులుకఁ

తే. జెలులు సైసేసిజానకీజెలునుమీఱి, నల్లనల్లన దోఁదెచ్చి యధిపుచెంత
నిలిపి వారెల్లనొక్కొక నెపముపూని, వెడలి చనినను శ్రీరామవిభుఁడువేడ్క.

ఉ. బాలిక వీడె మిమ్మనుచు బాహువుసాఁచిన మాట దాటఁగాఁ
జాలక సాధ్విగాన జలజాతవిలోచన కప్పురంపుబా
గాలొసగంగఁ గైకొని తగన్మడుపాయ్యనఁ జుట్టి యిూయశం
పాలలితాంగి నీదుసుచభారము నెన్నడు మోర్వనేర్తునే. 313

ఉ. రమ్మని రామచంద్రుఁ డనురాగముమీఱి ఘనాకుమారినం
కమ్మనసుంచ సిగ్గునను గ్రక్కునడిగ్గిన డిగ్గనీక హా
స్తమ్ములఁ బట్టముంగురులు సక్కఁగ దువ్వినఁ దళ్కుచెళ్కుపై
చెమ్మట గోటమీటి వలిసిబ్బెపుగుబ్బసరు ల్దెమల్పుచున్. 314

సీ. చవిచూడనీయవే చంద్రబింబాస్య నీకండచక్కెరమోవి గరఁగిపోదు
లీలఁ గెంగేలఁ గీలింపనీయవె కొమ్మ వలిగుబ్బిబంతులు వాడిపోవు
మించి బిగ్గరఁగౌఁగిలింపనీయవె బాలజాళువానెమ్మేను సమసిపోవ
దింపుతో ముద్దాడ నీయవే కానినీమణి చెక్కుటద్దము ల్మాసిపోవు

తే. తెఱవతల యెత్తిమూడవే దృష్టిదాక, దిందుముఖ పల్కవే తేనెచిందిపోవ
దువిదనవ్వవె కొవ్విరు లుడిగిపోవ, వంచువేఁడుచు రఘుభర్త మించుతమిని.

ఉ. కంచుకమేటికే చెమట గ్రమ్మెడి నంచుసశల్పబూని యు
బ్బించుకు మేనటంచనిన బిత్తఱి యంతకునుబ్బగాఁ బటా
పంచయి వీడెఁగంచుకము పక్కున నిద్దపుపై డిగొండలం
దంచితమైన మంచనఁగరా ష్టిసినించుక్రమంబు దోఁపఁగన్. 316

తే. వజ్రసంపర్కమున కోర్చివరవిచిత్ర, పత్రవైఖరిఁబొల్చు నీబటువుగబ్బి
కులుకుగుబ్బలు కులశై లములను నించె, నేటి కళిశెదు నాకోట కిటవధూటి.

క. అనిసయ్యాటంబునఁజన్నొనలఁ ముచు మోవియాన ముద్దియ నొక్కెక్
మొనపంటఁజుఱుక్కనఁగొ, క్కినఁదెప్పరిచెక్కుద్రోచి కినుకఁ లేవన్. 318

చ. తరుణిరొ వాఁడిగోరు గలదాన పటించుసు జక్కనించి నీ
వరిగెదుపొమ్ము పొమ్ము నినునారడివెట్టి పోదుసేసఖీ
పరిసరనీమఁజూపవనబాలిక పోఁగఁగ గాళ్లురాక ని
బ్బరమును లజ్జనివ్వ బయిపాటున గౌఁగిటఁజేర్చి క్రమ్మఱిన్. 319

క. అలసఁ శయ్యకుఁదారిచి, జలజానన చిత్తమెఱిఁగి సమరతికలనఁ
గళలంటి కరఁచి శ్రమజల, కలితుఁ డయినయంత మదనకదనాంతమునన్. 320

సీ. ఒకసాలభంజిక యొయ్యనఁ గమ్మదెమ్మెరలుఁ గా గపురంపుసురటి విసరె
నొకరత్నపాంచాలి యొసపరితావిపస్నీటి చేగిండి పాణికి నొసంగె
నొకపైఁడిప్రతిమ యొద్దికతోడ గండూష మొనరింపఁ గాళాంజిగొనుచు వచ్చె
నొక్కజంత్రపుబొమ్మ యుమ్మెత్తవిరిచాయ నందనూ పావడ యందియిచ్చె
తే. నొక్కమణిపుత్రి వాసనప్రక్క లొసఁగె
మడిచియుండిన తెలనాకుమడుపు లొసఁగె
రాఘవుఁడు నేర్పుమీఱు సూత్రము గదల్ప
సీత చెలులంచు లజ్జచే సెజ్జడిగెయె. 321

క. మతిదెలియ నవ్వుచుఁ బునా,రతులం దేలించి యంత భార్గవునిజేసెక్
సతిఁ గ్రమమున శ్రీరఘుపతి, చతురతరుఁడుగాఁడె యతనుశాస్త్రముఁ దనున్. 322

క. ఈగతి రఘుకులపతి యను,రాగమతి భరతానుతావరారోహసం
భోగాభోగసుఖోన్నతుఁ,డై గిరిగొనువేడ్క నహరహము విహరించెన్. 323

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు దెల్ప విని ప్రమోదాన్వితుఁడై
జనమేజయుఁ డవ్వలికథ, యనఘూ వినవలతుఁ దెలుపు మనియడుగుటయున్. 324

క. ప్రాజ్ఞసితద్రాక్షారస, లేహ్యసమచకోవిలాస లేఖాచార్యా
రూఢ్యంచిత మేథావిభ, వాఢ్య నవోదారతోత్సవాఢ్యోకమనా. 325

మ. రమణీకీర్తితకీర్తిత స్తహిమతారాకాశ రాకాశశాం
కమనోజ్ఞానన జ్ఞానవ్యమిథిలాకాంతేంద్ర కాంతేంద్రనీ
లమణీకుంతలకుంతలక్ష్మిభటలీలాభవ్యలాభవ్యయ
ప్రమదాపాదన పావనమ్రనృపశుంభద్రాగభద్రాగమా. 326

ఉత్సాహ. అమృతధామ గిరిశధామ హసనుధామరాశికా
హిమకరా మరతరుసోమహిమకరామజాహ్నవీ
కమలభూమదరలలామకరివిరామదేవతా
రమణసామజనితతామరస యశోమనోహరా. 327

క. శ్రీరమ్య మగదలాన్వయ, సారసనహంసయోగ సారసమేతా
త్మారూఢ హంసనన్నుత, సారయశోహంస కృష్ణసచివవతంసా. 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, శేఖరున కిట్టులను వ్యాసశిష్యమౌని
థారుణీనాథ యవలీకథావిధంబు, తెలియఁ జెప్పెన వినుమని తెలుపఁదొణఁగె.

సీ. శ్రీరామచంద్రుఁడు జికరాయపట్టంబు గట్టగా దశరథక్షౌవిభుండు
సమకట్టి పురమెల్లఁ జాలశృంగారింప బసిచినయట్టి సంభ్రమముఁజూచి
దురితాత్తురాలు మందర సహింపఁగలేక గునుకుఁ బర్వున గూనుగునియ నేగి
యిఁకనేటినిదుర లేవే యని కైకను దొడదట్టి లేపి యోపడఁతి వినవె

తే. రాముఁబట్టముగట్టఁగా రాజువూనె, భరతుఁ డింకిట రఘుపతిబంటువాఁడు
నీవు కౌసల్యదానివి నే నిఁకేల, వెలఁది తొత్తుకుఁ బడితొత్తుగలదె యెందు. 8

తే. అటులుగాదేని రాముపట్టాభిషేక, విఘ్న మొనరింపఁగా నొకవింత యుపమ
గలదు తగినది నీకుఁ గావలనెనేని, చెప్పెద నటంచుఁ జెవిలోనఁ జెప్పి పనువ.

క. తలపట్టుబెట్టి కోపపు, టిలుసాచ్చిం గైకదశరథేశుఁడు వచ్చెఁ
వలపు దలకొక్కఁ జూచెఁ, లలనామణి గుండెజల్లనఁగ నిట్లనియెన్. 5

ఉ. [1]ఎందుకుఁ బల్కవేతరుణి యేమిటి కల్గితివేమిటారి నా
యందలినేర మేమె చెలి యేమియెఱుంగనె కొమ్మ కొండెముల్
విందురె ముద్దుగుమ్మ వెఱవింటివఁటంచును కొప్పకించుకే
యిందుముఖీ యయోరతుల నేలఁగదే జగదేకసుందరీ. 6

సీ. తరుణినియధరామృతం బొసంగఁగఁగ గాదెయవనిలో నాకుదీర్ఘాయు వొదవె
రమణి నీదుముఖాంతరమునగాదె యశేషరాజమండలము గర్వం బడంగె
లలన నీశ్రోణీఫలకజితమై గదే ధరణిచక్రంబు నామమ్ముఁగుఁ జొచ్చె
లోలాక్షి నీకయాలోకంబుననె గాదె ప్రాపించె నాది శంబరజయంబు

తే. నిట్టి నినుఁ బాయజాల నీకేల యలుక, యనుచుఁ గైకను దశరథుఁడనునయించి
ముదినిసిముప్పనఁదనకేలమోహమనుచు, మరుఁడురతిచేతిలోఁ జెయిసఁచెననఁగ.

క. జనపతి యిటువగు వేఁడుచు, వనితామణి యలుకలేల వలసినవిత్తు
న్ననుఁగోరుమనినఁగోకయ, తనయామణి యిట్టులనియె దశరథుతోడన్. 8

ఉ. భూవర పూర్వవత్తవరము ల్దయచేయుము నేఁడునీకు నే
గావలెనన్న నందొకటఁగట్టుము పట్టము మత్కుమారు నీ
తావిభు నొక్కటఁ వనపరంబున నుంచు చతుర్దశాబ్దము
ల్నావుడు మార్చపోయె నరనాథుఁడు రాముఁడు పచ్చియగతటన్. 9

మ. జనసీ భూపతిపల్కఁడే లని వచింపం గైక సీతాధిపా
వినుమా నేనిట నిన్నుఁగాన కనుపన్వేఁడఁ వరంబిచ్చినం
బనుపం బిల్వఁగబంచి సంశయపడెం బల్కంగ నేమందువో
యని సత్పుత్రుఁడవీవు మాటవినవే యంచుం బ్రశంసింపఁగన్. 10

క. అమ్మా యింతేగద కా, నిమ్మని యోతండ్రి యడలనేటికి సీవా
క్యమ్ముఁగయికొంటి నిదిగొ వ, నమ్మున కరిగెద నటంచు నయనిధి యంతన్. 11

సీ. కైక యొసంగువల్కలములు దాఁగట్టికట్టనేరక సీత గాంచునపుడు
హారామ ననుఁబాసియడవి కేఁగెదనంచు భూపతి వెలవెల బా'వు నపుడు
పట్టి నాకడుపునఁ బుట్టియిట్లితివే యని తల్లి కౌసల్య యడలునపుడు
శ్రీమించు పట్టాభిషేకసామగ్రికి వలగొని యంజలి సలుపునపుడు

1 ఎందులకల్గితే కలికి యేటికిఁ బల్కవు తుల్కులాడి నా.

తే. మది చుఱుక్కనకుండునే మహితధైర్య, శాలి గావున శ్రీరామచంద్రమూర్తి
యందుఁ గనఁబడనీయక మందహాస, కందళితమైన మోము వేడ్కలనె దెలుప.

సీ. మహితనితంబ బింబంబు జాంబూనదమయమహారథవిభ్రమంబుఁజూప
గుత్తంపువలిగబ్బిగుబ్బచన్గవతీవి భద్రకుంభలవిజృంభణము నెఱపఁ
జిల్క తేనియలొల్కుఁబల్కుఁడిపల్కులఁ బ్రద్యుమ్న వాహము ల్బారుదీర
జఘనభారంబున జడియునెన్నడలును రాజహంసకులీనరాజిపాదఁ
తే. సీత వెనుకొన రాజ్యలక్ష్మియును బోలి, తాను దమ్ముఁడు దశరథదత్తయైన
ఊమవహింపక యప్పటి ఊమవహించి, రామచంద్రుఁడు శృంగిబెరమున కరుగ.

మ. కులుకుంగుబ్బలపైఁట జాఱఁ బిగిచెక్కుల్ చెమ్మగిల్లంగ మై
పులకల్మించఁగఁ జెంచుజవ్వనులు సొంపు ల్మీఱ శ్రీరామునిఁ
బెళుకుంజూపులఁజూడ సీతయటనీర్ష్యాదృష్టిచే నట్టివా
రలఁజూచుం జనునవ్వ మోమునఁదనుం బ్రాణేశుఁ డేమింపఁగన్. 14

వ. అంత. 15

తే. శబరిపతిపూజలకు మెచ్చి జడలుపూని, దశరథన్నపాలుని మనోరథంబుతోడ
రథము మరలించి యూనాగపదగభీర, మైన భాగీరథిఁ దరించి యవలిసరణి. 16

సీ. కమనీయపద్మరాగకిరీటతులితమై పల్లవారుణజటాభరము దనర
హరిచందనపుఁబూఁతహారువునఁగపురంబుబూది నెమ్మెయిపూఁతపాలుపుమిగులఁ
దెలిసాలెజిలుగుదుస్వలువ చెల్వంబున లలితకటీరవల్కలము లలర
మకరకుండలహార మణిముద్రికలుకోటినవరత్నమయభూషణములు గాఁగ
తే. మినుకుదంతంబుపావలు మెట్టి గట్టి, విల్లునమ్ములు చేపట్టి వెంటముద్దుఁ
గులుకునడనీత వినయంబు దెలుపఁదమ్ముఁ, డరుగుదేరఁగ శ్రీరాముఁడరుగునపుడు.

మ. ఎలనాఁగా తలయెత్తిచూడఁగదె వీరెవ్వారు వీరేమిగా
వలెనే యంచసి యమ్మలక్క లటఁద్రోవఁ వేడసిపైఁడిచా
యలచేమించు నతండు నామఱది యీనం చంతటఁ సిగ్గుచే
దలరంచున్మహికన్య వారలదె యీతం డెవ్వఁడేయంచనన్. 18

సీ. వడిగాఁగ నాలుగైదడుగులు ముందయి వెనుకఁజిక్కితివేమి యనుచుఁ బిలుచుఁ
దనుజూచుకాఁపుజవ్వనులు ముత్తెపుసొమ్ము ధరియింపరేలని ధ్వనిసివేఁడుఁ
జెలికత్తెవలె లెస్సపలుకుచున్నది మావి నలచిల్కఁబట్టియిమ్మనుచుఁ గొసరు
మనయింట శృంగారమునిగల్గ వనవాసమున కిందు రానేల ననుచు నలయుఁ
తే. జెట్టుజెట్టు గనుంగొను జెలుమచెలమఁ
జల్లనీరాను బొదపొద మొల్లవిరుల
చిదుమ రమ్మన్న నిదిగో వచ్చెనపదుండ
యనిసొలయు సీత త్రోవలోఁ జనుచునపుడు. 19

మ. అదె కన్గొంటి విచిత్రకూటము ప్రఫుల్లాంభోజపత్త్రాక్షి పై
కుదురయ్యె న్నెలవంక యీచెలువ నీకుంజూడ నెట్లొప్పె మా
కుదగం దెల్పుమటంచు సీత నగుచుఁ గోరంటగాఁ జంటిప
య్యెదగప్పంగ రఘూద్వహుండుచని యయ్యద్రీంద్రకూటంబునన్. 20

చ. రజనీశప్రశాంతకుండు రఘురాముఁడు వేడుకమీఱ జానకిం
గజగమనాసమేతముగఁగానలఁద్రిమ్మర నచ్చటచ్చటఁ
ధ్వజకలశాతపత్రసముదంచితతత్పదముద్రఁ జూచి త
ద్రజముమహాముసీంద్రులు శిరంబునఁదాల్తురుభక్తిమీఱఁగన్. 21

వ. అంతనక్కడ. 22

ఉ. శత్రుల రావణాదులను జంపు మటంచును రామచంద్రు నా
పుత్రకుఁ బంచితిఁ భయముఁబొందకు మింకిట నంచుఁబూర్వపుఁ
మిత్రుఁడు దేవతాపతికి మేలెఱిఁగింపఁగఁబోయెనోయనఁ
ధాత్రినిఁబాసి యద్దశరథక్షితిపాలుఁడు చేరె స్వర్గమున్. 23

ఉ. అంతవసిష్ఠుఁడంపఁగ రయంబునఁజారులుపోయిపిల్వఁగ
స్వాంతము సందలింపఁగను సానుజుఁడై భరతుండు పచ్చి యు
త్పాంతసువర్ణరత్న మయమయ్యు నొకింతయు దాతగాని శ్రీ
మంతునిఁడుఁబోలెఁ గళమాసిన యట్టియయోధ్యఁ జూచుచున్. 24

తే. నగరుసొచ్చినయంతలో నిగుడువేడ్క, నెదురుగావచ్చి కైకేయి యిదిగో నీకుఁ
గాను బంపితి రామలక్ష్మణుల వనికి, జనపతియు నీల్గె భరణిఁగైకొను మటన్న.

చ. అడవులకేఁగె రాముఁడు సహానుజుఁడై యనుమాట వీనులం
బడభరతుండు మూర్ఛిలి యమాత్యులు దెల్పఁగఁ దేరి కైక నీ
కడుపునఁబుట్టినింకకొడగట్టితిఁగా యని[1] బాప్పనేత్రుఁడై
యడలి పితృక్రియ ల్సలిపి యంతట రాఘవుఁజేరె వేడఁగన్. 26

సీ. నినుఁజూడకుండఁజాలనురార నారామచంద్ర యటంచుఁ గౌసల్యపిలువ
నేరంబు గలదు మన్నింపు మంచును గైక విడక చేతులువట్టి వేడుకొనఁగ
వలనన్న యాపె పిల్వఁగను రారాదొకో[2]పుత్ర యటంచు సుమిత్రనుడువ
నింకఱుప్రార్థింప నివియేటిచలము పోద మటంచు సౌమిత్రి తరుణ్య సేయ

తే. భరతశత్రుఘ్నులిరువురు పాదయుగముఁ
బట్టుకొని రాకవిడుమంచు నెట్టుకొనఁగ
దొరయునగవునఁ బనుపు పాదుకలొసంగి
పనిచె రఘుభర్త పురికవంభరతు భరతు. 27

---

1 పాత్రనేత్రుఁడై. 2 మేలేయటంచుసుమిత్ర.

వ. ఇవ్విధంబున. 28

ఉ. పట్టము గట్టుకొమ్మనుచుఁబల్మఱు ప్రార్థనసేయ రాముఁడే
పట్టున నిచ్చలేక తనపాదుకలిచ్చినఁ దెచ్చి వానికిం
బట్టముగట్టి భూమి పరిపాలనచేసెను గ్రామవాసియై
పుట్టునె యెందుఁ బ్రకటఁబో లినసోదరుఁ డెంచిచూచినన్. 29

మహాస్రగ్ధర. జనియించెఁ గ్రీష్మమంతన్ సమధికరవిరుగ్జాలజాజ్వల్యమానా
శ్మనితాంతోద్భూతపిహ్నజ్వలితనికట సంఛిన్న తామ్రాదహ్యా
త్తనుపీరుద్ధుగ్ధ శాఖాతతతరుదర్శనోపగ్ధజీర్ణాటవీమ
ధ్యనిషటరీణ వేణూత్కరచిబిచిటనిర్ధ్వానణాధ్వన్మృగంబై. 30

తే. అట్టివేళను జిత్రకూటాద్రిడిగ్గి, జానకీలక్ష్మణులతోడ భానుకులుఁడు
శరభకేసరకటికాసరవరాహ, చటులకాననసీమలజరుగునపుడు. 31

సీ. సురటివిధంబున సరిగపయ్యదచేల చెఱఁగు మోమెండకుమఱుఁగుఁజేయు
మెండయ్యె బడలిక మెల్లనె పరఁడంచు దండకుఁ జేరికై దండయొసఁగుఁ
గ్రమ్మెఁ జెమ్మటలంచుఁ గర్పూరకదళికాదళీజనమున నందముగవిసరుఁ
జెల్లఁబో యంతనొచ్చెనో పాదపద్మంబు లొత్తెదనిలుఁడంచు బత్తిసేయు

తే. సీత తేపటివేళ నాప్రీతిఁ జూచి, చెలువ మాకుపచారంబుఁజేసినటులు
సీవుబడలకరమ్ము పొ మ్మిదెక్కి ననుచు, రాఘవుఁడువల్క నవ్వి నారాజవదన. 32

మ. కనుఁగొంఁ తేకలకంఠకంఠి మగసింగం బట్టెపైకొంచు హా
స్తిని నుసైచ్చి స్నపన కుంభము లిచ్ఛముఖశ్రీప్రచ్చినం జల్లుజ
ల్లునరాలెం దెలిముత్తియమ్ములన నాలోకింతురే యిట్టికే
లినిబ్రాణేశ యటంచు జానకి నగుఁ లీలావినోదంబులఁ. 33

సీ. స్తనభార మొక్కింత సరసుకవచ్చెద ననుగబ్బిచనుగుబ్బ లంటునెనరు
ఇదియింత ఘనమాటఁగద మందమయ్యెనునడియందు శ్రోణిఁ గేలిడుఁ బెడంగు
బడలితిదప్పిపుట్టెను దీర్పవేయని కొసరుచుఁ గెమ్మోవి గ్రోలుమమత
యింతదూరమువచ్చి లెంతనొచ్చెనొయంచు వెడవెడఁదొడలఁజై వేయుదుడుకు

తే. మదిగరంగింపగమనశ్రమం బెఱుఁగక, జీవి శృంగార వనులఁ గ్రీడించునటుల
విజనవనభూమి శ్రీరామ విభునిఁగూడి, జానకికాంత విహరించె సంతసమున. 34

వ. అంత. 35

సీ. మకరకల్పతిమల్ల మల్లసంగరభిల్లభిల్లసన్నఘభల్లభల్లతతము
పంకజాతవిశాలశాలలనాజాలజాలలీలతసాల సాలకులము
ధీరయానగభీరభీరహితోదారదారకపరివారవారణంబు
జ్వలితానలపిచండచండచారుశిఖండిఖండకుండలీకాండకాండకంబు

తే. గండలసమానకుండల కంపమాన, మస్తకాఖండలముఖారిమండలాగ్ర
భండనఖరాదిమౌనిప్రకాండదండ, కావనంబనఁ దగు దండకావనంబు. 36

క. చొచ్చి చని విశిఖయతికిం, జెచ్చర నటఁ బ్రథమభిక్షఁ జేసెఁ దివిజుల్
మెచ్చఁగ రఘుపతి కీర్తిసుతఁ, గ్రచ్చుఱగొనిపోవు సాపరాధువిరాధున్. 37

తే. అంత శరభంగమునికి బ్రహ్మపదమొసఁగి, యత్రిసుచరిత్రు సేవించి యతనిపత్ని
యైనయనసూయ యనసూయనంగరాగ, మవనిసుతకీయఁగైకొనియవలఁజనుచు.

సీ. భూమిసీకుచవిజృంభణము వీక్షించెనో భద్రకుంభీద్రములబ్జవదోడఁగె
లేమ సీసన్నపులేఁగొను గనియనో కలగిసింగంబులు గట్టులెక్కెఁ
గలికి నీకనుదోయి బెళుకులకళికెనో పదపడిమృగములు పొడలుతూఁకెఁ
గాంతసీ నూగారుఁగాంచెనోసీలాహి యిట్టిట్టుబొర్లుచు గుట్టలెక్కె

తే. నసుచులత్కృణధనుగుణధ్వనులపలనఁ, దలకిపరువిడుపన్యస త్త్వములఁ జూచి
జనకజకుమెప్పుఘటియించు సరసపణితి, రఘువరేణ్యుఁడు దండకారణ్యమునను.

తే. జాతివైరగుణంబొక చైతృనండె, కాని సత్త్వంబులందెందుఁగలుగనీక
రహివహించునగస్త్యనాశ్రమముఁజొచ్చి, మౌనిచంద్రునిపాదపద్మములకెఱఁగి.

సీ. అలిగి 'సర్పోభవ' యనినంతనహిమభూధరుఁడు గాఁడేపెద్దత్రాచుపాము
నేవచ్చునందాఁకసిట్లుండు మనిపోవ వెఱచియట్లుండఁదె వింధ్యశిఖరి
మొక్కఁడ వాతాపి యింకకర్కింపనే యనిన జీర్ణింపఁడే యసురభర్త
యాపోశనజలంబుఁగాక చతుర్థపీతోయమనఁగాదె విస్మయముగ

తే. విజయమొందుమటంచు దీవించుమాట, చాలదే మాకు శస్త్రంబులేల నసుచుఁ
గలశసంభవుఁబొగడుచు ఖడ్గతూణ, మఘవధనువులు గైకొని రఘువరుండు. 41

క. అంభోజనయనుఁ డసురా, లంభమనకుఁ బ్రతినసేసె లక్ష్మణయుతుఁడై
కుంభజవని "సిద్ధస్యా, రంభోనియమార్ధ" యను సురల్వీన మతియున్. 42

సీ. గొనబైన తట్టువున్ననను గోడలువై చి మంచిగంధంపుఁ గంబములు నిల్పి
తళుకుటేనుంగుదంతముల దూలము లెత్తి వారహిదంష్ట్రలవాసఁబోసి
తీరుగాఁబగడంపుఁదీఁగెపెండె లమర్చిగట్టిగాఁగురువేరు కట్లుగట్టి
బహుచామరంబుల పైకప్పుసవరించి కళుకుపచ్చల గృహాంగణముఁ దీర్చి

తే. పంచవటిలోన సౌమిత్రి యంచితముగఁ, జాలనేరుపుతోఁ బర్ణశాలగట్ట
వాస్తువోమంబుగావించివాసుధేయిఁ, బ్రేమతోఁగూడియుండె శ్రీరాముఁడచట.

మ. వనరాశిఁ బటపత్రశాయి వయి ముక్తప్రర్తితుఁడంచుం జెవిఁ
వినుటల్గాని కనంగనేరముగదా విన్నట్టులఁ దండకా
వనవాసి న్వటపత్రశాయి వగుచు న్వర్తించు నిర్గంటిమం
చును దత్పంచవటీనివాసు ఘనభాసుం గాంతురాయామునుల్. 44

సీ. అటనొకనాఁడు మోహమున శూర్పణఖ రా నిటునటుద్రిప్పి హాస్యంబుచేసి
శ్రీరఘుపతి సన్నఁజేసినసౌమిత్రి యేమిశూర్పణఖ రావే యటన్నఁ

గటకటా యికనైనఁగరఁగెఁగా మనసంచు మురియుచుఁజేరరాముక్కుఁబట్టి
యేసీమసరసంబు లిపియమ్మ నేఁజెల్లయనిన సీవెఱుఁగవే వనిత యింత

తే. జాణవయ్యను మాసీమసరసమనుచు, మొలకరాచూరిఁ బెదవితోముక్కుఁజవిరి
చెవులుఁగూబలతోఁగోసి చేత నిడిన, నరిగె ముక్కుఁడి యోలత్తిగాయటంచు.

తే. అరిగి ఖరదూషణాదిదై త్యాధిపతుల, దర్పబలసంయుతులఁజతుర్దశసహస్ర
రథికముఖ్యులఁ దెచ్చె సంగ్రామమునకుఁ, దద్బలంబులఁ జెండెఁ[1]గోదండధరుఁడు.

ఉ. ఆహరిపంశమాళి ప్రథమాహుతి చేసె ఖరుం బ్రభాతవే
ళాహవభూమి బాహుజమహానలకీలల దూషణుఁ ద్వితీ
యాహుతి చేసె నత్రిశురు నవ్వలియాహుతిచేసెదోషుతో
నాహుతిసర్దదోషపరిహారముఁగా విధిచోదితక్రియన్. 47

వ. అప్పుడు. 48

సీ. అరవీడుకొప్పుతో నపరంజిచాయచెక్కులధళాలను కమ్మతళుకుతోడ
జాఱుపయ్యెంటితో జంటఱవికలోన గమకించుగుబ్బజక్కవలతోడ
నడలెడునీవితో జఘనస్థలినిమ్రోయు మొలనూలిచిఱుగంట మ్రోఁతతోడ
గిలుకుమెట్టియలతోఁ గలహంసములఁగెల్వనవ్వుజాళువాయందెరవళితోడ

తే. జిఱునగవుమోముతోడను సిగ్గుతోడ, సొలపుఁజూపులతోడ సైవలపుతోడ
సీత చనుదెంచి కౌఁగిటఁజేర్చె రాము, ఖరముఖవిరాము వీరశృంగారధాము.

చ. ఖరకరకాండకాండ మెదఁగాఁడినయప్పుడు పారవశ్యముం
బొరయనిరామభూవిభుఁడు భూమిసుతాకుచకుట్టనంబునం
బరవశుఁడయ్యెఁ జన్గనసెపంబునఁ గంతుఁడు పద్మకోశపుట
శరములనేసె గాదనినఁ జన్నొనలంటి యురంబునాటునే. 50

తే. శూర్పణఖ యంతఁచనసేర్పు శోభిలంగ, రామకర్పూరగంధిని బ్రణుతిసేయఁ
గపటమునఁ దెత్తునని దశకంధరుండు, పంపెమారీచు జానకి బ్రమయఁజేయ.

మ. అలమారీచుఁడు నంతఁగాంచనమృగంబై పర్ణశాలాగ్రత
స్థలినానావిధచేష్టలఁ మెలఁగ గోత్రాపుత్రికాలోచనం
బులకుంగల్గెను సుత్తమంబయిన సమ్మోహంబు చిత్రంబె యీ
యిలలో నేరిసరూపదర్శనముచే నింపొంద వీక్షింపమే. 52

శా. స్త్రీచాపల్యముచేఁ జెమ్మనియెఁ బొ సీతాలతాతన్వి తా
నేచందంబున లేఁడివెంబడిని బోయెఁ రామచంద్రుం డహో
తూచా జానకివాణి తప్పడుగదా దూరంబెఱింగెఁ బ్రభీ
యాచోఁ బోవలదంచుఁ దెల్పెనసుజుం డైనఁ సుధీశాలిగా. 53

---

1 మార్తాండతలుఁడు.

తే. అధిపుఁ డీరీతి లేడివెన్నాడి పోయి, సీతకన్నులముంబఅచెలువుఁగులుకు
నంతమద మేమిటికి దీని కన్నభంగి, శరమువైచె మృగంబు లక్ష్యంబు నేసి. 54

సీ. శ్రీరామశరమున ఛిన్నగాత్రుండైత్యుండు హాసీత హాలక్ష్మణా యటంచు
వ్రాలిన యాయార్తరావంబు చెవిసోక ఛీతిసుత బెదరి మూర్ఛిల్లి తెలిసి
యేమిసేయుదు మింక నెందుఁబోయెను నాథుఁ డట్లయ్యె నాదువాక్యంబు వినక
మొదట నేఁదెలిపితి మునులతోడఁ బ్రతిజ్ఞగావించునపుడె రాక్షసులతోడ
తే. వలదు వైరంబటంచు నీవలనవచ్చె, దానవిని ముక్కుగోసిన దాన నలిగి
ఖరుఁడు వచ్చినద్రుంచెరాఘవుఁడునేడు, రక్కసులఁగూడిసూడుమరల్వఁబోలు.
క. ఈచెడుఁదామసమేటికి, నీయన్నను జూచిరమ్ము నీవనిలోసిం
గాయమ్ములఁబడినాఁడో, మో యనపుడు లక్ష్మణుండు ముసుకకు ననియెన్. 56
చ. ఎఱుఁగవె యన్యదుర్దమగిరీశశరాసనఖండఖండనం
బెఱుఁగవె రాజలోకిభయహేతుభృగుద్వహమానమర్దనం
బెఱుఁగవె నిన్నుఁగాంచిన సమిద్ధఖరాదిజయంబు లెల్లనీ
వెఱిఁగియు నిట్టులెంచఁదగవా లెఁగవేయఁదె రాముఁ డాయరిన్. 57
చ. దనుజుఁడు నేడు నిన్నిట వెతం బొగిలింపఁగఁ గూసెఁగానియ
మ్మనుకులుఁ డట్లుచీరఁ డసమాన బలాఢ్యుఁడుగాఁడె యంచునఁ
జనకజ యేటికిమాట చిన్నసైపదురాఘవునాఁ డనూనుజ
య్యనఁజనుమన్నఁబోవక నయక్రియఁదెల్పినఁగోపగించుచున్. 58
ఉ. వంచనచేసెదే తగినవాఁడని రాముఁడు నమ్మి యీఁడ ని
న్నుంచి చనంగఁ గాముకునియోజన చేసెద విట్టులైన నా
సించునె యీశరీర మిఁకసీత యటంచును దాళలేక చే
లాంచలమూఁదినేత్రముల హారఘువీర యటంచుఁ జంతులున్. 59
ఉ. కలకఁ లక్ష్మణుఁ డింతయేల జననీ కాఁగానిదోసాన నీ
పలుకుల్వల్కకు మమ్మ కంటఁ దడినింప స్నీతి గాదమ్మ నా
పలుకు లన్మఁగదమ్మ యిప్పుడిదె నీప్రాణేశరుఁ జేతెంచుఁ బో
వలెనన్న స్వఁకిలగాయిపచ్చెన ధృతిన్వర్తిల్లు మబ్బౌనటా. 60
క. అని యంపించుక చనుచుం, జనఁగాల్గొడక మహీజజాలములో ని
ల్చినటనుం జనిపాంచెదె, చనవా యని సీతపలుకఁజనెనతఁ డంతన్. 61
చ. అతనుగదాగ్రుఁడౌట దశలారును మూఁడును జెంది యంతనే
గతిగడలేక యాతురము నాకొనురీతి యతీంద్రవేషుఁడై
గతిగలుగఁ స్మరించు గతిగంజదళాక్షు హరేన్మపింహ యం
చతికపటంబుమీఱఁగ దశాస్యుఁడు జానకిఁజేరి యిట్లనున్. 62

సీ. ఘననీలవేణి నీకచపాళిమత్తాళి పఱుంబునకు నైల్యభిక్ష యొసఁగు
ముకురాస్య నీముద్దుమొగము రాకాచంద్రబింబంబునకుఁగాంతిభిక్ష యొసఁగుఁ
గమలాక్షి నీవాలుఁగనుదోయి వలకారి బేడిసలకు లౌల్యభిక్ష యొసగుఁ
గుంభవక్షోజ నీకుచములు కనకకుంభికలకు శృంగారభిక్ష యొసఁగు

తే. రామ యటుగాన నీయధరామృతంబు, భిక్ష యొసఁగవే తృషితుండఁ బ్రేమనినిన
బెదరి శ్రీరాముఁడే శరభిక్ష యొసగుఁ, దాశుమని సీత శాలికాంతరమునఁ జేరి.

ఉ. అమ్మకచెల్ల యొక్కఁడొ నిశాటుఁడు భిక్షుక వేషమూని మో
హమ్మున వచ్చెఁగాదన సమర్థులు లేరిట నేమిసేయుదం
చమ్మహికన్య చింతిల దశాననవిశ్రుతిబాహుదండఘో
రమ్మగుమూర్తిజూపి యలరాముఁడంతట హుంకరించుచున్. 64

చ. పరవశ భూసుతన్ గగమునన్ నిడి లంకకుఁబోవువేళ న
య్యురదము లెక్కిబున రయంబున నొక్కట గ్రద్దవ్రాలి యా
సురపతిమూర్ధముం బొడుచు స్రుక్కక దానివధించెఁగాని లో
నరయఁ డొకింత దుశ్శకునమాట దశాననుఁ జెంతమూఢుఁడో. 65

క. ధరణిజను దెచ్చి లంకా, పురగననమున నిలుపఁ దనుజపుంగవసామ్రా
జ్యరమాపతి తాఁ దొలఁగెం, బరసతిగోరఁగ నసూయపడియెనొ యనఁగన్. 66

తే. మరలి రాముఁడు ద్రోవ లక్ష్మణునిఁ గాంచి, తమ్ముఁడా యేలవచ్చితి తప్పెగార్య
మనుచు వేగ నిజోటజంబునకు వచ్చి, సీతఁగానకయలసి మూర్ఛిల్లి తెలసి. 67

శా. ఏరాతమ్ముడ పర్ణశాల తెరువేగీ తాళవే చూపుమా
యోరామా యిదె గాదె సీత సెలవేదో తెల్పు మీశాలయై
తేరామామణియేది కాన మదె యెందేగెం గనంజూడు కాం
తారశ్రేణుల లేదు మాధరణిజాతా సీత యెందేగి తే. 68

మ. అవురా లక్ష్మణ యెందుఁబోయితిమి యన్నావేటకై కాదెయే
ల విదేహాత్మజవేడ నిమ్ము మృగ మేలాగిత్తు నేదేవిఁగా
నవనిక్ మాజనకక్ష్మాధరమణకన్యం గానవే సీతఁగా
నవె యంచు స్విలపించు రాఘవుఁడు నానాదీనవాక్యంబులన్. 69

మ. కటిభూమండలము స్వలగ్నతలనాకంబుక్ లసన్నాభివి
స్ఫుటపాతాళబిలంబు సేకుఱుజగంబుల్మాడుమున్నే లుదు
న్నటులందోఁచె మహేంద్రభోగముఁదృణప్రాయంబుగాఁ జెంచి తి
ప్పటికిందోఁచె బ్రవాసదుఃఖము నినుం బాయంగ నోయంగనా. 70

సీ. వెలఁది నీకుచపాళి విహరించు నప్పుడు కృతకమహీధరక్రీడ మఱుతు
పొలఁతి నీపొక్కిలి పుణికెడువేళల హ్రేణీసరోవరక్రీడ మఱుతు

నెలఁత నీనూఁగారు నిమిషెడు వేళలఁ గేళీవనాంతర క్రీడ మఱతు
సకియ నీకెమ్మోవి చవిచూచువేళల మధురోపహారసామ్రిమఱతు
తే. గౌఁగిలింపఁగ రాజ్యభోగంబుమఱతు, మఱతుసకలంబునినుఁగూడి మలయువేళ
నట్టినిన్నును నెడఁబాపెనదయవృత్తి, దైవ మిఁకనేమి నేయుదు తరళనయన. 71

సీ. ఇది పంచవటి యంచు నిపుడెఱిఁగితిఁగాని మును భూతలస్వర్గ మనుచునుంటి
నిది భోరన మంచునిపు డెఱిఁగితిఁగాని మును గేళికారామ మనుచునుంటి
నిది కొండదరియంచు నిపుడెఱిఁగితిఁగాని మును గేళికాసారమనుచునుంటి
నిది పర్ణశాలయం చిపు డెఱిఁగితిఁగానిమును గేళికాగారమనుచునుంటి
తే. నిదివనావాస మనితోఁచెనిపుడుగాని, మునువనవిహారమనియుంటి మోదమలర
నిది తపశ్చర్యగాఁదోఁచె నిపుడు గాని, మునుగృహార్థుఁడనై యుంటిఘనజనయన.

సీ. తెలినవ్వు మొగమునఁ దిలకంబుదీర్తుగా యిక నెందుఁదీర్తునే యిందువదన
వలిగుబ్బచన్నుల నెలవంక లుంతుగా యిక నెందు నుంతునే హేమగాత్రి
పెన్నెరిఁకొప్పునఁగ్రొన్ననల్ సేర్తుగా యిక నెందుఁజేర్తునే యేణనయన
చిక్కిలిలేఁజెక్కులమరికలార్చితుఁగాయిఁక నందు వ్రాతునేయిగురుఁబోణి
తే. జలరుహము పువ్వుగొత్తులు పట్టవాలి, లసళితళములఁజూపితోయవిసహింప
కన్యవనితాంగతులితంబు గొనుటాప, కాంగసమములు గామి నోహంసయాన.

సీ. పటుసింహగర్జల భయముఁజెందనినన్నుఁబికనాదములుభయపెట్టదొణఁగె
సుడిగాడ్పులకు మున్ను జడియకుండెడి నన్ను లేదెమ్మెరలు సంచలింపఁజేసె
దవవహ్నిశీలలఁదాపమొందనినన్ను మించువెన్నెల దపియింపసాగె
ఖరయుద్ధమునను భంగమ్ము గాంచనినన్ను భంగంబునొందించె నంగజుండు
తే. అకటవీనిని నైరింప నలవిగాఁగ, గలదెనినుఁబాసినను మృణాగ్రంబునైనఁ
గదలఁగావించుత్రాణ నాకలిమి బలిమి, జీవదేహంబులును నీవె గావెసీత. 74

సీ. చల్లనిదరహాసచంద్రిక లై వ జల్లజాబిల్లి వేడిమిచల్లఁజేసి
పలుకులఁగపురంపుపల్కు లొల్కఁగబల్కి కలకంఠకటుపచఃకలనమాటి
తనుసౌరభంబున దక్షిణానిలమునఁ గలవిషస్పర్శంబుదొలఁగఁజేసి
భూర్విలాసంబులఁబుష్పకోదండకోదండ దండము ఖండితంబుఁ జేసి
తే. నన్నుఁబోఁటిదితివి కాననంబులోన, నీవిపుడు లేమి నివియెల్ల నిజముఁబూని
కాకయుండినఁగలదెయేకకంబునందు, రెండుగుణములు[1]నవుండరీకనయన. 75

సీ. అనివిలపించుచు నందందజానకి వెదకుచు నటఁ గృధ్రవిభుఁడుగాంచి
సంస్కారమొనరించి చనుచోఁ గబంధునిబాహులుఖండించివ్రకటభక్తి
శబరియొసంగు పూజనములు గైకొని పంపాసరోవరప్రాంతములను
హనుమంతుతో మాటలాడి తన్మంత్రంబు వలన సుగ్రీవుతోఁ జెలిమిచేసి

1 సమశబ్దదండగమన.

తే. యడుగుబొట్టవ్రేల దుందుభియెడలు మీటి
స్తప్తసాలంబు లొక్క యస్త్రమునఁగూల్చి
వాలిఁ బడ్డనేసి కపిరాజ్య మేలుటకును
గరుణ సుగ్రీవు బట్టంబుగట్టియంత. 76

సీ. రవికర్కటముఁజేరరాజసింహము రాముఁ డటమాల్యవద్గిరి కటకమునను
మానకేతనధనుర్జ్యానాదపరిముక్తపృషధ కేతనభీమవిశిఖమేఘ
యానకీలలనతులాధిచే జనకకన్యాలివేణీసమాయత్తచిత్త
వృత్తినుండంగ సుగ్రీవుండు తారారుమామ త్తకరికుంభమహితకుచల
తే. మమతతోఁగూడి మరకతమందిరములఁ, గల్పకారామతులితశృంగారవనుల
స్వర్ణసౌధంబులను గేళిసదనములను, వేడుకలుగాంచె మిథునసంక్రీడనముల. 78

వ. అంత.

తే. గ్రీష్మశీశిఖండిన ర్తితశిఖండి, కాననహుతాశఖండిమేఘప్రతాన
కల్పితవితాన చిత్రశిఖండియునయి, లసితంబయ్యె వానకాలంబు జీతిని. 79

సీ. నృపవక్షస్థానమండపసరోవరము హసంతికాహల్లకోజ్జ్వలితమయ్యె
మంత్రీంద్రశిబికారిమావధూటమధూద్ధపరికల్పితనిచోళపటముఁబూనెఁ
జరమానవభుజంగంబు కేతకీదళకలితాతపత్రఫణమయ్యె
విరహిణీచిత్తంబు విరహితాశ్రయకాననాశ్రితాళికి నాశ్రయత్వమొందె
తే. వివణికమలాక్షీయాపణవీథీణముల
దడికెఁగనుతెప్ప వాల్చె మోచమునఁ బొదలి
గేహమూకాన్యగోగణక్రీయను గోగ
ణంబుపసియించె నాసమయంబునందు. 80

మ. గొనబుంగిం టపుజంటగొంగడి మునుంగుల్ వెట్టి సంకేతకా
వనికిం గొంచెపుఁజిన్కలోపలనుభోషఁ బెఢిలోనం దభ
క్కన నక్కాలమునందుఁగ్రొమ్మెఱుఁగుడాయందన్నుభాంభోజముల్
గనియుం గానరు జారలం దలవరు ల్గాఢాంధకారాంధు లై. 81

ఉ. ఈమెయిఁగ్రొమ్మెఱుంగులు పయింబయి మించుపయోధరంబులఁ
వేమఱుగట్టివాన కడువేగమె పచ్చు నటంచు నెంచి తే
నీమదికింపుగా దిచట నిల్వ్యమంటచును బల్కెఁబొంథుసిం
గోమలియోర్తు తోడియళికుంతలకుఁ మరు వెట్టినేర్పునన్. 82

చ. వడిఁకెవ వేటికే తడిసిపచ్చితి వల్లభ వానలోపలం
వడిసివడంకలేదు గృహనాయకు పంచనసేయ నింతగాఁ
వడిసితిఁ గావునఁ వడఁకెవఁ మఱియేగతినీకుఁ దోచునో
యెడఁదనటన్న మెచ్చుకొని యిత్వరిఁగూడె భుజంగుఁడత్తఱిన్. 88

సీ. అమరేంద్రముక్తమేఘములఁ దెచ్చుక్రమంబు రవణించుమించువాయువులువిసరె
మబ్బుచేతఁ వారి మరలింప వరుణుండు ధనువుఁబూనఁగ నింద్రధనువుఁదోఁచెఁ
దననైల్యమున దండితనుకాంతి దండింపఁ గవలెనాఁగ వలాహకములు నడచె
నానటన్నీలకంజటాచ్ఛటలునాఁగఁదొలుకాఁయమెఱుఁగులు తులకరించె

తే. జలదకరిశంక గర్జించుసమయసింహ, గర్జలనగర్జితము లొప్పె గగనకరటి
సాంద్రమదధార లనఁగ వర్షంబుగురిసె, వనధిఁబైకొనఁదొరుపమునకు నదులు.

శా. తే తేలక్ష్మణ విల్లునమ్ములును దే తే తామసం బేటికిం
దై తెయుం డఁదె పోయెఁబోయె మనసీతం గొంచు నంచున్నిజ
భ్రాతఁ వేఁడుచుఁ దత్తఱించె రఘువీరస్వామి యుద్ధామబీ
మూతశ్రేణి తళుక్కునఁ మెఱసిసొంపుల్లుల్లసిభ్రాంతుఁడై. 85

మ. మనపైమూఁకలు గూడివచ్చె దితిజన్మస్తోమము ల్గుంటె భ
ర్జనలుంజూప విజృంభణంబు జయనిస్సాణధ్వను ల్లక్ష్మణా
యనిన రాముని జూచి లక్ష్మణుఁడు గాదయ్యా విలోకింపుమా
ఘనము ల్గర్జన లింద్రచాపమును నిర్ఘాతధ్వనుల్ రాఘవా. 86

మ. అదె గర్జించుచుఁ జిత్రపర్ణసుమబాణాసంబు భాసిల్లఁగా
మదనుం డేసె శరవ్రకాండములఁదెమ్మావిల్లు వీసిఁహరిం
చెదనన్నఁ రఘురామ క్రొమ్మెఱుగులువచ్చెం గాని మారుండుగా
డదియింద్రాయుధ మింతె పుష్పవిలుగాదఁలక్ష్మణుం డయ్యెడన్. 87

సీ. ఘనగర్జనిని యల్కి నసుఁగాగిలించినవెఱవకుమనినచో వింతసొలపు
జడిసెనీనఁకు వెడవెడ రాయంచ లనినచో నను మెచ్చుకొసెడుప్రేమఁ
గొప్పనమొగలితేకులుసెక్కిమెఱుఁగుతో మొగిలిచె యనినచో నగుచెడంగు
సెమ్మినీనెతీవేణి సీలాహి యని గ్రసించఁగఁబేరెననినచో జళుకుఁజూపు

తే. మఱువరాదిక మున్నిటిమమత లివిగొ, చెల్లయిప్పటి కీటువఁలే జేసెదైవ
మట్టిదుర్దినముల సీతయేమియయ్యె, నొక్కొ తమ్ముఁడ యెటువలెనోర్చువాఁడ.

మ. అని చింతిల్లఁగఁ లక్ష్మణుం డనియె నన్నా కంటివే మేఘముం
గనస్వర్ణంబుల నెల్ల ధాత్రికిడి యంతఁ వంతచే వెల్లనై
ధనదాశం జనెఁ దొల్లియల్లెడల గోత్రం దట్టమా కీర్తియుం
జనెఁ దాత్కాలికదాత కెయ్యెడల శాశ్వతీకీర్తి సంధిల్లునే. 89

సీ. క్రశిమానరావణ కాజ్యలక్ష్మిముఁబోలె నెంచెందునిమ్మగ లింకఁబొఱ
''విజయస్వ'' యనుచు దీవింపఁగా నేతెంచు కైవడిదోఁచె నగస్త్యమాని
భవదీయకీర్తి సంపదఁబోలి యెల్లెడ నుల్లసిల్లెను త్రెల్లు వెల్లువెఱిఁగి
తానును హంససంతతిగాన సాహాయ్య మఁదరించుబలె నంచలరుగుదెంచె

తే. నాశరస్ఫూర్తి నారీతి నతిశయిల్ల, నింక నీదుశరస్ఫూర్తి నెంచ్చఁజేయ
కేలకురియించె దీవస్రృష్టి వైరి, బలములఁదీయవశతలఁగలుగఁజేయు. 90

మ. అని సౌమిత్రి తదాజ్ఞదోడుకొనిరా నభోజినీబంధునం
దనుఁ డేతెంచె వలీముఖప్రముఖనానాసింహనాదార్భటీ
జనితవ్రత్యుదశబ్దసూచిత భవిష్యద్దక్షిణాంభోధిబం
ధనవేళోద్ధరణక్రియాకులసమస్తాధారాక్రోడుఁ డై. 91

క. ఏతెంచి నాల్గుదిక్కుల, సీతాసతి వెదకఁబల్లవగసేనఁబనుపుచో
సీతాపతి హనుమంతుని, చేతికి ముద్రికయొసంగి శీఘ్రం బనుపన్. 92

మ. అతఁ డుప్పొంగుచు నంగదాదిసుసారంగాచ్ఛభల్లోద్రసం
గతుఁడై దక్షిణదిక్కునం జనుచు రంగత్పక్షసంపాతసం
వృతసంపాతిఖగోక్తమార్గమున నుర్వీకన్యకాలోకనో
ద్ధతుఁడై యెక్కె మహేంద్రశైలము మరున్మార్గస్వీకృతాస్త్రాలమున్. 93

సీ. నిలిచి యంఘ్రులఁదన్ని నిగుడుచో గిరి ఘటోత్పవపదన్యాసవిధ్వస్తద్రిఖోల
గట్టినాళపుటుంటపట్టగైవడి యురోఘట్టన తెక్కలగట్టుగుల
సురసార్థకృతమహత్తంసూక్ష్మతరహపములనుహరిత్వంబువిలసితముఁగ
నంజనాసంతతి యందు సింహికనొంచు టనినిలింపులగుంపు లభినుతింప

తే. రాముచే దైత్యుఁ డీల్గు కార్యంబుదెత్తు, విశ్వసింపుడు నామాట వేల్పులార
యనుచు బాడబలంఘనమాచరించు, పగిదినౌర్వాంబునిధిదాఁటెఁబవనసుతుఁడు. 94

ఉ. ఏపున నాసువేలగిరియెక్కి యట న్మతయోజనోన్నతం
బై పదియాఱుయోజనాలైన త్రికూటముమీఁద సింహాల
ద్వీపమునఁ బలారిముఖదేవభయంకరసృష్టి నొప్పలం
కాపురరాజ్యలక్ష్మి తటకావడి చూచుచునున్న నత్తటిన్. 95

మ. రవియస్తంగతుఁడైన సూక్ష్మతనుఁడై రక్షోధిరోట్పట్టణం
బవలీలం జొరఁబోతిపక్షికముఖ ముఖ్యానేకనాగద్విష
చ్ఛవనశ్రేణుల నెల్లెడఁ వెదకి సీతంగానఁగాలే కశో
కవనిం బోవని గాంచెఁ బోవని మహీకన్యం బ్రహృష్టాత్ముఁ డై. 96

క. కనుఁగొని లెస్సగ గుఱుతులు, కనుఁగొని యటవచ్చి పక్షికంధరుఁ డసిపో
యినమాటలు నిని నమ్మిన, జనకసుతం జేరిమ్రొక్కి సవినయుఁడగుచున్. 97

తే. తెల్లిజానకి నీప్రాణములన్నిండు, శ్రీరఘూద్వహుఁడు నినుఁగ్రీనముఖ్య
యోధతతితోడ సుఖముననున్న వాఁడు, టంచుశ్రీరామునంగుళీయకిమొసంగె. 98

క. కైకొని కన్నుల నొత్తుచు, హాకాంత రఘూద్వహా యటుంచును బ్రణయ
వ్యాకులిత చిత్తయై ప్రో, జీకన్యకి యిట్టులనియె నివ్వెఱతోడన్. 99

శా అన్నా యేగతి దాఁటివచ్చితివి నీవంభోధి నేమంబుతో
నున్నా రా రఘురామలక్ష్మణులు లంకోద్యానమద్వాసముఁ
విన్నా రా దశకంధరాధము రణోర్విం గూల్చుకార్యంబుదాఁ
గన్నా రా వినిపింపు నీకునభమాగాకంచుఁ దన్వేడినన్. 100

మ. తనవృత్తంబునురామలక్ష్మణుల యంచంబు స్వీవస్వత్కుమా
రునిసఖ్యంబును దెల్పి భీమతరమా రూపంబునుం జూపి నీ
తను నమ్మించి[1]శిరోమణిం బడసి యోతల్లీ ముదంబుండుమీ
యనఘుఁ రాముని దెత్తునేనని తదీయాజ్ఞాను సారంబునన్. 101

తే. వెడలి యక్ష్వినిలోపల వృక్షవితతి, విటిచి కుప్పలు వేసె నవ్వీరవరుఁడు
లంకభస్మంబు నేయువేళకును గాష్ఠ, జాలమును గూడవేసిన చందమొంద. 102

తే. అంత వనపాలపంచసేనాధినాథ, సప్తమంత్రి సుతాష్టశిఖ్రప్రవీణుఁ
డైన హనుమంతు సింద్రజిత్తును నెదిర్చి, బ్రహ్మశరపాశమునఁగట్టి పట్టితెచ్చి.

తే. తండ్రిముంగలఁబెట్టి యోదానవేంద్ర, కోతిఁదెచ్చితి నన్నబ్బోయి కొఱవిదెచ్చి
నాఁడననవుడుముక్కులనలఁచుకొనిరి, కొలువువారెల్లనవుడుపక్కునను నగుచు.

క. కరువలిసుతుఁ డిట్లనియెం, గొఱవి నగుదునీపలాశకులము దహింపన్
సురవైరి సత్యవాణిని, సరస్వతి యనంగ వినమె సత్యంబనుచున్. 105

ఉ. శ్రీరఘువీరచంద్రునకు సీత నొసంగి యభంగవైభవో
దారుఁడవై చెలంగుము దశానన యంచును బుద్ధిచెప్పినన్
మారుతితోఁకచూడుమనె మండుచు రావణుఁ డోర సమ్మతిం
జేరి మదాంధచిత్తునకుఁ జెప్పఁగఁ బోయిన హానివచ్చునా. 106

ఉ. శ్రీజనకేంద్రనందనకుఁ జిత్తముఁరంజిలఁ గంజరాగవి
భ్రాజితకీలకాభినవపంకజపూజ లొనర్చి కేలికా
రాజితవాలకీలి నలరావణు లంకదగుల్పఁజేసె నీ
రాజనమెంత భక్తుఁడవురా హనుమంతుఁడు క్ష్మోణిపుత్త్రికిన్. 107

మ. దనుజాధీశపురంబుఁగాల్చి మహిజాతంగాంచి వాలాగ్నివా
ర్ధినిజల్లార్చి కపీంద్రులం గలసి యెంతేవేగ నేతెంచి నేఁ
గనుఁగొంటిన్ రఘువీర జానకిని లంకాపట్టణాభ్యంతరం
బున నంచున్ హనుమంతుఁ డిచ్చె ధరణీపుత్త్రిశిరోరత్నమున్. 108

క. ఇచ్చినఁ గైకొని మారుతి, మెచ్చినఁగౌఁగిటను గ్రుచ్చి మహిరకులీనుం
డచ్చెరువగుబలములతో, వచ్చున్వారాశితీరవనిఁ జేరంగన్. 109

క. శరణాగతు దశకంధర, శరణాగతుఁ డనక యనఘసద్గుణమణిసం
భరణు విభీషణుఁగరుణా, భరణుం జేపట్టె రామభద్రుఁడు ప్రేమన్. 110

---

1 శిరోమణిం గొనిప్రమోదం బందుమీతల్లియ త్వనఘుఁ.

ఉ. కట్టఁడు వారివాశి లయకాలఘురంధరుఁ బ జ్రికంధరుం
గొట్టఁ డదెంతనమ్మెనొ యకుంఠితనైజభుజాబలంబు చే
పట్టుగ నవ్విభీషణు నపారకృపారస మూర లంకకుం
బట్టముఁగట్టె రామజనపాలశిఖామణి రాజమాత్రుఁడే. 111

ఉ. అంత విభీషణోక్తగతి నంబుధిచెంత దినత్రయంబు తా
నెంతయు భక్తి దర్భశయలయించి నిరాహృతియై ధరాసుతా
కాంతుఁడు త్రోవ యిమ్మని యకంపితచిత్తముతోడ వేఁడ నం
తంతకు నుబ్బువార్ధి గని యారఘువీరుఁ డుదగ్రకోపుఁడై. 112

సీ. కుంభకర్ణస్ఫూర్తి కొమరొంద నందంద జలకుంభదింభము ల్నందడింప
మేఘనాదనిరూఢి మీఱుచు నుల్లోలకల్లోలజాలము ల్లడలుకొనఁగ
నతికాయవిభ్రమం బతిశయిల్లఁగదిమింగిలగిలాదివిసారకులము పొదలఁ
బటుమహోదరమహాపార్శ్వవైఖరి వారిచరజంతుసంతతు ల్ఘాతకళింపఁ

తే. బ్రతిఘటించిన రాక్షసబలముఁబోలి, యెదుటఁగనుపట్టెఁగంటివే యీపయోధిఁ
దెమ్మలత్తున చాపంబుఁదీవ్రవేగ, రూపరోషంబులను వార్ధి రూపఁడంతు. 113

వ. అని హంసడోలికాయమానకల్లోలపాలికాశాలికాశాలికాకాలరింభోళికా నము
త్పతజ్జలకణమాలికాకల్పిత గగనకేళికాలోల మరుద్బాలికాచూలికాపాలికా
నవమాలికాజాలక దుర్నివారం బగుపారావారంబు నిరీక్షించి పునఃపునఃప్ర
వర్ధమానరోషంబున జటాపటలి కన్నముందుగ ముడిగొను కుటిలభ్రూకుటి
యును దూణీరాంబకంబులకన్న ముందుగ గొప్పలగు నిప్పులకుప్పల వెలిచల్లు
విశాలాంబకంబులును వటినీవిటహృత్పుటంబుకన్న ముందుగఁ గటతటనదరు
కటతటంబులును దుర్వారమార్వినినాదంబుకన్న ముందుగఁ బర్వురథసంఘర్షక
టుతరకీటకిటధ్వనులు వెలయ నిజసహోదరకరకోదరకలిత కార్ముకోదరతులితశర
రాసనంబు సెలసి పుచ్చుకొని భవిష్యజ్జలధిశిరోనమనసూచకంబుగాఁగార్ముకం
బువంచి యప్పు మరలించు మరలించు మని పొగడదండ వేయుక్రమంబునఁ
గోదండంబున నారిసారించి లంకాంతరీపవనుజగార్భిణ్యగర్భనివారణావారణ
మన్త్రాయమానంబుగ గుణధ్వానంబు చేసి యిటువలె శరధిశరంబులు రిత్తనే
యుదు ననువలెఁజటులతరమాంసలాంసరుచిరశరధిశరంబు లొక్కపరితి విచి
వైచిన నంతకంతకు సుప్తాంగుశరధిశరంబులంబోలి నిజశరధిశరంబు లతిభయం
బుగాఁ దొడిగి యేయుచుండ నప్పుడు ధారాశుద్ధివేయ వారాశినీరంబునకు
లంఘించు కాండప్రకాండంబులును జలధిరాజన్యుండు వదాన్యుండని జలకరి
కరభంబుల వేడుకొన నిగుడు మార్గణగణంబులును జలకన్యకాముఖాంభోజం
బులవ్రాలు శిలీముఖంబులును మకరప్రాణసమీరణపారణంబు నేయుమహాస్త్ర
గంబులును వనాంతరంబుల నెల్లెడం జొచ్చి వర్తించు పృషత్కంబులును పొదఁ

జొరవంజొచ్చి చనువిశిఖంబులును జలపాయి తోదయంబుల వారించునాశు గంబులను మణిమాంసాపేక్ష ఫణిఫణంబులందును ముకంపత్రసముదాయం బునుం గలిగి ప్రళయావనక్రప్రకటీభవదేకభావసకలాకూపారవారిశోషణప్రణవ ద్వాదశదాద్వాదశాత్తాదారుణకిరణ శ్రేణికాధురీణంబులై రామబాణంబులు దీర్ఘ నిర్ఘాతసదృశలింగంబులగు విస్ఫులింగంబులు చెదర వారాశిం జొరఁబాఱిన రఘుపీరశరఘాతసూతరంభోళిపాతభీతపలాయమానంబు లగుచుశతశకణశ కిన్న భిన్నంబులగు నంగంబులను రఘునాయకుసాయకంబు లేచాయనిగుడునో యనినిర్ణి మేషంబునగనుంగొనుచుండియు ఖండఖండంబులగు సగండకసముద్దండ పాతీనమండలంబులను దలలు దాఁచుకొనియునుం దప్పలేక లెప్పలుగాఁగూలు కమఠకర్కటంబులుముడిగొనునడుగులనెడనెడందడబడుచుఁజుట్టులు చుట్టు కొని బిట్టొరలుభుజంగంబులను నారాచంబులు నాసారంధ్రంబులందూఁజి శిరంబుల కెక్కినంగ్రక్కతీరి తుండంబులుద్రిప్పచు భీంకృతులు గుప్పచుఁగు ప్పదెప్పనంగూలు జలకరిసుతులనుం గలిగి రత్నాకరంబు హల్లకల్లోలమైయుండె మతేయును. 114

సీ. జలనీలికాశిరోజశ్రేణి వెరవించి చంకనత్పంకజాస్యంబు దూతి
కలితముక్తారదావళినుగ్గు గాఁపించి ప్రకటప్రవాళాధరంబుచించి
శంఖకంధరనాటి శైలశృంగాంసములగలించిభుజగబాహులువళించి
కమఠపట్టిష్ఠలిగాఁడిభ్రమినాభి యవియించి కరికరోరుపులు చీల్చి

తే. మనుకులశేఖరంబు లాపాదమస్తకంబు, ముంచిభువనైకమోహనమూర్తిగఁజప
హతమహానత్త్వమయ్యు నుబ్బడగదయ్యె,నమృతనిధిగాన; బ్రాణభయంబులేదొ.

ఉ. ఇటు లుప్పొంగ నభంగభంగజలధిన్ మీఱించి రూఢిన్ఘటా
స్ఫుటదంభోజభవాండుఁడొచ్చు ఖరరశ్మోహార్త బ్రహ్మాస్త్రముక్
ఘటియించెం దనవింట వింటఁగలమూఁ కల్పాంతకాగ్నిన్ సము
త్కటశైలంబులు వేఁగె మూఁడుజగములుల్లగ్గిగె న్నిశ్చిస్వాంతమున్. 116

తే. చకితుఁడై యంత గంగాదిసతులతోడ, నబ్ధి యే తెంచి రతోత్పహార మొసఁగి
జానకీజానిపాదాంబుజాతయుగళి, కవని సాష్టాంగ మెఱిఁగియిట్లని నుతించె.117

సీ. శ్రీజానకీమనోరాజీవసారంగ రుగదభంగశౌర్యప్రచండ
చండకారాన్వయజలధిపూర్ణశీతాంక శంకరధనురపహీశ్వరసుపర్ణ
పర్ణమూలాశితాపసమానసవిహార హారాదిభూషణోదారరత్న
వత్సలతాసు ప్రవనజా వృతనుజాతఁజాతరూపాంబరద్యోతమాన

తే. మానవాశనగర్వశిఖాసిదాన, దానజలవాహినీపూర్ణతమనదీన
దీనజనవాంఛితార్థవ్రదానదక్ష, దక్షజానుతనామ కోదండరామ. 118

సీ. తనసహోదరునకి త్తతి నెద్దిగతియంచుఁ దల్లడించుదుగౌరి ధవునివేఁడె
[1]గద్రవపుత్రశోకంబు నేగతిమాన్ప నగునంచుఁగశ్యపుఁ డడిగె నజునిఁ
దనపౌత్రుఁ డేమియ య్యెనొబలీంద్రుఁ డటంచుఁ బ్రహ్లాదుఁ డెంతయుఁబలవరించె
గిరిఁగొనుచింతచే గితికూర్మరూపము ల్సంహరింపదొణంగెఁ జక్రపాణి
తే. నీశరాగ్నులు నానీరునీఱుఁజేసి, మీఁదె పాతాళలోకము ల్దూఱనవుడు
లోకసంగక్షయైకలోలుండ వయ్యుఁ, దగునె నీవింతసేయ సీతాసహాయ. 119

తే. అని నుతులుచేసి మరుభూమి నజునియాన
గంబుఁబఱపించి సేతుబంధంబునకును
నలుని నియమించి చనియె నజ్జలధి నలుఁడుఁ
గపులుఁదెచ్చిన గిరులచేఁ గట్టునపుడు. 120

మ. ఒకచేఁ బట్టెఁడు నెంతగట్టు సితఁడం చుగ్రాత్ముఁడై గంధవా
హకుమారుం డటను త్తరంబుగన దేవాహార్య మేలంచు భూ
మికుమారీవరుఁ డన్న వద్దనఁగ నేమీ తెచ్చుఁగాకంచును
త్సుకుఁడై కట్టెఁ నలుండు వారధి సురస్త్రోతై కపాత్రంబుగన్. 121

మ. మును సుగ్రీవునకు న్విభీషణునకుఁ మోదంబుతోఁ బట్టముం
దనుఁజేరంగని కట్టెనందును సముద్రంబు దనుంజేర శో
భనలీల న్భువనాధిపత్యమునకుం బట్టంబుఁదాఁ గట్టెనో
జననాథాగ్రణినాఁగ సేతు వమరెఁ సాముద్రగోధిస్థలిన్. 122

మ. హరిసంఘంబులు గొల్చిరా సరసవాతాపత్యసంయూథు లై
ఖరశత్రుం డసపూర్వ్యరీతి వెలయం గామాతురుం బజ్జికం
ధరు నంతోర్వ్యగ్రదశార్తుఁ జేయుటను దోర్దర్పంబునఁ దైత్యరా
ట్పురముం జేరెను హంససంతతి నుతు శ్రీశృంగార శృంగారియై. 123

గ. ఇవ్విధంబున రఘునాథుండు పాశోనిధానంబుం దాటి యనేకబలజాలంబులతో
సువేలనగరంబునఁ బ్రాలేంబు డిగిన శుకసారణులు పచ్చి చూచి చని రామ
లక్ష్మణసుగ్రీవమహాబలనలనాదిబలంబుల వేఱువేఱ విన్నవించిన విని నిశిత
క్రూరకటాక్షంబుల నాశ్లేషించుచు జిహ్వాగమనద్విజిహ్వాని విద్యుజ్జిహ్వానిం
బిలిచి మాయసేయ సియోగించి యద్దురాత్ముండు పద్దురా రావణా యనక
కుహనాకపటూర్ధ్వహసి శిరంబును సశరాసనశరంబునుంగాఁ దెచ్చి సీతముంద
అంబడవైచినం జూచి యుల్లంబునఁ దల్లడిల్లి పెల్లడలు పుడమిపట్టికి నవికల్లలని
తెల్పు నరమవాక్యంబుల సముల్లాసరసంగాంచి యుండెనంత. 124

చ. ఇనకులుఁ డాసువేలగిరి నెక్కి కనుంగొనఁజొచ్చెఁడిమేడపైఁ
బనివడి కుంచెగిండి యడపంబును బొడలూని వేల్పుజ

---

1 గద్రవపుత్రశోకము మాన్ప ననుచెయ్య దనుచుఁగశ్యపుఁ డజు నడుగఁ జనియె,

వ్వాను లీరుగ్రేవలం గొలువ వచ్చెయుఁగాఁ గొలువున్న రావణుం
గని పడఁదన్ని వచ్చె భుజగర్వమునఁ రవిపుత్త్రుఁ డత్తఱిన్. 125

క. పడమట నిలఁజుఁ దూరువు, కడ నీలుని దక్షిణమునఁ గపిరాజసుతుఁ
విడియించి యుత్తరంబున, విడిసి రఘూద్వహుఁడు సామవిధితత్పరుఁ డై. 126

ఉ. అంగదుఁ బంప నాతఁడు రయంబున లంకకుఁబోయి పక్ష్మికం
తుంగని దుర్మతి మహితనూజను రామున కొప్పగించి నీ
యంగము నిల్పుకొమ్ము వల దావల దానవవైరి వీడుఁగాం
చుంగలపంచు నక్కొలువు సౌధము గూలఁగఁ దన్ని పచ్చినన్. 127

లయగ్రాహి. సంగరము గల్గెనని యంగములు మిక్కిలియుఁ
బొంగఁగ రయంబునను జంగలిడుచుఁ వే
బంగరపుకోటలతుదంగలుగు మానికపు
శృంగముల కెక్కుచు నలంగములపైకిం
జంగునను దాఁటుచుఁగురంగముల రీతియుఁ
దురంగములభాతియుఁజలంగఁగనభంగో
త్తుంగభుజుస త్త్వము వొసంగఁగఁబ్లవంగ
కులపుంగవులు శూరత మెలంగిరట వేడ్కన్. 128

ఘ. అంత. 129

సీ. స్మరహరాదికసురాసురదురాసదధరాధరపరాతిగరథోత్కరముతోడ
మదవదాయతపదాస్పదపదావదఘనానగదమదావళిరాజఘటలతోడ
మృగహయాధికరయూహృతిజయాహతభయావహహయాత్యుత్తమావళులతోడ
నలీకులానలవలాహకబలాహితబలార్ణవకులాచలబలప్రతితితోడ

తే నసురనాయకు లెదిరి శస్త్రాస్త్రవృష్టి, గురియ నగధారులై యెదుర్కొసిరికపులు
ద్వంద్వసంగ్రామ మయ్యె నత్తఱిని మేఘు, నాదుఁఁగదుఁగికురించినభముఁజేరె.

క. భవపాశమోచనులరా, ఘవులఁ దశకంఠసుతుఁడు గట్టెం గద్రూ
భవపాశంబుల గరుడుం, డవియుడిపెన్దమము మాన్పు రవియుం బోలెన్. 131

తే. అంత హనుమంతుచేత ధూమ్రాక్షుఁడీల్గె, ననిన కంపనుఁ డతనిచేతనె యడంగె
వాలినందనుచేఁ గూలె వజ్రదంష్ట్రుఁ, డనిలపుత్రునిచేతఁ బ్రహస్తుఁ డీల్గె. 132

వ. అప్పుడు. 133

ఉ. రణనిస్వాణధణంధణధ్వనులచే బ్రహ్మాండము ల్వీలరా
వణుఁ డేతించి శితాస్త్రపక్ష్మి రవిజుఁ వారించి యయ్యక్షశి
ఖ్మణు నొప్పించుచు నీలునింగదిసి దోశ్శౌర్యంబు వాటించి ల
క్ష్మణు శక్తిం బడవైచి రామవిభుపై శస్త్రాళి వర్షింపఁగన్. 134

మ. అలుకన్ రామనృపాలశేఖరుఁ డధిజ్యంబైన వింటన్ శరం
బులు సంధించి ధ్వజాశ్వసారథిరథంబు ల్లూల్చి మాణిక్యమౌ
భులు నేలంబడనేసి యేటికిఁ గడంజాలున్ వీటికిం బొమ్మనం
దలవీడం బరువెత్తె రావణుఁడు సేన ల్కొనల్గొట్టఁగన్. 135

చ. ఇటువలె లంకఁజేరి వసుజేశ్వరుఁ డంతటఁ గుంభకర్ణుఁబం
పుటయును వాఁడు నాకసము భూమియు నిండినకొండమెండునం
బటపటనార్చుచుం గపులఁబట్టుక మ్రింగుచువచ్చి భానుజ
తృటితసనాసకర్ణుఁడయి త్రుంగెదుదఁక రఘువీరుతూపులన్. 136

తే నెనరుగల్గిన యన్నయ నిదురలేపి, వసుప వచ్చినకుంభకర్ణునకు దీర్ఘ
నిద్రయొసఁగె రఘూత్తమనిశితమార్గ, ణంబు లవిపక్షపాతు లనంగరాదె. 137

తే. అంత దేవాంతకుండు నరాంతకుండు
త్రిశిరుఁ డతికాయుఁడును వినశితభుజసుతులు
దగ మహాపార్శ్వుఁడును మహోదరుఁ డనంగ
వెలయు పినతండ్రులనుఁగూడి వెడలి రపుడు. 138

సీ. రంగదభంగశౌర్యమున నంగదుఁ డప్ప డంగదుం డయ్యె నరాంతకునకు
దేవాంతకుండును త్రిశిరుఁ డంగదవైరి హనుమంతుచేతి మహాద్రులకును
భుజమహోదరసహిత్ము పుత్రుచే భిన్నమహోదరుండయ్యెమహోదరుండు
వృషభునివలన నివేశితయను మహాపార్శ్వుఁడయ్యెను మహాపార్శ్వుఁడొకట

తే. సంగరముచేసి యతిఘోరసంగరమున, గపులఁ బెక్కండ్రఁజంపినాకపులువోగడ
నంత నతికాయుఁ డతికాయుఁ డయ్యెలక్ష్మ, ణప్రయుక్తవిరించిబాణప్రహతిని. 139

ఉ. అంతట నింద్రజిత్తు సమరాంగణ మెహమముచేసి నీతిమహా
క్రాంతరసీమ వెల్వడు మహారథ మెక్కి పయోధరాధ్వసం
క్రాంతిచెలంగె వైధనశరంబున పద్మినహస్రకోటివి
క్రాంతకపీంద్రలక్ష్మణుల రాఘవు మూర్ఛిలనేసి నవ్వుచున్. 140

చ. గెలిచితి రామలక్ష్మణులఁగీశులనంచు మహోట్టహాసము
ల్నలుపుచు నింద్రజిత్తు చనఁ జయ్యనబ్రహ్మసుతోపవిష్టుఁడై
మలయక వేగ నేగి హనుమంతుఁడు మందులగట్టుఁదెచ్చివా
రలరుజలెల్ల మాన్పె రఘురాముఁడు మెచ్చుచుఁగౌఁగిలింపఁగన్. 141

వ. అంత. 142

మ. ఖలుఁ డారావణుఁ జేరియుండెనని యింకం దీనిఁగాకోడు ని
ష్కలుషుండైన విభీషణుం డనుచు లంకన్ శుద్ధిగావింప ను
జ్జ్వలకీలానలముం దగిల్చెఁ గపిరాజైన్యంబు హాహారవా
కులదైన్యాళి తదంతరాంబరముఁబలెన్ క్షోభించె నత్యుద్ధతిన్. 143

క. కుంభుఁడు సంస్ఫాలితభుజ, కుంభఁడు పురివెడలె మఱి నికుంభునితోఁ ద
త్కుంభచ్ఛదకు దివాకర, సంభవదోర్దండ మవుడు చండంబయ్యెన్. 144

తే. తోడఁబుట్టిన కుంభునిఁ జూడనేఁగె, నలసికుంభుండు నంతట నిలసుతుని
చేత నంపించుకొని మైందుచేత శోణి, తాక్షుఁడుద్వివిదుచేతయూపాక్షుఁడరిగె.

క. మకరాలయబంధనరా, మకరాళశరాస్తశస్త్రమహిమరుభోద్దా
మకరాక్షుఁడగుచుఁ గూలెఁ, మకరాక్షుఁడు దనుజసేన మల్లడిగొనఁగన్. 146

వ. అంత. 147

ఉ. జంభవిదారి వైరికృతసంగరుఁడై రఘువీరరోషసం
రంభముఁజూచి నిల్వక పరాజితుఁడై కుహనామహీసుతా
లుభమున స్మరుత్సుతుఁదొలంగఁగఁజేసి యటన్నికుంభిలా
కుంభిని దీక్షితుఁగొనుచు గొబ్బున హోమము సేయుచున్నెడన్. 148

మ. హనుమంతుం డటపోయి యగ్రజులతోఁ హారామ హారామ యం
చును శోకింపఁగ సీతఁజంపిచనె నచ్చో నింద్రజిత్తుండటం
చును వెల్పఁగ విని హావిదేహసుత యంచుఁ మూర్ఛిలెఁ బాపుచు
డు నివారించెఁ దదీయమూర్ఛ ననుజుండుఁ యత్నపూర్వంబుగన్. 149

ఉ. అక్కట నేఁడు నీదగుననర్థము వెల్వెను నిట్టులైన నే
నెక్కడఁజొచ్చు వాఁడ సిఁక సెవ్వరిఁజంపిన నేమియంచుఁ దా
వెక్కుచు లక్ష్మణుండు పలవింపఁగ రాముఁడు చేరియాఁతిం
బొక్కిపడఁ విభీషణుఁడు భూసుతమేలు వచించి యిట్లనున్. 150

చ. ఇనకుల యాంజనేయ భ్రమయించి సకుంభిల హోమమదిక్షీఁగ
కొనఁజనె నింద్రజిత్తటకు గొబ్బునలక్ష్మణుఁబంపుమన్న న
ర్జనపతి విస్మయంబున ససైన్యముగాఁ బనుప న్నికుంభిలా
వనికరుదేర లక్ష్మణుఁడు వాసవవైరిము ముక్తహోముఁడై. 151

మ. కనకస్యందనమెక్కి బిట్టెగయ నుగ్రప్రాశ్యనేత్రాబ్జుఁడై
హనుమద్వాహనమెక్కి లక్ష్మణుఁడు దివ్యాస్త్రాళిచే వానిమా
య నివారించి శిరోధరంబుఁ దెగవ్రేయం గల్పకశ్రేణిపా-
రుపవర్షించెఁ బ్రసూనవర్షములు మెండయ్యెఁ సురస్తోత్రముల్. 152

వ. అంత. 153

శా. సౌమిత్రేయుఁడు శక్రజిజ్జయరమాచంచన్నికుంభిలా
సామగ్రిం బితృనాశుగవ్రణితనూసాంపర్యుఁడై మ్రొక్కినఁ
వైమాత్రేయునిఁ గౌగిలించుకొని ముద్వాక్యాశిరోలాఁడె శ్రీ
రామక్షోణివిభుండు రావణు గతప్రాణుండుగా నెంచుచున్. 154

మ. హతశేషత్రిదశాహితుల్ బలవిపక్షారాతియాయోధన
క్షితిలోఁ గూలుటఁదెల్పి మూర్ఛిలి దశగ్రీవుండు హాపుత్రుఁడై
వతలోకేంద్రుఁడు తన్నుఁబట్టుకొని పోవఁ వాని వారించితె
చ్చితి నేఁడేటికి నొప్పగించి చనితీ శ్రీరాము బాణాగ్నికిన్. 155

మ. అనిశోకించి సరోషుఁడై జనకకన్యం జంపఁగాఁ బూని మం
త్రినిరుద్ధుండయి పంపిమూలబలముంద్రెళ్ళఁ గ్రఘూత్తంసుచే
తనుదావచ్చి యనేకకోశభటులం దండించి యత్యుగ్రశ
క్తిని సౌమిత్రిని నేయ నాతఁడు ధరిత్రిఁ వ్రాలె నిచ్చేష్టుఁడై. 156

చ. అనుజునిఁజూడశోకము దశాననుఁ జూడఁగవచ్చురోషముం
బెనఁగొన రామభూవిభుఁడు వేర్చి జ్వలద్విశిఖార్చి నేర్చుగా
ధనుజవిభుం జెదుప్పటకుఁ దాళక యూడనిఁబాతెఱున్నఁడై
వనచరు లోదశాస్య యలవాటుగదా యిదినీకు నంచనన్. 157

సీ. అంతఁ హనుమంతుఁ డౌషధుల్గొనితేరఁ గదలుచు మునివేషుఁగాలనేమిఁ
గని మున్ను గాన నిమ్మని నంచడిగివానిజలముఁ వేడినవాఁడు గొలనుజూపఁ
జని యచ్చటనుమౌనిశాపంబు దీర్చి పొమ్మని పనంబులువట్టు కొనినమకరి
మర్దింప నది ధాన్యమాలినియై కాలనేమిఁ దెల్పిన నైననేమియనుఁ
తే. వానిఁ బరిమార్చి ద్రోణపర్వతముఁ జేరి,యచటకాపున్న గంధర్వనిచయములను
గెలిచితరిగట్టుఁగొనితెచ్చుపులుఁగుతేసి, సరణిమందుఁ గొంఁ యంసమునఁజేర్చి.

క. తెచ్చిన యంతఁ ప్రాణము, వచ్చె న్సౌమిత్రి కఖలవానరబలము
న్నిచ్చెఁ రఘుపు శోకము, విచ్చెఁ రావణమనోరవిరమ నొచ్చెన్. 159

సీ. అసురేంద్రుఁ డంతకుక్రాదిష్టమగునియమమునఁ బొతాళహోమంబు సేయ
ననలుఁడు చెప్పిపం పెనో నాఁగ ధూమంబు భమమై వెడల విభీషణుండు
దెలిసి రాఘవులకు దెలిప తద్విఘ్నంబు గావింప సబలు నంగదునిఁబంప
నతఁడు మందోదరిహారిణాక్షీ వేణిఁబట్టీడ్చిచెచ్చి దై త్యేంద్రుఁచెంత
తే. నిలుప నాకంజవదన కన్నీరుదొరుగ, నాయకునిఁజూచి వెసరోయఁబోయెవాఁడ
సృక్కిన్నీవంబులుపడవైచి నురియఁబూని, యంగదాదులఁదఱిమి మహారయమున.

సీ. నశోమస్తకాభగద్ధగితరత్నకిరీటకాంతిభాస్కరుఁగచాకచిక్యగవయ
భుజచతుఃపంచకాద్భుతసాధనశ్రేణి భుజగజపహ్వాభుజాభుజకీమొనయ
జాజ్వల్యమానవిశేతిసంఖ్యాపమర్త్యహార్యాక్షసంఘాస్త్రారదారదికిన్ దుర
దీప్తరోషజ్వలద్విదశకాలోకముల్గ్రుళ్ళుళిళిళావళిముళుముఖకడాయ
తే. వెడలె సంగ్రామమునకుఁబృథ్వీధ్రేంద్ర, సహజగౌరవవైభవాసహశాంగ
పటపటాత్కారపటలలంపటపటాగ్ర, గళితదశకంధరుఁడు దశకంధరుండు. 161

చ. మనుకులచంద్రుఁ డట్టియెడ మాతలిదెచ్చిన వాసవీయకాం
చనరథ మెక్కి యెక్కిడిన చాపముతోఁ బ్రతిభూజ్వలద్విలో
చనములతో యుగాంతయమభాసనుకైవడి మించువేల్పులం
గనుఁగొనగొంకిరంతదశకంఠు నెదుర్పడి పోరు నయ్యెడన్. 162

సీ. పల్లవారుణజటాపటలంబు ముడిగొన ముడిగొనుబొమల నెత్తెముగము వెలుఁగ
వెలుఁగుతోఁజనుచూపువిలయాగ్ని వెదచల్లఁజల్లగానిమ వెలాచ్ఛ్వసనముదనరఁ
దనరఁగై వైఁగటితటియశాగ మదరంగఁ దరగలైరథపటు ధ్వానమాన
మానని ఘాలఘుర్మమునఁజెక్కులునాన నానతంబగుచు బాణాసమలర

తే. మలరహిఁబోల్చు రావణు మర్మమంట, మంటలన్నియుఁదనకదంబములమూటి
మాటికేయంచు నంధకమథనభీమ, భీమమగురోపమున వీరురాముఁ దెదిరె.

మ. పరుషాన్యోన్యవికత్థనంబు విహితప్రత్యస్త్రశస్త్రాస్త్రథ
శ్మరజాతం బితరేతరత్వరితమూర్ఛామగ్న సారథ్యభం
గురరథ్యంబుఁబరస్పరాహతదళత్కోదండదండంబులై
కరమొప్పెఁ రఘురామరావణుల సంగ్రామంబు భీమంబుగన్. 164

మ. గుణజాతంబులొ యంగుళీభవములో కోదండక్షపంబులో
గణుతింపం బసకాదు కాదన నిపంగంబంటిచేసాచిమా
ర్గణముల్ దీసినయప్డు కుండలితమై కన్పట్టునే భానుదా
రుణమౌ విల్లనిమెచ్చి రందురఘువీరుఁ జేవతాబృందముల్. 165

మ. శరవేగప్లవమానగండక సమంచద్భంగలీలాప్తిసా
గరముఁ రాహుతులాధికాయతధనుఃకంఠీరవప్రాప్తి నం
బరముం బోలుచు రామరావణుల సామ్యంబైన యుద్ధంబుఁజే
సిరిన క్తంబివమేడునాళ్లు దివిజశ్రేణు ల్వెలఁిపఁగఁ. 166

వ. అంత. 167

ఉ. రామవిభుండు నిస్తులశరంబుల రావణుహస్తమస్తక
స్తోమముద్రుంచినఁ మొలచుందోడనెతోడనె త్రుంచురాముఁడుఁ
వేమఱునట్లు ద్రుంచి యటువెన్కవిభీషణుఁడెచ్చరింప గ
ర్భామృతముఁ హరించె ననలాస్త్రమున న్మిర మొండు చిక్కఁగన్. 168

శా. బ్రహ్మణ్యంబయి మించురాఘవపరబ్రహ్మంబు ధన్వంబునఁ
బ్రహ్మాస్త్రంబరివోసి యేసినఁగృశాబ్రహ్మణ్యవిప్రావహుఁ
బ్రహ్మండోజ్జ్వలతేజు రావణు జగద్బాధాచణుం ద్రుంచివే
బ్రహ్మాదు ల్మితియింప రామశరధిం బ్రాపించె నత్యుద్ధతిన్. 169

తే. విజయకమలాభిరాముఁడై వీరరాముఁ, డనుజకరమున కొసఁగి బాణాసనంబు
రథముడిగ్గి మనోల్లాసరమనుభాను, నుతునికైదండగొని యనిఁజూచుచున్న.

మ. పరితఃకీర్ణకచావృతాంసము గళద్బాష్పంబు సిక్తస్తనాం
తరచేలంబుఁబతద్విభూషణము హానాథేతివాగాన్య మ
త్యురునిశ్వాసవిశోషితాధరము శోకద్విగ్నచిత్తంబు నై
యరుదెంచెఁ రణభూమిఁజేరదశకంఠాంతఃపురంబయ్యెడన్. 171

క. అరుదెంచి వరునిపైఁ బడి, పౌరల విభీషణుఁడువారి బోధించి ధరా
వరునాజ్ఞఁబం క్తిముఖునకుఁ, బరలోకక్రియలు దీర్చి పావనుఁడైనన్. 172

శా. యావత్కాలము భూమిరామకథ సూర్యాచంద్రముల్ వారిధుల్
తావత్కాలము లంకనేలు మని తాత్పర్యంబుతో రామనం
నేవాలోలు విభీషణున్ సుగుణరాశిన్ నిల్పె సౌమిత్రి సీ
తారామాహృదయేశజంగమజయిస్తంభంబునా నంతటన్. 173

మ. తథకున్నిద్దపుఁదైఁడిబొమ్మవలె సీతాకాంత పెంజిచ్చునిల్
చలపుంగాఁ కలవన్నె వాసిగని మించంగాంచి హర్షించుచుం
గులకాంతామణి చెంతనుంచుకొనియెం గోదండదీక్షాగురుం
డలఘుప్రౌఢవచోనిరూఢిఁ దగ బ్రహ్మాదుల్ప్రశంసింపఁగన్. 174

వ. అంత. 175

తే. దశరథుని గాంచి మ్రొక్కి యింద్రవరమునను
బలముబ్రతికించి పురికేఁగఁదల్చురాము
నకు విభీషణుఁ డొసఁగె సాంద్రప్రఫుల్ల
పుష్పకంబైన కౌబేరపుష్పకంబు. 176

క. రతివలెఁ గామగమనమయి, వితతంబగుపుష్పకము బ్రవేశించి చమూ
తతితో సతితోధృతితోఁ, బతితోరపువేడ్క రాజపథగతుఁడగుచున్. 177

సీ. అదెచిత్రమకరాంక హయవిచిత్రవిటంకవనతిలగ్నశశాంక యమురలంక
సకలలోకములందు జయలక్ష్మినేఁజెందఁగుంభకర్ణుం డిందుఁ గూలె ముందు
మనలక్ష్మణునితోడ మల్లాడి మదమూడి శక్రుగెల్చినప్రౌఢ నమసెనీడ
నటవ్రాలె బటుదండుఁ డైయుండు మును నిండురాజసంబునసుండు రావణుండు

తే. సేతువదె యంచుఁదెల్పుచు సీతతోడ, రామచంద్రుఁడు రామేశ్వరంబు చేరి
తనదుపేర సమీరణతనయుపేర, దివ్యలింగంబు లటఁబ్రతిష్ఠించికొలిచి. 178

వ్యాఘ్యాచలజిహ్వవ్యక్తరీకంచము.

భవభావివిభవవిభావా, భవభావభవావిభావభావీభూభా
భవభావభావివైభవ, భవభావివిభుభావివిభువభావావిభవా. 179

మ. అనివర్ణించి విభుండు సేతువు శరాసాగ్రంబునం ద్రుంచె శే
షునకైనం బొగడంగ శక్యమె ధనుఃకోటిప్రభావంబు గ

న్లొనినంతం జనుబ్రహ్మహత్య మొదలౌ క్రూరాఘసంఘంబు మ
జ్జనముంజేసినవారి పుణ్యమెఱుఁగ శక్యంబె మాభాంట్లకున్. 180

తే. అంత రఘుపల్లభుఁడు పుష్పకాధిరూఢుఁ, డగుచుఁగిష్కింధక్రోవఁగానరిగిరవిజ
సతులరప్పించి సీతాపార్శ్వముల నిలిపి, జనకనందనతో నిట్లులనియెఁ జనుచు.

సీ. పంపానదినిఁగంటె శంపాలతాస్వి ఋశ్యమూకముఁగంటె ఋష్యనయన
శబరీపనముఁగంటె శబరీజితఘనాళి దండకఁగంటె వేఁడయాన
పర్ణశాలఁగంటెస్వర్ణభానురవర్ణ ఘటజాశ్రమముఁగంటె కుటజగంధి
చిత్రకూటముఁగంటె చిత్రశాలికపోల గంగఁగన్గొంటివెభృంగచికుర

తే. యనుచుఁదెల్పుచు వచ్చి యయ్యనిలసుతుని
బిలిచి తమరాక భరతుతోఁ దెలుపఁబంచి
ఘనభరద్వాజుఁగనఁబ్రయాగమున నిల్పి
యాతఁ డొనరించు మంచివిం దారగించి. 192

వ. ప్రభాతసమయంబున్నబ్రభాతీప్రభాతరంగితపుష్పకాధిరాముండై భరద్వాజ సమాసాదితభోజనానందిగ్రామసమేతంబుగా రామచంద్రుండు నందిగ్రామంబు నకుఁ జనుదెంచునప్పుడు సైదురుగా సకలసేనాపరివృతుండును శత్రుఘ్నసేవి తుండును గౌసల్యాదిజనయిత్రీసహితుండును నైన భరతుండు కృత్యాచార తరంగిణీరోధఃపురోధఃపురస్సరంబుగా నరుగుదెంచినం జూచి రఘుపీరుండుడిగ్గు నలేచి సుగ్రీవుకైదండగొని విభీషణపురోనిర్దిష్టమణిసోపానమార్గంబునఁబుష్ప కంబుడిగ్గి పవిష్టునకు వందనంబొనరించి నందమానులగు భరతశత్రుఘ్నులఁ గౌఁగిలించికొని తల్లులకుం బ్రణమిల్లి తదీయానందబాష్పధారాసేకంబు చిరా ద్భావిపట్టాభిషేకసంసూచితంబుగా సంతసిల్లి నందిగ్రామంబు ప్రవేశించి భరత పూర్వకంబుగా సుమిత్రాపుత్రులతో జటాకలాపంబులు సడలించి పతంగనందన దనుజపుంగవాది పురోహిత సహితంబుగా నభ్యంజనస్నానంబు చతుర్విధశృం గారంబు లంగీకరించి మణిమయశాతాంగం బెక్కి సుగ్రీవాంగదవిభీషణాదులు మాతంగతురంగాది వాహనారూఢులై కొలిచిరా బురంగినలు సేసలుచల్ల వందిమాగధులువొగడఁబంచమహావాద్యంబులుబా రుకలుగమహోల్లాసంబున.

సీ. అలమేలుపునుబోలి యంగనవమై కురుజులు మేరువు ల్లామరుమిగుల
గలుపడంబులలోన యలజవ్వనపుమిటారులచూపు కలుపడంబులు ఘటింపఁ
గలయనెల్లెడవణిక్కులదీపములవాకిళులయందు మణిదీపములు వెలుంగ
మకరతోరణములంబరమార్గమకరతోరణవిచక్షణములై రాయడింప

తే. రహిఁ బహించునయోధ్యాపురంబు సొచ్చి, తనసగర లక్ష్మణునియింటఁదపనసుతవి
షణులనన్యోన్య సన్యపృథులకర్ణ, గేహముల నుంచి తా రాజగృహముచేరి.

ఉ. ఆమఱునాఁడు మారుతసుతాదికవీంద్రులు వారిరాశి గం
గాముఖపుణ్యతీర్థములు గైకొనిరా శుభవాద్యఘోషముల్
భూమిసుపర్వమంత్రరవముం జెలఁగన్మణిపీఠి సీతతో
శ్రీమెఱయంగ రాము నభిషిక్తునిఁజేసె వసిష్ఠుఁడత్తఱిన్. 186

సీ. భరతుండు ముక్తాతపత్త్రంబు ధరియించి యిందుబింబంబు గైవ్వక్కఁజేయ
నరిగాఁగఁగపులు చామరములువీచుచు విష్ణుపయోధులవిభము దెలుపఁ
గపిరాజతనయుండు ఖడ్గంబుధరియించి శేషాహివల్లభు సేవనెఱపఁ
బవమానసూనుండు పగలుదీవటిఁబూని స్వప్రతాపంబు సాత్మీకరింప

తే. సీతవ్రతిబింబమనసురస్త్రీప్రదీప, మర్కసంకాశరత్నసింహాసనమునఁ
బ్రేమఁగొలువుండెఁబట్టాభిరాముఁడగుచు, రామచంద్రుండు భక్తసంరక్షణుండు. 187

తే. అపుడు బ్రహ్మాదిదేవత లఖిలమునులు
వచ్చి కృతపూజులగుచు రావణునిద్రుంచి
మనిచితివి లోకముల రామయనుచు వినుతి
చేసి రందఱు వేఱ్వేఱఁ జిత్రగతుల.

పుష్పమాలికాబంధము.

చ. ఖరకరఘోరతేజ కవికల్పక బంధనదీనజానకీ
నరధరధీర రఘువరభ స్థలోలుప చాపరోధ భా
స్వరకర వీరసు స్తసవసర్వసమారమణీమణీమనో
హర శరహారకీర్తియనయప్రియదానవదావజీవనా. 188

గోమూత్రికాబంధము.

చ. రఘువరధీరతా విమలరామ దయాపర దివ్యమూర్తిమా
నఘనలినాక్ష దానరతయక్షయరూప జితారిభాసు రా
లఘుశరవీరభూవిభులలామజయాకర భవ్యకీర్తిని
త్యఘనఘనాభదాశరథి యక్షయరూపప్రతాపభాస్కరా. 189

ఛత్రబంధము.

క. సురవరదరకరఖరకర, కరఖరశరవారవీరఖరహారహార
స్ఫురదరనరవరధీర, త్రరమారఘురమ్యరఘీరణరతరథ్యా. 190

నాగబంధము.

స్రగ్ధర. భవ్యారామక్షితీశా భవనసజలజప్రాయవైశవ్యకీర్తీ
దివ్యగత్యాగరాజస్విజనులరమణాదీనభద్రాఫలాయ
త్కవ్యాదార్ణనానాదహనవినతపక్షాజరాతీతధీరా
నవ్యాపద్దేశభావ్యానరభరణదిశానాథగణ్యోపసేవ్యా. 191

పాదగోపనము.

చ. నరవరధీరగు వ్యక్తకృపణావరభూధవమన్యువేగజే
త్రరియుతధీరతాలఘుతరావనభల్లలితాభభూనురా
త్యురుఘనభావమావిభవ యుక్తరమావహవత్సనిర్మలా. 192

... ...

ఆనులోమవిలోమము.

క. మానసపాయజనుతశివ, మానధనాసారభవనమదనవనదా
దానవదసదమనవభర, సానాధనమానశిసుత జయపావనమా. 193

అష్టదళ పద్మబంధము.

స్రగ్ధర. హారినిత్యాసనత్రాహారవినుతనయత్యాయనత్రావిరాధీ
ధీరానిత్రాసయత్యాధృతపదనతథాత్రీపదివ్యాభరాకా
కారాభవ్యాది పత్రీడ్డమన శుభగుణగ్రామసక్తాసరామా
మారాసక్తాసమగ్రామహిత వరధనుర్మానసత్యాదిరీహా. 194

క. అనిబ్రహ్మాదులు వొగడఁగ, వినిసంతసమొందు రామవిభునకు భక్తిన్
వినుతియొనర్చి సమీరణ, తనయుం డిట్లనుచుంబొగడెదనవాక్పాశిన్. 195

ఉత్పలమాలికలో మంజుభాషిణియను వృత్తము.

ఉ. భాస్వితవిక్రమా వికచపంకజపత్రవిలోచనా రణ
త్సూదిత దానవా విమలకార్తికచంద్రనిభాననా మహా
రాజశిరోమణీ జనకరాజలలామకుమారికామనో
జ్ఞాజలజాప్తతేజ యతిసన్నుత చారుగుణోన్నతా హరీ. 196

క. అనిహనుమంతుఁడు పొగడఁగ, వినివేడుక మీఱు రామవిభుఁడుధరిత్రీ
తనయఁగనిచెలువవిం వె, నను బొగడెడి పద్యమునకె నైపుణిమెఱయన్. 197

మంజుభాషిణి. వికచపంకజపత్రవిలోచనా, విమలకార్తికచంద్రనిభాననా
జనకరాజలలామకుమారికా, జయతిసన్నుతచారుగుణోన్నతా. 198

మ. అనినాస్తోత్రము మంజుభాషిణి త్వదీయస్తోత్రము న్గర్భితం
బును నైనించ రచించె నంచు నసినఁ భూపుత్రి మోదంబుతోఁ
దనచేహార మొసంగ మారుతియు ముక్తాదామముం దాల్చి చె
ల్వెనసెఁ స్ఫాటికమాలికామహితవాణీశానుచందంబునన్. 199

వ. అంత 200

తే. వారివారి యథోచితవైఖరులను
బనిచి కృతయుగధర్మంబు ప్రబల సకల
యాగములుచేసి జనులు సౌఖ్యములఁ బొదల
జగములను బ్రోచు శ్రీరామచంద్రవిభుఁడు. 201

క. ఈరామాయణకథ యె, వ్వారు పఠించినను వినిన వ్రాసిన సౌభా
గ్యారోగ్యభాగ్యయుతులై, వారలు వెలయుదురు సుమతి ధనుమతిలోనన్.

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు దెలుప విని ప్రమోదాన్వితుఁడై
జనమేజయుఁ డవ్వలికథ, యనఘా వినవలతుఁ దెలుపు మని యడుగుటయున్

శా. శ్రీరాగోజ్జ్వలగేహ తోయజదళాక్షీమోహనాదానవ
త్యాళీరంగప్రపాళిపార్శ్వనినదద్ఘంటీరవప్రాంగణా
సారాష్ట్రప్రియశేఖరాభరణరాజత్పృథ్వీకేదారకా
శ్రీరామేశ్వరధీరమధ్యలలిత శ్రీథాభిరామక్రియా. 204

క. పూర్వోత్తర మీమాంసా, పూర్వోత్తరవిసుతసమరభూసాహసితా
పూర్వోత్తరసారథరథి, పూర్వోత్తరరాజమిత్ర భూరిధనాఢ్యా. 205

స్రగ్ధరా. చంద్రకాంతోన్నమత్సైంధయూథక్రమా
చంద్రకాంతోపలాంచద్యశశ్చక్రమా
చంద్రకాంతోపమాసస్మఖాబ్జక్రమా
చంద్రకాంతోత్తమాశ్వస్ఫురద్విక్రమా. 206

గద్య. ఇది శ్రీరామభద్రదయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తతరాష్ట్ర
భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయ సకలవిద్వత్కవిజనవిధేయ ధరణిదేవుల నాగ
నామాత్యసుధాసముద్రసమున్నిద్రపూర్ణిమాచంద్రరామమంత్రీంద్రవ్రణీతం
బైన దళావతారచరిత్రం బనుమహా ప్రబంధంబునందు సప్తమాశ్వాసము.

౭. శ్రీరామావతారకథ సమాప్తము.

౨. బలరామావతారకథ.

అష్టమాశ్వాసము.

దనుఁజశౌర్య యాఢ్యుని
కాదిమహారాజదాన హసనతుమ్మధై
ర్యాదార్యాదికగుణధు
ర్యాదవనము కృష్ణసూర్య యధికైశ్వర్యా. 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, శేఖరున కిట్టులను వ్యాసశిష్యమౌని
ధరణివర బలరామావతార మిఁకను, దెలియఁజెప్పెద వినుమని తెలుపఁదొణఁగె.

చ. మధురమణీయకేళి వనమంజుళపంజులకుంజమంజరీ
మధురసధారలక్ రమణమానితమానితమానినీమణీ
మధురవచోవిలాసముల మాసరమై సరమైకవాసమై
మధుర యనంగ నొక్కపురి మండితమౌ మహిమండనంబుగన్. 8

క. అసదృశవితరణలీలా, వసుదేవుఁ డమిత్రమిత్రవనజాతవిభా
వసుదేవుఁ డనఁగ మధురక్, వసుదేవుఁడు దనరు యాదవకులోద్వహుఁడై. 4

క. కల రతనికిఁబదునలుపురు, కులభార్యలు వారిలోసగుణలౌభార్యల్
వెలయుదురు పచోజితకో, కిలలై రోహిణియు దేవకీయు ననినిరుపుర్. 5

క. కమలాతుఁడు దేవకిస, ప్తమగర్భముఁజేరి పిదపఁదనయోగముచే
విమలంబౌ రోహిణిగ, ర్భమునఁ బ్రవేశించి పుట్టె బలరామాఖ్యన్. 6

తే. గర్భసంకర్షణమున సంకర్షణాఖ్యఁ, గలిగె బలరామునకు నంతఁ గంసక్షితి
రోహిణీకాంత నందుని గేహమున వ, సించి పోషింపఁ బెరుఁగుచుసీరపాణి. 7

మ. హరియుం దానును గొల్లగుచ్చెతలగేహంబుల్ ప్రవేశించుచుం
బెరుఁగుం బాలును గొల్లలాడుచును గోపీవృత్తవక్షోజముల్
కరజాగ్రంబులఁ బీరుచుం గసినిం గొఁగిళ్లఁజొక్కించుచుం
గరమర్థిన్ విహరించు సీరి సఖసంఘంబుల్ ప్రశంసింపఁగన్. 8

క. బృందావనముల నావుల, మందలు మేఁపుచును గోపమానవకులతో
నందును బాలక్రీడా, నందంబునఁబొందలు నందనందనుతోడన్. 9

సీ. ఒకనాఁడు బలభద్రుఁ డుత్సాహమునఁదోడిబౌలురఁబిల్చి యోబౌలురార
మనలోన నెవ్వ రేమాత్రంబు దాఁటఁగా వలతురో కనుఁగొనవలయు నౌచ్చు
దాఁటినవారిని దాఁటఁజాలనివారు వహియించి భాండీరవటముదాఁక
నరిగి రావలెనంచు హరికి శ్రీదాముని దక్కినవారికిఁ దగినవారి

తే. యుద్ధులే ర్పాటు సేయుచు నున్న చోఁబ్ర, లంబదైత్యుండు గోపవేషంబుతోడ
వచ్చి వంచనచే సీరివధ మొనర్ప్ర, ననుచు సంకర్షణుని కుద్ది యయ్యెనవుడు. 10

తే. నేరుపున నిట్టులుద్ధులు నేరుపఱిచి, రామకృష్ణాదు లొకట శ్రీదామముఖ్యు
లొకట నెలకొనితమతమయయురబలంబు, వెలయఁబంఘించుచుండిరివేడ్కమీఱ.

క. చిరుబొజ్జగదల జిగిబం, గరుగజ్జెలు మొరయ మద్ధికాయలు మెఱయం
బరువెత్తివచ్చి దాఁకెఁ, హరి యిరువదినాల్లుయద్ధు లౌరా యనఁగన్. 12

క. హరిపాటిగదాఁటెద నని, పరపున శ్రీదాముఁ డెగిరిపడె ముప్పదిటఁ
సరివారలు ముప్పది రా, యరయఁగ వేయనుచు గొల్లుమని నవ్వంగన్. 13

సీ. సిగఁజుట్టుకొన్న సంపఁగిమొగ్గతాయెతు చేరు చేరువఁజేటిబారుఁగదుమ
నొసపరిమొసలివాయెంట్లు జాళ్వాచెక్కునిద్దంపుచెక్కుల నీడ్వఁజూడ
బిగియించికట్టిన మొగిలువన్నియచేల చెఱగులుకరియందు జిందుద్రొక్క
వనమాలికవిశాలవక్షస్థలీశాలి బాలికాడోలికాకేళి నెలుప

తే. దూరమునసిల్చి రొడదట్టి తోవవారిఁ
దొలఁగుమని దృష్టిచక్కఁగానిలిపి పిడికి
లించి కరములు గుదియించి వీఁగునుకు
పరువునను దాఁటె బలుఁడు తొంబదియడుగులు. 14

తే. ఒకట కుదయాద్రి కస్తాద్రికొక్కబంగ
దాఁటజాలిను గిరుదుగాదాఁటియోఁడె
దానవుఁడు మీఁద నెలువఁగాఁదలఁచియూఁడె
నెలువసనులభంబె యోటమిగలుగుగాక. 15

సీ. ఎగిరినల్బదినాల్గడుగులు దాఁటగ నొకం డలికింప దాఁటకనలమి నొకఁడు
దాఁటినలివనుముందటికిమ్రొగ్గె నొకండు మ్రొగ్గక యట మెరంబున నొకండు
గుఱికివ్వ లడుగిడ గుఱిలోన బడెనొక్కఁ డివ్వలివ్వలదాఁట నెలమినొకఁడు
పరువిడుచోజాఱుచెఱుగుద్రొక్కెనొకండు లీవగాదనుచుమరలిచ్చ నొకఁడు

తే. నడుమఁబిరివట్టి యొమ్ములఁబొడవుభుజము, పొడవుకుత్తుక పొడపునుబొన్కిదప్ప
కుండఁగుప్పించి రొండొరులుద్ధులగుచు, గెలిచెహాలిచేర్వయప్పలి బలనులోఁడె.

ఖా. అంతంగృష్ణుఁడు గేరినవ్వుచును బావా యింక నీకేనుముఁ
బంతంబుల్ పలుకంగవంగుమనిహర్షంబొప్ప శ్రీదాముపై

సంతోషం బలరంగనెక్కి పదముల్ జాడించుచుఁబల్లెత్రా
చెం తే నైకొని హాయటంచుఁగదిమెఁ హేలావినోదంబునన్. 17

క. వేడుక నెలిచిన బాలకు, లోడినబాలకుల నెక్కియుల్లసములు పె
క్కాడుచుఁ బఱపబ్రలంబుఁడు, తోడనె బలుఁ డావహించి దులదుల నడిచెన్.

తే. దిటముమిఱాఁగ భాండీరవటము దాఁక, నరిగి యందఱుమరలంగ మరల కసుర
బలునిగొని సనె గుతేదాటిభారమైన, యంతఁదనరూపు నైకొనె నద్భుతముగ.

సీ. తగిలికాలినమోడు చిగిరించినటువలెఁగఱకుజుంజుఱువెండ్రుకలుదనప
న్నికుండములంచు నఱిగోళంబులు గములుగూడుకపతంగములు వ్రాల
వివృతాస్యపాతాళవివరనిస్సరదచ్ఛదారుణాహు లనాఁగచంప్రభ లమర
గగనంబునను వానకాళ్లో జాతేనరీతి నురుతరదీర్ఘబాహువులు దనరఁ

తే. గుంభతటమునసినింగంపుఁగొదమనుంచి, తనువెఱుంగక చనుమత్తచంతిలీల
వరనిశాటవిపాటనబలుని బలుని, యంస మెక్కించుకొనిపోయె నసురవిభుఁడు.

క. అవు డాబలుఁడు నిశాచరు, కపటముఁగని కృష్ణకృష్ణ గ్రక్కునఁజెవుమా
యివుడేమియుపమచ్చెఁ, విపరీత మటన్న నగుచు వెన్నుండనియెన్. 21

సీ. గగనాదిసృష్టిగల్గకముందు వెల్గొందు నిర్మలబ్రహ్మంబు నీవకావే
ప్రభవించువెనకప్రపంచస్వరూపమై నెగడు విరాణ్మూర్తి నీవకావె
జన్మాదిరహితుఁడై సత్త్వగుణంబు వహించునారాయణుం డీవకావె
వేయుఫణంబుల విశ్వంభరభరంప నివుణుఁడౌ ఫణిరాజు నీవకావె

తే. యేను నీవయకాదె నీవేనుగాఁ దె, యవనిరక్షింప నిరువుర మైతిమింత
తలఁపునిజమూర్తి మానుషత్వంబు నిలుపు, మఱునాటికి యన్న నీమహిమలన్న.

క. కడువడి బలుఁడు నిజస్మృతి, బెడిదం బగుకడిమి దనుజుఁ బిడికిటఁబొడవఁ
బొడబొడనెత్తురుగ్రక్కుచు, బడి యఁబ్రలంబుండు గోపబాలురు సెలఁగన్. 23

వ. అంత. 24

క. తోలుతఁ రాముఁడనై ఖరు,బొలియించితి సిటులననుచు భూజనములకుం
దెలిపెడుగతి బలరాముఁడు, పొలియించెఁ ఖరుని తాళముల నవనిబడన్. 25

వ. యివ్విధంబున ననేకబాలక్రీడాలోలుండును బ్రలంబధేనుకాసుర విఘాలుండును
నగుచుం గామపాలుం డంత నృశంసుండగు కంసుండు జిహ్మాసాక్రూరబుద్ధియై
యక్రూరుచేత ధనుర్యాగావలోకనవ్యాజంబునఁబిలిపించినఁగొంచక కాంచనాం
బర సహాయుండై మధుపురంబున కరిగి. 26

సీ. తొగతెనీలీలముద్దులు గుల్కునెమ్మేను వలువకాటుకకొండవంటిరూపు
బిడికిటికడకువో చెగడుసెన్నడుమును బ్రేరులప్రోవెనపెద్దకడుపు
నట్టహాసంబున నడరెడుతెఱనోరుఁదళుకుగోఱలపేరిదంతయుగము
వెఱకైగమకించువిక్రమక్రమమును మైయెఱుంగని మదోన్మత్తవృత్తి

తే. దనర హరియును గరిని మార్కొనికరణిఁ, గంససభలోన ముష్టికు:గతినకులిశ
సఖముఖంబులఁదీరితన్న స్తవళన, గురుయశోమూ క్తికములఁగైకొనియెబలుఁడు.

తే. కృష్ణుచేఁగంసుఁజంపించి యెలమి నుగ్ర, సేనుతద్రాజ్యమున కభిషిక్తుఁజేసి
తల్లులునుదండ్రియనుదామ మొల్లమిగసి, యెల్లసంతోషములఁజెందియుల్లసిలఁగ.

వ. అంతఁ గంసపత్నులను దనపుత్రికలునగున స్తియుఁబ్రాస్తియుననను నాస్తిమధ్యలు ప్రోత్సాహంబుచేసిన నాహవబాహులేయబాహుబలుం డగుజరాసంధుండు పదునెనిమిదనమాఱు మాఱులేనికడిమి సిరుపదిమూఁడక్షోహిణులంగూడి మధు రావురంబు సుట్టుకొనినం గలఁగఁబాఱు యదువృష్ణిభోజాంధకవీరులం జూచి పురక్షోభంబు గాకుండ నేర్పున రాజనుతులతో జరాసుతుం బరాజితుఁ జేసెద ననుచు మురాహితసహితుండై ఖరారిపురంబు నిర్గమించి దక్షిణాభిముఖుండైయ నేకజనపదవనంబులు దాటి సహ్యనగంబున నసహ్యతేజోభిరాముఁ భార్గవరా ముదర్శించి తదీయకామధేనుపయఃపానపీనబలుఁ డగుచు భార్గవోక్తదుర్గమార్గం బున నవర్గళప్రమోదంబునం జనిచని 29

శా. శ్రీమంతంబు శిరోగ్రధామసుషమాసింధూరితద్యోరమా
సీమంతంబు సధూసమేతవిహరత్సిద్ధాదినానామరు
త్సానుసంతంబు విలోకిదుష్కృతపయోజస్తోమహేమంతమౌ
గోమంతంబునఁజేరి యబ్బలుఁ డనుంగుందోడుతో నిట్లనున్. 30

సీ. కాంచనమయనవాటఁగనకాద్రియనవచ్చు గలితైకశృంగంబు గాదుగాని
ఖర్జూరమయమాటఁగైలాసమనవచ్చు బలలాశిచేఁ బెల్లగింపదు కాని
హీమసిధానంబౌట హిమశైల మనఁదగ్గుఁబడుచుఁజూలని చెప్పఁబడదుగాని
కలితగంధంబౌట మలయంబనఁగవచ్చు జడమరుద్విహృతిచొప్పడదు గాని

తే. యఖిర యేగిరు లెనయింక నమరమిథున, మంచహాసనాతితుహినహేమంతదరికి
హరివిలోకపలాయన భ్రాంబుపాయ్య, మర్త్యనామంతకరికి గోమంతగిరికి. 31

మ. అనివర్ణించుచు నగ్గిరింగలుగు నాయూవింత లీక్షించుచుఁ
ఘనతాపింఛమహావనీతమముల్రోగంజేయుణంబాసియెం
టినిదానొక్కకదంబభూరుహముక్రీనీడఁబసించెఁ బలుం
డనురాగంబున నట్టె యప్పు డుదయంబౌ చంద్రు నీక్షించుచున్. 32

ఉ. అంతట నొక్కమంచమలయానిల మెంతయుఁ జల్లనై శ్రమం
బంతయు శాంతిగా మలయునప్పుడు మద్యముతావి రాగ వి
భ్రాంతమనస్కుఁడై హరి పిపాసగదంబమహీజకోటరా
భ్యంతరసీమ నున్న సురఁ బానముజేసెఁ బ్రమత్తచిత్తుఁడై. 33

తే. అంతవారుణి కాంతియు నబ్జసదన, యనఁగ మువ్వురుప్రవ్వుఁ డ్లతనుభవన
నిజయలక్ష్ములా యన రూపవిభ్రమముల, నొంచ్చిమచ్చిక హల్లీఁజేరవచ్చిరపుడు.

సీ. మదిరారసముగబ్బు మాటలతబ్బిబ్బుగొదమగుబ్బల యుబ్బునిదుర మబ్బుదొలఁగుపయ్యదకప్పు దూసియాఁడెదుఁగొప్పు వెడలీడునెఱికొప్పవిరులయొప్పు
మొగటిలత్తుకదీవి చెదరినకెమ్మోవి జాఱినచెంగావి చీరనీవి
కమ్మ నెమ్మేనిగ్గుకడకెదు బలుసిగ్గుఁ దడఁబాటు నడజగ్గుఁదగ్గుమొగ్గు

తే. వాలుఁగన్నుల కెంపుపైవ్రాలుమంపు, నేలపాటిలనొక్కకెంగేలిమ్రొక్కు
మురువు నెమ్మేనిబిగుపుఁగెమ్మోవినగవు, నలర నిట్లనె హాల మోహాలవాల. 35

క. వరుణుసిపంపున వచ్చితి, వరు నిను వరియింపఁ గుముద వల్లభునివిభా
వరి యింపుమీఱి మదిలో, వరియించు క్రమంబు మెఱయ వరియింతు నినున్. 36

క. అనునంతఁగాంతి శశిక, న్ననుజక్కనివాఁడవౌట నాయకుఁగా ని
న్ననుమతిఁగోరితి న న్నీ, యనుమతి రతిఁదేల్పుమని పటాంచల మలమన్. 37

క. ఆరామచిలుకలందగు, నా రామలఁగూడియున్న యారామునితో
శ్రీరామ యనియెఁగుచతట, హారామలకాంతి నగవునందుఁజిగుర్పన్. 38

మ. వినరామాయభిరామవీరల దయఁ వీక్షించిగైకొన్నరీ
తిని నన్నుంగయికొమ్ము దెచ్చితిఁబయోధిఁ నీలచేలంబులుఁ
ఘనకోటీరము వజ్రకుండలము సింగారించుకో మ్మన్న మ
న్నన వానిఁ గ్రహియించి యెచ్చినమతిఁ నారీమణిం జేకొనెన్. 39

మ. బలితంపుఁ వలిగుబ్బచన్ను మెఱయం బైవ్రాలుబంగారపుం
గళుకుం జెక్కిలిముద్దుఁ బెట్టుకొను సింగారంపుఁగెమ్మోవికెం
దలిరుందేనెలు గ్రోలు నోలు మొనపంటఁ నొక్కు సొక్కుఁ ముదా
కులయై తానరగంటఁగాంతుసురమెక్కుఁ హాల ప్రౌఢక్రియన్. 40

సీ. ఉదుటుచన్దోయి మేనొరయుదగ్గఅసిల్చుఁగౌఁగిలించినప్రేమఁగౌఁగిలించు
మోహంబుమీఱఅసెమ్మొగముచెక్కిలిఁజేర్చుముద్దుఁగొన్ననువేడ్కముద్దుగొనును
దావిచెంగావికెమ్మోవిమోవిని గుర్చుఁగంటిచేసినఁ దమిఁగంటిసేయు
బంధోచితంబుగాఁబవళించుఁ బైకొని బడలినఁబైకొనిబడలజేయుఁ

తే. జిలుగుఁబయ్యదసురటిచే సేదదేర్చి, వేడ్క మీఱంగఁగపురంబువిడె మొసంగు
రమణుఁడిటురమ్మనినఁబునారతికినొగ్గుఁ, గాంతిహారమధ్యమధ్య శృంగారములను.

తే. చన్నుఁగవమొట్ట నీయదు చిన్ని మోవి, యానఁగానీదు నివిఁ జెయ్యాడనీయ
దటులనయ్యును మిగుల మోహంబువెనిచె, వనజగోహిని ముగ్ధభావమున పలికి.

సీ. ఒకకొమ్మఁగౌఁగిలించుక వెన్కమెలిగొన్నఁ గేలనిర్వురగుబ్బక్రేవలంటుఁ
జెలుల లోఁదొడఁబఱుందుల గోరులుంచుదు మురుపుతోనొక తెకెముద్దొసంగు
సకియలజఘననాభికలఁజేయార్చుమొనపంటనొక తెకెమ్మోవి నొక్కుఁ
గేలిచేనొక తెసొక్కించియిర్వుర నంగవిరతిఁబునం గళల్ జాఱఁజేయు

తే. మధురగంధో త్తమాపానమత్తులగుచుఁ, బి త్తమునసానయెఱుఁగక మొ త్తముగను
హత్తుకొనుబి త్తఱులగూడి చి త్తజన్ము, జన్మసాఫల్యకరుఁడు ప్రసన్న వరుఁడు. 43

ఉ. గంధగజేంద్రలీల యెసఁగంగ హలాయుధుఁడానతాంగపు
ప్పంధయసీలవేణికటి చిక్కఁబొసంగఁగనిచ్చి ధేనుకా
బంధధురీణుఁడౌచు నిరుప్రక్కలఁ గాంతలయందు నొక్కసా
గంధికగంధి ముద్దుగొనుఁ గ్రమ్మఱనొక్క తెగుబ్బ లంటుచున్. 44

చ. అలసితవంచుఁజైకొనులతాంగి మిటారముసూచి నవ్వుచుఁ
వలపునఁదాళలేక యెదవ్రాలెడుబాలిఁ గౌఁగిలించుచుఁ
బిలిబిలిచెక్కుముద్దుఁగొను చేడియవా తెఱ తేనెలానుచుం
గళలుగరంచి యేలె హలి కాంతల ముప్పిర నొక్క నేర్పునన్. 45

తే. కంతుకేళిక నీరీతిఁగలసిమెలసి, యంత సురతాంతరంబున నలసిసొలసి
యలయికలు దీర్చి తెమ్మెరల్పొలసిబలసి, చెలులు జెలువుడు వేడ్కలవెలసిరొలసి.

తే. అంతఁగృష్ణుడు చనుదెంచి యాదవేంద్ర, యదెజరాసంధుఁడురుచెంచెనఖిలరాజ
సైన్యములతోడ నందునాసైలశిఖర, మెక్కి కనుఁగొనుచుండిరయ్యిరుప్రపుడు,

మ. శరధి న్నిద్దురవోపుశ్రీహరి శిరస్సౌవర్ణకోటీరముఁ
విరసుంచి కొనిపో విరోచసుఁవడిఁ వెన్నాడి వైత్యఘ్నుఁడై
గరుడుం డాత్మకఠోరతుండమున దేఁగా నట్లుశ్రీకృష్ణశే
ఖరభాగంబున వ్రాలెదన్మకుటమర్కచ్ఛాయ నందంబుగన్. 48

క. హలికిఁ మకుటము మణికం, డలమేచకనిచయచయము నంబనుతునకుం
గలితసువర్ణకిరీటము, గలిగెఁగిరినిటు లయత్న గౌరవసిద్ధిన్. 49

వ. నగరంబు వెలువడిచ్చిన యదిమొదలుఁగరంబు చులంబునం బ్రలంబారి యెందుఁ
బాటిపోయెదు నాబారిందబడితి వింక బాగిలించుక యింగిలించిన విడుతునే
యనుచుం బారీంద్రంబు వెంబడిం బడు గంధసింధురంబు లెఱుంగున జరాసంధ
వసుంధరావరరాజరాధిరాజన్యండు కంటకంబు లాడుచు వెంటంబడి యగ్గట్టు
చుట్టుముట్టి నేలమట్టంబుగాఁ గొట్టుచు నని చెట్టిదంపు కట్టల్కఁబట్టి నక్కఁట్టిడి
దిట్టయై నెట్టుకొని మద్రకళింగచేకితాన బాహ్లికకాశ్మీరగోనర్ద కరూశకింపురుష
మాళవభూపాలురఁ బర్వతాపరభాగంబునందు దుర్యోధన దుశ్శాసన కర్ణ
వైదర్భ భోజాధిపరుక్మిద్రుపద విందానువింద దంతవక్త్రశతధన్వ విదూరథ భూరి
శ్రవతీర్థకర్తాదు లుత్తరపార్శ్వంబున నుల్కాకైతవేయైకలవదృఢాకృత్రధర్మజ
యద్రథోత్తమోజసాల్వకారవేయులు పూర్వభాగంబునఁదరదచేదిరాజసహితుం
డై దక్షిణభాగంబున విడిసి దుర్గంబులు లగ్గలుపట్టు నగ్గలిక వెగ్గలంబు గటంకం
బులు గిరివిటంకంబులు భుజాటంకమ్ములఁ బొంకంబులుగా భేదించియు గదాదం
డంబు వేదండోపమగండంబులఁదుండించియుఁబరిఘులవ్రేసియుఁ బట్టసంబులస్రు

చ్చియు ఖనిత్రంబుల గ్రొచ్చియు నుద్దవిడి నుద్ధామకుద్దాలంబులం ద్రవ్వియు
నస్గంటి గంటిసేయంజాలక మందరవసుంధరాధరోత్పాటన పరాయణులై నిరా
కృతులగు సురాసురులచందంబునఁ బరాసీకినీనిరాకరణప్రవీణపరాక్రమవిరాజిత
ధరాధిరాజన్యులు దురాపంబిద్ధరాధరంబని పరాక్రాంతులైన సురాళించి జరా
సంధుండు గరాలంబిత కరాళశిరానవరాము క్తకరాళశరాసారంబున ధరాగ్రం
బుఁగప్పియుంబురాణపురుషులగు ఖరాహితమురాభిరాతుల బరాభూతులంజే
యఁజాలక దురాలోచనంబు చేసిన. 50

మ. సరసాభృచ్ఛిఖరానుజస్వకదిదక్షాకోపభూపాగ్రణీ
పరితఃప్రజ్వలితానలోజ్జ్వలశిఖాపర్యాకులక్ష్మడ్గకా
సరమత్తేభపరాహసింహచమరీశార్దూలముఖ్యాటవీ
చరదుర్వారభయారవాకులితమా శ్శైలంబు వీక్షించుచున్. 51

శా. గోమంతంబున కీయవస్థ మనలంగూడం గదా కల్లెనా
హా మేలే యిటువంటిదుర్యశము బాహాశక్తిమాఱఁ గృప
గ్రామంబుల్ మడియింపలేమె యనిశృంగం బద్రిశృంగస్థమై
యామత్తద్విపకోటిలో దుముకుచాయం గుప్పనఁ సేనలోన్. 52

క. దుమికిన హాలితో దుమికెం, గవలాత్ముఁడు ముసలనందకప్రముఖముగా
విమలాయుధములుదోడనె, సమకూడెఁ మింటనుండి జను లరుసందన్. 53

క. ఈరీతి శౌరిసీరియు, ఘోరాయుధపాణు లగుచుఁ గ్రూరారిచమూ
వారణహయదారుణరథ, వారణలీలాపరానివారణభంగిన్. 54

క. చరియించుచు బలుఁడుద్ధతిఁ, గరముసలముచేత సమరకరులఁ ఖరులం
బరులం గరులఁహరులం, బొరలంగాఁజేసెఁగదనభూభాగమునన్. 55

క. దరదుఁడను ధరణిరమణ, ద్విరదుని ముసలమునఁ గూల్చె విబుధారి చమూ
దరదుఁడు సంస్తితనవకుం, డరదుఁడు హలధారి దేవతలు మేలనఁగన్. 56

క. అంతజరాసంధుఁడు దు, ర్దాంతగదాదండతుండదారుణమదమా
దంతావళంబు లేవం, బంతంబునఁ గదిసికామపాలుని బలికెన్. 57

మ. హలముం గైకొని దున్నగావలయుఁగా కాయోధనక్రీడకుం
బొలయఁ శక్తుఁడవే హలాయుధ రణంబుఁ మాని మాభూమిలో
వలఁబాలెక్కుడు దున్నర మ్మటకు గోపాలుండవై తేని సం
బళమిత్తుం బసిఁగావు కావు ప్రతిభూపాలుండ వీ వాజికిన్. 58

చ. హలమున వచ్చుధాన్యముల కప్పటికప్పుడు దంచుకోఁగ రో
కలిఁగయికొంటి వౌర యిటు గామిని గూలికి ధాన్యమెద్ది ప
ల్లెలఁబసిగాచుచున్నఁబనిలే దిఁకఁజక్రము శౌర్యధారిగా
వలయును నీదుసోదరుఁడు వారిజనాభుఁడు రోహిణీసుతా. 59

వ. అనిన మాగధునకు హలాయుధుం డిట్లనియె. 60

మ. క్షితినాథత్వము లేదుగావునఁ బరక్షేత్రంబులం దున్నిలో
హితధారం బదనిచ్చి రాజమకుటీహీరాళీబీజసం
తతులం జల్లితిఁ గీర్తిసస్యములకై తద్వేళ యుష్మద్రథా
కృతిపుల్ మొల్వఁగఁ గల్పుతీయుటకునే నేలెంచితిన్ మాగధా. 61

తే. మాగధాధమ బహుధాన్యమర్దనమున, కేను రోఁకలి గైకొంటి నిదిసిజంబె
యింకమీలోన గట్టిపా ల్లేరుపఱిచి, చెరఁగఁ జక్రంబె చాలదే శ్రీహరికిని. 62

శా. రారా మాగధ మానరా మదము త్రోత్రం బేదిరా నీకుఁగై
వారంబుల్ సరిరింపరా నృపసభన్ వారింపరా నీచమూ
వారంబు ల్బురిసేర ఘోరతరదుర్వారుండరా నేను గ
ర్వారంభంబులు వీడరా యన మదేర్ష్యామర్ష దుర్ధర్షుఁ డై. 63

చ. అటునిటుఁబొంచి పొంచి మగధాధిపుఁ డొయ్యన నేటవాటుగాఁ
దటుకున వ్రేసె వేటు దనుదాఁకఁగ నీయకతట్టివైచియ
క్కుటిలు నురంబుపైఁ జె యదుకుంజరుఁడందునఁ గొంతనొచ్చియ
ప్పటుబలశాలి సందుగొని పార్శ్వమువేసెఁ దటాలదప్పగన్. 64

వ. ఇవ్విధంబున మాగధహలాయుధులు గదారణప్రవీణులై వెక్కువిన్నాణంబులం
బోరునెడ డస్సిన మాగధునవధింప నుద్యోగింప మాగధవైరి వేతెయున్నాఁడు
నీవు ప్రయాసపడవలవ దనినుడువు నాకాశవాణిపలుకుల కులికిపడు జరాసం
ధుం బ్రథమసంగరంబున దశకంధరు దయదలంచిన సింధుబంధనుం డగు రఘు
రాము చందంబునఁ గృపాభిరాముండై బలరాముండు వెఱవక పురంబునకరుగు
మని జరాసంధుం బంచి యన్యరాజన్యులం బరాజితులంజేసి విజయలక్ష్మీవిరాజి
తుండై విజయసహసమన్వితంబుగా ద్వారకాపురమునకరిగి సుఖంబుండె నంత.

మ. ఎలవంకన్ బలవంకఁ జక్రధరుఁడున్ వృష్ణ్యాదులో బొంధవుల్
నలువంకన్ మడిఁజంకచేతులిడి నానాభూపతుల్లోల్వఁగాఁ
దలపంకం నెలవంకఁ గల్గు దొరచందానన్ బ్రభావాఢ్యుఁడై
కొలువయ్యెన్ నలువైహలాయుధుఁడు దళ్కుం గొల్వ కూటంబునన్. 66

తే. అప్పు డొకద్వారపాలకుఁడరుగుదెంచి, స్వామివిన్న పమొకటియెవ్వాఁడొకాని
పుషమి జనులకు ముమ్మడిపొడపువాఁడు, నివ్వెఱగుతోడ వాకిట నిలిచినాఁడు.

క. దనుజుఁడు గాడునృపాలక, ఘనలక్షణలక్షితుండు గానఁగ మరుండుం
గనుతెప్పపాటుగలఁ దా, తనిఁ గని జను లదరిపాటెదరు పురిలోనన్. 68

చ. అదియనుగాక యొక్కధవళాంబుజలోచన వెంటవచ్చి యు
న్నది భువనైకమోహన మహాద్భుతరూపము కల్మి నిందిరా

సుదతియుఁదప్ప దీధరణీజూడము తాఁవృశోరూపలక్ష్మి యా
త్రిదివములోన నైనఁగలదే యిఁక దేవరచిత్తమంచనన్. 69

క. ఎవ్వఁడొకో యని మదిలో, నివ్వటిలఁ సంశయంబు నృపవరులన్నం
గవ్వడిచెలికాఁ డనియెఁ, నవ్వచుఁగృతపురుషుఁడౌట నాకుందోఁచెన్. 70

తే. ఎవ్వఁ డైననేమి యిటకురావలె నన్నఁ, దోడితెమ్మటన్న వాఁడువోయి
తోడితేర నతఁడు దున్నహతనుదీ ప్తి, హొచ్చుఁగొలువుసేర వచ్చుటయును. 71

క. ప్రత్యుద్యుక్తుఁడై యతనిం, బ్రత్యేకవరాసనంబు పై నిడియర్చా
కృత్యములుదీర్చి హలధరుఁ, డత్యుత్తమ ప్రీతి వినతుఁడై యిట్లనియెన్. 72

ఉ. వింటిరె మిమ్ముఁజూచినను విస్మయమయ్యెడు నాకునన్నఁగ
న్రోంటి మహాద్భుతంబు సమకూరెడు మీకును గాలభేద మీ
రెంటికి హేతువింక వివరించెద నా కథవిన్ము నాకథ
త్కంటకలుంఠనప్రవణకారణజన్మఫలా హలాయుధా. 73

సీ. ధర్మంబునాల్గుపాదంబులఁ జరియించు నేయుగంబునఁగుం టొకింతలేక
తోడ మాటాడుచుండురు బంధువులఁజోలి యేయుగంబున నాకనాయకులును
దనసాత్త్వికముదోప ధవళాంగుఁడై మించు నేయుగంబునను లక్ష్మీశ్వరుండు
సేవిఘ్నములులేక యెల్లవాంఛితములు వేయుగంబున ఫలియించుచుండు

తే. నట్టికృతయుగమున కీర్తిహారి యగుచుఁ, బ్రబలు నానర్తమేడినీభర్తసుతుఁడ
బేరుగైవతుఁ డంద్రు నాయూరు లవణ, జలధిలోపల దగుఁ గుశస్థలీ యనంగ.

క. అనఁగృష్ణుఁడు నైనతకా, ఖ్యనగరమందె నీదుపేరఁగావించినజే
యలసర్వజ్ఞుఁడ వీవెయుఁ, గనిది గలదె యటుల నౌను గంజభవాక్షా. 75

క. అదియుఁజె వినుమునాకథ, హృదయాంబుజమధ్యమునను శ్రీహరిమధ్యం
బదిలముగ నిల్పిసలిపితిఁ, బదివేలేఁడులు మహాతపం బతినిష్ఠన్. 76

తే. అంత నై దేండ్లబాలిక యైపయోధి, కన్నె నాతోడనున్న రాకన్నె యనుచు
ప్రేమముద్దాడు చుండితి రామ నాటి, యద్భుతప్రేమ యింతంత యనఁగరాదు.

తే. కడపట మతేమి యిటుపంటికన్నె గలుగ, వలయునంచును నాతపఃఫలము గాఁగ
నడిగితిని వెన్కఁ బ్రత్యక్షమైన లక్ష్మి, నటులదయజేసె నాయమ్మ హర్ష మొదవ.

క. తనయుల నూఱ్వురఁగంటిం, దనుసంభవ యొకతె లేమిఁ దటినీపరిణీ
తనయఁ వేడితిఁదనయం, దసియఁ లేకున్నఁ గోటితనయులనైనన్. 79

తే. ఆఁడుపడుచా యటంచు నత్యల్పముగను, మది నెఱుంగక కొంపతాడుదురు గాని
కన్యసామాన్యమే పుత్త్రుఁ గాంచెనేని, సుభయకులములఁ దరియింపనోపుఁ గాదె.

తే. అదినిని చెలంగెమత్సతి యటులుఁగాదె, యల్లుఁడని యాఁదుబిడ్డని యగవుతగవు
లంపకము శుభశోభనమసి యివెల్ల, సంతసముఁ జేయుఁ గన్యకా జనములకును.

క. కొన్నాళ్లికు గర్భిణియై, కన్నియఁగనె సమస్వితీయ కరములు మొగుపం
గన్నజనుల్ శశిరేఖం, గన్నట్టిద్వితీయపోలెఁ గళఁ జెలువొందన్. 82

తే. చూచువారెల్ల నమ్మక్క చుక్కరీతిఁ, జొక్కమైయున్న దీకన్య చక్కఁదనము
నిక్క మెక్కడలేదని దొక్కిపడఁగ, రేవతీనామ మిడితిఁ బుత్రికి మహాత్మా. 83

తే. ఏఁటఁ బెంచుదానిఁ బూటఁ బెంచెనటంచు, జనులుపల్కుపలుకు సత్యముగను
గన్న తల్లిమిగుల గారాబమునఁ బెంపఁ, బెరిఁగెఁజైత్రలతిక పెంపుమీఱ. 84

సీ. అచ్చనగండ్లు దోయాలును డాఁగిలిమూఁతలు నాలుగుమూలలాట
గుజగుజరేకులు గుజ్జనగూళ్లును బొమ్మలపెండ్లిండ్లు నమ్మనములు
నత్తగోడలియా ట నాలుమగనియాట తాటిచెట్టాట కోలాటములును
బింపిళ్లుఁ జెండుగోరింపులు వామనగుంతలు వెన్నెలకుప్పలాది [లఁగూడి

తే. మఱీయుఁ బుడికిళ్లు మొదలుగా మనసువచ్చు, నాటలన్నియుఁ దోడి తోయ్యలు
పడుచుఁ దనమున వేడుకపడుచు నాడు, ముద్దరాండ్రకు నల్లారుముద్దుగాను.

సీ. అయ్యయయ్యయటంచు నెయ్యంబుమీఱఁగాఁబలుమాఱుపై పక్కఁబడకయుంటఁ
జెల్లె బొమ్మలపెండ్లి చేసెనిదేటికీ జేయవైతివె యన్న సిగ్గుపడుట
దాదుల మనవి యత్నమున నాతోఁదెల్ప నరుదెంచితివి యన్న మఱిచనుట
యమ్మ యెవ్వరిఁబెండ్లి యాఁడెవేయన్న ముసిముసి నగవుతోఁ మసలుటయును

తే. గరిగరికగాఁగనుమనోమఁగలుగుటయును, ప్రేమమీఱంగ వన్నెలు వెట్టుటయును
గురులుగొప్పనఁగూడెడు కొమరువయసుఁ, దెలిసెనానాఁటఁగన్యకాతిలకమునకు.

వ. ఇవ్విధంబునఁ గన్యకారత్నంబునకు మెఱుఁగుసానయుంగోలి యనన్యాదృశభావ
భావం బగుయౌవనప్రాదుర్భావం బగుటయు స్వయంవరంబు చాటించిన. 87

శా. నక్షత్రద్వీపమహీపశేఖరసుతు ల్సాందర్యరేఖాన్వితుల్
సప్తార్చిప్రతిమాన తేజులు బిడౌజస్పర్ధిసంపద్భుజుల్
సప్తాశ్వక్షణదాకరాన్వయభవు ల్సౌర్యక్రియాశాంభవుల్
సప్తాంభోధిమణీవిభూషణధరుల్ చక్రాంతరశ్రాంతమున్. 88

క. చంద్రానన యిందొకరా, జేంద్రకుమారునిని గోర దింతియ కాదా
యింద్రుని మెచ్చదు మఱియా, చంద్రుని మెచ్చదు విలాస సంపదకలిమిన్. 89

ఉ. ఓయిగురాకుఁబోఁడి కనవో పినపో యిదియేమి చెల్ల నీ
ప్రాయపుతోయజాక్షు లెఱఁబాయ రొకప్పుడు ప్రాణనాథులు
బ్రాయము రిత్తపుత్తరఁ పల్కవె నీమదినున్న యట్టియా
నాయకుఁ దెల్పవే త్రిదశనాయకుఁ గోరినఁ దెచ్చిహారింపన్. 90

క. అని కన్నతల్లి వేఁడినఁ, జనవరునేవేఁడికొనిన సకులడిగిన వీఁ
డని వ్రీడనొడువకున్నం, దనయకుఁ బలినిశ్చయించుతలఁపు జనించెన్. 91

శా. సన్నాహ్యసంబునఁగాని మర్త్యులకుగాంచఁ రాక త్రైలోక్యమూ
ర్ధన్యంబై తగు బ్రహ్మలోకమున కేతన్మార్గ్యదేహంబుతోఁ
గన్యారత్నముతోడ నేఁగి భవనాగ్రక్షోణి సంప్రాప్తసౌ
జన్యంబై మను ద్వారపాలకుఁడు వంచం బోవుచోఁ గొల్వనఁ. 92

చ. మిళితగభీరమర్దళధిమింధిమినాదముఁ గిన్న రాంగనా
కులకలతానమానములు ఘుమ్మని వీనుల విందు సేయసం
కులసురసిద్ధసాధ్యమునికుంజరముఖ్యులఁ ద్రోచికొందు లో
పలికటువోయి సంపడిని బాలిక యెంతయుఁ దత్తఱంపఁగన్. 93

క. ఒక యోరనిలిచి దివిప, స్తుకురాస్యల మంజులాస్యములఁ జూచుచుఁ గొం
డొకదడవుండితి నా నృ, త్యకళావైభవము లెన్నఁ దరమే మనకున్. 94

క. ఎక్కడఁజూచెనో యప్పుడె, వాక్కాంతుఁడు సూచి పిలువ వడిఁజని భ క్తిఁ
మ్రొక్కిసిలుచున్నఁ గన్నియ, నిక్కడి కేమిటికి దెచ్చి తీవని యడుగన్. 95

శా. ఈయారాజు లటంచుఁ గొందఱకిఁ బోరేర్పాటు గావించి థా
తా యిందేనృపమౌళి కిత్తుఁదనుజాతఁ దెల్పుమా కన్యకుం
బ్రేయం డెవ్వఁ డటన్న నవ్వుచు వచోబింబాధరాపల్లవుం
డేయేరాజులు నీవు దెల్పితివొ వారెవ్వారు లే రుర్వరన్. 96

తే. నీవువచ్చినవెనుకను క్షోణితలము, కృతయుగంబాది యిరువదియేడుమాఱు
దిరిగె నాలుగుయుగములు దెలియవింత, వింతగాదిది యిదియొకవింత వినుము.

చ. మును వరమిచ్చుటం గలిమిముద్దియ ముద్దులహాతురయ్య గా
వున నెఱవారినేగతి ధవుండుగఁగోరు మురారి సీరియై
తన వెడు ద్వాపరంబునను ద్వారకలో హరి కిమ్ము పొమ్ము చ
య్యన నన వారిజాసనుని యంఘ్రులకుఁ నతిచేసి గ్రక్కునన్. 98

వ. సత్యలోకంబు వెడలి తపోలోకంబుదాటి జనర్లోకంబు నిర్గమించి మహర్లోకంబు గమించి నాకలోకసౌభాగ్యంబులు గనుంగొనుచు భువర్లోకంబు డిగ్గి. 99

సీ. తమతమనిత్యకర్మములు గావించుచు నధిపులఁగొల్చు బ్రాహ్మణులఁజూచి
దాయాదిపాళ్లకై తమలోపలనె పోరు నన్నదమ్ముల కలహంబుఁజూచి
పరులకుఁగలుగు సంపదలు జూడఁగలేక మతిసీర్ష్య నొందు దుర్మతులఁ జూచి
పతులనొల్లక యన్యసతులఁగోరెడిహారిఁ జేరఁగోరెడుకులసతులఁజూచి

తే. హ్రస్వదేహుల బధిరుల నంధకులను, రోగపీడితులను దరిద్రులను లోభ
వంతులను దుఃఖశీలుర వింతగాఁగ, ధరణిజూచుచు మిగుల ఖేదంబు పొడమి.

తే. వెనుకకాళ్లనె దాఁటులు ప్రేయుపాఁడు,నృపభమీక్షించి ముందతిరెండుపదము
లెవ్వియన నొప్పి వట్టిన దిందులోనఁ, గుడిపదంబని యతివల్క జడిసి యేను.

క. వచ్చితి నీద్వారావతి, కిచ్చటఁ గృత యుగముఁ బోలె నింపై నది నీ
వచ్యుతుఁ డవుటం గన్నియ, బుచ్చుకొనుము తపముసేయఁ బోయెదనింకన్.

చ. అని సుత నొప్పగించిన హలాయుధుఁ డెంతయుఁ బ్రేమమీఱఁద
ద్వనితగళంబుపై హలముపైచి యొకించుక వంచునంతలో
మునుపొడవైన యమ్ముదిత ముద్దుగ వల్లభు నంతమాత్రమై
తనరె విలాససంపదలు తద్దయుమించె విచిత్రవైఖరిన్. 108

సీ. జలజాతినగుమోము చంద్రుఁడు శారదపూర్ణిమాశశిఁ బోలె పొలుపుగాంచె
ముద్దియకమ్మకెమ్మోవిమాణిక్యంబు సానదీరినరీతిఁ జాయలూనెఁ
బద్మాక్షివలిగుబ్బ బంగారుకుండలు మెఱుఁగుఁబెట్టినతీవి మెఱుఁగుసూపె
నంగనామణిమోహనాంగహేమశలాక పటికనార్చినరీతి బాగుమీఱె

తే. మఱియు వాసంతవేళఁ గ్రొమ్మావిలీలఁ, దొలకరినిమించుకేతకీదళము పోల్కి
వింతచెలువున రేవతీకాంతవెలసె, హలధరునియోగమాయామహత్త్వమునను.

వ. అంత గర్గాదిపురోహితులు లగ్నలేయి వివాహశుభముహూర్తం బున్నదని విన్న
వించిన నెంతయు సంతసంబున యాదవసార్వభౌముండు పురంబు గైసేయించిన,

సీ. రాజబింబాననల్ రాజవీథులఁజల్లు మలయజోదకముల జలకమాడి
మేలిమిమొగ్గంగ మేలుకట్టులుగట్టు రమణీయచీనాంబరములుగట్టి
కేవలరమ్యమౌ కిరంగవల్లికాతారహారంబులు దనరఁబూని
కమనీయవిపణికా ఘుమఘుమాయత బహుపరిమళంబులుమేన హరుపువఱిచి

తే. మానితవితానకుసుమదామములుదాల్చి, ప్రతిగృహద్వారరత్నదర్పణములందు
గాంచుచున్నెడ నాద్వారకాపురంబు, లక్ష్మియొప్పే జతుర్విధాలంకృతులను.

వ. అంతట బలభద్రుండును మంగళతూర్య ఘోషంబులు మొరయ నభ్యంగన
స్నాతుండును జతుర్విధాలంకార సమేతుండును నై సమూవర్తనాది వైవాహిక
శుభకృత్యంబులు నిర్వర్తించి కల్యాణవేదికాంతరంబున నున్న యెడ. 107

సీ. శిరసుమజ్జనమయి నెతలొగొప్పసవరించి యరవిరి విరవాది సరులుదుఱిమి
వలిపెచెంగావిపావడనిగ్గు లీనంగ జాళువానిసరిగంచు చేలఁగట్టి
తిలకంబుదీర్చి చెక్కుల జవాదియలంది గుబ్బచన్దోయిఁ గుంకుమముఁబూసి
కట్టాణిముత్యాలకమ్ములు మొరలుగా నవరత్నమయభూషణములు దాల్చి

తే. నిలువుటద్దంబులోపల నీడఁజూచి, వ్రీడఁ జెలియిచ్చుకపురంపువీడియంపుఁ
గెంపుకెమ్మోవి కొకవింత సొంపునింప, రేవతీకాంత యభినవ శ్రీఁజెలంగె. 108

తే. రేవతీకాంతఁ దోడ్తెచ్చి రైవతాఖ్య, భూమిపాలుఁడుమథురకుఁ బూర్వముగను
రామునకు ధారవోసిన రామకేలు, వట్టెబలరాముఁ డెంతయుఁబ్రమదమునను.

క. అప్పుడు పువ్వులవానలు, దెప్పలుగాఁగురిసె వ్రేఁగె దివిదుందుభులుల్
ముప్పిరిగొనుమోదంబున, నొప్పిరి జనులెల్ల నమ్మహోత్సవవేళన్. 110

వ. ఇవ్విధంబున సకలసంభ్రమంబులు గలిగి వెలయు రేవతీబలరాములవివాహమహోత్సవంబు కన్నులపండువుగాఁ జూచి వైవాహికదినచతుష్టయానంతరంబున రామకృష్ణానుజ్ఞాతుండై రైవతకమహీపతి బదరికాశ్రమంబునకుం దపంబు సేయం జనియె నంత. 111

మ. కళుకున్ముత్యపు గచ్చుసౌధములు సింగారంపుఁబూఁదోటలన్
జలధిప్రాంతరకాంతసైకతములన్ సౌవర్ణగేహంబులన్
నెలతాతిన్నెలఁ దూగుటయ్యలల మాణిక్యంపుసౌధంబులన్
బలుఁ డారేవతిఁగూడి క్రీడసలిపెన్ భావంబురంజిల్లఁగన్. 112

సీ. అదివింత యిచివింత యని రిత్తచూపుచు సొలపుఁజూపులసారెఁజూడనేర్పు
జెలిమితోఁబయ్యెదచెఱఁగుదెమల్చుచు విడుమంచు నొయ్యన నుడవనేర్పు
నరవింద మందు కొమ్మని కేలు పొడవెత్తి వలిగుబ్బ లురమున నలమనేర్పు
నధరబింబముఁజుఱుక్కున నొక్కి కిన్కతో మినుకుఁ జెక్కిలి గోట మీటనేర్పు
తే. సొంపువిఱ్ఱాఁగఁగళలంటి సొక్కనేర్పు, గూడి రతికేళి వేడ్క నోలాడనేర్పు
గూర్మిఁగొసరుచు నంతఁ జైకొనఁగనేర్పు, నెఱతనంబున రమణుఁ డన్ని యునుసతికి.

క. కతిపయదినములలోపల, జతురతఁబ్రౌఢత్వమొంది జవ్వని యొకనాఁ
డతిముదమున రైవతక, క్షితిధరమున మెలఁగుచుండి చెలువున కనియెన్. 114

సీ. మును పిందుఁగదళికావనరాజి చెలువొందుఁ బందిటిద్రాక్షలఁబలెనిప్పు
డీకానలోపల నేఁగానినీకాన నెంతగాబలిసె బ్రాణేశకంటె
యమృతోపమానంబు లాదొనయంబువు లనిశంబు మాతండ్రికదియప్రియము
పొలుపొందె గొజ్జంగి పూఁదేనెకాలువ నీవు దీర్పించితో నిన్న నేఁడు
తే. మొన్నఁజూచిన యట్టుపలె నున్న దపుడె, యింతలోపలెనే యెంత వింతపుట్టె
ననుచుఁ బలుకంగ బెడబెడలైనగంబు, గదల రేవతి ప్రాణేశుఁ గౌఁగిలించె.

చ. వెఱపకు మంచుఁ దేర్చి యదువీరుఁడు నల్లడఁ జూడఁగట్టురా
పఱగట నిల్చియున్నగము బాహులఁ నూపుచు మంచుగట్టునా
మెఱయు కపీంద్రుఁజూచి తరమే ధరమెత్తఁగ నెవ్వఁ డీపురా
యెఱుఁగవె రామ నఁ బనచరేశ్వరుఁడఁ ద్వివిదుండ శూరుఁడన్. 116

క. తరమే వెకలింపఁగ నీ, గిరియంటివి మునుపు జానకీపతిపనుపన్
శరనిధిగట్టఁగఁ దెచ్చిన, గిరులశిఖర మాత్ర మింతగిరియే యిదియున్. 117

క. నాసఖుఁడగు నరకాసురు, శాసించెను శౌరి గాన శైలముతోని
న్నా సంద్రంబున వైచి ము, రాసురరిపుతోడ ముంతు నట ద్వారకయున్. 118

క. అని మాటలాడుచునె యా, ఘనశైలం బగలఁజేయఁ గని హరికినుకం
తనముసలంబున వ్రేసిన, వనచరపతి శిరమువగిలి వసుమతిఁగూలెన్. 119

వ. ఇవ్విధంబున ద్వివిదు వధియించి యెప్పటిలీల బాలికామణింగూడి కేళీనీరమణి కేళికాలోలుండై విహరించుచు హాలామనోహరుం డొకనాఁడు పూర్వాను భూతగోపికలం దలంచి కృష్ణానుమతంబున నందవ్రజంబున కొక్కరుండ చని చందనప్రతిచందనాలింగనమృదుభాషణంబుల నందయశోదాశ్రీదామోపనం దాదిబంధువులకు సంతసంబు సేయుచు జరాసంధాదిపలాయనంబు నొడువుచుఁ బ్రొద్దు గడుపుచున్న యెడ. 120

సీ. మధుమదాకులమాలాయుధవిలోచనలీల నరుణుఁడై యరుణుఁ డస్తాద్రిఁజేరె వరుణుండు వారుణీవరున కీవచ్చు చెంగావినా సాంధ్యరాగంబు మెఱసె హలీహలాకృష్టయై యమునయీగతి నుండు ననురీతి నిండె గాఢాంధకార మాతతమోయమునసై నలరారు దెలికల్వవిరులునాఁ జుక్కలు విరివికొనియెఁ

తే. గలితనీలాంబరుండును గామపాలుఁ, డమలపర్ణుండు రేవతీరమణుఁ డగుట రాముపోలికలోకాభిరాముఁడగుచు,సోముఁడువయించెసురసార్వభౌమశోభ.

తే. పాంథజనములు గొమ్మలస్రాపుఁగోర, సొరిదినొండొంటి లతకూనలారఁగిపడఁగ ధరణిచక్రంబు మిగుల సంతాపమంద, నడరె రేయెండ లప్పుడత్యద్భుతముగ.

వ. అట్టిపండువెన్నెల నయ్యేకకుండలుండు గోపికాపుండరీకనయనల సంకేతంబులఁ గూడుక యమునాతీరంబునకుం జని. 128

సీ. కలికి యీపొదరింటఁగాదె నీవూరకె కినిసి నాచేత మ్రొక్కించుకొనుట తెరవ యీద్రాక్షపందిటఁగాదె నడికిరే యనివచ్చి నీవు నన్నేలికొనుట మెలఁత యీగుజ్జుమానిడిఁగాదె చిల్కలుపల్కఁ జెలులంచు నులికిపడుట వనిత యీశాకదళికావనిఁగాదె దళదీజనముచే రతాంతరశ్రమ ముడుపుట

తే. దలఁచుకొందువె యీసైకతమునఁగాదె, నానఁ బైకొనకున్న నోచాన మంచి దత్తతోఁ జెప్పి కొట్టింతు ననిన జడిసి, నీవు నాకోర్కిఁగీర్చుట నీలవేణి. 124

క. అని యిష్టాలాపంబుల, వనిఁ దిరుగుచు మద్యపానవాంఛ జనింపఁ వనితామణులుం దానును, గొనిచెఁ మదిరారసంబు గుత్తుకమోవన్. 125

సీ. అలవోక తెప్పవేయక చూచుచును తెల్పె భామయోర్తు సురానుభావపటిమఁ గాంతునేరముద్రోచి కొఁగిలించుచుఁదెల్పె నాతియొక్క తెప్రసన్నాతిశయము దలయూఁచిచొక్కుచుఁదలపించె నొకపంకజానన గంధోత్తమానుభవము పరిహాసబహుళోక్తి ప్రకటించె నట నొక్కరంబుకంతి యిరాతికొకలంబు

తే. మానసకునుమంబు లందంద నెసఁగఁజేసి, వనిత యొక్కతెమధువైభవంబుసూపె గన్నుఁగవయందుసాంధ్యరాగంబుమొనయఁ,గాంతయొక్క తెవారుణిగరిమనెఱపె.

మ. తళుకుంగుబ్బలపైఁటవ్రేయ మని కాంతల్ దూఱ హాలామదా కులితస్వాంత యొకర్తు వేగఁజలుగుంగుచ్చెళ్లకొం గెత్తి గు

బ్బలనైఁగప్పిన చైలు దెల్పుజఘనవాఙ్మతంబు వీటించి యో
చెలువా సిగ్గరి వౌదుఁగాక నగిలోఁ బ్రత్యూషమం దింపునన్. 127

తే. కొదమగుబ్బల తావికుంకుమముపూఁత,విభుఁడు చెంగావిఱవికంచువిడువఁబోవఁ
గొసరుఁజూపులఁదప్పించుకొనుచునొక్క, కలికివెన్నెలఁజైటగాఁగప్పుకొనియె.

సీ. ఓయత్త చిలికితి నూరకె నన్నేల కొట్టెద వనియెడ్డుకొనియె నొకతె
మగఁడు వచ్చెనటంచు మచ్చికఁ గట్టుకొం గెడలించి తమిఁ బడుకిచ్చె నొకతె
యొకసురాఘటి నెత్తినుంచి చల్లోచల్ల యంచును వనవీథి కరిగె నొకతె
యెలనాఁగ బలరాముఁ డేలకాఁడాయెనే యని సారెముచ్చట లాడు నొకతె

తే. తోడికోడ లటంచును దోడిచెలిని, దబ్బఱలెతిట్టి నొక్కతె దానిఁ దనదు
కోడలంచును జెక్కిలిగొట్టె నొకతె, మదిరపాకున్న గోపికామానవతులు. 129

మ. మదిరాపానవిఘూర్ణమాననయనుఁ మత్తద్విరేఫాలకుఁ
వదనాంభోరుహగంధలుబ్ధమధుపవ్యాఘూతలోలద్భుజాం
గదుఁ గర్ణోజ్జ్వలకుండలు వలగ్న ప్రస్ఫుటీలాంబరుఁ
మదథాముఁ బలరాముఁ జూచి వ్రజభామారత్నము ల్వేడుకన్. 130

మ. తళుకుంజెక్కిలిముద్దుకెంపుజిగినిద్దాకమ్మకెమ్మోవి తే
నెలు నాలింగన మంగనాజనము లెంతేవేడ్కతో నొండొరుల్
పలుమాఱుం దగ మార్చికొంచు సుఖయింపఁ వారితోఁగూడి యా
బలభద్రుండును క్రీడసల్పుచు ననల్పంబైన దర్పంబునన్. 131

ఉ. వారివిహారముం జలుప వాంఛ జనించెను జేరరాఁగదే
వారిజమిత్రపుత్రి యనివాఁగొనిపిల్చిన భీనహాసము
ల్మీఱఁగ నెంతలేదనుచు మించి చనఁ యమునాస్రవంతిక
న్నారఁగఁజూచి యల్కను హలాగ్రమునం బెకలించె నత్తటిన్. 132

ప. ఇవ్విధంబున గోధుగ్ధూసవిధంబున నేధమానసమధికక్రోధధనంజయక్వథితన
యసపథుం డగుచు హలాయుధుండు నిర్నిరోధపాథఃప్రవాహథామనిధితనూ
భవారోధంబు విశ్లేథంబుగావించి శతథాప్రవహింపంజేయుసమయంబున. 133

సీ. గోడెజక్కవగబ్బిగుబ్బచన్నులమీఁద దరగపయ్యదగొంగు పొరలిపడఁగఁ
దమ్మికన్నుల మరందపుబొప్పములు చింద గరుఁపుతేటిముంగురులు చెదర
జలపక్షిమేఖలాకలకలధ్వనిమించ సైకతజఘనంబు సంచలింప
నబ్జపాదంబుల హంసకంబులు మ్రోయ బెళుకుజేడిసచూపు బిత్తలింప

తే. నృపబలాకృష్ట పరమృగీనేత్ర భోలి
హలికరాకృష్ట వేణియై జలనినాద
నటన మొరయుచు యమునబృందావనంబు
నందుఁ బ్రవహించె వ్యాకులితాత్మ యగుచు. 134

తే. అంత భయమునఁ గాంతయై యమునచేరి, సీరికి వినమ్రయై కటాక్షింపు నన్నుఁ
దగునె కులసతిమార్గంబు తప్పినపుడు, బరులు నవ్వరె రేవతీప్రాణనాథ. 135

చ. అలుక శమించి నాపయి హలాయుధ తావకలాంగలాగ్రని
ర్దలితవికీర్ణమత్తటనితంబతులఁ నఖరేఖలట్లు నీ
హలముఖరేఖలం గని వయస్యలఁ బోలుసపత్ను లెల్లఁ బొం
సులనయిశంచు నవ్వెదరు శుద్ధపయోజనిభా చలంబునన్. 136

చ. జలనిధి యేమియంచనునొ చయ్యనఁ బోవలె దోడిచేటియల్
నిలువకపోయి రేపగిది నింద గడింతురొ యంచువేడినఁ
బలుఁడు దయాళుఁడై భువనపావని యేమిటి కింతమాట నీ
చెలువునిఁ జేరుమంచుఁ బనిచెం గని చెంతలవారు మెచ్చఁగన్. 137

తే. కొదమరాయంచ జవరాండ్రగుంపుతోడ, సరసివిహరించు రాజహంసంబుఁబోలి
గోపికాహంసయూనలఁగూడియాడు, నాంబువులఁదేలెయదురాజహంసమపుడు.

క. ఈరీతిఁ గొన్నిదినములు, నారీతిలకములఁ గూడి నందవ్రజసం
చారముల నలరి యంతట, ద్వారావతిఁ జేరెఁ గృష్ణదర్శన రతుఁడై. 139

వ. అంతట. 140

సీ. వలపుమీఱఁగ స్వయంవరమహోత్సవమున లక్ష్మణకన్య బలంబు మెఱసి
కొనివచ్చుసాంబుని గిసిసి పట్టుకచన్న కుపకుమారులఁ గని క్రోధమునను
బదఘట్టనల మహీభాగ మట్టిట్టుగా నలసీరి వడిఁ జేరి హస్తిపురము
ఘనసాలమూలంబునను లాంగలము గ్రుచ్చి పెకలించఁ బెళపెళఁ బెకలి పురము

తే. యమునకై యొడ్డగిల భీతి సాంబుతోడి, లక్ష్మణాకన్య నర్పించి యాత్మణంబె
చేరిమ్రొక్కుసు యోధనుచెలిమి మీఱఁ, గౌఁగిటనుజేర్చె రేవతీకాంతుఁడంత.

తే. అవని యొక్కఁడె సాంబుకల్యాణవేళఁ, బెల్లగిలె నట్టిదేవునిపేరివాని
పెండ్లి కొకపట్టణంబైన బెల్లగిలదె, యనుచు భీష్ముఁడునగియే దాలాంకుఁజూచి.

వ. అంత హస్తినాపురప్రవేశంబుచేసి సాంబునకు లక్ష్మణకన్య వివాహంబుచేసికొని
దుర్యోధనుం డరణంబుగా నొసంగు శతాంగమాతంగతురంగమణిమయభూష
ణాంబరకోటులఁ గైకొని ద్వారవతి కరుగుదెంచె నిప్పుడు నాహస్తినాపురంబు
యమునానది కొడ్డగిలినట్లె యున్నది బలదేవు భుజాబలంబు సన్నుతింప శ్వేవ్వరి
తరం బదియునుంగాక నింకనొక్క విచిత్రంబు వినుము. 143

సీ. అలభోజపురమున ననిరుద్ధునకు రుక్మవతిఁ బెండ్లిచేసి తర్వాత రుక్మి
ద్యూతంబు దలపెట్టి యొడ్డిన యొడ్డెల్ల గెలిచి హలాయుధు గెలిచేయఁ
జేనచ్చినట్టిపాచికలు గావునగెల్చె దవివలదని వేఱె యక్షములను
గ్రీడించ హలిగెల్చు గెలుపులన్నియు రుక్మి కావనివలుక నక్కడిజనంబు

తే. వానినేగూడ నాకాశవాణి యపుడు, బలుఁడు గెల్చె నటంచున నలిగి భలుఁడు
రుక్మినష్టాపదంబున రూపణించి, పరసృపాలురఁ గెలిచె దోర్బలము మెఱయ. 144

మ. జనకక్షోణివిభుండు భక్తుఁ డగుటఁ సౌహార్ద్ర మింపొందఁగాఁ
జని తత్పట్టణవాసియై యతనిచే సంపూజితుండై సుయో
ధనుఁ డచ్చోటికి వచ్చి శిష్యుఁడయి పాదద్వంద్వ సంవాహనం
బొనరింపం దెలిపె న్గదాకదననానోపాయము ల్మక్కువన్. 145

క. కురుపతి శిష్యం డయ్యుఁ, హరిపక్షము పాండుపుత్రు లనితలఁపుచుఁ దా
నిరువురఁ గలయక తీర్థా, చరణంబున కరిగె సీరి సమరము వేళన్. 146

వ. అరిగి యశుభతిమిరవిభాకరప్రభాసముదంచితం బగుప్రభాసతీర్థంబునఁ గృత
స్నానుండై నిజవిలాససముదితసరస్వతి యగుసరస్వతీతటిని మునింగి గగనర
మాకబరీరుమనఃకోరకాయితబిందుసరం బగుబిందుసరంబున నవగాహనంబుచేసి
కలుషభూధరవజ్రధరం బగువజ్రతీర్థంబున మజ్జనంబొనర్చి రామాసిభూగామేశ
తటస్థాపితపూసరయూపం బగుసరయూనది నాడి దురితలతానివారణాసి
యగువారాణసిం జేరి యచ్చట. 147

మ. కనియెఁ రాముఁ డభంగమంగళతరంగఁ రంగదంభోధిలం
ఘనసంప్లావితదేవమానవశుభంగఁ జంగమాఘచ్ఛటా
ఘననైకట్యమదివ్యనామశతసంగఁ సంగరాసింధుదిం
బనభశ్చారితరూప మానసుషమాభాగంగ గంగానదిన్. 148

వ. కని వినయభక్తిపూర్వకంబుగా నమస్కరించి. 149

మ. సవరించెఁ యమునాభమాధవు సరస్వత్యాభపద్మోద్భవుఁ
భవదీయచ్ఛవిశోభ నైక్యమగుటం బ్రత్యక్షమా బ్రహ్మమో
వె వివేకాధ్యుఁడు నీయెడం దనువు వే వీడ్కొన్నచో బ్రహ్మయో
గవిశిష్టాత్ముఁడవో లె ముక్తిఁ గను గంగా సర్వముక్తిప్రదా. 150

వ. అని నుతియించి స్నానదానంబులు చేసి ముముక్షుజనశరణ్యం బగు నైమి
శారణ్యంబున కరిగి తన్నుంగని ప్రత్యుత్థానంబుసేయని ప్రతిలోమజాతు సూతు
ముసలాఘాతంబున గతజీవితుంజేసి మునిప్రార్థితుండై పురాణార్థవేది పునర్జీవి
తుంగాఁ గటాక్షించి సవనాంగణకల్పిత మునిజనరక్షపాలుండును నిల్వల
తరుపల్లవుండు నగు పల్వలు వధియించి మునిజనసంస్తూయమానుం డగుచుఁ
బ్రశస్తసాపరకాశిక యగు కౌశికం దీర్థమాడి ప్రతిదినకల్పిత విప్రయాగం బగు
ప్రయాగంబున కరిగి కృతమజ్జనుండై సంశ్రితాపాశ యగువిపాశను గోకనద
శోభాశోణ యగుశోణంబునం గృతమజ్జనుండై తరువిజితమహేంద్రనగం బగు
మహేంద్రనగంబున నిశ్చలసమాధిలీలాసమావృతరేణుకాయుని రైణుకేయుని

దర్శించి కృతమజ్జనాగోదావరీతీరంబుచేరి కృతస్నానుండై
వినతశ్రీశైలబిలపాతాధిష్ఠితం బగుశ్రీశైలంబుపర్శించి వేంకటాచలంబున కరిగి.

సీ. జాతికిరీటపచ్చలకిరీటముడాలు ఖంజరీటంబుల పుంజిదెలుప
మకరకుండలమరీచికగండమండలి మండలీనాట్యసంభ్రమముఁ జూప
గరశంఖచక్రము ల్వరచక్రతిమిరవారణచక్రరిపుహితప్రౌఢి మెఱయ
రమణీయపీతాంబరప్రభాడంబర మంబరంబునకు హేమంబు నెఱప

తే. వక్షమునఁ గౌస్తుభంబు శ్రీవత్సతులసి, దామముల కాంతియును సముద్దామలీలఁ
గలసి కుంకుమకస్తూరికల ఘటింప, మెరసి కొలుపుండు వేంకటేశ్వరునిఁగాంచి.

సీ. సదయపీఠోచ్చకచ్చకలపీఠోవని గనుపట్టు వీరరాఘవునిఁ గొలిచి
త్తోకాంచి యనమించు కాంచీపురంబులో విలసిల్లు వరదరాజులభజించి
యుభయకావేరీమహోజ్జ్వలాశ్రీరంగధాముని శ్రీరంగధాముఁ బొగడి
దక్షిణద్వారకాస్థలరాజమునను గృపాళుఁడౌ రాజగోపాలుఁ జూచి

తే. దర్శనంబున బ్రహ్మహత్యాసుపర్ణ, మోపణాదిమహాదోషములు దొలంగఁ
జేయుటకు హేతువౌ రామసేతువునను, మునిఁగి రామేశ్వరునిపదములకుమ్రొక్కి.

తే. ముత్యములు పండుననిలోన మునిఁగిమంచి,గందపుంగొండయందునగ న్యమౌని
భర్తు సేవించి కన్యాఖ్య దుర్గగాంచి, భక్తి గోకర్ణనాథునిఁ బ్రణుతి సేసి. 154

తే. అంత మాహిష్మతీపురి కరుగుదెంచి, భక్తి మను దీర్థమాడి ప్రభాసమార్గ
మునను నీరి కురుక్షేత్రమునను గాంచె, యోధమానుల భీమదుర్యోధనులను.

క. కాంచి దయ న్వలదనివా, రించుచు వినకున్న శ్రీహరిప్రహితుండై
కాంచనమణిమయభవన, ప్రాంచితమగు ద్వారకాపురంబున కరిగెన్. 156

సీ. బలదేవుఁ డొకనాఁడు పద్మాక్షుతోఁగూడ ధర్మనందను సభాస్థలికిచ్చి
యిష్టగోష్ఠిని వసియింప నారదమౌని యరుదెంచి సత్కృతుఁడై వసించి
బకుని హిడింబుఁ గీచకుని జరాసంధు రాజు గెల్చి విక్రమము మెఱసె
ఘనుఁడు గదాయుద్ధమునను భీముఁడు బలదేవున కొరునకు దిగుడుగాని

తే. యనిన నటులేల హలిసరి యెనఁగలేనె, యనిన భీమని గనుఁగొని కినుకవొడమి
నీరి గదదిక్కుఁజూచినఁ జిత్తమటుల, నైన నాకోర్కె ఫలియించె ననుచులేచి.

క. భీముఁడు గదఁ గైకొనినన్, రాముఁడు గదఁ బూనె క్రోధరక్తాక్షుండై
యామేటిమగలఁ గని,భూమీశులమిగులవెరఁగుఁబొందుచుఁదమలోన్.

సీ. కలహాశి యిప్పు డొక్కఁడనుండివచ్చె నీయన్యోన్యరణమున నెనయె నొకఁడు
గురుఁడుగాఁడే సీరధరుఁ డధికుండన్న నే దనకేల యీరోస మనియె నొకఁడు
ఇతనిశిష్యుఁడు కురుపతి గెల్వఁడే నీరికిని నరిభోగఁడా యనియె నొకఁడు
నదియేటిమాట తాలాంకులోపల సహస్రాంశంబు బొలలేఁ డనియె నొకఁడు

తే. వలదు బలభద్రుతోనేల కలహ మనుచు, బుద్ధికొలఁదిని సమర్థిపుత్రముఖులు
దెలిసి వినకున్న నూరకె నిలిచి రంత, నురివి బలభీమసేను లొండొరులఁదాఁకి.

ఉ. ఆర్పుల నట్టహాసముల నబ్జభవాండము పిక్కటిల్లఁగా
దర్పము మీఱఁ బోరుమదదంతులపోల్కి యుగాంతలోకభీ
ద్దర్పకవైరిరోషమున దారుణులై యరుణాయతాక్షులై
నేర్పులుమీఱఁ బోరి రతిస్థిరమైనగదారణంబునన్. 160

క. తనశిష్యుండైనయో, ధను జంపెనటంచు మిగుల దారుణమగు కి
న్కను గొట్టె బలుఁడు భీముని, ననిలనుతుం డతనిగురుఁ డటంచుం గొట్టెన్.

క. బలుగదపెట్టున భీముఁడు, కులిశాహతిఁ గొండఁబోలి గులగులలగు న
బ్బలుఁ డనిలజుగదపెట్టున, నలరు సరిక్ వింధ్యమట్టు లలుకఁడు కడిమిన్. 162

ఆ. చేరి మూఁడునాల్లు చేతులు వెడలిన, యంతలోన నలసి యనిలసుతుఁడు
చెదరి యవరి చాలపెదవులు దడుపుచు, స్రుక్కి నాల్గుదెసలు చూడఁదొణఁగె.

క. అప్పుడు విడువక వ్రైసెం, గుప్పన నడుసెత్తిపగులఁ గుదిగొని వెడలెం
గప్పెఱ సెత్తురు భీమున, కప్పాండవలోచనముల నశ్రులుతోడన్. 164

సీ. కన్నీళ్లు వఱలై కాఱఁగా గుంతియు ద్రౌపది యొకచోటఁ దల్లడిల్ల
మునుపు నేఁజెప్పిన వినఁడాయఁ గార్యంబు దప్పెనంచును ధర్మతనయుఁ డడలఁ
జూచి యుపేక్షచేసుక యున్న నాయమా కృష్ణాయటంచుఁ గిరీటి నుడువ
భౌమ్యాదు లింతక్రోధం బేలశిష్యుపై నంచు నక్కడసుండి యభినుతింపఁ

తే. గినిసి యవ్వారు చెప్పిన వినక భీముఁ, జంపఁగడఁగెడు యాదవసార్వభౌము
కేలు గదఁ గూడబట్టి శ్రీకృష్ణుఁ డప్పు, డేల ల దన్న కోపంబు చాలునన్న.

క. హరి వాక్యామృతధారం, బరుపరుమానాదావపావకుఁ డాఱం
గరుణించి విడిచె లాంగల, ధరుఁ డనిలకుమారుఁ బాండుతనయులు చెలఁగన్

క. కళవట్టిపడిన భీముఁడు, దెలిసెన్ హరికరుణ నంత దేవుఁడ నిన్నుం
దెలియక పోరితి నేరము, గలదనఁగా భీము సేరి గొంగిటఁ జేర్చెన్. 167

ఉ. పుణ్యము శౌనకాదిమునిపుంజశరణ్యము నైన నైమిశా
రణ్యమునందు నొక్కముహరాజ మొనర్చెను రేవతీసతీ
మణ్యభిరాముఁడై బలుఁడ మానుషవైభవముల్ జగత్త్రయీ
గణ్యములై తనర్ప జనకాంచితము ల్దయసేయఁజాలుచున్. 168

తే. సాంగదక్షిణ లొసఁగి యజ్ఞంబుచేసి, యవభృథస్నాన మొనరించి నతివఁగూడి
సకలబంధుజనములతో సంభ్రమమునఁ, గలుషతిమిరహరుండు లాంగలధరుండు.

సీ. ధగధగద్ధగితరత్నకిరీటకాంతులు పటువేల సూర్యబింబములు దెలుప
ధళధళద్వజ్రకుండలకాంతిమండలి గండమండలమున మెండుకొనఁగఁ

జకచకజ్జలదమేచకకటీరపటాంచలము భుజాగ్రమునఁ గొమరుమిగులఁ
గలకలక్వణితకంకణముఖ్యనవరత్నమయభూషణములు నెమ్మెయిఁ దనర్పఁ
తే. బుష్పవర్షంబు సురదుందుభులరవంబు, బ్రహ్మరుద్రాదినిర్జరప్రణుతు లలర
బ్రహ్మరథమెక్కి రేవతీప్రాణభర్త, ద్వారవతిచేరి పాలించె వైభవమున. 170

క. ఇది బలరామచరిత్రం, బిది దురితలతాలవిత్ర మిది యతిచిత్రం
బిది భక్తియుక్తినినం, జదివిన జనుఁ డిందునందు సౌఖ్యముఁ జెందున్. 171

క. మును బలునిచరిత వెలిపిన, వెనుఁ గృష్ణకథ నీకు వినిపించెదనం
టి నరేంద్రా యిపుడది విను, మని ముసిపతి దెలుపఁ దొణఁగె నధిపతితోడన్.

శ్రీ కృష్ణావతారము.

శా. శ్రీమత్కృష్ణవలాహకంబు సుమనశ్రీదాయియై దేవకీ
శ్యామాభ్రంబునఁ బుట్టె శ్రావణమునఁ సద్యోగళత్తాపథా
త్రీమానుష్యముపైఁ గృపామృతము వర్షింపఁ నిజోరుస్థల
శ్రీనించుం దులకింప నిచ్చ సురభేరీగర్జన ల్మ్రోయఁగన్. 1

సీ. కమనీయదేవకీగర్భసంభవుఁ డయ్యు రోహిణీసంభవరూఢిగాంచి
దీవ్యమానధరాపతీర్ణుఁ డయ్యు సభోవతీర్ణవిఖ్యాతిచేఁ దేజరిల్లి
కృష్ణపక్షమున భ్రాజిష్ణుఁడై కలికియు శుద్ధపక్షమునఁ బ్రసిద్ధిగాంచి
యిందిరాలింగితహృదయుఁ డయ్యును రేవతీనాథసహజనిష్ఠితి వహించి
తే. చంద్రదశ దెల్ప ముఖము త్రిస్థానభాను,కరణి గనుపట్టు తేజంబు గురుముఖేచ్ఛ
హేతువై దివ్యకారుణ్యసృష్టి వెలయ, శౌరి దనరారె సూతికాసదనమునను. 2

తే. ఘనమనోరంజక కరంజకప్రవాళ, మంజురుచిబాలుఁ గనుఁగొని మంత్రసాని
సమ్మదమునూని శూర్పానిల మ్మొనర్ప, బొడ్డు గోయఁగఁజూడ నద్భుతముగాఁగ.

సీ. మెలిచెఁబొక్కిలిచక్కిదొలుపల్కులనుమ్రోయనులుమోమతుమ్మెదగలుగుతమ్మి
పాలిచె మస్తమున భూరికర్ణప్రభాపాలిలాలితకోటిహేళినూళి
నిలిచె హస్తంబుల సిఖలదై తేయభయంకరోపగ్రహాయుధములు
వలచె వక్షంబున వైజయంతీదామశోభితతులసీప్రసూనపటలి
తే. మఱియుఁగంఠకేయూరమకరకుండలాదిమణిభూషణములు హేమాంబరములు
భారుతరమైన మేని తేజంబుమాటి, శౌరి పురుటింటిలోన సాహిత్యరించె. 4

తే. అప్ప డాశ్చర్యమును మోద మతిభయంబు, వెనుకొనఁగ మంత్రసాని వేవేగవచ్చి
యసలికడను నమోనమోయనుచుఁ గాచి, యున్న వసుదేవుఁ గన్గొనియుల్లమలర.

సీ. వెడఁదకన్నులవాఁడు నెడఁదమానికెపుతా వెడఁదకన్నులమిన్న నిడినవాఁడు
నీలకాయమువాఁడు నిద్దంపుఁ దొగలుక్కు నీలకాయము వేల్పు మేలువాఁడు
కేలిచక్రమువాఁడు కితవులమన్నించు కేళిచక్రముఁ ద్రోవఁ జాలువాఁడు
వన్నెమించినవాఁడు చిన్నంపు పదియాఱు వన్నెమించిన వల్లెవాటువాఁడు

తే. దేవదేవుఁడు దేవకీదేవిగర్భ, జలధి జనియించె సంపూర్ణచంద్రులీల
నేమి తపమాచరించితో యీపు పూర్వ, మునను వసుదేవపాలితభూమిదేవ.

క. అని తెలిపిన వసుదేవుఁడు, విని రొదవల దనుచు ననుచు వేడుకతోడ
జని లక్ష్మీవిభుఁ గన్గొని, కనుఁగవ నానందబాష్పకణములు దొరుగన్. 7

చతుష్కంచము. శ్రీవాసుదేవప్రియస, ద్భావావేదాంతవాదఫలితామోదా
సేవింతు నిన్ను మునికృత, సేవా శ్రితసుప్రసాద శ్రితబహుభేదా. 8

క. పటుమతి ననుమానోక్తిఁ, ఘటియింతు "జగత్సకర్తృకం కార్యత్వాత్
ఘటవత్త" ని తావృథునిను, నిటువలెఁ గాంచితిమి చిత్ర మేమనవచ్చున్. 9

తే. అనిపొగడశౌరియమితీయాదివృత్త, మంతయును దెల్పిభావివృత్తాంతములును
దెలిపి యెప్పటిబాలునిచెలువుగులుక, శయమునను బూనెవటపత్రశాయితండ్రి.

క. విడిసెంపుపడగగొడుగులు, కడువేడుక శేషుఁ డూనఁ గాళిందియు గా
ల్మడగాఁగ నరిగి నందుని, పడఁతుకకడ కొడుకునునిచి పడుచును దెచ్చెన్. 11

తే. తెచ్చి కంసునికొసఁగ నుద్వృత్తి నెగుర, వ్రేసి యసివూన నద్దేవి మింటనిలిచి
వేతెయున్నాఁడునీవై రివెట్టెయనుచుఁ, జనియెనటపల్లెలోమహోత్సవముచెల్లె.

సీ. దశపుష్పఫలసమాకులకోకిలమిళింకీరంబు లగుచు శృంగారవనులు
కలహంసికావత్తకమలనాళమరాళజాలంబు లగుచుఁ గాసారములును
గలశాబ్ధికల్లోలకల్పనోత్కటఝరీరంబులై నైచికీకులములు
నిరతిశయానందనిర్నిద్రమానసాబ్జముల నాబాలగోపాలజనము

తే. లలరె వింతగు మాధవోదయమునందు, సప్తకులపర్వతంబులు సారధేను
లక్షణోజ్జ్వలధేనుద్విలక్ష నొసఁగె, ధరణిసురులకు నందుఁ డౌదార్యమునను.

తే. అభినవగుణైకసామగ్రి నుభయకులయ, శోవయై మించునట్టియశోద యంత
భువనపోషణుఁబోషించె బుత్రమమత, సర్వసముఁడును మాతృవత్సలతఁదనరె.

తే. మేనినీనాథ నెలలు తొమ్మిదియు మోసి, కన్న దేవకి యటులుండ కడకు నందు
భామినికిఁ గల్గె శ్రీకృష్ణబాలలీల, కన్నులారంగఁజూడ భాగ్యంబుగాదె. 15

ఉ. జోలలువాడఁగా మిగుల సొంపగుపున్నమచందమామనుం
జోలినకృష్ణముద్దుమొగముం బలుమాఱును ముద్దులాడఁగా

లాలనమించుబిట్టికములం గనుదోయి చెలంగిచూడఁగాఁ
దాలిమినేమి నోఁచితొకొ తల్లియుఁ దండ్రియుఁ దొంటిపుట్టునన్. 16
తే. కంసుపంపునఁబూతనకామరూప,యగుచుజనుబాలువిషమాయనమృతమొసఁగె
వైరులంచును దయగలవాఁడు కృష్ణుఁ, డాశ్రితులపట్ల నీఁకవేఱె యడుగనేల.
తే. బండిఁబడఁదన్నెఁ దొడలపైఁ బండి వర్షు,తల్లికి ఘటించె సురగాలి త్రుళ్లడంచెఁ
జన్ను గుడుచుచుఁ దల్లికి సకలజగము, లాస్యమునఁజూపెశౌరి మహాద్భుతముగ.
తే. అస్తిభాతిప్రయాత్మకమైన బ్రహ్మ, మాకృతినహింపఁజూచి కృష్ణాఖ్యయిడియె
గర్గవాసీంద్రుఁడాగమక్రమము మెఱయ,నందునకుదన్మహత్వమంతయునుదెలిపి,
సీ. సిగను జుట్టినతావిచెంగల్వలరవీడఁ గొనరావిరేక ముంగురుల నాడ
నపరంజిమద్దికాయలు చెక్కుల నటింపఁ గస్తూరితిలకము రహింపఁ
బంచరత్నముల పంచాయుధముఁ బించఁ దళుకుముంగామురంబులు సలింప
గంటలమొలకట్టు ఘణఘణధ్వనిసేయ నందెలు ఘలుఘల్లు మనుచు మ్రోయ
తే. నబ్బె గాలిడి యొకపాణి యవనినూఁది, యన్యకరమున నవనీత మవధరించి
బాల్యమునఁ గ్రీడసల్పు గోపాలకృష్ణు, చెలువు వర్ణింపఁ దరమె యాశేషునికైన.
ఆ. సగమురాత్రివేళ జనియింపఁగానేమొ, జారచోరలీల మీఱె శౌరి
విశ్వవిభునికేల వేళానుసరణంబు, లవియు నొకవినోద మయ్యెఁగాక. 21
క. నందునియింటను రాధ య, నందగునొకకన్య జవ్వనంబునఁ దనరుం
గెందలిరాకుజిరాదొర, పండెము గెలుపింపఁజాలు బాగులుమెఱయన్. 22

గూఢచతుర్థిసీసము.

కలికిచూపును గుచంబులు మోవి మోమును గమగారిబింబవిభ్రమము గాంచి
రమణికొప్పును మధ్యమము దృష్టి నూఁగారు వరుసనీలాభ్రాళి గరిమఁ బూని
మెలనాఁగచెఱులుపల్కులు కరంబులు మెఱ నవసితాబ్జస్ఫూర్తి నవఘళించి
మగువనాసిక సితంబము నఖంబులు మేను స్వర్ణాచలాభాతిశయము గడచి
తే. రతికిఁ గుచఫలరత్నదర్పణతమోణు, కాండజైవాలశుష్కలికాశుకీకి
సలయపాళీతిలసుమసైకతాచ్ఛ, కుందకోరకతిలకలఁ గుందుపఱుచు.
క. వల్లభునిఁ బ్రోచురతిగతి, నెల్లప్పుడు మొప్పుడించ కెంతయుఁ దను న
ప్పల్లసమృదుపదపఁనువఁగఁ, గల్లరికృష్ణుండు దానిఁ గని మఱిసొక్కెన్.
సీ. గొడలపైనుంచి యుగ్గిడువేళఁ జికిలిపెంగొడలసం దొయ్యనఁ బుడికిచూచు
వేడుక విందులు విందు లంచును బిల్వఁ గదిసి పయ్యెదజార్చి కౌఁగిలించు
ననుముద్దు బెట్టుమంచును వేడుకొనఁ గోటికొనఁ జెక్కుమీటిచుంబనమొనర్చు
మునమతో నెత్తుక మోవిముద్దాడినఁ జక్కెరకెమ్మోవి చప్పరించుఁ
తే. బట్టుకొనిలేచుగతి సీదిచ్చుఁగుట్టుకొంగు, తోలఁగి జఘనంబుగనుపింపఁ గెలసినవ్వు
నెన్ని మాయలు నేర్చెనే చిన్ని కృష్ణుఁ, డనుచు గనుఁబెంచురాధముద్దాడశౌరి.

తే. అప్పు డాశ్చర్యమును మోద మతిభయంబు, వెనుకొనఁగ మంత్రసాని వేవేగవచ్చి
యపలికడను నమోనమోయనుచుఁ గాచి, యున్న వసుదేవుఁ గన్గొనియుల్లమలర.

సీ. వెడఁదకన్నులవాఁడు నెడఁదమానికెపుతా వెడఁదకన్నులమిన్న నిడినవాఁడు
నీలకాయమువాఁడు నిద్దంపుఁ దమిగుల్కు నీలకాయము వేల్పు మేలువాఁడు
కేలిచక్రమువాఁడు కితవులమన్నించు కేళిచక్రముఁ ద్రోవఁ జాలువాఁడు
వన్నెమించినవాఁడు చిన్నంపు పదియాఱు వన్నెమించిన వల్లెవాటువాఁడు

తే. దేవదేవుఁడు దేవకీదేవిగర్భ, జలధి జనియించె సంపూర్ణచంద్రులీల
నేమి తపమాచరించితో యీపు పూర్వ, మునను వసుదేవపాలితభూమిదేవ.

క. అని తెలిపిన వసుదేవుఁడు, విని రొదవల దనుచు ననుచు వేడుకతోడఁ
జని లక్ష్మీవిభుఁ గన్గొని, కనుఁగవ నానందబాష్పకణములు దొరుగన్. 7

చతుష్కంచము. శ్రీవానుదేవప్రియస, ద్భావావేదాంతవాదఫలితామోదా
సేవింతు నిన్ను మునికృత, సేవా శ్రితసుప్రసాద శ్రితబహుభేదా. 8

క. పటుమతి ననుమానోక్తిఁ, ఘటియించితు "జగత్సకర్తృకం కార్యత్వాత్
ఘటవత్త" ని తావృథనిను, నిటువలెఁ గాంచితిమి చిత్ర మేమనవచ్చున్. 9

తే. అనిపొగడశౌరియమిఁతియాదివృత్త, మంతయును దెల్పిభావివృత్తాంతములును
దెలిపి యెప్పటిబాలునిచెలువుగులుక, శయమునను బూనెవటపత్రశాయితండ్రి.

క. విడికెంపుపడగగొడుగులు, కడువేడుక శేషుఁ డూనఁ గాళిందియు గా
ల్నడగాఁగ నరిగి నందుని, పడఁతుకకడ కొడుకునునిచి పడుచును దెచ్చెన్. 11

తే. తెచ్చి కంసునికొసఁగ నుద్వృత్తి నెగుర, వ్రేసి యసిపూన నద్దేవి మింటనిలిచి
వేతెయున్నాఁడునీవై రివెట్టెయనుచుఁ, జనియెనటపల్లెలోమహోత్సవముచెల్లె.

సీ. చళపుష్పఫలసమాకులకోకిలబిళింబకీరంబు లగుచు శృంగారవనులు
కలహంసికాదత్తకమలనాళమరాళజాలంబు లగుచుఁ గాసారములును
గలశాబ్ధికల్లోలకల్పనోత్కటఝరీరంబులై నైచికులములు
నిరతిశయానందనిర్నిద్రమానసాబ్జముల నాబాలగోపాలజనము

తే. లలరె వింతగు మాధవోదయమునందు, సప్తకులపర్వతంబులు సారధేను
లక్షణోజ్జ్వలధేనుక్విలక్ష నొసఁగె, ధరణిసురులకు నందుఁ డౌదార్యమనను.

తే. అభినవగుణైకసామగ్రి నుభయకులయ, శోవరై మించునట్టియశోద యంత
భువనపోషణుఁబోషించె బుత్రమమత, సర్వసముఁడును మాతృవత్సలతఁదనరె.

తే. మేకనీనాథ నెలలు తొమ్మిదియు మోసి, కన్న దేవకి యటులుండ కడకు నందు
భామినికిఁ గల్గె శ్రీకృష్ణబాలలీల, కన్నులారంగఁజూడ భాగ్యంబుగాదె. 15

ఉ. జోలలువాడఁగా మిగుల సొంపగుపున్నమచందమామనుం
జోలినకృష్ణముద్దుమొగముం బలుమాఱును ముద్దులాడఁగా

లాలనమించుబిట్టుకములుం గనుదోయి చెలంగిచూడఁగాఁ
దాలిమి నేమి నోఁచిరొకొ తల్లియుఁ దండ్రియుఁ దొంటిపుట్టునన్. 16

తే. కంసుపంపునఁబూతనకామరూప,యగుచుజనుబాలువిషమాయనమృతమొసఁగె
వైరులంపను దయగలవాఁడు కృష్ణుఁ, డాశ్రితులపట్ల నీఁకవేఱె యడుగనేల.

తే. బండిఁబడఁదన్నెఁ దొడలపైఁ బండి పర్వ,తల్లికి ఘటించె సురగాలి త్రుళ్లడంచెఁ
జన్ను గుడుచుచుఁ దల్లికి నకలజగము, లాస్యమునఁజూపెశౌరి మహాద్భుతముగ.

తే. అస్తిభాతిప్రయాత్మకమైన బ్రహ్మ, మాకృతిపహింపఁజూచి కృష్ణాఖ్యయిడియె
గర్గమౌనీంద్రుఁడాగమక్రమము మెఱయ,నందమనుపదన్మహా త్త్వమంతయును దెలిపి,

సీ. సిగను జుట్టినతావిచెంగల్వలరవీడఁ గొనరావిరేక ముంగురుల నాడ
నపరంబిమద్దికాయలు చెక్కుల నటింపఁ గస్తూరితిలకము రహింపఁ
బంచరత్నమ్ముల పంచాయుధముఁ జుంచుఁ దళుకుముంగామురంబులు సలింప
గంటలమొలకట్టు ఘణఘణధ్వనిసేయ నందెలు ఘలుఘల్లు మనుచు మ్రోయ

తే. నబ్బె గాలిడి యొకపాణి యవనినూఁది, యన్యకరమున నవనీత మవధరించి
బాల్యమునఁ గ్రీడసల్పు గోపాలకృష్ణు, చెలువు వర్ణింపఁ దరమె యాశేషునికైన.

ఆ. సగము రాత్రినేళ జనియింపఁగానేమొ, జారచోరలీల మీఱె శౌరి
విశ్వవిభునికేల వేళానుసరణంబు, లవియు నొకవినోద మయ్యెఁగాక. 21

క. నందునియింటను రాధ య, నందగునొకకన్య జవ్వనంబునఁ దనరుం
గెందలిరాకుజిరాదొర, పందెము గెలుపింపఁజాలు బాగులు మెఱయన్. 22

గూఢచతుర్థిసీసము.

కలికిచూపును గుచంబులు మోవి మోమును గమగారిబింబవిభ్రమము గాంచి
రమణికొప్పును మధ్యమము దృష్టి నూఁగారు వరుసనీలాభ్రాళి గరిమఁ బూని
యెలనాఁగచెవులుపల్కులు కరంబులు మెఱ నవసితాబ్జస్ఫూర్తి నవఘళించి
మగువనాసిక నితంబము నభంబులు మేను స్వర్ణాచలాభాతిశయము గడచి

తే. రతికిఁ గుచఫలరత్న దర్పణతమోణు, కాండశైవాలశష్కులికాశుకీకి
సలయపాళీతిలగుసుమసైకతాచ్ఛ, కుందకోరకతిలకల గుందుపఱుచు. 23

క. వల్లభునిఁ బ్రోచురతిగతి, నెల్లప్పుడు మొమ్ముడించ కెంతయుఁ దమి న
ప్పల్లసముద్దుపడఁ బెనుపఁగఁ, గల్లరికృష్ణుండు దానిఁ గని మగిసాక్కన్. 24

సీ. గొడలపైనుంచి యుగ్గిడువేళఁ జికిలిపెందొడలసం దొయ్యనఁ బుడికిచూచు
వేడుక విందులు విందు లందును బిల్వ్ గదిసి పయ్యెదజార్చి కౌగిలించు
నునుముద్దు చెట్టుమంచును వేడుకొనఁ గోటికొనఁజెక్కుమీటిచుంబనమొనర్చు
ముదముతోఁ నెత్తుక మోవిముద్దాడినఁ జక్కెరకెమ్మోవి చప్పరించుఁ

తే. బట్టుకొనిలేచుగతి నీడ్చుఁగుట్టుకొంగు, తొలఁగి జఘనంబుగనుపింపఁ గెలసినవ్వు
నెన్నిమాయలు నేర్చెనే చిన్నికృష్ణుఁ, డనుచు దనుఁ జెంచురాధముద్దాడఁగౌరి.

ఉ. ఎవ్వరుపట్టిన న్నిలువఁ డెంతయుఁ గృష్ణుఁడు పోరు పెట్టెడిఁ జ
వ్వని యిత్తుకొమ్ము పనిచాలు నటంచు యశోద పిల్వఁగా
నవ్వుచు రాధ యెత్తుకొనిన న్నగుఁ గృష్ణుఁడు నొద్దివారలుం
దవ్వులహారు నిద్దఱకు ద్వంద్వ మటందురు వారలుబ్బఁగన్. 26

తే. చిన్ని కృష్ణుని దినము నై నేయ వెన్న, ముద్ద వెట్టఁగనెత్తుక ముద్దులాడఁ
గాని వేఱొక పనిసేయఁ గానరాదు, రాధికాదేవి మగుల గారాబమునను. 27

తే. అంత నై దేండ్లప్రాయంబునందె శౌరి, తోడిబాలురతోఁ గూడి వేడుకలర
గొల్లయిండ్లను వెన్నలు కొల్లలాడు, గొల్ల లాడుకటూ కిఁ గొంకులేక. 28

సీ. వెన్నఁ బెట్టెద మేది విద్దెమన్నను గోపరమణులయొద్ద విద్దెములు సల్పు
నోకయింత నేమఱియున్నఁ గవ్వముదీసి పక్కున భాండము ల్పగులఁగొట్టు
నదియేమిరా కృష్ణ యనిన నేమియు లేదు చేతప్పి పడెనంచుఁ జెలఁగినవ్వుఁ
బట్టుకోవచ్చిన బ్రహ్మదులైనను బట్టనేర్తురె యంచుఁ బర్వులెత్తు

తే. భామయొక్కఁ డె వెన్నంటిపట్టుకొనిన, మోముద్రిప్పిదుఱుక్కునమోవినొక్కు
నమ్మనేఁ జెల్ల దెంతకాయకుఁ డటంచు, తరుణి విడిచిన విడువక దాఁ బెనంగు.

క. లోలయగు లోలలోచన, వాలుంజనుదోయిఁ గేల వడిఁ బట్టుక సు
య్యాలోజంపాలో యని, వ్రేలుం గృష్ణుండు సఖులు వికవికనవ్వన్. 30

మ. కినుకఁ వ్రేతలువచ్చి కొల్లలిడియెం గృష్ణుండు పాల్వెన్నలం
చనిసం గోపముతో యశోద యది యేరా కృష్ణ వ్రేపల్లెలో
నను బాల్వెన్నలుఁ గొల్ల వెట్టితని యన్నం దల్లి లేదే తమిం
డ్లనెయుండే నన జూడఁ బంపఁ జెలినట్ల న్నిండియుండు న్వడిన్. 31

చ. పనివడి దొంగిలించుతఱిఁ బట్టుక కృష్ణుని దొంగసిక్కె ర
మ్మని యొకప్రోడ చేడియల నంకఱిఁ గూడుక తల్లియొద్దనుం
చినతఱి వత్తనూహఱుని చెల్వముగొన నీకుమారు దం
డన మొనరింప మేముఁ దలనా యన సిగ్గునఁ బోదురందురన్. 32

సీ. జనయిత్రి రోషంగట్టిన నర్జునంబులఁ బడద్రోసె నర్జునప్రాయముగను
బృందావనంబునఁ బృథుశక్తి దగ ధేనుబృందావనముసేసె బ్రీమపనర
బకునిరోషారుణాంబకునిచేంచులు రెండు చించిచెండాడె విచిత్రముగను
వత్సరూపకుఁడైన వత్సనైత్యుని బట్టి వధియుంబుపగులఁగా వైచిచంపె

తే. బాలగోపాలకబళనప్రాపితాఘు, నఘు విదారించె గహనమధ్యంబునందుఁ
బద్మలోచనుఁడై దేండ్లప్రాయమునను, భక్తలోకైకరక్షణప్రౌఢి మెఱసి. 33

వ. అంత నొక్కనాఁడు. 34

ఉ. వెన్నునబర్హిబర్హ్మమును వేత్రముగేలఁ గటీతటిం బదా
ర్వన్నెపటంబు దట్టిబిరవాంశికనాళము బైడికొమ్ము ద

ధ్యన్నకరంబు గల్గి చెలువొందుచు గోపకబాలయుక్తుఁడై
వెన్నుఁడు ధేనుబృందముల వెంటఁ జరింపఁగఁజూచి నివ్వెఱన్. 85

తే. జలజగర్భుండు గోపవత్సముల డాఁప, భక్తవత్సలుఁ డట్టిరూపముల నొక్క-
వత్సరంబును మెలఁగ శ్రీవత్సవక్షుఁ, గాంచి వెరగంది మ్రొక్కి సుతించె నిట్లు.

సీ. మహనీయతతపుష్పమాలికాంచితచంచరీకపటసపటుకాకపటు
చిలైంద్రచాపరోచిస్స్యాంద్రచంద్రికాంచితకరాదికలాపకృతకలాప
బాలభానుప్రభాజాలకల్పనశీలకటివిలోలవిశాలకనకచేల
వేత్రదండవిషాణవేణుదధ్యన్నప్రశస్తపంకజశస్తచారుహస్త

తే. నందనందన శాశ్వతానందభక్త, నందనద్రుమసనకసనందనాది
ముక్తజననందకాకార యుక్తిదూర, నందకకరాబ్జ నినుఁగొల్తు ననుఁబ్రోవు.

తే. ఏను నీమాయఁ దెలియఁగా నెంతవాఁడ
మోహినీరూపమున శంభుమోహితాత్ముఁ
జేయవే మున్ను ననుదయచేయుమయ్య
సంతతాక్షయ్య శేషభుజంగశయ్య. 88

తే. జనకుఁడవునీవు గోపవత్సలుఁడ వౌట, నేను నటువలె నైతి నేఁ డింతెగాక
లేదునేరంబు నామీఁదలోనైన, ననుచుఁజతురో క్తివినుతించియజ్ఞుఁడుచనియె.

వ. ఇట్లు భక్తవత్సలుండు వత్సగోపాలబాలకుల మరలించి మఱియుఁ బెక్కువినోదంబులఁ జరియించుచుండె నంత. 40

క. ఏఁడెనిమిదివత్సరముల, వాఁడై కృష్ణుండు కొన్నివగలఁ జరించె
న్వేడుకతోఁ గాయకపుం, జాడలు విడుపకనె గోపసతిం డగుచుక్. 41

సీ. నాబంతి దాఁచుకొన్నను నేను విడుతునే యనియొక్కచెలి గుబ్బలంటిచూచుఁ
జెలువ యే కాంతంబు చెప్పెద రమ్మంచుఁ జెవియొగ్గినను గవకిలు గొణుగుఁ
బడఁతియీముడినేమి ముడిచితేయే దేని విడుమంచునునుపోకముడికిఁ బెనఁగుఁ
గాల్దాఁకిమొగ్గనంగనకు ముందై పుత్త్రు గనుఁగొమ్మనుచు నెత్తి కొఁగిలించు

తే. నొడలెఱుంగక నిదురించు నువిదతొడలఁ, గుచ్చులదెరల్చియత్తనుదెచ్చిచూపు
నేమిచేసెద రిద్దఱే యిం దటంచు, దంపతుల వేడు హరి దంటతనము మెరసి.

చ. రమణి యొకర్తె యొంటి మధురాపురికిం బెరుఁగమ్మఁబోవుచో
సమయము గాచి పోకముడిజార్చిన జాతెడుచీరగట్టఁగా
నమరికలేక కుండ విడ కత్తళయంబున దించుమంచు న
క్కమలదళాక్షి వేడుకొనఁ గల్లరిచేష్టలు చేయుచున్నచోన్. 48

సీ. క్షోణీశ యంత యశోదతోఁబుట్టిన కుంభకుం డనియెడిభూపభర్త
మిథిలాపురముచెంత మేటిసంపదలచేఁ దనరంగ సతసిమందను నిశాటు

లేడ్వురు మదమత్తవృషమూర్తులై చొచ్చి యనిశంబు బాధింప నతఁడు పీనిఁ
జంపినవారికిఁ జక్కనినాకన్య భక్తిని చ్చెదనంచుఁ బ్రతినసేయ
తే. శౌరి యటకేగి వృషముల సంహరించి, భువనమోహిని నీలను స్వీకరించి
తత్సహోదరు శ్రీదాముఁ దనకుమిత్రుఁ, గాఁగఁగైకొనిచ్చెనుతత్కథాంతరమున. 45
క. ఆనీలాకన్య యశో, దానందులపట్ల నెల్లఁ దగుభయభక్తి
లూనుచు రాధాచంద్రని, భాననతోఁ జెలిమి సలుపు నప్పయటంచున్. 46
ఏ. అంతఁ గ్రమక్రమంబున. 46
సీ. మొనలుచూపఁడి పినపనమొల్క చనుదోయి యలఁతిపయ్యంటకు నాససేయఁ
గొంకున తెప్పలాఁగుచుఁ జూచుచూపులు మిసిమికన్గ్రొత్తలకుల దుసికిలంగఁ
జిగురాకుపోలిక జిగిఁజూపువాతెఱఁ దన్ని లేనవ్వులు చెంగలింప
నొక్కింతఁబటువైన యుదుటుఁ దెల్పెడి శ్రోణితటి పటంబునకు నెత్తఁగమునెఱపఁ
తే. బొన్నపొక్కిలి లోఁతైన సన్నమైన, నడుము బిగిజూపునునుబొఱకముడికిలోఁగ
శాకబీజాలివలె నారు చుంద మొంప, నీల నవయావనంబున నెగడెఁ జూల. 47
క. మదవృషభంబులఁ గూలిచి, సుతమణిఁ దెచ్చునపుడు చూడఁగ హరికిం
బదుమూఁడేడులు గావునఁ, బొదలుం జవ్వనము భువనమోహనలీలన్. 48
సీ. కలికిసింగారంపు మొలకలో యన ముఖాబ్జమున నూనూఁగుమీసములుదనరఁ
గెంపులగెల్చిన కీర్తియోయన గావిమోవిపైఁ జిఱునవ్వ ముద్దుగులుక
సంతతగోపికాస్తనఘట్టనంబున గడుసయ్యనాఁగ వఱింబు మెఱయఁ
గలభహస్తోపమోరులఁబోలి యాజానులంబియై బాహుయుగ్మంబు వెలయ
తే. జవ్వనంబున గోవాలచక్రవర్తి, నిండుపున్నమచందురు గండుమిగిలి
కన్నుఁదోఁగలకు వింవయియన్నఁ దెనుల, మనసు నెలతాలఁగరగించిమతనిఁ దె.
ఆ. పిన్ననాటనుండి కన్నులకింపయి, యున్న రాధమీఁదఁ గన్నువేసి
యున్న వాఁడు గాన వెన్నఁడాప్రాయంపుఁ, గన్నెపొందుఁగోరి సన్నసేయు.
సీ. ఫలపుష్పములు దెచ్చి పట్టుమంచును బైఁట సించుచో గుబ్బఁదాఁకించుఁ గేల
నిక్కట్టుత్రోవల నెదురైన నొదుఁగక యెయ్యారిమేను మే నొరయ నేగుఁ
జీకటిలోఁ గన్నఁ జెలియ నాపైదయ లేదఁటే యని కౌఁగిలింపఁ దివురు
సఖులతో రతిరహస్యములు ప్రసంగించు నెలగాఁగవినఁగఁ దా నెఱుఁగనట్ల
తే. చిలుకసాంబ్రాణి తేజవీరుఁగోరు, కమ్మనైమేన వగవగ సొమ్ములూని
యెమ్మెమెఱయించు శ్రీకృష్ణుఁ డెల్లవేళ, రాధలంకించుకొనెడి యారాటమునను.
క. శౌరి కడుఁ బ్రేమనిటువలెఁ, జేరికసేయంగ సిగ్గు చిత్తము గరఁగఁ
మారుఁడు పొడుపొడుమని యొ, య్యారంబున వెడలె నంత ననురాగమునన్.
క. కలికించితవతి కృష్ణుం, దిలకించుఁగసాగె సారె దీరగుగుబ్బల్
వులకించఁ గళుకుఁ జెక్కుల, గులకించుక చెమటజాఱఁ గోర్కులుమీఱన్. 58

సీ. పనిలేనివనిఁబూని పైఁడియందియ ఘల్లుఘల్లనఁ గృష్ణఁ జెంగట నటించుఁ
దనపైఁటయతనిఁదాఁకిన గిఱుక్కునమొగం బారయైచూచు సిగ్గొలయు చూడ్కి
నేఁజెల్లనమ్మ వానికి నెట్లుదోఁచునో చెఱుగుదాఁకె నటించుఁ జెలికిఁ దెలుపు
నెటులదోఁచిన మంచిదే యన్నఁజాలును బొమ్మంచుఁ గెంగేలఁ దమ్మివైచు

తే. నాననముపంచు బొటవ్రేలనవనివ్రాయు, వేఁడినిట్టూర్పువుచ్చు నావెతయెఱుంగ
వింతెగదెయంచుననఁబోవునంతలోన,గ్రుక్కుమక్కువఁజొక్కియక్కువలయాఁకీ.

మ. సునుపయ్యెంటచెఱంగు జాఱ హరి కన్నుం గోనలం జూచినం
గినుకఁ వాతెఱ పంట నొక్కుచును జంకించుఁ మృగాంకాస్య గ్ర
క్కునలేదంచును శౌరికిన్ను లను మ్రొక్కుఁ రాధ కెమ్మోవిపై
నెనయించుం దరహాసచంద్రికల శ్రీకృష్ణుండు హర్షింపఁగన్. 55

మ. కనుఁగోకృష్ణ నెఱుంగనట్లు సకియం గౌఁగింటికిం దార్చుచుం
బెనగున్నాపయి భక్తిలేదనుచుఁ గోపించుఁ బలాయేలనే
యనుచు న్ని వ్వెఱపాటుతోడ నది తన్నెట్టోవిలోకింపఁ బ
క్కునననవ్వుఁ వలిచున్నదోయి గులుకం గౌదీగెజవ్వాడఁగన్. 56

ఉ. కొప్పునజాజులుఁ బిగువుగుబ్బల కుంకుమతేనె మోవిపైఁ
గప్పురవీడియంబు జిగికిస్తురిబొట్టును నిచ్చచల్వముం
జొప్పడ వారకాంతవలెఁ జూడ్కికి విందొనరించెఁ గాని యొ
క్కప్పుడు మైలదోఁప నడయాఁడదు రాధ ముకుందు ముందటన్. 57

సీ. దోర్దండములుగాంచఁ దొలఁగించుఁబయ్యెద నాభిగన్నొన వితానానఁబూను
మురువుతోఁగెమ్మోవి విఱుచుచుఱుక్కునదుటుగుబ్బలు నిక్కనొడలువిఱుచు
మెలఁతమైనొరసు నేమోచూచి పక్కున నగుఁ బాలుముద్దాడు నన్నఁజూడు
మనునొక్కవ్యాజంబునను జెంతఁజేరు జెక్కులచెమ్మవోమీటుఁ గొప్పునిమురుఁ

తే. గటితటంబంటిసొలయుఁ గ్రేగంటఁజూచుఁ, బంతమీఁదేరెనా యని పైని విరులు
వైచుఁ గనుసన్నఁబిలుచురావాయటంచుఁ, బిలుకపైనిడికెలయునచ్చిగురుఁబోణి.

క. అలచెలువ వలపుసొలపులు, దిలకించుచుఁ జెలఁగి బళిర తేరకుడక్కెఁ
వలకారిచిలుక యని చం, కలు దాటించుచును శౌరి కడునిర్భయుఁడై. 59

సీ. మగువ నీవ్రేలికి మట్టాయెనా యని కడవ్రేలుఁబట్టు నుంగరముపెట్టు
నిదిలెస్స యనుచుఁబాలిండ్లమీఁదికిఁ బొణికవలిమల్చాచు హారములువైచుఁ
జెలిచూడవేయని చెంగల్వమొగ్గ యిందని వేఁడియిచ్చు కర్ణమున నుంచుఁ
గుంకుమ యలఁదుచు గోటనితంబంబు కడఁ బిదల్చుఁ బక్కునహసించు

తే. గురుజనంబులు నెడగల్గి తిరుగువేళ, శౌరి రాధను జేరి రాజసముమీఱ
నామిటారియనతనిమాయలకులొంగి, యుంఁడెఁగావునఁ జెలరేగుచుండెనపుడు.

క. వనితామణి యిటువలెఁ న, వ్వనజదళాక్షునకుఁజాల వలచి మవంబా
ఘనవర్ణ్యచెంతఁ దనుపుం, బసిపాటలుమాని మెలఁగు భవనములోనన్. 61

సీ. ఒంటిపాటునఁ గౌఁగిలొనఁగుఁ దత్తఱముతో నంతలోపల మళ్లి నలుకుఁడైన
నేమైనఁజూచుచు నెఱుఁగనిరీతిని మాఱుమోమునఁ జెంతఁజేరి నిలుచుఁ
గట్టుకొం గెడలించి గట్టునల్లలన గంభీరనాభి క్రేగంటఁ జూడఁ
జెల్లియరావే యని చెయివేయుఁ జీకటిగాంచి సీవాయంచుఁ గడకుఁబోవు

తే. నెదురెదుర చూచు మందల కేగియున్న, నేలతావైతివని దూఱునాళీఁజూచి
యతనిపల్కులె చెవియొగ్గి యాలకించు, వలపునను రాధ కృష్ణునివలకుఁ దగిలి.

తే. రాధవ్రుఁడు రాధ నీరీతి మరులుకొల్పి, మఱియు గొల్లమిటారుల మరులుకొల్ప
నారజపువన్నెఁ బెట్టుచు ననుదినంబు, పీథిలోపల విహరించు వేడ్కమీఱఁ. 68

చ. మునిమునిచీఁకటి న్నడువ ముంగిటవాఁకిట నైన నొంటిపా
టున నడయాడు జవ్వనుల డొంకక పయ్యెదయైనఁ జట్టయై
నను జడయైనఁబట్టు నెఱనవ్వునఁ గృష్ణుఁడులోఁగిరేని గ్ర
క్కుననొకచోటుఁ జూచుకొను గాదనినఁ వెడలుఁ హుటాహుటిన్. 64

సీ. జిలుఁగుఁబయ్యెదజాఱఁ జెక్కులచెమరూరఁ గనుతెప్పయిడక చూడనిమిటారి
చెలియచెక్కునను దోఁచినకృష్ణవదనంబుఁ గూర్మిమీఱఁగ ముద్దుగొనువనిత
పులకకడిమములుగుల్కు బొమ్మంచుమోవికిఁ గ్రుక్కిళ్లుమ్రింగని కుందరదన
పైఁడికంబంబునఁ బ్రతిఫలించినమూర్తిఁ గౌఁగిటఁజేర్చి చొక్కనిలతాంగి

తే. కలుగనేరదు రేవల్లెచెలులలోన, గురుజనంబుల కళికి పైకొనరు గాని
కరఁగరే చంద్రుగనుచంద్రకాంతమణుల, జోక గోపాలరాయనిఁ జూచునపుఁడె.

తే. ఉల్లమునఁగృష్ణమూర్తియచ్చొత్తినటులు, సంతతంబును జెలువొందచంద్రముఖులు
తన్నిమగ్నకచిత్తలై ధ్యానయోగి, వరులవలెఁ జొక్కుదురు పారవశ్యమునను.

సీ. అమ్మనేఁజెల్లె మాయత్తచూచినఁగొట్టుఁ బయ్యదవిడర గోపాలరాయ
మోరి నాకుబ్బల గోరఁజీరకు పోర సీకుమ్రొక్కెద యశోదాకుమార
యవ్వలేర మంచివాఁడవు గంటుసేతురా వాతెఱపై నవనీతచోర
చెల్లఁబో నడివీధి నెల్లవారును జూడ ముద్దాడవత్తురా ముద్దుకృష్ణ

తే. యంచు బ్రక్కను బవళించుమించుబోండ్లు, నిదురమబ్బునఁబగలిట్లు జదురులెల్లఁ
గలవరించిన నాసంచు తెలియలేరు, పనులఁగాచిరి కాన తత్పాపవిభులు. 67

ఆ. పనులుసేయువేళఁ బాటఁబాడెడువేళ, నాటలాడువేళ హారినెకాని
యన్యమెఱుఁగ రెందు నలగోపసతు లేమి, నోమినారొ తొల్లి బాములందు. 68

సీ. అదిగో కృష్ణుఁడు వచ్చెనన నెంతమనియైన వదలివత్తురు తలవాకిళులకు
యమునసన్నీళ్ళ కటంచు నరిగి మాధవు వేణుసాదంబువిందురు పొగాత మలరఁ

ధిలేనిపని చెట్టుకొఁబి నందసుతుని చేహమున కేగుదురు నూతాదుమాఱు
అనుబ్బరమునఁ జెంతలవారి నెఱుఁగక కులుకుదు రాశారికెలన నిలిచి

తే. వచ్చువిలుకానిచే కీలుబొమ్మ లనఁగ, నమ్మదంబునఁ బసిగాపుకొమ్మలట్లు
లెమ్మె నడయాడుదురు సంతతమ్ము మాన,సమ్ము వెన్నునియందు మగ్నమ్ముగాఁగ.

క. ఈవైవడిఁ గృష్ణుఁడు వ్రజ, కోకిలవాణులను మరులుకొల్పె మనోజ
వ్యాకులితులైన వారలఁ, జేకొని క్రీడింపఁదలఁచి చిత్తములోనన్. 70

మ. కమలావల్లభసౌఖ్యాయ నికమాగచ్ఛద్వచోవల్లభా
శ్వ మణీస్వాగతికంబు గైరవనుహృత్సౌర క్తికంబావగో
ద్యమ మాశబ్దిక మంగభూవిజయయాత్రావాదూకంబునై
కమనీయంబుగ మించె నంతట శరత్కాలంబు భూపాలకా. 71

తే. ఆశరత్కాలమునఁ బూర్ణిమావసరము, నందుఁగవిజాతెఁజంద్రోదయంబుమీఁదఁ
దనరె నిరుదెసఁ గెంబిగి ధవళరుచిమయుఁ, గీరహాయుని వ్రతావసత్కీర్తులనఁగ.72

మ. స్మరతేజంబు జనించె నించె వివి సచ్చక్రంబు చక్రంబు దు
స్తరమోహాబ్ధి భ్రమించె మించెఁ దుహినాసారంబు సారంబులో
నరవిందంబులు తీరెఁ దీరెనఁగ గల్వారంబు హారంబుడాల్
నెరయఁ వెన్నెలమించె మించె విటసందోహంబు దోహంబులన్. 78

సీ. అట్టివెన్నెలలోన యమునాతటంబున ననిచినశృంగారవనములోనఁ
బారిజాతముక్రిందఁ మారుగెల్చినభంగి నంగుమీఁఁ ద్రిభంగి యగుచునిల్చి
పదమునుపై వేఁయొకపదముంచి జాళువావన్నెదుప్పటి పలెవాటుమించ
సాచీకృతాసన జలజాతవేణురంధ్రములయందుఁ గరాంగుళము లమర్చి

తే. స్రోధిమీఁఁగ మదనగోపాలమూర్తి, గానమొనరించె నలతానమానములకు
మానములుపీడ గోపికామానవతులు, గీతికాదూతికాసమాహూతులగుచు. 74

సీ. కొంగేలజలపాత్ర గీలించియెలదోఁట త్రోపగా నల్వలమూఁటెనొకటె
*యత్తయెక్కడి కంచు నడుగఁ నక్కడకిలే దిడిగొ వచ్చెదనంచు నేఁగెనొకటె
పొరుగింటనుండు మాపొరుగింటి పడుచును చూచినచ్చెద నంచు లేచెనొకటె
మంచినీళ్ళకుఁబోయి మఱలివచ్చెదనంచు వేఱ్కమీఁఁగ నేఁగె వెలఁదియొకటె

తే. త్రోవలో తోడికోడలు పోవఁజూచి, యేఁడకేయన్న నదియు నీవేడకన్న
గూయకుమటంచు నిద్దఱుఁగూడి తోడి, దొంగలై పోయి రాగోపధూర్తుకడకు.

చ. కడవెడువేఁడినీళ్ళ జలకంబును కమ్మనిపాలు వంటకం
బిడినభుజించి నాథుఁడు శయించిన వీడెము వేసికోక యు

---

* కోడెలు విడిపించుకొనె నంచు వాకిటి ముఱుదిలోఁబలికించి జరగెనొకటె
మగఁడు నిద్దురపోవ మంచమించుకసద్దు గాకుండ బిగబాఱి కదలెనొకటె,

ప్పుడె నిదురా యటందు నొకబోటి హసించుచుఁ దల్పమూసి వె
ల్వడియె ముకుందు డున్నెడకుఁ బంచశిలీముఖచంచలాత్మయై. 77

సీ. మొగములోఁ దేటలేనగవుపీఁచెముకెంపు పెంపునింప సమర్థపెండ్లికూఁతు
లనుఁగొంద నీరువట్టినమేని తళతళల్ దిలకింప దొలుచూలుతలిరుఁబోండ్లు
పనచేరు పసపుదువ్వలువ కాటుకబొట్టు వింతచెల్వొన్న బాలెంతరాండ్రు
గమకపుగుబ్బ లంగములలో నుదుటునిచ్చలు ప్రేమగల నింపుజవ్వనులును

తే. మఱియు వ్రేపల్లెలోనున్న మందమంద, గామినులు కామినులు కీరకాండకాండ
కుసుమదోదూయమానమానసముతోనఁ,[1]దోనఁదవ్వు నందపుత్రుండు తోననగుచు. 78

తే. వేలవచ్చితి రివేళ బాలలార, యనినఁ గొందఱు ప్రౌఢకాకాబ్జముఖులు
కృష్ణ నిన్నేలవచ్చితి మిట్టు మరుర, ణంబునందన నందనందనుఁడు వలికె. 79

క. మగనాండ్రు మీరు మిమ్ముం, దగిలి రమింతురటలు నాకు ధర్మువె నేనా
వగకాఁడుగాను బొండో, మగువలు మీకైన నిట్టిమార్గము దగునే. 80

మ. అనినం గన్నెలు చిన్నవోవ నగి ప్రౌఢాంభోజపత్రేక్షణ
ల్వినఁ మేమంటివి కృష్ణకృష్ణ యుపురా వేసాలు మాతోడనా
యనరా దింతియెకాక కన్నయపుడల్లా తప్పుదండాలువె
ట్టిన మాసామిని నీవకాక వలవం టే వచ్చెనా బింకముల్. 81

శా. కాసీ పోదుమె బ్రొద్దుపో/ద్దునను వేడ్కన్నీవు ప్రార్థింపఁగాఁ
బోసీపో మనవాఁడుగా యనుచు మాపుణ్యానకుఁ వచ్చి తే
కానంజాలక ధర్మశాస్త్రములు వక్కాణింపఁగాఁ జొచ్చినా
వౌనే కాక మజ్జేమిప్రోది కడుఁలెస్సాయెఁ యశోదాత్మజా. 82

మ. దినముం జేష్టలచేఁ గరంచఁగను బాతివ్రత్యధర్మంబుమే
మెనయింజాలుదు మెట్లుగా నదియుఁ గాకీనాఁడు కాళిందిలో
ననుఁ నీరాడఁగ వస్త్రములొనిఁతో యీనాఁడే జనెఁ లజ్జి య
న్నను గోపాగ్రణి యేమిచేసితిని నానాఁడేల నఁదూరఁగన్. 83

చ. అనవుడు నవ్వి యవ్వికసితాంబుజనేత్రలు నీవెఱుంగవే
కనికని యుండి బిత్తలియె గట్టుకు రమ్మని చేతులెత్తి మ్రొ
క్కిన వనకాళిఁబోరి తిలకింపవె మర్మములెల్ల నెట్టిసీ
మను సతులట్లు సూవుదురె మాయెడఁ గల్గెనుగాక మాధవా. 84

తే. అనిన నింతియకానె పద్మాక్షులార, దృష్టిదోషంబు పనిలేదు తెలియకేను
జెనకితినెగాక నన్నుఁజూచితిరె చూడ, నల్లవుఁడగాని నేమిఁకు వల్లభుఁడనె. 85

సీ. అలినేణి నీవెకావా గుబ్బపయిఁ జెయివేసిన జెయిఁ దట్టివేసి చేనుట
వనజాక్షి నీవెకావా మోచియాన వచ్చిననెమ్మెయిఁ బోర చేసికొనుట

---

1 తోనఁ దన్నందనందపుత్రుండు నగుచు,

యంగననీవెకావా వేణిపట్టినఁ బెనఁగినాఁచెయి విడిపించుకొనుట
అబ్జాస్య నీవెకావా వెన్కఁ జేరినే కన్నులు మూసినఁ గసరుకొనుట
తే. వలపులేదేమొ నల్లనివాఁడ నగుట, నటులనేల పతివ్రత లగుదురింతె
యదియె మంచిదిసౌఖ్యంబులందునిందుఁ, జెందుటకుమంచికార్యంబుఁ జేసినారు.

ఉ. చిత్తమెలర్పఁగా మగల సేవలొనర్పక యిట్టివేళలన్
వత్తురె మెత్తురే వరులు వంశమువాసికి గాసిదెత్తురే
చొత్తురె జారవిద్యలకుఁ జూచినపెద్దలు సాగనిత్తురే
యుత్తమశీలలార [1]ననుదూఱక మీశరణంబు లొందుఁడీ. 86

మ. అనినం గాంతలు దృష్టిదోషములు లేవా ధర్మ మల్పుల్కసీ
వనినం జాలును సృష్టిదోషములు లే వట్టైన బల్నిగ్గునన్
నిను సేవింపము గాని యుండు నెపుడున్ నీయందె మాచిత్తము
లెనఁగన్ వల్లవచక్రపర్తి వివపాభేకంబునం జూడఁగన్. 87

తే. రూఢి శృంగారరసమె యీరూప మగుట
శ్యామవర్ణుండ వౌదు గాదనఁగనేల
యెఱుఁగుదుము నిన్ను మమ్ము నీవెతేఁగియుండు
వేలయీపట్టిబోలి యీవేళఁ గృష్ణ. 88

సీ. భవసేవ ధర్మ మంటివిగదా నీవె మాభవుండవుగావె కందర్పజనక
వంశంబునకుమాని వచ్చునే చేపట్టినావు వేడుక వేణునాదలోల
కనిన నిత్యానంద కాముకుల్మెచ్చరే తగులుచేసిన నమృతస్వరూప
యాత్మనివేదనం బొఁగాకమాభక్తి జారత్వమే భక్తపారిజాత
తే. కలరె సర్వనియంతను గాదనంగఁ, దగినపెద్దలు జగదద్భుతప్రభావ
శరణ మెయ్యది నీపాద జలజయుగమె, శరణ మగుఁగాక గోపాలజనశరణ్య.
వ. అని మఱియు నిట్లనిరి. 90

సీ. నటియింపవా విషానలభోరసర్పూత్కార కాళీయఫణిస్ఫటాగ్రములయందుఁ
గబళింపవాజ్వలత్కాలానలజ్వాలి కాష్ఠలలోలదావానలంబు
ధరియింపవా మహీధరవైరిముక్తోక్త వర్షదుర్దర్ష గోవర్ధనంబు
మరలింపవా వార్ధినరభటానీతతల్లోకగామినినందు లోకులెన్న
తే. మఱియు గలవెన్ని యైన నీమహిమలెన్న
సులభమా మాకుఁ బరపురుషుండ వగుదు
ననఁగ నినుఁగొల్చెదము నేఁడు కరుణఁజూడు
మేల మమ్మింత సేయఁ గోపాలరాయ. 91

---

1 చనుఁడూరక మీశరణంబులొందఁగన్,

క. గాయకునకు మోహింపుదు, రేయెడ స్త్రీలనుచుఁ దెలుపదే శ్రుతగావో
గాయకుఁడ వేముగామో, తోయజనేత్రలము వట్టి దూతెమిటికిన్. 92

క. చిక్కులఁబెట్టినఁ బోమిక, నక్కునఁ గదియించి తారహారావళులం
జిక్కులఁబెట్టక యనుచుఁ, మక్కువఁ బైఁబడిన యదుకుమారుం డంతన్. 93

సీ. అలమఁబోయినఁ జేతికందని చిన్నిగుబ్బలబాలల విశ్వాసబంధములను
దిమిరంబునిండుప్రాయము మోహనాంగులఁ గెరలించియుపరతిక్రీడనముల
నగవులనఖరదంతక్షతంబులఁ దెల్పు ప్రౌఢల బహుచిత్రబంధములను
జాతిస్వభావ చేష్ట లెఱింగి తత్తత్కళాస్థితు ల్గరఁగించి లలితగతుల

తే. నందఁతోకి నన్ని రూపంబు లందిపొంద
దక్షుఁడయ్యును నొకవినోదంబు గాఁగ
నిరువురకు ముప్పురకు మఱి నేవురకును
బడుకయిచ్చుచుఁ బెనఁగె గోపాలుఁడపుడు. 94

చ. అలయవొకింతయైనఁ జెమటుంటదు చెక్కుల మించి యూర్పులం
బొలయవు చాలుఁజాలు నిఁక బొమ్మనఁ వెందలు వచ్చి వేఁడినం
గలయక నీవు దేవుఁడవు గాక మనుష్యుఁడవే యటంచుఁ బ్రే
మలననిరింతులాహరిని మన్మథకేళికమించు లాహరిన్. 95

తే. పాలుచల్లాఱుఁబెట్టి యావేళయింత, పాలుమాలిక రాఁగ రాధాలతాంగి
పవ్వళించెనో లేదొ గోపాలగీతి, చెవినిఁ బఱ నుల్కి పడి లేచి శీఘ్రమునను.

క. పాలని మజ్జిగలోపలఁ, బాలునితోడంటువెట్టి భ్రమచే నిదురఁ
బోలెడిగృహజన మదియే, వేళయనుచుఁ బదుకయిటఁ బ్రవేశించి తనిఁ. 97

సీ. ముంగొంగు బంగారు చెంగావి యటులుండ జిలుఁగుపైఁటాణి దువ్వలువ గట్టి
సంపెంగలటులుండ జాజిక్రొవ్విరిదండ మెండుగాఁ గీల్జడనిండఁ జుట్టి
కుంకుమపంకంబు పొంకంబుగానుండ గబ్బిగుబ్బల మంచిగంధమలఁది
కళుకు ప్రాఁగెంపుచెక్కడపుసొమ్ములటుండఁ జెలిమిత్తియంపు సొమ్ములు ధరించి

తే. సొగసుమీఱఁగ వెన్నెల సోగయంచుఁ
గాంచువారలు భ్రమయ శృంగార మెనయఁ
బండువెన్నెల నొకయింత భయములేక
రాత్ర వెలువడె గోపికానాథుకడకు. 98

ఉ. తోరపుగుబ్బజక్కవలతో వలతోడన నీలజాలముల్
తూఁటెడివేణిఁజాక చకితోచకితోరు మృగంబులం బొదల్
దూఱఁగఁజేయుచూపరపితో రహితోర్జితగంధకేతకీ
దూరముసేయువాసనలతో నలతోయజగంధి వచ్చుచున్. 99

తే. పొద్దుముద్దలకూఁతురియొద్దితోఁటఁ, గన్నెమావులక్రీనీడఁ గలువరాచ
చిలువతాతిన్నెపై జాజిశయ్యమీఁద, గోపకాంతాసహస్రము ల్గాల్వసేయ.

ఉ. ఒక్కతెనుబ్బసై నొరగి యొక్కతెయూరుల నంఘ్రి సాచి వే
ఱొక్కతె వీడెమీయ మఱియొక్కతెవీవన వీవ బత్తితో
నొక్కతె సైటఁజెక్కు చెమరొత్తఁగ లీలరతాంతకాంతుఁడై
దొక్కెడు కృష్ణు దూరమునఁ జూచి గిఱుక్కున రాథమర్దుచున్. 101

సీ. సిండారుపండువెన్నెల కాకరోర్వక యెలమావినీడల నిలిచినిలిచి
కలకలపల్కు చిల్కలపల్కు వినలేక చెవులనంగుళములు చేర్చిచేర్చి
చల్లనితెమ్మెర లైనఁగాఁజాలక జిలుఁగుంబయ్యదచాటు చేసిచేసి
హృదయంబు భేదించు మవనాశుగములకుఁ దప్పించుకొనలేక తలఁకితలఁకి

తే. ధవవియోగదవాగ్ని చే దాళలేము, సాహసము పడ్డుఁబంట సహజముగను
గంజపనలోలయగుచుఁ దక్కంజలపన,చూతవనమండలాగ్రంబుఁజొచునపుడు.

క. అమ్మమ్మ తెగువ యేటికి, నమ్మతి నీవిభుఁడువచ్చుఁ జయ్యననునుచుం
గొమ్మపయినుండి కొమ్మ క,మ్మున నొకచిల్కవార్లఁ బ్రమదముమీఱన్. 108

క. చిలుకా పఱిమము నాపై, గలిగెనె నీకైన ననుచుఁ గరమునను నుతె
క్కలు దువ్వుచు నొక్కపూఁబొన, జలజాక్షుని దూఱుకొనుచు సతియున్నంతన్.

సీ. అదియెవ్వరే రాథ యూఁగదా యిందేల వచ్చెనో హరిబిల్వ వచ్చెనేమొ
యీవేళ నొంటిగా నింతదూరమువచ్చునా యశోదాదేవి యంపఁబోలుఁ
గాదుగాయిదియేమొ కలదుపో దోసమే యటువంటి నుందురా యంబుజాక్షి
యొక్కఁడి దోసమె యెవ్వతె వలవదె వనజనాభుని చక్కఁదనము గనిన

తే. ననుచుఁ జెలులాడఁ జూచి యిట్లూఁడనేల, పిలువవచ్చుట నిక్కంబు తెలిసివత్తు
మీర లిటునిల్వుఁడని నిల్పి శౌరివెడలి, యల్లవూఁబొద కడఁబొంచి యాలకింప.

తే. చిలుక శ్రీకృష్ణదేవుండు చిన్ననాఁట, నుంచినాపయిఁ గడుంప్రేమ నుంచిదినము
చెలఁగి యెన్నైన జేష్టలు సేయునకట, యేలలేదా యెనొక్కొక్కయాహళినేఁడు.

సీ. వెనుకపాటునవచ్చి వెడఁదకన్నులు మూయఁ జెలిపేరు చెప్పిన జెలఁగినవ్వ
చెలులెవ్వరైన వచ్చెనరు పోపొమ్మన్నఁ బదుకయిమ్మనికొంగు పట్టితివియు
నలతోఁటలోన నన్నలయించి కొనిపోయి విడువక నగుచు సీవిక సడల్పు
నెడరైనతావున నెదురైన నన్నాఁగిపోనీక వాలెఱ్ఱనైనాను

తే. సిగ్గుప్రతిబంధమై యంత సేయనాదు, కోర్కెయీడేఱదయ్యెనీ కూర్మియెంత
యరసియుండ్రు యశోదాదు లైనవారు, నెనరుకలిగిని గనిపించుకొనరుగాని.

ఉ. ఒకనాఁడొంటిగఁ గేళికాగృహములో నుండంగ శ్రీకృష్ణుఁడే
టికొ నేఁబోయితిఁ బోయినం జెఱుఁగుఁబట్టెం బట్టినం గొంగుదీ

యకురావచ్చెద రెవ్వరైనని మల్లాడంగ నావేళనే
లలో యే తెంచి యశోదచూచి చనె నుల్లాసంబు సంధిల్లఁగన్. 108

క. అదిమొదలుగ ముదమున నా, సుదతీమణి నామొగంబు చూచిననగుఁదా
నిదియేలనినను నేమో, పెదవిగదలనీక తెలుపుఁ బ్రియసఖతోడన్. 109

సీ. హరిఁ జేరవచ్చుచో నట్టె నేఁజూచిన బడఁతులఁగనుగీటి కడకుఁబోవు
నందుఁడదేమన్న నవ్వుచు మీకేల పొమ్మంచు నొకవేళఁ బులిమిపుచ్చు
నొంటిగా నున్నచో నొకలేనిపనిచెప్పి కమలలోచనుని చెంగటికిఁ బంపు
వనితసీఁ చేఁగాని వల్లఁడు మాకృష్ణుఁ డనినన్నుఁ బనుపు భోజనమువెట్ట

తే. గంధమైనను విరులైనఁ గానివిడియ, మైనఁబండైననాచేతఁ గానివేఁ
యొకరిచేనంప దేనెంత యొడ్డికొనినఁ, బ్రేమవేడు యశోదయదే మొయెఱుఁగ.

ఉ. నవ్వుచు మాయశోద యొకనాఁడు విలాసిని యాగృహంబులోఁ
బువ్వులు దెమ్మటన్న నటఁబోయెడిచో హరి గుబ్బలంటరా
నివ్వలికేఁగుదెంచిన నదే విరు లేవియనఁ యశోద నేఁ
బువ్వులుగాన నందనిన బోటులు హాస్యము సేసిరయ్యెడన్. 111

చ. హరియొకమాపునఁ జలకమై కురులార్పఁగ నీనిజాళువా
సురటి యొసంగి చేతికి యశోద చనెం దమి నేను వీవ బం
గరునునుజెక్కులం జెమట గ్రమ్ముట సాత్త్వికమా యెటోంగి యో
గురుకుచ సీఁకనిశ్వసరిలోమ్మసె శౌరి దరస్మితంబుగన్. 112

చ. తిలకము దిద్దుచున్న సుదతిన్నగఁ దిన్నఁగ నీవుదిద్దుమా
తిలకిని యమ్ముకుందునకు దిద్దెడిచోభుజమూలకాంతి క
న్గొలఁకులఁ జూడ నే నెఱఁగి గొబ్బునఁ గేలటు పంపఁ దోడితో
య్యలు లదియేమటంద్రు వశమా వినుతింపఁగ వ్రీడమున్నుచున్. 113

ఉ. హరితో నేనొకవేళ నొంటిమయి మాటాడఁగ నీశాకృశో
దరి తాన త్తడీ బొంచిపొంచి కన నంతఁ శౌరిహా మ్మన్న చో
నగురు న్నేనటు చిన్న దానిపయి నేలా యింతకోపంబనఁ
దరహాసంబున నెంతలేదను జగన్నాథుండు నాపైఁ దమిన్. 114

ఉ. ప్రేమము నిచ్చ నిట్లు వలపించి ననుంగికరించి యిప్పుడీ
భామలతోడఁ గూడుకొని భాపములో నను నెంచఁడీవిధం
బేమనిచూచుదాన నిఁక నవ్వ రెఱుంగుదు రి యధర్మమా
కామునఁ డెఱుంగుఁగాని చిలుకా కలకాలము తన్నెనమ్మితిన్. 115

కి. అని మంచిది రాపలెఁ గద, యనికోపము మీఱఁ నేమొ యనఁబూనినచో
నిను నమ్మినాఁడ రాధా, యని హరి కొఁగిటనుజేర్చ నది గని యలుకన్. 116

తే. పెనఁగి విడిపించు కొనుచు నబ్జసరుహాక్షి
మంచివాఁడవు పొమ్మంచు మాఱుమొగము
సేసికొనియుండ నేమిచేసితినిసేర
మేలనే యల్క యనుచు గోపాలవిభుఁడు. 117

సీ. బారికిన్నెరకాయ బటువుగుబ్బలుమీఁద గోరుంచసీయవే కీరవాణి
తళుకుబంగారు నిద్దాచెక్కుటద్దాలు ముద్దాడనీయవే ముద్దుగుమ్మ
కండచక్కెర పానకము గుల్కు కెమ్మోవి గంటిసేయఁగనీవె కలువకంటి
తొలుకాఱు మెఱుగుతోఁ దులదూఁగునెమ్మేను గౌఁగిలింపఁగనీవె కమలవదన

తే. పైఁటచాటేల చేసెదే పద్మగంధి, మోము ద్రిప్పెదవేలనే మోహనాంగి
సారెజంకించె దేటికే సారసాక్షి, యేల మేనోసరించెదే యిగురుఁబోణి. 118

క. నాళీకశరుఁడు సుమనో, నాళీకము నేయఁ దాళ నఁచంద్రకళా
ఫాలా బాలా యీలా, గేలా చాలా నలంచ కీక నేలఁగదే. 119

క. అనివేఁడుచు నేరంబిది, యనిమోపక యలుగ నేమి యనియెద నేఁడే
చనియెద నని యివలికిరా, వనితామణి పిలువ కేలవచ్చితి వనినన్. 120

చ. వనజదళాక్షి యెచ్చటికి వచ్చితి పిల్వక బ్రొద్దువోక యే
వనమునఁ బాటపాడినను వల్లవ కామిను లెల్లవచ్చిరిం
తనుచునుఁ జేర నీవునను దారున గన్గొని వారిఁబాసి క్ర
న్నన నిటువచ్చితిం గలదె నాయెడనేర మొకింత యేనియున్. 121

తే. అనినఁ జిలుకయుఁ గలికి నీవపుడు చూచి
మగుడు సాహసమెఱిఁగి నీమగఁడు వేగ
నన్నుఁగనుగీటఁబచ్చి తృణంబులోన
నీలెగువ మాన్పనేయనఁ గృష్ణుఁడపుడు. 122

తే. కాక నామీఁద నేరంబు గలిగెనేని, యిదిగో నామేను నీవేణి యిదిగొవలయుఁ
లీల దండించు మంచు గోపాలవిభుఁడు, గీలుజడఁ గేలు కంటీయ బాలనగియె. 124

వ. అంత. 125

ఉ. వెన్నుఁడు సంతసించి మనవేడ్కకు వెన్నెల లెస్సగాఁగఁ గ్రే
గన్నుల చిన్ననవ్వు దొలఁకం దిలకించుచు నిగ్గులాడు న
క్కన్నియ ద్రాక్ష చప్పరము కమ్మని శయ్యకుదార్చియంక సీ
మన్నెలకొల్పి ముంగురు లమర్చుచుఁ జెక్కిలిముద్దులాడుచున్. 125

తే. మోవి తనకీచ్చి కనుఁగవ మూసికొనిన, బాళిమీఱంగ దేనియ గ్రోలిబాల
సొగసుకాఁడింత యఱకంటఁ జూచెనేని, మానుమరలంగమోఁచిన నానఁబూను.

ఉ. చక్కెరమోవి యానినను జన్నులఁగ్రొన్నెల వంక లుంచినం
జెక్కులుమించ నొల్లమి నటించుఁ బెనంగును నింతకాని యా

చక్కనిసామి లోఁదొడల చక్కిఁ జుఱుక్కున గోటనొక్కినం
జొక్కిమిటారి సొమ్మసిలుఁ జూపు కరంగుట సాటి చెప్పఁగన్. 127

చ. పలపులు రేచి గోలయని పల్లఱుఁ డల్లనఁ గేలిసల్పుచో
మెలఁతుక నిబ్బరంపు తమిమించుగఁ జేతులుద్రిప్పికొంచు న
చ్చెలువుని మంచవేగము హసించుచు వెఱ్ఱిజఱుచెం గరాగ్రసం
కలితసువర్ణకంకణము ఘల్లన ఘల్లనఁ గల్లనన్. 128

మ. గళనాకంబులు దత్తఱించుచును సీతాక్కంబు రెట్టింపఁ జె
క్కులలై స్వేదము గ్రమ్మ సొమ్మసిలి తళ్కుఁ మేను వాల్గన్ను ద
మ్ములుసోల మృదులోరువు ల్వెనఁచుచుం బూఁబోణి గీనోక్తులం
జెలువున్వేఁడ రతాంతమంత సడలెఁ శ్రీకృష్ణుఁడుఁ వేడుకన్. 129

ఉ. సురతాంతంబున తాంతయై తరుణి మించు ల్గుల్కుశ్రోణి స్నిజాం
బర మొక్కించుక వైచి యొత్తిగిలఁ బ్రేమంగృష్ణుఁ డొయ్యారిబం
గరుచెక్కు ల్దనచేలచేఁ దుడిచి సింగారంబు గావించి క
ప్పురపుఁ వీడె మొసంగె నంత నలరెం బూఁబోణి విశ్రాంతయై. 130

వ. అంత. 131

మ. తిలిరుఁ మోవిని గద్దులేదనెడు నిద్దాకొంపుచిన్నారి చ
న్నులపై సన్నపుఁ జన్నెలల్వెలయ వెన్నుండిచ్చు కైదండతోఁ
గలకంఠీతిలకంబు వెల్వెడలి రాఁగాఁ బల్లపై యామునా
నిలముఁ మెల్లనవచ్చెఁ జెంగలువపూనెత్తావి పైఁజల్లుచున్. 132

తే. అంతఁ గృష్ణుఁడు రాధాలతాంగిఁజూచి,కంటె యుత్పలపత్ర సంక్రాంత మగుచు
నీనితంబంబునఁ జెలి మించె నీరజాక్షి, యనుచు యామునసైకతంబున వసించి. 133

సీ. ఒప్పుగావిరులతో నొరగొప్ప ఘటియించి బటువుమొత్యాలపాపట యమర్చి
తావిపన్నీటిచేఁ దడియొత్తి మోమున సొగసుగాఁ గపురంపు చుక్కఁదీర్చి
చిరుగోటితాఁకులఁ జమచిమల్లోనుచెంప సంది కుంకుమగంధ మందపఱిచి
చెక్కులమకరిక ల్చిత్రించి పాలిండ్లఁ జెదరినహారము ల్చిక్కఁ దీర్చి

తే. కటినిబురుసా చెఱగుచీరఁగట్టనిచ్చి, సొంపులమీఱు నెగాదిగఁ జూచి ప్రేమ
గడలుకొన శౌరి నిలుపునఁ గొఁగిలించి, మోహనాంగిని జెక్కిలిముద్దుగొనుచు.

తే. చిలుకతో నన్నుదూరుచుఁ జెలుప వెనుక, నలిగి యేమని గడఁగితి వనిననేమి
లేదనియె రాధయెటువలెఁ గాదు తెలుపుమనుచు కృష్ణుఁడువేఁడసిగ్గునలతాంగి.

ఉ. వచ్చినయప్ప డేనసుచు వాకొని గ్రుక్కఁగ చాన యేటికో
మచ్చికదెల్పుమంచు హరి మాటికి వేడిన సిన్నిబాహులం
జెచ్చెర బట్టి క్రిందుపడఁ జేసిమనం బణఁగింతు గట్టిగా
దచ్చెనసైనఁగంతునకుఁ దప్పుదునంచుఁ బ్రతిజ్ఞపూనితిన్. 136

మ. అనినఁ రాధహాసింప యింత యలుకా యూరార నామీఁదనై
ననుఁ సీకోపము తీర్చుకొ మ్మటులనైనఁ సీదుకోపంబు దీ
ర్పనె భావింతు నటంచు వేడుకొనుచుఁ రాధావధూరత్న మో
హనపుంభావకళావిలాసముల నబ్జాక్షుండు హర్షింపఁగన్. 187

క. ఆరాధాధరమధురసు, ధారసరాధాదర్పితస్వాంతమునఁ
గూరిమి రమణుఁడు చముఁగిమిఁ, జేరిమి నేరమిగ నచటిచెలియలు కలఁగన్.

మ. ఇదిగో వచ్చెద నంచుఁబోయి యిదియేమీ రాఁడు కృష్ణుండు రా
గదరే చూతమటంచు నంగనలు రంగద్రత్న మంజీరము
ల్లదలం గుబ్బల పయ్యెదల్పొదల సింగారంపుఁ గీల్గొప్పలం
బొదలం దుమ్మెదలెల్లఁ బూఁబొదలనెమ్మిం బల్మరుం జూచుచున్. 189

చ. ఒకపొదరింటిలో నలీమ మొక్కటిగాంచి యిదేమి చెల్లనా
యకుఁడు విశేషబంధముల నంగనఁ గూడినపొల్పు దెల్ప రే
వికసితజాతిశయ్య కదువేడుకమీఱఁగ రాధఁగూడియే
డకొనఁచన నోపు నింక నకటా శకటారిని నమ్మవచ్చునే. 140

సీ. గట్టిగాఁగీల్పఁడఁ గట్టివేయక మున్నె మోసపోతిమి గదా ముగుదలార
గ్రుచ్చి కౌగిటఁజేర్చు కొని విడువకయుండ నేరమైతిమి గదా నెలఁతలార
మనచేలచెఱఁగుతనిచేల ముడిగొల్వఁ దెలియమైతిమి గదా చెలువలార
యొకతెపై నొకతె మానకగూడి యలయింప నేరమైతిమి గదా నెలఁతలార

తే. యెన్న రెఱుఁగుదు రింతలో నిన్నివగలు
నేయుటలు దక్కి. గాయని చెలఁగిగుంటి
మెంత కృష్ణుని వెతకెద మింతనుచు
వెతల మతితల్లడిల్లి యీ ప్రేతలెల్ల. 141

సీ. లత పెనంగొను తమాలముఁజేరి యదెరాధికాకృష్ణు లని చేరి కనుచుఁ గనుచు
శారికకృష్ణకృష్ణ యటన్న నచె కాంత శారిఁదిచ్చె నటంచుఁ జనుచుఁజనుచుఁ
జాటున బర్హిపింఛముఁజూచి చెలికొప్పహరియూనుపింఛమో యనుచుననుచుఁ
కలరవంబులు వల్క లలనామనోహర ఘనగళధ్వనియంచు వినుచువినుచుఁ

తే. దరువుఁదరువును బొదఁబొదఁదెరువుదెరువు
సైకతముసైకతమ్మును సారెసారె
యరసియరసి వ్రజాంగన లందునందు
మఱియుమఱియును వెదుకుచు మమత మెఱయ. 142

సీ. నెమిలిపించెమువాఁడు నెఱిమించుసరిమించుగరమించుకాంచనాంబరమువాఁడు
వేణునాదమువాఁడు వినుఁగెంపు నునుఁగెంపు గనుపింపు కౌస్తుభకాంతివాఁడు

మొగులుచాయలవాఁడుమురిపెంపుఁగరిపెంపుమఱిపింపుగతివిభ్రమములవాఁడు
వెడఁదకన్నులవాఁడు విరిపువ్వుసరిమ్రొవ్వు చిఱునవ్వు కెమ్మోవిఁ జిలుకువాఁడు

తే. సారఘనసారచందనచర్చవాఁడు, కాంతలికాంతమౌళిభాగంబువాఁడు
మారసుకుమారసౌందర్యమహిమవాఁడు, మాధవుఁడువచ్చెఁ గానరే మల్లెలార.

వ. అని మఱియు నగంబుల ఖగంబుల మృగంబుల నడుగుచు నడుగుచుఁ జూచు
క్కను వెన్నెలబయిళ్ల నల్లభాయల్లకభరంబునం దల్లడిల్లుచు హల్లకీభల్లకృపా
ణులకు లోఁగి వల్లనపల్లవపాణు లల్లనల్లనం జనిచని. 144

క. కందళిదింవీవరని, ష్యందితమకరందబిందు సందోహపరి
స్పందామందానందా,ళిందమిళిందవ్రజం గళింగజఁ గనుచున్. 145

మ. యమునా నాయము నాకుఁ గాదనక పద్మాక్షుండు మన్మీఁదనాం
తమునక స్వాంతమునం దొకింత దయయైనఁ లేక యీ డించి న
ప్రమదుండై ప్రమదంబుతో నరిగెఁ జూపఁ లేవుగాఁ దద్వియో
గమునఁ భంగమునందె మాధవుతు లనం బ్రోషి రూపింగనన్. 146

తే. భూరికాఠిన్యమతుక్చంబులను బోలి, యనినిబుట్టంగ నట్టి దోషాప్తిచలన
నబ్జచక్రాంగకరసంగ మభిలషించి, నగచెదరు మీరు నిటచక్రవాకులార. 147

క. అనుచుఁ వెదకుచుఁ జనుచో, వనజాప్త సుతానితంబ వైఖరి బటువై
నునుఁదెలివెన్నెల చెలువుం, బనరిన యొక విపులపులినతలమధ్యమునన్. 148

సీ. విరవాదిసరులతో వెడఁజాజులిగతోడఁ గమ్మకస్తురితిలకంబుతోడ
మోవిపైఁదిలకించు మొలకనవ్వులతోడఁ గలితనాసామౌక్తికంబుతోడఁ
గండమండలచలత్కుండలంబులతోడ రమణీయతారహారములతోడ
ఘనకటీతటబద్ధకనకాంబరముతోడ నవరత్నమయభూషణములతోడ

తే. నిఖలభువనైకమోహనినిరుపమాన, మానితాకార రేఖాసమగ్రగరిమ
నమరు మన్మథమన్మథుఁ డైనకృష్ణుఁ, డంబుజాక్షుల మ్రోలఁ బ్రత్యక్షమయ్యె.

వ. అప్పుడు. 150

ఉ. చక్కనివాని బోధనిధిసాధుతపోధనచిత్తవృత్తికిం
జిక్కనివానిఁ బ్రహ్మశశిశేఖరముఖ్యుల కైన దుష్ప్రభం
చెక్కనివాని సంతతసమేధికభక్తికి కాని యేటికిం
జొక్కనివాని మానధనచోరుని శౌరిని జూచి కామినుల్. 151

క. మనమానధనము దొంగిలి, చనుచోఁ ద ద్దోహమునను జరణంబులురా
కనిలిచె విడిగోఁగృష్ణుం, డని యవ్విభుఁ జేర నేఁగి యంగనలెల్లన్. 152

సీ. ఏకుందరదనరా యీకమ్మకెమ్మోవిచిగురాకు నజ్జు నజ్జుగను గఱచె
నేగుబ్బలాఁడిరా యీవెడందయురంబు గ్రుచ్చుచో గుబ్బలగుమ్మికమ్మె

నేపద్మ పాణిరా యీ తేటముద్దుచెక్కుల నెత్తురులుగ్రమ్మ గోరఁజిరె
నేనీలవేణిరా యీతళ్కుమేనంట ఘనవేణిచే వ్రేసె గందువార
తే. నట్టిజగదంటకే గాని యనఁగి పెనఁగి
యుండుదువేనీవు మాబోంట్లయొద్దఁ జేరి
యనుచు నెకసక్కియములాడువనజముఖులఁ
గాంచి నవ్వుచు గోపికా కాంతుఁ డనియె. 153

చ. నెలఁతుకలార మిమ్మిచట నిల్పి యటం జనుదేర రాధ చె
య్వలనెలయించి తావకవియోగము తెల్పిన నల్గిపోయె నా
మెలఁతుకఁ గూర్చుకోక మనమేవిహరించిన రట్టువుట్టునా
వెలఁదులుమంచిదంచు హరివెంటను రాధనుజేరి నంటునన్. 154

సీ. ననవిల్తుగరడిసాధనకట్టుకంబంబు శుకవాణి ప్రాణనాయకునిమేను
కమలసాయకుపానకపుఁజలివెందర యిగురుఁబోణిరో గవితేశుమోవి
మకర కేతనుసిధర్మంపుగొనూరంబు జలజాక్షి విభునివక్షఃస్థలంబు
వలరాజుసెండ్లిబువ్వపువిందు సంపూర్ణచంద్రాస్య కృష్ణుని జవ్వనంబు
తే. కలికి యటుగాన మనము నాటలకుఁ బెనఁగి, దప్పిదీరంగఁ గ్రోలి భేదంబులెల్ల
ఐదలఁ బరిహించి యనుభవింపుదము గాక, యలుగనేటికి ననరాధ చెలఁగెనంత.

మ. హరిమధ్యాద్వయమధ్యపీథి హరిమధ్యా శౌరిమధ్యంబునఁ
హరిమధ్యామణి గల్లుమండలము మధ్యంబొంది యానంది యై
మురళీనాద మొనర్చే గృష్ణుఁడు జగన్మోహైకశృంగారభా
స్వరత స్ఫూర్తిని యచ్చర ల్నాగయ రాసక్రీడయం దంతటన్. 156

సీ. అలసటమీఱి నొయ్యారంబుగాఁ గేల దుఱుముసఁ దుటిమినవిరులురాల
వలసివల్లములుగా వలిగుబ్బచన్నులఁ గదియించు సరిగెపయ్యెదలు జాఱ
నొకవిలాసముగాఁగఁ జికిలి గోరులమీటు చెక్కుల జవ్వాది చెమటదోరుగ
బడలికపాడని పై పైనూర్చునూర్పుల కమ్మకస్తూరితావి ఘమ్మనంగ
తే. నల్లనల్లన నిడుపాదపల్లవముల, ఘల్లుఘల్లున కీలందెకవలు మొరయఁ
జెలువుకై దండగైకొనిచెలువు మెఱయ, నంబుజాతులుయమునాతటంబుదోరయ.

చ. అతివలవక్త్రము ల్వికసితాబ్జములంచును జేర షట్పద
ప్రతతులచేర నిమ్ము మధుపానమునన్ని శియా యెఱుంగ వ
ద్భుతనిధి గాదె వారి కుచము ల్దమజో ల్లనుభ్రాంతి నెంతయుఁ
హితమతిఁ జేరు కోకముల కేమి వివేకము లేక పోయెనే. 158

వ. అయ్యవసరంబున. 159

మ. సరిగెమెఱుంగు బంగరపుఁ జందురకావిపటంబు యీడ్చి బి
త్తరముగఁ జల్వపాఁడలు దాల్చి బయల్వడుగుబ్బజక్కవ

ల్లరములఁ గప్పుకొంచుఁ గతుకంబునఁ దోయముఁ జొచ్చి రయ్యెడం
దెఱుకువతో మిటారు లొఱిసిన మారుకటారులో యనన్. 160

తే. మదవతుల మర్ల్లకొనఁజేయు మదను మెచ్చి
ముదముతో దోఁ పొసంగిన మురుపుదోఁపఁ
దాళిగోణంబుగట్టి గోపాలమౌళి
చెలులతోఁగూడి జలకేళి సలుపునపుడు. 161

రగడ. అదిగొఁజూచితె కృష్ణ యరవిందకోశంబు
సుదతి యానౌను షణ్మోజప్రకాశంబు
అవులేర యివిగంటె యలరారె విరిగల్వ
లవియె నీకన్నులకుననుఁగుఁజుట్టలు చెల్వ
పిలుకుఁబేడిసమీఁ చిత్తరంబులు గంటె
నెలఁతబెళ్కుఁగాఁబాచె నీదుచూపులకంటె
ఎడలేదు నిదురించె నిది చిన్నరాయంచ
నడికీయున్నది నీదు నడకూరకాయించ
మెండయ్యెనౌర తుమ్మెదల ఝుంకారంబు
దండిమన్మథునికోదండటంకారంబు
కడలేనివెతలచేఁ గందెగాఁ గోకంబు
పడఁతిఁగానకయున్నఁ బాయునేశోకంబు
సుడిలోనఁ గేలేల చొన్నెదవు గోపాల
బెడఁగొల్చులీలలఁ జెంపొందు నోబాల
కలువపూవులవ్రేయఁగాఁ గంటె నామేను
తలిరాకుఁబోఁడి మెత్తనిదాన వౌనౌను
పూనినను గొంచానఁ బోను పోపో చాలు
కాననామదియేటి కనిపించు నీమేలు
లోతైనవెఱుతు లోలోపలికిఁ దీయకుము
నాతోనె యీవగలు ననువింతసేయకుము
తలరోరి నీచోర తననులేటికిఁగూడుఁ
తొలువల్కులకుఁ గదా దూతెదపుననునేఁడు
తలచూప నెందుఁ బోఁదరము నీకేవేళ
కలికి నీచనుగొండకడనుందు నీవేళ
పూనుకొని మోరతోపునఁ బోన బోనీను
నేను నీకటిభూమి నిల్తు నేడకుఁబోను

క్రొన్నెన్నడిసీఁ జేతి గోరఁబిరఁగరాకు
నవ్వెదను నీమేన నాటంతు నా పోకు
వేఁడెదవు కోపంబు వీడితిని మన్నించి
మూఁడులోకంబు లిమ్ముల నేలనాఁపించి
తావికొనుకుమశోణిత హ్రదము చేసితివి
కావునను నేఁగట్టుగనిమేల వీసితివి
వనములో విహరించు వాంఛపుట్టెనా నీకు
నినసూతిపైఁ బ్రేమ నెనచ్చ నట్లనె పోకు
బలశాలి వౌదు పైపై నీళ్లు చల్లకుము
చెలియ నీయధరమధుసేవ లిమ్మలికుము
మగవాండ్రనింతగా మరులుకొల్పితివౌర
వగలాఁడి నేజక్కవలుపఁ గట్టఁగనేర
కలికిచెయ్యుల నెన్ని గతుల మించెదో యింక
వెలఁది ధర్మపుతోవ విహరింతు నీకింక. 162

వ. అని పెక్కుతెఱంగుల మర్మగర్భితంబులయి శర్మదంబులగు నర్మోక్తులు వెల
యంగఁ గర్మసాక్షిహర్మ్యనందననిర్మలోర్మికలఁ దేలి కుసుమధర్మధర్మసధర్మ
భ్రూవిలాసపటుభర్మపటునితోడం దటము సేరి యంతట. 163

మ. బురుసాసీరలు గట్టి జంటఱవికల్పొంకించి సంపంగిక్రొ
వ్విరిదండ ల్నెఱిగొప్పలం దుఱిమి తావిస్తించు గంధంబుఁ గ
స్తురియుఁ గోవజవాది కుంకుమము మెచ్చుల్గుల్కఁగాఁ బూసిక
ప్పురపుఁ నాళులుదీర్చి సొమ్ములిడి యంభోజాతపత్రేక్షణల్. 164

సీ. చికిలిసేయించిన చిగురుఖండాబోదుకన్నె గేదంగిచేకత్తు లనఁగఁ
గందర్పుఁ డాడించు కుందనాటకమునఁబొల్చు కుందనపుకీల్బొమ్మ లనఁగఁ
జిలుక తేఁదోర శృంగారవనమున మెలఁగెడికస్తూరిమెకము లనఁగ
రతిరాజుమణిపంజరమువాసి తమయిచ్చఁ జెలఁగెడు ముద్దురాచిలుక లనఁగఁ
తే. గొలను వెలువడు రాయంచకొదమ లనఁగ
మేఘములఁబాయు క్రొక్కాఱు మెఱుఁగు లనఁగఁ
బూర్ణిమాచంద్రకళలనఁ బుష్పవాటిఁ
వెలసి రభినవశృంగారకలనమునను. 165

ఉ. ఒక్కతె పూలుచుట్ట మఱియొక్కతె గంధమలంద ముందె వే
ఱొక్కతె మిన్న సొమ్ములిడ నొక్కతె రంగరుసాల్వ గట్టఁగాఁ
జక్కెరవిల్తుకన్న నెఱచక్కదనంబుల జాణరాయఁ డ
మ్మక్క యనంగఁజాలిన యొయారమునం దగె నట్టివేళలన్. 166

సీ. స్వామి పరాకు చ్చెఱిగించుఁ గొంతయు పంకజాక్షులు బరాబరులు సేయఁ
గీలుకంకణముల కీలెత్తి కొందలు మోహనాంగులు కొల్వు మ్రొక్కులీడఁగఁ
దంబుఱమీఁటి కొందలు కుంచరదనలు తనమీఁదిపదములు వినికిసేయ
ఘనగోపికామానధనహారి యనుచుఁ గొంతయు చెలుల్బిరుదపద్యములు చదువఁ

తే. గొమలుకొంతయు దగ నూడిగములు సేయ, భవ్యమౌనసైకతభద్రపీఠి
రాధనంకంబునుంచి రా రాజసమునఁ, బెద్దకొలువుండె గోపాలపురపాణ్.167

మ. తొడసైనుంచిన రాధికామణియు నెంతోవేడ్కతోఁ గప్రపుక్
మడుపుల్పల్లొనకొక్కి తానొసఁగఁ బల్మాఱున్వీలాసంబు గ
న్పడఁగానందదుచు మోవినొక్కుచును చైచైఁబొంగు పాలిండ్లఁ గే
లిడుచుం జెక్కిలి ముద్దుగొంచు నలరెం గృష్ణుండు లీలాగతిన్. 168

సీ. తరలాక్షియొకతె చేసుగటినడ్డము సేసి బోటినొక్కతె కన్ను గీటికొనియె
సిగ్గులే యేమి చూచెదమంచు నొకలేమ భామనొక్కలెను జేవట్టిదిగిచె
నుదతియొక్కతె యట్టెచూచిజంకెన బొమ్మముడితోనుచుక్కని మోముత్రిప్పి
నెఱుఁగవా యిందురాయిఁకనంచు నొకకిల్కి చిలుకపై నిడియట్టె కేలయసాఁగ

తే. మఱియుఁ దగునీరసంబున మునువలెల్ల, గుసగుసలఁబోవవారల గోర్కినెఱిఁగి
యందఱుకు నన్ని రూపులనతులగతుల, రతులనలయించె గోపికారమణుఁడవుడు.

చ. పలిచనుగుబ్బలూఁతగొని వాతెఱిగ్రోలుచు నెత్తి కౌఁగిటఁ
మెలఁపుచుఁ గొంతసేపు తమిమించఁగఁ గేళిఘటించి తెచ్చుకో
లలయిక నూరకున్న జలజాక్షునిచిత్త మెఱింగి గోపికల్
చెలఁగుచుఁ దాము పైకొనిరి చెల్వుఁడ చిక్కితి వంచు నవ్వుచున్. 170

సీ. కలగళధ్వనులతో ఖగకులంబులు మ్రోసెఁ గ్రమ్ము నిట్టూర్పుతో గాడ్పువిసరెఁ
దెగుముత్తెసరులతోఁ దెరలెఁ దారావళి చెమరుముంగురులతో మెఱయఁదేంట్లు
కులుకుగుబ్బలతోడఁ జెలరేఁగె జక్కఁ లీవివేనలితోడ వీడెఁదమము
నెమ్మోముచెమటతోఁ గ్రమ్మెఁదమ్మినిఁ జేనెపొగయుగన్నులతోడఁ దోగలమునిఁగె

తే. నింకమీమీగృహంబులకేఁగవలదె, యనుచు రత్యంతమున గృష్ణుఁడాదరమునఁ
బలికినను విన్నవా గోపికలముఖాబ్జ, తల్లజంబులతోఁ దూర్పు తెల్లనయ్యె 171

తే. అంత వారల మక్కునఁ నక్కుఁజేర్చి, యిందుముఖులార యీవేళ నిండ్లకేగుఁ
డటులనయ్యెడు రాత్రియందుననుచు, నమ్మికలొసంగి హరివంప నలినముఖులు.

తే. వెన్నుఁగనుఁగొని కనుఁగొనివిడిచిపోవ, లేక తమిమీఱఁగాఁ గౌఁగిలించికొనుచు
రేయి రమ్మని వేఁడుచువేయువగల, మఱులి రొకభంగి గోపికామానవతులు.

సీ. అంఘ్రులు ఘలుఘల్లుమనఁగఁగీలుఁడ్డి వైచినరత్నఖచితమంజీరములును
హొయలుగాఁ గొప్పల పయిపయిఁ జరుపుచో జాఱిన కమ్మగొజ్జంగివిరులు

త్వరఁగొన్ని దెచ్చిన దగఁగ్రుచ్చగాలేక యట్టివేసిన తారహారములును
ఘణిఘణిల్లనమ్రోయఁగా విసర్జించిన చిఱుగంట మొలనూలి సరిపెణలును

తే. మరలి త్రోవలఁగంచు విస్మయముతోడ, నాదునిలు వెళ్ళినంజాలు ననుచువెడలి
నట్టిరమణులురమణులేమండ్రియను భ,యముననిజగేహములుసేరి రవనినాథ.

తే. కొమిరె చందురుకావి రెక్కలులీల
నమరె నరుణోదయద్యుతు ల్కమలనాభు
రథమువలెఁ దోఁచె రవియంత రశ్మిగణము
లలమ ద్విజసంఘములకలకలము లెసఁగ. 175

మ. తళుకుంగన్నుల కెంపు కెంపు జిగినిద్దామోవిబల్ గెంపు చ
న్నులపై గ్రొన్నెల సొంపు సొంపుగనియఁ నోరెత్తఁగాఁజాలక
త్తలుమామ ల్మగలుఁ లతాంగుల యశోదావుత్రుఁ డెన్నేనిమా
యలుగావించెనో కాని కాక యిటు సేయంబూనునే దాసులన్. 176

వ. అంత శంఖజూట పృషధ్రానురకేశిహంతకుఁ డొకనాఁడు నారదుం డరుగుదెంచి
సత్కృతుండై యిట్లని నుతించె. 177

ఉ. శ్రీవసుదేవపుత్ర సరసీరుహనేత్ర సువర్ణనేత్ర బృం
దావనమిత్ర పుర్యహవినస్యద మిత్ర.....నం
భావితగోత్ర వేత్రపరిపాలిత గోత్రకరాంత గోత్రతా
రావగగోత్రకృష్ణ యదురాజశిఖామణి నిన్నుఁ గొల్చెదన్. 178

వ. అని ప్రశంసించి భావికార్యవృత్తాంతంబు చెలిపి చనె నంత జిఘాంసాకంసప్ర
హితుండై విప్రహితుండగు నక్రూరుడును రేపల్లెకు నరుగుదెంచి వల్లవీవల్లభు
పాదంబులకుఁ బ్రణమిల్లి యిట్లని నుతించె. 179

చ. జయజయకృష్ణకృష్ణ ఘనసన్నిభవిగ్రహ విగ్రహాత్మకా
జయజయ దేవదేవ జలజాతరవిక్రమవిక్రమస్పృహా
జయజయ శౌరిశౌరి వరసంవృత మార్గణ మార్గణప్రియా
జయజయచక్రి చక్రి వరసంభృత గోపకగోపకల్పనా. 180

వ. అని యక్రూరుం డభినందించిన నందనందనుఁ డానందించి నందయశోదాను
మతుండై రాధాదిగోపకుల నూఱడించి బలరామాక్రూరసమేతుండై మధురా
పురంబున కేఁగునెడ. 181

క. భువనవ్యాపకుఁ డగుమా, ధవుఁడప్పుడు చూపె భక్తతమునకు యమునా
భువనంబున మృదుతాజిత, భవితాళినీలమూర్తి ప్రత్యగ్రూర్తిన్. 182

క. అక్రూరుని వెంబడిగాఁ, జక్రాయుధుఁ డేఁగుదెంచి సహితాగ్రజుఁడై
చక్రాది నివిజగేహస,మక్రమ మణిధామమధుర మధురకు నంతన్. 183

సీ. వ్రజకునిఁగొట్టి వస్త్రములు గట్టకయున్న ధనకు లేదా యనే కనకపటము
వేస **సుదామా**ఁడొసంగు విరులు దాల్పకయున్న వజ్రకుండలిసిలేదె **వైజయంతి**
కుబ్జచేకలపంబు గొనకున్న నిందిరాకుచకుంభకస్తూరంబు కొదవె **తనకు**
నంధకారాతివి ల్లపహరింపకయున్న నరయమే ముసురాముఁ డనుచుఁదన్నుఁ
తే. గరివరదుఁడయ్యుఁ జెల్లునే కరిధిపఁ, భువనపతియయ్యుఁ జెల్లతోఁ బోరవలెనె
హరికిసిరియు వినోదంబు లయ్యెనేమొ, **యనుచుఁ**దోవచ్చునక్రూరుఁడనఁగశౌరి.
క. **చనువున** బలిమిం బగఁగ్గై, కొనఁదగుఁ గద **మేన**మామ కాతురి నిఁకఁ గం
సునిజంపి జయరమా క, న్యను వరియించెఁ **ముకుందుఁ** డందఱు మెచ్చన్. 185
క. ఆశింపఁడయ్యెఁగంస, శ్రీసర్వంబునకు నుగ్రసేనునిఁ బతిఁగాఁ
జేసెం బరమానందము, చేసెం దలిదండ్రులకును శ్రీహరియంతన్. 186
తే. గొల్లయిల్లాండ్ర మానంబుఁ గొల్లలాడి, నట్టికల్లరి బ్రహ్మచర్యంబుఁ బూనె
వెనుకటికెగాని యిటుసంటివిన్య లేదు, వెనుకనొకనాఁడు కుబ్జగూడినదె గాని.
క. గురుసుతునిఁ దెచ్చుకొఁ అకై, యరిగిన శంఖంబుదొరకె హరికింపద్దు
ప్కరకార్యకార్యఘటనము, దొరకిన సతీక్రియామూర్తితోఁదగె ననఁగన్. 188
వ. అంత. 889
సీ. నలువంకఁ దగుకాంచనముల పూమొగ్గలు ప్రజ్వల స్తంభదీపములుగాఁగఁ
బొన్న క్రొన్ననమ్మపువ్వాడిదెన్నెయడంబు మీఁదనదాడిమంబుగాఁగఁ
దళుకొందలిరుటాకుల గుంపు లందంద జఱుచుహరిద్రహస్తములు గాఁగఁ
గలకలకంఠికాకలకలనంబుల్లసిల్లనే రెడి పాట యనువుచాటఁ
తే. శ్రీమమీఁదంగ లతకూనపేరటాండ్రు, కొమరుక్రొవ్విరివెండిపల్లెములఁ దేఁగి
యలఁతిజిమ్మిలివాయన మందుకొనఁగఁ, బ్రభమబుతుయెయ్యెనలత్ప్ర్రాభవమున.
తే. అట్టివాసంతనేళ నుద్యానమునను,మక్కువఁజరించుచుమురారి యొక్కనాఁడు
చెలిమిమీఁదంగ నుద్ధవుఁ జేరఁబిలిచి, పలికెఁ గొమ్మోవిచిఱునవ్వ మొలకలెత్త.
ఉ. అక్కట నన్నుఁబాసి ఋణమైన సహింపఁగలేరు గోపిక
ల్చక్కెరబొమ్మ లేకరణి సైఁచిరో యిన్నిదినంబు లందు లో
మిక్కిలి రాధ యీయెడను మేనుభరించుట దుర్లభంబు నీ
వక్కడికేఁగి కృష్ణుఁ డిదెవచ్చె నటంచు వచింపు ముద్ధవా. 192
ఉ. అత్తల మామలక్ మగల నన్నలఁ దమ్ములఁ దల్లిదండ్రులం
జిత్తలదుద్దువెట్టుచును సేటికిమాటికి నన్నె చేరఁగా
వత్తురు మేలుకజ్జములు వంతుల కిత్తురు సిండుఁగోరిటం
గ్రుత్తురు మారుకేళికను గూడుచు మెత్తురు మత్తచిత్తలై. 193
శా. ఏ నక్రూరుని వెంట వచ్చునపు డట్టే నన్ను వీక్షించి నే
డైనన్నిల్వు మటంచుఁ గన్నుఁగొనలం బ్రార్థించినం గూడదం

టేనెమ్మోములు వంచి యుస్సురనుచు నేల్త్రాంబువర్షంబులన్
నానంజేసిరి వైటలచ్చెలులు మానన్ నేర్చునే యుద్ధవా. 194

ఉ. ఎన్నఁడుగారవింతు నొకొయేనిక నిచ్చటనుండివచ్చినం
గన్నెలు గొఁగిలించి ముఖకంజము లక్కునఁ జేర్చిమక్కునం
గన్నులబాష్పము ల్దారుగ గద్దపికోక్తుల నన్నుమూతినం
దిన్ననిమాటలం గలఁక దేర్చుచు నేడుక నోలలాడుచున్. 195

సీ. చొక్కమైయరగంటఁ జూడఁగానేర్చిన నప్పవస్త్రీలనీడనఁగవచ్చు
నడకువ తిన్నగా నడుగిడ నేర్చిన నాగకన్యల నీడనంగవచ్చు
నెలవంటిముద్దుమోములు గల్లెనేని గంధర్వసతుల నీడనంగవచ్చు
మెఱుఁగుఁదీఁగెలవంటి మేనులూనినను గిన్నరకాంతల నీడనంగవచ్చు

తే. నితరమానవకాంతల నీడనంగ, రాదు కల్లలుగాదు నీ మీఁదియాన
కంతుప్రతిసృష్టి యేమొ యీకంజముఖులు, బ్రహ్మసృష్టిసి గాన మాపాటివారి. 196

క. చుక్కలలోపల మిక్కిలి, చొక్కంబగుచంద్రరేఖ పోయగమున నా
చక్కెరబొమ్మల నించిన, చక్కఁదనంబునను రాధ సన్నుతికెక్కెన్. 197

సీ. సొలపుమీఱుగ నోరచూపులుచూచెనా వలరాచజాలరి వలలు వెనకు
మొలకనవ్వులు గుల్కు మొగమింత మెత్తెనా ఘనచకోరముల యాఁకండ్లునీరు
ముద్దుమాటాడి కెమ్మోవి గదల్చెనా కలకలధ్వనులఁగోయిలలు చేరు
నొయ్యారమునఁ జిల్లు పయ్యెదజార్చెనా కుంభిరాజములు పైకొనఁగడంగు

తే. నాచపలమీనలోచన నామృగాంక, వదన నాపల్లవోష్టి నామదగజేంద్ర
కుంభజృంభితవక్షోజకుంభ రాధ, నభినుతింపంగ శక్యమే యజునికైన. 198

తే. మగువ నెఱికప్పగొప్ప నమాసయనుచుఁ
బొలఁతినెమ్మోముఁ గన్గొని పుణ్యమనుచు
బ్రమసియుండుట సంతసపర్వమయ్యెఁ
గలదె యిటువంటి వింత లోఁబునందు. 199

తే. ఇంటివార లొకింతుక యెఱుఁగనీయ, రాదనుచు సంచరింతుము రాధనేను
నాభయము సంభ్రమముఁ జేయు నాసిపాన, కంబులోపలిమిరియపుఁజార మట్లు.

సీ. ఒకగుబ్బనాప్రక్క నొరయ మూఁపునఁగేలి నిడునుత్పలములసందడులయందు
జాతరలోనున్న సన్న సేయుచులేని పనులఁ బెట్టుకవచ్చు భవనమునకు
సంకేతమొనరించు సంధ్యవేళను దాని వెదకుచో టిదియంచు వేడ్కమీఱ
నడుఁరేయి నిద్రించు ననులేపి కొనిపోవు వేగ యామునతీరవిపినమునకుఁ

తే. బాటఁబాడిన నామీఁదఁ బాటఁబాడు, మించు పాలిండ్లయందు నేనించునట్టి
పచ్చిగోరులు పయ్యెదవిచ్చివిచ్చి, వెరిఁగిలేచిన గనురాధ వింతవగల. 201

మ. కలకంఠు ల్వలిగుబ్బజంట నెలవంకల్వోడ నేమేనియుం
బలుకన్నేరక రాధ నీల్గునమలుఁ బంతిఁ యశోదాంగనా
తిలకం బేమిటి మాట తాఁకినవి యింతే కేతకీకంటకం
బులు బొమ్మం చుదలింప నట్లయను నప్పూబోణి లేనవ్వునన్. 202

క. ఆనాఁటి వినోదములే, నైనంగలవైనవెన్న నాకలుగునొకో
యీనారి పరిరంభం, బీనాఁటికినైనఁజిక్కు నిదె హరి యనుమా. 203

క. అనిపంపనుద్ధవుఁడుచని, వనితలతో మాటలాడి వచ్చిలతాంగు
ల్వినిపింపుమనినమాటలు, తనతోఁ జెల్పిన మురారి దరహాసమునన్. 204

ఉ. ఏమనిరోయి యుద్ధవ మృగేక్షణ లా మధురాపురంబులోఁ
బ్రేమను వస్త్రె వెట్టివలపింపఁగ నాయకుఁడండ్రు గల్గ మా
మోములఁ జూచునే యిఁకను ముచ్చటగా ననిరే బలాబలా
యేమిటిమాట నామనసాఁంత మెఱుంగరుగా వ్రజాంగనల్. 205

ఉ ఎప్పుడు వచ్చునంచుఁ తమి చొచ్చుగ నొక్కెడఁ గాచియున్న చో
గొప్పరపీడ గబ్బిచనుగుబ్బలపయ్యెద జాఱ సంభ్రమం
బుప్పతిలంగఁజేర ముదమొప్పఁగ వచ్చియుఁ గౌఁగిలించుచో
నప్పటిసౌఖ్యమింత గలదా వెలఁబోటులయందు నెయ్యెడన్. 206

మ. అనినన్నవ్వుచు నుద్ధవుండు కమలాక్షీ ముగ్ధజారాంగనా
జనసంగం బిడి యెంత మన్మథకళాశాస్త్రైకపారీణలై
వినయోక్తు ల్ఘనరక్తులు న్వెలయఁగా వేయాఱుబంధంబులం
బెనఁగంజాలిన ప్రౌఢనారసతులం బరొక్కన్నచో నాపుడున్. 207

మ. ఐనం జూతమటంచు నున్న యెడ నబ్జాక్షానుకూలంబుగా
భానుం డస్తనగంబుఁ జేరఁజనుచోఁ బ్రాగద్రికూటంబునఁ
శ్రీనాథప్రియకారిణై పొడమె రాఁబోరి తచ్ఛంద్రికా
శ్రీనైపుణ్యము నించెఁ జోరజనరాజీవారియై యయ్యెడన్. 208

సీ. తళుకుసంపఁగిమొగ్గతాయెత్తులై్మఅయంగ నరవిరివిరజాజి సరులుచుట్టి
తీరుగాఁగస్తూరి తిలకంబుఁదీర్చి మేలిమి బురుసారుమాలగట్టి
మురువైన హరుమంజిమురుపుతోఁ గట్టాణి ఘనమైనగొప్ప చౌకట్లుదాల్చి
తావిగుంకుమపు గంధముపట్టె యురమున రాణించు తారహారములువై చి

తే. యలిపెచెంగావి దుప్పటి నల్లెవాటు, నేఁజారఁడ గిలుకుపావాలు మెట్టి
చికిలిసానాకరంబునఁ జెలువుగులుక, నగధరుం డొంటిగాఁ దన నగరువెడలె.

తే. వెంట నరుదెంచు నశ్వపవాల్గంటిచేతి, యుదిరియడపంబు గైకొని యుద్ధవుండు
కెలనఁజనుదేర పరిజనంబులను బనిచి, కమలనేత్రుఁడునగరమార్గమునఁజనుచు.

సీ. వీటవిటీసల్లావవికవికహాసము ల్లళనాదసహకారికలరవములుఁ
బురుషాయితాంగనాపరిహాసవచనము ల్చటులకచాకర్ష సంభ్రమములుఁ
దతహృత్కళాదిభేదనముష్టిభూతము ల్లోదకల్పితశుష్కరోదనములుఁ
గోపనానూపురకోలాహలంబులుఁ గతినరతాసహాక్రందనములుఁ

తే. బ్రథమరత్యంతకాసిసీప్రార్థ్యమాన, సరసశృంగారవసవశ్యసంభ్రమములు
వేణుపీణావినోదము ల్వినుచు నేర్వ, వాటిలో వాసుదేవుండు వచ్చునపుడు.

తే. చకితనేత్రలు దమతమ సంభ్రమములు, నడలి కృష్ణునిఁ జూడఁగా వచ్చిరపుడు
ఏమియాశ్చర్య మాతని నెప్పుడెపుడు, గాంతుమని యున్న వారలు గారె వారు.

సీ. విడువిడుఁ డా యని వీటునిచెక్కిలిగొట్టి తనమోవి నిడిపించికొని యొకర్తు
వీటుఁడు వయ్యెదఁబట్టి విసమించుచెలెల్లఁ జనఁబోకముఁడిబట్టుకొని యొకర్తు
వసగాదు వలపురావలెనంచుఁ గినుకతో నధిపుకౌఁగిలిఁబడనాఁ డొకర్తు
రతిమధ్యమున లేచి రమణుదప్పటి చీర యసుచు నట్టిటుఁజుట్టుకొని యొకర్తు

తే. కేళిసదనంబు నందుండి జాలకముల, గాంచి రితరులు ద్వారభాగములఁగడచి
కెలనఁ జేరియు నేఁడి శ్రీకృష్ణుఁడనుచుఁ, జెలులువేఁడిరితమకంబు కొలఁదిమిగుల.

చ. కనుఁగొని కృష్ణుఁ గానినులు కంతునిబారికిఁ జిక్కి చొక్కుచుం
గొనగొని యేనినోఁచిరొకొ గోపక లోపికమీఱి నిట్టి దే
వుని మనసార నిద్దపుగవుంగిటనుంచఁగ నిప్ప డేమిటా
రిని గరుణించి వచ్చెనొకొ ప్రేమ నటంగను జూచుచుండఁగన్. 214

చ. కలికిమిటారిక త్తె నయగారిబొకారపుమేలుబంతి క
న్నెలతలమిన్న బంగరపు నిగ్గు మనోభపురాజ్యలక్ష్మి నాఁ
గలయొకకాంత మాధవునిఁగన్గొని మోహరసైకలోలయై
తొలఁకెడువేడ్కతో హరిని దోడుక రమ్మని తల్లిఁబంపినన్. 215

సీ. కప్పువేసిన వెండ్రుకలగొప్పసరంబు సవరించి పెట్టినజాఱుకొప్పు
దురుసుగాఁ బైకెగఁదోసికట్టినవాలుఁజనుదోయి బిగిచూపుజంటఱవిక
ఏసిమిపైపూఁత క్రొమ్మెఱుగునెమ్మోమున సొగసుగా నిడిన కస్తూరిబొట్టు
జిగిదక్కి స్రుక్కిన చెక్కిలికుబ్బుగా దాపిన కపురనెత్తావి విడెము

తే. వడియు నేమేని కొకవింత బెడఁగునెఱపు, సరిగెచెంగావిపావడ చేలువవలువ
చెలువుగులుకంగఁ జెలువుచెంగలుపబంతి, హరికిఁగానుక యొసఁగిలోలాంబుజాక్షి.

క. కేలెత్తి మ్రొక్కుతఱి భుజ, మూలనఖక్షతలు చెలఁగు ముదువున మోముం
గీలుకొనగంటివడుపున్, మేలిమి చెలుపంగ హరికి మెలఁతుక వలికెన్. 217

తే. దేవరకు గంధమొసఁగిన పూపుఁబోడి, చక్కఁలాకులుగైకొని వత్తరమున
నింటికై తోడితెమ్మనె నిపుడటన్న, నౌనె యాకుబ్జగేహమా యసుచు శౌరి.

క. అనుటయుఁ గుబ్జానామం, బునకుంబనిలేదు స్వాంఘ్రిపుణ్యంబునఁ జ
క్కనిదయ్యే నియ్యడను నే, నరా దీవాడఁగలరె యాపాటిచెలుల్. 219

తే. అనిన నీకేల సంకోచ మంబుజాక్షి
కంతుసింగాణిమువ్వంక గాదె మెఱుపు
పలుదెఱంగుల మెఱయదే పద్మముఖికి
మునుపు కొదవేమి యనుచు నమ్మువితఁ గనుచు. 220

సీ. నీరజాననముద్దునెమ్మోముచెలువంబు గనుఁగొన్నఁబద్మిని యనుచుందోఁచెఁ
కంబుకంధరకంకణంబుసౌందర్యంబు గనుఁగొన్న శంఖిని యనుచుందోఁచె
హస్తీంద్రసిభయాన యానశృంగారంబు గనుఁగొన్న హస్తిని యనుచుందోఁచె
సీమనస్వినికి నాపైమది గల్గుట గనుఁగొన్నఁ జిత్తిని యనుచుందోఁచె

తే. జాతిదెయ్యది యొకొ్క యీనాతికనిన, మాధవునకేల జాతిసంబంధమనుచు
నుద్ధవుఁడు వల్క నవ్వుచు నుద్ధవనుని, నద్ధవుఁడు నేరఁగావచ్చునాసరమున.

చ. పొదిగిట నిల్చిచూచు విరిబోడి ముదం బెదఁ బిక్కటిల్లఁగా
నెదురుగవచ్చి తోనచెలులిచ్చిన కమ్మనితావినీటఁ ద
త్పదజలజాతము ల్గడగిపయ్యెదచేఁ దడియొత్తి యింపుసొం
పొదవఁగఁ గేలొసంగి వినయోక్తులఁ దేనియలొల్కఁ బల్కుచున్. 222

సీ. గోపికామణులఁ గూడుక క్రీడించు శ్రీకృష్ణు వ్రాసినచిత్తరువులు
సకిసెలతలగడ ల్పప్పడైనను దోన కివకివల్గొణుగుపాపపుబొళ్లు
కమ్మకొ్వరిమేలుకట్లకుఁ దేఁటులై తిలకించు సాంబ్రాణిధూపములును
బదివన్నె దివ్వెకంబమున మాణిక్యంబు లీల నెంతయుఁ బ్రజ్వలించుదివ్వె

తే. గలిగి విలసిల్లు కేళికాగారమునను, జాళువాకోళ్ళ పట్టెమంచంబునందు
ధవుని వసియింపఁ బంచియుద్ధవుని జెంతఁ, బసిఁడిగద్దియనుండె నప్పద్మగంధి. 223

తే. వక్కలాకులు విరు లొక్కవరుససొమ్ము
ఱవికెపాసడ జంట చెఱంగుచీర
యుద్ధవుఁ డాసంగ వింతసేయుదురె యంచుఁ
జెలువజనని ప్రియోక్తులు పలుకుచుండ. 224

తే. సదనమునకేగి పన్నీట జలకమాడి, హరువుమీఱంగఁ గైసేసి యారగించి
లలితమన్మథసామ్రాజ్యలక్ష్మివోలి, వచ్చినిలుచున్న చెలిచెలువంబుఁ గాంచి. 225

సీ. శశిసహస్రకళాప్రసన్నుఁడై యుండెనా చెలిమోముతో సాటి సేయవచ్చు
జలజపత్రములు చేరలకెక్కుడుండెనా పొలఁతికన్నుల సరిఁబోల్పవచ్చుఁ
బదియేడువన్నెల బంగారు గడ్డినా కలికిమేనికిఁ బ్రతిబలుకవచ్చుఁ
గనకాద్రికింక నొక్కటి జోడుగల్గెనా వనితగుబ్బల కెన యనఁగవచ్చు

తే. ననుచుఁ బొగడుచుఁ దలయూఁచి హరి వయస్య
మోముఁజూఁచిన యంతట స్వామిఋణ
యట్టిదేశాదె యాశ్చర్యమా యటన్న
మంచిమాటంటివని వేళ్యమాత యపుడు. 226

తే. కామినీమణి చిన్నది యేమియెఱుఁగ, దెటుల మతిసెప్పి సేవ సేయించుకొనఁగ
వలెనొమీచి త్తమనుచు నచ్చెలువచేత, విడియమిప్పింపఁగైకొనివెన్నుఁడపుడు.

క. గందవొడి పక్కలాకులు, నందుక నుద్ధవుఁడు వారిజాక్షులు సన గో
విందుఁడు గాంధీర్యంబున, ముందుగఁ దను జెనకకున్న మోహము మీఱన్.

సీ. మడుపు సాలుటయును మది రాత్రికిఁ జెలు గులుకుమంచముమీదఁ గూరుచుండి
చిఱునవ్వుమోమునఁ జెలువుని పాదపల్లవములు రోమలోరువులనుంచి
తలిరులు పెనఁగొను చెలువున నొత్తుచు గిలిగింతగొనఁగఁ గెంగేలుదొడల
స్రోకించుచునుగోటి సుకలంటఁ బిసుకుచుఁ గరకంకణంబులు ఘల్లుఘల్లు

తే. మనఁగఁజిటపొటగ్రద్దుచునంగళంబు, లొయ్య నెటికలుదివుచుచునెయ్యమునను
గన్నుఁగవనొత్తుచును గబ్బి చన్నుఁగవను, జెర్చుకొంచుఁ బదాబ్జనం సేవచేసి.

చ. పలుకవదేమి సామి యొకపాటివధూటిని నీవు మెత్తువే
చెలువముగుల్కు రాధవలెఁ జిత్తమురంజిల సేవసేయఁగాఁ
గలిగినకాంతఁ జేకుఁజేసినగాకిపు డాపెఁ దలంచుకొంటివో
పులుకలు నించెనంచు విరిబోణి ముచంబునఁ బక్కఁజేరుచున్. 230

సీ. ఏదేది సామిఁ నామీఁదిప్రేమకు గుఱు తనుచుఁ బుక్కిటివీడియంబుఁ గొనుచు
నవు మంచివగలకాఁడవె నీవు చేనందుకొన వంచు విడెము పల్లానసొసఁగుచు
విడువరా మడుపుసందడి మోవి నేలనొక్కి దవంచుఁ గినిసి జంకించుకొనుచు
మొదటనే నునుబోఁకముడికిఁ బెనంగెదు పసగాదొతమియందు మసలుకొనుచు

తే. నెంతదడ వూరకుండఁగా నేమియెఱుఁగ
వేమొ యనియంటి నీవేల యెఱుఁగ వింత
నాఁడె ప్రేపల్లె నతులమానములుగొన్న
చతురుఁడవుగావె యన నగి శౌరి పలికె. 231

చ. చెలి యాభీరుల నెన్న నేల యిదె యక్షీణవ్రతాపంబుతో
నలరున్నే జవజీరుపోరును బోరాడంగ నీకే తగుం
దొలుతరాధకుఁ జెల్లు నన్నఁగిసుకక లోలాక్షి దేవాంగనా
తిలకం బేయది యంచు మార్మొగముగా ధీరుండు లేనవ్వునన్. 232

చ. వనితరొ కోపమేమిటికి వల్లనకాంతలలోన జాణయా
నని యలరాధఁజేర్చొనుట యంతియె నీసరిగైనఁ జేసినం

గినుకను నేర్పుసూపుటలు గేలిగదా యని వేడి నిక్కమా
నని మరుఁడెచ్చరింప ఘనమా తమి మన్మథయుద్ధలోలయై. 283

సీ. అంగనకనుబొమ సింగాణి మెక్కిడి పొరిఁబొరిఁజూపు దూపులునిగుడ్పఁ
బతివానిలక్షణ ప్రత్యస్త్రములఁ ద్రిప్ప నిఖలాంగకంబుల నిగుడఁజేయ
నభిమంత్రితంబులై యవి పశీకరములై కుచకుంభమధ్యంబుఁ గ్రుచ్చునపుడు
కుంకుమఘర్మపు ఖ్రొన్నెత్తురంద యలరంగఁ గళనట్టినట్టు సొగయ

తే. నలుక బలమేడకోఁజన నటపటాగ్ర, కలితకేతువు వాల్పలోకట్టుసెదరి
బట్టబయలయ్యె రణమహీభాగ మంతఁ, గాంతలోనయ్యెనని శౌరి కౌతుకమున. 284

క. స్తనకుంభికుంభయుగము జ, ఘనషనచక్రంబు నఖముఖక్షతములు గా
నొనరించి బాహాయుద్ధం, బునఁ బెనఁగుచుఁ గ్రిందుపడిచి పోరఁగనంతన్. 285

చ. పొలఁతుక క్రిందుమీఁదగుచు భూషణతూర్యనినాదమొప్పఁగా
కొలకనకోళ్లు లావుకలు కోకిలము ల్కలహంసము ల్మిళా
వళిములు బొరువాలు నలువంక బ్రతిధ్వను లీయలీయమై
గళరవము ల్ఘటించె రతికాంతరణాంతరశృంఖభంగతిన్. 286

సీ. అంగంబులపు డేకమయ్యెనో నా గట్టిగా బాహులతలచేఁ గట్టికట్టి
మొనలుమొమ్మునవాటి వెనుచక్కి వెడలఁగాఁ గోఁకెగుబ్బలమొమ్ము గ్రుమ్మికుమ్మి
యలుకలు కబళించి యధరాధరము పంటఁజిక్కించికొని గంటి చేసిచేసి
మొనగోర నిజబాహుమూలము ల్కంఠంబు చిన్నారిచెక్కులుఁ జించిచించి

తే. యతనుసమరంబు సేయు నయ్యతివక్రిందు
బతిచె హరి యంత నంతలోఁ బద్మముఖియు
మరలి పైకొనె మొలనూలి చిఱుతగంట
మ్రోతచే డిండిమధ్వని బ్రోదిసేయ. 287

ఉ. కుంచితపాదమై తివురుగోవులుమీఱఁగ ధూర్తకృష్ణునిక్
నంచనచేసి క్రిందుపడవై చితి సింకిట సీమనం బడం
గించకపోదునే యనుచుఁ గేరడము ల్పచరించు చక్కుదా
టించుఁ గురుల్గ్రహించు నెఱ యెక్కున వాతెఱ గ్రోలు వ్రాలుచున్. 288

తే. అంతనొక్కింత బడలి పద్మాయతాక్షి, స్వామిచెంగటనే పౌరుషంబునెఱప
నెంతదాన నటంచు శయించి చిత్ర, రతులఁ దేలించెఁ గ్రొత్తిగతుల శౌరి. 289

వ. అప్పుడు. 240

సీ. ఏదేదినాసామి యిది వింతయానంటి వని గళధ్వని మెచ్చుకొనెడి సొలపు
బొర నాప్రాణనాయక యేలితివి మేలు మేలని రతిశక్తి మెచ్చుమెఱపు
నయ్యలూ నీదాని నయ్యెరా పాయకుర యంచుఁ దనిరేగి కొసరువలపు
బడలితివే మొ నా పంచదారలమోవి యిందరాయని తేనెలిచ్చుతలఁపు

తే. నలసినానింక విడవరా యనుచుసాక్కి, మోడ్పుకన్నులఁగెంగేలమ్రొక్కునలపు
బతిని గరఁగించెఁ బతికేళి సతినిగరఁచె, నిరుపురును గేళివిశ్రాంతిఁ బొరసిరంత.

మ. సరసాలాపములఁ నినోదగతులఁ సంగీతసాహిత్యవై
ఖరులఁ ద్యూతకళావిలాసముల శృంగారప్రసంగంబులఁ
స్మరశాస్త్రార్థవివేచనంబులను శశ్వద్ధ్వంస్వవై చిత్రులఁ
హరికిఁ వేడుకసేసె నిద్రపయి నీర్ష్యం గాంత రేయంతటన్. 242

వ. అంత. 243

క. కలకల పక్షులు బలుకఁగ, జలజాక్షుఁడు విస్మయమున సఖయరొ యపుడే
తెలవాతె నేమొ యొక నిమి, షమువలెఁ దోఁచెఁ విలాసవైఖరివలనన్. 244

క. నెఱజాణవు నినుమెచ్చితి, వరమిచ్చితి వేఁడుమనిన వనిత దినము నీ
పరిరంభము కావలెనన, హరి మంచిది యనియె ననిన నతివ చెలఁగుచున్. 245

చ. తలిమము డిగ్గుచో చరణతామరసంబులు పైడిగుల్కుపా
వలు ధరియించి కేలొసఁగ వల్లభుఁ డల్లన కేళిగేహముఁ
వెలువడి కాంతనిల్పి కడువేడుక సిద్ధపుకేలుదండతో
నలరుకటూరి కాని నెఱయంకము గేలి యొనర్చు బాగునన్. 246

ఉ. చెంప కొకింతజాఱసిగ చెక్కిటి గోరును కన్ను గోనలం
గెంపును గెంపుమోవి బలుకెంపును నెమ్మెయిచిట్లు గంధముఁ
సొంపులు మీఱనారజపు సోయగ మూరయటంచుఁగోరిలో
చంపకగంధులాడుకొన శౌరి గృహంబునకేగె నీటునన్. 247

క. లోకాశ్చర్యుఁడుగాన, శ్రీకృష్ణున కిటులనడువఁజెల్లెం దగునే
యాకైపడి వర్తింపఁగ, లోకమువారలకు రాజలోకవతంసా. 248

వ. అంత. 249

క. హరి యక్రూరుని బంచెఁ, ధర పాలింపఁ బాండుతనయులకంచుఁ
కురుపతి యంధతనా స, త్పురుషుని శుభోపచారముల మరలించెన్. 250

తే. సైన్యములఁ జంపి యల జరాసంధధరణి
పతిఁ బడియేడు మాఱులు పాఱఁద్రోలి
యవనుముచికుందు నేత్రాగ్ని నణఁగఁజేసి
హరి యుపాయంబునసె యపాయములు దొలఁగ. 251

క. అలభర్గనుతుఁడు జలధిఁ, ఖలదుర్గమమైన ద్వారకాపురి సేరెఁ
బలవర్గముతో హరికిఁ, జలదుర్గమువలసె వలచె జనపాలురకున్. 252

శా. శ్రీకాంతాస్పదమై దమైకనిధి ధాత్రీదేవతాసంతత
వ్యాకీర్ణాప్తాధ్వరమై రమైధకసముద్యద్విక్రమోత్త్రియా

నీకపోల్లసనమై సమైలబిలవాణిజ్యార్యశూద్రార్జితా
స్తోకార్థాధికమై కమై జనుల కెందఁ జెల్వమొ ద్వారకన్. 253

తే. అప్పురి కుశస్థలీయనంగ నొప్పమున్ను, ద్వారవతినాఁగరహిమీఱుద్వారమున
దాని సౌభాగ్యమెన్న నెవ్వాని శక్య, మల్లనైకుంఠమే తప్పదని నరేంద్ర. 254

ఉ. యాదవ వృష్ణిభోజ కుకురాంధకసాత్వతు లాదభార్యలా
మోదభరార్ద్రులై కొలువ ముఖ్యసుధర్మసభానివిష్టుఁడై
శ్రీదయితుండు రంజిలె నశేషసురాశ్రితపార్శ్వభాగుఁడౌ
నాదివిజాధినాయకునియందమునఁ భువనంబు బ్రోచుచున్. 255

సీ. మునుకు క్కిణిని విన్న యనురాగ మంతరంగావాలతలమున నంకురించె
వెనుకవిప్రుడువచ్చి విచ్చేయ మనిపిల్వఁగొమరుమీఱఁగ ననలొక్కనలుసాఁగె
గుండినపురంబుచండనిశ్చినవేళ మేలుగీలుకొనంగఁ బూలుబూచె
శ్రీలకన్యాసివాసంబు వెల్వడఁబోఁగఁ గనుఁగొనగా దోరకాయలయ్యె
తే. నెత్తిరథమున నిడ ఫలియించెనన్య, రాజలోకంబు గెల్చి ద్వారకకువచ్చి
ప్రేమఁగల్యాణమై రతిక్రీడఁదనియ, పనజనాథునకనుభవంబునకు వచ్చె. 256

మ. మొదలం దొంగగు నేమియాడఁజను సౌమ్యుల్వాసిపైఁ బెట్టి ప
ల్కుదు రెవ్వారిలలో"ఁగ తానుగతికో లోకో"యనఁ సత్యమా
నదిరా మున్నపసీతచోరుఁడని కాదా భక్తినిశ్రేయస
ప్రదుఁగృష్ణు న్మణిచోరుఁ డంచనియు సత్రాజిత్తు విత్రాసియై. 257

చ. వసుమతి నెంతవారలకు వచ్చునొకానొక నింద వచ్చుచో
నసురవిభూతిరీతిఁ బరిహారము సేయ నొకండు నేర్చునే
చిసబినసేఁగి జాంబవతిఁ బెండిలియై మణిఁదెచ్చి యిచ్చి యిం
పెసఁగఁగ సత్యభామ వరియించె వినింపకుఁ డార్తిగుందగన్. 258

మ. అటఁగాళిందిని మిత్రవిందనుసుదంతాభ్రాజిష్ణు భద్రామహీ
కటినిఁ లక్షణ చెండ్లియై నరకునిఁ ఖండించి వానింటఁబో
క్కుటమైనించు పదాఱువేల మహిళాకాట్కన్యావతంసంబులఁ
ఘటియించెం దనకుం గులాంగనలుగాఁ గల్యాణలీలాగతిన్. 259

సీ. కలహాంతరిత భోజకన్యను లాలించు స్వాధీనపతిక సత్యను భజించు
వాసకసజ్జిక యాసుదంతను గూడు విప్రలబ్ధను మిత్రవింద నరయు
ఖండితయైన లక్షణ వేఁడికొనువిరహోత్కంఠితను భద్రనూఱడించుఁ
గాళింది శఠిసారికనుజేరి కలయుఁ బ్రోషితభర్తృకను జాంబవతినిఁ జేరుఁ
తే. గడమ వదియాఱువేవురుకంజముఖుల, భావహావవిలాసవిభ్రమవిహార
లలితబిబ్బోకచుకితలీలాదరస్మి, తాదిశృంగారచేష్టల కలరు శౌరి. 260

క. నీళాసీలలక రా, ధాలలనను దోడితెచ్చి దయమీఱంగా
నీలెం పలకాంతలతో, నాళీకాక్షుండు రతుల నానాగతులన్. 261

తే. రుద్రముఖ కోరగసుపేంద్రుడింద్రుఁగిసిసి,పారిజాతంబు గొనెదనపాలుగాఁగ
భామినులవల్లఁగాదెసొభ్రాత్రమునకుఁ,గలుగునొక్కొక్కయెడవిభాగంబుధరను.

క. కనెబదుగురిఁ బదుగురిఁబ్రతి, వనితామణియందు సుతుల వనజాక్షుండు ద
త్తనయులకు లెక్కలే దిల, ఘనవర్ణనిభాగ్య మెన్నఁగాఁ దరమగునే. 263

చ. అలరుకటారిజోదు మొనలైనకుమారులు తత్తనూజులుం
జెలువమువీఱఁగాఁ గొదమసింగములంబలెఁ బొర్వ్వసీమలఁ
గొలువఁగ నిండుకొల్వయి ముకుందుఁడు వేడ్క జగజ్జనంబుమె
చ్చులకయి విశ్వరూపమును జూపనధిష్ఠ మించె నెంతయున్. 264

క. హరుఁ గొలిచి సాంబుఁ గనియెఁ, హరియందురు గాని యెదిరి యనిశేసినయా
హరుఁగెలిచి బలికుమారుని, కరములు ఖండింపఁడే జగంబులొయుంగన్. 265

వ. అంత నఘశిక్షకుండు నృగునకు మోక్షంబొసంగి యాదవవేష్టండంబు గావున
నారదు భ్రమియించి భీమాయుధస్ఫూర్తి రాజమండలగ్రాహక మాగధ తమ
స్కరణం బడంచి సుపర్వనంబునం దమఘోషనంబనుని తేజంబునంగూల్చి మరి
యు భూభారకులగు సాల్వకంశవక్త్రవిదూరాది భూవరుల హరించి సకల
దిగ్విజయలక్ష్మీసమేతుండై జగత్కల్యాణకరుండై ద్వారక సామ్రాజ్య మేలు
చుండె నంత నొక్కనాఁడు. 266

తే. తనకుచేలత్వ మడు యథార్థంబు గాఁగఁ, జింపిదోవతి కొంగునఁజేరెఁడంత
ముడిచి తెచ్చినయదుకులుపిడికెఁడంటి, మమతకృష్ణుఁడు మెనవెడిసమయమునను.

సీ. చినిఁగి మాసికలు వేసినకోక బంగారు చెఱుగులచెంగావి చీరయయ్యెఁ
జెవులకుఁజాలని చిఱుతలక్కాకులు కట్టాణిముత్యాల కమ్మలయ్యెఁ
పుస్తెమాత్ర మెకాని పోడిమెఱుంగని గళమున హారము ల్నెలవుకొనియె
నొకటిరెండోగాజులున్నకరంబుల నవరత్నమయకంకణములు వొదవె

తే. నలకుచేలునిసతికి దున్నలకు మతియుఁ, జూడఁజూడంగ మైగ్రమ్ములకును
గొదవలేదయ్యెఁబ్రబలసంపదలన, రుక్మిణీనాథుదివ్యకారుణ్యమునను. 268

వ. ఇవ్విధంబున సుగృహీతకుచేలుం డగు కాంచనచేలుండు సుశ్రీలుఁగావించి
కాండవదహనంబున నైన యాఖండలు భండనంబున గాండీవకోదండునకు విజ
యసుభద్రావాప్తి ఘటించి మనసు భద్రావాప్తిం జేసినది చెప్పఁగాదు పర
వాసుదేవలోకనివాసు లగు భూసురకుమారులం దెచ్చి విశ్వంభుం జిచ్చుసొర
కుండమాన్చి రక్షించె నదియునుంగాక మీపెద్దలగు పాండునందనులఁ జెక్కు
చెందంబులఁ బోగొట్టె నది యెట్లనిన. 269

సీ. కృష్ణమానంబు రక్షించె భాకాన్నంబు గొని పాత్రి నక్షయోదనము నించె
గట్టిసారథియయ్యే గాండీవునుపైఁజక్రమెత్తి విష్వక్సున శీఁకుచేతఁ
బరమాస్త్రమిప్పించె భానుగప్పెను భగదత్తాస్త్రమున కురస్థలము పూసి
ద్రోణువారించె కర్ణునిశక్తిమరపించె నహిబాణమునకు దేరణఁగఁ ద్రొక్కి

తే. సన్నజేసి సుయోధను సమయఁజేసెఁ, బెనిచె నుత్తరగర్భంబు భీముఁ ద్రోచె
మహికిఁ బట్టముఁగట్టె ధర్మజుని వింటె, పంకజాక్షునిఁ పాండవపక్షు మధిపా.270

క. తనుఁగొలిచిన తనుఁబొగడిన, దనచారిత్రములు విన్న ధన్యులకెల్లఁ
బనజాక్షుఁడు గృష్ణుఁడు గో, రినకోరికె లొసఁగునని న నృపుఁ డలరారెన్. 271

సీ. పెనఁచికట్టినపట్టు పించంబు నటిపట్టు చంద్రకాంచితవిలాసములు దనరఁ
బుట్టినసంశంబుబట్టినవంశంబు బహుపర్వసంగతిఁ బరిఢవిల్ల
భాసమానగళంబు పదపద్మయుగళంబు నతుల ముక్తాశ్రయంబైతనర్ప
నపదానుజాతంబు నాస్యాంబుజాతంబు నానానుకృష్ణోహనంబు గాఁగ

తే. శ్రీలవిలసిల్లు గోపాలకృష్ణమూర్తి, గంధగజహేమపర్యంకతురఁగ
చామరభటాది శాశ్వతైశ్వర్య మొసఁగి, సేవకశ్రేణి నెవుడు రక్షించుఁగాత.

క. అనిశ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు చెల్వవిని ప్రమోదాన్వితుఁడై
జనమేజయుఁ డవ్వలీకథ, యనఘా వినపలతుఁ చెల్పుమని యడుగుటయున్.278

మ. ఫలనిద్రాననచుంబనావసరదృష్ట శ్రీకపోలస్థుర
స్థులకస్ఫీలిత ముగ్ధగోకుచసిభ్రూభంగమత్యాధర
స్థలదంతక్షతకేళికాపరమనోజ్ఞాతప్రగల్భాంగనా
కలనాదోదిత పాహిపాహి ముఖవాక్కల్లోలహల్లోహలా. 274

క. అనురాగ సమాకర్షిత, కనకాంశుక నీవిబంధఘటనా తమా
పనమన్మగథీగోపిక, ఘనజఘనా దానవర్షి గజిరాజఘనా. 275

ఉత్సాహము. రాధికాదిమహితపర్వరసిరసాన్న దానధీ
రాధికానుమోచరంగదంతరంగసంగతా
రాధికాధినాథ భక్తరంజనాననప్రభా
రాధికారసంగసంగరాంగణాదిభంగదా. 276

గద్య. ఇది శ్రీరామభద్రవయాభిరామభద్రకరుణాకటాక్షనీక్షణపరిప్రాప్తదీప్తకవిత్వ భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయ సకలవిద్వత్కవిజనవిధేయ భరణిదేవుల నాగ నామాత్యసుధాసముద్రసమున్నిద్రపూర్ణిమాచంద్ర రామమంత్రీంద్రప్రణీతం బైన దశావతారచరిత్రం బనుమహా ప్రబంధంబునందు అష్టమాశ్వాసము.

ఓ. అవతారంబగు బలరామావతారము సమాప్తము.

౯. బౌద్ధావతారకథ.

నవమాశ్వాసము.

లాలిత మగధలలనం
శాలంకారాయితోభయ సమగ్రగుణా
శీలాలవాల హృదయ
మాలేఖశిరణ్య కృష్ణమంత్రినరేణ్యా. 1

తే. అనఘరింపుము జనమేజయక్షితీశ, శేఖరున కిట్టులను వ్యాసశిష్యమౌని
బుద్ధకల్క్యవతారములూహపయిఁకను, తెలియఁజెప్పెదవినుమని నెలుపఁగొడఁగె.

సీ. శ్రీతారకబ్రహ్మసేఁకుం డై భవతారకుఁ డనుగర్భతారకాధి
పతిశిఖామణితనూభవునిచేఁ బరవీరతాగశాభయదుఁడౌ తారకాసు
రుఁడు గూలఁ దత్కుమారులు తారకాక్షుండుఁ గమలాక్షుఁడును భుజాగర్వశాలి
యైన విద్యున్మాలి యనశేషవ్రత మూని వేయేండ్లుతపము గావింప మెచ్చి

తే. ధాత ప్రత్యక్షమై కామితములువేఁడుఁ, డనిన దైత్యు లమర్త్యత్వ మఖిలమింప
వలదు వేఱొకవరికెఁ దెలుపుఁడనిన, బ్రహ్మఁ గనుఁగొని వారలు పలికి రిట్లు.

తే. అబ్జసంభవ సైన్యరవిహారయోగ్య, మమర గంధర్వసిద్ధసాధ్యాదినికుల
శాత్రవాసాధ్యమైన పుత్రత్రయంబు, మాకు దయసేయు మనిన నాలోకవిభుఁడు.

క. మయునిం బిలిపించి పుర, త్రయము న్నిర్మింపు మీవు తాదృశమహిమన్
దయసేసెదఁ బురములకని, ప్రియమున నజుఁడనియె దనువుబిడ్డలతోడన్. 6

ఆ. ఎన్నఁడైన నేమి యీపురత్రితయంబు, నొక్కదిక్కుఁజేరు నొద్దికగుచు
నాఁడు బలియుచేత నాశమొం దంచాక, సమయ దనుచు నజుఁడు సనియె దివికి.

సీ. శతయోజనాయుతసాలసౌధాగారశృంగారవనికావిచిత్రములుగఁ
జిన్నంబుచే వెండిచే నుక్కుచేతను ద్రిపురము ల్మయుఁడు నిర్మించి యొసఁగె
హేమపురంబున కేలికయై తారకాక్షుండు త్రిదశాలయంబునందు
రాజితమగు నగరంబున కొడయుఁడై కమలాక్షుఁ డంతరిక్షంబునందు

ఆ. నాయసపురికిఁగోఁ డగుచు విద్యున్మాలి, యుర్వియందు మెలఁగుచుండి రష్ట
దిగధిపాలముఖ్యదేవతాజయ్యులై, సకలభోగభాగ్యసహితు లగుచు. 7

సీ. వ్రాలునింద్రాదిదిక్పాలవల్లభుల పట్టణములు నేలమట్టములుగాఁగఁ
బఱచు హేమనగాదిపర్వతరాజశృంగంబులు ఛిన్నభిన్నంబులుగను
నెగయు భానుశశాంకనిఖలగ్రహము లూడిపడఁగ బ్రహ్మాండకర్పరముడాసి
దూఱువారాసులు దుర్వారతరసప్తపాతాళవాసులు పగిలిపాఱఁ

తే. దిరుగు బహుచిత్రగతుల నంబరమునందు, నిజగతాగత మెఱుఁగక నిబ్బరముగ
నొరసి దేవవిమానము లుర్వీ గూలఁ, బ్రళయమితజగత్త్రయంబు పుత్రయంబు.

సీ. అనిచేసి పొడిసేతు మని యెందువెదకుచు పురములు గానక తిరుగుటకును
బరికించి చొరలేక పైపైచి పర్వాదిబహుశస్త్రములు మొక్కపఱుచుటకును
బాఁతెంబుడిగి యున్నపట్ల నెందేనొక్కపురి గుప్పమని కూలఁ బొలియుటకును
శైలాస మందర కనకాద్రి ముఖ్యభూధరకందరములందు దాఁగుటకును

తే. నెందు బెడబెడమనిన మహీధరంబు, విఱిగి పైఁబడునంచును వెఱచుటకును
గాసిదై త్యాధిపతులతోఁ గలసిమెలసి, యూహవముసేయఁజాలరిద్రాదినురులు.

క. పురదైత్యపరాజితులై, హరిహయముఖదివిజు లజునిఁ బ్రార్థింప వచో
పరుఁ డాయమరులతోఁ జని, హరుపేడిన నతఁడు శౌరి నడుగుదమనుచున్.10

మ. నెలపూఁదాలుపు గిబ్బనెక్కి వెడలక్ వెన్వంట నచ్చంపుతె
క్కలతేఁడి నడిపించెఁ బద్మజుఁడు మున్గాకుండ గట్టించుచుక్
నలచే వాగెబిగించి హస్తిడిగి యశ్వంబెక్కి కూర్కెన్ విశ్వం
భలుఁడై వాసవుఁ డన్యనిర్జరులు వెన్కంబోయి రంతంతటన్. 11

క. అప్పుడు గలశాంభోనిధి, చప్పుడు పెద విన్న పములు సాగింపంగా
నప్పలుకుచెలువచెలువుఁడు, విప్పం గసుదొరలతోఁ డేడుక నసిసెన్. 12

మ. చెలువారంగఁ దరంగహస్తముల రాజీవాయతాక్షీలచం
చలవాతాహతధూతశీతల వృషత్సంఘాతముక్తాళిచేఁ
గలశాంభోనిధిసార్వభౌముఁడు వియద్గంగాలతాన్వితై
నలఁబ్రాలోయు తెఱంగు గంటిరె శుభోదర్కంబుగా సీయెడన్. 13

క. కలశాంభోధి మథింపఁగఁ, గలిగినయమృతంబు మీరు గైకొని వెన్నఁ
నలినాక్షుసిపా లీడినటు, వలెసున్నది తెల్లదీవి వైఖరి నిచటన్. 14

క. సమ్మదమెసఁగం గంటిరె, తుమ్మెదగల మావిపంటితులదూఁగుచు నీ
కొమ్మెగులుడాలువేలుపు, కమ్మనికుంకనవుమేడఁ గడుచోద్యంబై. 15

వ. అని యకుంఠితమహిమాకరంబగు వైకుంఠపురంబు వాణీకలకంఠకంఠికామనో
హరుండు వర్ణింప సముత్కంఠ వినుచు నీలకంఠాది విబుధకంఠీరవు లుపకంఠ
సిరపకుంఠనమక్తాతోరణఘృణిశోభిత శతసహస్రగురుపరారోవాజారం బగు
హరిహజారంబుఁ బ్రవేశించి దగద్దగితమణిమయచతురకక్ష్యాంతరంబులు గడచి

యవల వలమానజనంబులవలన లలనాసమేతుండై శృంగారవనంబున కరుగుట
విని యద్దేవుని రాకకై యుద్యానవనవాటికాద్వారంబునఁ గైరవాప్తుం వృణీక
రించు నిగనిగని మరకతాల వెన్నెలగనియగు తిన్నెలుగని వసియింప నెంచు
నవసరంబున. 16

తే. చెలువ యొక్కఁ డె వచ్చె నా చెలువఁ జూచి
కమలయంచును భ్రమసిరి యమరు లెల్లఁ
గనకవేత్రంబుఁ గని దాదిగాఁ దలంచి
యుండి రాఖండలాదు లయ్యువిద యంత. 17

క. హరుని వచోయువతిమనో, హరునిఁ బులోమాసురేంద్రహరునిఁ గురునిఁ
హరి రమ్మనిచె నటన్నఁ, హరుసముతో వారు నలువు రతివినయమునన్. 18

మ. చని వీక్షించిరి భూమి నీళ మొదలౌ చంద్రాస్య లంతఃపురం
బునకేఁగం గమలాలతాంగి యెదపై బొల్వొందు మాల్యంబుచా
టునినల్వఁ ఫణిరాజపీఠమున నీటుల్లుల్కఁ గొల్వై ఖగే
ద్రుసిచేత న్మతుపందు మంకరధరుఁ లోకైకరక్షామణిన్. 19

క. కని మ్రొక్కినఁ గనికరమునఁ, గని కరమున లేవనెత్తి కఱుకంటిం జెం
త నుచితపీఠి వసింపం, బనిచెఁ గిలుచుండి రెదుట బ్రహ్మేంద్రగురుల్. 20

తే. చంక చేతులువెట్టుక సవినయముగఁ, గెలన నిలుచున్న వారి నీక్షించి శౌరి
మీరు గూర్చుండుఁడనిపలుమాఱుఁబలుక, నుచితవై ఖరివారుఁ గూర్చుండి రంత.

క. ఏమీ వచ్చిన కార్యము, కామారి యటన్న ముకుళకరకమలుండై
స్వామి యయుంగనికార్యము, లేమున్నవి త్రిపురదైత్యు లెచ్చి గటన్నన్. 22

శా. స్నానంబుఁ జపముం దపంబు గ్రతుప్ర ల్నాథ్యయము ల్దేవతా
ధ్యానంబుఁ మొదలౌ ధరిత్రి గలశ్రుత్యాచారము ల్దప్పి రిం
కైనఁ దానసచేసి దానవు లజయ్యత్వంబున న్మించి ర
ట్లైనఁ సత్యము శౌచముఁ దయయు లే వావంతయుఁ శంకరా. 23

సీ. చంద్రశాలలయందు సంపూర్ణచంద్రుని గన్నులఁబోపుగాఁ గాంచుటకును
వైడూర్యమయసౌధవాతాయనంబుల సూర్యకరాళి మై సోకుటకును
సురతాంతతాంతలై సురపొన్నపీచిన సురభిమారుతములఁ బొక్కుటకును
శీతశాలంబుల శ్రీచందనహసంతికాహంతాశను సెగఁ గాంచుటకును

తే. భయపడుదురన్నఁగలనైనఁబరులఁదలఁప, రనుటసువ్యక్తమగుఁగదాయసురవరుల
కట్టిసరమపతివ్రత లాంద్రుగాఁగ, నెట్లువారల గెలువనా నెవరికైన. 24

తే. అదియునుం గాక యలతారకాత్మసుతుఁడు
హరవిరించులగుఱిచి యత్యద్భుతముగఁ

దపము గావించి స్వపురమధ్యమున నొక్క-
యమృతకూపంబు వడసె నీయజుసికరుణ. 25

క. అదికారణముగ దైత్యులు, త్రిదశులతో వెఱవ కెదిరి తెగినపనుజులక్
బ్రతుకంజేయుదు రొకనిం, బదుగురిఁగా నజువరప్రభావములనన్. 26

తే. అయిన నేమాయ నిప్పుడాయమృతరసము,సంగ్రహింప నిశాచరాచారమడఁపఁ
బురపురంధ్రీపతివ్రతాచరిత ముడుపఁ, గడ నిశాటుల గెడప నేఁ గంటి నుపమ.

క. అని యోజన దెలిపి కపర్దిని బలమర్దిని సురేజ్య దివిజగణంబుం
బసిచి యజు దూడఁ గమ్మని, వనజాక్షుఁడు ధేనువై యవారితశక్తిన్. 28

తే. ఖచరకిన్నరగంధర్వగరుడసిద్ధ
సాధ్యవిద్యాధరాది నిర్జరవితాన
దుర్గమంబైన దానవేంద్రునిపురం బు
పాయమునఁ జొచ్చి యటమట మాయఁ మొదవు. 29

సీ. రాణించుచును బచ్చతా చెక్కడపునేల మెఱుఁగుపచ్చికలంచు మేయు సొబగు
నర్భకు ల్గనదూడ నవలింప హుమ్మని వలుదకొమ్ములఁ గ్రుమ్మవచ్చు కినుక
చేపినపొదుగు వర్షించుదుగ్ధంబులు సించి వెల్లువలు గట్టించువింత
యొద్దికమిఁదుంగ నొక్కొడ వసియించి యడనెడ నెమరువెట్టెడివిధంబు

తే. గాంచి యొక్కడనుండి యిక్కడికివచ్చి
నొక్కొ [1]యీయావు దూడయుఁ జక్కనచుఁ
నుదు లచ్చెరువంద నందంద మెలఁగి
బ్రమయఁజేయుచు నమృతకూపమునఁ దుఱుకె. 30

వ. అప్పుడు. 31

ఆ. ఆవు బొదిఁ బడియె నయ్యయో కాలుఁగీ, లేమియ మ్మనొక్కొ. యెట్టులనుచు
వగచి దైత్యులెల్ల డిగి యెత్తఁ జని యందు, ధేను వమృతరసముఁ గానలేక. 32

క. ఆవిటుల నేర్చునే మాయావియయిది యనుచుఁ దారకాక్షాసురుతో
నావింతదెలుప దనుజులు, లావింతట నణఁగె నని ప్రలాపాన్వితుఁడై. 33

క. శోకించు తారకాక్షుని, వ్యాకులభావంబు తత్త్వవైఖరి వెలయన్
లోకోక్తులు దెలుపుచును ని,రాకృతిగావించె మయమహాయోగి యటన్. 34

మ. కరపద్మంబున బర్హిబర్హము వొసంగం జూళికాపీనమై
శరముల్ బంగరుబొంగరంబువలె రాజిల్లం గటీలోహితాం
బర మొప్పాఱఁగ నుజ్జ్వలప్రభదలిర్పన్ వార్ధికన్యామనో
హరుఁ డాదైత్యులఁ జేరఁగాఁ జనియె బౌద్ధాకార మేపాఱఁగన్. 35

1 యీయావు చక్కనై యున్నదనుచు.

సీ. మణిమయకోటీరమండితం బగును త్తమాంగంబు ముండితం బైనదేమి
కనకాంబరంబులు గట్టనర్హంబైన కటి కావికోకలు గట్టనేమి
యాయుధోచితమైన హస్తపద్మంబున బర్హిబర్హంబును బట్టుటేమి
జగమునేలంగఁ దేజంబుగల్గియు నిట్టి సన్న్యాస మవధరించుంగనేమి
తే. యహహ సన్న్యాసిగాఁడు సన్న్యాసియైన
దండముఁ గిమండలుపు వెట్టి ధరణి నెన్నఁ
డిట్టివేషంబు గనుఁగొన మెచ్చఁడొక్కొ
యీమహామహుఁడంచు దైత్యేంద్రు లపుడు. 36

తే. తనకు మ్రొక్కిన కుశలమా దనుజులార, యనిన వేదోచితాచారమున మెలంగు
మాకుఁ గీడేలగల్లు నేమంబె కాక, యనినఁ బకపకనగి బుద్ధుఁ డనియె నపుడు. 37

క. ప్రస్తుతియోగ్యమె స్తుతివ్యస్తస్తము పునరుక్తవాక్య మనృతోదితవి
ధ్వస్తము మతివ్యాఘాత, గ్రస్తం బదినిజము సేయఁగా నేమిటికిన్. 38

క. "[1]యజమానప్రస్తర" యను, నిజమా యామాట యిపుడ నిక్కంబైనఁ
"యజతే" యనువాక్యంబును, నిజమని నమ్ముదుము స్తుతికి నిజముం గలదే. 39

క. కనుఁగొన స్తుతి యే మెఱుఁగును, దనుజాధిపులార "కోహితద్వేష" యటం
చనునే యది యెఱిఁగినచో, మనకేటికి నట్టి స్తుతిఁ బ్రమాణము సేయన్. 40

క. మనమెఱుఁగమె యేటికిఁ జెప్పెను స్తుతి "యగ్ని ర్హిమస్యభేషజ" మనుచుఁ
మనమెఱిఁగిన మాత్రమె యది, యయినఁగనుండుఁ గీయుక్తముగాఁగన్.

సీ. కర్మంబు ఫలదాత గా నీశ్వరుండంచు ద్వివిధమై మీమాంస విఫలమయ్యె
నొక్కఁడీవుఁడటంచుఁ బెక్కుఁడీవులటంచు వేదాంతశాస్త్రంబు వితథమయ్యె
హరి యెక్కుఁడంచును హరుఁ డెక్కుఁడంచును బహుపురాణంబులు పాటిపన్ని
నైకవిధ్యంబు లేవరయఁగా స్మృతుల నేతెఱఁగునఁ దీసిన దీయఁజ్చు
తే. దానము లొసంగి ద్విజుల నుద్గ్రనరక
కూపములఁ ద్రోయుదురె మేలుగోరి తమకు
బుద్ధిహీనులు ప్రతిమలఁ బూజసేతు
రనఁగ నెందును వినరె ప్రజ్ఞోధ్యులార. 42

సీ. అకలంకులార యింకొకకర్మతుల యవివేకంబు వినుఁ డతివిస్మయంబు
గర్మంబువలన వైకల్యంబు గలుగుఁ గలుగఁ బ్రాయశ్చిత్తకలనమునను
బోనఁట పాచితంబునను వైకల్యంబు బోరయఁ బోనఁట హరిస్మరణమునను
ఆదియె నిశ్చయమైన నాస్మరణము మున్నె సేయరాదే యేమి సెల్లెఁ దమకు
తే. నేర్పుతోఁ గొంగసైతిని సెయ్యివెట్టి, కరఁగి కన్నులనిండినఁ గానకుండఁ
బట్టికొనవచ్చునను మతిభ్రష్ట గలఁడె, కలఁడె యనఁగ నేల తాదృశు ల్కర్మరతులు.

[1] "యజమానఃప్రస్తర."

సీ. స్నానంబువలన మోక్షంబు గల్గిన నీరుకాకి మోక్షంబు గలుగవలదె
కాక ధ్యానమున మోక్షము గల్గినను దటాకము బకంబులకును గలుగవలదె
ముక్తి ప్రదక్షిణంబులఁ గల్గునన్న ను కాకిగద్దలకును గలుగవలదె
పుడమిఁ బశ్చాలంబమున స్వర్గమన్నను బలలభక్షకులకెల్లఁ గలుగవలదె

తే. కాననస్థితి బోయకుఁ గల్గవలదె, బిలములందున్నఁ గలదె గబ్బిలములకును
గానయందున్న మోక్షంబు గానరాదు, తృణికవిజ్ఞానమునఁ నై మోక్షంబు గలుగు.

సీ. ఎక్కడివేదంబు లేడయాచారంబు లీవట్టిభ్రమలు మాకేలపుట్టె
నవియెల్లఁ గల్ల లెట్లనిన "గ్రావాణఃప్లవంతే" యనవె ఱాయి వారిఁ దేలు
నేనిర్ణయంబెద్దియిదిగో "ననుదితేజఃపేరాతి" యం "చుదితేజఃపేరాతి" యనుచుఁ
గ్రతుపశువునకు స్వర్గస్థితి గలదఁట యటులైన యజమానుఁ డాత్మజునకుఁ

తే. బశువుఁ గావించి దివినుండఁ బనుపరాదె
చెల్లఁబో నోరెఱుంగని జీవములను
గూయగాఁ బట్టుకొని గొంతు కోయవలెనె
తినమరిఁగి సేయుదురుగాక దనుజులార. 45

క. ధరలో వినరె "యహింసా, పరమోధర్మ" యనియంచుఁ బ్రాణివధను జే
తురె యకట యజ్ఞవిధియని, యరయఁగనది యజ్ఞవిధియె యగుఁ జింతింపన్. 46

క. ఏతఱి విధియంచుం బశు, ఘాతమె మంత్రోక్తి నిదియొకటి సత్యమె యా
రితి "నహింసా త్సర్వా, న్భూతాని" యటంచునుడువఁ బో శ్రుతి యహహా.

క. తల పేనైనను జంపక, నలిచి విడువవలయుఁ ద్రోవ నడుచునపుడు చీ
మలనైనఁ ద్రొక్కకయె పో, నలయుఁ గొచ్చెరకె జంతుపథ కొఱగామిన్. 48

క. నమిదాజ్యపశులు శిఖ భ,స్మములై ఫలమొసఁగెనేని మరుధరనిడుఁవీ
జములు ఫలింపవె యేటికి, శ్రమ తృణకర్మములు భావిఫలదము లగునే. 49

సీ. అంధున కొదవునే గంధేభగామినీలోకశృంగారావలోకనంబు
బధిరున కబ్బునే మధురాభరాధరాకథితనర్తోదితాకర్ణనంబు
నిర్ధనుఁనకుఁ జేరునే నీరజాననారదనచ్ఛదాచ్ఛిదారంజనంబు
కడునపుంసకునకుఁ గల్గునే కలకంఠకంఠికారతికేళికాసుఖంబు

తే. కర్మఫలసాధనములు భంగంబు లొందఁ
గర్మఫల మెట్లుసిద్ధించుఁ గనరుగాక
ఘటము ఘటియింపఁ దగు మృత్తికను జలంబు
లోనఁ గలసిన ఘటముగాఁ బూను టెట్లు. 50

శా. రంభాభోగముఁ గోరి యాగముల కర్థం బెల్ల వెచ్చించు టా
యంభోదంబులఁ జూచి చెర్వుజల మావ్యంతంబుఁ జల్లించుట

ల్సంభోగేచ్ఛ జనించెనేని మఱియేశ్వర్యరత్నము ల్లేరొకో
సంభోగింపఁగరాదె కానరు జడుల్ జ్ఞానంబు సామాన్యమే. 51

వినుఁ డొకటి బ్రహ్మమఱుదులు, జనకకుమారకులు మఖముసల్పిన రంభా
వనితం గలయుదు రటులై,నను లేవే వావివర్తనలు యజ్వలకున్. 52

మ. వికటం బింతియెకాక తృప్తియగునే వేయైన శ్రాద్ధంబుచే
నకటా ప్రేతల కట్టులైన మఱియేలా యూరికిం జద్దిగ
ట్టుకపోఁగాఁ దనపేరు సెప్పికొని యింట్లోవారె బోనేయుమం
చొకమాటాడి చనంగరాదె తనబాహు ల్మ్రాన్పి మోపేటికిన్. 53

తే. కాక పితరులు కూటికిఁ గాతురనినఁ, దెలియదే యందునసై పుణ్యకలుషఫలము
లనుభవింపమి మరలి యీ యవనియందు, జనన మొందమి శేముషీసాంద్రులార.

శా. లోలంబై జలరాశిలోఁ బొడము కల్లోలంబు వేలాహతిం
దూలక్ వేఱొకవీచి వచ్చుగతి జంతుశ్రేణిలో నొక్కఁ డా
చాలింగూలినఁ బుట్టునొక్కఁడు పునర్జన్మంబు లేదెన్నఁడుం
జాలుం బుణ్యము దుష్కృతంబనుచు దుశ్శంకం బ్రవర్తిల్లుటల్. 55

సీ. సురఁద్రావుచుండు మీగురుఁడు భార్గవమానిపాలుఁ జేసరకకూపమునమునిఁగెఁ
జలపట్టియధ్వరాశ్వముల దొంగిలిపోవ వాసవుం డేరొరూపమునఁ గూలె
నేకర్మములులేక యిచ్చగా విహరించు సనకాదు లెట్టియాతనలఁ బడిరి
బలవంతమున గురుకులకాంతఁ బట్టినవనజారి యేదోష మనుభవించె

తే. బళిర వారికిలేనిపాపములు మనకె, గలిగెనే తనయు క్తిని గద యటన్న
గాయమెడలిన మోక్షంబుగాక మఱి శరీరమేఁడది సుకృతదుష్కృతము లేవి.

క. సత్తెనదెల్ల క్షణికము, నిత్యము గాదంచు వాహనివహమువలెనే
చిత్తెన జీవుఁడటువలె, సత్తె క్షణికకుండుగాక శాశ్వతుఁ డగునే. 57

క. ఎటువలె నున్నది పటమిది, ఘటమిది యనుచోటఁ బటిని గలజ్ఞానంబౌ
ఘటిలేదు ఘటజ్ఞానము, పటిలేకటు గానఁ గనుఁడు ప్రత్యేకముగన్. 58

తే. అఖిలభోగానుభవయోగ్య మైనతనువు, వడసియును జపతపములపాలుసేసి
సౌఖ్యమొందక చెడుమూర్ఖజనులఁ దెల్పఁ, బూటయేమాకు వారట్టెపోవనిమ్ము.

క. మొదటికి నిహమే లేకట, పిదపం బరమెటులుగల్గు బేలుఁదనముగా
కిది మతముగాదు నామత, మిది గైకొనుఁ డిహపరంబు లీచుటనై కల్గున్. 60

తే. అప్పగొనియైన దొంగిలియైన లెస్స, జిహ్వ కింపైనదాని భుజింపఁబలయుఁ
గంటికింపైనకాంతలఁ గలయఁబలయు, బ్రదుకుదినముల మోక్షంబు వెదకనేల.

తే. ఈతని సర్వజ్ఞుఁ డన మారజి త్తనంగ, నేనె తన్నామములు సెల్లె నీశ్వరునకు
నతని కివి చెల్లుననిన మాయాముకుందు,నెఱుఁగకేటికి వలచె దైత్యేంద్రులార.

వ. అని ప్రత్యక్షానుమానప్రమాణోత్తరంబు లగు హేతువాదంబుల బుధుండు బోధించిన సిద్ధం బని నమ్మి వేదంబు లర్థవాదంబు లనువారును యజ్ఞవిధు లజ్ఞ విధులనువారును శాస్త్రార్థంబు లపార్థంబు లనువారును నై బహుకాలంబు చారు తరవేదాచారు లగు త్రిపురనిశాచరులు శిక్షింపంబున సత్పథాచారులు యథేచ్ఛాసం చారులు నైనవారివిధంబు చారులవలన విని యింద్రాదిగగనచారులు గతవి చారులై యుండి రంత. 63

శా. శ్రీమద్బుద్ధముసీంద్రుఁ డంతిపురి గౌరీపూజ గావించు సు
త్రామారాతికులాంగనామణులఁ జేరంబోయి తద్భూపురే
భామావాత్స్యము మానసంబు గలఁపం గందర్పవర్ధోదిత
వ్యామోహం బతివేలమై నిగుడఁగా వారిన్నిరీక్షించుచోన్. 64

క. పరపురుషుఁ డెవ్వఁడో యిట, కరుదెంచె నటంచు దానవాంగన లవనీ
ధరకన్యగర్భగృహమున, కరగి రపుడు దాది నిలిచి యమ్మునిఁ గనియెన్. 65

తే. అరసిచూడఁ ద్రిమూర్తులయందు నొకఁడ, వింతయే కాని యన్యుల కిట్టిదివ్య
తేజ మొడఁగూడనేరదు దేవదేవ, తెలుపుఁడన బోడిదేవర తెల్లిపె నపుడు. 66

క. బుద్ధుఁడ నసు గొలిచినభవ, బద్ధుల రక్షింతు నిహము పర మొసఁగిచుట్ట
సిద్ధముగా నావచన మ, బద్ధముగా దసిన దాది పర్వునఁ జనుచున్. 67

క. ఈవేళ మ్రొక్కఁబోయిన, దేవర యెదురయ్యె బుద్ధదేవర మనకుఁ
గావలసిన వరమొయఁగ, దావచ్చినవాఁడు రండు తామరసాక్షుల్. 68

క. అని దాదిపలుక దేవుం, డనుభక్తిని సతులువచ్చి యంఘ్రుల కెఱఁగం
దనువు పులకింప మునిలై, మ్మని వనితలనెత్తి యిట్టులనియెం బ్రీతిన్. 69

ఉ. హృద్యముగాదు మీర లిట నీశ్వరియించును భూపదీపనై
వేద్యము లిచ్చి యాప్రతిమ నేయువిధంబులఁ బూజసేయుట
లోద్యముగాక యేఫలము సూపెడి యాళ్కను నీళ్లుపోసినఁ
వేద్యము లాఫలార్థులకు కృత్యములుండఁగ నీసృథాశిలల్. 70

తే. రాజముఖులార శుక్రవారనున బాహ్యజలముల మునింగిబ త్తిబి త్తలియెరావి
కాఁగలించిన మీకెల్ల కార్యసిద్ధి, గలుగు నామాట సత్యము కిల్లగాదు. 71

మ. అనినఁ మంచిదె యందు లేనగవుతో నబ్జాక్షు లంతఃపురం
బునకేగంగఁ దదంగసంగతమనోబుద్ధ్యాదులై మారుమో
హనబాణంబులు సోఁకి మ్రాన్పడియె నాయశ్వత్థమై బుద్ధు డా
వనమధ్యంబున నుండె లౌల్యము దళవ్యాజంబునం దెల్పుచున్. 72

తే. చంద్రసూర్యమరుత్తులు సంచరింప, నళికి కడకడఁ త్రోవల నరుగుచున్న
భ్రమరసనమున కొకనాఁడు ప్రమద మమర, నమరపరిపంథివల్లభ ప్రమద లరిగి.

ఉ. పొన్నలు పోకమ్రాఁకులును బూచినసంపెఁగలుఁ మధూకము
లిన్ననినారికేళములు తియ్యనిద్రాక్షలు గుజ్జుమావులుం
గన్నులగోరగించు జిగిగల్గిన మోదుగులుఁ వనంబులో
నన్నియుఁ జూచి కాంచి చెలు లచ్చట నచ్చటఁ బూలుగోయుచున్. 74

క. పదిరెండేడులపాయపు, సుదతీమణి యవయవములు సొబగుదలిర్పఁ
గుదిగొనఁ జిగిర్చి తమకఁ,బ్బెదుటం గనుపట్టురావు లీఱించి నతుల్. 75

క. బుద్ధమునిఁ జెప్పినటువలె, బద్ధాదరచి త్తవృత్తి పాటించి తమిఁ
సిద్ధంబుగ మనకోరికె, సిద్ధించు నటంచుఁ గొలనుసేరి పురంధ్రుల్. 76

సీ. కురువేరు మొగలిరేకులుపెట్టి యల్లినజడవిప్పి కీల్గొప్పు సవధరించి
బిగిచన్నుఁగవ గుత్తమగుముత్తియపుజంటఅవికె నడల్చి హారములు దివిచి
తళుకులేఁజెక్కుటద్దముల విద్దెముచూపు కట్టాణికమ్ములు కదియ నదిమి
చిలుక బరంతిచీరెలు గట్టుపైనుంచి వెడఁగు చెంగావిపావడలు విడిచి

తే. మారుఁ డొఱపీయ మెరయుకటారు లనఁగ
సోకుమూఁకనింటారులు సోలిగాఁగఁ
గొనమ రాయంచబారుల యుదుటు చెగడి
కొలనుసొచ్చి విహారము ల్సలుపునపుడు. 77

సీ. పెంటిఁ గానఁగలేక బిస్సున వలిగుబ్బచంటవ్రాలెడు చక్రవాకమునకుఁ
దల్లిఁ గానఁగలేక తళుకుబి త్తరి తేటిపాలుఁగన్నలవ్రాలు వాలుగకును
గొదమలఁగానక గుమిగూడి యలకభాగమ్ములఁగ్రమ్ము భృంగంబునకును
దోడియంచులఁబాసి తొగరాకుటడుగులఁ బెనఁగెడురాయంచపిలుకలకును

తే. చెలికి తప్పించుకొనుచు బిట్టులికిపఱచు, కలికి నవ్వించు రావె యీవలికి నీవు
వలికి వెఱచిన నని కేరి పలికికొనుచు, వెలఁదిమిన్నలు నీరాడి వెడలునపుడు.

తే. వారి వీక్షించి యామునవారి వెడలి, గోపవారిజనేత్రలు కోక లడుగ
వచ్చునాఁటి విలాసంబు మెచ్చుకొనుచు, నుల్లమున నెన్నెఁజెట్టున నున్న శౌరి.

సీ. అపుడె వెన్నాడు దుర్యశమన నంసభాగమునఁ గన్పట్టు కీల్గంటుతోడఁ
బదిలమైయుండుము హృదయమా యనురీతిఁ జనుఁగవగదియు హస్తంబుతోడ
నిది దాఁచుకొన్నఁ దా నేమిసేయునటన్న కరణి నందుంచిన కరముతోడ
నభిమానములు ప్రోవుమని నమస్కృతిసేయు గతిమించు నానతాంగంబుతోడ

తే. చెళుకుఁ జూపులు నునుసిగ్గు మొలకనవ్వు
కదలుపిఱుఁదును మిగులసింగార మొలకఁ
గులుకునడఁ జేరి దిసమొల పొలసుదిండి
లేమ లశ్వత్థములఁ గొఁగిలించి రవుడు. 80

మ. అసురాభ్యాలు కొంగిలించుతఱి నయ్యగ్నిష్ఠనారాయణుం
డనమాస్త్రోపమరూపరేఖఁ దగి బుద్ధాకారుఁడై తాను ది
గ్వసనుండై దనుజాంగనాకుచతటీగాఢాంకపాళిక్రియా
రసికుండై కళలంటఁజొక్కిరి సతుల్ రాగాబ్ధినిర్మగ్నలై. 81

మ. జను లగ్గింప జలంధరాసురుని వేషంబూని తత్కాంతబృం
దను గానింపఁడొ గొల్లగుబ్బెతల మానంబెల్లఁ గొల్లాడఁడో
దనుజధ్వంసికిఁ గ్రొత్తయే త్రిపురకాంతాసంగధార్ష్యంబు గ
ల్గినఁజాలుం జెలులేదనైనఁ గలయుఁ లీలావినోదంబులన్. 82

తే. అంత మఱియేమిచేసెనో యసురసతుల, బుద్ధదేవర యిదియేల ప్రొద్దుపోయెఁ
గడుమకథవిను మాప్తిత్యగణము గొలుచుఁ, గమలలోచనుఁ డీశుఁడెంగటికి నరిగి.

సీ. తనమహీమహిళ శాంగంబుగాఁజేసి కిన్నుల రెంటిఁ జక్రములుచేసి
బలితంపుటూర్పుగాడ్పుల హయంబులుచేసి యాత్మ జాగ్రేసరు యంతఁజేసి
యగ్రజుబలగ మి ల్లస్త్రాసనముఁజేసి సైజయా చిలువశింజినిగఁజేసి
బలములయం దర్ధబలము రథిఁజేసి తనుసము త్తేజితాస్త్రముగఁజేసి

తే. చటులలయవహ్ని చిటచిటచ్ఛటలు వొదల
దైత్యపురములఁ గూర్చి దగ్ధంబుచేసి
శంకరుఁ బురారి యనిపించె జగముఁదండు
శ్రితజనయశస్కరుఁడు లక్ష్మీశ్వరుండు. 84

మ. కురిసెం గల్పకపుష్పవర్షములు రక్షోరాజధిల్లఁగా
మొరసెన్ నిర్జరదుందుభుల్దివి మహాంభోవాహగర్జార్భటిన్
నెరసెం దెల్వి సమస్తదిగ్వలభులన్ నిర్నిద్రహర్షస్థితుల్
దొరసెన్ వేల్పుల సెమ్మనంబులకు నుల్లోలంబుగా నత్తఱిన్. 85

క. శ్రీవిభుఁ డిటువలె బుద్ధుం, డై విహరించినవిధంబు హర్షము మీఱం
గా వినువారలు ప్రబలుదు, రీవసుమతి సుమతిశుభసమృద్ధులతోడన్. 86

గద్య. ఇదిశ్రీరామభద్రదయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తతరాష్ట్ర
భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయ సకలవిద్వత్కవిజనవిధేయ భరణీదేవుల నాగ
నామాత్యసుతాసముద్ర సమున్నిద్రపూర్ణిమాచంద్రరామమంత్రీంద్రవ్రణీతం
బైన దశావతారచరిత్రం బనుమహాప్రబంధంబునందు నవమాశ్వాసము.

తొమ్మిదవ యవతారంబగు బౌద్ధావతారము సమాప్తము.

౧౦. కల్క్యవతారకథ.

దశమాశ్వాసము.

క. వినుమీక హరి కల్యంతం
బునఁ గల్క్యవతారభావమున మ్లేచ్ఛుల నె
ల్లనడంచి ధర్మసంస్థా
పన మొనరింపఁగలఁ డవనిపాలకతిలకా. 1

క. అని శ్రీవైశంపాయన, ముని దెల్పిన మగుల మోదమున జనపాలుం
డనఘూ కల్క్యవతారము, వినుపింపుమటన్న మూసివిభుఁ డిట్లనియెన్. 2

క. శ్రీకృష్ణుఁడు మహిపీడో్కాని, వైకుంఠము సేరినపుడె వచ్చిం గలిరా
జా కల్లోలిన్యధిప, త్తొకోపన నేలఁజాల శతఁ డల్లభుఁడై. 3

సీ. బలినివంచించిన మలినాత్మకుసికాళ్లు గడిగిననీళ్లు గంగాస్రవంతి
యందులోఁ గలసిన యమున వేరైయున్న నదియేమిబ్రాతి నైల్యంబు దొరసె
చూడసరస్వతి బొత్తువైఖరినుండు గుప్తగామినియది కొఱయె మనకుఁ
బరికింపఁగా సహ్యగిరియూట కావేరి యంబులంటినఁ బడిసెంబువట్టుఁ

తే. బుష్కరిణులందుఁ గడుఁబ్రాచి పొరలీయుండుఁ
జెప్పఁగారాదు వారాశి యుప్పనీళ్లు
మంచిగుంటల జలములే మంచిఁనుచు
జనులు దెచ్చిరి కల్క్యభిషేకమునకు. 4

క. అనృతములు వేదమంత్రము, లని బౌద్ధులు సైర్వరవృత్తి నభిషిక్తునిగా
నొనరించిరి కలి నిలకుం, గనుఁగొని పాషండగణము గర మలరారన్. 5

సీ. వరలోకదృష్టికి మబుఁగైనకైవడి శ్వేతాతపత్త్రంబు చెన్నుమీఱఁ
బరిహృతాహంకారఫణిరాజు మేనుబ్బఁ జామరానిలములు సందడింప
సుగుణహంసములఁ బోఁ బుగుమెఱుంగుల రహివేత్రి కనకనేత్రములు పొదల
సకలపాపోపదేశములఁ జందమునఁ 1జార్వాకవారముల కైవార మమర

తే. యవనికోటశకమలయాళసింధు, పారసీకాదిభూవరు ల్బలిసికొలువ
నలువుమీఱి సధర్మసింహాసనమున, నిండుకొలువుండెఁ గలినృపాఖండలుండు. 6

---

1 చార్వాకవారముల్ [బ్రా]శీసెఱ.

మ. దయ వర్ణాశ్రమధర్మరక్షణము నౌదార్యంబు దాక్షిణ్యము
న్న యముం గల్గిన క్షత్రవంశజుల చెంత న్నిల్వ కేవెందుని
ర్దయులౌ మ్లేచ్ఛులఁ దుచ్ఛజాతుల సముద్యత్ప్రీతి వర్తింపు దు
ర్న యులం చెన్నకు లక్ష్మీ వారలెకదా నాప్రాణబంధు ల్మహిన్. 7

క. శిష్టాచారులు లేమిని, కష్టాత్ములఁజేసి వెనుకఁ గార్పణ్యముచే
భ్రష్టులఁజేయుము నీవిఁక, జెట్టా పోపొమ్ము సీమసీమలమీఁదన్. 8

సీ. శాబరమంత్రము ల్సఫలంబులుగఁ జేయు వేదమంత్రము లెల్ల వృథ యొనర్పు
మెన్నెన్నివిధముల హీనజాతులనుండు ముత్తమద్విజులందు నుండవలవ
దుండిన బ్రతుకునీ కుపయోగముగనుండు సద్ధర్మభక్తులు సాగనీకు
వివిధశాస్త్రార్థము ల్వ్యాఖ్యానింపఁగనీకు ధర్మశాస్త్రంబులు దలఁపనీకు

తే. కామశాస్త్రంబు ముఖ్యంబుగా ఘటింపు, బౌద్ధచార్వాకజైనకాపాలికాది
మతము లెచ్చింపుము శ్రుతియుతము లుడుపు,తిరుగు మెల్లెడ శూరదాదేవి నీవు.

వ. అని మఱియు వారివారిం దగునుద్యోగంబుల నియోగించి శూద్రనృప లక్ష
ణంబుల ముద్రితుండగు కలి మదోద్రేకంబున రౌద్రసమున్నద్రుం డగుచు
ధర్మపురుషుని కొదవపాదంబు గెంటింప కంటికి నిద్రరాదని వెదకుచు భూగీ
రథీతీరంబున గోరూపధారిణియగు ధారిణింగూడి నడయాడు ధర్మపృషభంబుఁ
బ్రసభంబునం దన్ని తన్ని రాకరణకుపిత భవజ్జనక పరీక్షత్ప్రీతిహతుండై తదను
మతంబున స్త్రీద్యూతపానాదుల వసించియున్న వాఁ డింకం గొంతకాలంబు
భవాదృశులగు రాజులకు వెఱచి యీమేరపర్తించు నంత యథేచ్ఛం బ్రవ
ర్తించుఁ దత్క్రమంబుఁ గొంత వినుపించెద నాకర్ణింపుము. 10

క. జనపతులన్నము భూసుర,జనములు వేదములు సతులు స్మరగేహములం
బనివడియమ్ముదు రింకన్, వినుమీ కలియుగము దుష్టవృత్తి నరేంద్రా. 11

క. ధనమిచ్చు నతఁడె యేలిక, ధనమిచ్చినవాఁడె మగఁడు తరుణులకెల్లన్
ధనవంతు నాశ్రయింతురు,ధనము ప్రధానంబు దుష్టతరకలివేళన్. 12

క. క్రతుధానవ్రతములకుం, బ్రతివిధులొనరించికొందు బ్రాహ్మణకులులే
శ్రుతులు పఠింపరు గీతా, శ్రుతిచదువుదు రదియుఁబోవ సురనదితోడన్. 13

సీ. క్షితినిధర్మంబు మించినలేదు వాన వానలులేమి క్షామంబు బలియు లెన్న
క్షామంబు ప్రబలినఁ గడిచేసి యన్నంబు భుజియింప దొరకమిఁ బ్రజలు నొగిలి
యుడవులఁబడి యాకునలము మెక్కుచు నెవ్వఁడే నవూర్వంబుగా నున్న కాయ
పండుదిన్నను వానిబట్టుక యుదరంబు చించి లోపలిది భక్షించికొనుచు

తే. హ్రస్వదేహులు హీనాంగు లల్పధనులు
క్రూరు లశైకతత్పరు ల్కుటిలమతులుఁ

జోరు లనోన్యభక్షు లాచారదూరు
లగుదు రటమీఁదఁ గలియుగాంత్యంబునందు. 14

తే. జగతి ధర్మార్థకామమోక్షంబు లనఁగ, నలు నాలుగగనుపుల చెఱుకుఁగోల
ఆది తుది నీరసంబు మధ్యద్వయంబు, సారమండ్రు కుయుక్తి దుర్జనులు గలిని.

తే. కలియుగము దుష్టయుగమంట కిల్లమాట
కలియుగమువంటి మంచియుగంబు లేదు
సతికిఁ బతిభక్తివలన మోక్షంబుగల్గు
శూద్రులకుఁ గల్గు విప్రశుశ్రూషవలన. 16

చ. కృతయుగవేళ జ్ఞానమునఁ ద్రేతఁ దపంబున ద్వాపరంబునం
గ్రతువుల గల్గుము క్తి కలికాలమునం దవి లేకయున్న సం
తతము హరే ముకుంద రఘునాథ యదూద్వహ యంచు మించు స
న్మతి నుతియించినం గలుగు మర్త్యులకెల్లను ముక్తి భూవరా. 17

సీ. నూటిలో నొక్కఁ డేపాటిదానంబు గావింపఁడే యంచును వెక్కివెక్కి
వెయ్యింట నొకఁడైన వేదంబుచదువఁడే ఘోణిగుఁ డటంచుఁ జూచిచూచి
పదివేల నొకఁడైనఁ బట్టెఁ డున్నము పరదేశి కిడఁడె యంచుఁ దెలిసితెలిసి
లక్షలోపల నొక్కలలనయైనను సాధ్వియై యుండదే యని యరసియరసి

తే. కోటి నొకపుణ్యమైన గర్దానఁగలేక, సంచరించుచు ప్లేచ్ఛదేశములలోన
ధర్మపుషభంబు కొదవపాపంబుఖిలి, బిబుధపురిఁజేరె కలి కేకవేసె ననఁగ. 18

సీ. బాలరండలు గొడ్డుబ్రహ్మచారులు మహావ్రతము లన్వేషింతు రతిశయముగఁ
జక్కనినిజకులసతులకు జారులఁ గూర్తురు సంసారికులు యథేచ్ఛ
శాంతులు గండదోషములుఁ దద్దినములు భూసురు లెంతుఁ భోజనేచ్ఛ
బలుకఁ బోయినఁ గొండెములు పల్కుదురు రాజసంసేవకులు దొరచనువు గోరి

తే. యజ్ఞసింతురు శ్రుతులు దానార్థులగుచు
నేరుతురు శాస్త్రములును బాండిత్యమునకె
నైష్ఠికత పూనికొండ్రు ప్రతిష్ఠకొఱకు
ధార్మికులులేరు కలియుగాంత్యంబునందు. 19

సీ. బ్రహ్మసూత్రమెకాని బ్రాహ్మణోత్తములకుఁ గలుగదు షట్కర్మగౌరవంబు
పరదారపరధనహరణవృత్తియెకాని ధరణీశులకు లేదు ధర్మబుద్ధి
కపటమార్గమెకాని క్రయవిక్రయంబుల న్యాయంబులేదు వైశ్యాన్వయులకు
ధర్మశాస్త్రంబులు తారుసెప్పనె కాని వినరు విప్రులచేత వృషలకులులు

తే. జ్యోతిషము వైద్యసంగీతశాబరములు, నేర్చి చండాలశాదులు నిఖలభూజ్యు
లౌదు రిల్లాండ్రు త్యజియించి యాత్మపతుల, నర్థవంతులఁ గూడుదు రభిమతముగ.

సీ. [1]అన్న దాతలమంచు యాయజాకులమంచు దొరలచే రూకలు దోచువారుఁ
గడుపుకక్కుఁజేతిఁ గావికోకలుగట్టి యతులమంచును భిక్ష లడుగువారుఁ
దల్లిదండ్రులఁజంపి ధనమెత్తుకొనిపోయి చెలఁగి తొత్తులపొత్తు గలయువారుఁ
గాసుపీనములకై కలహించి యతిరోషవివశులై ప్రాణము ల్విడుచువారు

తే. దూరపరదేశి నని పంచఁజేరి రాత్రి
వేళ యిలుసొచ్చి ధనమెల్ల వెరఁజువారు
నవిరతంబును జూదంబు లాడువారు
నగుచుఁ జెడుదురు కలియుగాంత్యమున జనులు. 21

తే. అవని నొక్కొక పుణ్యాత్మురాలు పలసిఁ, జంపకయె జారువెంబడి జరుగుఁగోని
పిట్టపిడుగున మగనిఁ జంపింప కిల్లు,వెడల దిల్లాలు కలియుగవిలయవేళ. 22

తే. ఎన్న నై దేండ్లనైన నాతేండ్లనైన
బిడ్డలనుగండ్రు కన్నెక ల్గొడ్డునీఁగి
పతియు నొకయేఁటఁ బెద్దలు: బదియునాఁటి
నేండ్లు పరమాయువగుఁ గలికాలచ్ఛకతన. 23

వ. అట్టి సమయంబున. 24

శా. శ్రీమద్విష్ణుయశోభిధానమున రాజిల్లుక మహీదేవసు
గ్రామం డొక్కఁడు సర్వసంపదల విభ్రాజిష్ణువౌ శంబళ
గ్రామాభిఖ్యపురంబులో నతనిభార్యారత్న మబ్జాలయా
హైమగ్రావసుతాభయై తగు సుశీలాభ్యాసి శీలంబునన్. 25

సీ. కలనైన మగవానిఁ దలయెత్తిచూడదు కలకలనవ్వుచుఁ బలుకబోదు
కులటలఁ గూడదు తొలఁగనీయదుసైఁట మీఁదగాళ్లసైకోక మెదలనీదు
విభునితోఁ జెప్పక వెడలదు వాకిలి పారుగిండ్ల నిరుగిండ్లఁ బ్రొద్దుగడప
దధివ్రుడు బిల్చినట్లైన దిగ్గునవచ్చు మమత దేవోపచారములు సలుపుఁ

తే. బ్రతిదినము నత్తమామల బత్తి సేయుఁ, దోడికోడండ్రఁ గనుసయిదోడుజాడఁ
బరిజనంబుఁ బోషించుఁ బ్రజలరీతి, సరసభాషణసాధ్వి యప్పరమసాధ్వి. 26

క. ఆపుణ్యసాధ్వి కాత్మజుఁ,డై పుట్టును గల్కి యనఁగ నంభోనిధిక
న్యాపతి పంచగ్రహములు, దీవితముగ నుచ్చసంస్థితిం బొరయంగన్. 27

క. లౌల్యప్రథానమై తగు,బాల్యము గ్రమ్మియించి తరుణభావము దనరం
బాల్యము భూతలమిఁక నని, లౌల్యంబున గల్కివిజయలంపటుఁ డగుచున్. 28

సీ. తళుకుబంగరుచెఱంగులయోర తలపాగ తలకుఁ జెవంచు మిన్నలతురాయి
మొసలివా యొంటుల మిసిమికస్తురిబొట్టు నంగిసై బొసఁగు వజ్రంగిజోడు

---

1 అన్నులు థరియించి.

కజుజన్మ బిగిపట్టు నడికట్టు పడిదలపట్టంబు నేజయు బాగుదేర
నరసుఖాగమున బాగైనతూణీరంబు-కరమున జీనిసింగాణివిల్లు
తే. వెఱయ నుచ్చైశ్శ్రవముఁ బోనిమించు తెల్ల, తేజిపై నెక్కి తేజంబు తేజరిల్ల
వెడలు దిగ్విజయార్థియై వేదబాహ్యా, గళితధర్మైకజీవాతు కలికిదాతు. 29

సీ. జోడన ల్దాల్కించు శూరసేనాంగబంగాళము ల్పంచబంగాళముగను
జుట్టువేడెమువెట్టుఁ జోళనూళవగౌళపాంచాలములు పటాపంచగాఁగ
రవగాలు సెఱపు సౌరాష్ట్రగూర్జరలాటమత్స్యభూములను దుమార మెగయ
నిబ్బరంబుగ నూకు నిషధమాగధసింధుమేదినీంద్రులు కంచుమించు గాఁగఁ
తే. గర్కకర్కశతరఘురాఘూతజాత, నూతనశ్లోకరేఖకాజాతభూత
లోదరీమేదురీభూతసాదరార్పి, తాత్మనఖముఖభంగి మాయాతురంగి. 30

మ. జవలీలాహసితానిలం బగుజిరాసంజోకగుల్మంబుమేల్
రవగాల్‌జోడన చుట్టువేడెము లొనర్పం బుట్టుకెందూళ్ళిత్
తవతౌరంగికఖడ్గఖండితసమ స్తమ్లేచ్ఛతుచ్ఛాంగర
క్తవిలోలంబయి మించు భూతరుణికిం గాళ్రీరచర్చాకృతిన్. 31

క. ఈరితిఁ గల్కి జనసం,హారము గావించి తెలిసి మహిధర్మము వి
స్తారము సేయుననఁ విని, కౌరవముఖ్యుండు మునిశిఖామణి కనియెన్. 32

తే. విష్ణుయశునకు విష్ణుఁ డావిర్భవింప, గారణంబేమి యతఁ డెట్టిఘనతపంబుఁ
జేసెనో తనీయచరితంబుఁ జెప్ప మనిన, వ్యాసమునిశిష్యుఁ డిటువలె నానతిచ్చె.

సీ. అవనీశ తొల్లి స్వాయంభువమనువు బ్రహ్మర్షి లోకశరణ్యమైన నైసి
శారణ్యమునఁ దర్పకారి జటావాటినిలరు వేలుపుటేటివలేఁ దనర్చు
గోమతీద్వీపవతీమణితటమున ద్వాదశాక్షరమనుమంత్రము జపంబు
సేయుచుఁ గలశాబ్ధిశాయిఁ గూఱిచి పూర్ణతమనిష్ఠ మును లద్భుతంబు సెంద
తే. దశశతాబ్దంబు లతిఘోరతప మొనర్ప
మెచ్చి కనువీనుకవణంబు మెక్కు పక్కి
జక్కివై నెక్కి తనయిరుపక్కియందు
నలువ మొదలైన వేలుపు ల్బలసికొల్వ
శౌరి యాతని కెదుట సాక్షాత్కరించె. 34

చ. కమలదళాతుఁ డిట్లు దనకట్టెదుటం గనుపట్టినం బ్రమో
దము మదిఁ గ్రమ్మ నమ్మనువతంసము వేఁటికి నాతపంబుఁ జ
న్నము ఫలియించెఁగా యని నమస్కృతులుఁ జుతులుఁ ఘటింప వేఁ
డుము వర మెట్టిదైన ననుడుఁ విని యాతఁడు శౌరి కిట్లనున్. 35

సీ. శతపత్రదళనేత్ర జనవత్రయంబు మత్పుత్రుఁడవై నీవు పొడమవలయు
నా ధర్మసంస్థాపనముసేయ నీకునే సుతుఁడనై జనియింప మతిఁ దలంతు

నన దశరథుండయ్యె మనువు దొల్లఁ దదీయ జాయశీల కౌసల్య యయ్యె
హరి రాముండయ్యె రెండవపరి దేవకీసుదేవు లగుటయు వారియందుఁ

తే. గృష్ణుఁడై విష్ణుఁడుదయించె నింకవిష్ణు,యశుఁడు దేవప్రభయనఁగల్క్యంతమునను
వారెయుదయింపఁగల్కియైశౌరియవత,రించికృతయుగచర్యఁ గావించుఁగలఁడు.

క. ఈకల్క్యవతారక్రమ, మాకర్ణించిన జను ల్సదారోగ్యశుభ
శ్రీకలితు లగుదు రతులగు, ణాకర జనమేజయక్షమాధ్యక్షమణీ. 37

సీ. సకలసత్కవినుతాప్తాదశోవర్ణనాపూర్ణమై నవరసోదీర్ణ మగుచుఁ
గదళికాఫలపాకకమనీయభాషావిశేషమై కృతపరిశోష మగుచు
నశ్వమేధాది యాగాభోగఫలదానపదమై కృతశతాధ్యక్ష మగుచు
భాగవతాగ్రణీపారంపరీభాగధేయమై సజ్జనగేయమగుచుఁ

ఆ. వనరు సీదళావతారమహాప్రబం, ధంబు వినినయట్టిధన్యమతులు
ధరణిఁ గృష్ణకరుణ ధర్మార్థకామము, ల్గలిగి పెదప ముట్టిఁ గాంతు రధిప. 38

క. అనిశ్రీవైశంపాయన, ముని వినుపించినను భక్తి విని వేడుకతో
జనమేజయజనవిభుఁ డా, మునిసోమునిఁ గమలభవసమాని బూజించెన్. 39

శా. శ్రీమద్వేంకటమాభిధానవరపుత్రీరత్నపుత్రీవివా
హామేయోత్సవసుస్థితాస్యరఘుపత్యాఖ్యాత్మజాశ్లేషణో
ద్దామప్రేమరసాభిరామసతి సీతానామకన్యామణీ
హైమోదంచిత డోలికాకలన వీహాయ త్తచిత్తాంబుజా. 40

క. ద్విడ్భోభయయాథపాథో, రుడ్యామిన్యధిపక్షీరరుచిరచిరసుధా
ద్విడ్భోగధవళితాశా, కుడ్యాంతరధర్మమర్మకోవిదహృదయా. 41

మత్తకోకిల. హైమభూధరగౌరనీరజహంసమండలజైత్రదో
ర్దామకీర్తిరమాదురంధరరమ్యనీతియుగంధరా
భీమసారహృతాహితావనిభుగ్వసుంధరరుగ్యజు
స్స్వామవేదవిహారదద్విజచాతకవ్రజకంధరా. 42

గద్య. ఇది శ్రీరామభద్రదయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తరాష్ట్ర
భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయ సకలవిద్వత్కవిజనవిధేయ ధరణీదేవుల నాగ
నామాత్యసుధాసముద్ర సమున్నిద్రపూర్ణిమాచంద్ర రామమంత్రీంద్రప్రణీతం
బైన దశావతారచరిత్రంబను మహాప్రబంధంబునందు దశమాశ్వాసము.

ఇది పదియవ యవతారంబగు కల్క్యవతారము.

దశావతారచరిత్ర సర్వము సంపూర్ణము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము. 1926.

సవరణపత్రము.

పాఠకులీక్రింది సవరణలను గ్రంథమునం దొనర్చికొని పఠనము జదువవలయును.

పుట	పంక్తి	ఉన్నది	సవరణ
1	4	లేఁగృప	లేకృప
6	28	భారతీ	భారతి
16	2	శృంగారా	శృంగారా
17	2	ద్రౌవ	ద్రౌన
18	16	గాదవి	గావడి
22	26	పవడంపు	పవడంపు
26	30	లసఁగ	లనఁగ
33	31	జడసి	జడిసి
34	16	సప్తసప్త	సప్తసప్తి
35	9	సవధరింప	సవదరింప
	10	దిరువుల	దిరుపుల
36	7	గట్టిగా	గట్టఁగా
	12	దొంగతనమున్న	దొంగతనమన్న
41	12	గల్గుదురు	గల్గునురె
	19	భృత్తట	భృత్తటి
42	32	బెళుకుగన్నవ,	బెళుకుగన్నవ,
45	6	బాలింప	బాలింపు
48	4	వెఱచి పతా	వెఱచి మా
	26	తరల	దరల
50	21	వానిజోదరు	వారిజోదరు
51	7	యనుర	యసుర
52	11	నవరసంబుల	నవసరంబుల
55	14	కట్టడి	కట్టడ
56	18	పైత్వ	పైత్ర
57	2	రాజ్యజీర్ణీకర	రాజ్యజీర్ణోద్ధర
58	7	మిగిరి	యిగిరి
65	20	ద్వైల	ద్వేల
	24	వగుకామ	వగుకామ
66	2	దామరసాప్తనందనుని	దామరసాప్తనందనుని
69	25	రససూచకా	రససూచితా
71	32	యనచెలంగు	యనఁజెలంగు
72	23	కలికనుశ్రీ	కలికనుశ్రీ
73	10	పాలీలవ్రాలె	పాళిలవ్రాలె
74	31	మంగమును	మంగముసు
78	2	గ్నల్లె	గల్లె
	9	రస్సు	రస్సు
	32	వల్లవ	పల్లవ
79	22	విందమ్ము	లందమ్ము
81	9	దనతక్కా	దనధక్కా
	32	నేఱుపఱిచి	నేఱపఱిచి
82	12	గెంచేల	గెంగేల
	15	సుదారసం	సుధారసం
	20	.....	కాని పిలిచినఁ గల కంతి వడ్డింప కలిగి పోవునో కడ కను చు నొక్కఁ
	21	నమృత	డమృత
87	3	గలిగ్గన్వింప	గతిం గన్వింప
	19	జాతియొఁ ప	జాతియం ప
90	8	కషాయ	కషాయి
	15	జళింపించి	జళిపించి
91	27	దగిన	దొగిన
	32	జిక్కుపడి	జిక్కువడి
94		వరాహావతార	వరాహావతారి
95	26	టలుగు	కలుగు
98	15	పూటోపకారి	పూజోపకార
	32	గృహమొచ్చలే	గృహమొచ్చలే
101	32	రమియంచి	రమియించి
103	24	జంద్రానన	జంద్రాననా
104	28	ఆనిన న్వినె యి మ్ము ని యి ట్లనియెఁ	ఆనిన, న్వినియ, మ్ము నియి, ట్లనియెఁ
105	26	దశరడు	దశని

పుట	పంక్తి	ఉన్నది	సవరణ
107	17	ముత్తులే	ముక్తిలే
	18	ధీవిర	దీవిర
108	24	నాడిరాజ	నాధిరాజ
111	10	బరాదరి	బరాబరి
113	6	కెస	కెన
	23	నుస్న	నున్న
115	16	ముఖమున	మఖమున
116	12	మహాహారఃస్థలిఁ	మహోరఃస్థలి
129	27	మూఁగిఁ దినిపోవ	మూఁగి తినిపోవ
130	13	వ్రతమో	వ్రతమూ
134	17	కశిపు	కశిపూ
	31	జేజేలు	జేజేలు
137	28	చండామార్య్య	చండామార్క్క
150	10	చుఁరర కక్తాగరు	చుఁర కరుక్తాగరు
151	13	న్మర్మకంఠీరవ	న్మర్మకంఠీరవ
152	15	పారువల్లీ	పాపవల్లీ
	33	భాధించు	బాధించు
153	24	ప్రస్ఫుటా	ప్రస్ఫుటా
155	6	ప్రహ్లాద	ప్రహ్లాద
	27	కొరులు	కారులు
	31	గొపుగాంచి	గోపుగాంచి
157	28	జాలాజన్నము	జాలంజన్నము
159	7	బోదమిపుడా	పోదమిపుడా
160	32	కర్తవీయ	కీర్తవీయ
162	10	గదులక్	గదలక్
167	12	కంఠీకాకంఠ	కంఠికాకంఠ
	14	మహాస్వర్లోక	మహస్వర్లోక
172	5	I పత్నియుఁ బల్లప పాణి	తల్లజపల్లవపాణి
175	7	భృగురామావతారక	భృగురామావతార
176	10	శపించినను	శపియించిన
177	23	క్కునగంగానది	క్కునగంగానది
183	11	నవని	ననిన
188	5	విప్రుఁ డేమాత్రము నైన	విప్రుఁడేమాత్రమున నైన
	24	హయాఃి	యహాఃి
189	13	ద్రోద్యద్ధ్రథా	ద్రోద్యద్రథా
190	17	బిభురాగ్ర	భిదురాగ్ర
192	5	రజిత్ర	రజిత
194	1	ధరావరోహ	ధరావరారోహ
197	15	హూయయమాను	హూయమాను
198	4	రేలు	రేలు
199	9	శక్త్యాదిత్రుల	శక్త్యాదిపుత్రుల
200	14	చల్లాడల్	చల్లడల్
202	14	దగవటంచు	దగనటంచు
205	11	బలిచి	బిలిచి
	20	గలిగినిట్లైనం	గలిగినట్లైనం
207	7	గుబ్బిగుబ్బ	గబ్బిగుబ్బ
208	15	వచ్చితివె	వచ్చితివె
209	8	సృక్కి	స్రుక్కి
214	14	వడ్డనేయను	సడ్డనేయను
215	7	యలికాముకు	యతికాముకు
216	20	రాఘపుల	రాఘవుల
219	1	వికృమూను	నిక్కమూను
	12	వలివె	వలిపె
	21	వివుణ	నిపుణ
	29	జానకీ	జానకి
220	18	రేణిగురాకు	లేణిగురాకు
221	5	కురుల్వీరకటు	కురుల్చీరకటు
	11	బానన్న	బాసన్న
	30	యొసగి	యొసఁగె
222	9	పనాగంపు	పన్నాగంపు
	29	ఇవ్విధంబున	ఇవ్విధంబున
225	27	తోకైకమోహన	తోకైకరంజన
	30	రాసుతుల	రాసుతల
226	26	నొడివెడికడుక	నొడివెడికడంక
229	5	నోక్కొగురుకుచ	నొక్కొగురుకుచ
230	4	స్వకృతరక్తా	స్వకృత్తరక్త
	20	ధావదరి	ధావదరి
	26	దానవిహరణయే	దానవిహరణమే
232	8	నేర్తునే	నేర్చునే
	11	బట్టమంగురులు	బట్టిమంగురులు
	22	మంచనగరా ప్తి	మంచినకరా ప్తి

పుట	పంక్తి	ఉన్నది	సవరణ
232	27	జక్కునించి	చెక్కునించి
233	5	వాసనప్రక్క	వాసనవక్క
	11	వరారోహాసం	వరారోహానం
234	9	కొప్పగించ	కొప్పగించ
	11	తరుణి నియధరా	తరుణి నీయధరా
236	14	బోయిపిల్చినన్	వోయి పిల్చినన్
237	7	సంచిన్నతాముస్ని	సంధన్నతార్ణాగ్ని
	8	తరుదర్ణానోదగ్ధ	తరుదమనోదగ్ధ
	9	ధ్వనిషట రీణవేణూ తక్కర చిటిచిట ని ధ్వాణాభ్యా న్మృ గంబై	ధ్వనిషణ్ణారీణ వేణూ తక్కర చిటచిట నిధ్వాన బిభ్యన్మృ గంబై
	24	పుట్టెను	పుట్టెడు
238	7	భద్రకుంభీంద్ర	భద్రకుంభీంద్ర
	12	సరసవణితి	సరసఫణితి
	28	వాస్తువోమంబు	వాస్తుహోమంబు
239	9	నత్తిశేరు	నత్తిశిరు
	14	నడలెడు	సడలెడు
240	17	చినసైదపదు	వినసైపదు
	22	జింతులుక్	జింతిలక్
	31	హరేనృసింహ	హరేనృసింహ
241	4	శృంగారభీతి	శృంగారభీతి
	12	కెక్కింబున	కెక్కియంబున
	18	తెలసి	తెలిసి
242	4	నేరయందు	నేరయందు
	28	Iనవపుండరీక	నవపుండరీక
243	30	వడిఁకెద	వడఁకెద
	32	దడిసితి	దడసితి
244	23	మఱువ	మఱివ
245	3	నంభోజినీ	నంభోజినీ
	12	స్వృహాత్సాలమ్	స్పృహాత్సాలమ్
	17	మహా త్తంసూత్	మహా త్తరసూత్
247	6	దర్భశలయించి	దర్భలశయించి
	15	రింభోళికా	రింఖోళికా
248	20	నమృతనిది	నమృతనిధి
249	26	జిహ్వా	జిహ్మ
250	24	పాశమోద	పాశనోద
251	8	తృటిత	త్రుటిత
	16	దంగదలైగి	దంగదలైగి
252	27	రుపవర్ణించె	రునవర్ణించె
253	11	ఊడనిబాఱె	ఊడనిబాడె
	25	బోయెవాఁడ	బోయెవాఁడు
254	9	మూటి	మాటి
	11	వికర్ధన	వికర్తన
255	12	ల్చలపు	చ్చలపు
	22	వనతి	వసతి
256	11	నిల్పి	నిల్చి
257	1	మారుతసుతా	మారుతసుతా
258	5	.....	వరకృప ధన్యుఁ జేయుఁ రఘువల్లభ రాఘవభక్తవత్సలా
	9	ఆష్టదశ	ఆష్టదళ
	22	చెలువవింపె	చెలువవింటే
259	6	త్యాళీరంగపుపాళి	త్యాగరంగప్రవరాళి
	8	శ్రీధాభిరామ	శ్రీదాభిరామ
261	10	నాల్గుయద్దు	నాలుగద్దు
	21	కొక్కబంగ	కొక్కపంగ
262	7	దనప	దనర్వ
	15	నీవకావే	నీవశావె
264	2	వెడలీదు	వెడవీదు
	17	మెఱియం	లూరయం
	27	నివి	నీవి
	32	నంగవిరత్తంబు	నింగుళీరతంబు
266	23	నవతం, దరదుఁడు	నవతుం, దరదుఁడు
267	4	యంస్మద్భ్రుశా	యంస్మద్భృశా
	12	నేటవాటు	నేటవాలు
268	7	నిడియర్చ్చా	నిడియర్చ్చి
	14	బంధువులఁజోలి	బంధువులఁబోలి
	16	వేయంగంబు	నేయుంగంబు
269	1	సమద్వితీయ	మద్వితీయ
	17	ఱరఱి	ఱరఱి
	25	చంద్రానస	చంద్రానన
270	17	వెనుకనుఖోజితలము	వెనుక ఖోజితలమున
273	4	చందనప్రతి	వందనప్రతి

పుట	పంక్తి	ఉన్నది	సవరణ
273	31	క్రేయమని	చేయుమని
276	12	భూదర	భూధర
277	2	శ్రీశైలబిలపాతా	శ్రీశైలబిలహితా
	3	జాతికిరీట	జాతికిరీటి
	17	దీర్ఘమాడి	తీర్థమాడి
281	13	నబ్బెగాలిడి	నందెగాలిడి
	14	యూశిపునికైన	యూశిపునికైన
282	24	బోదురందురక్	బోదురందఱక్
283	1	చెలువొందుచు	చెలువందుచు
	21	యన్నుఁదెనుల	యన్నుఁదెగల
286	4	జేరినించు	జేరినిలుచు
	23	అమ్మనేఁజెల్లె	అమ్మనేఁజెల్ల
287	13	నించెవివి	నించెదివి
	20	సాఁపీకృతాసన	సాఁపీకృతాసన
288	24	కాళీయాహి	కాళియాహి
290	20	బడుకయిటఁ	బడుకయిలఁ
291	16	దువ్వుచునొక్క-	దువ్వుచునొక
292	25	నగరు	నగుచు
294	28	జెలుస	జెలువ
295	6	దమఁదిమి	దముఁదమి
	30	వెదుకుచు	వెదకుచు
298	1	గతుకంబున	గుతుకంబున
	4	మురుపు	మురువు
	20	లీలలఁ	లీలలం
	28	దూఱెదపు	దూఱెదవు
299	25	కస్తూరి	కస్తూరి
300	1	పంకజాతులు	పంకజాతులు
301	16	పుర్యహ వినస్యద మిత్ర...	ప్రత్యహ వినస్యద మిత్ర హితాబ్జమి త్రసం
302	18	దళకొందలి	దళతుకొందలి
	19	గలకల కంఠికాకలక లనంబు	గలకల కంఠికాకల కంఠకలనంబు
303	9	గంధర్వసతుల	గంధర్వకాంతల
303	19	పల్లవోష్టి	పల్లవోష్ఠి
304	7	పచ్చిలతాంగ	పచ్చిలతాంగు
	17	ముద్ధజారాంగ	ముగ్ధజారాంగ
305	19	నయగారి	నయగా
	20	మనోభపు	మనోభవు
	29	నఖతతులు	నఖతతులు
306	19	పావుపజోట్ల	పారువపుజోట్ల
307	18	పులుకలు	పులకలు
308	20	బటిచె	పటిచె
309	3	వినోదగతుల్	వినోదగతుల్
	9	శెలవాజెసేమెయొ క..... దోఁచెక్ విలాస	శెలవాజెసె యొకని మిషమ, వలెదోఁ చెక్ నీవిలాస
309	20	లోకారాధ్యుఁడు	లోకారాధ్యుఁడు
310	4	తప్పదని	తప్పదది
	20	బరిహరము	బరిహారము
311	25	గ్రమ్ములకును	గ్రమ్ము సొమ్ములకును
	28	కాండవదహన	ఖాండవదహన
312	4	ద్రోక్కి-	ద్రొక్కి-
	6	మధిపా	మధిప
	18	కుచసథూ	కుచసథూ
314	31	ఘృణిశిఖంతిత	ఘృణిశిఖంతిత
318	18	నహింసాత్సర్వ	నహింస్యాత్సర్వ
	20	హెచ్చరిక	హెచ్చరిక
	25	రదనచ్ఛదాచ్ఛిదా	రదనచ్ఛదాచ్ఛిదా
319	22	శాశ్వితు	శాశ్వతు
320	4	శీఘ్రంబున నసత్ప్ర చారులు	శీఘ్రంబున నసత్ప్ర చారులు
	8	తద్రూపుశే	తద్రూపశే
	12	కరగిరపుడు	కరిగిరపుడు
321	9	నవధరించి	నవదరించి
323	23	లృలిసిశొలువ	లృలిసిశొలువ
324	25	క్రతుధాన	క్రతుదాన

చెన్న పురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండుసన్సువారి
వావిళ్ల ప్రెస్సున ముద్రితము.—1926.